కయిదువు దే వి రూ- కైదువు చూ, బాణము 1

కయిపదము వై వి =కవిపదమ్ రూ- కైపదము కవిపరిజ్ఞానపరీక్షార్థము పూరింపఁబడెడిపద్యాంశము చూ, సమస్య.

కయిపు దే. వి 1 రూ- కైపు క్రొవ్వు చూ, మదము 1, 2 రూ- కైపు అందము చూ, సౌందర్యము, 3 రూ- కైపు రీతి చూ విధము 1, 4 రూ- కైపు ఉంకింపు చూ, విజృంభణము, 5 రూ- కైపు. కపటము చూ, వ్యాజము. 1

కయిఫీయతు. హిం. వి. ఒకానొక విషయమునకు ఇచ్చెడి(?) వ్యాఖ్యానము(?).

కయిముడి దే. వి రూ- కైముడి చర్మవాద్యములలో నొకటి చూ, వీణె.

కయిమోడుపు. ద్వ. వి. రూ- కైమోడుపు చూ, నమస్కారము

కయిరఁడు దే వి. కయిరఁడను పేరుగల గుఱ్ఱము చూ, హయము.

కయిరవడి. వై వి =ఖాదిరవటికః రూ- కైరవడి చూ, రంగదము.

కయిలాగు దే. వి రూ- కైలాగు చూ, భూషణము 2.

కయిలాటకాఁడు దే విణ. (కయిలాటము + కాఁడు) రూ- కైలాటకాఁడు. మాయావి చూ, ప్రతిహారకుఁడు

కయిలాటము. దే వి. రూ కైలాటము చూ, మాయము 1

కయిలు దే వి పండిన ధాన్యపుకోలుత చూ రూ- కైలు

కయివడి దే వి 1. ప్రకారము రూ- కైవడి చూ, విధము. 1, 2 రూ- కైవడి పోలిక చూ, సామ్యము. (రూ- కయివలి - కయిదవు- కైవడి- కైవలి)

కయివడిముస్తె వై వి =కైవర్తీముస్తక వి. రూ- కైవడిముస్తె *. చూ, ముస్తకము.

కయివలి దే. వి రూ- కైవడి పోలిక చూ, సామ్యము.

కయివారము. దే వి 1. గనిచయించు రూ- కైవారము, వై వి 2.=కవిహార. రూ- కైవారము పొగడిక చూ, స్తోత్రము.

కయివారముసేయు ద్వ. స క్రి రూ- కైవారముసేయు పొగడు చూ, స్తుతించు.

కయివు. దే. వి 1. రూ- కైవు. ఉన్మాదము చూ, వెఱ్ఱి. 1; 2 రూ- కైవు. లాహిరి: చూ, మదము. 1.

కయివ్రాలు. దే. అ. క్రి. 1. రూ- కైవ్రాలు ఒఱగు· చూ, వ్రాలు 3, 2 పక్షులులోన గునవి క్రిందికిదిగు· రూ- కైవ్రాలు, 3 రూ- కైవ్రాలు. కొలు చూ, సవ్రించు.

కయివ్రాలుచు. దే. ప్రే. కైవ్రాలఁజేయు రూ- కైవ్రాలుచు.

కయిసరుఁడు వై. వి.=కవీశ్వరః చూ, రూ- కయాసరుఁడు.

కయిసాటిచుక్క. ద్వ వి. హస్తానక్షత్రము రూ- కైసాటిచుక్క చూ, నక్షత్రము. 1

కయిసేఁత. ద్వ. వి. 1 రూ- కైసేఁత. అలంకారము చూ, భూషణము 2; 2. రూ- కైసేఁత. పూజ చూ, సపర్య.

కయిసేయు. ద్వ స. క్రి. 1. రూ- కైసేయు. అలంకరించు చూ, సింగారించు, 2. రూ- కైసేయు అర్చించు· చూ, పూజించు

కయాసరుఁడు వై వి = కవీశ్వరః. రూ- కైసరుఁడు చూ, మాటలల్లువాఁడు

కయ్య దే. వి. 1 రూ- క్రయ్య చిన్ననీటి కాలువ చూ, నది, (ప్రకృతి- కుల్య పురుషోత్తమకవీయము), 2. వరిమడి చూ, పొలము

కయ్యపుఁదిండి దే. వి (కయ్యము + తిండి) కలహభోజనుఁడు, నారదుఁడు అచ్చ. సుం, కాం 2 చూ, ముని 1.

కయ్యము దే వి జగడము చూ, యుద్ధము. (ప్రకృతి-కలహ పురుషోత్తమకవీయము)

కయ్యగ దే. వి. హంసజాతిపక్షికము చూ, ముక్తము

కయ్యాలకత్తె దే వి కజ్జాకోరు పాండు 4. ఆ, 10 చూ, పేచీకోరు

కయ్యాలమెకము. ద్వ వి జంబుకము చూ, నక్క.

కర. వై విశే. 1 =ఖరమ్. తీక్ష్ణము. "కరసార" చూ, తీండ్రము; (రూ- కరా- కఱుకు) దే.వి. 2 అల,చూ, వీచి.1; (రూ-కరడు-కరడము-కరండము-కడలు) 3 ఒడ్డు. లక్ష్మీ. 1, ఆ. 42· చూ, తీరము, 4 పసులుమేయుటకై దున్నక నిలిపిన పొలము· (చూ, వివీతము). చూ,భూమి 1 (రూ-కొరక-కొరన-కొఱఁకు-కొఱను), 5 గౌరవము చూ, మర్యాద.

కరంకము. సం. వి అ. పుం. 1. లోపల నేమియు లేని బొండ్లపుఁజిప్ప కరకము, (తె. ప):—చిప్ప, 2. కంకాళము, ఎముకలగూఁడు. చూ, శల్యము. 1, 3. తల చూ, శిరము 1, 4 వక్కలాదులతిత్తి చూ, హడపము 1, 5 పుర్రె, కపాలము: చూ, శల్యము. 1

కరంకశాలి సం వి. ఇ పుం కరంకమను పేరు గల చెఱకు * చూ, చెఱకు.

కరంగము. సం. వి. అ. పుం కొంచెము పొడవు గల జింక చూ, హరిణము. 1

కరంజకము. సం. వి అ పుం కానుగు* చూ, శాదఘ్నము.

కరంజఫలకము. సం. వి. అ. పుం. కపిత్థము * చూ, వెలఁగ

కరంజము సం వి అ. పుం 1 కానుగు * చూ, శాదఘ్నము, న 2 పులిగోరు * చూ, వ్యాఘ్రనఖము, 3 కర్జకాయ చూ, భక్ష్యము.

కరండకము. సం వి. అ పుం కరాటము చూ, పాత్రము 6.

కరండము సం వి. అ పుం, స్త్రీ, న. 1 =కరవడము. —పై—, 2. కత్తి చూ, రిష్టి 2, 3 తేనెపెర చూ, మధుపటలము, 4. కన్నెలేడి చూ, మహాపక్షము, 5. తెలికలు * చూ, నువ్వులు, దే. వి. (1) అల చూ, వీచి. 1

కరండి. సం. వి. న్ పుం ఒకరకముచేఁప· చూ, మత్స్యము. 1.

కరంబము. సం వి. అ. పుం. 1. కంపిల్లము * చూ, రోచని, 2 కూడిక చూ, సంయోగము, 3.రూ-కరంభము.(పెరుగులోకలిపిన) పేలపిండి. చూ, సాదము (1), విణ 4 కలిసినది చూ, మిశ్రము.

కరంబితము. సం. విణ. 1 కలిసినది చూ, మిశ్రము, 2. చెక్కఁబడినది చూ, రుషితము.

కరంభ. సం. వి ఆ స్త్రీ. దుట్టుపు * చూ, విషాణి

కరంభకము సం.వి అ.న (పెరుఁగులోఁగలిసిన) పేలపిండి చూ, సాదము (1)

కరంభము సం. వి అ. పుం 1 —పై—, 2. వనపిప్పలి * చూ, పిప్పలి.

కరఁగు దే వి. 1. కరఁగుట, అ.క్రి. 2 కాఱు. లక్ష్మి 3, ఆ 71 చూ, స్రవించు, అం పే్రి. 3 కరఁగించు భార విరా. 2, ఆ 27 కరఁచు

కరఁగుపడు, ద్వ అ క్రి. (కరఁగు + పడు) కరఁగు స్వా 6, అ. 9 చూ, స్రవించు.

కరఁచు దే. ప్రే కరఁగజేయు చూ, కరఁగు 3

కరక సం. వి ఆ స్త్రీ, అ. పుం 1 ఇరావరము చూ, వడగల్లు, 2 = గరగ గిండిక చూ, పాత్రము. 6, దే. వి (1) కరక * చూ, హారీతకి; (2) బూతి చూ, భస్మము, అం. 3. ఫలములు మూఁడింటిలో నొకటి చూ, ఫలములు

కరకంచు దే విణ (కరక + అంచు) కరక్కాయ నీటితో వ్రాసిన అంచు చూ, చెంగు

కరకంటకము. సం. వి. అ. పుం గోరు చూ, నఖము.

కరకటి. దే. వి. వలము చూ, స్థూలము. 2.

కరకణి. దే. వి. [illegible] సాధనము. "గోరక ఆత్రేయులు కరకణీలు." పరాశ్రాం, 8. ఆ. 70. చూ, వాగుల.

కరకపత్రిక. సం. వి. ఆ. స్త్రీ. నీళ్లుముంచు తోలుబొక్కెన చూ, బొక్కెన

కరకము సం. వి అ పుం 1. ఎముకలగూఁడు. చూ, శల్యగు. 1 పుం, న 2 కమండలువు: చూ, పాత్రము. 6, 3 లోపలను ఏమియు లేని బొండ్లపుచిప్ప చూ, కరంకము. 1; పుం 4 దాడిమము * చూ, దానిమ్మ, 5. ఒకగొకముపక్షి చూ, పక్షి, 6 అహిచ్ఛత్రము *. చూ, పుట్టగొడుగు, 7 కరక చూ, వడగల్లు. (గూ-కరము)

కరకర దే వి 1 వ్రాయుట, సెనగలు మొదలగువి నములుటయందగు ధ్వన్యనుకరణము. చూ, హూహూ, 2 ప్రొద్దు పొడుచుటయందగు ననుకరణము చూ, హూహూ

కరకరి దే వి 1 నొప్పించు స్వభావము, 2 మచ్చరము చూ, మాత్సర్యము, 3 కోపము చూ కోపము, 4. పగ చూ, విరోధము 1, 5 కలఁత, క్షోభము చూ, సంతాపము,

కరకసా వై. విణ కఠిన "కరకసా నేల" "మనసు కరకసామాటలేల" సూ, గడిదను

కరకాంభము సం వి అ పుం కొబ్బరి * చూ, నారికేళము

కరకాప్రాప్తిన్యాయము పా రాతి నేలపై వాన కురిసినరీతి.

కరకొమ్మ దే వి మచ్చరము చూ, మాత్సర్యము.

కరక్కాయ. దే వి. (కరక + కాయ) కరక చెట్టుకాయ. (శ్లేష్మహారము, విరేచనకారి.)

కరగ దే. వి కూరిమిడిగట్టు: చూ, సేతువు. 1

కరగసము. వై. వి. [illegible] చూ, అంపము.

కరగోడ. ద్వ. వి. కోరడి చూ, ప్రాచీనము

కరగ్రిహణము. సం. వి. అ. న. 1. పెండ్లి చూ, వివాహము, 2 చేపట్టు, చూ, హస్తగ్రహణము.

కరఘర్షణము సం. వి. అ పుం పెరుగు త్రచ్చు కవ్వపుకఱ్ఱ చూ, మంథానము.

కరఘర్షి. సం. వి. న్ పుం —పై.—

కరచ్ఛద సం. వి ఆ. స్త్రీ అధోపుష్పి* చూ, బరివెంక.

కరచ్ఛదము. సం వి. అ. పుం —పై.—

కరచ్ఛూరిక సం. వి. ఆ స్త్రీ =కరంమోరి కత్తి చూ, రిష్టి. 2.

కరజము. సం వి. అ న 1 పులిగోరు రూ-కరంజము *. చూ, వ్యాఘ్రనఖము, స. 2. గోరు చూ, నఖము, 3 కానుగు, రూ-కరంజకము * చూ, శాదఘ్నము, 4 చూ, చెడుచుమ్మ.

కరజాఖ్యము. సం వి. అ. పుం పులిగోరు *: చూ, వ్యాఘ్రనఖము.

కరజోడి సం వి ఇ పుం చూ, హస్తజోడి*.

కరట. సం. వి ఆ స్త్రీ 1 సుకర, ప్రయాసచే బిడుకఁదగిన ఆవు చూ, ధేనువు, 2. కాఁచి * చూ, వాయసి

కరటదంతన్యాయము వా కాకిదంతములు పరిశోధింప మొదలిడినరీతి

కరటము. సం. వి అ పుం 1. కాకి చూ, వాయసము, 2. కుసుంభపువ్వు చూ, వహ్నిశిఖము, 3. గోఁరురుకప్ప చూ, మండూకము, 4. ఏనుఁగుచెక్కిలి చూ, హస్తి, (రూ-కటము) 5. పనికిమాలిన బ్రదుకు, 6. ఒకానొక ధ్వని చూ, స్వరము 2, 7. చనిపోయినవానికి పదునొకండవనాఁడు చేయు శ్రాద్ధము చూ, కర్మములు, 8 బిల్వము *: చూ, మారేడు, 9. వాద్యభాండము చూ, వీణె.

కరటి. సం వి న్ పుం. ఏనుఁగు చూ, హస్తి.

కరటుఁడు. సం వి. అ. పుం. 1. పరలోకము లేదనువాఁడు చూ, నాస్తికుఁడు, 2 పతిత బ్రాహ్మణుఁడు చూ, బ్రాహ్మణుఁడు.

కరటుకము. సం వి. అ పుం, స్త్రీ. గురుగు పల్లిక * చూ భూరుండి

కరటువు సం వి ఉ పుం ఒకానొక పక్కి-చూ, పక్షి

కరడ దే వి 1. రూ-కరవటము. కరవడము. కరాటము చూ, పాత్రము 6, అం. 2 ఆనద్ధవాద్యములు పదునెనిమిదింటిలో నొకటి చూ, ఆనద్ధవాద్యములు

కరడము, సం. వి అ పుం. 1 జేగంట చూ, స్వరము 2, దే వి (1) అల "సీ కాంతాది ముఖము సైకత వేదికాస్థలి కంజర్వవిశ్రుతులు కరడములను " భీ 5, ఆ. 168 చూ.వీచి.1.

కరడి పై వి =కరండికా. పుష్పాదులుంచెడు కరండము చూ, బుట్ట (రూ-కరడు-గరిడియ)

కరడు పై వి. 1 —పై —, దే వి. 2. ఒకానొక పిట్ట చూ, పక్షి, 3. అల, భార ద్రోణ 2, ఆ 126 చూ, వీచి 1

కరణకమ్మబ్రాహ్మణులు పా. వీరిలో మూఁడు శాఖలవారున్నారు 1 ఓగోటికరణకమ్మలు, ఓగోటికరణ తుమ్మలు, 2 కొలిజేటి కరణకమ్మలు, 3 బగల్నాటి కరణకమ్మలు అని మూఁడుభేదములు వీరు ఋగ్వేదులు. అశ్వలాయనసూత్రానుష్ఠాతలు వీరు లౌకికసంబంధసమర్థులు.

కరణకమ్మలు. దే వి బ. బ్రాహ్మణులలో నొక తెగవారు చూ, బ్రాహ్మణులు.

కరణత్రాణము. సం వి. అ. న. తల చూ, శిరము. 1.

కరణము సం. వి అ. న 1 గణికుఁడు చూ, పంజీకరుఁడు, (రూ-కరణికుఁడు.) 2 ఉపకరణము చూ, పనిముట్టు, 3 ఇంద్రియము. త్వగాది, 4 కారణము చూ, హేతువు, 5 క్రియాభేదము, 6 పని చూ, ప్రయోజనము. 1, 7 గణితశాస్త్రసంబంధము చూ, క్షేత్రము, 8 గీతాభేదము, 9. నృత్యభేదము చూ, నాట్యము, 10 వందనాదుల భ్రాంతి చూ, భ్రాంతి. 3, 11 ఒకానొక రతిబంధము చూ, రతిబంధము, 12 ఒడలు చూ. శరీరము, 13 రెండువాదములలో తగవు, అం 14 బవాది.—(వి 11.-బవ, బాలవ, కౌలవ, తైతిల, గరజి, వణిజు, , భద్ర, శకుని, చతుష్పాత్తు, నాగవము, కింస్తుఘ్నము), 15. దినాంగములలోని ఒకటి చూ, దినాంగములు, 16 నాటకములలోని నొకటి (కార్యసిద్ధికి ముఖ్యముగా నుపయోగించు వస్తువు) చూ, నాటకములు, 17 జ్యోతిశ్శాస్త్రములలో నొకటి చూ, జ్యోతిశ్శాస్త్రములు

కరణములు అం 1 ఉన్న వారున్నూ, కాగు ను (?), 2 బవాది చూ, కరణము 14, 3 నాట్యశాస్త్ర వేత్తలు చెప్పిన భావాభినయములు సూచించు ప్రయోగములోని (అవి 108 — తలపుష్పపుటము లీనము వర్తితము, వలితము, మండలస్వస్తికము, వక్షస్స్వస్తికము, ఆక్షిప్తరేచితము, అర్ధస్వస్తికము పృష్ఠస్వస్తికము, దిక్స్వస్తికము స్వస్తికము, అంచితము, అపవిద్ధము, సమనఖము, ఉన్మత్తము, స్వస్తికరేచితము, నికుట్టనము, అర్ధనికుట్టనము, కటిచ్ఛిన్నము, కటీసమము, భుజంగత్రాసితము, ఆలాతము, విక్షిప్తము, అక్షిప్తము, నికుంచితము, ఘూర్ణితము, ఊర్ధ్వజానువు, అర్ధరేచితము, మత్తల్లి. అర్ధమత్తల్లి రేచక నికుట్టకము, లలితము, వలితము, దండపక్షము, పాదాపవిద్ధకము, నూపురము, భ్రమరము, ఛిన్నము భుజంగత్రస్తరేచితము, భుజంగాంచితకము, అర్ధరేచితము. చతురము, కటిభ్రాంతము, వ్యంసితము, వక్రాంతము, వైశాఖరేచితము, వృశ్చికకుట్టితము, వృశ్చికరేచితము, లతావృశ్చికము, అక్షిప్తము, అర్గళము, తలవిలాసితము, లలాటతిలకము పార్శ్వనికుట్టనము, చక్రమండలము, ఉరోమండలము, ఆవర్తము, కుంచితము, డోలాపాదము, వివృత్తము, వినివృత్తము, పార్శ్వక్రాంతము, నిసుంభితము, విద్యుద్భ్రాంతము, అతిక్రాంతము, వివర్తితము, గజక్రీడితము, గండసూచితము, గరుడప్లుతము తలసంస్ఫోటితము, పార్శ్వజానువు, గృధ్రావలీనకము, సూచి, అర్ధసూచి, సూచీవిద్ధము, హరిణప్లుతము, పరివృత్తము దండపాదము, మయూరలలితము, ప్రేంఖోలితము, సన్నతము, సర్పితము, కరిహస్తకము ప్రసర్పితము అపక్రాంతము, నితంబము, స్ఖలితము, సింహవిక్రీడితము, సింహాకర్షితము ఏలకాక్రీడితము, నివేశము, అవహిత్థకము, క్రీడితము, జనితము, ఉపసృతము, తలసంఘట్టితము, ఉద్వృత్తము, విష్ణుక్రాంతము, లోలితము, మదస్ఖలితము, సంభ్రాంతము, విష్కంభము, ఉద్ఘట్టితము, శకటాస్యము ఊరూద్వృత్తము వృషభక్రీడితము, నాగాపసర్పితము, గంగావతరణము (108)

కరణి సం. వి. ఈ. స్త్రీ. 1 కొంకణదేశము నందలి ప్రసిద్ధమగు చెట్టు చూ, వృక్షము, దే వి (1) చెతి "జనార్దనుఁడక్కరణి హరి ఉ. 6, ఆ. 160 చూ, విధము 1, పా. 3. విమూలరాశి చూ, రాశి 2.

కరణికము వై. వి. కరణముచేయునది రూ- కరణీకము, కరిణికము- కరిణీకము.

కరణీకము వై. వి. —వై.—

కరణీయము. సం. విణ. చేయఁదగినది కర్తవ్యము.

కరణుఁడు సం. వి. అ. పుం శూద్రస్త్రీకిని వైశ్యునకును బుట్టినవాఁడు

కరణులు అం సంజీవకరణి సంధానకరణి, సౌవర్ణకరణి, విశల్యకరణి. (4)

కరతలము సం వి. అ. పుం అఱచేయి చూ. హస్తము. 1

కరతలములు. అం. స్త్రీలక్షణాంగములు ఏఁబది యెనిమిదింటిలో నొకటి చూ, స్త్రీలక్షణాంగములు (అఱచేతులు) — కోమలములయిన భాగ్యవతియగు. పద్మములఁబోలి మెత్తనైనను సమములయినను సుఖవంతురాలగు, పెద్దవిగా నున్న దరిద్రురాలగు. పొడుగైన పరిక్లేశ మొందును లావైన విధవ యగు

కరతలామలకము జా. అఱచేతిలోని ఉసిరిక కాయ సులభముగ స్వాధీనమగుట "సకల వృత్తంబులును నీచిత్తంబునకుఁ గరతలామలకమైయున్నవి"

కరతలామలకన్యాయము పా. చేతిలోని ఉసిరిక కాయవలె స్పష్టముగ నున్నదనురీతి

కరతాళము సం. వి అ న. అఱచేతులు చట్టుటలో కలుగు చప్పుడు చూ స్వనము 2

కరతాళి సం వి ఈ స్త్రీ —పై—

కరతాళిక సం వి ఆ స్త్రీ నిప్పువన్నె గుఱ్ఱల కానుగు * చూ, శాదఘ్నము

కరతిత్తి వై. వి = కరదృతిః వట్రిపుసంచి హారిశ్చ 2, భా 1127 చూ, హడపము 1

కరతోయ సం వి ఆ స్త్రీ గౌరీవివాహకాల మందు ఈశ్వరునిహస్తమువలనఁ బుట్టినయేఱు, ఆగోద. చూ, నది.

కరదనము. అం విజ్ఞానములు ముప్పదిరెండింటి లోనొకటి చూ, విజ్ఞానములు

కరదము. సం. వి. అ పుం. కానుక చూ, లంచము.

కరదివియ. వై. వి = కరదీపిక కాగడా చూ, దివిటి. (రూ- కరదివ్వియ- కరదివ్వె. "ద్వి. కర మునఁబూనిన .. గరదివ్వె" హారిశ్చ 1, భా. 1856)

కరదీపిక సం వి ఆ. స్త్రీ = కరదివియ—పై.—

కరదీపకాన్యాయము పా. తనచేతిలోని దీపము తనయుపయోగింపక యితరుల కుపయోగించును రీతి

కరరుహము. సం వి అ పుం అంఘ్రిపము* చూ, వృక్షము.

కరపక్క దే వి వర్ణపూ మైన కెంపు చూ, రత్నము. 1,

కరపత్రము సం వి అ న 1 క్రకచము చూ, అంపము, రం 2 ప్రకటనపత్రము (నోటీసు)

కరపత్రవంతము సం వి త పుం. తాళము * చూ, తాడు 2.

కరపత్రిక సం వి. ఆ. స్త్రీ జలక్రీడ చూ, విలాసము 1

కరపర్ణము సం వి అ పుం 1 కందళోద్భవ* చూ, హ్రిస్వశాఖాశిఫము, 2 పేరాముద ము * చూ, వ్యడంబకము

కరపల్లవము సం వి అ పుం కరశాఖ, అంగు ళము చూ, వేలు 1.

కరపాత్రము సం వి. అ న జలక్రీడ చూ, విలాసము. 1.

కరపాదము అం చిత్తానకరణబంధములు నలుబది యొకటింటిలో నొకటి చూ, చిత్తానకరణ బంధములు (చూ, బంధములు)

కరపార్శ్వరేఖ సం వి ఆ స్త్రీ. సంతానసంఖ్య రేఖ

కరపాలము. సం వి అ పుం = కరవాలు ముప్పదియంగుళములకు మించినకత్తి చూ, రిష్టి. 2.

కరపుచ్చె. దే. వి. కర్బూజా *. చూ, సోమకర్కటి

కరపృష్ఠములు. అం. స్త్రీలక్షణాంగములు ఏఁబదియెనిమిదింటిలో నొకటి చూ, స్త్రీలక్షణాంగములు (మీఁదిచేతులు).-స్థూలములై యెత్తుగనున్న గుజ్జిలుగాలగు.

కరఫల. సం. వి. ఆ. స్త్రీ. కలివె * చూ, స్థూలపుష్పఫల.

కరఫలము. సం. వి. అ. పుం. 1 గుజ్జమును ద్రోమెడు గోలపము చూ, గోలపము, 2 త్రుంగి పడునెడి గోలపము చూ, బాణము 1.

కరబదరన్యాయము. సా. చేతిలోని రేఁగుపండువలె తేలికగానుండుననుట

కరబదరము. సా. అఱచేతిలోని రేఁగుపండు (సులభమైనది)

కరబుడియ. దే. వి. ఇత్తాడిలయి * చూ, పగిడె

కరబూజా. వా. వి. చూ. కరపుచ్చె * (రూ. కర్బూజా హిం.)

కరభకాండిక. సం. వి. ఆ. స్త్రీ. [illegible], ఉష్ట్ర[illegible]కి *

కరభగేహన్యాయము. సా. ఆవు ఉండఁగా గాడిదపాలు [illegible]

కరభప్రియ. సం. వి. ఆ. స్త్రీ. పెద్దరేఁగడిదూల* చూ, స్వల్పదురాలభ

కరభము. సం. వి. అ. పుం. 1 మనికట్టుమొదలు చిటికెనవ్రేలి మొదలు దాఁకఁగల చేతి వెలుపలిచోటు, 2 ఒంటెపిల్ల చూ, లొట్టిపిట్ట, 3. గాడిదె చూ, గార్దభము

కరభర్జిత్రము. సం. వి. అ. న. నానఁబెట్టి వేయించిన గుగ్గిళ్లు చూ, పొరి

కరభవల్లభము. సం. వి. అ. పుం. 1 కపిత్థము* చూ, వెలఁగ; 2. గోలుగు *. చూ, పీలువు.

కరభాదని. సం. వి. ఈ. స్త్రీ. పిన్న రేఁగడి దూల*. చూ, స్వల్పదురాలభ.

కరభి. సం. వి. న్. పుం. 1 ఏనుఁగు చూ, హస్తి, ఈ. స్త్రీ. 2. ఆఁడుఒంటె: చూ, లొట్టిపిట్ట, 3. ఆఁడుగుఱ్ఱము చూ, హయము.

కరభీకము. సం. వి. అ. పుం. సింగము: చూ, సింహము

కరభూషణము. సం. వి. అ. న. పోఁచీలు-చేకట్లు మొ. చూ, భూషణము. 2.

కరభోరు. సం. వి. ఊ. స్త్రీ. మనికట్టు మొదలుకొని చిటికెనవ్రేలువఱకు నుండెడు ప్రదేశమువలెను ఏటవాలుగానుండు తొడలుగల ఆఁడుది చూ, స్త్రీ.

కరమట్టము. సం. వి. అ. పుం. గువాకము * చూ, పోఁక.

కరమరి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఖైదుచేయుట చూ, బంది, 2 కారాగృహము చూ, బంధనాలయము (చూ, గృహము. 1)

కరమర్దకము. సం. వి. అ. పుం.= కలివె *: చూ, స్థూలపుష్పఫల

కరమర్దము. సం. వి. అ. పుం.=కలివె—పై—

కరమర్ది. సం. వి. ఈ. స్త్రీ. —పై—

కరమర్దిక. సం. వి. ఆ. స్త్రీ. గోస్తని * చూ, ద్రాక్ష

కరమాలము. సం. వి. అ. పుం. 1 ధూపము చూ, పొగ, 2 మబ్బు చూ, మేఘము 1

కరము. సం. వి. అ. పుం. 1 చేయి చూ, హస్తము, 2 కిరణము చూ, మయూఖము.1, 3 తొండము చూ, శుండము, 4 రూ-కారము. కప్పము చూ, సిస్తు 1, 5 కరక చూ, వడగల్లు, 6 రెండుజేనలకొలఁది కిష్కువు చూ, మూర 1, 7. మబ్బు చూ; మేఘము.1; 8. అజాజి *: చూ, సువవి 2; దే. అవ్య. (1) కడు. (వృత్తియందు దీనికి వాఁడికబ్బము

పరమగుచో మువర్ణలోపము మహాకవి ప్రయోగములయందుఁ గానఁబడుచున్నది "కరవాఁడి చూపులు కరవాఁడినఖరులు" మొ) చూ, మతిమతి

కరముక్తకము సం వి. అ - అస్త్రవిశేషము చూ, బాణము 1.

కరములు. పా. వీనికి ఉపమానములు.-పద్మము, చిగురు

కరములురెండు అం ఇవి అంగములు ఎనిమిదింటిలోనివి చూ, అంగము 9.

కరయంత్రము. సం వి అ న బాణమునారినిఁ గూర్చి వేళ్లను పట్టెడిపట్టు చూ, ముక్తకము.

కరరుట్టు సం వి ట్ పుం గోరు చూ, నఖము

కరరుహము సం వి అ. పుం 1 —వై—; 2 నఖముచిప్ప చూ, కోలము (చూ, నఖము)

కరర్ధి సం వి ఇ. స్త్రీ కరతాళి చూ, స్వరము 2

కరలానువము అం ఉపవీతములు పదునాఱింటిలో నొకటి చూ, ఉపవీతములు

కరవంది సం వి ఈ స్త్రీ కలివె * చూ, సాఘ్నపుష్పఫల.

కరవటము వై వి =కరండ రూ-కరాటము, బంకౌ, లక్ష్మి 3, ఆ 8) చూ, పాత్రము 6

కరవడము. వై వి.= —వై.—

కరవర్తక సం వి ఆ స్త్రీ బాణము వేయునప్పుడు బొట్టనవ్రేలికిఁ దగిలించుకొను యుంగరము చూ, భూషణము 2

కరవాఁక దే వి సముద్రపుగట్టు నోరనుండెడు బురదనేల చూ, భూమి 1

కరవాఁడి. దే వి. మిక్కిలివాఁడి చూ, తీండ్రము.

కరవాడు. దే వి. రూ-కఱవాడు, ఎండినచేఁప చూ, మత్స్యము. 1

కరవాలి సం వి. ఈ. స్త్రీ. కత్తి చూ, రిష్టి.2.

కరవాయి దే వి. లోహకారుఁడు సుత్తెతోఁ బాత్రములను సాఁగఁగొట్టునప్పుడు ఒత్తుడుగా వానిలోపలఁజొప్పించెడి మొనవంటి దిమ్మ మొఁగపు యినుపకమ్మి

కరవాలము. సం వి. అ పుం. 1 =కరవాలు. రూ-కరపాలము-కరపాలము, నిమిచోకత్తి. చూ, రిష్టి 2, 2 గోరు. చూ, నఖము

కరవాలు వై. వి. =కరవాలము కత్తి అచ్చసుం, కాం 58 చూ, రిష్టి. 2

కరవాలిక. సం వి. ఆ స్త్రీ. 1. కత్తిపీఁట. చూ, రిష్టి 2 2 బాఁకు చూ, బాణము 1.

కరవి సం. వి ఈ స్త్రీ 1. కొప్పు చూ, వేనలి, 2 ఇంగువ * చూ, హింగువు 1

కరవింద సం. వి. ఆ స్త్రీ.=కలివె *. చూ, సాఘ్నపుష్పఫల.

కరవీర సం వి. ఆ స్త్రీ. తామ్రవర్ణ మనశ్శిల. చూ, రాయి

కరవీరక సం వి ఆ. స్త్రీ సౌరాష్ట్రి, అపరధాన్యవిశేషము చూ, ధాన్యము

కరవీరకందసంజ్ఞము సం వి. అ. పుం ఒకరకము కంద * చూ, సూరణము

కరవీరకసము అం. శస్త్రములు నలుబదియేడింటిలో నొకటి చూ, శస్త్రములు.

కరవీరకము సం. వి అ పుం. ఏఱుమద్ది *. చూ, మద్ది

కరవీరభుజ. సం వి ఆ. స్త్రీ తొగరి * చూ, సురాష్ట్రజము 1.

కరవీరము సం. వి అ పుం. 1 కత్తి. చూ, రిష్టి 2, 2 =గన్నేరు * చూ, హయమారకము.

కరవీరి. సం. వి ఈ. స్త్రీ. 1 పుత్రవతి చూ, స్త్రీ, 2. ఉత్తమమైనఆవు చూ, ధేనువు, 3. దేవతలతల్లి: చూ, దేవమాత

కరవీరుఁడు. సం వి. అ. పుం ఒకానొక రక్క-
సుఁడు చూ, రాక్షసుఁడు. 1.

కరశాఖ. సం. వి.ఆ. స్త్రీ. (వేలు చూ, వేలు.1

కరశీకరము. సం. వి అ. పుం ఏనుఁగు తొండ
ముచివరను పుట్టెడుమదము' చూ, మదము 1

కరశూకము సం. వి. అ. పుం గోరు చూ,
నఖము.

కరసాన వై వి.=కరశాణ రత్నాదులు సానఁ
బట్టెడు పకారికారమైనసాన, భాను 3, అ,
నిర్వ. 6, అ 43. చూ, సాన.

కరసు దే వి. పరుసఁదనము చూ, పరుసము

కరస్నువు సం వి ఉ పుం చేయి చూ,
హస్తము

కరహాట అం. దేశములు ఏఁబదియాఱింటిలో
నొకటి చూ, దేశము (రూ-కరహాటము)

కరహాటకము సం వి అ పుం మ్రాఁగ
చూ, శ్వసనము

కరహాటము సం వి అ పుం 1 తామర
గుంప * చూ, పద్మకందము, 2 ప్రొద్దుపొ
డుపు చూ, సంధ్య, 3 పెద్దమ్రాఁగ *
చూ, శ్వసనము, 4 చూ, రూ-కరహాట

కరా వై విణ =ఖరాకు రూ-కర. "కరామీరి"
చూ, తీండ్రము

కరాంగణము సం వి అ పుం, సైన్యజనులచే
వ్యాప్తమైన అంగడివీధి చూ, మార్గము 1

కరాంబుకము. సం వి అ. పుం కలివె *
చూ, సాగ్లపుష్పఫల

కరాంబుజము సం వి అ పుం — వై —

కరాంగుళినఖములు అం స్త్రీలక్షణాంగములు
ఏఁబదియొనిమిదింటిలో నొకటి (రక్తిమగలిగి
వర్తులమైయున్న సంఖుభోగములందును, తెల్లగ
నున్నను పుష్పిగలిగినను దరిద్రురాలగు.): చూ,
స్త్రీలక్షణాంగములు.

కరాంగుళులు. అం. 1 స్త్రీలక్షణాంగములు
ఏఁబదినాల్గింటిలో నొకటి చూ, స్త్రీలక్షణాంగములు, (చేతివేళ్లు).- (గూఢములైన
సంధులు గలిగియు, నునుపులై బలిసియు సందులేనట్టి
రాజపత్నియగు ఎత్తులై వ్యత్యయములైన
కలహప్రియయగు వికటములైనను వక్రము
లయినను విధవయగు) చూ, స్త్రీలక్షణాంగ
ములు

కరాగా వా నికొయ్యగా, పట్టిపట్టి వదల
కుండఁ. "డబ్బు యిచ్చిఁగాని కదలనని
కరాగా కూర్చున్నాఁడు"

కరాఘాతకత్తి వై వి = కరమ్మురికి కత్తి,
స్వా 4, అ 28 చూ, కత్తి 2 (రూ-కరా
మీరి-కరాచోరి-కరాల)

కరామీరి వై వి = కరమ్మురి — వై —
స్వా 5, అ 71 (రూ-కరాచోరి)

కరాచోరి వై వి = — వై — ... 1,
అ 6

కరాపటము వై. వి = కరాండము చూ, రూ-
కరాపటము ... 1, అ 45

కరాపాలము. సం వి అ పుం కత్తి, మూపుగ
అంగుళములకు మించినకత్తి చూ, కత్తి 2

కరాపువు వై వి ఉల్కాటము * చూ, లవం
గము.

కరామర్దము సం వి అ పుం. కలివె * చూ,
సాగ్లపుష్పఫల

కరామ్లకము సం. వి అ. పుం. — వై —

కరాయిక సం వి ఆ. స్త్రీ పెద్ద సెంటి
కొక్కెర, బలాక చూ, ఒకము.

కరారు హిం వి ఏర్పాటు

కరారునామా. హిం వి ఒడంబడికపత్రము.

కరారోటము. సం వి అ పుం. ఉంగరము;
చూ, భూషణము 2.

కరాళకము. సం. వి. అ పుం. నల్లతొళసి *. చూ, తులసి

కరాళత్రిపుట సం వి. ఆ స్త్రీ. మామెన *, శారిబ

కరాళము. సం. వి అ న. 1 నల్లగగ్గెర * చూ, పర్ణాసము, 2 వెన్నెముక చూ, శల్యము.1; పుం 3 సర్జరసమునూనె చూ, తైలము, 4 ఒకానొక నరకము చూ, నరకములు, విశే 5 ఒడ్డుమిట్టయినది, 6 తుంగము, పొడవైనది చూ, పొడవు. 2, 7. వెఱపుఁబుట్టించునది చూ, భయంకరము, 8. దంతురము, ప్రక్కలణఁగి నడుము పొడవైనది. చూ, పొడవు 2, 9 జిహ్మము, వంకరైనది చూ, వంకర

కరాళి సం విశే 1. క్రూరమైనది, 2. అగ్నియొక్క పదికిళలలో రెండవది

కరాళించు దే. అ క్రి 1 బొబ్బరించు "వగిరిగహ్వరకోనసంబులఁ దనులంబడి దరికొని యెగసిగొని కాలుకాలానలంబు కైవడిం గదిసి కరాళించి" నీర 4, ఆ 108. చూ, శబ్దించు, 2 సకిలించు చూ, హేషించు, స క్రి. 3 దూఱు "ద్వి వక్కసేయని లేకివాఁడనినన్ను, లెక్కసేయక కరాళించె నీరాజు" హరిశ్చ. 2, బా 1474 చూ నిందింపు.

కరాళికము. సం వి అ పుం ఒకానొకచెట్టు చూ, వృక్షము

కరాళికుఁడు. సం వి అ పుం. దంతురుఁడు చూ, మిడిపండ్లవాఁడు

కరి. సం వి న్. పుం. 1. ఏనుఁగు చూ, హస్తి, 2 కోఁతి చూ, వానరము, దే వి (1) ఎల్ల, "క భాండీరవటముకరిగా" హరి పూ 7, ఆ 93 చూ, సీమ 1, (2) తెలివిడి చూ, నిదర్శనము 1, (3) ఆఁడుగుఱి చూ, భగము. 12, (4) పశుయోని చూ, భగము. 12; (5) కఱకుటమ్ము చూ, బాణము.1; విశే. (6) సాక్షి, భార ఆది 2, ఆ. 120 చూ, సాక్షి.

కరికణావల్లి. సం. వి ఈ. స్త్రీ చవ్యము * చూ, సేవ్యము. (సేవ్యమనుగ్రంథ్యము)(చూ, రాజార్హము)

కరికపిత్థన్యాయము. పా. ఏనుఁగుమ్రింగిన వెలఁగపండు పండువలెనుండియు లోపలిగుంజు అంతయు హరించునరీతి.

కరికరక్రీడ సం వి ఆ. స్త్రీ ఒకానొకబాహ్యరతి చూ, రతిబంధము.

కరికరక్రీడనము. సం. వి అ. న —పై.—

కరికరజంఘులు అం పురుషలక్షణాంగములలోని జంఘల (పిక్కలు) యందలివిశేషము. (కరికరజంఘులైన శ్రీమంతుండగు) : చూ, లక్షణాంగములు

కరికవలము సం వి అ. న. ఏనుఁగునకిచ్చు ఆహారపుముద్ద చూ, విధానము 4

కరికుంభజము సం. వి అ పుం. ఏనుఁగు కుంభస్థలముమీఁదఁబుట్టునుసిరికపండంతముత్తెము చూ, ముత్తెము

కరికుసుంభము సం వి. అ పుం. చూ, నాగకేసర చూర్ణకము

కరిఖలము. సం వి. అ పుం వేడుకగానాడెడు జూజము చూ, వ్యవహారము 4.

కరిగర్జితము. సం వి అ. న ఏనుఁగుగీఁక, బృంహితము చూ, స్వరము. 2.

కరిజము సం వి అ పుం లేఁత ఏనుఁగుపిల్ల. చూ, హస్తి.

కరిణబత్తుఁడు దే. వి కయికోలవాఁడు చూ, సాలెవాఁడు.

కరిణలు. దే. వి. బ. —పై—

కరిణవాఁడు దే వి —పై.— (రూ- కరిణిబత్తుఁడు- కరిణెవాఁడు)

కరిణి. సం. వి ఈ. స్త్రీ ఆఁడేనుఁగు చూ, హస్తి.

కరిణిబత్తుఁడు. దే వి చూ, కరిణబత్తుఁడు

కరిణికము. వై వి చూ, రూ- కరణికము (రూ- కరిణీకము.)

కరిణీకుఁడు. వై వి కరణము చూ, పంజీకరుఁడు.

కరిణీప్రసవన్యాయము. పా పందికి పగి పిల్లలు పుట్టుటకన్న నేనుఁగున కొకపిల్లపుట్టిన మేలు అనురీతి

కరిణెబత్తుఁడు దే వి చూ, రూ-కరిణబత్తుఁడు.

కరిణెలు దే వి బ — పై —

కరిణెవాఁడు. దే వి — పై —

కరిత్తము. సం. వి అ పుం ఇనుపగరఁటె చూ, దర్వి 1 (చూ, పాత్రము 6)

కరిదారకము సం వి అ పుం. సింగము చూ, సింహము

కరిది దే వి 1 వీణకరివె చూ, వీణాదండము, 2. నగ్నవాద్యములలో నొకటి చూ, వీణె 2

కరిపత్రము సం వి అ , చూ, తాళిసపత్రి*

కరిపదము సం వి అ , గతివిశేషము చూ, గతిబంధము

కరిపిప్పలి సం. వి ఈ స్త్రీ ఏనుఁగుపిప్పలి * చూ, పిప్పలి.

కరిపోతము సం వి అ పుం ఎత్తుగున్న, లేఁత ఏనుఁగుపిల్ల చూ, హస్తి

కరిబృంహితము పా. ఒకానొక వృత్తము ఉదా — ఈవృత్తమునందు ఒక్కొక్క పాదమున భ, న, భ, న, భ, న, రగణములు గలిగి పదుమూఁడవయింట యతిగల ఏకవింశ చ్ఛందస్సునందుఁ బుట్టినవృత్తము ఉదా — "మూఁడుభనములు రేఫమును బను- మూఁట విరతిదము సొంపుగాఁ గూడుకొనఁగరిబృంహితమౌ, నమ్మ-హార్క్యవనమునఁ దిమ్మండెల్లా పీడవును కరిబృంహితగవము- వెల్లుగఁబలుకుచుండఁగా, గోడిగపు చిననాఁడు శకటునిఁగూల్చిన హరి నుతించెదక్ " చూ, వృత్తము 1

కరిబంధము సం వి. అ పుం. ఏనుఁగునుకట్టు స్తంభము చూ, హస్తి

కరిభము సం. వి అ పుం. చైత్యము. *. చూ, గచ్ఛ 7

కరిమాచలము. సం. వి. అ పుం సింగము చూ, సింహము

కరిముఖుఁడు. సం. వి. అ. పుం ఏనుఁగుమోము సామి చూ, వినాయకుఁడు 1.

కరివె దే వి. 1 వీణకరివె చూ, వీణాదండము, 2 కలివె * చూ, సాల్లపువ్వుల.

కరివెది దే వి సెలగున్నిపిత్తుకు వా నె సుఁడు నీం మీఁ

క వేఁప గే , కానొక చెట్టు చూ వృక్షము

కరివేఁపాకు గే వి తాలింపులో వేయు ఒకానొక చెట్టుఆకు

కరిశాబకము సం వి అ పుం లేఁత ఏనుఁగు పిల్ల చూ, హస్తి

కరిసౌలుకము సం వి అ , గిన్నెలకో . చూ, దిక్కులము

కరిసంకర్త్రకము సం వి అ పుం తొండ్రి * చూ, విభీతకము

కరిసము. వై వి 1 = కర్షణము కమతము, భా ఆగ 4, అ 298 చూ, వ్యవసాయము. 2, (రూ- కరిసె- కరిసనము- కరిసము- కర్సనము) 2 = సుర్షణము రూ- కర్సము ఒత్తుడు చూ, పీడనము.

కరిసించు. వై. స. క్రి. = ఘృష్. ఘర్షించు. బహులాశ్వచరిత్రము 1, ఆ. 102 చూ, రా యుడిచేయు (రూ-కరసించు)

కరిసె. వై. వి 1. = కర్షము-కాలంపలము చూ, పలము 1; (ముప్పావుతులమెత్తు), 2. కమ

తము: చూ, వ్యవసాయము 2. (రూ-కరిసె- కరిసెనము)

కరిసెనము వై వి. 1 = కర్షణము చూ, రూ- కరిసనము. 1, 2 = ఘర్షణము చూ. రూ- కరిసనము. 2

కరిషము వై. వి = కర్షణము కృషితము చూ, వ్యవసాయము. 2.

కరిహస్తకము. అం. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి. చూ, కరణములు

కరిహస్తము. అం. నృత్తహస్తములు ఇరువదితొమ్మిదింటిలో నొకటి. చూ, నృత్తహస్తములు.

కరీర సం వి. ఆ స్త్రీ 1 చిమ్మట చూ, రిల్లు, 2. ఏనుఁగుకొమ్ము మొదలు చూ, కరీరిక, 3 నురదగొండి * చూ, దూలగొండి

కరీరఫలిని సం. వి ఈ స్త్రీ కొబ్బరి * చూ, నారికేళము

కరీరము. సం వి. అ పుం, న 1 వెదురుమొలక * చూ మొక్క. 1, పుం 2 కుండ చూ, భాండము 3, 3 క్రకరము * చూ, వేణుతురు

కరీరి. సం వి ఈ. స్త్రీ 1 చిమ్మట చూ, రిల్లు, 2 ఏనుఁగుకొమ్ము మొదలు చూ, కరీరిక (ఏనుఁగు దంతములక్రిందిచోటు రూ కరీరము. పురుషోత్తముకవీయము)

కరీరిక సం వి ఆ. స్త్రీ 1 గజదంతమూలము కరీర, కరీరి, (తె. ప) — ఏనుఁగుకొమ్ము మొదలు, 2. చిమ్మట చూ, రిల్లు

కరీరికము. సం వి. అ పుం బొబ్బరి * చూ, శాకపుష్పము.

కరీషము సం. వి అ పుం, న 1. పాంశువు, ఎరువు చూ, పిడక, 2. ఏటిపిడక చూ, పిడక; 3 గోమయపిష్టము చూ, పిడక

కరీషాగ్ని. సం. వి ఇ. పుం ఎండిన పిడకనిప్పు, కవుప్రిము: చూ, నిప్పు

కరుఁడు. సం వి అ. పుం ఇచ్ఛగలవాఁడు చూ, వలపుకాఁడు

కరుసు దే. వి మందాను మాడ్చి రాసినపొడి. రూ- కలుసు చూ, భస్మము.

కరుగు దే వి 1. సస్యగుచ్ఛము చూ, పొట్టకట్టి, 2. పోఁతపోసెడి అచ్చు, పంచాప్రి 2, ఆ. 12 చూ, పోఁతఅచ్చు.

కరుఁడు దే వి 1 గట్టిపడినముద్ద భార. స్త్రీ. 1, ఆ 36 చూ, ముద్ద 2, 3. దినదినము వ్రాసెడు సంకీర్ణపులెక్క చిట్టా- రూ- చిత్తా చూ, పద్దు 3

కరుడుగట్టు దే అ క్రి గట్టిముద్దఅగు చూ, ముద్దకట్టు

కరుణ సం. వి. ఆ స్త్రీ. 1 కనికరము చూ, దయ. అం 2 రసములు తొమ్మిదింటిలో నొకటి చూ, రసములు, 3 రసదృష్టులు యెనిమిదింటిలో నొకటి చూ, రసదృష్టులు

కరుణమల్లి సం వి ఈ స్త్రీ నవమాలిక * చూ, విరజాజి

కరుణము సం వి అ పుం 1 నింబ చూ, నిమ్మ, 2 కరుణరసము. చూ, రసములు

కరుణవిప్రలంభము శా విప్రలంభ విశేషము చూ, రసములు

కరుణాకూర్చుఁడు సం వి అ పుం. అద్వయవాగ చూ, బుద్ధుఁడు

కరుణాఖ్యము సం వి అ న తాళప్రాణకళావిశేషము చూ, తాళము 2

కరుణాపరము సం విణ చూ, దయాపరము.

కరుణామోహము అం మోహచతుష్టయములో నొకటి చూ, మోహచతుష్టయము

కరుణి, సం వి ఈ స్త్రీ. పుష్పవృక్షవిశేషము చూ, వృక్షము

కరుణించు సం అ క్రి. కనికరించు చూ, దయసేయు.

కరుకు దే. వి. మాట. చూ, వ్యాఘ్యాలము 2 (రూ-కఱద)

కరుబుజాదోస దే. వి. అతిక్తఫల * చూ, దోస.

కరుమరి. వై. వి = కర్మార చూ. కరుమలి

కరువల వై. వి. 1 ఇనుముపనిచేసి బ్రతికెడు జాతి "కరువలవాండ్లు, కరువలరి" చూ. కమ్మర. 2 ఇనుముపనిచేయువాండు చూ, స్వర్ణకారుండు

కరుమలి వై. వి. ఇనుముపనిచేయువాండు చూ, స్వర్ణకారుండు.

కరులు దే. వి. బ. పక్షికిరెక్కలు చూ, పక్షము 4

కరువ వై. వి = గాలివాన చూ, ...ము

కరువలి దే. వి. చూ. కర్వలి గాలి చూ, వాయువు

కరువలిపట్టి దే. వి. 1 ... చూ. భీముండు, 2 ఆంజనేయుండు చూ, వానరము, 3 ...

చూ, వానరము

కరువలిరిక్క ... స్వాతి, రెంపునకము చూ, నక్షత్రము 1

కరువలివింటి దే. వి. ... 6, ... 67 చూ, విష్ణు.

కరువు దే. వి. 1 రూ-కరవు ... అమ్ము, ఆము 2, ఆ 47 చూ, ... వై. వి. 2 = ... భా ... అను 1 అ 11 చూ, ...ణము 1

కరుసు వై. వి = 1. ... కష్టమైనపుమాట, రూ-కఱుకు- కొఱు- కొఱగొడ్డెము చూ, పరుషము 2. (రూ-కరసు), దే. వి. 2 పచ్చి చర్మము: చూ, తోలు. 1.

కరూశము. సం. వి. అ. పుం. కరూశమను దేశము: చూ, దేశము.

కరూశుండు సం. వి. అ. పుం. 1 కరూశదేశపు రాజు చూ, రాజు 1, 2 ప్రజాపాలనతత్పరుండు. చూ, రాజు. 1, 3. శివార్చకుండు. చూ, పూజారి

కరేందుకము సం. వి. అ. న. వాసనగడ్డి * చూ, తృణము 1

కరోగము సం. వి. అ. న. 1 పిడికిటిపోటు. చూ, యుద్ధము, 2 బాహుమధ్యము చూ, మోంచేతిపుడుము

కరేటము సం. వి. అ. పుం. గోరు చూ, నఖము

కరేటవ్య. సం. వి. ఆ. స్త్రీ. ... చూ. ...ము

కరేటువు సం. వి. ఉ. పుం. స్త్రీ. 1 రూ-కరేటువు —పై—, 2 గోరు. చూ నఖము

కరేణుభువు సం. వి. ఉ. పుం. పాలకాప్యముని చూ, ముని 1

కరేణువు సం. వి. ఉ. స్త్రీ. 1 ఆడయేనుంగు. చూ, హస్తి, పుం. 2 ఏనుంగు చూ, హస్తి. 3 ...ము * చూ, ...ము, 4 పాలకాప్యముని చూ, ముని 1

కరేణుసుతుండు సం. వి. అ. పుం. పాలకాప్యముని చూ. ముని 1

కరేటము సం. వి. అ. ... గంధద్రవ్యము చూ, ...

కరేరువు సం. వి. ఉ. పుం. 1. చెట్టు చూ, వృక్షము, 2 కోంతి చూ, వానరము

కరేట్టము సం. వి. అ. పుం. కర్కటకము * చూ, మృదుద్రుమము.

కరైకత్వము. సం. వి. అ. న. రెండుచేతులు ఒకటిగా చేర్చుట

కరోటకము. సం. వి. అ. న. బట్టలపెట్టె: చూ, పెట్టె.

కరోటము. సం. వి. అ. న. పుఱ్ఱె: చూ, శల్యము .

కరోటి. సం. వి. ఇ. స్త్రీ. —పై.—

కరోటీ. సం. వి. ఈ. స్త్రీ. —పై—

కర్కంధూ. సం. వి. ఊ. స్త్రీ. బదరి * చూ, రేఁగు 1

కర్కంధువు. సం. వి. ఉ. న. 1 —పై—, 2. రేఁగుపండు చూ, రేఁగు 1; 3 గంగరేఁగు * చూ, లికుచము

కర్కచిర్భటి. సం. వి. ఈ. స్త్రీ. నక్కదోస *. చూ, దోస

కర్కటకము. సం. వి. అ. పుం. 1 ఎండ్రకాయ చూ, పీత, 2 ఇక్షువు * చూ, రసాలము 3, 3. కర్కటకరాశి, కర్కటము, కర్కి చూ, రాశి. 2, అం 4 రాసులు పండ్రెండింటిలో నొకటి చూ రాసులు

కర్కటకరేఖ. పా. ఉత్తరాయణరేఖ, భూమధ్యరేఖకు ఉత్తరము 23½ అంశలదూరమునఁగల రేఖ (ట్రాపిక్ ఆఫ్ కాన్సర్)

కర్కటకశృంగి. సం. వి. ఈ. స్త్రీ. కర్కటకి * చూ, శృంగి

కర్కటకి. సం. వి. ఈ. స్త్రీ. గొడ్డుకాఁకర * చూ, కాఁకర

కర్కటచ్ఛద. సం. వి. ఆ. స్త్రీ. [illegible]* చూ, బరివెంక

కర్కటప్రియ. సం. వి. ఆ. స్త్రీ. ఉదకికి చూ, బచ్చలి.

కర్కటము. సం. వి. అ. పుం. 1 ఎండ్రకాయ చూ, పీత, 2 ఇక్షువు * చూ, రసాలము 3, 3 కక్కెర చూ, బకము, 4 నాఁగుదోస* చూ, దోస, 5 బూరుగుకాయ చూ, శాల్మలిశలాటువు, 6 కర్కటకరాశి చూ, రాశి. 2, 7. అభినయహస్తవిశేషము, రెండు చేతులవ్రేళ్ళను నొకటొకటిసందున నదికినట్లు గాఁగూర్చి పట్టినది చూ, వ్యంజకము 1, 8. రాపులుఁగు చూ, రాబందు; 9. రతిబంధములలో నొకటి చూ, రతిబంధము; 10. ఒకానొకచెట్టు చూ, వృక్షము, అం. 11. సంయుతహస్తములు ముప్పదిరెండింటిలో నొకటి: చూ, సంయుతహస్తములు

కర్కటముఖము. సం. వి. అ. న. విషవిద్యాతంత్రవిశేషము చూ, మాయము 1.

కర్కటరాశి. పా. కర్కటకరాశి చూ, రాశి 2

కర్కటశృంగిక. సం. వి. ఆ. స్త్రీ. చూ, శృంగి*

కర్కటాఖ్య. సం. వి. ఆ. స్త్రీ. —పై—

కర్కటాహ్వ. సం. వి. ఆ. స్త్రీ. —పై.—

కర్కటాహ్వము. సం. వి. అ. పుం. బిల్వ *. చూ, మారేడు

కర్కటాహ్వయ. సం. వి. ఆ. స్త్రీ. కులింగి * చూ, శృంగి.

కర్కటి. సం. వి. ఇ. స్త్రీ. ఇర్వారువు* చూ, దోస

కర్కటిని. సం. వి. ఈ. స్త్రీ. అంకపీలి*. చూ, మ్రానిపసుపు

కర్కటీ. సం. వి. ఈ. స్త్రీ. 1 ఇర్వారువు* చూ, దోస, 2 కర్కారు* చూ, దోస.

కర్కటీగర్భన్యాయము. పా. పీత పిల్లలు పుట్టిన తోడనే చచ్చునను రీతి

కర్కటువు. సం. వి. ఉ. పుం. పెద్దకక్కెర చూ, బకము.

కర్కము. సం. వి. అ. పుం. 1. అందము చూ, సౌందర్యము, 2 అద్దము చూ, ముకురము, 3 ఎండ్రకాయ చూ, పీత, 4 కుండ: చూ, భాండము 3, 5 తెల్లగుఱ్ఱము చూ, హయము, 6 అగ్ని చూ, నిప్పు, విణ 7. తెల్లనిది చూ, వర్ణము 6, 8 మంచిది చూ, సాధు, అం 9 వర్ణములు నాలుగింటిలో నొకటి చూ, వర్ణములు.

కర్కరము. సం. వి. అ. న. 1.=కంకర- కరకరి సున్నముగాఁ అగు కంకరఱాయి చూ, రాయి,

2 ఇనుపగుదియ చూ, ముద్గరము, పుం 3 అద్దము చూ, ముకురము, విణ. 4 కఠినమైనది. చూ, బెడిదము, 5 గట్టిది చూ, బెడిదము

కర్కరాంగము సం వి అ. పుం. కుంకటి పుడ్డంగి చూ, ఖాతవ్యూహము

కర్కరాంధకము సం వి అ పుం పాడు నుయ్యి చూ, నుయ్యి

కర్కరాక్షము సం వి. అ పుం ఏట్రింత చూ, వ్యాఘ్రాటము.

కర్కరాటుకము సం వి అ పుం పెద్ద కొక్కెర చూ, బకము

కర్కరాటువు సం వి ఉ పుం కడకన్ను చూ, నేత్రము 1

కర్కరాలము. సం వి అ పుం నెరిగురులు, ముంగురులు చూ, వెండ్రుక.

కర్కరాహ్వ సం వి ఆ స్త్రీ జెమ్ము* చూ, శమి

కర్కరి సం వి ఈ స్త్రీ. 1 కర్కటి* చూ దోస, ఆకు 2 అ 78, 2 గిండిచెంబు చూ, పాత్రము 6

కర్కరిక సం వి ఆ స్త్రీ 1 ఇక్షువు* చూ, రసాలము,3,2 గిండిచెంబు చూ, పాత్రము 6

కర్కరికము సం వి అ పుం గిండిచెంబు, నీటిచెంబు (అని కొందఱు) చూ, పాత్రము 6

కర్కరేటము సం వి. అ న మెడపట్టి గెంటుట చూ, గెంటుట

కర్కరేటువు సం. వి ఉ పుం, స్త్రీ పెద్ద కొక్కెర: చూ, బకము.

కర్కలి. సం వి. ఈ స్త్రీ కర్కటి *· చూ, దోస, 2. గిండి: చూ, పాత్రము. 6.

కర్కశ. సం. వి ఆ. స్త్రీ. 1. తేలుకొండి *· చూ, వృశ్చికము. 2; 2. బూరుగు *: చూ, [illegible]

కర్కశచ్ఛద. సం. వి ఆ. స్త్రీ. కోశాతకి * చూ, పొట్ల

కర్కశచ్ఛదము సం. వి. అ. పుం 1 -పై -, 2 పెద్దటేకు * చూ, శాకోటము

కర్కశదల సం వి ఆ. స్త్రీ ఒకానొక చెట్టు చూ, దగ్ధ *

కర్కశదలము. సం వి. అ పుం. చేదుపొట్ల * చూ పొట్ల

కర్కశము సం వి. అ. పుం 1 కంపిల్లము * చూ, గోవని, 2 కసింద *· చూ, బలుసు, 3 ఇక్షువు* చూ, రసాలము 3, 4 కత్తి చూ, రిష్టి. 2, 5 =కఱకు కెంపులయందలి గఱుకు: చూ, గఱుకు, 6 మరకతదోషము చూ, రత్నము 1, 7 విదుర్మురత్నము చూ, రత్నము 1, విణ 8 కనికరములేనిది, చూ, నిర్దయ, 9 కఱకైనది చూ, బెడిదము, 10 గట్టిది చూ, బెడిదము, 11 తెగువగలది చూ సాహసము, 12 నొప్పించునది చూ, గుసరి

కర్కశవాక్యము. సం వి అ న కఠినోక్తి, చూ, పలుకు. 2

కర్కశిక సం వి. ఆ స్త్రీ అడవిరేగు * చూ, రేగు 1

కర్కశుఁడు సం. విణ అదయుఁడు చూ, నిర్దయుఁడు

కర్కసారము సం వి అ . (పెరుగుతోఁ గలిపిన) పేలపిండి చూ, సాదము (1)

కర్కాటకశృంగి సం వి ఈ. స్త్రీ చూ, రూ-కర్కటకశృంగి *.

కర్కాటకబ్రాహ్మణులు పా. బొంబాయి రాజధానిలోచేరిన సతారాకు దక్షిణమున కృష్ణకోయన యను నదులు సంగమించుచోట నుండు కర్హాడ యను పురమువలన వీరికీపేరు కలిగినది వీనిని పరశురాముఁడు ఒంటె ఎముకలనుండి సృష్టించెననియు ఖారద్వాజ,

కౌశిక, వత్స, కౌండిన్య, కశ్యప, వశిష్ఠ జమ
దగ్ని, విశ్వామిత్ర, గౌతమ, అత్రి యను
పది గోత్రంబులు గలవారనియు సహ్యాద్రి
కాండమునఁ జెప్పుచున్నది చూ, బ్రాహ్మ
ణులు

కర్కాటకి సం. వి ఈ స్త్రీ 1 తీఁగె *. చూ లత 1, 2 చూ, కర్కటకశృంగి *.

కర్కారుకము సం. వి అ. పుం కళింగము * చూ, పుచ్చ.

కర్కారుకి సం వి. ఈ స్త్రీ. ముల్లుదోస* చూ, దోస

కర్కాసువు సం. వి ఉ పుం. కూష్మాండము* చూ, గుమ్మడి.

కర్కి సం వి న్, ఇ. పుం కర్కాటకరాశి చూ, రాశి 2.

కర్కోటకము సం వి అ. పుం 1 బిల్వ * చూ, మారేడు, 2 తేలు చూ, వృశ్చికము. 3 నాగుపాము చూ, సర్పము, 4 విషవిశేషము చూ, విసము 1

కర్కోటకి సం వి ఈ. స్త్రీ 1. పెద్దబీఱ* చూ, బీఱ 2, 2 కుమారి* చూ, కలబంద, 3 అల్లితీఁగె, అల్లిగుంప * చూ, పద్మకందము, 4 మట్టుకాఁకర * చూ, సుషవి 1

కర్కోటకుఁడు సం వి అ పుం దోసకారి చూ, వ్యాఘ్రుఁడు 2.

కర్కోటము సం వి. అ పుం 1. నాగుఁబాము చూ, సర్పము, 2 మట్టుకాఁకర * చూ, సుషవి 1

కర్కోటి. సం వి ఈ స్త్రీ దేవదాంగి * చూ, దేవతాళిము

కర్కోటిక. సం వి అ స్త్రీ చూ, కర్కటకశృంగి *.

కర్కోలకము. సం. వి అ న. తక్కోల*. చూ, వైజయంతి 4. (రూ-కక్కోలకము.)

కర్కోలికము. సం. వి. అ న. —పై.—

కర్చూరకము సం వి. అ పుం ఒట్టికసింద * చూ, షడ్గ్రంథ

కర్చూరము సం వి. అ. పుం. 1 —పై.—; 2. బంగారు చూ, లోహము. 1.

కర్జకాయ దే వి. కరంజమను భక్ష్యము చూ, భక్ష్యము.

కర్జకారుఁడు. దే. వి. ఓడవాఁడు చూ, సరంగు

కర్జము. వై వి =కార్యమ్ చూ, పని. 2.

కర్ణ. సం వి. ఆ. స్త్రీ. ఒకానొకచెట్టు: చూ, సువర్ణావళి.

కర్ణకండువు సం. వి. ఉ. పుం ఒకానొక చెవిరోగము చూ, బాధిర్యము.

కర్ణకీటి సం వి ఈ స్త్రీ ఒకానొక పురుగు, కీటకవిశేషము చూ, పురుగు.

కర్ణక్ష్వేడము సం. వి అ పుం. ఒకానొక చెవిరోగము చూ, బాధిర్యము.

కర్ణగూథకము. సం. వి అ, పుం. —పై—

కర్ణగూథము సం వి అ న. గులిమి చూ, గులివి

కర్ణజపులము. సం వి అ న. —పై —

కర్ణజలూక. సం వి. ఆ స్త్రీ చెవిజోరుపాము చూ, సర్పము. (రూ- కర్ణజలౌకము)

కర్ణజలౌకము సం వి స్ పుం —పై—

కర్ణజాహము సం వి. అ న చూ, చెవిగూబ

కర్ణజిత్తు సం వి త్ పుం అర్జునుఁడు చూ, విజయుఁడు. 1.

కర్ణదర్పణము సం వి అ పుం తాటంకము చూ, భూషణము 2.

కర్ణదుందుభి సం వి ఇ స్త్రీ. 1 ఒకానొక పురుగు చూ, పురుగు, పా 2 (టెంపెనం) చెవుగూబలోని ధ్వనినాకర్షించు పలుచనిపొర

కర్ణధారుఁడు. సం. వి. అ పుం. ఓడంగి. చూ, సరంగు.

కర్ణపత్రిము సం. వి. అ. న. చెవికమ్మ చూ, భూషణము. 2

కర్ణపర్వము సా. భారతపర్వములు పదునెనిమిదింటిలో నొకటి చూ, పర్వములు "క అను పమబలులగు కర్ణా, ర్జునవీరుల శౌర్యమహిమ శోభిల్లంగా, నెనిమిదియగు పర్వంబిది, యునఁ బరగుం గర్ణపర్వ మతిహృద్యంబై"

కర్ణపాళి సం. వి. ఈ. స్త్రీ. చూ, కర్ణపత్రము

కర్ణపుష్పము. సం. వి. అ. పుం. ప్రియాళము* చూ, మోరటి.

కర్ణపూరకము సం. వి. అ. పుం. తుంగ* చూ, తృణము. 1

కర్ణపూరము సం. వి. అ. పుం. 1 అసోగము* చూ, హేమపుష్పము, 2 కడప * చూ, నీపము, 3 పుష్పాదులచేఁ జేయఁబడిన చెవికమ్మ చూ, భూషణము 2; 4 దిరిసెనము* చూ, శిరీషము, 5 నల్లగలువ * చూ, పద్మము. 1

కర్ణప్రతినాహము సం. వి. అ. పుం. చెవిరోగములలో నొకటి చూ, బాధిర్యము

కర్ణఫలము సం. వి. అ. పుం. ఒకానొక చేప చూ, మత్స్యము 1

కర్ణమచ్ఛము సం. వి. అ. పుం. ధార్మికలక్షణము చూ, లక్షణము 1

కర్ణమలము సం. వి. అ. న. గులిమి చూ, గులివి

కర్ణము సం. వి. అ. న. 1 చెవి చూ, శ్రోత్రము, 2 =కన్నము, గోడకన్నల చూ, రంధ్రము. 1, 3 చుక్కాని చూ, ఏలి 2, సా. 4 కోణము, మూల (ఏంగిల్.)

కర్ణముకురము. సం. వి. అ. పుం. తాటంకము, చెవికమ్మ: చూ, భూషణము. 2

కర్ణములు. అం.1. పురుషలక్షణాంగములు ఏఁబదిరెనిమిదింటిలో నొకటి, ఇవి హ్రస్వములైన మహాభాగుఁడగు దీర్ఘములైన మధ్యముఁడు. రోమమున్న సుఖి. మచ్చెగలిగిన ధార్మికుఁడగు. చూ, లక్షణాంగములు, 2 స్త్రీలక్షణాంగములు ఏఁబదిరెనిమిదింటిలో నొకటి; ఇవి శ్రీకారములఁబోలినను చక్కిలములవలె నుండినను భాగ్యవతియగు. రోమములేకున్న భోగియగు మెలికలును కుడిసుడియున్న సద్వృత్తశాలియగు శంఖములవలెనున్న దుశ్శీలురాలగు రోమమున్న నుగనితోఁ బోరుచుండును. పల్లనిచుచ్చియున్న పుత్రవతియు సుఖవతియు నగు. అతిస్థూలములై యనిఁజంపును చూ, స్త్రీలక్షణాంగములు, సా 3. వీనికి ఉపమానములు —శ్రీకారములు, నవసంఖ్య, చక్కిలములు

కర్ణమూలము సం. వి. అ. న. చూ, చెవిగూబ

కర్ణమూలావర్తము సం. వి. అ. పుం. స్త్రీసౌభాగ్యలక్షణము చూ లక్షణము. 1.

కర్ణమోటి సం. వి. ఈ. స్త్రీ. చాముండాదేవి సప్తమాతృకలలో నొకతె చూ, మాతృకలు

కర్ణరంధ్రము సం. వి. అ. న. చూ, చెవిగూబ

కర్ణరసాయనము జా. చెవులకింపైనది "వాని పాట కర్ణరసాయనముగానున్నది"

కర్ణరోగబాలకుఁడు సా. నవాంశకుండలియందలి కారకాంశరాశి యందు కేతువు ఉన్నయెడల కర్ణచ్ఛేదమైనను, కర్ణరోగమైనను గలుగును తృతీయాధిపతి యున్న రాశ్యధిపతి కేంద్రములనుండి పాపగ్రహసంబంధముండినను కర్ణరోగజాతకుఁడగును

కర్ణలత సం. వి. ఆ. స్త్రీ చెవితమ్మె చూ, భూషణము. 2

కర్ణవంశము. సం. వి. అ. పుం. పొడవగు మంచెము చూ, మంచెము.

కర్ణవర్జితము. సం. వి. అ. పుం. 1.పాము చూ, సర్పము; విశ. 2. చెవిలేనిది.

కర్ణవిట్టు. సం వి క్. పుం. గులిమి చూ, గులివి.

కర్ణవేధని. సం. వి ఈ. స్త్రీ అంకుశము చూ, సృణి

కర్ణవేష్టకము సం. వి. అ. న. కుండలము, పురుషుల చెవిపోగులు చూ, భూషణము 2.

కర్ణవేష్టనము సం. వి అ న —పై.—

కర్ణసంస్రావము. సం వి అ. పుం చెవిరోగము చూ, బాధిర్యము

కర్ణస్ఫోటం. సం. వి ఆ స్త్రీ. త్రిపుట * చూ, బొల్లిబూసర.

కర్ణాందువు సం. వి ఊ పుం చెవికమ్మ చూ, భూషణము 2.

కర్ణాకర్ణి పా విఁకివరుస.

కర్ణాగ్రవర్తి అం అశుభావర్తములలోనొకటి చూ, అశుభావర్తములు

కర్ణాటం అం కర్ణాటదేశము చూ, దేశము (రూ- కర్ణాటము) (తద్భ-కన్నడము)

కర్ణాటకులు సా శైవబ్రాహ్మణులలోని పంచద్రావిడులలో నొకతెగ కన్నడభాషమాట్లాడు దేశమందలిబ్రాహ్మణులు కర్ణాటకులు. వీరిలో అరవతొక్కు-అను బ్రాహ్మణులు, ఆరిచిబ్రాహ్మణులు, కన్నడబ్రాహ్మణులు, కుమ్మెబ్రాహ్మణులు నగిబ్రాహ్మణులు, హొబ్బగబ్రాహ్మణులు అనిఆఱువిధములు చూ, బ్రాహ్మణులు

కర్ణాటచతుష్పద పా ఒకానొకవృత్తము చూ, వృత్తము 1, అప్ప. 4, ఆ 286

కర్ణాతు అం, విన్నాణములలో నొకటి చూ, విన్నాణములు

కర్ణానుజుఁడు సం. వి అ పుం యుధిష్ఠిరుఁడు చూ, ధర్మరాజు 1

కర్ణాభరణకము సం. వి. అ పుం. రేల* చూ, ఱేల.

కర్ణార సం. వి. ఆ. స్త్రీ అంకుశము: చూ, సృణి

కర్ణారి. సం. వి ఇ. పుం. కిరీటి. చూ, విజయుఁడు. 1.

కర్ణాస్ఫాలనము. సం వి అ. పుం.ఏనుఁగు చెవి కొట్టుకొనుట చూ, ఝలఝల.

కర్ణి సం. వి. ఈ. స్త్రీ 1 కదళి * చూ, రంభ 2, న్ పుం 2. రేల * చూ, ఱేల; 3. ఒకానొకకొండ చూ, పర్వతము.

కర్ణిక. సం వి ఆ. స్త్రీ. 1 చెవికమ్మ చూ, భూషణము 2, 2 చూ, తొండము చివర, 3. తామరదుద్దు చూ, మిద్దె (చూ, పద్మము. 1), 4 నడిమిఁవ్రేలు చూ, మధ్యము; 5 ఒకరకము బాణము చూ, బాణము. 1, 6. అగ్నిమంథని * చూ, వైజయంతి. 1, 7 పిన్నగోరఁట * చూ, గోరఁట, 8. కుట్టని చూ, శంభళి

కర్ణికము. అం 1 ఆసనములు ముప్పదింటిలో నొకటి చూ, ఆసనములు, 2. బాణాగ్రములు పదింటిలోనొకటి చూ, బాణాగ్రములు

కర్ణికాచలము సం వి. అ. పుం సుమేరుపర్వతము చూ, పర్వతము

కర్ణికారము సం వి అ పుం. 1. రేల* చూ, ఱేల, 2 అక్షోటము * చూ, కొండగోనుగు (దీనికి దోహదక్రియ సల్లాపము.), 3 గోఁగు * చూ, న్రుదుద్రుమము

కర్ణికి సం వి న్ పుం. ఏనుఁగు. చూ, హస్తి.

కర్ణీరథము సం. వి. అ. పుం. బాలక్రీడాది శకటము చూ, శకటము 1.

కర్ణీసుత సం వి. ఆ స్త్రీ గ్రామదేవత చూ, మహాలక్ష్మి 3

కర్ణీసుతుఁడు సం వి. అ. పుం. కంసుఁడు: చూ,మూలదేవుఁడు.

కర్ణుఁడు సం. వి. అ. పుం. 1. కుంతి పెద్ద కొడుకు, కుంతికి కన్యకావస్థయందు సూర్యుని వలనఁబుట్టిన కొడుకు చూ, రాధేయుఁడు

కర్ణేందువు. సం వి ఉ పుం 1 చెవినగ చూ, భూషణము. 2, 2. కర్ణపరిదేశము.

కర్ణేజపుఁడు సం. విణ చాడీగొట్టు చూ, తంటలమారి 1.

కర్ణ్యము సం. వి అ. న గులిమి చూ, గులిని

కర్త స. వి ఋ పుం 1 బమ్మ, నలువ చూ, బ్రహ్మ. 1, విణ. 2 కొరకుఁడు చూ, పనివాఁడు, అం. 3 కారకములారింటిలోనొకటి, కర్త = క్రియయందు స్వాతంత్ర్యముకలది చూ, కారకములు

కర్తనము సం వి. అ న 1 కత్తిరించుట చూ, ఛేదనము, 2 స్త్రీలు రాట్నము వడుకుట చూ, ఉద్కుటము, 3 స్త్రీలు గానముచేయుట, 4. తుంగ * చూ, తృణము 1

కర్తరి సం వి ఈ స్త్రీ 1. కత్తెర గా, బాణము. 1, 2 = కత్తెర ధరణి మూఁడునాలుగు పాదములయందును, కృత్తికయందును, రోహిణి మొదటిపాదమునందును సూర్యుఁడుండు కాలము చూ, కత్తెర, అం. 3 ఏకవింశతి మహాదోషములలో నొకటి చూ, ఏకవింశతి మహాదోషములు

కర్తరీముఖము సం వి. అ పుం. 1 అభినయహస్తవిశేషము అనఁగా బొటనవ్రేలి వంచి చూపుడు వ్రేలి మొదటఁగూర్చి ఉంగరపు వ్రేలిని వంచి చూపుడు నడిమివ్రేళ్ళను కత్తెరవలె పట్టినది చూ, వ్యంజకము. 1, అం. 2. అసంయుతహస్తములు నలుబదిరెండింటిలో నొకటి: చూ, అసంయుతహస్తములు.

కర్తరీస్వస్తికము. సం. వి. అ. పుం. 1. చూ కర్తరీముఖము. 1; అం. 2, సంయుతహస్తములు ముప్పదిరెండింటిలో నొకటి చూ, సంయుతహస్తములు

కర్తలాణము. సం వి అ పుం. = కర్తలాన- కర్తలాని తెల్లనిగోరిజీకుఁ దోఁకయు వెండుక్రిందలునుగిల నల్లగుఱ్ఱము వై 6, ఆ. 96. (ఉచ్చైశ్రవముతో దిని సరిఁబోల్చి తెల్లనియని విశేషణ మిచ్చియుండుట త నిక్కుఁడనిది యశ్వమాత్రపరమని యొఱుఁగునది) · చూ. హయము.

కర్తవ్యము సం. విణ చేయఁదగినది కరణీయము

కర్తారి సం వి ఈ స్త్రీ మెట్టవంగ * చూ, వంగ

కర్త్రిక సం వి అ స్త్రీ క్షుద్రఖడ్గము చూ, ఖ 2

కర్తృప్రత్యయము అం. (ప్రకృతి, జీవాత్మ, పరమాత్మ చూ, ప్రత్యయము

కర్తృత్వము సం వి అ . 1 కర్తృభావము కారకత్వము, 2 కర్తృధర్మము

కర్త్రి సం వి ఈ స్త్రీ = కత్తి చూ, కత్తి 2

కర్త్రి సం వి ఈ స్త్రీ = కత్తియ 1 ఆఁడుది చూ, స్త్రీ 2 క్రియగూవలె చూ, స్త్రీ

కర్దటము. సం వి అ పుం తామరగుంప * చూ, పద్మకంగము

కర్దమము సం వి. అ . 1 ంసుఁడు చూ, మాంసము, పుం. 2 పంకము చూ, బురద.

కర్దమి సం వి ఈ. స్త్రీ. చైత్రపూర్ణిమ. చూ, పున్నమ

కర్దము. సం వి అ పుం. పంకము · చూ, బురద

కర్దముఁడు. సం. వి.అ. పుం. కర్దముఁడను పేరుగల బ్రహ్మ: చూ, బ్రహ్మ. 1.

కర్దృమి సం. వి. ఈ. స్త్రీ. అష్టాపది * చూ, మల్లె. 1

కర్పటధారి సం విశ 1 మాసినగుడ్డలు ధరిం చినవాఁడు కర్పటికుఁడు, 2. ఊరజోగి చూ, యాచకుఁడు.

కర్పటము సం. వి అ పుం 1 బట్ట చూ, వస్త్రము, 2 = చినిఁగినబట్ట చూ, వస్త్రము, 3. మాసినగుడ్డ మా, వస్త్రము, 4. సన్నా సులగుడ్డ చూ, వస్త్రము. (తద్భ-కప్పడము) (రూ-కరపటము-పటి)

కర్పటికుఁడు సం. విశ చూ, కర్పటధారి

కర్పణి. సం వి. ఈ స్త్రీ చిఱుపాల * చూ, మను పాల.

కర్పరము సం వి అ పుం 1 =కప్పెర పుర్రె చూ, శల్యము. 1, 2 = కప్పెర వెడల్పు ముఖముగల పెద్దపాత్రము చూ, పాత్రము.6, 3 = కప్పెర బిచ్చగానిగిన్నె చూ, పాత్రము. 6, 4. ఒకరకముబాణము చూ, బాణము 1, 5 = కప్పలి ఓడ చూ, వఁడము (పురుషోత్తమకవీయము)

కర్పరాలము సం. వి. అ పుం. అక్షోటము * చూ, కొండగోంగు

కర్పరి సం వి ఈ. స్త్రీ మాౖనిపసుపువండిన అంజనవిశేషము చూ, రసాంజనము

కర్పరికాతుత్థము సం. వి అ. న. —పై —

కర్పాసము సం. వి అ. పుం. న రూ-కార్పాసము * చూ, పత్తి

కర్పాసి సం వి. ఈ. స్త్రీ రూ- కార్పాసి* —పై —

కర్పూర. అం 1 తైలములలో నొకటి చూ, తైలములు, 2. అంజనములలో నొకటి చూ, అంజనములు (కర్పూరాంజనము)

కర్పూరకము సం వి అ పుం 1. ఒల్లికసింద* చూ, వద్దగ్రంథ, 2 అంకపీలి *. చూ, మాౖనిపసుపు

కర్పూరగంధి సం వి. ఈ స్త్రీ.=కప్పురగంధి చూ, స్త్రీ.

కర్పూరతృణము. సం. వి అ న. వాసనగడ్డి * చూ. తృణము. 1

కర్పూరతైలము సం వి అ న చూ, కప్పురపునూనె

కర్పూరనాళిక. సం వి ఆ స్త్రీ. పక్వాన్నవిశేషము చూ, సాదము (1)

కర్పూరభోగి సం. వి న్ న = కప్పురభోగి.

కర్పూరమంజరి. పా ఈగ్రంథమును కాళిదాసు రచించెను మఱియు ఓపదేవుఁడు కూడ విరచించెను

కర్పూరమణి సం వి ఇ పుం ఒకరకము పాషాణము చూ, సౌవీరము

కర్పూరము సం వి. అ పుం, న = చూ, కప్పురము, అం 2 గంధములు యెనిమిదింటిలో నొకటి చూ, గం, ములు.

కర్పూరవంగ వా వి సీమవంకాయ, రామములగ (టొమేటో)* చూ, ంగ

కర్పూరవేదిక సం వి ఆ స్త్రీ కైలాసము చూ, పర్వతము

కర్పూరసిలాజిత్తు పా ఇంగుకుశుద్ధి —కర్పూరసిలాజిత్తు తామరతూళ్ళ రసముతోగాని కలువతూళ్ళరసముతోగాని ఒకజాము నూరిన శుద్ధి

కర్పూరస్నేహము సం. వి అ. న చూ, కప్పురపునూనె

కర్పూరాది అం చూర్ణములుపదునాఁడింటిలో నొకటి చూ, చూర్ణములు

కర్ఫరము సం వి అ పుం అద్దము చూ, ముకురము

కర్బరము సం వి. అ పుం. పెద్దపులి చూ, శార్దూలము 1

కర్బరి. సం. వి ఈ. స్త్రీ 1 గౌరి: చూ,

పార్వతి. 1, 2 ఆఁడుపులి చూ. శార్దూలము. 1 (రూ-కర్బురి)

కర్బురుఁడు. సం వి. అ. పుం రూ-కర్బురుఁడు. నైరృతి చూ, మూలతోఁకు

కర్బుదారకము సం. వి అ. పుం. విరిగి* చూ, శ్లేష్మాతకము

కర్బుదారము. సం వి అ. పుం. కాంచనము *. చూ, దేవకాంచనము.

కర్బుర సం వి. అ. స్త్రీ కలిగొట్టు * చూ, పాలి. 2

కర్బురటము. సం వి అ. పుం చూ, కర్బురాగము *.

కర్బురాగఫలము సం వి. అ పుం చూ, సోఁకుఁడుము *

కర్బురము సం వి అ 1. ల[illegible] చూ, నీరు 1, 2. రూ-కర్బూరము- కార్బూరము, బంగారు చూ, లోహము 1 [illegible]. 3 [illegible] చూ, పాపము, 4 [illegible] విరిసనము చూ [illegible] 6, 5 [illegible] [illegible] చూ, [illegible], విశే 6 [illegible] లగి చూ, [illegible] 6

కర్బురశిలాజతువు సం వి [illegible] చూ, శిలాజిత్తు

కర్బురసువర్చ్యము సం వి [illegible] పుం లక్క చూ, లక్క

కర్బురి సం వి ఈ స్త్రీ చూ రూ-కర్బురి.

కర్బురుఁడు సం వి అ పుం చూ, రూ-కర్బురుఁడు (రూ-కర్బూరుఁడు)

కర్బూరకము సం వి. అ. న అంకసిలి* చూ, మ్రానిపసుపు.

కర్బూరము సం. వి. అ. న. 1 రూ-కర్బురము బంగారు: చూ, లోహము. 1, 2. అరిదళము: చూ, హరిదళము; పుం. 3. కటి, నల్లని అతివస *: చూ, విష, 4. ఒట్టెకసింద * పద్గ్రంథి.

కర్బూరుఁడు సం. వి. అ. పుం చూ, రూ-కర్బురుఁడు.

కర్మ సం వి. న్. న 1. చేయుట. దేనిని, దేనిని మొదలగు ఆకాంక్షలపైవచ్చు సమాధానము చూ, కర్త, 2 =కర్మము బాబు చూ, లేఖ. 3, అం 3 కారకములు ఆఱింటిలో నొకటి, క్రియాగ్రములయొక్క ఫలమునకాధారమైనది చూ, కారకములు, 4. [illegible]వాద్యములు ఆఱింటిలో నొకటి చూ, [illegible]వాద్యములు.

కర్మంది సం వి అ పుం యతి చూ, ముని. 1.

కర్మకరి. సం వి. ఈ స్త్రీ 1 వెలకుఁగొల్చు [illegible] చూ, [illegible], 2 బింబిక * చూ, దొండ, 3 [illegible] * చూ, సర్వ

కర్మకరుఁడు సం విశే 1 పరిచారకుఁడు చూ, సేవకుఁడు 1, 2 [illegible] చూ, [illegible]యుఁడు, 3 కూలివాఁడు చూ, [illegible]ంబళకాఁడు

కర్మకారుఁడు సం వి అ. పుం 1 ఇనుముపని చేయువాఁడు అయస్కారుఁడు, కమ్మరకాఁడు (తె ప) — కనుసురి కమ్మతీఁడు, కమ్మర, కమ్మరివాఁడు, కమ్మరి, క[illegible]ఁడు క[illegible]ల-రూ-క[illegible], [illegible], విశే.2. అమిజికాఁడు చూ, వెట్టివాఁడు

కర్మకీలకుఁడు సం. వి అ పుం చాకలి చూ, రజకుఁడు

కర్మక్షముఁడు సం విశే పనియందు నేర్పరి చూ, పనివాఁడు.

కర్మజదేవతలు అం దేవతలు అయినగురిలో నొకరు చూ, దేవతలు.

కర్మజము. సం. వి అ పుం. 1. కర్మయుగము చూ కలియుగము, 2. వటము*: చూ, మఱ్ఱి; విశే. 3. క్రియాజన్యము.

కర్మఠుఁడు. సం. విణ. నెలవేఱుదాఁక నొకపని చేయువాఁడు. చూ, పనివాఁడు.

కర్మణిప్రయోగము. అం ప్రయోగములు నాలుగింటిలో నొకటి: చూ, ప్రయోగములు

కర్మణ్యా. సం వి ఆ స్త్రీ. జీతము చూ, వేతనము 1

కర్మణ్యభుజుఁడు సం విణ, జ్ కూలివాఁడు చూ, సంబళకాఁడు

కర్మణ్యము సం విణ 1 కర్మయోగ్యమైనది, కర్మార్హము, 2. క్రియాపూర్వమైన కర్మార్హము

కర్మత్రయము అం 1 పుణ్యము, పాపము, పుణ్యపాపమిశ్రమము చూ, త్రయము, 2. ఆగామి, సంచితము, ప్రారబ్ధము చూ త్రయము.

కర్మధారము. సం వి అ పుం, పట్టిక చూ గాఁగిలి 1.

కర్మధారయసమాసము పా ఇందుగల రెండు పదములలో నొకటి విశేషణము ఒకటి విశేష్యమునై యుండును ఉదా - నల్లఁగలువ, కృష్ణసర్పము, మయూరవ్యంసకము చూ, సమాసము 1, దీనికి సంబంధించిన సమాసములు —

1. విశేషణపూర్వపద కర్మధారయము,
2 విశేష్యపూర్వపద కర్మధారయము,
3 విశేషణోభయపద కర్మధారయము,
4 ఉపమానోత్తరపద కర్మధారయము,
5 ఉపమానపూర్వపద కర్మధారయము,
6. సంభావనాపూర్వపద కర్మధారయము,
7 అవధారణపూర్వపద కర్మధారయము.

కర్మఫలము. సం. వి అ న 1 కర్మవిపాకము, 2 కర్మరంగఫలము

కర్మభువి. సం వి ఊ స్త్రీ. నల్లనేల: చూ, భూమి. 1.

కర్మభూమి. సం. వి. ఇ స్త్రీ చూ, ఆర్యావర్తము

కర్మము సం. వి న్. న 1 ఆఱుసంజ్ఞగలది: చూ, షట్కర్మము, 2 కార్యము, పని చూ, ప్రయోజనము 1

కర్మములు అం 1. ఇవి. 16 —గర్భాధానము, పుంసవనము, సీమంతము జాతకర్మము, నామకరణము, అన్నప్రాశనము, చౌలము, ఉపనయనము, ప్రాజాపత్యము, సౌమ్యము, ఆగ్నేయము వైశ్వదేవము, గోదానము, సమావర్తనము, వివాహము, అంత్యకర్మము (16), 2 తర్కశాస్త్రమునందలి పంచవిధ కర్మములు —అపక్షేపణము, ఆకుంచనము, ప్రసారణము గమనము, ఉత్క్షేపణము, 3 షట్కర్మములు —యజనము, యాజనము, అధ్యయనము, అధ్యాపనము, దానము, ప్రతిగ్రహము. (6), 4 కర్మములు —కాయికకర్మ, వాచికకర్మ, మానసికకర్మ. (3)

కర్మమూలము సం వి అ న దర్భ * చూ, తృణము 1.

కర్మమోటి సం వి ఈ స్త్రీ శివుని పరిచారికలలో నొకతె చూ, పరిచారిక

కర్మయుగము సం వి అ న చూ, కలియుగము

కర్మయోగము అం యోగములు రెండింటిలో నొకటి చూ, యోగములు.

కర్మరంగము సం వి అ పుం, స్త్రీ. ఒకానొక చెట్టు చూ, వృక్షము

కర్మరహితుఁడు. సం విణ చూ, పనిలేనివాఁడు

కర్మరి సం వి ఈ స్త్రీ. తుకాక్షీరి *. చూ వంశరోచన

కర్మవజ్రుఁడు సం. వి అ. పుం. అడుగు పుట్టువు చూ, శూద్రుఁడు

కర్మశీలుఁడు. సం. విణ ఫలముకలిగినను లేకు

ష్ఠను కార్యమును జేయు స్వభావము కల వాఁడు కార్మ్ముఁడు

కర్మశూరుఁడు సం. విణ చూ, కర్మక్షముఁడు

కర్మసంచయపురి. అం పురులు ఎనిమిదింటిలో నొకటి చూ, పురులు

కర్మసచివుఁడు సం వి అ. పుం రాచకార్యము కంటె తక్కిన ప్రయోజనములయందు జాగరూకుఁడై యుండువాఁడు

కర్మసన్న్యాసికుఁడు. సం వి అ పుం యతి చూ, ముని 1

కర్మసమర్థుఁడు. సం విణ పనియందు సమర్థుఁడు చూ, సమర్థుఁడు

కర్మసాక్షి సం వి ఇ పుం. చేయుపనుల సాక్షి చూ, సూర్యుఁడు.

కర్మహీనుఁడగు విప్రుఁడు అం నిగ్రహములు ఏడింటిలో నొకటి చూ, నిగ్రహములు

కర్మాగారము సా, పరిశ్రమాలయము

కర్మారము సం వి అ పుం వెదురు* చూ, వేణువు

కర్మారుఁడు సం వి అ పుం. కమ్మరి చూ, కర్మకారుఁడు

కర్మార్హము సం విణ చూ కర్మణ్యము

కర్మార్హుఁడు సం వి అ. పుం మనుజుఁడు చూ, మనుష్యుఁడు.

కర్మాలయము సా కర్మాగారము

కర్మి సం వి. న్ పుం 1 నాగరంగము* చూ, నారింజ, 2 మనుజుఁడు చూ, మనుష్యుఁడు, 3. అంతరంగము చూ, హృదయము 2; 4. ఒడలు చూ, శరీరము, 5 కొలువుకాఁడు చూ, సేవకుఁడు. 1

కర్మిణి. సం వి ఈ. స్త్రీ చూ, పూర్వమీమాంస.

కర్మిష్ఠుఁడు సం. విణ. కర్మయందు అధికనిష్ఠ గలవాఁడు.

కర్మువు. సం. వి. ఉ. న. పని చూ, ప్రయోజనము. 1.

కర్మేంద్రియపంచకము అం. వాక్కు, పాణి పాదము, పాయువు, ఉపస్థ (5): చూ, ఇంద్రియములు

కర్మేంద్రియపురి. అం. పురులు ఎనిమిదింటిలో నొకటి చూ, పురులు.

కర్మేంద్రియములు అం. వికారములు పదునారింటిలో నొకటి చూ, వికారములు.

కర్వటము సం. వి అ. న. 1. కోటచేతను అగడ్తచేతను దుర్గమమైన ప్రధాననగరము చూ, దేశము, 2 రెండువందల గ్రామములమధ్య నుండు మనోజ్ఞమైన గ్రామము 804 గ్రామములలో ముఖ్యగ్రామమని కొందఱు 400 గ్రామములలో నుండదగు గ్రామమని కొందఱు (త్రికాండశేషము) (రూ-ఖర్వటము.) చూ, దేశము

కర్వము సం వి అ పుం. ఎలుక చూ, మూషికము

కర్వరము సం వి అ పుం పెద్దపులి చూ, శార్దూలము

కర్వరి సం. వి ఈ స్త్రీ 1 గౌరి చూ, పార్వతి 1 2 ఇంగువమ్రాను* చూ, హింగువు 1

కర్వురుఁడు సం వి అ పుం రక్కసుఁడు చూ, రాక్షసుఁడు 1,

కర్వలి దే వి గాలి చూ, వాయువు (రూ-కయువలి)

కర్శము సం వి అ పుం ఒట్టుకసింద* చూ, పద్ద్రింఘ

కర్షకుఁడు. సం విణ 1 ఈడ్చువాఁడు చూ, తిగుచువాఁడు, 2 దున్నుకొని బ్రదుకు వాఁడు చూ, వ్యవసాయి.

కర్షచక్రము. సం. వి. అ. పుం. కత్తులసాన: చూ, సాన. 2.

కర్షణము. సం వి. అ. న. 1. ఈడ్చుట. చూ, లాగు 3, 2.=కరిసెనము దున్నుట చూ, వ్యవసాయము 2. 3 ఒఱపిడి చూ, పీడనము

కర్షణి. సం వి. ఇ స్త్రీ 1. కులట చూ అంకులాఁడి, ఈ. స్త్రీ 2. చిఱుపాల * చూ, మనుపాల.

కర్షఫల సం. వి అ. స్త్రీ ఉసిరిక *: చూ, శ్రీఫలి. 1.

కర్షఫలము సం. వి అ పుం తాఁడి * చూ, విభీతకము

కర్షము సం. వి అ. పుం, న. 1=కరిసె, అరపలము, పదునాఱుమాషముల యెత్తు చూ, ఫలము 1, (ముప్పావుతులమెత్తు అని పురుషోత్తమకవీయము), పుం 2 ఒరయిక చూ పీడనము

కర్షాపణము సం వి అ పుం పదునాఱుమాషములయెత్తు వెండినాణెము, ఎనిమిది చిన్నములయెత్తు వెండినాణెము. రూ-కార్షాపణము-కార్షాపణకము-కార్షికము)

కర్షిణి సం. వి ఈ స్త్రీ చిఱుపాల* చూ, మనుపాల

కర్షువు సం వి ఊ స్త్రీ. 1 కాలువ చూ, నది, 2 యజ్ఞార్థమైనదుక్కి. చూ, వ్యవసాయము. 2, 3 వార్తాకము * చూ, వం౯, 4 ఏఱు చూ, నది, ఉ పుం 5 పిడకనిప్పు చూ, నిప్పు

కర్సనము వై వి. 1=కర్షణము రూ-కరిసెనము. భార. శాం 1, ఆ. 31 చూ, వ్యవసాయము. 2, 2.=ఘర్షణము రూ-కరిసెనము చూ, పీడనము.

కర్హి. సం. అవ్య. ఎప్పుడు. చూ, ఎన్నఁడు 3.

కఱ. వై. వి 1.=కాలిః, నలుపు, హరి పూ. 8, ఆ. 156: చూ, వర్ణము 6, (రూ-కఱియ-కఱి-కఱియ-కఱ్ఱి-కఱ్ఱి- కారియ- కారు-కాఱియ.) (పురు-క)2 మరక, హరి. పూ.5, ఆ 120 చూ, మఱక. (రూ-కఱ్ఱ-గఱ్ఱ.)

కఱకంచుచీర ద్వ. వి చిత్రవర్ణపుకోక. చూ, వస్త్రము

కఱకంఠుఁడు వై వి.=గరళకంఠుఁడు. చూ, శివుఁడు (రూ-కఱకంఠుఁడు)

కఱకంఠుఁడు వై. గ్రా వి.—వై.—

కఱకంఠతలమానికము ద్వ గ్రా వి చందమామ చూ, చంద్రుఁడు

కఱకంఠతలయేఱు. ద్వ. గ్రా వి.—వై —

కఱకరి వై. విణ (కఱకు + అరి) 1= కర్కశ, కఠినుఁడు చూ, వ్యాధుఁడు 2, 2. సేర్పరి. స్వా 4, ఆ 7 చూ, సమర్థుఁడు.

కఱకఱ. దే వి కంటుట పొద్దుపొడుచుట ఒరయుట తఱుగుట నమలుటలోనగువాని యందగు ధ్వన్యనుకరణము చూ, హాహాహా

కఱకటి దే వి. 1. బలాత్కారము చూ, బలవంతము, 2 బాధ, ఆము 5, ఆ. 61 చూ, దుఃఖము

కఱకు వై వి. 1=కర్కరమ్ గట్టి, హరి ఉ. 7, ఆ 183 చూ, బెడిదము, 2 కర్క. రూ-కఱుకు చూ, గఱుకు, వై విణ 3=కర్కర. గట్టి "కఱకునేల." చూ, బెడిదము, 4 రూ- కఱుకు. పరుసఁదనము "కఱకుమాట" మొ చూ. పరుషము.

కఱకుఁదనము. వై వి=కర్కరమ్ గట్టి చూ, బెడిదము

కఱకుగిలు వై అ క్రి =కర్కర. గట్టిదగు. కవిక 5, ఆ. 110 చూ, బిరుసగు.

కఱకుటమ్ము ద్వ. వి. రూ- కఱుకుటమ్ము వాఁడిగలబాణము చూ, బాణము. 1

కఱకుట్లు దే వి. బ శూల్యము చూ, మాంసము. (రూ-కఱుకుట్లు-కఱ్ఱకుట్లు-కఱ్ఱుకుట్లు.)

కఱకుసున్నము. ద్వ. వి. ఇసుక. స్వా. 5, ఆ 38 చూ, సికత 4.

కఱకులు. వై. వి. బ. పరుషవచనము చూ, పరుషము. 2.

కఱచు దే స. క్రి. 1. అలవాటుచేయు. చూ, వాడుకపడు, 2. కాటుచేయు. భార ఆది. 3, ఆ 208 చూ, మూకొను

కఱచుట దే వి. పంటితోకొటికి గాయపఱచుట. చూ, కాటు

కఱటి. దే విశే 1 దబ్బఱకాఁడు, "క. మతి యెఱిఁగి యెఱుఁగనొల్లని, కఱటిం దెలుపంగ" భార ఆది 4, ఆ. 72, హరి పూ 9 ఆ 224. చూ, వంచకుఁడు, 2 కుత్సితుఁడు చూ, వ్యాధుఁడు 2, 3 అజ్ఞాని చూ, మూర్ఖుఁడు

కఱత. వై వి 1= కృత చేష్ట చూ, పని 2, 2. చెడుపని, లక్ష్మీ 4, ఆ 135 చూ, దుశ్చేష్ట.

కఱతలాఁడు వై. విశే =కృత (కఱతలు + ఆఁడు) చెడువ్యాపారము లవాఁడు, హరి పూ 5, ఆ 245 చూ, వ్యాధుఁడు 2.

కఱద వై వి =1 బుద్ధి చూ, బుద్ధి, 2 మాట చూ, వ్యాఖ్యాతము 2

కఱదు. దే. వి. మోసము చూ, వంచన

కఱదూపము వై వి కాలధూపము ధుంధుమారము భీ 3, ఆ 45 చూ, పొగ.

కఱనూనె ద్వ వి (కఱ్ఱ + నూనె) మ్రానితైలము చూ, తైలము

కఱపు. దే వి. 1. చెడుబోధ "గీ శకునికఱపు విని యసన్మార్గవృత్తికిఁ జొచ్చి యిట్టియెడరు తెగఁ జేకొనియె." భార. భీష్మ. 1, ఆ 30. చూ, బోధనము; స. క్రి. 2. ఎఱిఁగించు. చూ, బోధించు.

కఱపుట. దే వి. తెలియఁజేయుట చూ, బోధనము

కఱయి. దే వి. నలుపు చూ, వర్ణము 6

కఱవ. దే. వి ఒకానొక మూలిక* చూ, వృక్షము.

కఱవాడు దే వి 1. ఎండినచేఁప చూ, మత్స్యము. 1, 2 సిగబంతి చూ, భూషణము. 2.

కఱవు. దే వి 1 కాటకము, భార శాంతి. 4, ఆ 73, రామా 5, ఆ 148 చూ, దుర్భిక్షము, (ప్రకృతి — ఖర్వ పురుషోత్తమకవీయము) 2 పూరింపుకష్టనపుడు యేర్పఱచు కొనిన మితి, అచ్చ బాల, కాం 21

కఱి వై వి 1 = కాలం నలుపు చూ వర్ణము 6; 2 పసుగాని, చూ, భగము 12, 3 ఇంద్రుఁడు చూ, వేలుపుఱేఁడు, విశే. 4. నల్లనిది చూ, వర్ణము 6

కఱిచిలుకు ద్వ వి ఉండసురియ అను బాణము చూ, బాణము 1

కఱిచేడియ ద్వ వి గౌరి. చూ, పార్వతి 1

కఱినేల ద్వ వి ముప్పదిరెండుకుంటలపొలము చూ, భూమి 1

కఱిపక్షము వై వి = కాలపక్ష నెలయందలి రెండవ సగభాగము చూ, బహుళపక్షము.

కఱిమొన ద్వ వి కన్నుయొక్క మొన చూ, మొన

కఱిమొల. ద్వ వి అడ్డుకుతగిలించు నాగవాసము చూ, నాగవాసము

కఱియ. వై విశే= కాల. నల్లనిది. పాండు. 5, ఆ 268. చూ, వర్ణము 6.

కఱియావు. ద్వ. వి. నల్లనిఆవు. చూ, ధేనువు

కఱివేము ద్వ. వి. కాలశాకము, కరివేఁపాకు: చూ, బల. (రూ—కరివేఁపు)

కటివేలుపు. ద్వ. వి. కృష్ణుఁడు, నల్లనయ్య: చూ, విష్ణువు. 1. (రూ-కటివేల్పు)

కటివేల్పుడాకన్ను. ద్వ. వి. విష్ణువునకు వామ నేత్రము, చందురుఁడు చూ, చంద్రుఁడు.

కటివేల్పురిక్క. ద్వ వి శ్రవణము, తూపు రిక్క, తూపురూపురిక్క చూ, నక్షత్రము 1

కటివేల్పునిల్లాలు. ద్వ వి లచ్చి చూ, లక్ష్మి 1

కటివేల్పుతాయి. ద్వ వి కప్పుతాయి, నీలము చూ, రత్నము. 1.

కఱు దే. వి. 1. తీక్ష్ణము చూ, తీండ్రము, 2 చూ, రూ- కరుకు, 3 రూ-కఱకు చూ, పరుషము; 4 తాయిలోనగువానికిఁ గలుగఁ జేసెడు కఱకు చూ, గఱుకు, 5 బీరము చూ, శౌర్యము, స కి 6 ఒరయు, స్వా. 4, ఆ 58 చూ, రుద్ధ 1

కఱుకుటమ్మి. ద్వ వి చూ, రూ-కఱకుటమ్ము

కఱుకుట్లు దే. వి బ చూ, రూ- కఱకుట్లు చంద్రా. 6, ఆ 100

కఱుక్కు. దే వి. నఱకుటయందగు ధ్వన్యనుకరణము, ఉ. రా 7, ఆ 211 చూ, హూహూ.

కఱుకోల దే వి: చూ, రూ- కఱుగోల (వా)

కఱుగోల దే. వి (కఱ్ఱు + గోల) 1 వాఁత వేసెడు యినుపకమ్మి చూ, చేంపుడుఁగోడు పు, 2 నాఁగటిదుంపకొన నమర్చెడు ఇనుప కమ్మి కఱుకోల, కఱ్ఱు, కొఱు, నక్కు, (సం ప) — కుశి, కూటము, కృషకము- రూ- కృషికము

కఱుకు వై. వి.= కృతీ, నేర్పు, ఉ రా. 2, ఆ. 60, హరి. ఉ 10, ఆ. 251, ప్రబొ 3, ఆ 52 చూ, సామర్థ్యము 1

కసుఁగంను. దే. వి (కసురు + కందు) 1 నలుపు, మై. 1, ఆ చూ, వర్ణము 6,

2 పసిపాప, పా 3, ఆ. 38 చూ, శిశువు (రూ-కందువు-కందు.) (పురు-క)

కసుగందు. దే అ క్రి మిక్కిలివాడు, సై. 4, ఆ 34; భీ 4, ఆ. 46

కసుగందులు దే. వి. బ. మిక్కిలి వాడుటలు, కళా. 4, ఆ. 103. చూ,వసివాళ్లు.

కసుగాయ దే. వి. లేతకాయ. చూ, కలా టువు 2.

కసుగు. దే అ క్రి. 1. నలఁగు. "ద్వి. విసిగినఁ గసిగిన వెడనిద్రనొంది, నుసలిన నుసలిన" పారిజ్ఞా 2, భా 1541 చూ, కీడిలియగు, అం. పేర్చి. 2. నలఁగఁజేయు చూ, నలఁచు, 3. బాధపెట్టు, నవ 2, భా చూ, బాధించు. 4 నిర్మలమొనరించు చూ, సుద్దు 1.

కసుతుఁడు. సం. వి అ. పుం బ్రహ్మకొడుకు చూ, కజుఁడు.

కసుబా అన్య దే తాలూకాలోని ప్రధానపట్టణము చూ, దేశము

కసుమాలము సై విణ =కశ్మలము గలి ము. కాశీ 7, ఆ 206, నిర్వ 10, ఆ 122 (ఇక్కడ మలినమగుగా పొపుపుచుని [illegible] ము), చూ, మలినము (రూ-కసటు-మసటు-మసడు) (పురు-క)

కసురు దే వి 1 రూ-కసుగాయ "సెం పసిన పండు కాయ కసురేమి నుబ్బెను నేరి తించు." రా. యు, కాం (దీనికి వృత్తవుం దంత్యవర్ణలోపమును లేత [illegible] గమును గలుగును. "కసుఁగందు, కసుగాయ, కసు గాఁపు పూప వయసుమిటారి" మొ) చూ, కలాటువు. 2, 2 చూ, రూ-కసరు 2-3-4-5, అ. క్రి. 3. చూ, రూ-కసరు. 6; స క్రి 4: చూ, రూ-కసరు. 7.

కసూనుఁడు. సం. వి. అ. పుం. వెన్నునికొడుకు. [illegible]

కసెచేరలు. దే. వి. చొక్కాయబొందులు.

కసెము. సై వి. 1.=కచ్ఛ. రూ-కస్సెము, నీళ్లు చిదచిదమనెడు నేల : చూ, భూమి. 1; 2 =కషాయః. రూ-కస్సెము. ఒగరు: చూ, రసము.

కసేరుక. సం. వి ఆ. స్త్రీ వెన్నెముక చూ, కల్యము 1.

కసేగవు సం వి ఉ, పుం —సై.—

కసేవకుఁడు సం వి. అ పుం కుత్సితసేవకుఁడు: చూ, సేవకుఁడు 1.

కసైంధవము సం వి అ. పుం. నీటిగుఱ్ఱము చూ, వాయువు

కసోదరుఁడు సం వి అ పుం కుత్సితసోదరుఁడు చూ, సహోదరుఁడు

కస్తి సై వి 1 =కష్ట వను, ఉ, రా 6 ఆ 251 చూ, దుఃఖము, 2 =కష్ట. ఆపద చూ ఆపత్తు (రూ-కసటు-కిసమిస)

కస్తురి సై వి 1 =కస్తూరి లేడి పోక్కిలి; కళా 8, ఆ 223 చూ, మృగమదము, 2 కస్తూరి, దిక్కు, పేరు చూ, సివఁగి. 2.

కస్తురిపట్టెలు సై వి 1 [illegible] రూ-కస్తురిపట్టెలు చూ, సంధ్య, 2. ధాన్య విశేషము, [illegible] 1, ఆ చూ, ధాన్యము (రూ-కస్తురిపట్టెలు)

కస్తురిపట్టెలు సై. వి బ —సై —

కస్తురిపసుపు సై [illegible] గంధహరిద్ర చూ, వర్గము 6.

కస్తురిపిల్లి. సై వి. ఖనుఁగుపిల్లి చూ,మార్జాలము.

కస్తురిపల్లిచీర దే వి స్త్రీవస్త్ర విశేషము చూ, వస్త్రము

కస్తురిపీణియ. సై. వి. కస్తూరియుండెడి బొంకబొడ్డు, మృగనాభి "వ. కస్తురిపీణియలును, బిల్లిగడ్డలును." భల్లా. 8, ఆ: చూ, మృగమదము.

కస్తూరి సం. వి ఈ. స్త్రీ 1.=కస్తురి. చూ, మృగమదము. (వాతరోగులకు మందు. నరముల బలహీనత పోఁగొట్టును.), 2. కస్తురి పిల్లి చూ, మార్జాలము, 3. ఒకానొక నది చూ, నది, 4. పల్లము. చూ, రంధ్రము. 1, 5 ఆఁడుదానినుదురు చూ, లలాటము, అం 6. గంధములు ఎనిమిదింటిలో నొకటి చూ, గంధములు, దే. వి. (1) ఱక్క పేరు, సా. 1, ఆ. 92. చూ, సివఁగి. 2.

కస్తూరినిగరాలు. ద్వి. వి. బ, ఒకరకము వడ్లు చూ, ధాన్యము.

కస్తూరిపట్టెలు. ద్వి వి బ —పై—

కస్తూరిపసుపు. పా. చూ, మామిడిఅల్లము *.

కస్తూరిబెండ పా చూ, లతాకస్తూరి*

కస్తూరిమల్లిక. సం వి ఆ స్త్రీ చూ, మృగమదవాస *

కస్తబ్ధుఁడు సం విణ గర్వితుఁడు చూ, పొగరుఁబోతు

కస్థిరము. సం వి అ న తగరము చూ, లోహము 1.

కస్మలము సం విణ రూ-కశ్మలము కలఁకఁబాఱినది చూ, మలినము 3

కస్యపస్మృతి అం మూలస్మృతులు పదుమూఁడింటిలో నొకటి చూ, మూలస్మృతులు

కస్సెము వై వి =చూ, రూ-కసెము

కహకహా. సం. వి. ఆ స్త్రీ రాక్షసహాసనమునందగు ధ్వన్యనుకరణము, స్వా 4, ఆ 95, కాశీ. 7, ఆ 29. చూ, హహాహహా

కహారము. సం వి అ పుం. నిట్రాడు చూ, స్తంభము 1.

కహల. సం వి ఆ స్త్రీ. నఫీరి, కాహలి చూ, వీణె.

కహ్లారము. సం. వి అ. న. 1 తెల్లకలువ * చూ, పద్మము. 1, 2 రూ-కహారము చూ, స్తంభము. 1.

కహేల. సం. వి. ఆ. స్త్రీ జలక్రీడ. చూ, విలాసము 1.

కహోళుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక ముని: చూ, ముని. 1.

కహ్లారము. సం వి. అ. పుం మిక్కిలి పరిమళము గల కలువ *. చూ, పద్మము 1.

కహ్వము. సం వి. అ పుం. వక్కుకొంగ చూ, బకము.

కళ సం వి ఆ స్త్రీ. రూ-కల 1. ముప్పది కాష్ఠలకాలము, 540 ఱెప్పపాట్లుగల కాలము. (8సెకనులు.) (కాష్ఠ=$\frac{4}{15}$=18 ఱెప్పపాట్లకాలము.), 2 చంద్రునిలో పదునారవభాగము బో, 3 పాలు చూ, భాగము.1, 4. ఉషి చూ, వడ్డి, 5 స్త్రీరజస్సు చూ, రేతస్సు 1, 6 చిత్తరువువ్రాయుట లోనగు శిల్పులపని చూ, శిల్పము, 7. తాళప్రమాణమునందెనిమిది నిమిషములకాలము, 8 చూ, పదియాఱు, 9. బ. వాత్స్యాయనుఁడు చెప్పిన యఱువదినాలుగు బాహ్యక్రియలు, 10, బ ఆలింగనము, ముద్దుపెట్టుట మొదలగు నఱువదినాలుఁగభ్యంతరక్రియలు, 11. చదువు చూ, విద్య, 12 కూర్పుట చూ, సంధానము. 1, 13 బలువు చూ, భారము 1, న. 14 పురుషునిరేతస్సు చూ, రేతస్సు 1, పుం 15 పిన్నవరగోఁగు చూ, పీలువు, 16 అజీర్ణము చూ, రోగము 1, విణ 17. అవ్యక్తమధురధ్వని చూ, స్వరము 2, అం 18 తాళాధ్యాయములోని కాలప్రాణములు పండ్రెండింటిలో నొకటి చూ, కాలప్రాణము, చూ, తాళము 2, దే వి. (1) సొమ్మ "గీ హరియురంబందెఁ గెంపు, సమరసంభ్రమము కళనొందె." చంద్రా 1, ఆ చూ, మూర్ఛ, (2) ఉపశాఖ, రెమ్మ "సీ. దక్షిణహస్త పద్మంబులఁ దాల్చి సలలితంపుఁ బువ్వారు కళలతోడ" ఫర. 3, ఆ: చూ, శాఖ. 1.

కళంకము. సం. వి. అ. పుం చూ, రూ- కలంకము

కళంకిబ్రాహ్మణులు పా నాగపూరుజిల్లాలోఁ గానంబడుదురు. పూర్వాచారము నుద్ధరించు నెన్నికఁగలిగి ప్రవర్తించుచుందురు వీరినితర బ్రాహ్మణులు నింద్యులుగా నెంచి కళంకీలను పేరు వ్యాప్తిచేసిరి చూ, బ్రాహ్మణులు

కళంకు దే వి చూ, రూ- కలంకు (తద్భవమని పురుషోత్తమకవీయము)

కళంబము. సం. వి అ. పుం అమ్ము, రూ -కలంబము చూ, బాణము 1

కళకళము సం వి అ. పుం= కోలకోల రూ- కలకలము చూ, స్వనము 2

కళకొంతులు పా తెలివితేటలు.

కళత్రభావము అం భావములు పండ్రెండింటిలోనొకటి చూ, భావములు

కళత్రము సం వి అ న 1 పెండ్లాము చూ, భార్య, 2 నితంబము చూ, పిఱ్ఱ, 3 కోట చూ, ప్రాకారము

కళపెళ దే వి ఉడుకుటయందగు ధ్వన్యనుకరణము, రసి 4, ఆ 162 చూ, హూహూ

కళబుట్టు దే అ క్రి మూర్ఛిల్లు చూ, సొమ్మసిల్లు.

కళబుట్టుట. దే వి అగసాటు చూ, మూర్ఛ.

కళభము సం. వి అ పుం రూ- కలభము. 1 ఏనుఁగుగున్న చూ, హస్తి, 2 ముప్పదియేండ్ల ఏనుఁగు చూ, హస్తి.

కళమము. సం. వి అ పుం వరిపైరు చూ, సస్యము

కళలు. అం. 1. శబ్దరత్నాకరములోనివి. — 64 — ఇతిహాసము, ఆగమము, కావ్యము, అలంకారము, నాటకము, గాయకత్వము, కవిత్వము, కామశాస్త్రము, దురోదరము, దేశభాషాలిపిజ్ఞానము, లిపికర్మము, వాచకము, అవధానము, స్వరశాస్త్రము, శాకునము, సాముద్రికము, రత్నశాస్త్రము, రథాశ్వగజకౌశలము, మల్లశాస్త్రము, సూదకర్మము, దోహదము, గంధవాదము, ధాతువాదము, ఖనివాదము, రసవాదము, జలవాదము, అగ్నిస్తంభము, ఖడ్గస్తంభము, జలస్తంభము, వాక్స్తంభము, వయస్తంభము, వశ్యము, ఆకర్షణము, మోహనము, విద్వేషణము, ఉచ్చాటనము, మారణము, కాలవంచనము, పరకాయప్రవేశము, పాదుకాసిద్ధి, వాక్సిద్ధి, ఘుటికాసిద్ధి, ఐంద్రజాలికము, అంజనము, దృష్టివంచనము, స్వరవంచనము, మణిమంత్రౌషధాదిసిద్ధి, చోరకర్మము, చిత్రక్రియ, లోహక్రియ, అశ్మక్రియ, మృత్క్రియ, దారుక్రియ, వేణుక్రియ, చర్మక్రియ, అంబరక్రియ, అదృశ్యకరణము, దూతీకరణము, మృగయ, వాణిజ్యము, పాశుపాల్యము, కృషి, ఆసవకర్మము, ప్రాణిద్యూతకౌశలము, 2 గ్రంథసంజ్ఞాదర్పణములోనివి — 64. — అక్షరలక్షణ, అలంకార, ఇతిహాస, మీమాంస, తర్కశాస్త్ర, స్త్రీలక్షణ, పురుషలక్షణ, అశ్వలక్షణ, గజలక్షణ, గోలక్షణ, కన్యావాద, విషవాద, బలవాద, రసవాద, ధాతువాద, బ్రహ్మవాద, మృషావాద, ముద్రాగరుడ, క్షాత్ర, కర్మ, భూతశిలాపాత, అశ్వవైద్య, గజవైద్య, పశువైద్య, నరవైద్య, ఇంద్రజాల, మహేంద్రజాల, గోకర్ణ, గంకర్ణ, తృణావధాన, శబ్దావధాన, భూజావధాన, ఘంటావధాన, హస్తపాలన, నయనసంజ్ఞ, భాషావిశేష, భ్రమణ, మోహన, విద్వేషణ, ఉచ్చాటన, ఆకర్షణ, అంజన, అదృశ్య, భృగుమత, భేతాళమత, ఆయుధాభ్యాస, వాస్తుశాస్త్ర, శిల్పిశాస్త్ర, రథారోహణ, గజారోహణ, అశ్వారోహణ, రోగశాస్త్ర, భరతశాస్త్ర, మోహస్తంభన,

వయస్తంభన, అగ్నిస్తంభన, జలస్తంభన, ఖడ్గస్తంభన, ఘుటికాసిద్ధి, పాదుకాసిద్ధి, మంత్రసిద్ధి, పరకాయ, ప్రవేశ, దూరదృష్టి, దూరశ్రవణంబులు 3. కళలు — ఔపరిష్టము, దంతక్షతము, నఖక్షతము, సంప్రవేశనము, గళస్వనము, పురుషలీల, చుంబనము, కౌఁగిలి (ఇవి అఱువదినాలుగుభేదములయ్యె) 4 తాళప్రాణములు పదింటిలోనొకటి చూ, తాళప్రాణములు,(చూ, తాళము. 2) పా. 5 ద్రుతమంతమందు లేని శబ్దములు కళలు (I విభక్తులలో డు, ము, వు, లు, కూర్చి, కై, పట్టియొక్క సంబోధనములు కళలు, II. సమాపకక్రియలలోఁ బ్రథమోత్తమపురుష బహువచనంబును, మధ్యమపురుషంబునందు భయవచనంబులును, భూతార్థకబహువచనము కళలు, III అసమాపక క్రియలలోఁ క్త్వార్థకములు కళలు ఉ వచ్చి, రాక, చేసి, చేయక, చూచి, చూడక మొదలైనవి; IV. అర్థకములందుఁగళలు)

కళలుండుస్థలములు. అం. పాడ్యమి మొదలు పదునాఱుదినములలో కళలుండు స్థలములు — 1 తల, 2 ఎదుటిరొమ్ము, 3 చేతులు, 4 కుచములు, 5 తొడలు, 6 నాభి, 7 నొసలు, 8 కడుపు, 9 పిఱుఁదు, 10 వీఁపు, 11 చంకలు, 12 యోని, 13 మోఁకాళ్ళు, 14 పిక్కలు, 15 పాదములు, 16 బొట్టనవ్రేలు (శుక్లపక్షమున బొట్టనవ్రేలు మొదలుగ నెక్కుచు కృష్ణపక్షమున శిరము మొదలుగ దిగుచుండును.)

కళవరము. దే వి. మల్లబంధవిశేషము "గీ కళవరానకుఁజొచ్చి డొక్కరముపాత్తి " ఉ, హరి. 3 ఆ. 69. చూ, మల్లశాస్త్రము.

కళవసము దే. వి చర్మము. రూ- కళాసము. "చర్మనామము కళాసము కళవసమున" ఆం. భా, ద్వి. బ్ర. 177: చూ, తోలు. 1.

కళవళపడు. ద్వ. అ క్రి (కళవళము + పడు) 1 కలఁతపడు; జై 6, ఆ 151; సాసం. 5, ఆ 14 చూ, సంక్షోభించు, 2 తొట్రుపడు· చూ, సంభ్రమించు

కళవళపాటు ద్వ వి (కళవళపడుట) 1. కలఁతపాటు, నీలా 3, ఆ 14 చూ, స్థలనము 2, 2. తొట్రుపాటు "వేఁడుచుఁబోయిరెంతయుంగళవళపాటుతో " చూ, సంభ్రమము.

కళవళము దే. వి 1. తొట్రుపాటు, కాశీ 5, ఆ. 66 చూ, సంభ్రమము 1, 2 కలఁత, హరిశ్చ 5. ఆ 72 చూ, సంతాపము

కళవళించు దే అ క్రి 1 కలఁతపడు, హరి పూ 8, ఆ 176 చూ, సంక్షోభించు, 2. తొట్రుపడు, ఉ, హరి 5, ఆ 270 చూ, సంభ్రమించు.

కళాంజి దే వి తమ్మపడిగము చూ, పాత్రము. 6 (కలాచీశబ్దతద్భవమని పురు-కవీయము)

కళాజీవనిక అం. తంత్రములు అఱువదినాలుగింటిలో నొకటి చూ, తంత్రములు

కళానిధి సం. వి ఇ పుం చెందురుఁడు చూ, చంద్రుఁడు

కళాపూర్ణోదయము పా పింగళిసూరన్న విరచితము (16 శతాబ్ది)

కళామాంసి సం. వి ఈ స్త్రీ పృదుఫల * చూ, ద్రాక్ష

కళాయి దే. వి 1 గంగాళము చూ, పాత్రము 6, (నీలిమందు కాచెడు గంగాళము అనిశ. ర) 2. ఇత్తడిపాత్రములులోనగువానికిఁ బూసెడు సీసపుపూఁత· చూ, పూఁత 3 (రూ- కలాయి)

కళావతి చూ, రూ- కలావతి.

కళావర్త అం. అశుభావర్తములలో నొకటి చూ, అశుభావర్తములు.

కళావిలాసము ప్రా ఇదినన్నె చోడదేవకవి విరచిత గ్రంథము. (12 వ శతాబ్ది)

కళాశాస్త్రము అం సుగుణములు ఇరువదియెని మిదింటిలో నొకటి చూ, సుగుణములు

కళాసగందవడి. ద్వ. వి సున్నములోనగునది చూ, లేపము

కళాసము దే. వి చూ, రూ-కళవసము, నై 6, ఆ. 115.

కళాసారము అం శివప్రోక్తములగు చతుష్షష్టి తంత్రములలో నొకటి చూ, తంత్రములు

కళాసించు దే. అ క్రి నిర్వేదించు, విక్ర 5, ఆ 61 చూ, వేసరు 2

కళాస్థానములు అం బొట, వ్రేలికొన, అఱకాలు, పడము, మోకాటిచిప్ప, భగము, బొడ్డు, ఱొమ్ము చన్ను, పెం, కంఠము, చెక్కిలి, పెదవి, కనుఱెప్పు, నుదురు, తల (15)

కళింగ సం గ అ స్త్రీ 1 ఆడుపాది చూ, స్త్రీ; 2 కరక్కటిశృంగి *. చూ, శృంగి, అం 3 దేశములు ఏబదియాఱింటిలోనొకటి చూ, దేశము

కళింగకము సం వి అ పుం కొండిసెగత్తులు* చూ, మన్నికము

కళింగము సం వి అ న 1 కొండిసెకోడు* చూ, మన్నికము, 2 ఉర్వారుకము * చూ, పుచ్చ, 3 కూరకటిపుంగ చూ, భృంగరాజము 3, 4 వెరులియడుగు * చూ, పూతికరజము, అం 5 చూ, రూ-కళింగ 3

కళీయుఁడు సం. వి అ పుం కళీయుఁడను సర్పరాజు. చూ, సర్పము.

కళుకు. దే వి రూ-కళుక్కు. 1. కొంతి, యు.వి, ఆ. 98 చూ, వెలుతురు 1; 2 కిరణము చూ, మయూఖము. 1, 3. పక్షివిశేషము: చూ, పక్షి, 4 మార్గము కళా 1, ఆ.10 చూ, సురుము

కళేబరము సం. వి అ న మేను చూ, శరీరము

కళుక్కు. దే వి చూ, రూ-కళుకు

కళ్యము వై వి =ఖలీనః కళ్లెము. "సీ కళ్యాలఁబదిలఁబుగాని గుఱ్ఱంబులఁ గొత్తముట్టున కియ్య కొలఁ వెరవు," భాగ విరా 1, ఆ 95 చూ, వా (కళ్యాలు అని పురుషోత్తమకవీయము)

కళ్ల దే వి శైత్యముచే గట్టిపడినయుమ్మి, అచ్చకిపిక్కల, కాం 66 (ఇట్లు పరుసాదిగా కొన్ని గేశములందు వ్యవహారము) చూ, శ్లేష్మము

కళ్లు వై వి =ఖలం రూ-కళ్లాము చూ, ఖలము 4

కళ్లము వై వి = —వై—

కళ్లి దే వి చూ, కళ్ల "కళ్లి తెగిపడుటలేదు" (వాడుక)

కళ్లియము వై వి = కలికా రూ-కళ్లెము. "కత్తుల కళ్లియంవారి చుఁగా " కవిక 2, ఆ 72 చూ, వా

కళ్లె వై వి 1 = —వై—, దే వి 2 కళ్లి చూ, కళ్ల.

కళ్లెము వై వి =కలికా రూ-కళ్లియము చూ, వా "చిక్కుల గుఱ్ఱమునకు కక్కుల కళ్లెము."

కా

కా సం వి. ఆ స్త్రీ 1 కాకియఱచుటయం దగు ధ్వన్యనుకరణము, భార కర్ణ. 2, అ. 79 చూ, హూహూ, 2 సర్వనామ శబ్దము ఏ స్త్రీ, ఎవత చూ, స్త్రీ, విణ 3 కుత్సితశబ్దమునకు వృత్తియందువచ్చెడి ఆదేశము 'కాపురుషుఁడు." మొ, దే అవ్య (1) కదా, జై 1, అ 28 చూ, కద 3, దే ద్రి (2) ఇది అవధారణార్థకావ్యయము మీఁద వచ్చినపుడు ఇత్యర్థకమగును, భార అర 2, అ 14.

కాంక్ష. సం. వి అ. స్త్రీ. = కచ్చు కోరిక చూ, వాంఛ.

కాంక్షించు. సం, స. క్రి కోరు చూ, వాంఛించు

కాంక్షితప్రియము. సం వి అ. పుం. కాకాండము * చూ, చెప్పుతట్ట.

కాంక్షితము. సం విణ కోరఁబడినది

కాం సం వి. ఆ స్త్రీ. వస * చూ, విస

కాంగవీనము. సం. విణ కొఱ్ఱలుపండునేల చూ, భూమి 1.

కాంగేరుకి. సం. వి ఈ స్త్రీ నాగబల * చూ, బీఱ 2. (రూ-గాంగేరుకి)

కాంచనకదళి సం. వి ఈ స్త్రీ బంగారపు టనఁటి *· చూ, రంభ. 2.

కాంచనకము సం వి. అ న 1 అరిదళము చూ, హరిదళము, పుం 2. కాంచేనము * చూ, దేవకాంచనము

కాంచనకారిణి సం వి ఈ స్త్రీ.పిల్లపీఁచర * చూ, శతమూలి.

కాంచనక్షీరి సం. వి. ఈ. స్త్రీ. చిఱుపాల * చూ, మనుపాల.

కాంచనగిరి సం. వి. ఇ. పుం. బంగరుకొండ· చూ, పర్వతము.

కాంచనచ్ఛలము సం వి. అ. పుం. చంపకము*: చూ, సంపెఁగ.

కాంచనపుష్పకము సం. వి అ న. ఒకానొక చెట్టు చూ, ఆహుల్య.

కాంచనపుష్పి సం వి. ఈ స్త్రీ. గణికారిక*: చూ, సెల్లి

కాంచనము. సం వి అ న 1. బంగారు: చూ, లోహము 1, 2 కింజల్కము· చూ, పక్ష్మము 4, పుం 3 ఉమ్మెత్త * చూ, హాలాపుష్పము, 4 చంపకము చూ, సంపెఁగ, 5 = కాంచేనము * చూ, దేవకాంచనము, 6 అహికేసరము * చూ, నాగకేసరము, 7 పున్నాగము * చూ, పొన్న, 8. వటము * చూ, మఱ్ఱి, 9 అంజూరు *: చూ, మేడి, 10 పసుపు చూ, వర్ణము. 6

కాంచనారము సం వి. అ పుం.= కాంచేనము * చూ, దేవకాంచనము.

కాంచనాలము సం, వి అ. పుం —పై.—

కాంచనాహ్వయము. సం వి అ పుం. 1 అహికేసరము* చూ, నాగకేసరము, 2 ఉమ్మెత్త *· చూ, హాలాపుష్పము

కాంచని సం వి ఈ. స్త్రీ. పసుపు చూ, వర్ణము 6

కాంచనీయ సం వి. ఆ స్త్రీ. కపిలము చూ, వర్ణము 6 (పసుపుమీఱిన యెఱుపు)

కాంచి సం వి. ఈ స్త్రీ. 1 ఒంటిపేటగల ఆఁడుదాని మొలనూలు చూ, భూషణము 2, 2. గురివెంద * చూ, తులాబీజము, 3 =కంచి. ఒకానొక పట్టణము (చూ, కంచి) చూ, దేశము, 4 పుణ్యనగరములు ఏడింటిలో నొకటి. చూ, పుణ్యనగరములు, 5. క్షేత్రములు

ఇరువదినాలుగింటిలో నొకటి. చూ, క్షేత్రములు

కాంచికము, సం. వి. అ. న. రూ- కాంజికము. పులికడుగు : చూ, శుక్తము 1

కాంచీపదము. సం. వి అ పు. పిఱుఁదు చూ, పిఱ్ఱ.

కాంచీనము. వై వి = కాంచనము * చూ, కేసరకాంచీనము.

కాంచు. తే. స క్రి 1. చూచు. చూ, వీక్షించు, 2 సక్తమగు చూ, ప్రార్థించు 3. నీల్గాడు చూ, ప్రసవించు, 4. భాగ్యము పొందు, భాగ అర. 2, అ 101

కాంజి సం వి. ఈ స్త్రీ 1 పెద్దతుమ్మికి * చూ, తుమికి, 2 = గంజి. పులికడుగు చూ, శుక్తము. 1

కాంజిక. సం వి. ఆ స్త్రీ తిప్పతీఁగె * చూ, సోమవల్లి

కాంజికము సం వి అ. న చూ, రూ- కాంచికము.

కాంజికవటకము సం వి అ పుం ఒకరకము వడియము చూ, వడియము

కాంజీరము సం వి అ పుం కింపాకము * చూ, ముసిఁడి.

కాంటకము సం వి అ - ముండ్లసమూహము చూ, సితాగ్రము

కాంఠము సం విణ కంఠసంబంధమైనది

కాండకటుకము సం. వి అ పుం కాకర * చూ, సువవి 1

కాండకాండకము సం. వి అ పుం రెల్లు* చూ, తృణము 1

కాండకారము సం వి. అ. న. క్రముకము * చూ, పోఁక.

కాండకీలకము. సం. వి. అ. పుం. లోధ్రము*: చూ, లొద్దుగు.

కాండగుండము సం. వి అ. పుం. తుంగగడ్డి* చూ, తృణము 1

కాండగోచరము సం వి అ పుం. ఇనుపచువ్వగల బాణము. చూ, బాణము. 1

కాండజాత సం. వి. ఆ. స్త్రీ తిప్పతీఁగె చూ, సోమవల్లి.

కాండని సం వి. ఈ స్త్రీ నూక్ష్మపర్ణి, రామతులసి * చూ, తులసి

కాండతిక్తకము. సం వి అ పుం. నేలవేము* చూ, భూనింబము

కాండతిక్తము సం వి అ పుం.—పై —

కాండత్రితయము అం జ్ఞా - కర్మ - [illegible] నలు (లేక విజ్ఞానములు) [illegible]

కాండనీలము సం వి అ పుం [illegible] లొద్దుగు.

కాండపటము సం. వి అ పుం 1 = గండపడము అపటి, తెర చూ, వస్త్రము, 2 పరితీసిగ చూ, తెరచాఁప

కాండపుంఖ సం వి. ఆ. స్త్రీ తెల్లవెంపలి * చూ, వెంపలి

కాండపుష్ప సం వి ఆ స్త్రీ. మత్స్యాక్షి * చూ, పొన్నగంటి

కాండపుష్పము సం వి అ , [illegible]సుగంధి పుష్పవిశేషము.

కాండపుష్పి సం వి ఈ స్త్రీ మత్స్యాక్షి* చూ, పొన్నగంటి

కాండపృష్ఠము. సం వి అ. న కర్ణధనుస్సు చూ, బాణము 1 (రూ- కాలపృష్ఠము.)

కాండపృష్ఠుఁడు సం విణ 1 రూ- కాండస్పృష్ఠుఁడు ఆయుధకుఁడు. చూ, శస్త్రాజీవుఁడు, 2 తల్లిదండ్రులయొద్ద వెలకు కొనిన కొడుకు, క్రీతుఁడు చూ, - పుత్రుఁడు. 1, 3. పరాయికొలమునకుఁ జెందినవాఁడు

కాండము. సం. వి అ. పుం, న. 1. కావ్యపరిచ్ఛేదము, అమరము, రామాయణము మొదలగు వానిలోని భాగము చూ, సర్గము 1, 2. గుంపు చూ, సమూహము, 3 అమ్ము చూ, బాణము 1, 4 జలము చూ, నీరు, 5 ఆకుల ఈనె చూ, పర్వరీణము 6 = కాండ తామర లోనగువాని కాడ చూ, బిసము 1, 7 దారము చూ, సూత్రము. 1, 8 దుబ్బు చూ, పైరుదుబ్బు, 9 మోదుగు లోనగువాని చిగురు చూ, సమిధ, 10. బోదె చూ, మ్రాను, (బీజాంకురము వృద్ధిపొందినప్పుడు (రాడికల్) అను మొదటివేరు భూమిలోనికి ... వును (ప్లూమ్యూల్) అను మొదటిశాఖ ఎండను గాలిని వెదకికొనుచు భూమిపైకి వచ్చును దీనికే ప్రకాండమని పేరు దీని లోపలి నిర్మాణములు.— ప్రకాండములో నాలుగు భాగములు కలవు 1 పట్ట లేక పైపొర, 2 లోపలిపొర, 3 కఱ్ఱభాగము, 4 బెండుభాగము ఏకబీజదళ వృక్షములలో దవ భాగము మధ్యనుండును ద్వీబీజదళవృక్ష ... భాగము మధ్యనుండును), 11 ... చూ, హయము, 12 ఏకాంతము చూ, రహస్యము 1, 13 అదను చూ, సమయము 1, 14. కాకిదొండ * చూ, దొండ, పుం 15 ఎలుక చూ, మూషికము, విణ. 16 కీడ్పఁబడినది చూ, హీనము. 1

కాండములు అం బాలకాండము, అయోధ్యా కాండము, ఆరణ్యకాండము, కిష్కింధా కాండము, సుందరకాండము, యుద్ధకాండము, ఉత్తరకాండము (7) (ఉత్తరకాండము అధికము.)

కాండరుహా. సం. వి. ఆ స్త్రీ. తక్కాలి *: చూ, వైజయంతి. 4

కాండర్షి. సం. వి. ఇ. పుం. వేదకాండము విశేషముగా అధ్యాపకముచేసిన ముని చూ, ముని 1.

కాండవంతుఁడు. సం. వి. త్ పుం రూ-కాండీరుఁడు అమ్ములు ఆయుధములుగాఁ గలవాఁడు చూ, విలుకాఁడు.

కాండశర సం వి ఆ. స్త్రీ. తిప్పతెల్లు*. చూ, బాణము 1 (రూ-కాండశరము)

కాండసంధి సం. వి ఇ. పుం. ముడి చూ, బుడిపి

కాండస్పృష్టుఁడు. సం విణ చూ, కాండపృష్టుఁడు.

కాండహీనము సం వి అ న. నాగముస్తె * చూ, తృణము 1

కాండిక సం వి ఆ స్త్రీ 1. లంక ధాన్యము చూ, ధాన్యము, 2. నూఁగుదోస * చూ, దోస

కాండీరము సం వి అ. పుం 1. ఉత్తరేను * చూ, శైఖరికము, 2 ఏనుఁగుపిప్పలి*. చూ, పిప్పలి 1; 3 లతాప్రభేదము చూ, లత. 1

కాండీరి సం వి ఈ స్త్రీ 1 ఉత్తరేను * చూ, శైఖరికము, 2 మంజిష్ఠ * చూ, మంజిటి

కాండీరుఁడు సం విణ ధనుర్ధరుఁడు చూ, విలుకాఁడు (దండమును ధరించినవాఁడు. అని కొందఱు)

కాండేక్షువు సం. వి ఉ పుం. 1. గొలిమిడి* చూ, మొగబీఱ, 2 తెల్లు* చూ, తృణము 1

కాండేరి సం. వి ఈ స్త్రీ కామదూతిక * చూ, నాగదంతి

కాండేరితము సం. విణ. కాండముచేత చెప్పఁబడినది

కాండేరుహా. సం. వి. ఆ. స్త్రీ. తక్కాలి * చూ, వైజయంతి. 4

కాండ్రి దే వి. ఒకరకముగడ్డి చూ, తృణము. 1.

కాండ్రికాయ. వా ఈపదమును "చేదువుకొనక ముందు కాకరకాయ, చేదువుకొనిన పిదప కాండ్రికాయ" అను సామెతయందుపయోగింతురు.

కాండ్రించు వా. అ. క్రి. గట్టిగా గొంతుక చించుకొను

కాండ్రు. దే. వి పులి కూయుటయందగు ధ్వన్యనుకరణము స్వా.4,ఆ 8. చూ, హూహూ

కాంత. సం వి ఆ. స్త్రీ. 1 =గోతి. కోరఁదగిన ఆఁడుది చూ, స్త్రీ, 2 =గోతి ఆఁడుగి చూ, స్త్రీ, 3 అంకోలగిరి * చూ, ప్రియంగువు, వా. వి (1) మిక్కిలి కొంచెము (గోదావరీ మండలమున "కాంతి బెల్లము పెట్టుము" అని వాడుక.)(కాంతి=కాసంత-కాసింతి-కుల్లింత-కూసింత- కూస్తంత- కాస్తంగ ఇత్యాదులు తెలుచుగా వాడుచుందురు)

కాంతకుట్మలము సం వి అ పుం చిల్ల * చూ, సల్లకి

కాంతపక్షి సం వి. న్ పుం నెమలి చూ మయూరము

కాంతపుష్పము సం వి అ పుం కాంచనము* చూ, దేవకాంచనము

కాంతప్రదేశము పా అయస్కాంతము ఇనుపముక్కలను ఆకర్షించుటయును, ఇతర అయస్కాంతముల నాకర్షించుటయును, నిరాకరించుటయును గలదు. ఇట్టివ్యాపనము న్నప్పుడే ఈ కార్యములు కనఁబడు చున్నవి. కాని క్రియకర్మయముగా దూరము చేసినకొలఁది, ఆకర్షణశక్తి క్రమక్రమముగా తగ్గి తుదకు, కొంతదూరము వచ్చినతరువాత నేమియుకనఁబడదు. ప్రతి అయస్కాంతము కకు తనచుట్టును, అయస్కాంతత్వమును కనఁబడు ప్రదేశముండును. ఈ ప్రదేశము లోపలనే దీనిలక్షణములు కనఁబడు చున్నవి. ఈప్రదేశమునకు కాంతప్రదేశమని పేరు.

కాంతభస్మము పా శుద్ధిచేసిన అయస్కాంతములో నాలుగవపాలు గంధకముపెట్టి జిల్లేడుపాలను మర్దించి పిచ్చుకటు గొమ్మనగోరు పిండి ఆపరసమునను, మోదుగచెక్క రసమునను మర్దించి మూఁడుగఁ పుటములు పెట్టేది. పిచ్చుకటు అదేప్రకారము మూఁడు గజపుటములు పెట్టిన కాంతము భస్మమగును.

కాంతభస్మసిందూరము పా కాంతభస్మములో సగము ఇంగిలీకముపెట్టి దూలగొండ వేళ్ళ రసముతో మూఁడుదినములు మర్దించి యొత్తి ముద్ద మూసచేసి అందులో యీ మర్దించిన కాంతభస్మము పెట్టి ఆమీఁదను చీలమన్ను ఇచ్చి మూఁడు గజపుటములు పెట్టిన అయస్కాంతము బాలసూర్యునితో సమముగ సిందూరించును

కాంతము సం వి అ పుం 1. ఇనుము చూ, లోహము. 1, 2 రాయి చూ, రాయి (చంద్రకాంత సూర్యకాంత శబ్దములకును, తెల్పరాయి శబ్దములకును వెనుకవచ్చునపుడు) రాయి (చంద్రకాంతము, సూర్యకాంతము, అయస్కాంతము మొ వీనియర్థములు ఆయారాయి శబ్దములకడఁ జూడుము), 3 సూదంటురాయి గా రాయి, 4. వసంతుడు * చూ, ఫేనల ము 2, 5 పొత్తము * చూ, మామిడి, 6 ఇల్లు చూ, సదనము 1, విణ 7 సొగసు చూ, సౌందర్యము.

కాంతముశుద్ధి పా అయస్కాంతము నిమ్మపండ్ల పులుసులోను కలిలోను, పుల్లచల్లలోను రెండు దేసిగడియలు నాననేసిన శుద్ధి.

కాంతలకము సం. వి. అ. పుం తున్నకము *. చూ. నంది.

కాంతలోహము. సం. వి అ. న 1. సూదంటు రాయి చూ, రాయి, 2. కాంతలోహభస్మము. (ఈభస్మము రక్తమును పూరించును)

కాంతవల్లభరసము. పా. కాంతభస్మము 16 భా, ఉక్కురాపిడి 14 భా, మండూరము 12భా, శుద్ధిచేసిన వెలిగారము 10 భా, శుద్ధిచేసిన మణిశిల 8 భా, శుద్ధిచేసిన కర్పూరశిలాజిత్తు 6 భా, శుద్ధిచేసిన పాదరసము 66 భా, శుద్ధిచేసిన గంధకము 66 భా, యిటులవీనిని కల్వమునను నిచి నిమ్మపండ్లరసముతో మర్దించి ఆర్ద్రమూషలోగాని, గాజు కొప్పెలోగాని నునిచి వాలుకాయంత్రమున యేడు దినములు వండి స్వాంగశీతలమున కల్వమునను నిచి, మర్దించి చూర్ణముచేసి యందర్ధనిష్కపరిమాణమును ప్రత్యహము ప్రాతస్సాయంకాలముల తేనెతో సేవించిన పాండువు, క్షయ, గుల్మము, గ్రహణి, కాసశ్వాసలు, జ్వరము, వాంతులు, ప్లీహోదరము, అరుచి, అగ్నిమాంద్యము, కుష్ఠువు, మూలవ్యాధి, భగంధరము, వాతశూల హరించుటయేగాక కడువీర్యవృద్ధి, అగ్నిదీపనము, మనస్సంతోషము, శరీరముపుష్టి, కాంతి, బలము అనునవి లెస్సగాగలుగును ఇది విష్ణుదేవునిచే నిర్మింపఁబడిన కాంతవల్లభరసము అనఁబడును. (మండూరము=ప్రాఁతచిట్టెము ఆర్ద్రమూష = ఆవము - సూళెలో నుంచిన మూస)

కాంతాంఘ్రిదోహదము సం వి అ పుం అశోకము * చూ, హేమపుష్పము.

కాంతాచరణదోహదము సం. వి. అ పుం —పై—

కాంతాయసము సం వి. అ న సూదంటు రాయి చూ, రాయి

కాంతారకము సం. వి. అ పుం తెలుపుకలసిన పచ్చచెఱకు * చూ, రసాలము. 3.

కాంతారము. సం వి. అ. పుం. 1 చూ, కాంతారకము, 2 ఇక్షువు చూ, రసాలము. 3, 3. అడవి చూ, విపినము, 4 పెరడవి చూ, విపినము, 5 పోరానిత్రోవ చూ, మార్గము. 1; 6 దైవికమగు నాపద చూ, విపత్తు.

కాంతారి. సం. వి. ఈ స్త్రీ. తెలుపుకలసిన పచ్చచెఱకు * చూ, రసాలము 3.

కాంతారుఁడు సం. వి అ. పుం. 1. వెన్నుఁడు: చూ, విష్ణువు 1, 2 బమ్మ చూ, బ్రహ్మ 1, 3 ముక్కంటి చూ, శివుఁడు, 4 కాముకుఁడు చూ, వలపుకాఁడు, 5 వైరాగ్యము గలవాఁడు చూ విరాగుఁడు

కాంతాసమ్మితములు (కావ్యములు) అం. శాస్త్రములు మూఁడింటిలోనొకటి చూ, శాస్త్రములు (కావ్యము=ప్రబంధము)

కాంతాళపడు. ద్వి. అ క్రి. (కాంతాళము + పడు) ఈర్ష్యపడు చూ, సూడుకొను 2.

కాంతాళము దే వి 1 ఈర్ష్య, ఉ రా 6, ఆ. 61, విష్ణు పూ 2, ఆ చూ, సూడు 1, 2. తాలిమితేమి, ప్రభా 3, ఆ 42. ఓర్వమి; 3 కోపము చూ, రోషము

కాంతి. సం. వి ఇ స్త్రీ 1 జిగి చూ, వెలుతురు 1, 2 కోరిక చూ, వాంఛ, 3. రేణుకయను గ్రంథద్రవ్యము: చూ, రాజార్హము, పా 4. ఒకానొకవృత్తము ఇందొక్కొక్క పాదమునందు త, జ, జ, వ గణములు గలిగి తొమ్మిదింట యతిగల ఏకాదశచ్ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము. ఉదా — "శాంతుల్ కారి సంఖ్యను । రాజిలఁగా, సంతోషముతోడఁ ద । జాల, ముల్, చింతింపఁబడంబులఁ । జెందరమా, కాంతాహృదయేశ్వర । కాంతియగున్". చూ, వృత్తము 1, అం. 5 కావ్యగుణములు పదింటిలో నొకటి చూ, కావ్యగుణములు, 6. రసభావాదులలోని

గుణములు ఇరువదినాలుగింటిలో నొకటి. చూ, గుణములు.

కౌంతికుఁడు సం వి అ పుం ఈఁటె ఆయుధముగా గలవాఁడు చూ, ఈఁటెకాఁడు

కౌంతిక. సం వి. ఆ స్త్రీ కౌరుగచ్చె* చూ, సోమరాజి

కౌంతిదము సం వి అ. న పిత్తరోగము చూ, పిత్తము

కౌంతిదాయకము సం వి అ. న అంకసీకి * చూ మానిపసుపు

కౌంతిమతి సం వి ఈ స్త్రీ అలకాపట్టణము. చూ, దేశము

కౌంతిగజము సం వి స్ న కుంకుమము చూ, వహ్నిశిఖము 1

కౌంతీడితుఁడు సం వి. అ పుం. కాంతిచేత స్తోత్రము చేయఁబడ్డవాఁడు

కౌంతుఁడు సం వి అ పుం 1 మగఁడు చూ, భర్త 1, 2 అధిపతి చూ, ప్రభువు 2, విణ 3 అంగగాఁడు చూ, సొంగసగ్గవంగుఁడు

కౌందవము సం ... చూ, ...

కౌందవికుఁడు సం విణ పిండివంటలు చేయువాఁడు, కాంగుకుఁడు చూ, వంటవాఁడు

కాందారి దే ... రూ- కాంగారిమాంగరి - కౌఁదారి- కాఁగారిమాఁగారి- కౌంగారిమాందారి ప్రొద్దు అద్దుకరేయి చూ, రాత్రి

కౌందారిమాందారి దే వి —పై—

కాందారిమాందారిపొద్దు. దే వి. —పై—

కౌందిగ్భూతుఁడు. సం. విణ. భయముచేత పాఱిపోయినవాఁడు: చూ, భయద్రుతుఁడు,

కౌందిశీకుఁడు. సం. విణ. —పై—

కాందిశికుఁడు. సం. విణ. చూ, కౌందవికుఁడు,

కాంపిలము. సం వి. అ. పుం బ్రహ్మదత్తుఁడను వాఁడు ఏలుచున్న పట్టణము. (ఇతఁడు కుశబ్రహ్మయొక్క కొడుకైన కుశనాభుని నూఱుగురు కూఁతుండ్రకు పెనిమిటి, విశ్వామిత్రుని మేనత్తలకు మగఁడు) చూ, దేశము

కాంపిల్యము సం. వి. అ. పుం 1 చూ, కంపిల్లము *; 2. గుడారోచనియను సుగంధద్రవ్యము. చూ, రాజార్హము.

కాంపిల్లక సం వి. ఆ స్త్రీ గుడారోచనియను సుగంధద్రవ్యము: చూ, రాజార్హము.

కాంపిల్లము సం వి అ పుం. —పై—

కాంపీలకము. సం వి అ పుం —పై—

కాంపీలము సం. వి అ పుం —పై—

కాంపేల్యము సం వి అ పుం. చూ, కాంపిలము

కాంసాఁడుపడ్డి ... వి వడ్డీకివడ్డి, చక్రవడ్డి.

కాంబలము సం విణ కంబళిచేతఁ గప్పఁబడినది (రథము) చూ, శకటము 1 (రూ- కాంబళము)

కాంబళము సం. విణ —పై—

కాంబవకము. సం వి అ న. శంఖారవము చూ, స్వరము 2

కాంబవికుఁడు సం వి అ పుం సం ... శంఖముల గాజులు చేసి యమ్ముకొనువాఁడు చూ, శాంఖికుఁడు

కాంబుక సం వి ఆ స్త్రీ అశ్వగంధ * చూ పెన్నేరు

కాంబోగి దే వి సస్యవిశేషము చూ సస్యము 1

కాంభోజము. సం వి అ. పుం 1. కంభోజమను దేశము, దేశములు ఏఁబదియాఱింటిలో నొకటి చూ, దేశము; 2. కాంభోజదేశపు గుఱ్ఱము చూ, హయము; 3. కాంభోజదేశపు ఏనుఁగు చూ, ... 4. కంభోజము, శంఖములలో

శ్రీవృక్షము చూ, సంకు 1, 5 తెల్లచేండ్రి, కదరము* చూ, వెలిచేండ్రి, 6 పున్నాగము* చూ, పొన్న.

కాంభోజి. సం వి ఈ స్త్రీ. 1 కారుమినుము*. చూ, మినుము, 2 తెల్లచేండ్రి* చూ, వెలిచేండ్రి, 3. బండిగురివెంద * చూ, తులాబీజము, 4. కాంభోజి అను రాగము చూ, స్వరము 2, 5 పులుగుడు * చూ, వాతంగిని, అం 6 కరుజభాషలు ఏడింటిలో నొకటి చూ, కరుజభాషలు, 7. మాళవకైశికిజవిభాషలు రెండింటిలో నొకటి చూ, మాళవకైశికిజవిభాషలు (చూ, భాష 1.)

కాంభోజిక సం వి ఆ. స్త్రీ నల్లదింటెన *. చూ, విష్ణుకాంత

కాంభోజీకృష్ణరక్తకము. సం వి అ. పుం గురివెంద * చూ, తులాబీజము

కాంసీయము సం. వి అ న కంచు చూ, లోహము 1

కాంస్యకారుఁడు సం. వి అ. పుం =కంచేరి చూ, స్వర్ణకారుఁడు

కాంస్యతాళము. సం వి. అ పుం 1 చిటితాళము చూ, వీణె, అం. 2 వాద్యములు నాలుగింటిలో నొకటి చూ, వాద్యములు. (కాంస్యతాళాదులు ఘనములు), 3 ఘనవాద్యములు ఆఱింటిలో నొకటి చూ, ఘనవాద్యములు

కాంస్యనీలము సం వి. అ. పుం అంజనవిశేషము చూ, రసాంజనము

కాంస్యము. సం. వి అ న 1=కంచు చూ, లోహము 1, 2. బంగారు వెండి లోనగువానిచేఁ జేయఁబడి త్రాగుట కుపయోగపడు పాత్రము. చూ, పాత్రము. 6, 3. కంచుగిన్నె చూ, పాత్రము. 6, 4. ఝల్లరి, హుడుక్క. చూ, వీణె (పెద్దడోలువంటి వాద్యవిశేషమని కొందఱు.)

కాఁక దే వి. (రూ-కాఁగుడు- క్రాఁక-క్రాఁగుడు) 1. జ్వరము, చూ, రోగము. 1; 2 తాపము చూ, సంతాపము, 3 తపస్సు, వసు 2, ఆ. 46 చూ, తపము, 4 కోపము; జై. 1 ఆ. 64 చూ, రోషము, విణ 5 వేఁడియైనది చూ, మిడి. 4. "కాఁకవెలుఁగు" మొ,

కాఁకర. వై వి.=కారవేల్లః* చూ, సువవి 1, (కాఁకర, బీఱ, దో[illegible], చిక్కుడు మొదలగు తీఁగల [illegible] తడిపి పాదులకు ముల్లులను పంప సంధానముచేయ నిరంతరము ఫలించును. ఈ పాదుల మూలమునందు ముక్కచీమిడి నాలుకగీచిన యుమ్మివేసి తడిపినను, పాలతో తడిపినను రసయుక్తములయినవియును మనోహరములయినవియును ఫలించును) చూ, ఉపవిద్యలు, (మహావిద్యలు పదునెనిమిదింటిలో నెనిమిదవదగు ఆయుర్వేదమునందలి దోహదశాస్త్రములోఁ జెప్పఁబడియున్నది) చూ, దోహదశాస్త్రము.

కాఁకరవత్తి వై వి బాణసంచు విశేషము చూ, బాణసంచు.

కాఁకవెలుఁగు దే వి ఉష్ణరశ్మి, రామా 3, ఆ. 52. చూ, సూర్యుఁడు

కాఁగ. దే.క్రి హేత్వర్థకము చూ, హేతువు

కాఁగు దే వి (రూ-క్రాఁగు) 1 పెద్దబాన చూ, పాత్రము. 6, అ క్రి 2 తపించు చూ, సంతాపించు, 3 కోపపడు చూ, రోషించు.

కాఁగుడు దే వి రూ-క్రాఁగుడు. తపనము చూ, సంతాపము

కాఁచేర. వై. వి.=కాళహార. (రూ-కాఁజేర-

కాసర *, ఆం, భా ద్వి వ. 70 చూ, బుడ్డ బుడుసర

కాఁచి వై వి — కాకమాచి నల్లబుడుసర * చూ, వాయసి

కాఁచు. దే. వి 1 కవిరి చూ, రంగదము, స క్రి 2 కాఁగఁజేయు రూ-కాఁచు

కాఁచువడియము ద్వ వి కవిరిగుండ చూ, రంగదము

కాఁజేయు, దే స క్రి అగునట్లుఁజేయు కావించు

కాఁజీర వై వి = కాశహార * చూ, కాఁచీర

కాఁడ. వై. వి 1 = కాఁడః తామరతూఁడు చూ, బిసము. 1, 2 = కాండః అసల యీనె చూ, పర్వగీణము, 3 తొడిమ చూ వృంతము, 4 కూరాకు లోనగువాని కాఁడ కాడ

కాఁడి. దే వి 1 కడుగు చూ, శుక్తము 1, 2 ఎద్దు మొదలగువాని మెడమీఁదనుంచెడి ఎండి ... గువాని యుగము, భాగ విరా 5, ఆ 53 చూ, యుగము 5

కాఁడిగట్టు ద్వ వి ఒక్కొక్కరి నేలపై హద్దుగా నేర్పఱచిన కట్ట చూ, సీమ 1

కాఁడు దే అవ 1 ఒకానొక ప్రత్యయము. "నా సుకాఁడు, వన్నెకాఁడు" మొ, అ.క్రి 2 నాటు, జై 6, ఆ 85, పాండు 4, ఆ 43 చూ, మొలవేయు

కాఁదారి దే వి చూ, రూ-...ంగారి, భీ 1, ఆ. 112

కాఁదారిమాఁదారి దే వి — పై —, య 2, ఆ. 88

కాఁదారిమాఁదారిపొద్దు ద్వ. వి. — పై —

కాఁపడము. దే. వి. నొప్పి కలిగినచోట వేఁడి వస్తువుతో నొత్తుట.

కాఁపత దే. వి. శూద్రస్త్రీ చూ, స్త్రీ.

కాఁపది, దే వి. — పై —

కాఁపు దే. వి 1 గేస్తుఁడు స్వా 1, ఆ.66 చూ, యజమానుఁడు, 2. పంటపెట్టువాఁడు, భార శా 1, ఆ 81 చూ, హాలికుఁడు, 3. కాలిపుట్టువు, భో 4, ఆ 59 చూ శూద్రుఁడు, 4 కాఁపురము, ఆము 1, ఆ.10 చూ, విడిపట్టు, వా 5. చదరంగపు ఎత్తు "మంచి కాఁపుకాఁచి జంతువును నడపినాఁడు" చూ, ఎత్తు 6

కాఁపురి వా చూ, రూ-కాఁపది

కాఁపురము దే వి 1 నివాసము చూ, విడిపట్టు, 2. కుటుంబము, అచ్చ. బాల, కాం 11 చూ, సంసారము 1

కాఁపురించు దే అ క్రి కాఁపురముచేయు. చూ, వసించు.

కాఁపులకల్లను నోముపంట జా కాఁపులకు యప్రియము "ఒప్పు గాఁపులకల్ల నోముపంట" రసికజన మనోరంజనము

కాఁబట్టి దే అవ్య (కాఁగ + పట్టి) హేత్వర్థకము చూ, హేతువు

కాఁబట్టు దే అ క్రి (కాఁగ + పట్టు) కావలసియుండు. "అది నాకు కాఁబట్టును" "కాఁబట్టని కాఁపురము"

కాఁబడు దే అ క్రి (కాఁగ + పడు) ఒప్పిదమగు "చెలిమి కాఁబడుఁగాకిటు మాటలాడినఁగ" జై 2, ఆ 61 (స్వార్థమునపడు) చూ, రవణించు

కాఁబోలు దే క్రి.(కాఁగ + పోలు) జో నేమో

కాక సం వి అ స్త్రీ 1. కాఁచి * చూ, వాయసి, 2. కాకిదొండ * చూ, దొండ, 3. కాకకొల్లి *, సోలి, 4 కుక్క... చూ, వామేడి * చూ, బొమ్మమేడి, 5 కాకజంఘ * చూ, వెలమసంది; దే. అవ్య.(1) ఆశీరాద్యర్థకము.

"అట్టులకాక. ఉండెడుఁగాక ". చూ, దీవన; (2) తక్కినను నర్థమును తెలుపును చూ, వినా, (3) ఉత్తార్థకము, (4) ఇంతే కొఱుండ చూ, మఱియు.

కాకకంగువు. సం. వి ఉ స్త్రీ చీనకమను ధాన్యము చూ, ధాన్యము

కాకకల. సం. వి. ఆ. స్త్రీ కాకజంఘ* చూ, వెలమసంది.

కాకకుష్ఠము. సం. వి అ న రూ- కాలకుష్ఠము చూ, రాజార్హము

కాకకృష్ణ సం వి ఆ స్త్రీ కంకుష్ఠము * చూ, స్వర్ణక్షీరిణి.

కాకగతి అం పురుషలక్షణాంగములలోని గతియందలి విశేషము (కాకగతి దుఃఖకరము) చూ, గతి (చూ, లక్షణాంగములు.)

కాకగుడము సం వి అ పుం తిలలు (బ) చూ, నువ్వులు.

కాకఘ్ని. సం వి ఈ. స్త్రీ నిప్పువన్నె గుత్తులకొనుగు* చూ, శాదఘ్నము

కాకచించ సం వి ఆ. స్త్రీ గురిజె * చూ, తులాబీజము.

కాకచించి సం. వి ఈ స్త్రీ —పై—

కాకచించిక. సం వి ఆ. స్త్రీ —పై—

కాకచ్ఛదము సం వి. అ. పుం మందపిచ్చుక చూ, పిచ్చుక.

కాకచ్ఛది సం వి. ఇ. పుం —పై—

కాకజంఘ సం వి ఆ స్త్రీ. 1. కాకకల * చూ, వెలమసంది, 2. కాకిదొండ * చూ, దొండ, 3 గురిజె* చూ, తులాబీజము

కాకజంఘులు. అం. పురుషలక్షణాంగములలోని జంఘుల (పిక్కలు) యందలి విశేషము. (కాకజంఘులైన రాజగు) చూ, లక్షణాంగములు.

కాకజంబుక. సం వి. ఆ. స్త్రీ. నేలనేరేడు *: చూ, నేరేడు.

కాకజంబువు. సం. వి. ఉ. స్త్రీ. —పై—

కాకణంతి. సం వి ఈ స్త్రీ. గురిజె * చూ, తులాబీజము.

కాకణంతిక సం వి. ఆ. స్త్రీ —పై—

కాకణము సం. వి. అ న. కుష్ఠభేదము చూ, మండలము. 3

కాకణి సం వి ఈ. స్త్రీ 1 = కాణి నాలుగు మినపగింజలయెత్తు, 2. ఇరువది గవ్వలు; 3 ఒకగవ్వ, 4. ఒకగజములో నాలవవంతు, 5. ఒక అణాలో నాలవవంతు చూ, దుడ్డు; 6 పండ్రెండు అణాలయెత్తు కాకిణి -రూ- కాకిని

కాకతాళన్యాయము. కాకతాళీయము.	}	పా. కాకివ్రాలఁగానే అప్రయత్నముగ తాటిపండు పడిన రీతి.

కాకతిందుకము సం. వి. అ.పుం. కాకితుమ్మికి*: చూ, తుమికి.

కాకతిక్త సం. వి. ఆ స్త్రీ బండిగురివెంద*, చూ, తులాబీజము.

కాకతుండకము. సం. వి. అ. పుం. కమ్మరవాని కాలు చూ, సందంశకము.

కాకతుండఫల. సం. వి ఆ. స్త్రీ. కాకిదొండ* చూ, దొండ

కాకతుండము. సం. వి. అ. పుం. 1 అగలు చూ, రాజార్హము, 2 కాహళమను వాద్యము చూ, వీణె, 3. ఒకరకము బాణము చూ, బాణము. 1.

కాకతుండి. సం. వి. ఈ స్త్రీ. 1. గురుజె *: చూ, సప్తల, 2 హొన్నితడి: చూ, లోహము 1.

కాకతుండిక. సం. వి. ఆ స్త్రీ. 1. గురిజె *.

చూ, తులాబీజము, 2. బండిగురివెంద* చూ, తులాబీజము.

కాకత్రోటిబింబన్యాయము పా కాకిముక్కున దొండపండుకట్టిన విధము

కాకదంతపరీక్ష వా. వ్యర్థవ్యాపారము. కాకికి దంతములుండవు కావున నవి పరీక్షించుట వ్యర్థమని. "సీ వానినేమడిగెదవ్వాఁడు గాక నీకేమి, యిది కాకదంతపరీక్షసుమ్ము." (కళాపూర్ణోదయము)

కాకదత్త సం వి. ఆ. స్త్రీ గురిజె * చూ, తులాబీజము

కాకధాతువు సం వి ఉ పుం కామంచి* చూ, తృణము 1

కాకధ్వజము. సం వి అ పుం బడబాగ్ని చూ, నిప్పు.

కాకధ్వని. సం వి ఇ పుం కాకికూఁత చూ, స్వరము. 2

కాకనచి. సం. వి. ఈ స్త్రీ గురిజె * చూ, తులాబీజము

కాకనామము సం వి. న్ పుం శ్రీవల్లి * చూ, బకపుష్పము.

కాకనాస. సం వి. ఆ. స్త్రీ కాకిగొండ * చూ, దొండ.

కాకనాసము సం వి అ పుం చూ, వికంటకము *.

కాకనాసిక సం వి ఆ. స్త్రీ 1 కాకిదొండ* చూ, దొండ, 2 కాకచించ* చూ, తులాబీజము.

కాకపక్షము. సం. వి అ పుం. 1. పిల్లజుట్టు చూ, సిగ 4, 2. జోనపము చూ, సిగ 4, 3. నీరుతుమికి * చూ, తుమికి

కాకపదము. సం వి. అ. పుం. 1. అడ్డముగాను పొడవుగాను ఉండుగీతలను వజ్రదోషము: చూ, రత్నము 1, 2. రతిబంధవిశేషము. చూ, రతిబంధము.

కాకపర్ణి. సం. వి ఈ స్త్రీ పిల్లపెసర* చూ, పెసర

కాకపాణి సం వి ఇ. పుం ముత్తెముయొక్క నల్లనికాంతిదోషము: చూ, ముత్తెము

కాకపాదము. సం వి. అ పుం, 1 అగ్నివృక్షము చూ, రేఁగు. 1; 2 తాళప్రాణాంగభేదము చూ, తాళము 2, అం 3. తాళాంగములు ఆఱింటిలో నొకటి (చూ, తాళాంగములు) చూ, అంగప్రాణములు.

కాకపి సం వి ఇ పుం కాకిపియనుపాము చూ, సర్పము

కాకపిండి సం వి ఈ స్త్రీ వెలిచే * చూ, పిండీతకము

కాకపికన్యాయము పా కోవెల కాకులలోఁ బెరిగియుఁ దుదకు వేఱుగఁబోవువిధము

కాకపిత్త సం వి ఆ స్త్రీ కాకతుండి * చూ, సప్తల

కాకపీలి సం వి ఈ స్త్రీ గురిజె * చూ, తులాబీజము

కాకపీలుకము సం వి అ పుం కాకితుమ్మికి* చూ తుమికి

కాకపీలువు సం వి ఉ స్త్రీ 1. గురిజె * చూ, తులాబీజము, 2 కాకితుమ్మికి * చూ, తుమికి, 3 కాకతుండి * చూ, సప్తల

కాకపుచ్ఛము సం వి. అ పుం కోయిల చూ, పికము

కాకపుష్టము. సం వి అ. పుం.—పై—

కాకపుష్పము. సం వి. అ. న. స్థౌణేయము * చూ, మాచిపత్రి.

కాకఫలము. సం. వి. అ. పుం. నింబ *: చూ, నిమ్మ

కాకఫలి. సం. వి. ఈ. స్త్రీ. కారముగలిగి పుల్లగానుండు నిమ్మపండు చూ, నిమ్మ.

కాకభంజి. సం. వి. ఈ. స్త్రీ. గురిజె *: చూ, సప్తల.

కాకభాండి. సం. వి. ఈ. స్త్రీ. మహాకరంజము * చూ, శాదఘ్నము.

కాకభీరువు. సం. వి. ఉ. పుం. గుడ్లగూబ: చూ, సకినంపుఁబులుఁగు.

కాకమద్గువు. సం. వి ఉ. పుం కూకురుగుండంగి చూ, దాత్యూహము

కాకమర్దకము. సం వి. అ పుం. ముసిణి *. చూ, ముసిఁడి

కాకమర్దము. సం. వి. అ పుం —పై—

కాకమల్లి సం వి. ఈ. స్త్రీ. అడవిమల్లె * చూ, మల్లె.

కాకమాచి. సం. వి ఆ. స్త్రీ = కామంచి-కాచి * చూ, వాయసి

కాకమాచిక. సం వి ఆ. స్త్రీ. —పై—

కాకమాత. సం వి. ఆ. స్త్రీ —పై—

కాకమాలి సం వి ఈ స్త్రీ కామంచి * చూ, తృణము. 1

కాకము. సం. వి అ. న 1. కాకులగుంపు చూ, వాయసము 1, 2 రతిబంధవిశేషము చూ, రతిబంధము, పుం 3 = కాకి చూ, వాయసము. 1, 4 కొండగోఁగు * చూ, పీతపుష్పము, విణ 5 అల్పము చూ, స్వల్పము

కాకముద్గ. సం వి ఆ స్త్రీ కాకిపెసర * చూ, పెసర

కాకమూచి. సం. వి. ఈ. స్త్రీ. కామంచి * చూ, తృణము. 1

కాకయవము సం వి. అ. పుం. గింజపట్టని ధాన్యము చూ, ధాన్యము.

కాకరక్త. సం. వి ఆ స్త్రీ గురిజె *: చూ, తులాబీజము.

కాకరుకము. సం వి అ పుం. గుడ్లగూబ: చూ, సకినంపుఁబులుఁగు.

కాకరుకుఁడు సం వి. అ. పుం. మందుమాఁకులచేత ఆఁడుదానికి వశుఁడైనవాఁడు: చూ, స్త్రీవశీభూతుఁడు. (రూ-కాకరూకుఁడు.)

కాకరుతఫలము. (కాకికూఁతవు ఫలము.) పా. తూర్పు మొదలు ఈశాన్యమువఱకు యెనిమిది దిక్కులయందు కాకులు సూర్యోదయము మొదలు అస్తమయము వఱకు నాల్గొక్కొక్క దినమందు 3½— గడియ చొప్పున గుంపులు గూడి కూయుచున్నవి ప్రయాణాదులకుఁ బోవువారికి దిక్కులానురూపఫలములఁ గలుగఁజేయుఁగాన ఉదయానంతరము 3½— గడియవఱకు తూర్పున నుండెనేని ప్రయాణకర్తకు లాభమును 3½— గడియకు పిమ్మట 3½— గడియ వఱకు ఆగ్నేయంబున నుండెనేని శతృనాశమును దక్షిణంబున నుండెనేని బంధులాభమును, నైరృతిదిక్కున నుండెనేని ధనమును, పశ్చిమంబున వర్షంబును, వాయువ్యమున నర్థమును, ఉదగ్దిక్కున నుండెనేని ప్రాణహానియు, ఈశాన్యంబున నుండెనేని యల్పభయమును నీక్రమంబున ఫలముల నిచ్చుననియు, కాక మైథున దర్శనమయ్యెనేని తప్పక వ్యాధికరంబగుననియు తెలియవలెను, కాలామృతము. 211 శ్లో.

కాకరుతభీరున్యాయము పా. పగలు కాకికూఁత విని జడిసి పెనిమిటినిఁ గౌఁగిలించుకొను వెలఁది రాత్రి నర్మదానదిదాఁటి వెళ్లినరీతి

కాకరుహా. సం వి ఆ స్త్రీ. బదనిక * చూ, వదనిక.

కాకరుహము సం. వి. అ పుం. తిలలు చూ, నువ్వులు

కాకరూకము. సం. వి అ. పుం. 1. గుడ్లగూబ చూ, సకినంపుఁబులుఁగు, 2. అపదేశము చూ, వ్యాజము 1.

కాకరూకుఁడు సం. వి. అ. పుం 1. చూ, రూ-కాకరుకుఁడు; విణ. 2. అంగమొలవాఁడు చూ, దిగంబరుఁడు, 3 భయము కలవాఁడు చూ, వెఱపరి, 4 పేదవాఁడు చూ, బీదవాఁడు.

కాకరూటి. సం వి. ఇ. పుం. సూకరము చూ, పంది.

కాకలకము. సం. వి అ పుం. కుత్తుకయందు పైకిఁగనఁబడు బుడిపి చూ, గొంతుముడి.

కాకలము. సం. వి అ పుం 1 —పై.—, 2 = కాకితము. చూ, పటుపత్రిము

కాకలి. సం. వి ఈ స్త్రీ సూక్ష్మమైన యవ్యక్తాక్షర మధురధ్వని చూ, స్వరము 2.

కాకలీద్రాక్ష. సం వి ఆ స్త్రీ ఒకరకము ద్రాక్ష * చూ, స్వాదుఫల

కాకలీమూర్ఛన. అం గాంధర్వవేదమున రాగాధ్యాయమునందలి అవాంతరభేదములు నాలుగింటిలో నొకటి: చూ, అవాంతరభేదములు.

కాకలీయుత. సం వి ఆ. స్త్రీ. సంగీతశాస్త్రములోని మూర్ఛాభేదము చూ, స్వరము 2

కాకలీరవము సం వి అ పుం కోయిల చూ, పికము.

కాకలూకము. సం వి అ పుం 1 గుడ్లగూబ చూ, పకినంపుఁబులుఁగు, 2 దంభము చూ, వ్యాజము. 1

కాకలూకుఁడు సం వి అ పుం 1 చూ, కాకరుకుఁడు, విణ. 2. అంగమొలవాఁడు చూ, దిగంబరుఁడు, 3 భయపడువాఁడు చూ, వెఱపరి, 4 పేదవాఁడు చూ, బీదవాఁడు.

కాకల్యంతరమూర్ఛన. అం. గాంధర్వవేదమున రాగాధ్యాయమునందలి అవాంతరభేదములు నాలుగింటిలో నొకటి: చూ, అవాంతరభేదములు (అనుబంధములో)

కాకల్యంతరయుక్త సం వి. జ. స్త్రీ చూ, కాకలీయుత

కాకవంధ్య. సం వి. ఆ స్త్రీ వంధ్యలు ఆఱింటిలో నొకటి. చూ, వంధ్యలు. (శబ్దార్థకల్పతరువులో 'ద్వాదశవర్షాపత్యస్త్రియాం' అని కలదు.)

కాకవల్లరి సం వి ఈ. స్త్రీ ఎఱ్ఱడుందిఁగ* చూ, మానేరు

కాకశీర్షము సం. వి అ. పుం. శ్రీవల్లి *. చూ, బకపుష్పము

కాకశ్యామ సం. వి. ఆ స్త్రీ. నల్లతీఁగె, కృష్ణవల్లి* చూ, సురలి.

కాకసత్వ. అం కామశాస్త్రమునందలి ద్వాదశసత్వలలో నొకటి చూ, ద్వాదశసత్వలు

కాకసావర్త అం అశ్వశాస్త్రములోని అశుభావర్తములలో నొకటి చూ, అశుభావర్తములు.

కాకస్ఫురము సం వి అ పుం చూ, కాకమర్దకము *.

కాకస్త్రీ సం వి ఈ స్త్రీ. కాకఘ్ని * చూ, నిప్పువన్నె గుత్తుంగొనుగు

కాకస్ఫూర్జము సం వి అ. పుం కాకితుమ్మికి * చూ, తుమ్మిక

కాకస్వాహ సం వి ఆ స్త్రీ గురిజె * చూ, కులాబీజము

కాకాంగము సం వి ఆ, స్త్రీ సుగపాది * చూ, సుగపాలి

కాకాంగ సం వి. ఆ స్త్రీ కాకిదొండ * చూ, గొండ.

కాకాంగి సం. వి. ఈ స్త్రీ. —పై.—

కాకాంచి సం. వి. ఈ. స్త్రీ. —పై.—

కాకాండ. సం వి ఆ. స్త్రీ. ఒకానొకతీఁగె*. చూ, లత, 1.

కాకాండము. సం. వి. అ. పుం. 1. చెవ్వుటొట్టు*:

చూ, హంసపాది; 2. పెద్దవేము * చూ, వేము, 3. కాకితుమ్మికి *. చూ, తుమ్మికి.

కాకాండి సం వి. ఈ. స్త్రీ. మహాజ్యోతిష్మతి *. చూ, మానేరు.

కాకాండోలం. సం. వి అ స్త్రీ. —పై.—

కాకాండోలము. సం వి అ. పుం. మాషము* చూ, మినుము

కాకాంధము. సం వి స. పుం. పెద్దవేము *. చూ, వేము.

కాకాకులము సం విణ. కాకులచే నాకులమైనది

కాకాక్షిన్యాయము పా. కాకిచూపువలె నేకే నొకపక్కకు కొనగుననురీతి (కాకికి ఒక కన్ను కనపడును, అదిఎటు పనికలిగిననటున్న కన్ను కొన్పించును) (దేహళీదీపన్యాయ మిట్టిదే)

కాకాఖ్యము. సం వి అ న. కాకికలువ * చూ, పద్మము 1

కాకాదని సం వి ఈ స్త్రీ 1. గురిజే * చూ, తులాబీజము, 2 నల్లతెప్పి * చూ, లవణి, 3 పెద్దకాంచి * చూ, వాయసి.

కాకాను దే అవ్య నఞర్థకము చూ లేదు. 2.

కాకామ్రము సం వి అ. పుం. ఏఱువంగ *. చూ, వంగ.

కాకాయువు సం వి ఉ పుం ఎఱ్ఱడుం దీగె * చూ, మానేరు

కాకారి, సం వి. ఇ పుం గుడ్లగూబ చూ, పకిసంపుంబులుంగు

కాకాలము సం. వి. అ పుం బొంతకాకి చూ, వాయసము 1

కాకాసురుండు. సం. వి అ పుం 1. జయంతుండు,ఇంద్రునికొడుకు చు, పుత్రుండు. 1, 2. కాకాసురుండను రక్కసుండు చూ, రాక్షసుండు. 1.

కాకాహి. సం. వి ఇ. పుం కప్పు: చూ, మండూకము 1.

కాకి సం వి, ఈ. స్త్రీ 1. ఆండుకాకి: చూ, వాయసము. 1, 2. కాంచి *:చూ, వాయసి; వై. వి. (1) = కాకము కాకి చూ, వాయసము. 1, విణ. (2) అల్పము. "కాకికలువ." మొ చూ, స్వల్పము

కాకికలువ. వై వి = కాకకైరవ అల్లిపువ్వు*: చూ, పద్మము 1.

కాకికూంత. ద్వ. వి 1 కా, కాకియఅవు చూ, స్వరము. 2 (కావుకావు అనివాడుక); 2 చూ, కాకరుతఫలము.

కాకిచిప్ప. ద్వ. వి నీటియందలి గుల్ల, శంబూకం. "క అక్కడలిం గాకిచిప్పలు." య 8, ఆ 30 చూ, సంకు. 1.

కాకిచెఱకు. ద్వ. వి తేజనకము, చెఱకువంటి తృణము* చూ, తృణము 1

కాకిచావు. ద్వ. వి అకస్మికపుమృతి చూ, మరణము.

కాకిణి. సం. వి. ఈ స్త్రీ. 1 = కాణి కర్షము నందు నాలవపాలు చూ, దుడ్డు, 2 ఒకపలములో నాలవపాలు చూ, కౌకణి. 6, 3 గవ్వ చూ, వరాటము, 4 కొలిచెడు కోల, 5 తూనికభాగము, 6 ఎఱ్ఱగురిజే * చూ, తులాబీజము

కాకిణీద్వయము. సం వి అ, న చూ, అరవీరసము

కాకితము. వై. వి.=కాకలము. చూ, పట పత్రము (రూ-కాకిదము- కాగితము- కాగిదము)

కాకితీపు దే. వి. మూర్ఛావిశేషము చూ, మూర్ఛ

కాకితుమ్మికి. ద్వ వి నల్లతుమికి * చూ, తుమికి.

కాకిదము. వై వి = కాకలము చూ. కాకి తము (వా)

కాకిదొండ. వై వి.= కాకతుండఫల, అడవి దొండ * చూ, దొండ.

కాకిని సం. వి ఈ. స్త్రీ. 1 ఒక అణాలో నాల వవంతు, కాని చూ, దుడ్డు, 2 ఒక పలములో నాలవపాలు చూ, కాకిణి 6, 3 గవ్వ చూ, వరాటము. (రూ-కాకిణి.)

కాకినేరెడు ద్వ. వి కాకజంబువు, నేల నేరేడు* చూ, నేరేడు (రూ-కాకినేరేడు)

కాకిపిల్ల కాకికిముద్దు లో. ఎవనిపిల్లయంటు వానికి ప్రేమ.

కాకిపెసర ద్వ వి కాకముద్గ, పిల్లపెసర * చూ, పెసర

కాకిబంగారము. ద్వ వి గితాప్రికము చూ, బేగడ

కాకిబాతు ద్వ వి ఒకవిధమైన అడవిబాతు చూ, శరారి

కాకిమేడి ద్వ వి బొమ్మమేడి * చూ, బొమ్మ మేడి

కాకిమొక్కజొన్న ద్వ వి గి ఒకధాన్యము సజ్జ చూ, ధాన్యము

కాకిమొల్లు ద్వ వి కాకిచెఱకు* (దీని పుల్లలను చివ్వ వాండ్రు గురుచు) చూ, తృణము 1

కాకిలము సం. వి అ పుం కంఠమణి చూ, గొంతుముడి

కాకివన్నె ద్వ వి కాకివన్నెగల పందెపు కోడి పుంజు (వా) చూ, పుంజు

కాకివెదురు. ద్వ వి గుందరిము (గుందరిము = కాకిచెఱకు) *: చూ, శరము.

కాకిసొమ్ము వై. వి: చూ, కాకితీపు

కాకు. దే. వి. 1. గాసి; రామా. 6, ఆ 25. [illegible]కము. 1; 2. తిరస్కారము; కాశీ.5, ఆ. 88 చూ, వహేళనము, వికా. 8. పొల్లు చూ, వ్యర్థము, 4 ఉశక్కు చూ, శూన్యము 1

కాకుడు. సం. వి అ. పుం పిచ్చుకకుంటు చూ, సూరసూతుడు.

కాకుత్స్థుడు సం వి అ పుం శ్రీరాముడు. చూ, రాముడు

కాకుదము సం వి. అ న. తాలువు చూ, దవుడ

కాకున్నె. దే అవ్య. (కాక + ఉన్నె) నిశ్చయార్థకము, భార. ఆర 2, ఆ. 165 చూ, నిశ్చయము

కాకువు (కాకుస్వరము.) సం వి ఉ. స్త్రీ శోక భయాదులచే గలిగెడు ధ్వనివికారము చూ, స్వరము 2

కాకృత్యము సం వి అ న. 1 కూడనిపని చూ, వ్యలీకము, 2. చెడుపు చూ, పశ్చాత్తాపము.

కాకేందువు సం వి. ఉ. పుం కాకితుమ్మికి* చూ, తుమికి

కాకేక్షువు సం వి ఉ పుం 1. కత్తి చూ, రెల్లు. 2 2 ఒకచెఱకు, రెల్లు (శ గ) * చూ, తృణము 1

కాకేమి దే అవ్య (కాక + ఏమి) మఱియొకగా నిలేమిని తెలుపును, "వ అశుచిభావంబు కాంగాకేమి యుష్మత్సుపతి వరిపదియాదృష్టి గోనగగాకున్నదయ్యె" (అశుచిభావంబు కాంగాకేమి= అశుచిభావమును నేయునుట) భార ఆది 1, ఆ 98 చూ, అ (1)

కాకేష్టము సం వి అ. పుం నింబము * చూ వేము

కాకోచి సం వి. ఈ. స్త్రీ. కాకోచియను చేప చూ, మత్స్యము 1

కాకోచికము. సం. వి. అ. పుం. —పై.—

కాకోటి. సం వి ఈ. స్త్రీ కావడి. చూ, భారయష్టి. (కావడిబద్ద)

కాకోడుంబరము. సం వి అ పుం. బమ్మమేడి* చూ, బొమ్మమేడి

కాకోడుంబరిక సం వి ఆ. స్త్రీ —పై.—

కాకోత్పలము సం వి అ న కొక్కెలువ* చూ, పద్మము 1.

కాకోదరము సం వి అ. పుం. 1. పాము చూ, సర్పము, 2 గుడ్లగూబ చూ, సకినంపుఁబులుఁగు, 3 శీఘ్రము చూ, వేగము. 3, 4. కాకమర్దకము * చూ, ముసిఁడి

కాకోదుంబరిక. సం వి ఆ స్త్రీ బమ్మమేడి* చూ, బొమ్మమేడి

కాకోలము సం వి. అ పుం, న 1 ఎఱ్ఱనిపాము విషము. (పుం అని కొ కొ తరువు) చూ, విసము 1, పుం 2 బొంతకాకి చూ, వాయసము 1, 3 రక్తవర్ణముగల యొకానొక పాము చూ, సర్పము, అం 4 నరకములు ఇరువదియొకటింటిలో నొకటి చూ, నరకములు

కాకోలి సం వి ఈ. స్త్రీ. 1 = కారుకొల్లి* చూ, వాయసోలి, 2. తేలుమణి * చూ, వృశ్చికము 2

కాకోలుఁడు సం వి. అ పుం. కుమ్మరి చూ, చక్రి 5

కాక్షము. సం వి. అ పుం 1 కడకన్ను చూ, నేత్రము. 1, 2 మెల్లకన్ను చూ, నేత్రము 1

కాక్షి సం వి ఈ. స్త్రీ 1 తొగరి చూ, సురాష్ట్రిజము 1, 2. తొగరిమన్ను చూ, సురాష్ట్రిజము 2, 3 అడవితొగరి తీఁగె చూ, సురాష్ట్రిజము 3

కాక్షీవకము సం. వి అ పుం. మునగ* చూ, శిగ్రువు 1

కాక్షీవము. సం. వి. అ పుం. —పై.—

కాగడ. దే. వి (కాఁగు + గడ) చూ, రూ- కాగడా (వా)

కాగడా దే వి. (కాఁగు + గడ) కొయ్యకేక గుడ్డతోనే యేర్పఱచిన చేతిదివ్వటీ "జగతీ జ్యోతులు కాగడాలు." హంస. 3, ఆ. 28: చూ, దివిటి.

కాగరము అం ముప్పదిరెండు ఆయుధములలో నొకటి చూ, బాణము 1

కాగలము సం వి. అ పుం కాకితము చూ, పటుపత్రము

కాగారము సం వి అ. పుం 1 చెడ్డ ఇల్లు చూ, గృహము. 1, 2 గాలి ఇల్లు చూ, గృహము 1. (ఇట్టిపదములు పెక్కులూహ్యాంబులు.)

కాగిత పుఅట్టు ద్వ వి చూ, అట్టు 4

కాగితము పై వి = కాకలః చూ, పటుపత్రము (రూ- కాకిదము)

కాగిస దే వి ఒకరకముచేప చూ, మత్స్యము 1.

కాఘ్నణి సం వి. ఈ స్త్రీ మంట చూ, నిప్పు (ఇట్టిపదము లూహ్యంబులు)

కాచకుంభదీపన్యాయము పా లాంతరులోని దీపము ఎంతగాలివేసినను కదలకుండువిధము

కాచనికము సం వి. అ న పండ్లముతికి చూ, పండ్లపాఁచి

కాచపాత్రము సం వి. అ. న గాజుగిన్నె చూ, పాత్రము 6

కాచభాజనము సం వి అ న —పై.—

కాచమలము సం. వి. అ న గాజుప్పు. చూ, లవణము 1

కాచము. సం వి అ. న, పుం. 1. —పై.—, 2.= గాజు గాజుమన్ను చూ, భూమి. 1, 3 గాజుపూస చూ, పూస, 4. కావడిపట్టు చూ, శిక్యము. 2, 5 కంటితెవులు చూ, బిడాలము 2, 6 దుగ్గానిలో నాలవభాగము, దుగ్గానిలో పదియవభాగము (అని కొందఱు) (దుగ్గాని = రెండుదమ్మిడ్లు.

టంకమునకు పదియారుడబ్బులుకనుక అలెక్క-
ప్రకారము ఇక్కడ కానియనఁగా దమ్మిడి)
"శ్లో కాచాయనీచం కమనీయవాచా, .
స్థితే కుచేలే శ్రితమాకుచేలే" (తె ప) —
కాసు

కాచలవణము. సం వి. అ న 1 చూ, కాచమలము, అం 2 క్షారములు అయిదింటిలో నొకటి చూ, క్షారములు.

కాచలవణశుద్ధి. పా. ఇది చింతాకురసమున అడిపి యుండబెట్టిన శుద్ధి.

కాచసంభవము. సం వి అ. న చూ, కాచలవణము.

కాచస్థాలి సం వి ఈ స్త్రీ. పాటల* చూ, స్థాలి. 2. (రూ-కోలస్థాలి)

కాచహారిణి సం వి ఈ స్త్రీ నల్లయుప్పి * చూ, లవణి

కాచిఘము సం. వి అ పుం 1. బంగారు చూ, లోహము 1, 2 ఎలుక చూ, మూషికము

కాచిఘుఁడు సం వి అ. పుం.తిండిలేనివాఁడు.

కాచితము సం. విణ కావడి యుట్టియందుంచఁబడిన బిండె కుండలోనగునది చూ, శిక్యితము

కాచిమము సం. వి అ పుం చూ, దేవకులోద్భవము *

కాచివాచిని సం వి. ఈ స్త్రీ పొట్టిగుమ్మడి* చూ, మహాఫలము.

కాచు. దే అ. క్రి 1 (కాయ) కాచు, 2. (ఎండ) కాయు, అప్పు అర, కాం. 42, స క్రి. 3. బాధలు తొలఁగించి రక్షించు. "మముంగావుము ప్రోవుము" వారి. పూ 7, అ: చూ, రక్షించు; 4. ఎదురుచేరుచు చూ, ప్రతీక్షించు; 5 ఓర్చు, భార.ఉద్యో [illegible] అ. 114: చూ, సహించు; 6. చేరుచు: [illegible] రక్షించు.

కాచుట దే వి చూ, అపేక్ష. 2.

కాచుమేపరి. దే. వి. మాంసముతినువాఁడు చూ, మాంసాహారి

కాచువాఁడు దే వి చూ, రక్షకుఁడు.

కాజ దే వి. 1. ఒకరకముచెట్టు, "వెలితమ్మి కాజపువ్వులు ముడుంగ" పా. 2, అ 50 చూ, వృక్షము, 2 మహమ్మదీయులఆచారి

కాటకము దే వి కఱవు చూ, దుర్భిక్షము.

కాటపాలెబ్రాహ్మణులు పా కపూరియె బ్రాహ్మణులలో నొక తెగవారు చూ, బ్రాహ్మణులు

కాటవము సం. వి అ. న చూ, కటుత్వము

కాటా హి వి పెద్దత్రాసు, ధాన్యాదులు తూఁచు పెద్దతక్కెడ చూ, త్రాసు.

కాటిక సం వి ఆ. స్త్రీ అడవి చూ, విపినము

కాటికాఁపరి దే వి శ్మశానమందు కాఁచువాఁడు

కాటికిఁగాళ్ళుచాఁచుట జా చావసిద్ధముగా నుండుట "నేనిప్పుడు నిరాశ్రయ తాదశ నుప్రగ్గి కాటికిఁగాళ్లుసాఁచుకొనియుంటిని" (నీతి చంద్రిక-విగ్రహము)

కాటిగాఁడు దే వి ఒకరకము పక్షి చూ, పక్షి

కాటిపాపఁడు దే వి (కాడు + పాపఁడు) గోపాలకుఁడు చూ, మహాసర్పుఁడు

కాటిపాపలవాండ్రు దే. వి బ జాలవిద్యచేసెడి ఆటవికజనవిశేషము

కాటిఱేఁడు దే. వి (కాడు + ఱేఁడు) ముక్కంటి, కాశి 3, అ 49 చూ, శివుఁడు (రూ-కాటేఱఁడు)

కాటు. దే. వి 1 మాడియడుగంటుట చూ అడుగంటుట, 2 కఱచినగాయము, లక్ష్మీ 4, అ. 48: చూ, నరుకు; 3 చూ, కఱచుట

కాటుక, దే. వి చూ, చోఁదు. 1.

కాటుకకంకి పా ఒకవిధమైన తెగులువలన చెడిపోయి నల్లఁబడిన జొన్నలోనగువాని వెన్ను.

కాటుకకంటిగుఱ్ఱము. దే వి. ఇంద్రాయుధమను గుఱ్ఱము చూ, హయము.

కాటుకకొండ. దే. వి. అంజనపర్వతము చూ, పర్వతము. (ఇట్లు కాటుకగుబ్బలి మొ)

కాటుకపట్టు. దే. అ. క్రి చూ, నలుపుపాఱు, స్వా 3, ఆ. 18

కాటుకపిట్ట. ద్వ. వి ఖంజరీటము చూ, పిచ్చుక.

కాటుకము సం వి అ. న కటుత్వము, కౌటవము

కాటుకరాయి దే వి సౌవీరాంజనము చూ, సౌవీరము 2

కాటుక కోరలపాము దే వి. పులిపెంజేర చూ, సర్పము

కాటులాడు. దే అ క్రి (కాటులు + ఆడు) కలహించు, భార. శాం 1, ఆ 45 చూ, వాటులాడు

కాటువోవు దే. అ. క్రి (కాటు + పోవు.) అడుగంటు చూ, శోషించు

కాటెట్టి దే వి. ఒకానొక క్షుద్రదేవత చూ, మహాలక్ష్మి 3. (రూ - కాటేటి)

కాటేటి. దే వి. —పై.—

కాట్రగడ. దే. వి. కంపకోట చూ, ప్రాచీనము 1.

కాట్రాయి. వా. వి. అడ్డుగావేసిన రాయి (పానకములో పుల్లవంటిది)

కాట్ఱేఁడు. దే. వి. (కాడు + ఱేఁడు) చూ, రూ-కాటిఱేఁడు; య. 2, ఆ. 3.

కాఠకము. పా. యజుర్వేదమున మహామంత్రములంగల యొక భాగము.

కాఠము సం. వి. అ. పుం. పాషాణము చూ, రాయి.

కాపిత్థఫలము. సం వి. అ. పుం. కపిత్థము * చూ, వెలఁగ. (పై పెంకు కండకాయ)

కాడు. వై. వి 1.=కటుః. వల్లకాడు చూ, శ్మశానము, 2 అడవి చూ, విపినము, 3 చేటు చూ, ఉత్త, 4. మఱపు చూ విస్మృతి

కాడుచేయు. వై. స. క్రి. నాశముచేయు, భీ.4, ఆ 80 చూ, పాడుచేయు

కాడుపడు. వై. అ. క్రి 1. రూ-కాడ్పడు. కలఁతపడు, హరి. ఉ 9, ఆ. 42; నిర్వ. 4, ఆ.76; చూ, సంక్షోభించు, 2. కనఁబడకపోవు: భార శాం. 3, ఆ. 158, భీ 4, ఆ. 53. (ప్రే కాడుపఱచు) చూ, వమ్ముపోవు.

కాడ్పడు వై. అ. క్రి —పై.—

కాణము సం వి అ. పుం. 1 కాకి చూ, వాయసము 1, 2. తెల్లకాకి చూ, వాయసము. 1, వై. వి. (1)=ఖాదన. గుఱ్ఱము మొదలగువాని యొక్కయులవలు లోనగుగాఁగల భక్ష్యము, భార. ఉద్యో. 1, ఆ.93 చూ, దాణా.

కాణయాచి. దే వి. 1. చిరకాల వాసస్థానము, రామా. 6, ఆ. 193 రూ-కాణాచి, విణ 2 చిరకాలానుభవము కలది రూ-కాణాచి

కాణాచి. —పై.— (1.- విజ 1, ఆ 20, 2.- కళా 3, ఆ. 191.)

కాణాదము అం. కణాదఋషి ప్రోక్తన్యాయశాస్త్రము (తర్కము రెండు విధములు,—న్యాయము, కాణాదము.) చూ, తర్కము.

కాణి వై. వి =కాకిణి చూ, దుడ్డు (రూ-కాని.)

కాణుఁడు సం. వి. అ. పుం. ఏకాక్షుఁడు. చూ, ఒంటికంటివాఁడు.

కాణుకము సం. వి అ. పుం. కాకి చూ, వాయసము. 1

కాణ్వులు. పా. మహారాష్ట్ర బ్రాహ్మణులలో నొకతెగ వీరు శుక్ల యజుర్వేదులలో నొక శాఖవారు వీరిది శతపథ బ్రాహ్మణము కాత్యాయన సూత్రము. ప్రథమశాఖీయులనంబడుదురు. చూ, బ్రాహ్మణులు

కాత. దే ద్రి. అగుఁగాక, అంగీకారార్థకము: చూ, సమ్మతి. 1 (ఆశీరర్థమునందు తద్ధర్మార్థక క్రియల కనుప్రయోక్తమగు శబ్దము. "అఖిల భూతములకు నానందమగుఁగాత" మార్క 8 ఆ 9 రూ- కావుత.

కాతరుఁడు. సం విణ. అధీరుఁడు, భయశీలుఁడు (అని కొందఱు) చూ, పిఱికి

కాతరము. సం. వి అ న. కొతలమను చేప చూ, మత్స్యము. 1.

కాతలము సం వి. అ న —పై—

కాతా, ఖాతా. హిం. వి ఇచ్చి పుచ్చుకోలు లెక్క.

కాతాళము దే. వి కోపము, హై. 7, ఆ. 94 చూ, కోపము

కాతిలలు సం వి. అ న బ పొట్టినువ్వులు *. చూ, నువ్వులు

కాతువరికి సం వి ఈ. స్త్రీ —పై—

కాతృణము సం. వి అ న కామంచి * చూ, తృణము. 1.

కాత్యాయనము అం. 1 బోధాయనాది తొమ్మిది సూత్రములలో నొకటి చూ, కల్పము, 2. స్మృతులు పదునెనిమిదింటిలో నొకటి: చూ, స్మృతులు. (కాత్యాయన స్మృతి.)

కాత్యాయని సం. వి ఈ. స్త్రీ. 1. గౌరి.చూ, పార్వతి. 1, 2. సగము వయసు చెల్లి కావి చీరగట్టిన విధవ: చూ, స్త్రీ.

కాత్యాయనీయము. అం పంచసూత్రములలో నొకటి చూ, పంచసూత్రములు.

కాత్యాయనుఁడు. సం. వి. అ పుం. వరరుచి మహర్షి చూ, ముని 1.

కాత్సిష్ఠ. సం వి. ఇ స్త్రీ. తొవరిచన్ను చూ, సురాష్ట్రజము 2

కాదంబ సం. వి. ఆ స్త్రీ. పెద్దబోడతరము *: చూ, ముండరిక.

కాదంబకము. సం. వి అ పుం. అమ్ము. చూ బాణము. 1

కాదంబము. సం వి అ పుం. 1 —పై— (రూ- కదంబము- కడంబము- కలంబము.), 2 మధురముగాఁ బలుకు హంస చూ,హంస, 3 చెఱకు చూ,రసాలము. 3; విణ. 4. కడప చెట్టు సంబంధమైనది

కాదంబరము సం వి అ న.1 పెరుఁగుమీఁ తెట్టె చూ, మీఁగడ, 2. వాద్యవిశేషః చూ, వీణె, 3. ఎల్ల చూ, సీసు. 1, 4. క చూ, సుర 2, 5. కడిమిపూలకల్లు చ సుర 2, 6 పక్వమైన చెఱకురసమునఁ జే కల్లు, శీధువు. చూ, సుర 2.

కాదంబరి సం వి ఈ స్త్రీ. 1 క చూ, సుర 2. 2. ఆఁడుకోయి చూ, పికము 3. ఆఁడుగోరింక చ శారిక 1, 4 నలువరాణి. చూ, సరస్వతి 5 ఒకానొక కావ్యము చూ, కావ్యము 6 కాదంబరి కావ్యకర్త బాణుఁడు చ కావ్యనాటకములు

కాదంబరిబీజము. సం. వి. అ. న. సురాబీజ

కాదంబర్యము. సం. వి. అ. పుం. నీరుకడిమి చూ, నీపము

కాదంబిని సం. వి. ఈ. స్త్రీ. మేఘపంక్తి : చ మేఘము 1.

కాదరి సం. వి. ఈ. స్త్రీ. 1 ఒకానొకనది: చూ, నది; 2 పసుపు చూ, వర్ణము. 6, 3. లంజె: చూ, వేశ్య.

కాదలి సం వి ఈ స్త్రీ. అరఁటి * చూ, రంభ. 2. (రూ-కాదళి)

కాదా. దే అవ్య (కాదు + ఆ) చూ, కద. 3.

కాదాచిత్కము సం. విణ ఒకానొకప్పుడు కలుగునది చూ, కదాచిద్భవము

కాది సం. వి. ఈ. స్త్రీ. కకారమును మొదలుఁ గాఁగలది. (కాదివిద్య యని మంత్రశాస్త్ర ప్రసిద్ధము)

కాదు దే అవ్య నఙ్ అర్థకము. చూ, లేదు 2

కాదె దే. అవ్య. (కాదు + ఎ) కాదా, భార. శాం. 1, ఆ 79. చూ, కద 3

కాదే దే అవ్య. (కాదు + ఏ) —పై.—; వి, పు. 7, ఆ. 183.

కాదేశాదులు. పా సూ - క్రి. పరి.- లాఁతిచో సహితము కాదేశాదులు కానంబడియెడి.— లాఁతిచో=ముత్తుపరమగునపుడే కాక యితర సందర్భములందును; కాదేశాదులు=కకారా దేశము వర్ణలోపములోనైనవి గలవు అగుట= కావుట. భావార్థక ప్రత్యయమైన "ట" ముత్తులలోఁ జేరలేదు ఇట్లే తక్కినవి చూ చునది. కావుతను-కాతను, అగుదును-కావు దును, కావునను-కానను, అనవుదును-అను దును-నావుదును, ఇత్యాదులు (విషయము తెలియుటకంతయు వివరింపఁబడియె) చూ, కావుట 2

కాద్రవేయుఁడు సం వి అ. పుం. కద్రువ కొడుకు, పాము: చూ, సర్పము

కాధేనువు సం వి ఉ. స్త్రీ. సుకత. చూ, ధేనువు (ఇత్యాదిపదము లూహ్యంబులు.)

కాన దే. అవ్య. 1. తెనుఁగు సంబోధనంబునఁ అను ప్రయుక్తమగు శబ్దము "తలికాన-సామికాన" మొ, దే. ద్రి. 2. కనుక చూ, హేతువు; పై. వి. 3.=కానన అడవి చూ, విపినము.

కానఁబట్టు. దే. అ. క్రి (కానన్ + పట్టు) కనఁబడు, రా యు, కాం. 15: చూ, ప్రత్యక్షమగు.

కానఁబడు. దే అ. క్రి —పై.—

కాననము. సం వి. అ న 1.=కాన-కోన. అడవి: చూ, విపినము, 2. ఇల్లు: చూ, సదనము 1:; 3 మనుష్యులు వేసి పెంచినతోఁట చూ, వనము. 2; 4. బ్రహ్మముఖము

కాననారి సం. వి ఇ. పుం జమ్మి * చూ, శమి.

కాననివాఁడు. దే విణ అంధుఁడు, భాగ. 7, స్కం 182 చూ, గ్రుడ్డి.

కానపుంజు. ద్వ. వి. గునపునకోడి. చూ, పుంజు.

కానరము. సం. వి అ. న. కాఱుపోతు. చూ, మహిషము.

కానరానడుగులుగలమేటి. దే. వి. పాము: చూ, సర్పము.

కానరానిచుక్క. ద్వ వి. అభిజిత్తు చూ నక్షత్రము 1.

కానరానివాఁడు. దే. వి. 1. అంధుఁడు. చూ, గ్రుడ్డి, 2 కనఁబడనివాఁడు; (సం. ప) — అంతర్హితుఁడు, అగోచరుఁడు, అదృశ్యుఁడు.

కానరేఁగు. దే వి ములువెలమ*' చూ, రేఁగు, 1.

కాని పై. వి 1 =కాకిణి. ఒకఅణాలో నాలవ వంతు, రుక్మాం. 3, ఆ 45 చూ, దుడ్డు; దే. అవ్య 2. వికల్పమును తెలుపును. "నేఁడు కాని రేపుకాని వచ్చును" చూ వికల్పము.2, 3 రూ- కానీ. తక్కినవనుసర్థము తెలుపును. భార. ఉద్యో. 2, ఆ 187 చూ, వినా, వా. 4 లక్ష్యపెట్టకుండుటను తెలుపును.

కానిక దే వి. ఉపహారము, భార. అను. 4, ఆ. 438: చూ, లంచము (రూ- కానిక)

కానికూడు. జా. తగనికూడు, నీచాన్నము. "కాని కూడు తినినను కడుపునిండవలెను"

కానిత్రోవ. దే వి. ఆకాశమార్గములేక నక్షత్ర మార్గము చూ, ఉత్పథము.

కానిపని దే. వి. చెడ్డపని చూ, వ్యళీకము. 2.

కానిపించు. దే. అ. క్రి 1. రూ- కనిపించు, కళా 2, అ 98 చూ, ప్రత్యక్షమగు; పే్రే. 2 కనఁజేయు. —పై.—

కానిమాట. దే వి. ఊరక మోపిననింద చూ, నింద 1.

కానివాఁడు దే. వి. అంచేద చూ, నిప్ప రోజకుఁడు.

కానిష్ఠినేయుఁడు సం వి. అ. పుం చెల్లెలి కొడుకు చూ, మేనల్లుఁడు

కానిస్టేబిలు. ఆం రక్షకభటుఁడు.

కానీ. దే. అవ్య 1 వికల్పమును తెలుపును, ఆము 2, ఆ. 26 చూ, వికల్పము. 2, 2. వినార్థకము. కాశీ 2, అ 9 చూ, వినా, 3. అలాగునేచేయుము అనుటను తెలుపును "అలాగునే కానీ"

కానీనుఁడు. సం వి అ పుం. 1 కన్యకకొడుకు చూ, పుత్రుఁడు, 2 చూ, కర్ణుఁడు, 3 వ్యాసుఁడు: చూ, ముని 1, అం 4 పుత్రులు పన్నిద్దఱిలో నొకఁడు చూ, పుత్రులు

కానీయరా. వా వి 1 వెఱపించెడుమాట, 2 అం గీకారమును తెలుపును. (రూ- కానీరా)

కాను. దే. వి. 1. నీళ్ళుకలియని మజ్జిగ చూ, మజ్జిగ, 2. ఉప్పుగడ్డి* చూ, తృణము. 1, వా కాలిభాగము.

కానుక. దే వి. రూ- కాన్క. ఉపహారము, భాగ. 10, స్కం. ఉ. 770: చూ, లంచము.

కానుగు. దే. వి. రూ- క్రొన్నగు :* చూ, కానుగుచెట్టు.

కానుపు. దే. వి 1. రూ- కాన్పు. ప్రసూతి చూ, ప్రసవము, 2. రూ- కాన్పు, చూపు, హరి ఉ. 7, అ చూ, లక్షణము 3.

కాన్క దే. వి చూ, రూ- కానుక.

కాన్పించు. దే. అ. క్రి చూ, రూ-కానిపించు.

కాన్పు దే వి చూ, రూ- కానుపు.

కాన్యకుబ్జము. సం. వి. అ. న. చూ, రూ- కన్యాకుబ్జము.

కాన్యజ. సం వి. ఆ స్త్రీ నలియను గంధద్రవ్యము చూ, రాజార్హము.

కాపంతము దే వి కుక్కనుగఱెడి కొయ్య; ఆం, భా. ద్వి కూ 290

కాపటికుఁడు. సం. వి అ పుం 1 ఇంద్రజాలికుఁడు చూ, ప్రాతిహారకుఁడు, 2. సిసువుఁడు చూ, శిష్యుఁడు, 3. కూరదినుసులను దినుటను విధించువాఁడు

కాపట్యము. సం. వి అ న జిత్తు, కపటము చూ, వ్యాజము 1.

కాపథము సం వి అ న 1 నీరు వట్టివేరు* చూ, వట్టివేరు, అం 2 కుత్సితపుత్రోవ చూ, మార్గము 1

కాపరి దే వి (కాపు + అరి) మనుపరి, భాగ 10. స్కం 482 చూ, రక్షకుఁడు

కాపాడు దే అ క్రి (కాపు + ఆడు) బాధలుతొలఁగించి రక్షించు చూ, రక్షించు.

కాపాడుట దే వి కాపుగడ: చూ, రక్షణము.

కాపాలము. సం. వి అ. న 1. అష్టాదశ కుష్ఠులలో నొకటగు వాతికకుష్ఠము చూ, మండలము. 3, అం 2. మతములు ఆఱింటిలో నొకటి చూ, మతములు, 3 అస్త్రములు ఏఁబదిమూడింటిలో నొకటి చూ, అస్త్రములు

కాపాలి. సం. వి. ఈ. స్త్రీ. కోమటిది : చూ, వైశ్య.

కాపాలికుఁడు. సం వి. అ పుం కాపాలిక మతము గలవాఁడు.

కాపాలికేయుఁడు. అం రుద్రులు పదునొకం డుగురిలో నొకఁడు. చూ, రుద్రులు.

కాపి. అం. వి.1 అచ్చేగములబంతి. చూ, వఱవడి, 2. నకలు: చూ, ప్రతి 2, 3. కాపీగింజ, 4. కాపీగింజల పొడి పాలలోకలిపి త్రాగెడి ద్రవపదార్థము, (రూ- కాపీ - కాఫీ)

కాపిలము. సం. వి. అ న. 1 కపిలమతము, 2. సాంఖ్యశాస్త్రము, అం. 3. ఉపపురాణ ములు పదునెనిమిదింటిలో నొకటి చూ, ఉప పురాణములు.

కాపిలుఁడు. సం. వి అ. పుం సాంఖ్యశాస్త్ర వేత్త.

కాపిశము సం వి. అ న కల్లు. గా, సుర. 2

కాపిశాయనము సం వి అ న —పై—

కాపిశాయిని. సం వి ఇ. న —పై—

కాపిశేయము సం. వి. అ. పుం పిసాసము చూ, భూతము.

కాపీనసము. సం వి అ పుం పడిసెము. చూ, రొంప.

కాపీరైటు అం. వి గ్రంథస్వామ్యము

కాపు దే వి 1. కాపుగడ చూ, రక్షణము, 2. కాయలు కాచుట. "మామిడిచెట్లు కాపు తక్కువ."

కాపుగడ దే. వి కాపు. రా అ, కాం. 138 పుట: చూ, రక్షణము.

కాపురుషుఁడు సం వి అ పుం. కుత్సితపురు షుఁడు కాపూరుషుఁడు, గేహేనర్ది.

కాపూరుషుఁడు. సం. వి అ పుం. —పై—

కాపృథ్వి. సం వి. ఈ. స్త్రీ చెడ్డనేల చూ, భూమి 1. (ఇట్టిపదము లూహ్యాంబులు)

కాపేయము. సం వి. అ న 1. కోఁతిబుద్ధి, 2. కోఁతికర్మ, 3. కోఁతులగుంపు, దే. వి. (1) కృపణత: చూ, దయ.

కాపోతము సం. వి. అ. న. 1 పావురముల గుంపు చూ, పావురము, 2. అంజనవిశేషము. చూ, సౌవీరము

కాపోతాంజనము. సం వి అ న అంజనవిశే షము చూ, సౌవీరము.

కాప్యకరము. సం. వి. అ పుం తన చిత్తమున పాపముంచి మాట్లాడుట. రూ- కాప్యకారము.

కాప్యకారము. సం వి అ పుం. —పై—

కాఫలము. సం. వి అ. పుం చూ, పినగుమ్మ డు *.

కాఫాలము సం వి. అ న. చెడుగొడ్డలి చూ, ముద్గరము.

కాఫి, కాఫీ. అం. వి చూ, కాపి. 3 – 4. "కాఫీహోటల్." (వా)

కాఫీటాక్కరము సం వి. అ. పుం. ఏనుఁగు చెడ్డ కూఁత చూ, స్వరము 2.

కామ. దే వి 1 తామరలోనగువాని కాఁడ, హరి పూ, 7, అ 51 చూ, బిసము. 1; 2. అకులసరము చూ, పర్వరీణము, 3. కూ రాకులోనగువాని కాఁడ చూ, కాఁడ. 4' 4 తొడిమె చూ, వృంతము, 5. గొడుగులో నగువాని దండము హరి పూ, 7, అ. 178; (కనకపు కామతోమరము, పడగ కామ, బంగరు కామకుంచె మొదలగునవి), 6 మగగుఱి. చూ, శిశ్నము, 7. చేనుమొన చూ, స్తనము 1

కామంగామి. సం విఋ న్ స్వేచ్ఛాగమనశీలుఁ డు కామగామి. కామచారి

కామంచి. వై. వి 1 = కామంజిక, కత్తృణము: చూ, తృణము 1 (రూ- కావంచి), 2. నల్ల బుడుసర * చూ, వాయసి

కామంజిక. సం వి. అ. స్త్రీ. = కామంచి. కత్తృ ణము *: చూ, తృణము. 1.

కామందకార్యర్థశాస్త్రము. పా. దండనీతియను శాస్త్రము చూ, విద్యలు.

కామంధమి. సం. వి. న్. పుం. కంచేరి చూ, కాంస్యకారుడు (చూ, స్వర్ణకారుడు)

కామకళ. సం. వి. ఆ. స్త్రీ. కలయిక, రతి. చూ, సంయోగము.

కామకళానిధి. పా. కామశాస్త్రమునందలి యొకానొక గ్రంథము.

కామకూటము సం. వి. అ. పుం. 1 వేశ్యాప్రియము, 2. వేశ్యావిభ్రమము, 3 బ్రహ్మరాక్షససంహతి.

కామకేళి సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1 సురతము చూ, సంయోగము, విణ. 2 షిద్దుడు చూ, విటుడు.

కామగుణము సం. వి. అ. పుం. చెలిమి చూ, స్నేహము. 1

కామఖడ్గదళ సం. వి. ఆ. స్త్రీ. బంగరుమొగలి చూ, మొగలి

కామగామి. సం. విణ. న్. చూ, రూ- కామంగామి

కామచారి. సం. విణ. న్. 1 —పై—, 2 కాముకుడు చూ, వలపుకాడు, 3 చటకము చూ, పిచ్చుక

కామజంబులు ఆం. ద్యూతము, వేట, స్త్రీ, పానము, అర్థదూషణము (౭)

కామజానము సం. వి. అ. పుం. కోయిల చూ, పికము.

కామజుడు సం. వి. అ. పుం. మరుడు చూ, మన్మథుడు.

కామత. సం. వి. ఆ. స్త్రీ. మయ్యూకుపొన్న * చూ, సాలపర్ణి.

కామతాత. సం. వి. అ. పుం. వెన్నుడు చూ, విష్ణువు. 1.

కామతాలము. సం. వి. అ. పుం. కోయిల చూ, పికము.

కామద. సం. వి. ఆ. స్త్రీ. కామధేనువు. చూ, ధేనువు.

కామదుడు. సం. విణ. కోరికలనిచ్చువాడు.

కామదుఘ. సం. వి. ఆ. స్త్రీ. చూ, కామద.

కామదూతి సం. వి. ఈ. స్త్రీ. కలిగొట్టు *. చూ, పాలి 2.

కామదూతిక. సం. వి. ఆ. స్త్రీ. కాండేరి * చూ, నాగదంతి.

కామదేవుడు. సం. వి, అ. పుం. వలపురాయడు చూ, మన్మథుడు

కామధుక్కు సం. వి. హ్. పుం. 1. ముక్కంటి చూ, శివుడు, 2 సన్యాసి చూ, ముని 1. (యోగాభ్యాసముచేయు యోగి)

కామధుక్కు సం. వి. హ్. స్త్రీ. చూ, కామధేనువు

కామధేనువు సం. వి. ఉ. స్త్రీ. 1 కోరినవస్తువులిచ్చెడి వేల్పుగోవు చూ, ధేనువు, 2 మహాదానములు పదునారింటిలో నొకటి చూ, మహాదానములు

కామధ్వంసి సం. వి. న్. పుం. వలరాజుసూడు చూ, శివుడు

కామన సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ చూ, వాంఛ

కామనము సం. వి. అ. పుం. కంగేలి * చూ, హేమపుష్పము, విణ. 2 ఇచ్ఛగలది చూ, వాంఛ; 3 చక్కనిది చూ, హృద్యము

కామనిక సం. వి. ఆ. స్త్రీ. కనుపాప చూ, తారకము

కామనుడు సం. విణ. 1 ఇచ్ఛగలవాడు, స్త్రీ కాముకుడు చూ, వలపుకాడు, 2 అందగాడు చూ, సౌందర్యవంతుడు.

కామపత్ని. సం. వి. ఈ. స్త్రీ. రతి. చూ, సంయోగము.

కామపాలుడు. సం. వి. అ. పుం. బలదేవుడు: చూ, బలరాముడు.

కామపీడితుఁడు. సం విణ. కామాతురుఁడు: చూ, వలపుకాఁడు.

కామప్రదము. సం వి అ. పుం కలియిక లాగులు చూ, రతిబంధము

కామఫలము. సం వి. అ పుం మహారాజామ్రము*' చూ, మామిడి ,

కామమందిరము సం వి. అ. న. ఆఁడుగుఱి. చూ, భగము. 12.

కామమహము. సం. వి అ పుం. చైత్రపౌర్ణిమ, చిత్తానక్షత్రయుక్తమగు పున్నమ. చూ, పున్నమ

కామము సం వి అ. న 1. కోరిక చూ, వాంఛ, 2 మత్తు చూ, మదము 1, 3 పురుషరజస్సు చూ, రేతస్సు 1, పుం 4 ఇచ్ఛ, చూ, వాంఛ, 5 క్రి విణ. అ న ఇచ్ఛవచ్చినట్లు, అలవోక చూ, యథేచ్ఛము, అం 4 పురుషార్థములు నాలుగింటిలో నొకటి చూ, పురుషార్థములు, 5. రాజముఖ్యగుణములు మూఁడింటిలో నొకటి, (స్వభార్యయందే) కామము చూ, రాజముఖ్యగుణములు, 6 అరివర్గములు ఆఱింటిలో నొకటి చూ, అరివర్గములు, 7 హేయగుణములు పదునాఱింటిలో నొకటి చూ, హేయగుణములు, పా 8 కామము అనఁగా మనస్సు మొదలగు నింద్రియములచేత కోరఁబడిన విషయానుభవ సుఖమును గోరుట. ఇది మన్మథదైవత్యమై ధర్మార్థములకంటె నిహపరలోక సుఖసాధకమై మోక్షకరంబై యుండును ("శ్లో బలం బలవతాంచాహం కామరాగవివర్జితమ్, ధర్మావిరుద్ధోభూతేషు కామోస్మిభరతర్షభ" అని భగవద్గీతలయందు సప్తమాధ్యాయమున ౧౧వ శ్లోకము. ఇట్టి భగవద్వచన ప్రమాణముచేత ధర్మార్థముల ననుసరించిన కామంబు సర్వాభీష్టంబుల నొసంగును. స్వకాంతయందు మంత్రకృతకామకళా విశేషముల వలన పుత్రసంతతి గలుగఁ బరలోకప్రాప్తి సాధకమగు. ఎట్టులనిన —"పున్నామ్నో నరకాత్త్రాయత ఇతిపుత్రః" అని చెప్పుటచే 'పు,' అనెడు నరకబాధ వలన రక్షించువాఁడు గనుక పుత్రుఁడు. ఈ పుత్రసంతతి వలన పుణ్యలోకము గలుగుననుటకు భారతము ఆది పర్వము 5 వ ఆశ్వా. మున పాండురాజు కథయును, ఈ పర్వమునందే 2 వ ఆశ్వాసమున జరత్కారుని కథయును ప్రమాణములై యున్నవి ఎట్లనిన.—పాండురాజు భార్యలతో శతశృంగపర్వతమున తపంబుసలుపుచుండి యొక్కనాఁడు దివ్యవిమానము లెక్కి వచ్చుచుఁబోవుచున్న బృందారక బృందమ్ములు నిండియున్న స్వర్గపుర మార్గంబున పుణ్యలోకంబుల కనాయాసంబున నుత్తరాభిముఖులగుచు నరుగు మునులంగాంచి మీ రెచ్చట కరిగెదరనిన వారు నేఁడు అమవస గాన చతుర్ముఖుని పూజించుటకై బ్రహ్మాండములో నుండు మునులును, పితృదేవతలును బోవుచుండిరి, గాన మేమును నక్కార్యంబు నకైఁ బోవుచుంటి మనిన నతండు నేను వత్తు నని భార్యాద్వయసహితుండై వచ్చుచున్న యతనిం గని మునులిట్లనిరి. ఓరాజోత్తమా, మీరు సుకుమారులు ఈ మార్గంబు గిరిగహనాదులచే దుర్గమంబును, దేవమార్గంబును గాన మీరు రావలదు, నిలువుఁడనిన, నప్పాండురాజు "అపుత్రస్య గతిర్నాస్తి" అను వేదవచనంబున సంతానరహితులైరేని మునులకైనను నీమార్గంబు దుర్గమంబు గాన ముని శాపంబున సంతతిలేని తనకు పుణ్యలోక సుఖంబు లభింపమికిఁ గుంది యమ్మునులం బ్రార్థింప వారు దైవాధిష్ఠితంబగు సంతతి నీకుఁ గలిగి పుణ్యలోక సుఖంబనుభవింతువని

చెప్పినట్లును, జగత్కారుఁడు మునికుమారుని గాంచి యతని పితృదేవతలు నాలుగాశ్రమములలో గృహస్థాశ్రమము ముఖ్యమైనదిగాన నీవు యీ యాశ్రమము నొంది సంతానవంతుఁడవై మాకు పుణ్యలోకసుఖం బొసంగుమని చెప్పినట్లు చెప్పఁబడియున్నది కాశీఖండము 3, 4 ఆశ్వాసములలో విశ్వానరుని కథయందు ఈగృహస్థాశ్రమము ముఖ్యమైనదైనట్లు చెప్పఁబడియున్నది ఇట్టి గ్రంథస్థములగు కథలను విశ్వసించి యీ కామశాస్త్రిను సాంగంబుగ నిత్యంబులగు కామ్యకర్మంబు లాచరించి స్వభార్యయందు విషయానుభవం బనుభవించుచు పరదారాగమనము మొదలగు నిషిద్ధకార్యముల విడువవలయు నట్లు విడుచుట వలన పరమేశ్వరార్పణముగ సర్వకర్మకారియైన మనఃప్రసన్నత కలుగుఁగాన, ధర్మావిరోధి కామశాస్త్రము చతుర్థపురుషార్థ సాధకమగుటను సందియంబు లేదు ఈ శాస్త్రోత్పత్తిక్రమము ఋగ్వేదభాగములందుఁ జెప్పఁబడిన బ్రహ్మలలాటమునందుఁ బుట్టిన విశాలాక్షుని వలన నేర్పడిన వైశాలాక్షమను దండనీతి శాస్త్రములో నొకభాగమైన కామశాస్త్రము కృతయుగమునందు నందికేశ్వరునిచేత వేయి అధ్యాయములుగ సంగ్రహింపఁబడి త్రేతాయుగములో శ్వేతకేతు మహామునిచే నేనూరు అధ్యాయములుగ రచింపఁబడి, ద్వాపరయుగమున బాభ్రవ్య మహామునిచే నూటయేఁబది అధ్యాయములుగ సంక్షేపింపఁబడి, తరువాత దత్తక, చారాయణ, సువర్ణనాభ, ఘోటకముఖ, గోనర్దీయ, ఘోణికాపుత్ర, కూచిమార మునులచేత వైశిక, సాధారణ, రోగిక, కన్యాసంప్రయుక్తక, భార్యాధికార, పారదారిక, ఔపనిషదికములను సప్తాధికరణములుగ బాభ్రవ్యునిచే నేర్పఱిచి చెప్పఁబడిన వాని నొక్కొక్కరొక్కొక్క యధికరణమును మాత్ర మందుకొని కొందఱు విస్తారముగను కొందఱు సంక్షేపముగను సూత్రములను రచించుటవలన నుత్సన్నప్రాయమైన కామసూత్రమును చాణుక్యుఁడే వాత్స్యాయనుఁడను నామాంతరముతో ముప్పదినాలుగధ్యాయములు గల సప్తాధికరణీ శాస్త్రమును రచించెను ఈ శాస్త్రమునకు వజ్రఖడ్గ ధరాచౌర్య భాష్యమును భాస్కరనృసింహశాస్త్రి కృతవృత్తియను వ్యాఖ్యానమును పుట్టియున్నవి. పిమ్మట నీగ్రంథము ననుసరించి కొక్కోకము రతిరహస్యము, అనంగరంగము, కామకళానిధి మొదలగు శ్లోకగ్రంథములు పుట్టియున్నవి ఈ శాస్త్రమునందుఁ గల పురుషస్త్రీభేదములు, జాతిభేదములు, దూతీభేదములు, నఖక్షతములు, దంతక్షతములు, చుంబనములు, ఆలింగనములు, చిహ్నములు, అవస్థలు, రతిధ్వనులు, బంధములు మొదలగువాని భేదంబు లాయాపదంబులకడఁ జూచుకొనవలయును ")

కామయిత సం విణ. (ఋ-ఈ-ఋ) కాముకుఁడు చూ, వలపుకాఁడు

కామరుచి అం ధనుర్వేదములోని శస్త్రములలో నొకటి చూ, శస్త్రములు

కామరూప అం కామశాస్త్రమునందలి కామరూప దేశస్త్రీలలో నొకతె చూ, స్త్రీ

కామరూపము. సం వి అ. న. ప్రాగ్జ్యోతిషనగరము చూ, దేశము, పుం 2. కామరూపమను దేశము చూ, దేశము, విణ 3 మనోజ్ఞమగు రూపము చూ, సౌందర్యము, అం 4. ధనుర్వేదములోని శస్త్రములలో నొకటి చూ, శస్త్రములు.

కామరూపి. సం. వి ని. పుం 1. ఊసరవెల్లి చూ, సరటము; 2. ఖేచరుఁడు: చూ, విద్యాధరుఁడు.

కామరూపిణి సం వి. ఈ. స్త్రీ. అశ్వగంధ *: చూ, పెన్నేరు

కామరేఖ. సం. వి. ఆ స్త్రీ. బోగముది చూ, వేశ్య

కామల సం. వి. ఆ స్త్రీ. = కామెల చూ, పసరిక.

కామలత సం వి. ఆ. స్త్రీ. మగగుఱి, చూ, శిశ్నము

కామలము. సం. వి. అ. పుం 1 = కామల చూ, పసరిక, 2. మరుభూమి చూ, భూమి 1, 3 వసంతఋతువు. చూ, మాసద్వయము (చూ, ఋతువులు.)

కామలుఁడు. సం. విణ 1 కాముకుఁడు చూ, వలపుకాఁడు, 2. లంజెకాఁడు చూ, విటుఁడు,

కామవతి. సం వి ఈ స్త్రీ. అంకపీలి*· చూ, మ్రానిపసుపు.

కామవల్లభ సం వి ఆ. స్త్రీ. చెందిరిక· చూ, వెన్నెల

కామవల్లభము సం. వి అ పుం ఆమ్రము *· చూ, మామిడి.

కామవృంత సం. వి ఆ స్త్రీ కలిగొట్టు * చూ, స్థాలి 2

కామవృక్షము. సం. వి అ పుం బదనిక * చూ, వదనిక.

కామవృద్ధినామము సం. వి అ. పుం. పొట్టి కొమ్మలూడలుగల చెట్టు చూ, హ్రస్వశాఖాశిఫము.

కామశరము సం. వి. అ పుం ఆమ్రము * చూ, మామిడి.

కామశాస్త్రము. సం వి. అ. న. కొక్కోకము మొదలైనవి చూ, కామము. 8

కామసఖము. సం. వి అ. పుం. వసంతఋతువు చూ, మాసద్వయము (చూ, ఋతువులు.)

కామసుతుఁడు. మన్మథుని కొడుకు: చూ, విశ్వకేతువు

కామాంకుశము, సం. వి. అ. పుం. 1. గోరు: చూ, నఖము, 2 మగగుఱి చూ, శిశ్నము.

కామాంగము సం వి. అ. పుం ఆమ్రము *: చూ, మామిడి

కామాంతకము సం. వి అ. పుం. ఏడుపు చూ, దుఃఖము.

కామాంతకుఁడు. సం వి. అ పుం. ముక్కంటి: చూ, శివుఁడు.

కామాంధ. సం వి. అ. స్త్రీ. కస్తూరి: చూ, మృగమదము

కామాంధము సం. వి అ పుం. కోయిల చూ, పికము.

కామాటము వై. వి.= కర్మర: రామా. 8, ఆ. 185 చూ, మోటుపని.

కామాటి. వై. విణ.= కర్మర.(కామాటము + ఇ) మోటుపని చేయువాఁడు

కామాతురుఁడు. సం. విణ. కామార్తుఁడు· చూ, వలపుకాఁడు.

కామాధిదేవత సం వి ఆ స్త్రీ. త్రయోదశి తిథి చూ తిథి 1

కామాయుధము సం. వి అ. న. 1. కామదేవాస్త్రము చూ, బాణము. 1; 2. మహారాజచూతము * చూ, మామిడి.

కామాయువు. సం వి. స్ పుం గరుడుఁడు చూ, హరివాహనుఁడు

కామారణ్యము. సం వి అ. న. మనోజ్ఞమైన వనము చూ, వనము. 2

కామారి సం వి. ఇ. పుం ముక్కంటి చూ, శివుఁడు.

కామార్తుఁడు. సం. విణ చూ, కామాతురుఁడు

కామాలిక. సం. వి. ఆ స్త్రీ కల్లు చూ, సుర.2.

కామాళువు. సం. వి ఉ. పుం: చూ, రక్తకాంచనము *

కామి సం వి ఇ. పుం. 1. కాముకుడు చూ, వలపుకాడు; విణ 2. —వై.—, వి ఇ. న. 3. జక్కవ. చూ, చక్రవాకము; 4 పారావతము చూ, పావురము, ఇ. స్త్రీ. 5 ఇచ్ఛ చూ, వాంఛ, 6. రతి, మన్మథుని భార్య చూ, భార్య, ఇ. పుం 7. లంజెకాడు చూ, విటుడు.

కామికము సం వి. అ. పుం 1 కన్నియలేడి చూ, మహాపక్షము, అం. 2 శివప్రోక్తములగు చతుష్షష్టి తంత్రములలో నొకటి: చూ, తంత్రములు

కామికాగమము. పా ఆగమములు ఇరువదియెనిమిదింటిలో నొకటి చూ, ఆగమములు (చూ, ఉపవిద్యలు)

కామిని సం వి ఈ. స్త్రీ. 1 ప్రియసంగమమునందు మిక్కిలి ఆసగల యాడుది చూ, స్త్రీ, 2 ఆడుది చూ, స్త్రీ, 3 ఆడుజక్కువ చూ, చక్రవాకము, 4. ఆడుపావురము చూ, పావురము, 5. బదనిక * చూ, వదనిక, 6 అంకోలగిరి * చూ, ప్రేంకణము

కామినీశము సం వి అ పుం ముసగ * చూ, శిగ్రువు 1

కాముడు సం వి అ. పుం మరుడు చూ, మన్మథుడు

కాముక సం. వి. ఆ. స్త్రీ. గంధపుష్పాలంకారముల యందపేక్షగల యాడుది చూ, స్త్రీ

కాముకకాంత. సం వి. ఆ స్త్రీ అతిముక్తలత, పూలగురివెంద *: చూ, తులాబీజము.

కాముకప్రియము సం వి. అ పుం. కస్తూరిపసుపు *: చూ, వర్ణము. 6

కాముకము. సం. వి. అ. పుం. 1. ఇరుగుడు *: [illegible] 2. నెమ్మి *: చూ, తిలాసము; 3 పూలగురివెంద * చూ, తులాబీజము; 4 కంగేలి * చూ, హేమపుష్పము; విణ. 5 ఇచ్ఛగలది చూ, వాంఛ

కాముకి సం. వి. ఈ. స్త్రీ. సంభోగమునందిచ్ఛగల యాడుది చూ, స్త్రీ

కాముకుడు సం. విణ కామయిత. చూ, వలపుకాడు

కామృతి సం వి ఇ స్త్రీ చెడ్డచావు చూ, మరణము (ఇట్టికర్థంబులుహాస్యంబులు)

కామృత్తిక సం వి. ఆ స్త్రీ చెడ్డమన్ను. చూ, భూమి. 1

కామెల వై వి = కామల. చూ, పసరిక.

కామేశ్వరి సం వి ఈ స్త్రీ పరాశక్తి చూ, మహాలక్ష్మి 3

కామేశ్వరుడు. సం వి అ పుం సగుణబ్రహ్మము.

కామేష్టము సం వి. అ. పుం గాడిమామిడి *. చూ, మామిడి

కామోత్సవము. సం వి అ పుం నూతనదంపతుల కలియిక చూ, సంయోగము

కామ్యదానము సం వి అ న కోరినది ఇచ్చుట చూ ప్రవారణము

కామ్యము సం వి అ న. 1 అగ్నిహోత్రాది, విణ 2 కోరదగినది చూ, వాంఛ, పుం. 3 సర్జకము * చూ, వేగిస

కాయ దే వి 1. చెట్టునందు గాచెడుకాయ చూ, శలాటువు. 2, 2. కఠినవస్తుసంస్పర్శనముచే హస్తాంగులయందు కాచెడు కాయ, భార వి రా. 2, ఆ 221 (సం ప) — కిణము, ఖాటి, 3 కంటితెవులు చూ, బిడాలము. 2, 4. పెసలులోనగువాని పైతోలు చూ, శింబ, 5. జూదమునందలి సారెలోనగునది. చూ, పాచిక; 6. వీణె సొరకాయ; పారిజా. 2, ఆ 106; పా. 7. కాయయనురీతి— పువ్వు

రజస్సంపర్కము కాఁగానే పుష్పదళము వాడి పోవును. అప్పుడు పుష్పమునకు గర్భోత్పత్తి యైనదనుకొనవలయును. తరువాత అండాశయము ముదిరి కాయయగుచున్నది ఈకాయ పక్వమై ఫలమగుచున్నది.

కాయకంటి. దే. వి (కాయ + కన్ను) రూ- కాయకన్నొంటి, కుబేరుఁడు· చూ, శ్రీదుఁడు.

కాయకన్ను. దే. వి కాయకాచినకన్ను చూ, నేత్రము 1

కాయకము. దే. వి జీవనము చూ, బ్రదుకు 1.

కాయజలము సం. వి. అ న ఉచ్చ: చూ, మూత్రము.

కాయజుఁడు సం. వి అ.పుం.రూ-కామజుఁడు, మరుఁడు· చూ, మన్మథుఁడు.

కాయధాన్యములు. పా. దక్షిణపుగాలిచేఁ బండెడు ఉలవ, పెసర, కంది మొదలగునవి ఈ తరగతి లోనివానిని పయరలు, అపరాలు అందురు చూ, ధాన్యము.

కాయపెండలము. దే వి ఒకరకము పెండలము * చూ, సముష్టిల

కాయబలనము సం వి. అ న కవచము చూ, బొందడము.

కాయమానము. సం. వి. అ న. పందిరి చూ, సదనము. 1

కాయమానములు అం. మల్లశాస్త్రములోనివి — విష్ణుచక్రము, రామబాణము, నాగబంధము, తొలకరిమెఱుపు, అల్లిమత్తు, విస్సందు, హస్తాభరణము, పదఖండనము, ఉరితాడు, లోబిత్తరి, వెలిబిత్తరి, సర్పాంకుశము (12)

కాయము సం. వి. అ పుం. 1. మేను చూ, శరీరము, 2. గుంపు· చూ, సమూహము, 3. అలవాటు: చూ, స్వభావము, 4 చిహ్నము: చూ, లక్షణము. 1, విశ. 5. ఋషిదేవతాకము, ఋషితర్పణ యోగ్యస్థానము. "స్వల్పాఙ్గుళ్యోర్మూలే కాయమ్." = చిటికెన వేలు దర్భవేళ్లు వీని మొదట ఋషితీర్థముండును పులస్త్యాదిప్రజాపతులు దేవతలుగాఁ గలిగినది. పులస్త్యాదిప్రజాపతులు ఋషులు గనుక ఆప్రదేశముల వలననే ఋషితర్పణము సేయవలెననుట అని భావము; అ. న. 6. చలిపందిలి (చూ, పానీయశాలిక.) చూ, సదనము. 1, అం. 7. కరణములు మూఁడింటిలో నొకటి, చూ, కరణములు (చూ, త్రియము.) దే వి (1) బాలింతకిచ్చెడు మందు, స్పర్శ్య చూ, మందు. 1.

కాయలరాసి ద్వ. వి. తప్పవడ్లుగలరాసి, అగాడి, కాయధాన్యము. "కాఁపు కాయలు కొలిపించినాఁడు" (కాయలు= గట్టిగింజలేని వడ్లు)

కాయవలనము. సం. వి అ పుం. కవచము చూ, బొందడము.

కాయస్థ. సం. వి. ఆ. స్త్రీ. 1 ఉసిరిక * చూ, శ్రీఫలి. 1, 2 కరక * చూ, హరీతకి.(రూ- వయస్థ), 3 దారి: చూ మార్గము. 1, 4. కారుకొల్లి * చూ, వాయసోలి, 5 తొలసి*· చూ, తులసి, 6. ఆత్మ చూ, హంసుఁడు.2, 7 కాయతిజాతి.

కాయస్థుఁడు సం. వి. అ. పుం. 1 లెక్కవ్రాయువాఁడు, కరణము· చూ, పంజీకరుఁడు; 2 ఆత్మ చూ, హంసుఁడు. 2, 3 పరమాత్ముఁడు చూ, పరమాత్మ, 4. బ్రాహ్మణ స్త్రీయందు క్షత్రియునకు జన్మించినవాఁడు.

కాయారోహణేశ్వరుఁడు. సం వి. అ. పుం. నాగపట్టణమునందలి ఈశ్వరుఁడు చూ, శివుఁడు

కాయాసక్తి. సం వి. ఇ స్త్రీ. శరీరాభిమానము· కాయేహ

కాయిక. సం వి. ఆ. స్త్రీ. నానాఁటివడ్డి: చూ, వడ్డి.

కాయికము. సం. విశే 1 శరీరసంబంధమైనది చూ, శారీరము, అం. 2. కర్మములు మూఁడింటిలో నొకటి: చూ, కర్మములు (చూ, క్రియము), దే. విశే.(1) సారములేనిది చూ, ఫల్గువు. 2.

కాయికవృద్ధి అం. ధనవృద్ధులు నాలుగింటిలో నొకటి చూ, ధనవృద్ధులు

కాయిదా, ఖాయిదా హిం విధి, నిర్ణయము, కమీషను, అడితి

కాయిలా, ఖాయిలా. హిం. తెగులు, రోగము

కాయు. వై. అ. క్రి.— కాస్ ఎండ వెన్నెల లోనగునది ప్రకాశించు, కళా 8, అ. 10 చూ, ప్రకాశించు. 1

కాయుఁడు. సం వి అ. పుం కోమటి చూ, వైశ్యుఁడు

కాయుక్తి సం. వి. ఇ. స్త్రీ కుయుక్తి చూ, యుక్తి.

కాయువు. దే. వి. రూ— కాయ్వు 1 అనురాగము చూ, స్నేహము, 1, 2 కోరిక చూ, వాంఛ

కాయ్వు. దే వి —పై— (అనురాగము— "చ నీకరమునఁ బుష్పమూలమిటు కాయ్వునఁబట్టెదు మేదినీశ్వరా" మార్క— 5. అ 232)

కాయూక సం వి. ఆ స్త్రీ చెద్దపేను చూ, యూకము

కాయేంధనప్రియము. సం వి అ పుం. అగ్ని చూ, నిప్పు.

కాయేహ సం. వి. ఆ. స్త్రీ చూ, కాయాసక్తి

కాయోపండో. జా. సఫలమో విఫలమో, అవునో కాదో, "పాలఁతి కాయో పండో పోయిన పనియన్నఁ జిలుకమాటకు నవ్వుసాలపుదేట." (విజయవిలాసము); "చేసినపని కాయో పండో యడుగుచునడుగ." (రసికజన మనోరంజనము)

కార సం. వి ఆ. స్త్రీ. 1. చెఱసాల: చూ, బంధనాలయము. (చూ, సదనము. 1.); 2 నిర్బంధము చూ, బలవంతము, 3 కుంటెనకత్తె చూ, కంభళి, 4 కరిపె చూ, వీణాదండము, 5. బంగరుపనికత్తె చూ, స్వర్ణకారుఁడు.

కారండవము. సం. వి. అ పుం. కన్నియలేడి చూ, మహోపక్షము.

కారండవ్యూహుఁడు. సం వి. అ. పుం. బుద్ధభేదము చూ, బుద్ధుఁడు 1

కారంధమి సం. వి న. పుం 1. కంచు పనివాఁడు: చూ, స్వర్ణకారుఁడు, 2. ధాతువాదమెఱిఁగినవాఁడు చూ, రసవాది.

కారంభ సం వి ఆ స్త్రీ 1 అంకోలగిరి * చూ, ప్రియంకణము, 2. కుత్సితమైన గంధ చూ, స్త్రీ

కారంగము సం వి అ పుం వనపిప్పలి* చూ, పిప్పలి 1

కారకదీపకము సం వి అ న ఒకానొక అలంకారము క్రియాలిపై కార్యగుంభనము ఉ— వనిగెను వచ్చెను, చూచెను, మరలఁజెను చూ, అలంకారము 3.

కారకలగ్నము జ్యోతి. లగ్నప్రమాణమును 30 భాగలుగఁ జేయవలెను గ్రహములన్నింటిలోను ఎక్కువ భాగలను బొందిన గ్రహము ఆత్మకారకుఁడగును ఇట్టియాత్మకారకుఁడున్న రాశియే కారకలగ్నమగును

కారకము సం వి అ న 1. కర్మాదిషట్కము, విశే 2 చేయునది చూ, వ్యాపారము 1.

కారకములు అం వాక్యంబునఁగర్తకుఁ గ్రియకుఁ గలయన్వయసంబంధమును దెలుపునది కారకము "Karaka is the name given to the relation subsisting between a noun and a verb in a sentence." ఇది కర్త— కర (కర్మము)— కరణము— సంప్రదాన

ము— అపాదానము— అధికరణము అని యీయాఱువిధములు వివరణములాయాపదముల కడఁజూచుకొనవలెను

కారకసివింద. దే వి. కసింద * చూ, బలుసు.

కారకుఁడు. సం. విణ. 1. కర్త, చేయువాఁడు చూ, పనివాఁడు, పుం. 2 వశిష్ఠుఁడు చూ, ముని. 1, 3 అగస్త్యుఁడు: చూ, ముని 1.

కారకుక్షీయము. సం. వి అ. పుం శాల్వదేశము: చూ, దేశము.

కారగ్గి ద్వ. వి. (కారు + అగ్గి) దావానలము, కారుచిచ్చు, భార. ఆశ్ర 2, ఆ 163 చూ, నిప్పు

కారటము. సం విణ. కాకి సంబంధమైనది.

కారట్టు ఆం (క్యారట్టు) (1) రత్నముతూనిక. రతి ఒక క్యారట్టునకు 4 వడ్లగింజలు, (2) బంగారువన్నె, 24 వన్నెలపరిమితి.

కారడవి. ద్వ వి చిట్టడవి చూ, విపినము.

కారడుగు ద్వ వి (కారు + అడుగు) 1 రెండవకారు, 2 అల్పధాన్యము చూ, ధాన్యము

కారణ సం. వి ఆ. స్త్రీ. కాటియ చూ, యాతన.

కారణనిబంధనాప్రస్తుతప్రశంస సం. వి ఆ స్త్రీ. ఒకానొక అలంకారము చూ, హేతువు 2. (చూ, అలంకారము 3)

కారణమాల. అం ఒకానొక అర్థాలంకారము.— పూర్వ పూర్వములకుఁ గాని, ఉత్తరోత్తరములకుగాని క్రమముగ నొకదాని కొకటి హేతువులుగ వర్ణించుట. ఉ — విద్య వలన వినయము, వినయముచే గౌరవము, గౌరవమున ధనము ధనముచేత ధర్మము, ధర్మము వలన మోక్షము గలుగుచున్నది చూ, అలంకారము 3.

కారణము సం. వి. అ. న 1. సబబు చూ, హేతువు, 2 కొల చూ, వధము, 3. ఉపకరణము. చూ, పనిముట్టు, అం. 4. లక్ష్యములు ఆఱింటిలో నొకటి చూ, లక్ష్యములు.

కారణికుఁడు. సం. విణ. పాత్రాపాత్రములఁ బరిశోధించువాఁడు చూ, పరీక్షకుఁడు

కారపుఁజెక్క వై. వి. (కారము + చెక్క) దాక్షుత్వక్కు చూ, తోలు. 1

కారపుఁబడుగు ద్వ. వి. (కారము + పడుగు) గట్టి నూలిపడుగు, హంస. 2, ఆ. 11 చూ, మగ్గము

కారపుకిల్లీ. వా. వి. మసాలావస్తువులు చేరిన తాంబూలము (రూ- కారాకిల్లీ)

కారపుమన్ను ద్వ వి ఊషరమృత్తిక చూ, భూమి. 1.

కారభి సం. వి ఇ. పుం. ఇల్లింద*: చూ, మాతులుంగము

కారభూషణుఁడు. సం. వి. అ. పుం. శాక్య బుద్ధదేవుఁడు చూ, బుద్ధుఁడు. 1.

కారమిహిక సం వి ఆ. స్త్రీ. కర్పూరము చూ, సిరము

కారము సం. వి అ పుం. 1. = కోరు, కప్పము. చూ, సిస్తు. 1, 2 ఏర్పాటు చూ, నిజము. 2, 3. మంచుకొండ చూ, పర్వతము, 4. ఆయతము చూ, యత్నము, 5 కొల చూ, వధము, అం 6. రసములు ఆఱింటిలోనొకటి చూ, రసములు, వై. వి. (1) = క్షారః ఒఱ్ఱ, ఒఱ్ఱఁదనము, ఒఱ్ఱన, ఒఱ్ఱు, కారము, గాటు, (వా) వఱ్ఱ, (సం ప) — కటువు, క్షారము; (2) వస్త్రభావన పదార్థము చూ, సబ్బు, (3) ఉప్పుమన్ను, భార. శాం 3 ఆ 364. చూ, భూమి. 1, 4. నూలుతడిపెడి యొకానొక ద్రవద్రవ్యవిశేషము, 5. బిడ్డలకుఁబోసెడి మందు, చమ 1, ఆ. 82 చూ, మందు. 1.

కారయిత. సం. విణ. (ఋ ఈ ఋ.) కర్త చూ, పనివాఁడు

కారవల్లి. సం. వి. ఈ. స్త్రీ. కాఁకర * చూ, సుషవి 1.

కారవి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఇంగువ(మాను* చూ, హింగువు. 1, 2 ఓమము* చూ, యవాని, 3. నల్లజీలకఱ్ఱ * చూ, సుషవి 2, 4 శతపుష్ప *: చూ, సదాప; 5 చిత్తా నక్షత్రము,ముత్తెపుసరము చూ, నక్షత్రము 1.

కారవీచి. సం. వి. ఈ. స్త్రీ కారవి * చూ, సదాప

కారవుఁడు సం వి అ. పుం. పిచ్చుకకుంటు చూ, నూరనూతుఁడు.

కారవేల్లకము సం వి అ. పుం.= కాఁకర * చూ, సుషవి. 1.

కారవేల్లము. సం వి అ. పుం = —పై— (రూ- కారవల్లి)

కారస్కరము. సం వి అ పుం, ఒకరకము చెట్టు కొలసీలుకము, ఉసీలువు

కారస్కరాటిక సం వి ఆ స్త్రీ శతపది, చెవిఁజొరీగుపాము చూ, సర్పము

కారాకిల్లి వా వి చూ, రూ- కారపుకిల్లి

కారాకు. గే. వి (కారు + ఆకు) 1 చెట్టు పండిన ఆకు, భాగ భీష్మ 1 ఆ. 204 చూ, పర్ణము 1, 2 ఎండాకు చూ, పర్ణము. 1.

కారాకూరము దే విణ 1. కలఁగినది చూ, మలినము 3, జా 2 చిందఱవందఱ "సారెకు కేకలువేయుచు, గారాకూరమయి మున్సుకళ గళపడఁగఁగా" (సారంగధరచరిత్ర), "కారా కూరంబులై రాక్షసులహృదయముల్ కొర్వ డఁగా" ఉ, రా. 1, ఆ 75.

కారాగారము. సం. వి. అ. న. చెఱ చూ, బంధనాలయము (చూ, సదనము. 1.)

కారాటు. దే. వి. వ్యాపించుట: చూ, వ్యాపనము.

కారామల్లు దే వి. బ. తెల్ల అలచేందలు: చూ, రాజమాషము.

కారాగుప్తుఁడు సం విణ చెఱయందున్నవాఁడు.

కారాబ్రాహ్మణులు. పా. ఉత్కళ దేశమున వసించు బ్రాహ్మణులలో నొక తెగవారు. వీరు శుక్లయజుర్వేదులు కాణ్వశాఖీయులు: చూ, బ్రాహ్మణులు.

కారాయిక సం. వి. ఆ. స్త్రీ. పెద్దకొక్కెర: చూ, బకము.

కారాలుమిరియాలునూఱుట. జా. మిక్కిలి కోపముచేయుట, మొదలు కారము, అందులో మిరియములు గూడ గలిపి నూఱినపక్షమున మఱింత కారముగానుండును "నోరెఱుఁగని వారిపై కారాలు మిరియాలు నూఱుచు" (ధర్మజరాజసూయము)

కారావేశ్మ. సం వి న్ న చెఱ చూ, బంధనాలయము (చూ, సదనము 1)

కారి సం వి ఇ. స్త్రీ 1 ఉత్తరప్రత్యుత్తరములు కారికి, 2 నాఁటి మేఁడి చూ, మేఁడిలోఁక, 3 ఒకానొకచెట్టు కొర్య

కారించు సం క్రి = కరిక నొగుల్చు, లక్ష్మ 2, ఆ 113 చూ, బాధించు

కారిక. సం వి ఆ స్త్రీ 1 చూ, కారి. 1 2 = కొఱియ తినుట చూ, యాతన, 3 కృతి, చేయుట చూ, వ్యాపారము 1, 4 మంగలి పని చూ, ముండనము,గుట్టుపుని పెండ్లాము చూ, భార్య, 6 పద్యము చూ, వృత్తము.1.

కారికము దే. విణ. చేలువచేయని కొత్తది. (బట్ట) చూ, వస్త్రము.

కారిజము. పై. వి.= కౌశేయము. రూ-కార్జము, కడుపులో నీరుతిత్తిక్రింద నుండెడి మాంస ఖండవిశేషము, కొలఖండము; రుక్మాం. 3, ఆ. 226: చూ, యకృత్తు. (లివర్.)

కారిత సం. వి. ఆ. స్త్రీ అడిగినప్పుడిచ్చెడి వడ్డి, ఒడంబాటు వడ్డి చూ, వడ్డి

కారితవృద్ధి. అం ధనవృద్ధులు నాలుగింటిలో నొకటి చూ, ధనవృద్ధులు.

కారితుఁడు. సం. విణ. చూ, శిక్షితుఁడు

కారియ. వై. వి 1. రూ-కాటియ. నలుపు చూ, వర్ణము 6, 2.=కారికా. రూ-కాటియ. వగః చూ, దుఃఖము.

కారియము వై. వి. 1.=కార్యమ్ కృత్యము, చేఁత: చూ, వ్యాపారము. 1, 2 =కార్యమ్. రూ-కర్జము, పని చూ, ప్రయోజనము 1

కారీషము సం వి. అ న. 1. కరీషముల సమూహము. (కరీషము=ఎఱుపిడక) చూ, పిడక, 2 అధర్వణమంత్రముల సమూహము చూ, ఆధర్వణము

కారు. వై వి =కాలః 1. జ్యేష్ఠమాసము మొదలు నాలుగేసినెలల కాలము "ముక్కారు" ఆయాలి, (సం ప) — కందాయము (ఆం, భా. మున తెలుగున కలదు) చూ, మాసద్వయము, 2. వర్షర్తువు, పాండు 4, ఆ. 19 చూ, మాసద్వయము 3 అదను, "ననకారు" చూ, సమయము 1, 4 నలుపు, "కారుమొగులు." చూ, వర్ణము. 6 దే వి 5 ఊషరపృథివి, భార. సౌ. 1, ఆ 31 చూ, భూమి. 1, 6 అడవి, "కారుచిచ్చు" చూ, విపినము, 7 ఎండకాలమున చేల్లెడు వరిధాన్యము చూ, ధాన్యము, 8 ముదిమి, "కారాకు" చూ, ముసలితనము, 9 కోరకము, నన, "కారుపిందె", చూ, మొగ్గ. 1, 10 రూ-కాఱు పటుకారు చూ, సందంశకము, వా 11. ధూమశకటభేదము, రహదారీని ఎద్దు లోనగునవి లాగనక్కఱలేకుండఁగ పోవునది (బస్సు-మోటారు-మోటారుకారు, ట్రామ్ డిసెల్ కారు-రైలు.). చూ, పొగబండి.

కారుండి. సం. వి ఈ. స్త్రీ. జలగః చూ, బుడ్డపిడుఁదు.

కారుకంద దే. వి రూ- కాఱుకంద, వసతు వరి * చూ, నూగణము.

కారుకుఁడు. సం. విణ. వడ్లంగి . చూ, స్వర్ణకారుఁడు

కారుకొను. ద్వ. అ క్రి. రూ- కార్కొను-కాఱుకొను, నల్లబాఱు, భార భీష్మ. 2, ఆ. 169 చూ, సందడించు.

కారుకొమ్ముమెకము ద్వ వి దుప్పి చూ, పృషతము 1

కారుకోట్టి. వై, వి. = కాగోలి * చూ, వాయసోలి.

కారుకొల్లి వై. వి.= —వై —

కారుకోడి. ద్వ. వి అడవికోడి చూ, పుంజో. (రూ- కాఱుకోడి)

కారుగచ్చ. ద్వ వి వాగుజి * చూ, సోమరాజి

కారుగృహము సం వి. అ న వడ్లవాఁడు పని చేయుసాల, అన్వాసము చూ, సదనము. 1.

కారుచిచ్చు ద్వ. వి. (రూ- కార్చిచ్చు- కాఱుచిచ్చు - కాఱ్చిచ్చు) దావానలము, ఎరగలి చూ, నిప్పు.

కారుచు దే స క్రి 1. ఒలుకు, (రూ-కార్చు-కాఱుచు) చూ, వడుము, 2 కాఱఁజేయు రూ- కార్చు- కాఱుచు

కారుజము. సం. వి అ పుం. 1. కలుఁగానుగు, కాఱునువ్వు * చూ, వార్షికము. 1, 2 జగడము: చూ, యుద్ధము, 3 నురుగు చూ, ఫేనము, 4 గైరికము. చూ, సిలాజిత్తు, 5 నాభి, విషభేదము * చూ, విషము 1, 6 అహికేసరము * చూ, నాగకేసరము, 7. ఏనుఁగుపిల్ల చూ, హస్తి, 8 శిల్పిచిత్రము చూ, శిల్పము, 9 పుట్ట చూ, వల్మీకము

కారుజేనము. ద్వ వి గిలిగిచ్చె *. చూ, కణ పుష్పిక

కారుణికుఁడు సం. విశే. దయాళువు చూ, సురతుఁడు.

కారుణ్యము. సం. వి. అ న. రూ- కరుణ చూ, దయ.

కారునూవు. దే వి. జర్తిలము, రూ- కాఱు నువ్వు * చూ, వార్షికము 1

కారుపెసర. దే. వి. 1. ముద్గపర్ణి, పిల్లపెసర * చూ, పెసర, 2 వనముద్గము *. చూ, పెసర. (రూ- కాఱుపెసర)

కారుపోఁక. ద్వ వి శైలపూగము* చూ, పోఁక

కారుపోతు. దే. వి కాఱుదున్న చూ, మహిషము

కారుబుడమ దే వి. తీవ్రగంధము * చూ, బుడమ.

కారుమినుము. దే. వి మాషపర్ణి. రూ- కాఱు మినుము * చూ, మినుము

కారుమునగ. ద్వ వి. వనశిగ్రువు* చూ, శిగ్రువు.

కారువు. సం వి ఉ. పుం 1 విశ్వకర్మ చూ, పనివాఁడు, విశే 2 —పై—, 3 వడ్లంగి, శిల్పి చూ, స్వర్ణకారుఁడు

కారుషుఁడు సం వి. అ పుం 1. కరూశదేశస్థుఁడు రూ- కారూశుఁడు- కారూషుఁడు, 2 కరూశదేశాధిపతి రూ- కారూశుఁడు- కారూషుఁడు

కారూత్తముఁడు సం విశే శిల్పులలో శ్రేష్ఠుఁడు చూ, స్వర్ణకారుఁడు

కారూరు దే. వి. (కారు + ఊరు) అడవిపల్లె, హరి. పూ 5, అ. 143 చూ, దేశము.

కారూశము సం. వి. అ. పుం బృహద్గృహ, ఒకానొక దేశము చూ, దేశము

కారూశుఁడు. సం. వి అ పుం: చూ, రూ- కారుషుఁడు.

కారూషుఁడు. సం. వి. అ పుం: చూ, కారూశుఁడు.

కారె వై. వి = క్షార. ఉప్పుగడ్డి *. చూ, తృణము. 1

కారెము దే వి మళ్ళకు నీరెత్తెడు తాటిదోనె: చూ, తలము 2.

కారేలకి ద్వ వి (కారు + ఏలకి) ఏలాపర్ణి *. చూ, సన్నరాస్టము

కారోత్తమము. సం వి అ పుం కల్లుతేట చూ, సురామండము

కారోత్తరము సం వి అ పుం. 1 సురాగ్ర భాగము. చూ, సుర, 2. బావి. చూ, నుయ్యి.

కార్కటికము అం కామశాస్త్రమునందలి ఉత్తానకరణబంధములు నలుబదియొకటింటిలో నొకటి చూ, ఉత్తానకరణబంధములు.

కార్కటము. సం వి అ న. 1. —పై—, 2 రతిబంధవిశేషము చూ, రతిబంధము

కార్కరకము సం వి అ పుం పాలనురుగు చూ, ఫేనము

కార్కశ్యము సం వి అ న = కఱకుఁదనము, గట్టి చూ, బెడిదము.

కార్కొను ద్వ అ. క్రి చూ, రూ- కారుకొను

కార్ఖానా, ఖార్ఖానా హిం పనిచేయుస్థలము

కార్చిచ్చు దే వి రూ- కారుచిచ్చు చూ, నిప్పు

కార్చు దే స క్రి చూ, రూ- కారుచు

కార్జము. వై. వి = కాలేయము చూ, రూ- కాలిజము. (లివర్)

కార్తవీర్యరిపువు సం వి ఉ పుం. జమదగ్ని కొడుకు చూ, పరశురాముఁడు.

కార్తవీర్యార్జునుఁడు. అం 1. చక్రవర్తులు ఆఱుగురిలో నొకఁడు చూ, చక్రవర్తులు, పుం. 2. బాహుసహస్రభృత్తు: చూ, హైహయుఁడు.

కార్తవీర్యుఁడు సం వి అ పుం బాహుసహస్రభృత్తు చూ, హైహయుఁడు

కార్తస్వరము. సం. వి. అ న. 1. బంగారు చూ, లోహము. 1, 2 పెద్దదీనధ్వని చూ, స్వరము 2.

కార్తాంతికుఁడు స. వి. అ పుం జోస్యుఁడు చూ, సాంవత్సరుఁడు

కార్తికము సం. వి అ. పుం. కత్తెరనెల చూ, మాసము 1 (రూ- కార్తీకము- కార్తికికము- కృత్తికానక్షత్రయుక్తమైన పున్నమగల నెల శత్రులగెలువ నిశ్చయించినవారికి నుత్సాహముగలదు)

కార్తికి. సం వి ఈ స్త్రీ విశ్వేదేవులలో భేదము తద్విశేషములు — కాలుఁడు కువేరుఁడు కుషాక్షుఁడు, క్రతువు, క్షేత్రపాలుఁడు- క్షు. మొ చూ, విశ్వేదేవులు.

కార్తికికము సం వి అ. పుం చూ, కార్తికము

కార్తికేయుఁడు సం వి అ పుం కుమారస్వామి చూ, స్కందుఁడు

కార్తికేయప్రసువు సం వి ఊ స్త్రీ వెనకయ్యతల్లి చూ, పార్వతి 1

కార్తికోత్సవము సం వి. అ. పుం. చంద్రిక. చూ, వెన్నెల

కార్తీకము అం చూ, కార్తికము, మాసములు పండ్రెండింటిలో నొకటి చూ, మాసములు.

కార్త్స్న్యా. సం. వి ఆ స్త్రీ 1 భుజంగాక్షి* చూ, సర్పాక్షి, 2. ఏలాపర్ణి* చూ, పిరంగిచెక్క.

కార్త్స్న్యము సం వి. అ. న అంతయు చూ, సర్వము

కార్తె. వై వి. 1. = కృత్తికా కృత్తికానక్షత్రము, భార. అను. 2, ఆ. 378 చూ, నక్షత్రము 1, 2 = కాంతి సూర్యుఁడుండు నక్షత్రము, "చిత్తకార్తె, స్వాతికార్తె." మొ. చూ, నక్షత్రము. 1.

కార్దమి. సం. వి ఇ పుం. కడలిరేఁడు; చూ, వరుణుఁడు.

కార్దమికము సం విణ బురదలోఁగూడు కొన్నది కార్దమికి

కార్దమికి సం వి ఈ. స్త్రీ —పై.—

కార్దముఁడు సం. వి. అ పుం చూ, కార్దమి.

కార్పటము సం వి అ. పుం 1. లాక్షు చూ, లక్క; విణ 2 చింపిగుడ్డల సంబంధమయినది

కార్పటికుఁడు సం. వి అ. పుం. 1 = కోమటి: చూ, వైశ్యుఁడు, 2. తీర్థము మోసుకొనిపోయెడు బాటసారి చూ, పాంథుఁడు, 3 పరాయివానిగుట్టు తెలిసినవాఁడు రూ- కార్పాటికుఁడు.

కార్పణ్యము సం. వి అ న. 1 కృపణత్వము, 2. విషవిశేషము చూ, విషము. 1.

కార్పాటికుఁడు సం. వి అ. పుం. 1. పరాయివానిగుట్టు తెలిసినవాఁడు చూ, కార్పటికుఁడు 3, 2 సిసువుఁడు చూ, శిష్యుఁడు.

కార్పారి వై వి = కార్యకారి చూ, వ్యవహర్త 2.

కార్పాసనాసిక సం వి ఆ. స్త్రీ కదురు. చూ, తక్కువు.

కార్పాసము సం వి అ పుం, న. 1. రూ- కర్పాసము * చూ, ప్రత్తి, విణ 2 నూలిచేత నేయఁబడినది (చీర) చూ, వస్త్రము.

కార్పాసి సం వి ఈ స్త్రీ రూ- కర్పాసి* చూ ప్రత్తి.

కార్పాసిక సం వి. ఆ స్త్రీ —పై—

కార్బారి వై. వి = కార్యకారి, రూ- కార్పారి చూ, వ్యవహర్త 2

కార్బీజ. ద్వ వి అడవిబీజ * చూ, బీజ. 2.

కార్బురము. సం. వి. అ. న 1. బంగారు చూ, లోహము. 1; 2 దోసము చూ, పాపము; 3. జలము చూ, నీరు 1, 4. ఆకాశము చూ, మిన్ను; విణ. 5 బంగరుచేఁజేయఁబడినది.

కార్మణము. సం. వి అ. న 1. చిల్లింగి, మూలికలచేతఁజేసెడి యుచ్చాటనాదిక్రియ చూ, మూలకర్మ విణ 2 నెఱవేఱుదాఁకఁ బని చేయునది.

కార్ముఁడు. సం విణ చూ, కర్మశీలుఁడు

కార్ముకము. సం వి అ న 1 విల్లు చూ, బాణము 1, 2 శాస్త్రము చూ, శాస్త్రములు, పుం 3 వెదురు *. చూ, వేణువు, 4. పెద్దవేప * చూ, వేము, 5 తెల్లతుమ్మ* చూ, విట్ఖదిరము, 6 వలము చూ, వంకడము, అం 7 ఇది–చాపము, ధనుస్సు, కోదండము అని త్రివిధము (ఇది బ్రాహ్మణాదుల ఉపనయనకాలము, ందు యజ్ఞోపవీతధారణముచేత నుక్షత్రియునకు వాముభుజాగ్రమందు నాస్త్రరక్షణ దీక్షాపూర్వకముగను ధరింపఁగఁగఁగా వేదవిధివాక్యములచేత విధింపఁబడియున్నది) చూ, బాణము 1.

కార్ముకుఁడు సం విణ చూ, పనివాఁడు

కార్య సం. వి అ స్త్రీ ఒకానొక చెట్టు చూ, కారి 8 (చూ, వృక్షము)

కార్యకము సం వి. అ పుం. గూసరతీఁ * చూ, వత్సాదని.

కార్యకర్త సం. వి. ఋ పుం. ఉత్సాహముచేఁ బనులు చేయువాఁడు చూ, వ్యవహర్త 2

కార్యకారణన్యాయము. పా. కార్యవస్తువుంబట్టి కారణవస్తువు ఉన్నట్లూహించురీతి.

కార్యకారి. సం. వి. న్. పుం: చూ, కార్యకర్త.

కార్యకుశలుఁడు సం. విణ. —పై.—

కార్యకూటుఁడు. సం. వి. అ. పుం. 1. పిసినిగొట్టు చూ, లోభి; 2. ఉన్మత్తుఁడు: చూ, వెఱ్ఱివాఁడు, 3. ఉన్మాదుఁడు చూ, మారకుఁడు.

కార్యక్షముఁడు. సం విణ. తాపములేనివాఁడు: చూ, వేఁడిమిలేనివాఁడు.

కార్యత్రియము అం సృష్టి, స్థితి, లయములు, (3) చూ, త్రయము

కార్యదర్శి సం విణ. (న్ ఈ. న్) (శక్రటరీ) చూ, కార్యకర్త.

కార్యనిబంధనాప్రస్తుతప్రశంస సం వి ఆ. స్త్రీ. ఒకానొక అలంకారము చూ, హేతువు 2.

కార్యపుటము సం వి. అ పుం 1 అశుచి భావము చూ, క్షపణము, 2 ఉన్మత్త *. చూ, వాలాయుమ్మెను

కార్యప్రద్వేషము సం వి అ పుం ఆలస్యము చూ విలంబము 1.

కార్యము సం. వి అ. . 1 = కారియము కృత్యము చూ, వ్యాపారము 1, 2.=కర్మము. పని చూ, ప్రయోజనము 1, 3. కారణము చూ, హేతువు. 4 ఉద్భూతఫలప్రాప్తి, ఫలాగమము ఫలమునకు కార్యము, కార్యము, వా 5 ఆరంభాదానము " అభ్యాయి కార్యము ఆశీర్వదించు తాంబూలము ఒసగి .... "(వివాహమునకుగాను కార్యమని వాడుక)

కార్యములుగెట్టించుట వా నెఱవేర్చుట. "సమరంబున నరిసేనలమట్టి కార్యము గట్టించుకొనువాఁడను "(ధర్మజరాజుగారిజయము)

కార్యసముద్భవుఁడు పా. స్వపక్షమువారేడు గురిలో నొకఁడు చూ, అహింభయము.

కార్యసిద్ధి అం అంగపంచకములోనొకటి చూ, అంగపంచకము.

కార్యాధికారి. అం.1.సాక్షులంపంద్రెండుగురిలో నొకఁడు: చూ, సాక్షులు; 2. అకృతసాక్షులలో నొకఁడు: చూ, అకృతసాక్షులు.

కార్యార్థిన్యాయము. పా. కార్యములుఁ గోరిన వారికి గర్వమేల ? గర్వమువలనఁ గార్యము చెడుననురీతి.

కార్యమునగ. ద్వ. వి. రూ- కాయమునగ, వనశిగుగ్గివు *: చూ శిగుగ్గివు 1.

కార్శ్యము. సం వి. అ. పుం 1 సర్జము * చూ, మద్ది, 2 ద్వాదశావస్థలలో నొకటి చూ, ద్వాదశావస్థలు (చూ, అవస్థలు)

కార్షకుఁడు. సం. వి. అ పుం 1 అరకాఁడు: చూ, వ్యవసాయి, 2 ఆకర్షించువాఁడు. చూ, తిగుచువాఁడు

కార్షాపణము సం. వి అ పుం. 1 పదియాఱు పణముల యెత్తు, 2. కర్షమెత్తు వెండిటంకము కార్షికము.

కార్షి సం. వి. ఈ స్త్రీ. నీటిపాచి * చూ, శైవలము. 1.

కార్షికము. సం వి అ పుం. కర్షమెత్తు వెండి టంకము కార్షాపణము 2

కార్షుఁడు సం విణ అరకాఁడు చూ, వ్యవసాయి

కార్ష్యము సం వి అ పుం చూ, రూ- కార్శ్యము *. 1

కార్ష్ణి సం వి ఇ పుం. 1 మరుఁడు చూ, మన్మథుఁడు; ఈ. స్త్రీ 2 పిల్లపీఁచెర * చూ, శతమూలి.

కార్ష్ణ్యము. సం వి అ. న నలుపు చూ, వర్ణము 6

కాలించు. దే స క్రి. ఏఁచు చూ, బాధించు

కాలియ. వై వి. రూ- కారియ. 1. నలుపు చూ, వర్ణము. 6, 2.= కొరకొ వగ చూ, దుఃఖము, 3 = కారికా. తినుకు, హరి, ఉ. 1, ఆ 163 చూ, యాతన, 4. కష్టము చూ, దుఃఖము

కాలియపడు. వై అ. క్రి. యాతనపడు; రా. సుం, కాం. 222. చూ, తినుకు.

కాలియపెట్టు. ద్వ. స. క్రి. యాతనపఱచు, భార. అను. 5, ఆ. 373.

కాఱు. దే. వి. 1. అజ్ఞానము, భార అను 4, ఆ 202 చూ, మఱపు 2; 2 కట్టు, డాగు: చూ, మఱక, 3 (రూ- కొఱ- పటుకాఱు- పటుకాఱు- పట్టుకాఱు-నీరుకాఱు) కంసాలి పనిముట్టు చూ, సందంశకము, విణ 4. దట్టము, భార ఆది 4, ఆ. 19 చూ, సాంద్రము. 2; 5 మిక్కిలి కాఱుట చూ, స్రవణము, దే అ. క్రి, వై అ క్రి. 6.= స్ఫురణ. వడియు చూ, స్రవించు, దే అ. క్రి. 7. ఊడు; హరి పూ, 4. ఆ 143 చూ, రాలు.

కాఱుకంద. దే వి. రూ- కొఱకంద *.

కాఱుకొను. దే అ. క్రి చూ, రూ- కార్కొను- కాఱుకొను.

కాఱుకోడి. ద్వ వి చూ, రూ- కొఱకోడి.

కాఱుచిచ్చు ద్వ. వి చూ, రూ- కొఱుచిచ్చు.

కాఱుచు. దే. స క్రి చూ, రూ- కొఱుచు

కాఱుమన్ను దే వి చూ, కొఱపోతు

కాఱునువ్వు. దే వి. జర్తిలము * చూ, రూ- కొఱనూవు

కాఱుపెసర దే వి: చూ, కొఱపెసర.

కాఱుపోతు దే వి చూ, రూ- కొఱపోతు (రూ- కొఱ్ఱోతు)

కాఱుమినుము దే వి చూ, రూ- కొఱమినుము

కాఱులు. దే వి బ 1 రూ- కాఱోడ్డము- కఱకులు- కరుసు, కల్ల అచ్చ. అ. కాం 30 చూ, వితథము, 2. కట్టెవిఱుపుమాట, పర. 3, ఆ. 294 చూ, పరుషము, 3 కూన్యమగుమాట, భార. ఉద్యో 3, ఆ. 107 చూ, వ్యాఖ్యాతము. 2.

కాటెనుఁబోతు. ద్వ. వి. చూ, కారుపోతు.

కాట్రొడ్డెము. దే. వి. కట్టెబిగువుమాట చూ, పరుషము. (ఆ, భా. ప్రి. వాగ్వ. 117)

కాఱ్చిచ్చు. ద్వ. వి. 1 దావానలము చూ, రూ- కాఱుచిచ్చు- కాఱుచిచ్చు, 2 కుక్కటభేదము చూ, పుంజు, 3 ఒకానొక వేఁటకుక్క చూ, శునకము

కాల. సం. వి. ఆ. స్త్రీ. 1. కలిగొట్టు * చూ, స్థాలి 2, 2. నల్లజీలకఱ్ఱ * చూ, సుషవి 2 3. నల్లతెగడ * చూ, సర్వానుభూతి, 4 నీలి * చూ, రంజని, 5 మంజిష్ఠ * చూ, మంజిటి

కాలంకతము. సం. వి. అ. పుం. ఒకానొకచెట్టు చూ, వృక్షము

కాలంజరము. సం. వి. అ. పుం. కొండ చూ, పర్వతము.

కాలంజరి. సం. వి. ఈ. స్త్రీ. [illegible]మాలి చూ, పార్వతి 1

కాలంజరుఁడు. సం. వి. అ. పుం. ముక్కంటి చూ, శివుఁడు

కాలకంటకము. సం. వి. అ. పుం. రూ- కాలకంఠకము కూకుడుగుండంగి చూ, దాత్యూహము.

కాలకంఠకము. సం. వి. అ. పుం. —పై—

కాలకంఠము. సం. వి. అ. పుం. 1 —పై—, 2 ఊరఁబిచ్చుక చూ, పిచ్చుక, 3 నెమలి చూ, మయూరము, 4 చిటిప్రింత. చూ, వ్యాఘ్రాటము; 5 సర్జకము * చూ, వేఁగిస.

కాలకంఠిక. సం. వి. ఆ. స్త్రీ. జ్యేష్ఠాదేవి చూ, పెద్దమ్మ. 1.

కాలకంఠుఁడు. సం. వి. అ. పుం. 1. కఱకంఠుఁడు చూ, శివుఁడు; 2. [illegible] చూ, [illegible]

కాలకందకము. సం. వి. అ. పుం. నీరుపాము చూ, సర్పము.

కాలకము. సం. వి. అ. పుం. తిలకము; చూ, పుట్టుమచ్చ

కాలకర్ణి. సం. వి. ఈ. స్త్రీ. కాలకంఠిక. చూ, పెద్దమ్మ. 1

కాలకర్ణిక. సం. వి. ఆ. స్త్రీ. —పై.—

కాలకలా. సం. వి. ఆ. స్త్రీ. కాలముయొక్క నేర్పాటు చూ, కాలనియతి, కాలనియమము

కాలకలము. సం. వి. [illegible] కృకము, ముచ్చిలిగుంట[illegible] చూ, [illegible]

కాలకాములు. బం. [illegible] విశ్వేదేవులు [illegible] చూ, విశ్వేదేవులు

కాలకా[illegible] [illegible] చూ, [illegible]

[illegible] సం. వి. అ. [illegible] చూ, [illegible] 1

కాల[illegible] [illegible] చూ, [illegible] 2

కాల[illegible] [illegible] చూ, [illegible]

కాల[illegible] [illegible] స్త్రీ. [illegible] * చూ, [illegible].

కాలకగుంటు? సం. వి. అ. పుం. [illegible] చూ, [illegible]

కాలకుష్ఠము. సం. వి. అ. న. [illegible]కుష్ఠము, [illegible]కుష్ఠమను [illegible]జాతి [illegible]ంధ్యము; చూ, రాజా[illegible]ము.

కాలకూటము. సం. వి. అ. న. 1. విషభేదము చూ, విసము. 1; 2. విషవిద్యాతంత్రము చూ, మాయము. 1; 3. ఆయుర్వేదౌషధములలో నొకటి. ఇది చేయువిధము—(శుద్ధి

చేసినవి) వసనాభి 11 పా, పాదరసము 6 పా, ఇంగిలీకము 7 పా, తాళకము 7 పా, తామ్ర భస్మము 8 పా, గంధకము 5 పా, మణిశిల 6 పా, కనకతాడి ఉసిరికలు 3 పా, శొంఠి పిప్పలి, మిరియాలు 3 పా, నేపాళములు 2 పా, పొంగించిన వెలిగారము 4 పా, వీనిని కల్వమందుంచి చిత్రమూలము, తెల్లజిల్లేడు, మునగ, వరగోగు, దుట్టుపువేరు, వీని రసముతో ఒక్కొక్కదినము నూరి గురిగింజంత మాత్రలుచేసి అల్లము, శొంఠి మున్నగునసుపానములతో సేవించిన సన్నిపాతములు క్షయలు మున్నగు రోగములు తగ్గును

కాలకృత్తు సం. వి త్ పుం. సూరుడు చూ, సూర్యుడు

కాలక్షేపము సం వి అ. పుం 1 సర్గప్రతిసర్గాది పంచలక్షణములతోఁ గూడిన బ్రాహ్మాది. ఇవి పదునెనిమిది చూ, పురాణములు, వా 2 వృథాగాచేయు నాలస్యము. చూ, విలంబము 1

కాలఖంజనము సం వి అ న చూ, కారిజేము

కాలఖాండము. సం వి అ న.—పై —

కాలగుంజే సం వి ఆ స్త్రీ నల్లగురివెంద * చూ, తులాబీజము

కాలగ్రంథి సం వి ఇ పుం ఏఁడాది చూ, సంవత్సరము

కాలచక్రము సం వి అ. న 1 కాలరూపమైన చక్రము అం 2 అస్త్రములలో నొకటి చూ, అస్త్రములు (దండచక్రము, కాలచక్రము విష్ణుచక్రము మొ.)

కాలజము అం మేఘములు తొమ్మిదింటిలో నొకటి చూ మేఘములు

కాలజ్ఞము. సం. వి. అ పుం 1. కోడి చూ, పుంజు, 2. కోయిల. చూ, పికము

కాలజ్ఞుడు. సం. వి అ పుం. జోస్యుడు చూ, సాంవత్సరుడు.

కాలటుక. దే వి (కాలు + అటుక) కుండలు దించుటకై రెండు మొనలు ఇరుప్రక్కల గోడలయందుఁ బొదిగి యూఁతగాఁ గాళ్లుమంచి యడ్డముగా నమర్చిన మ్రాను

కాలతాళము సం వి అ పుం ఉలిమిరి * చూ, శ్వేతపుష్పము

కాలత్రయము అం. భూతకాలము, భవిష్యత్కాలము, వర్తమానకాలము. (3) చూ, త్రయము

కాలధర్మము. సం. వి అ పుం 1. చావు చూ, మరణము, 2. కాలముయొక్క ధర్మము

కాలధూమము సం వి అ పుం = కటిదూపము, కచమాలము చూ, పొగ.

కాలనిర్యాసము. సం వి అ పుం గుగ్గిలము * చూ, మహిసాక్షి

కాలనేమియపనారి సం. వి ఇ పుం వెన్నుడు, (త్రికాండశేషము, స్వర్గ 31) చూ, విష్ణువు 1.

కాలనేమిరిపువు సం వి ఉ పుం —పై —

కాలపంచకము. అం ప్రాతస్సంగమ మధ్యాహ్నాపరాహ్ణ సాయంకాలములు (5)

కాలపత్రి. సం. వి ఈ. స్త్రీ గచ్చ * చూ, సోమరాజి.

కాలపరిమాణము పా 1 దీనిలోని మానము - సెకనులు, నిమిషములు, గంటలు దినములు, నెలలు, సంవత్సరములు 60 సె = 1 ని, 60ని = 1గం, 24గం = 1 ది, 30ది = 1 నె, 12 నె = 1 సం (ఇదియే కాలపరిమానము), 2 కాలపరిమాణమును తెలిసికొనుట - భూమధ్యరేఖ ఒక వలయము అగుటచే, దానియందు 360 అంశలు గలవు భూమి తనచుట్టును తిరుగుచుండుటచేత సూర్యుడు ఉదయుమయి క్రమక్రమ

ముగా ఆకాశముపైకెక్కి తరువాత దిగి అస్తమించిపోయినట్లు మన కగపడుచున్నది. కాఁబట్టి భూమియందలి ప్రతిస్థానమునందును దినమునకొక సారి ఆకాశమునందు సూర్యుఁడు ఉచ్ఛస్థానము (ఎత్తయినస్థానము)ను పొందుచున్నాఁడు. దీనికే మధ్యాహ్నమని పేరు. ఒక మధ్యాహ్నమునకును మఱియొక మధ్యాహ్నమునకును, మధ్య గడచిపోవు కాలమునకు "సౌరదినము" అని పేరు. సంవత్సరము పొడవునను ఈ సౌరదినపరిమాణము సమానముగా నుండదు కాని వీని సగటుపరిమాణమును కనుఁగొనినయెడల నది "మాధ్యమసౌరదినము" అగుచున్నది ఇట్లేర్పడిన దినమును 24 గం గాను ఒక గంటను 60 ని. గాను, ఒక నిమిషమును 60 సె గాను భావించి జనులు వాడుచున్నారు. మనముండు భూమి పూర్ణముగా తన చుట్టును అనఁగా 360 అంశలగుండ 24 గంటలలో తిరుగు చుండుటచేత 1 అంశగుండ, 15 నిమిషములలో తిరుగుచున్నది ఇట్లు కాలముయొక్క మూలము అయినదినము భూభ్రమణమునుబట్టి యేర్పడినను, కాలపరిమాణమును గడియారములను యంత్రముల సాహాయ్యముచే కనుగొనుచున్నాము ఈ యంత్రముల యందలి ముండ్లు గంటలను, నిమిషములను సూచించును చూ, కాలప్రమాణము. (చూ. అహఃపరిమాణము 1)

కాలపరిమితి పా ఆయుష్యము

కాలపర్ణము, సం వి అ పుం, నంది * చూ నందివర్ధనము

కాలపర్ణి. సం. వి.ఈ స్త్రీ. మాయ్యారుపాన్న* చూ, పాలపర్ణి

కాలపాలకము సం వి అ న. కంకుష్ఠమృత్తిక. చూ, భూమి. 1.

కాలపాశము. అం. అస్త్రములలో నొకటి: చూ, అస్త్రములు. (ధర్మపాశము, కాలపాశము, వరుణపాశము. మొ)

కాలపీలుకము. సం వి అ. పుం చూ, కారస్కరము *

కాలపురుషదానము అం. షోడశమహాదానములలో నొకటి చూ షోడశమహాదానములు

కాలపురుషుఁడు. సం వి. అ. పుం 1. యముని సహాయుఁడు, 2 జ్యోతిశ్శాస్త్రము చూ, జ్యోస్యము. (చూ, శాస్త్రములు) 3. ఈశ్వరుఁడే కాలపురుషుఁడు. కాలపురుషునికిని, లగ్నములకును గ్రహములకును నక్షత్రములకును గల సంబంధ మేమి.—కాలపురుషునికి— మే = శిరస్సు, వృ = ముఖము, మి = వక్షస్సు, కర్క = హృదయము, సిం = కుక్షి, కన్య = కటి, తు = వస్తి(నాభిలింగ మధ్యప్రదేశము,) వృశ్చి = వ్యంజనము (పురుషచిహ్నమైన లింగము), ధ = ఊరుయుగము, మ = జానుయుగళము, కుం = జంఘాద్వయము, మీ = అంఘ్రిద్వయము, రవి = ఆత్మ, చం = మనస్సు, కు = శక్తి, బు = వాక్కు, గు = జ్ఞానము, శు = ఇంద్రియ సుఖములు, శ = దుఃఖము నక్షత్రములు ఇరువదియేడిటియొక్క 108 పాదములును పైనచెప్పిన మేషాది పండ్రెండు లగ్నములయి యున్నవి గనుక నక్షత్రములు గూడ నీశ్వరస్వరూపమే యని గ్రహింపఁదగినది ఇంగ్లండులోనుంచి శ్రీజార్జి చక్రవర్తిగారు ఆయా యుద్యోగములకు దగిన యధికారుల నేర్పఱిపించి వారి మూలకముగ మనకు శుభాశుభముల నిప్పించుచు హిందూదేశములోనుండు మనల నెట్లు పాలించుచుండిరో యాలాగుననే యీశ్వరుఁడు తన స్వరూపములగు నక్షత్రములను, లగ్నములను గ్రహములను మనకొఱకు నేర్పఱిచి వారిమూలకముగ మనకు శుభాశుభములను గలు

జేయుచున్నాఁడు. (కాలపురుషుఁడు=ఈశ్వరుఁడు.)

కాలపృష్ఠము. సం. వి. అ. న. 1. కర్ణుని విల్లు. చూ, బాణము. 1, 2 విల్లు చూ, బాణము. 1, 3 ఒకరకము ఇఱ్ఱి. చూ, హరిణము 1, 4. కంకము చూ, రాబందు.

కాలపేయి. సం. వి. ఈ స్త్రీ. నల్లతెగడ * చూ, సర్వానుభూతి.

కాలప్రకాశిక సం వి. ఆ. స్త్రీ. ముహూర్త గ్రంథము

కాలప్రభాతము, సం వి అ న. శరదృతువు చూ, మాసద్వయము.

కాలపరిమాణము సం వి అ న. 1 కాలము యొక్క కొలత —ఒక మనుష్యునియొక్క పదునెనిమిది ఱెప్పపాట్ల కాలము=కాష్ఠ ($\frac{4}{15}$ సెకను), ముప్పదికాష్ఠల కాలము=కల (8 సెకనులు), ముప్పది కలలుగల కాలము= క్షణము (4 నిమిషములు), పండ్రెండు క్షణముల కాలము=ముహూర్తము (48 నిమిషములు=రెండుగడియలు), ముప్పది ముహూర్తముల కాలము=అహోరాత్రము=రేయింబగలు=ఒక దినము, ఏడు అహోరాత్రముల కాలము=వారము, పదిహేను అహోరాత్రముల కాలము=పక్షము, రెండు పక్షముల కాలము = నెల, రెండు నెలలకాలము = ఋతువు, మూఁడు ఋతువుల కాలము=అయనము, రెండుఅయనముల కాలము = సంవత్సరము చూ, కాలపరిమాణము, 2 వైద్యశాస్త్రమునందలి సప్తవిధ దోషములకు కాలపరిమాణము పదునైదు దినములనియు లేదా యేడు దినములనియు శాస్త్రవేత్తలు వచించియున్నారు.

కాలప్రాణము. అం. గాంధర్వ వేదమునందలి తాళాధ్యాయములోనివి. ఇవి పండ్రెండు - క్షణము, లవణము, కాష్ఠ, నిమేషము, కళ చతుర్భాగము, అనుద్రుతము, ద్రుతము (బిందువు), లఘువు, గురువు, ప్లుతము, నిశ్శబ్దము (కాకపదము)

కాలబలనము. సం వి. అ న వర్మము, కవచము చూ, వారవారణము.

కాలబలము పా షడ్బలములు ఆఱింటిలో నొకటి చూ, షడ్బలములు (కాలబలము = చంద్ర, శని, కుజులు రాత్రులు బలిష్ఠులు రవి, గురు శుక్రులు పగలు బలులు బుధుఁడు రాత్రింబగళ్లు బలవంతుఁడు శుక్లపక్షమందు శుభగ్రహములును, కృష్ణపక్షమందు పాప గ్రహములును బలవంతులు, తమ మాసమందును, తమ హోరయందునుతమ వారమందును నున్న సూర్యాదిగ్రహంబులు బలవంతులు.)

కాలభృత్తు సం. వి త్ పుం. ఒంటిపోఁగు చూ, బలరాముఁడు

కాలభాండిక సం. వి అ స్త్రీ. మంజిష్ఠ * చూ, మంజిష్టి

కాలమాఘనీయము పా నిబంధగ్రంథము

కాలమానము సం వి అ పుం 1. నల్లగోగ * చూ, పర్ణాసము; వా 2. కాలముయొక్క స్థితి

కాలమాలము. సం వి అ. పుం చూ, కాలమానము. 1

కాలము సం వి అ పుం 1 తఱి. చూ, సమయము. 1, (ఈశ్వర స్వరూపము. దీనిచేత లెక్కపెట్టఁబడును ప్రేరేపింపఁ జేయునది దీనివలన సుఖదుఃఖాదు లీయఁబడు చున్నవి) 2. చావు. చూ, మరణము, 3 =కఱ నలుపు చూ, వర్ణము 6, 4 ఎఱ్ఱచిత్రమూలము *: చూ, వహ్నిసంజ్ఞికము, 5 తాడి * చూ, తాడు. 2, 6. = కాకు చూ, కాలత్రయము, విణ 7 = కఱ నల్లనిది చూ, వర్ణము. 6, అం 8. తాళప్రా

ణములు పదింటిలో నొకటి చూ, తాళప్రాణములు; (చూ, తాళము 2), 9. ద్రవ్యములు తొమ్మిదింటిలో నొకటి చూ, ద్రవ్యములు

కాలములు. అం 1 ఉదయము, మధ్యాహ్నము, సాయంత్రము. (3) (ప్రాహ్ణము, అపరాహ్ణము, మధ్యాహ్నము) చూ, త్రయము, 2 గ్రీష్మము, వర్షము, శీతము (3) చూ, త్రయము, 3 చూ, కాలత్రయము. 4 చూ, కాలపంచకము

కాలముష్కకము సం వి అ పుం ముష్కకము * చూ, మొక్కము (ముక్కలు చెట్టు.)

కాలమూలము సం వి అ పుం ఎఱ్ఱ చిత్రమూలము * చూ, వహ్నిసంజ్ఞకము

కాలమేషి సం వి ఈ స్త్రీ మంజిష్ఠ * చూ, మంజిష్ఠి

కాలమేశిక సం వి ఆ స్త్రీ —పై— (రూ - కాలమేషిక)

కాలమేషి సం వి ఈ స్త్రీ 1 —పై—, 2 కొయ్యిచేమ * చూ, సోమరాజి, 3 తెల్లతెగడ * చూ సర్వానుభూతి

కాలమేషిక సం వి ఆ స్త్రీ 1 చూ, రూ- కాలమేశిక, 2 తెల్లతెగడ * చూ, సర్వానుభూతి

కాలయాపనము వా చూ, కాలక్షేపము 2

కాలయుక్తి సం వి. ఇ పుం ప్రభవాది అఱువది వత్సరములలో నొకటి చూ, సంవత్సరములు (రూ- కాళయుక్తి)

కాలరసము సం. వి. అ. పుం చూ, మహిషాక్షము *

కాలరాత్రి. సం వి ఇ. స్త్రీ. 1. గౌరి చూ, పార్వతి. 1; 2 ఒకానొక రాత్రి: చూ, రాత్రి; 3. భీమరథీనది: చూ, నది.

కాలరి. దే. వి (కాలు + అరి) 1. కాలిబంటు. (రూ- కాలిబంటు- కాలుమానిసి- కాలువురు- కాల్వురు- కాల్బంటు.) చూ, భటుఁడు 1; 2 రూ- కాలారి. వారిపన్ను చూ సిస్తు 1, 3 సమాచారమును దెలిసికొని పోయెడు వాఁడు, భార ఉద్యో 1. అ 87: చూ, రాయబారి.

కాలరూపాంశము. పా షష్ట్యంశములలో నొకటి చూ, షష్ట్యంశములు

కాలలవణము సం వి అ న. బిడలవణము; చూ, లవణము 1

కాలవ వై. వి = కుల్య రూ- కాలువ చూ, నది.

కాలవలనము సం వి అ న కవచము చూ, వారవాణము

కాలవిగ్రుసస్యక సం వి ఆ. స్త్రీ ఒకరకము తీఁగ * చూ, లత. 1

కాలవిలంబము వా చూ, కాలయాపనము

కాలవృంతి సం వి ఆ స్త్రీ పాటలి *. చూ స్థాలి 2

కాలవృంతము సం వి అ. న అడవిఉలవలు చూ, సరేణ

కాలవృంతి సం వి ఇ స్త్రీ పాటలి * చూ, స్థాలి 2

కాలశాకము సం వి అ పుం కటివేపాకు* చూ, బల

కాలశారము సం వి అ పుం. ఉడుము చూ, చిక్రోడము.

కాలశాలి సం వి ఇ పుం కృష్ణశాలి ధాన్యము చూ, ధాన్యము

కాలశేయము సం. వి. అ న. చల్ల చూ, మజ్జిగ

కాలసర్పము సం వి. అ పుం. కృష్ణసర్పము, నల్లత్రాఁచు: చూ, సర్పము.

కాలసారము సం. వి. అ. న పీతచందనము చూ, సుగంధము

కాలసూత్రము. సం. వి. అ న ఇనుపతంతులు గల నరకవిశేషము, నరకములు ఇరువదియొక టింటిలో నొకటి చూ, నరకములు

కాలసేయము. సం. వి అ న చల్ల చూ, మజ్జిగ

కాలస్కంధము సం వి అ పుం 1 చీకటి మ్రాను * చూ, తమాలము, 2 తిందుకము* చూ, తుమికి, 3 సర్జకము * చూ, వేగిస, 4. పొగడ * చూ, వకుళము

కాలస్ఫాలి సం వి. ఈ. స్త్రీ పాటల * చూ, స్ఫాలి 2

కాలహీనము సం వి అ పుం లోధ్రము * చూ, లొద్దుగు

కాలాంజనము సం వి అ పుం. కాలాంజన పర్వతము చూ, పర్వతము.

కాలాంజని సం వి ఈ. స్త్రీ పొట్టికొమ్మ లూడలుగల చెట్టు చూ, హ్రస్వశాఖా శిఫము

కాలాంతకుఁడు సం వి అ పుం ముక్కంటి. చూ, శివుఁడు.

కాలాంతరము పా వేఱుసమయము

కాలాంశము పా షష్ట్యంశములు అఱువదింటి లో నొకటి చూ, షష్ట్యంశములు

కాలాకురికుఁడు. సం వి అ పుం. కావ్యకర్త చూ, శిక్షితాక్షరుఁడు

కాలాగురువు. సం. వి. ఉ న నల్లఅగలు చూ, రాజార్హము

కాలాగ్న్యంశము పా. షష్ట్యంశములు అఱువ దింటిలో నొకటి చూ, షష్ట్యంశములు.

కాలాగ్ని. సం వి ఇ. పుం ప్రళయకాలము నందలి అగ్ని: చూ, నిప్పు

కాలాగ్నిభైరవము. అం శివప్రోక్తములగు చతు ష్షష్టితంత్రములలో నొకటి చూ, తంత్రములు

కాలాగ్నిరుద్రరసము పా. శుద్ధిచేసిన పాదరస ము, వసనాభి, గంధకము, అజామోదము, త్రిఫలములు, సర్జక్షారము, యవక్షారము, చిత్రమూలము, సైంధవలవణము, జీలకఱ్ఱ, సౌవర్చలవణము, వాయువిడంగములు, శుద్ధిచే సిన వెలిగారము, త్రికటుకములు వీనినెల్ల సమ భాగములుగ దంచి చూర్ణముచేసి దీనికి సమ ముగ మూఁడుదినములు కలిలో నానఁబెట్టిన విషముష్టివిత్తుల చూర్ణమునుకల్పి కల్వమున నిమ్మపండ్లరసముతో ఒకదినము మర్దించి మిరి యపుగింజలంత మాత్రలుచేసి నెయ్యి మిరి యపుచూర్ణము లోనగు వాని అనుపానముతో నొసంగిన అగ్నిమాంద్యము, కుక్షివాతము మొదలగు యెనుబదివాతములు, గుల్మము, గ్రహణి హరించును ఇది పూజ్యపాదునిచే వచింపఁబడినది.

కాలాగ్రజుఁడు. సం వి. అ. పుం చూ, మనువు.

కాలాదర్శము పా. ఒకానొకనిబంధనగ్రంథము.

కాలానుజ సం వి ఆ. స్త్రీ యమునానది. చూ, నది

కాలానుజుఁడు సం వి. అ. పుం శని. చూ, రాహువు 2

కాలానునాది సం వి న్ పుం. 1. తుమ్మెద చూ, భ్రమరము, 2. ఊరఁబిచ్చుక చూ, పిచ్చుక, 3. కముఁజు. చూ, రూ- కాఁజు, 4 చాతకము చూ, వానకోయిల.

కాలానుశారిబ. సం. వి. అ స్త్రీ. తగరము: చూ, లోహము. 1.

కాలానుసారకము. సం. వి. అ. న. తగరము, నంది * చూ, నందివర్ధనము.

కాలానుసారి. సం వి. న్ న. 1 దేవదారుబంక తోఁ జేసిన ధూపద్రవ్యము: చూ, రాజా

ర్హ్యము; 2 మురయానెడు గంధద్రవ్యము. చూ, సల్లకి, ఈ. స్త్రీ. 3. మామెన * చూ, శారిబ.

కాలానుసార్యకము. సం. వి. అ. న. జాపకమనెడి కొండయందుఁ బుట్టిన నల్లచందనము, నల్ల అగలు * చూ, రాజార్హ్యము.

కాలానుసార్యము సం. వి. అ. పుం, న. ఇనుగుడు *. చూ, శింశుప, న 2 నల్లఅగలు * చూ, రాజార్హ్యము, 3 అశ్మపుష్పము * చూ, ఱాపువ్వు, 4 తగరము, నంది * చూ, నందివర్ధనము. (గ్రంధి తగరమని అభిధానరత్నమాల)

కాలాపుఁడు సం. వి. అ. పుం 1. రక్కసుఁడు చూ, రాక్షసుఁడు 1, 2 నెమలి చూ, మయూరము.

కాలభుఁడు సం. వి. అ. పుం 1 నైర్పలి చూ, మూలజోఁడు, 2 జేముఁడు చూ, యముఁడు.

కాలాయసము. సం. వి. అ. న. ఇనుము చూ, లోహము 1

కాలారి దే. వి. రూ- కాలరి దారిపన్ను చూ, పిస్తు 1.

కాలి సం. వి. ఈ. స్త్రీ. రూ- కాళి 1 గౌరి చూ, పార్వతి 1, 2 గౌరీభేదము చూ, పార్వతి. 1, 3 మట్టుబచ్చలి *. చూ, బచ్చలి, 4. నల్లజీలకర్ర * చూ, సుషవి 2, 5 నీలి* చూ, రంజని, 6 నఖముచిప్ప చూ, నఖము, 7. క్రొత్తమబ్బు చూ, మేఘము. 1, 8. శంతనునిభార్య చూ, భార్య, న్ పుం 9 పగటిజోతి. చూ, సూర్యుఁడు.

కాలింగము సం. వి. అ. న. రూ- కాళింగము. 1. ఒకానొక పండు. రూ- కాళింగము, కాలిందకము; పుం. 2. కర్కారుకము *: చూ, పుచ్చె; 3. ఏనుఁగు: చూ, హస్తి.

కాలింగి సం. వి. ఈ. స్త్రీ. పెద్దదోస *, చూ, దోస.

కాలింగిక సం. వి. ఆ. స్త్రీ. తెల్లతెగడ *. చూ, సర్వానుభూతి.

కాలింగుఁడు సం. వి. అ. పుం. రూ- కాళింగుఁడు. 1. వెన్నుఁడు చూ, విష్ణువు. 1, 2 కాళింగుఁడను పాము చూ, సర్పము, 3 మంత్రవిద్య తెలిసినవాఁడు చూ, మాంత్రికుఁడు, 4 కళింగదేశపు రాజు చూ, రాజు. 1.

కాలిదకము సం. వి. అ. న. ఒకరకము పండు చూ, కాలింగము 1

కాలింది సం. వి. ఇ. పుం రూ- కాళింది 1 నీటియావు చూ, ధేనువ, ఈ. స్త్రీ. 2 యమునానది చూ, నది, 3 చిఱుతేఁకు * చూ, బారంగి, 4 కాకిదొండ * చూ, దొండ, 5 గింటెన * చూ, దింటెన, 6 సగరమహారాజు తల్లి కాళింది, 7 కృష్ణుని అష్టభార్యలలో నొకతె కాళింది, 8 కాళిందియనునది. చూ, నది

కాలిందికర్షణుఁడు సం. వి. అ. పుం రూ- కాళిందికర్షణుఁడు ఒంటిపోఁగు చూ, బలరాముఁడు

కాలిందీభేదనుఁడు సం. వి. అ. పుం రూ- కాళిందీభేదనుఁడు. —పై—

కాలిందీసువు సం. వి. ఊ. స్త్రీ 1 సూర్యుని భార్య చూ, భార్య, 2 యమునితల్లి

కాలిందీసోదరుఁడు సం. వి. అ. పుం. జేముఁడు చూ, యముఁడు

కాలిక సం. వి. ఆ. స్త్రీ. రూ- కాళిక. 1 గౌరి చూ, పార్వతి. 1, 2. పార్వతీభేదము చూ, పార్వతి. 1; 3. ద్రుపదరాజుకూఁతురు: చూ, ద్రౌపది, 4. అగ్నిచిత్రు: చూ, అగ్ని; 5. నలుపు: చూ, వర్ణము. 6,

6. చీఁకటి చూ, మేచకము. 1, 7 ఆఁడు కాకి చూ, వాయసము, 8 నూఁగారు చూ, రోమరాజి, 9 పొగబంతి చూ, పొగ, 10. బంగారునందలి దోషము చూ, లోహము. 1, 11. కల్లు చూ, సుర. 1, 12 క్రొత్తమబ్బు చూ, మేఘము 1. 13. మబ్బుగుంపు చూ, మేఘము. 1, 14. వెల్లఁబాటు చూ, వైవర్ణ్యము, 15 తేలు చూ, వృశ్చికము. 1, 16 పాలలోని పురుగు, క్షీరకీటకము చూ, పురుగు, 17 నెలవడ్డి చూ, వడ్డి 18 జటామాంసి * చూ, మాంసి 1, 19. తేలుకొండి * చూ, వృశ్చికము 2, 20 పటోలి * చూ, పొట్లు, 21 కాళికాదేవి చూ, మహాలక్ష్మి 3

కాలికంచేను. దే. వి. బాలక్రీడా విశేషము: చూ, బాలక్రీడ.

కాలికము సం వి అ న. 1 నల్లఅగలు చూ, రాజార్హము, 2 అగ్నిచిత్తు చూ, బొగ్గు

కాలికవృద్ధి అం. ధనవృద్ధులు నాలుగింటిలో నొకటి చూ, ధనవృద్ధులు

కాలితనయము. సం వి. అ పుం దున్నపోతు చూ, మహిషము

కాలితొట్రుపాటు దే. వి ఉద్ఘాతము చూ, కాలుజారుట.

కాలిత్రోవ దే వి. (కాలు + త్రోవ) ఒకఁడు నడిచిపోఁదగిన దారి చూ, మార్గము 1

కాలిదాసకుఁడు సం వి. అ పుం కాళిదాసకవి చూ, రఘుకారుఁడు. (రూ- కాళిదాసకుఁడు)

కాలిదాసుఁడు సం. వి అ. పుం —వై— "రఘుకారః కాళిదాసో మేధారుద్రశ్చ కోటిజిత్." త్రి. శే 186 (రూ- కాళిదాసుఁడు)

కాలినడ. దే వి. (కాలు + నడ) రూ- కాల్నడ చూ, పాదచారము.

కాలిని. సం. వి ఈ. స్త్రీ. ఆర్ద్రానక్షత్రము చూ, నక్షత్రము. 1

కాలిపాదువ. దే. వి మల్లయుద్ధములోని పెలఁకువ చూ, మల్లశాస్త్రము.

కాలిపుట్టువు దే. వి (కాలు + పుట్టువు) అడుగుపుట్టువు చూ, శూద్రుఁడు.

కాలిబంటు ద్వ వి (కాలు + బంటు) పదాతి. రూ- కాల్బంటు చూ, భటుఁడు 1.

కాలిబోను. దే వి. (కాలు + బోను) మృగముల కాళ్లు తగులుకొన నొడ్డియుండెడి యురితో సంతసపఱచిన మ్రాను, స్వా. 4, ఆ. 37 చూ, బోను.

కాలియ వై వి = కాళికా. పిశాచము; మార్క. 1, ఆ. 286 చూ, భూతము

కాలియొబ్రాహ్మణులు. పా కపూరియొబ్రాహ్మణులలో నొక తెగవారు చూ, బ్రాహ్మణులు. (చూ, కపూరియొబ్రాహ్మణులు)

కాలిసంకెల. జా. అడ్డగింత, నిరోధము. "తరుణీతనుగంధము కాలిసంకెలై నెరయఁగనిల్చి" (శివలమాళ్వ చరిత్ర)

కాలీకము సం వి. అ, పుం. క్రౌంచ చూ, బకము (రూ-కలీకము.)

కాలీచి సం. వి ఈ. స్త్రీ. 1 =కచ్చేరి. న్యాయవిచారణస్థలము చూ, సభ 2, 2 =కచ్చేరి. యముని కొలువుసావడి. త్రి శే, చూ, సభ. 2. ఆ౦ 3 బాలురు చదువుచోటు: చూ, పారశాల. (రూ-కాలేజి.) (చూ, సదనము 1.)

కాలీదాసుఁడు సం వి. అ. పుం చూ, రూ- కాలిదాసుఁడు.

కాలీపతి సం. వి ఇ పుం ముక్కంటి: చూ, శివుఁడు.

కాలీయకము సం వి అ. న. 1. పీతవర్ణసుగంధికాష్ఠము చూ, రాజార్హము, 2 దారుహరిద్ర *. చూ, మ్రానిపసుపు.

కాలీయము. సం. వి. అ. న. 1. నల్లఅగలు, కాపకపర్వతమునఁ బుట్టిన కృష్ణచందనము చూ, రాజార్హము; పుం. 2 కాళీయసర్పము చూ. సర్పము.

కాలీశుఁడు. సం. వి. అ. పుం 1. ముక్కంటి చూ, శివుఁడు; 2. నీటిఱేఁడు చూ, వరుణుఁడు.

కాలు. దే. వి. 1. అడుగు చూ, పాదము 1, 2. ¼ భాగము చూ, పాతిక; 3 మంచిపుఁగోడు లోనగునది. "కంగటికాలు నమ్మఁదగుకైదువు." శై 5, ఆ. 85 చూ, మంచిపుకోడు, అ. క్రి 4. దగ్ధమగు చూ, మండు.

కాలుఁడు సం వి అ పుం. 1 జముఁడు చూ, యముఁడు, 2. దేవగణ విశేషము చూ, దేవతావిశేషము 3 ముక్కంటి చూ, శివుఁడు, 4 శని చూ, రాహువు 2

కాలుకొను దే. స క్రి. కాలూఁను రూ-కాల్కొను, కాలుకొలుపు

కాలుకొలుపు దే. ప్రే —పై—

కాలుగదల్చుట జా నడచుట, వెల్లుట "తెరువుకొసంత కాలుగదల్చినంతన గొంతెతెవాగను." (ధర్మజరాజసూయము)

కాలుచు దే స క్రి రూ-కాల్చు చూ, దహించు

కాలుచ్చులు దే. వి బ తేళ్లు మొదలగువానిని పట్టుటకు నుపయోగమగు రజ్జుసాధనము చూ, వాగుర

కాలుజాఱుట. ద్వ వి కాలితొట్రుపాటు, (సం ప) -ఉద్ఘాతము ("కాలుజాఱినను నోరుజాఱినను కూడిరానేరవు.")

కాలుత్రొక్కికొనివచ్చుట. జా. వెంబడివచ్చుట "మీకునుమాకును నీవైరంబెక్కడనుండి కాలుత్రొక్కికొని వచ్చెనో యెఱుఁగను." (ధర్మజరాజసూయము.)

కాలుదవ్వుట జా. కయ్యమునకు సిద్ధపడుట - అఁబోతు పోట్లాడునపుడు కాలిచే నేల త్రవ్వును అందువలన రెండవదానికి రోషమెక్కును "దవ్వుదవ్వుగా నిలిచి చివ్వకుఁ గాలుదవ్వుచు." (ధర్మజరాజసూయము.)

కాలుదివియ. ద్వ. వి కాగడా చూ, దివిటి

కాలుద్రవ్వు దే. అ క్రి (కాలు + త్రవ్వు.) కారణము లేక యుద్ధమునకు యత్నించు రూ-కాల్ద్రవ్వు

కాలుగ్రొక్కు. దే వి (కాలు + త్రొక్కు) 1 రూ-కాల్ద్రొక్కు పెండ్లి చూ, వివాహము, అ క్రి 2 రూ-కాల్ద్రొక్కు కదియు చూ, సమీపించు

కాలుబలము మి వి. పదాతిసేన, మంది చూ, సైనికుఁడు 1 (రూ- కాల్బలము)

కాలుమడి. దే వి రూ-కాల్మడి, ఉచ్చ చూ, మూత్రము

కాలుమడుచు దే అ క్రి మూత్రవిసర్జనము చేయు రూ-కాల్మడుచు

కాలుమానిసి ద్వ వి పదాతి, భార ద్రోణ 3, ఆ, 48 చూ సైనికుఁడు 1

కాలువ వై వి 1 =కుల్య రూ-కాలవ-కాల్వ, ఆను 6, ఆ 8 చూ, నది, 2 రూ-కాల్వ పాంపరి, భా భీష్మ 3, ఆ 234 చూ, వెల్లి 4

కాలువురు దే వి బ, రూ-కాల్వురు పదాతి చూ, సైనికుఁడు 1

కాలుష్యము సం వి అ న రూ-కలుషము కలఁక చూ, పాపము 1.

కాలెండరు ఆం తారీఖుల సూచిక (రూ-కేలెండరు.)

కాలేజము. సం. వి. అ. న.=కాలిజము: చూ, యకృత్తు. (లివర్.)

కాలేజి, కాలేజీ. ఆం. పెద్దపుంది బాలురు చేసు వుచోటు. చూ, పాఠశాల. (చూ, సదనము.1)

కాలేయకము. సం వి అ. న. 1. పీతవర్ణ సుగంధకాష్ఠవిశేషము చూ, రాజార్హము, 2. జాపకము, నల్లఅగలు చూ, రాజార్హము, 3 అంకపీలి * చూ, మ్రానిపసుపు, 4. ఋంకుమ పువ్వు: చూ, వహ్నిశిఖము.

కాలేయము సం వి అ న, -పై.- (8. కస్తురి పసుపు అని కొందఱు.)

కాలేయుఁడు సం. వి. అ పుం. 1. కాలకేయుఁడనెడు రాక్షసుఁడు చూ, రాక్షసుఁడు 1, 2. పార్వతికొడుకు. చూ, పుత్రుఁడు 1.

కాల్కొను. దే. స. క్రి చూ, రూ-కాలుకొను, రా కిష్కిం, కాం. 468

కాల్చు దే స క్రి చూ, రూ-కాలుచు.

కాల్ద్రివ్వ దే. అ క్రి చూ, రూ-కాలుద్రవ్వ, భార. శాం 3, ఆ. 15

కాల్ద్రొక్కు దే వి, అ క్రి చూ, రూ-కాలుద్రొక్కు

కాల్నడ. దే వి చూ, రూ-కాలినడ, భార. భీష్మ 1, ఆ 154

కాల్పకము సం వి. అ పుం అంకపీలి * చూ, మ్రానిపసుపు

కాల్పము సం, వి అ పుం. —పై.—

కాల్బంటు. ద్వ వి చూ, రూ-కాలిబంటు

కాల్బంట్లు ఆం చతురంగములు నాలుగింటిలో నొకటి చూ, చతురంగములు

కాల్బలము చూ, కాలుబలము.

కాల్మడి దే. వి చూ, రూ-కాలుమడి, హరి పూ. 6, ఆ 5

కాల్మడుచు. దే. అ. క్రి చూ, రూ-కాలుమడుచు.

కాల్య. సం వి. ఆ స్త్రీ కట్టుటకు ఈడు వచ్చిన యావు. చూ, ధేనువు.

కాల్యకము సం. వి. అ పుం. 1. కచోరము *: చూ, షడ్గ్రంథ, 2 దారుహరిద్ర *· చూ, మ్రానిపసుపు.

కాల్యము సం వి అ. న 1 రూ-కల్యము. తెల్లవాఱుగడ చూ, వేగుజాము, విణ. 2. తరుణమునకుఁదగినది చూ, కల్యము 9.

కాల్వ వై. వి =కుల్య చూ, రూ-కాలువ.

కాల్వురు దే వి బ చూ, రూ-కాలువురు.

కావంచి. వై వి =కామంజిక * చూ, రూ-కామంచి

కావటి సం వి ఈ స్త్రీ.=కావడి చూ, స్కంధాటిక.

కావడి. వై వి.=కావటి —పై —

కావడించు వై స క్రి కావడియందెత్తు "వ. నంజుడులుచేవడిం బ్రావడించక కావడించి ప్రొద్దస్తమింపునంతకు" పాండు 3, ఆ 87

కావడిబద్ద ద్వ వి చూ, కావటి.

కావడిమట్టు ద్వ వి ఉట్టి చూ, శిక్యము 1

కావరము. సం. వి అ న 1. నాఁచు * చూ, శైవలము, దే వి (1) క్రొవ్వు చూ మదము 1 (రూ-కండకావరము- కావలము.), (2) గర్వము చూ, హంకారము

కావరి. దే వి రూ-కావరుఁడు దుర్మదుఁడు చూ, వ్యాధుఁడు 2

కావరించు దే అ క్రి క్రొవ్వు చూ, మదించు.

కావరుఁడు దే. వి చూ, రూ-కావరి, భార ఆర 6, ఆ 62

కావలము దే వి. 1 క్రొవ్వు చూ, మదము 1, 2. దోసము, వి, పుం 3, ఆ. 135 చూ, పాపము

కావలయు. దే అ. క్రి. (కాక + వలయు) అగుట యావశ్యకమగు. "అపని యిప్పుడు కావలయును", 2 కోరఁదగినదియగు "ఆయిల్లు కట్టుటకింక నూఱు రూపాయలు కావలయును", 3. అవు. "వాఁడు నీకేమి కావలయును" (ఏమి =ఏవిధమైనబంధువు.)

కావలి దే వి, ఏలుబడి, ఉ, హరి. 2, ఆ 128 చూ, రక్షణము

కావలికాఁడు దే. విణ. కాచువాఁడు చూ, రక్షకుఁడు

కావలిబొట్టు, ద్వ వి.(రూ-కావిరిబొట్టు-కావు) బిడ్డలకు రక్షగానుంచెడు నల్లని తిలకము చూ, బొట్టు 1

కావా దే వి అశ్వమండలగతి "క. కావా తిరిగెడు మారుని, మావులు నానపుడునికటు మండలగతులన్" భద్రా. 4, ఆ

కావారము సం. వి అ. న. నాఁచు * చూ, శైవలము

కావారి సం. వి ఈ స్త్రీ మొగలాకు లోనగు వానితోఁ నేర్పఱుపఁబడిన గొడుగు చూ, ఛత్రము

కావి దే వి 1 ఎఱుపు చూ, వర్ణము 6, 2 బ కాషాయవస్త్రము, (శ ర) చూ, వస్త్రము

కావించు దే స క్రి చూ, కాఁజేయు, భార ఆర 2, ఆ 253

కావిగొను దే అ క్రి (కావి + కొను) ఎఱ్ఱనగు, స్వా 2, ఆ 71 చూ, పల్లటిల్లు

కావిగోఁచిదారి ద్వ వి సన్యాసి. చూ, ముని 1

కావిచీర దే వి కాషాయవస్త్రము చూ, వస్త్రము.

కావితాలుపు దే వి చూ, కావిగోఁచిదారి.

కావిరి. దే, వి. నలుపు, ఉ, హరి 5, ఆ 210 చూ, వర్ణము. 6.

కావిరిబొట్టు. ద్వ వి చూ, రూ- కావలిబొట్టు; భాగ. 10, స్కం. పూ. 297.

కావిటాయి దే. వి కరినిక, ఎఱ్ఱని సుద్దటాయి చూ, రాయి

కావు దే వి 1. అఱచుట ఏడ్చుట లోనగు వానియందగు ధ్వన్యనుకరణము, పాండు 1, ఆ. 145 చూ, హాహా; 2 కాకికూఁత చూ, స్వరము 2, 3 పాఁతఱ లోనగువాని పైకప్పు, స్వా. 4, ఆ. 60, 4 కావలిబొట్టు చూ, బొట్టు. 1, 5. కాదు నఞ్ అర్థకము: చూ, లేదు. 2, 6. కుమ్మరివాని ఆవము ఆవము-రూ-ఆవము, (సం ప) -ఆవాపము

కావుట. దే వి. 1 ఒప్పిదమగుట. "ఇది సిద్ధము కావుటెటింగి." భార. ఆది 1, ఆ. 138, భార శాం 6, ఆ. 385 చూ, అగుట, పా. 2 అగుట=కావుట.-భావార్థక ప్రత్యయమైన 'ట' ముత్తులలోఁ జేరలేదు చూ, కాడేశాదులు.

కావుత. దే ద్రి చూ, కాత "శుభప్రతిపాది గావుతన్." స్వా 1, ఆ. 2.

కావున దే ద్ర. హేతువునుదెలుపునది. "కావున విభజించియడుగ." స్వా 1, ఆ. 67: చూ, హేతువు

కావుపాఁతఱ దే వి ధాన్యముంచెడి కుండ చూ, భాండము 3

కావులగలాఁడు. దే వి సన్యాసి, సాంబ. మాన, 7 చూ, ముని 1.

కావులు. దే వి బ యతిశాటీలు చూ, వస్త్రము

కావృకము సం వి అ. పుం 1 కోడి. చూ, పుంజు, 2. పచ్చని తుంగముస్తె *: చూ, తృణము 1, 3 చక్రవాకపక్షి చూ, చక్రవాకము, 4 కలికోరమనుపక్షి చూ, పీతమస్తకము.

కావేరి. సం. వి ఈ స్త్రీ 1 కవేరుఁడను రాజుకూఁతురు, కావేరీనది చూ, నది, 2 భోగముదాన చూ, వేశ్య, 3 పసుపు చూ, వర్ణము 6, అం 4 గంగలు అయిదింటిలో నొకటి చూ, గంగలు (చూ, నది.)

కావేషము. వా వి పగ చూ, విరోధము. 1. "కావేషములు పెరిగి కచ్చేరీలకెక్కిరి"

కావేషి. వా వి.—పై —"కావేషీలు కొంపలు తీయుచున్నవి"

కావ్య. సం. వి ఆ స్త్రీ 1 పూతనయనురాక్షసి చూ, రాక్షసి. 1 2 తెలివి చూ, బుద్ధి

కావ్యకర్త. సం వి. ఋ. పుం కాలాక్షురికుఁడు చూ, శిక్షితాక్షురుఁడు

కావ్యగీతప్రియత్నము. పా నాయకస్వరూపములలో నొకటి. చూ, నాయకస్వరూపములు.

కావ్యగుణములు అం. శ్లేషము, ప్రసాదము, మాధుర్యము, సౌకుమార్యము, సమత, అర్థదీపనము, ఔదార్యము, కాంతి, ఓజము, సమాధి (10)

కావ్యచోరము సం వి అ. పుం చూ, చంద్రరేణువు

కావ్యదోషములు. పా. ఇవి పదఅర్థగతములై దోషములతో నిండియుండును పదగతములు వాక్యగతములు నని పదదోషములు ద్వివిధము — అందుపదదోషములు 17 అప్రయుక్తము (కవులు ప్రయోగింపనివి) అపుష్టార్థము (ప్రస్తుతోపయోగములేని ప్రయోగము) నేయార్థము (తనకేసంకేతమైనది) అసమర్థము (అప్రసిద్ధము) నిరర్థకము (పదపూర్ణము) గ్రామ్యము (వ్యాకరణనిషిద్ధమైన పామరభాష) చ్యుతసంస్కారము (వ్యాకరణ దూష్యము) గూఢార్థము (అర్థము వెల్లడికానిది) అన్యార్థము (వేఱర్థమిచ్చునది) అశ్లీలము (సిగ్గుగల్గించునది) అప్రతీతము (శాస్త్రపురాణాదులలోని మాటలు వాడుట) అప్రయోజకము (విశేషము లేకుండుట) క్లిష్టము (దూరాన్వయము) సందిగ్ధము (సందేహార్థమిచ్చునది) విపరీతధీప్రదము (విరుద్ధార్థముఁ దోపించునది) అవిమృష్టవిధేయము (అప్రధానవర్ణనము) పరుషము (శ్రుతికటువు) (చూ, అర్థదోషములు), (పద, వాక్య, అర్థ దోషములు అని మతియొక గ్రంథము)

కావ్యనాటకములు పా. అధ్యాత్మరామాయణము- విశ్వామిత్రుఁడు, అనర్ఘ రాఘవనాటకము- మురారి, అభిజ్ఞాన శాకుంతలనాటకము- కాళిదాసు, అమరుకము- అమరుకుఁడు, ఉత్తరరామచరిత్ర-భవభూతి, ఉపమాన చింతామణి- గంగేశోపాధ్యాయుఁడు, ఋతుసంహారము- కాళిదాసు, కర్పూరమంజరి- కవికల్పద్రుమము- ఓపదేవుఁడు, కాదంబరి- బాణుఁడు, కావ్యాదర్శము- దండి, కావ్యప్రకాశిక- మమ్మటభట్టు, కిరాతార్జునీయము- భారవి, కుమారసంభవము- కాళిదాసు; కువలయానందము- అప్పయ దీక్షితులు, కృష్ణకర్ణామృతము-లీలాశుకుఁడు, కృష్ణవిజయము-కుసుమాయుధుఁడు, గంగాలహరి-జగన్నాథపండితరాయఁడు, గీతగోవిందము, చంద్రాలోకము- జయదేవుఁడు, చిత్రమీమాంస- అప్పయదీక్షితులు, చోరపంచాశత్తు- బిల్హణుఁడు, దశకుమారచరిత్రము- దండి, దశరూపకము- ధనంజయుఁడు, నరకాసురవ్యాయోగము - ధర్మసూరి, నలోదయము- కాళిదాసు, నాగానందనాటకము - శ్రీహర్షుఁడు, నాట్యప్రదీప- సుందరమిశ్రుఁడు, నైషధము - శ్రీహర్షుఁడు, పంచతంత్రము - విష్ణుశర్మ, పండితరాయ శతకము- పండితరాయఁడు, పుష్పబాణవిలాసము- కాళిదాసు, ప్రతాపరుద్రీయము- విద్యానాథుఁడు, ప్రసన్నరాఘవ

నాటకము-జయదేవుఁడు ప్రియదర్శిక నాటిక- శ్రీహర్షుఁడు, భట్టికావ్యము-భట్టి; భాగవతము- వ్యాసముని, భాట్టరహస్యము- ఖండదేవుఁడు, భారతము- వ్యాసముని, భారతచంపు- లక్ష్మణ కవి, భోజచరిత్ర- వల్లాలుఁడు, మాధవచంపు- భట్టాచార్యుఁడు, మాలతీమాధవీయము- భవభూతి; మహానాటకము- హనుమంతుఁడు, మహావీరచరిత్ర-భవభూతి, ముద్రారాక్షసము- విశాఖదత్తుఁడు, మేఘసందేశము- కాళిదాసు, మృచ్ఛకటిక- శూద్రకుఁడు, యాదవరాఘవపాండవీయము - చిదంబరుఁడు, రఘువంశము- కాళిదాసు, రత్నావళినాటకము- శ్రీహర్షుఁడు, రసతరంగిణి- రసమంజరి- భానుకర మిశ్రుఁడు, రామాయణచంపు - భోజుఁడు, రామాయణము- వాల్మీకముని, వసంతతిలక భాణము- వరదాచార్యులు, వాసవదత్త- సుబంధుఁడు, విక్రమోర్వశీత్రోటకము- కాళిదాసు, విశ్వగుణాదర్శము - వేంకటాధ్వరి, విద్వన్మనోతరంగిణి - భట్టాచార్యులు, వేణీసంహారము- భట్టనారాయణుఁడు, శృంగారభూషణము- బాణుఁడు, శిశుపాలవధ, మాఘుఁడు, శివభద్రము- కవివరుఁడు, సాహిత్యరత్నాకరము- వారణాశిబ్రహ్మభట్టు, సాహిత్యదర్పణము- విశ్వనాథుఁడు, సాహసాంకము- పరిమళుఁడు, సూర్యశతకము- మయూరుఁడు, అభిరామమణి- కావ్యప్రదీపిక- కుసుమాంజలి- చండకౌశికనాటకము- చంద్రశేఖరచంపు- నాట్యాలోచన- నాట్యశేఖరము- నాటకావతారము- నాటకరత్నకోశము- నాట్యవిలాసము- రాజముకుట - రూపచింతామణి మొదలగు కావ్యనాటకములు మఱికొన్ని గలిగి యుండెను

కావ్యపాకములు అం ద్రాక్షాపాకము, నారికేళపాకము, కదళీపాకము. (3) (పాకత్రయము): చూ, త్రయము.

కావ్యప్రకాశిక పా ఈగ్రంథకర్త మమ్మటభట్టు చూ, కావ్యనాటకములు

కావ్యము సం వి అ న 1. = కబ్బము, కవికృతగ్రంథము, కృతి చూ, పుస్తకము, 2. కావ్యము- విశ్వశ్రేయస్కరము, 3. కావ్యము- కవికల్పితమైనది దీనికి గ్రంథము, కతియని పేర్లు గద్యకావ్యము, పద్యకావ్యము, మిశ్రకావ్యము నని కావ్యము ముత్తెఱంగులు. వచనకావ్యము, గద్యకావ్యము. ఇది పద్యకావ్యమువలె ఛందోబద్ధముగాదు గాని తక్కిన సకలలక్షణములు గలిగియుండును (నీతిచంద్రిక మొ) గణయతిప్రాసనియమము గలది పద్యకావ్యము (తిక్కనసోమయాజి నిర్వచనోత్తర రామాయణము మొ) గద్యపద్యములు కలిసియున్నది మిశ్రమకావ్యము (మనుచరిత్ర మొ), 4 కావ్యము- దృశ్యము, శ్రవ్యము నని ద్వివిధము దృశ్యము (చూడఁదగినది) నాటకము (మురారి- శాకుంతలములోనగునవి) శ్రవ్యము (వినఁదగినది) రామాయణాది గ్రంథములు మఱియు నిందు ఉపాఖ్యానము, ఇతిహాసము, శాస్త్రము, పురాణము, ప్రబంధము నని పెక్కుభేదములున్నవి, 5 కావ్యము మఱలఁ త్రివిధము,— కాంతాసమ్మితము (ప్రబంధము) సుహృత్సమ్మితము(పురాణము) ప్రభుసమ్మితము (వేదము), 6 నాటికలు పదునెనిమిదింటిలో నొకటి ఇదిదేవమనుష్యమిళితము, కావ్యము — ఒక అంకము, ప్రణయకథ మధ్యమధ్యపాటగలది ఇత్యాది.

కావ్యములు అం రఘువంశము, కుమారసంభవము, మేఘసందేశము, భారవి, మాఘము. (5)

కావ్యరీతులు అం వైదర్భి, గౌడి, పాంచాలి (3)

కావ్యలింగము. అం అర్థాలంకారములలోనొకటి. కార్యముచేఁ గారణమును కారణముచేఁ గార్యమును సమర్థించుట వాక్యార్థహేతు

కము, పదార్థహేతుకము ననిద్వివిధము. ఉ — మదనుఁడయోడుచువు. నామది దిరి లోచనుఁడుండె చూ, అలంకారము. 3.

కావ్యవృత్తులు అం. కైశికి, ఆరభటి, సాత్వతి, భారతి (4) చూ, వృత్తులు.

కావ్యస్వరూపము. పా. దోషరహితము, గుణాన్వితము, ధ్వని, రస,రీతి, వృత్తి, పాక, శయ్యా, శబ్దార్థాలంకారభరితమును కలసి కావ్యస్వరూపమందురు

కావ్యాదర్శము పా. ఈగ్రంథకర్త దండి చూ, కావ్యనాటకములు

కావ్యార్థాపత్తి. అం. అర్థాలంకారములలో నొకటి కైముతి(ఇంకేల) న్యాయమునవర్ణించుట ఉ —వనితనీమొగమునకు శశియెయోడె· పద్మములనింకఁజెప్పనేల ? · చూ, అలంకారము 3.

కావ్యుఁడు, సం. వి. అ. పుం శుక్రుఁడు, భార ఆది 6, ఆ 119 చూ, రాహువు 2.

కాశ. సం వి ఆ స్త్రీ కాశతృణము* చూ, తృణము 1.

కాశకము సం వి అ. పుం వెలుఁగు· చూ, వెలుతురు 1

కాశకుశావలంబనన్యాయము. పా దర్భదొరకని చో రెల్లు దర్భగాఁ బెట్టుకొనినవిధము.

కాశగర్భము సం. వి. అ పుం ఆశ్వలాయన దర్భ* చూ, తృణము. 1.

కాశమర్దము, సం వి అ పుం చూ, రూ-కాసమర్దము *.

కాశము సం. వి అ పుం, న. 1 కుందు రెల్లు* చూ, శరము (చూ, తృణము. 1.) 2 ఆశ్వలాయనదర్భ * చూ, తృణము. 1, 3 కాశీయనుపుణ్యక్షేత్రము(రూ, కాశి) చూ, దేశము, అ. పుం.4. వెలుఁగు: చూ, వెలుతురు. 1, 5. క్షుతము చూ, తుమ్ము, 6 దగ్గు చూ, దగ్గు అం. 7. దర్భలు పదింటిలో నొకటి చూ, దర్భలు.

కాశహార. సం. వి. ఆ స్త్రీ· = కాంచీర-కాసర * చూ, బుడ్డబుడుసర.

కాశాల్మలి. సం. వి. ఇ. స్త్రీ· పిన్నబూరుగ * చూ, శాల్మలి.

కాశి సం. వి. ఇ స్త్రీ. అం. 1. వారణాసి. ఏఁబదియాఱు దేశములలో నొకటి· చూ, దేశము, 2 పుణ్యనగరములు ఏడింటిలో నొకటి చూ, పుణ్యనగరములు, 3. క్షేత్రములు ఇరువదినాలుగింటిలో నొకటి (చూ, కాశీ క్షేత్రము) చూ, క్షేత్రములు, 4 అలసట చూ, శ్రమము.1,న్.విణ. 5. కాశరోగ యుక్తుఁడు

కాశికిఁబోయినను గర్మముమానదు. లో. చేసిన కర్మ అనుభవింపకతప్పదు.

కాశిరాజు సం వి.అ పుం. కాశిరాజనుఋషి· చూ, ముని. 1. (త్రి. శే.)

కాశీక్షేత్రము. పా ఇదియొక పుణ్యక్షేత్రము. ఇందలి దైవములు.— సాక్షీవినాయక,విశ్వనాథ సంధ్యాఆరతి, మహాకాళి, దుర్గాదేవి, అన్నపూర్ణ, కాలభైరవ, కాశీ విశ్వనాథ, పంచముఖీ పరమేశ్వర, దండిరాజగణేశ, విశ్వనాథశయనఆరతి, వందేకాశీ, కాశీవిశాలాక్షి శనిదేవ, దండపాణి, మొదలగువారు

కాశీనాథుఁడు. సం, వి. అ. పుం. ముక్కంటి చూ, శివుఁడు.

కాశీరాజు సం. వి అ పుం. దివోదాసుఁడు· చూ, రాజు. 1.

కాశీవిశాలాక్షి అం. అక్షులు ముగ్గురిలోనొకతె చూ, అక్షులు

కాశూల. సం వి ఆ స్త్రీ. బోగముదాన చూ, వేశ్య

కాశేక్షువు. సం. వి. ఉ. పుం. కందు రెల్లు *. చూ, శరము. (చూ, తృణము. 1)

కాశ్మద్విపము. సం వి అ పుం. గుమ్మడు * చూ, మహాఫలము.

కాశ్మరి సం. వి. ఈ స్త్రీ. —పై— (రూ- కాష్మరి - కాశ్మర్యము - కాష్మర్యము - కాశ్వరి)

కాశ్మీరజన్మము. సం. వి. న్. న. కుంకుమపువ్వు, చూ, వహ్నిశిఖము

కాశ్మీరజ. సం వి. అ. స్త్రీ అతివస * చూ, విస.

కాశ్మీరజము. సం. వి. అ. న 1 కుష్ఠభేదము చూ, మండలము, 2. కుంకుమపువ్వు చూ, వహ్నిశిఖము, 3: చూ, పుష్కరమూలము

కాశ్మీరజామృత సం. వి. ఆ. స్త్రీ మృదుఫల, ద్రాక్ష * చూ, స్వాదుఫల.

కాశ్మీరము. సం వి. అ. న. 1 కుంకుమపువ్వు చూ, వహ్నిశిఖము, 2 మెట్టతామరదుంప* చూ, పద్మము 1, 3 చూ, పుష్కరమూలము *, 4 కౌసెయులి, ఊయితోలిచెడియులి చూ, వృక్షాదనము. 1, అం 5. ఏఁబదియాఱు దేశములలో నొకటి (రూ - కశ్మీరము) చూ, దేశము.

కాశ్మీరి సం వి ఈ. స్త్రీ. ద్రాక్ష, గోస్తని* చూ, స్వాదుఫల.

కాశ్యపము సం. వి అ పుం 1 కాశ్యపమను చేప: చూ, మత్స్యము. 1, 2. మృగవిశేషము చూ, మృగము. 1, పా. 3. గోత్రవిశేషము చూ, గోత్రికులు· (చూ, ప్రవర)

కాశ్యపసగోత్రము. అం గోత్రములలోనొకటి చూ గోత్రములు (చూ, ప్రవర) (రూ- కశ్యప- కస్యపస- కాశ్యప- కాశ్యపము)

కాశ్యపి సం వి. ఇ. పుం. 1. అనూరుఁడు చూ, సూరసూతుఁడు, 2. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు, ఈ. స్త్రీ 3. పుడమి: చూ, భూమి. 1.

కాశ్యపుఁడు. సం. వి. అ. పుం. అనూరుఁడు చూ, సూరసూతుఁడు 2. కణాదముని· చూ, ముని 1

కాశ్యపేయుఁడు సం. వి. అ. పుం. సూరుఁడు: చూ, సూర్యుఁడు

కాశ్వరి. సం. వి. ఈ స్త్రీ రూ- కాశ్మరి * చూ, మహాఫలము.

కాషాయము. సం. వి అ. పుం =కాసె. 1 కావి చీర చూ, వస్త్రము, విణ 2. కాషాయవర్ణముచే నెఱ్ఱనైనది చూ, వర్ణము 6

కాషాయమోహిని. సం. వి ఈ. స్త్రీ. నలువరాణి, చూ, సరస్వతి

కాషాయవల్లభ. సం. వి. ఆ. స్త్రీ. —పై.—

కాషాయి సం వి. ఈ. స్త్రీ. కాషాయవర్ణముచేత నెఱ్ఱనైనది చూ, వర్ణము. 6.

కాష్ఠ. సం. వి ఆ స్త్రీ 1 పదునెనిమిది రెప్పపాట్లకాలము, తాళమానాష్టలవకాలము: చూ, తాళము 2, 2=కడ దిక్కు చూ, హరిత్తు, 3 అడవిమామెన * చూ, శారిబ, 4. మేర చూ, సీమ, 5 దారుహరిద్ర * చూ, మ్రానిపసుపు, 6, అతిశయము చూ, హెచ్చు. 2; 7. తెడ్డు చూ, దర్వి. 1, 8 కొమ్మపనస * చూ, పనస. 2; 9. ఉనికి· చూ, స్థానము. 1, 10. గౌరవము చూ, మర్యాద.

కాష్ఠకదళి. సం వి ఈ స్త్రీ. కొమ్మఅరఁటి* చూ, రంభ 2

కాష్ఠకము. సం. వి అ. న అగరు చూ, రాజార్హము.

కాష్ఠకారి సం. వి. ఈ. స్త్రీ కందురీఁగ· చూ, మక్షిక.

కాష్ఠకీటము. సం. వి. అ. పుం. నుసిపురుగు చూ, పురుగు.

కాష్ఠకుట్టము. సం. వి. అ. పుం. ఒకానొక పక్షి: చూ, పక్షి.

కాష్ఠకుంభి. సం. వి. ఈ. స్త్రీ పాదిరి * చూ, స్థాలి. 2.

కాష్ఠకుద్దాలము. సం. వి. అ. పుం. కఱ్ఱగుద్దలి. చూ, ముద్దరము.

కాష్ఠకోష్ఠ. సం వి ఆ. స్త్రీ. మామెన *. చూ, శారిబ.

కాష్ఠజంబువు. సం వి. ఊ. స్త్రీ. నేలనేరేడు* చూ, నేరేడు

కాష్ఠతంతువు సం. వి. ఉ. పుం ఆరుద్రపురుగు. చూ, పట్టుపురుగు

కాష్ఠతక్షకుఁడు. సం వి. అ పుం. రథకారుఁడు, వడ్లవాఁడు చూ, స్వర్ణకారుఁడు.

కాష్ఠదారువు సం. వి ఉ పుం దేవకాష్ఠము చూ, సూక్ష్మదారువు.

కాష్ఠద్రువు. సం. వి. ఉ. పుం. పలాశము * చూ, మోదుగు.

కాష్ఠధాత్రీఫలము. సం. వి. అ. న. ఉసిరికె * చూ, శ్రీఫలి. 1.

కాష్ఠధృక్కు. సం. వి. ఋ పుం. బడబాగ్ని. చూ, నిప్పు

కాష్ఠపాటల సం.వి. ఆ. స్త్రీ తెల్లకలిగొట్టు* చూ, స్థాలి 2.

కాష్ఠపాటలి. సం. వి ఇ. స్త్రీ. —పై—

కాష్ఠమరి. సం. వి. ఇ. స్త్రీ. సొద, చితి చూ, శ్మశానము

కాష్ఠమల్లము. సం. వి. అ పుం. పాడె చూ, శవయానము,

కాష్ఠము. సం. వి. అ. న. 1 కఱ్ఱ,కొయ్య చూ, వంటచెఱకు,వా.2.వల్లకాఁడు చూ, శ్మశానము

కాష్ఠలేఖకము సం. వి. అ పుం. ఘుణము చూ, పురుగు.

కాష్ఠలోహి సం వి. న్. పుం. వాతర్ధిలోహయుక్తముద్గరము. చూ, ముద్గరము.

కాష్ఠవల్లిక. సం. వి. ఆ. స్త్రీ 1. ఖట్వ *, చూ, సుకాష్ఠ, 2. కటుకరోహిణి *. చూ, కటులాదని. 1.

కాష్ఠశారిబ. సం. వి. ఆ స్త్రీ తెల్లసుగంధిపాల * చూ, శారిబ.

కాష్ఠాంబువాహిని. సం వి. ఈ. స్త్రీ. కాష్ఠముచే చేయఁబడిన అంబువాహిని, దోని చూ, పణోడము

కాష్ఠీల. సం. వి ఆ. స్త్రీ కదళి *: చూ, రంభ 2.

కాష్ఠీలము సం. వి. అ.పుం. 1. రాజార్కము* చూ, జిల్లేడు, 2, ఉచ్చింత*: చూ,కుండ. 5.

కాస వై. వి = కచ్ఛ. దట్టి, చూ, వస్త్రము. (ఇది ఎదంతముగా వాడుక.)

కాసకందము. సం. వి అ. పుం. కొంకణదేశపు ఆలువ చూ, పంది. (చూ, శూకరము.)

కాసఘ్నము. సం. వి. అ పుం. తౌళసి* చూ, తులసి

కాసఘ్ని. సం. విశే ఇ. 1. కంఠ నల్లెరు మొదలగునవి నలిపిన పులప; ఈ. స్త్రీ. 2. కసింద*. చూ, బలుసు

కాసజిత్తు, సం, వి. త్ స్త్రీ. చిఱుతేఁకు* చూ, భారంగి.

కాసనాశిని సం వి. ఈ స్త్రీ. కర్కటకశృంగి* చూ, శృంగి.

కాసనుత్తు సం. వి, త్ పుం చేఁతిపొట్లు *. చూ, పొట్లు

కాసందీబటిక సం. వి ఆ స్త్రీ. వేశవారవిశేషము. చూ, సంబారము.

కాసమర్దకము. సం. వి. అ పుం.=కసింద *: చూ, బలుసు

కాసమర్దనము సం. వి. అ. పుం. చేఁతిపొట్లు *: చూ, పొట్లు.

కాసమర్దము. సం. వి. అ. పుం 1. =కసింద * చూ,బలుసు; 2. గుల్మభేదము* చూ,పొద.2.

కాసము. సం. వి. అ. పుం. ఉక్కిస. చూ, దగ్గు

కాసర. వై వి = కౌశహర * చూ, రూ- కౌచేర.

కాసరకూసర. జా. చెడుట, వెఱవేఱకపోవుట

కాసరము. సం. వి. అ. పుం. ఎనుపోతు. చూ, మహిషము.

కాసరవడ్లు దే. వి బ. శాలిధాన్యము: చూ, ధాన్యము.

కౌసలనాటిబ్రాహ్మణులు. పా. వీరినే కౌసలే యులు, కోసలేయులు అని అందురు. వీరు శుక్లయజుర్వేదులు. ప్రథమశాఖీయులనియు, వాజసనేయులనియు అందురు. చూ, బ్రాహ్మణులు. (రూ- కోసలనాటి బ్రాహ్మణులు)

కౌసా. దే. వి. దాసీపుత్రుఁడు

కౌసారము. సం. వి. అ పుం. 1. కొలను చూ, సరస్సు. 1, 2. బ. కొఱ్ఱలు చూ, ధాన్యము

కౌసారి. సం. వి. ఇ. పుం కసింద *. చూ, బఱుసు.

కౌసాలువు. సం. వి ఉ. పుం చూ, కాస కందము

కౌసించు. వై. స. క్రి. కౌసెగాఁగట్టు "ద్వి కడు మైలపేలికి గాసించు." హరిశ్చ. 2, భా. 1381.

కౌసియ వై. వి రూ- కౌసె.1 = కచ్ఛ కట్టి చూ, వస్త్రము, 2. గ్రావకారుఁడు చూ, జాతిపనివాఁడు

కాసీఁడు. వై వి గ్రావకారుఁడు, పర. 5, అ 48 చూ, జాతిపనివాఁడు

కాసీసభస్మము. పా చూ, అన్నభేదిభస్మము

కాసీసము సం. వి. అ న = కసీసము. మయిలు తుత్తము. చూ, రసాంజనము.

కాసు. వై. వి. 1. = కాకణీ. కౌచ 1, దుగ్గానిలో నాలవభాగము, దుగ్గానిలో పది [illegible] అని పురుషోత్తమకవీయము: చూ, కాచము. 6, దుగ్గాని = రెండుదమ్మిడ్లు. టంకమునకు పది యాఱు డబ్బులు కనుక ఆలెక్కప్రకారము ఇక్కడ కానియనఁగా దమ్మిడీఅని శబ్దరత్నాకరము) ,2 పసుపెసురూపాయల [illegible] బంగారునాణెము(వాడుక)(కాసుధర తెలియుచు గా మాఱుచుండును)"కమసాలి కాసులపేరు చేసెను. " ,3 ధనము చూ, విత్తము. 1

కౌసువీసము జా కొంచెము. (పైసలో 80 వ వంతు అని ఉపన్యాసదర్పణము) "కాసువీస మేని వసూలుచేయ శక్యముకాదయ్యె " (ధర్మజరాజనూయము)

కాసువు సం వి. ఉ. పుం, న. 1. కుత్సితవా క్యము చూ, వ్యాఖ్యాతము. 2, 2. శక్తియను నాయుధవిశేషము చూ, బాణము. 1, ఉ. స్త్రీ. 3. మతి. చూ బుద్ధి, 4 తెవులు: చూ, రోగము 1, 5 కాంతి చూ, వెలుతురు 1, 6. మాట చూ, వ్యాఖ్యాతము.2.

కౌసె. వై. వి రూ- కాసియ 1 =కచ్ఛ. దట్టి చూ, వస్త్రము, 2 గ్రావకారుఁడు. చూ, జాతిపనివాఁడు, 3 జాయితోలుచుపని

కౌసెగట్టు వై. అ క్రి. కచ్చెగట్టు చూ, దట్టీగట్టు.

కౌసెకోక. వై. వి దట్టి చూ, వస్త్రము

కాసెనిల్కడ. దే. వి మల్లశాస్త్రములోని విన్నాణములు ముప్పదిరెండింటిలో నొకటి చూ, విన్నాణములు.

కాసెయులి దే వి (కాసె + ఉలి) జాయి తొలిచెడి ఉలి, టంకము. చూ, వృక్షా దనము. 1.

కౌసెవాఁడు. దే. వి చూ, జాతిపనివాఁడు

కౌసెవోయు. దే. అ క్రి. (కౌసె + పోయు) (వస్త్రమును) గోఁచివలె వెనుకకు చెక్కు..

కాహళ. సం. వి. ఆ. స్త్రీ. నఫిరి. కాహళవాద్యము చూ, వీణె.

కాహళజఙ్ఘ సం వి. ఆ. స్త్రీ. సుఖలక్షణముఁ గల యాఁడుది చూ, స్త్రీ.

కాహళప్రియ సం. వి ఆ. స్త్రీ. గోరింక. చూ, శారిక.

కాహళి. సం వి. ఆ స్త్రీ. 1.= కాళియ చూ, కాహళ, 2. ఒకానొక అప్సర స్త్రీ: చూ, వేలుపులు. 2

కాహళిజంఘులు. అం స్త్రీలక్షణాంగములందలి జంఘుల (పిక్కలు) యందలి విశేషము (కాహళిజంఘులైనను గజజంఘులైనను సుఖవతి యగు) చూ, స్త్రీ లక్షణాంగములు

కాహళము. సం. వి. అ. పుం. 1. కోడి. చూ, పుంజు, 2. శబ్దమాత్రము, సద్దు చూ, స్వరము. 2, 3 పిల్లి చూ, మార్జాలము, 4. బృహడ్ఢక్క, కాహళవాద్యము. చూ, వీణె, 5 పక్కి. చూ, పక్షి, న 6. అతిశయము చూ, హెచ్చు. 2, 7. కష్టము. చూ, దుఃఖము, 8 అవ్యక్తవాక్యము చూ, స్వరము. 2, విణ. 9. పామరోక్తి చూ, స్వరము 2, 10. ఎండినది చూ, శుష్కము. 2, 11 పెల్లయినది, అతిశయించినది చూ, హెచ్చు 2, 12. చెడ్డది, ఖలము: చూ, పాపము 1, (తెనుఁగు కావ్యములందు వాద్యమను నర్థమందును తఱుచుగ ఇది పుంలింగముగాఁ గానఁబడుచున్నది. "సీ. పణవమర్దళశంఖపటహకాహళవేణుభేరీధ్వనుల మిన్ను పిక్కటిలఁగ." భాగ. 10, స్కం పూ. 1740. మొ.), అం 13. పంచమహావాద్యములలో నొకటి చూ, పంచమహావాద్యములు

కాహళాపుష్పము. సం. వి. అ. పుం.ఉమ్మెత్త*: చూ, హాలాపుష్పము

కాహలి. సం. వి. ఈ. స్త్రీ. 1. = కాళియ, నఫిరి, కాహళవాద్యము: చూ, వీణె; 2. యౌవనస్త్రీ, తరుణి చూ, స్త్రీ; 3. వాయించెడి యొకానొక కుండ చూ, వీణె (చూ, భాండము) 3, 4. మర్మార్గుఁడు: చూ, వ్యాఘ్రుఁడు, అం.5 సుషిరవాద్యములు పదింటిలో నొకటి చూ, సుషిరవాద్యములు

కాహళిక. సం. వి. ఆ. స్త్రీ. నఫిరి చూ, వీణె. (రూ- కాహళి)

కాహళికుఁడు. సం వి. అ. పుం. కాహళియూఁదువాఁడు. పర. 5, ఆ. 91

కాహి. సం. వి. ఈ స్త్రీ. కొడిసె * చూ, వత్సకము.

కాళంజి వై. వి. = కలాంచి, తమ్మపడిగము చూ, పాత్రము. 6 (రూ- కాళాంజి - కళాంజి- కళాసిక)

కాళయుక్తి సం వి. ఇ పుం, ప్రభవాదియఱువది సంవత్సరములలో నొకటి. చూ, సంవత్సరములు.

కాళహస్తి పా చూ, కాళేశ్వరము.

కాళాంజి. వై వి. = కలాంచి చూ, రూ- కాళంజి.

కాళి. సం. వి ఈ. స్త్రీ. 1 గౌరి చూ, పార్వతి.1, 2.పార్వతీభేదము చూ,పార్వతి.1, (ఆదిశక్తులలో నొకతె చూ, ఆదిశక్తులు), 3. కాళిక చూ, బొగ్గు, 4 నల్లజీలకఱ్ఱ* చూ, సుషవి. 2 పా వి (1)మనుష్యాదులులేనిచోటు.

కాళింగము సం. వి అ పుం. 1. ఏనుఁగు: చూ, హస్తి, 2. నేలగుమ్మడి * చూ, భూమికర్కారువు.

కాళింగి. సం. వి ఈ స్త్రీ: చూ, పుచ్చ * (నక్కదోసతీఁగె అని విశ్వకోశము)

కాళింగుఁడు. సం. వి అ. పుం. పాము చూ, సర్పము.

కాళింది. సం. వి. ఈ. స్త్రీ. 1 యమునానది చూ, నది, 2. నీటియావు: చూ, ధేనువు. (రూ-కాళింది), అం. 3. భిన్నషడ్జకజభావలు పదునేడింటిలో నొకటి చూ, భావ,

కాళిందీభేదనుఁడు. సం. వి. అ. పుం. చూ, రూ-కాళిందీభేదనుఁడు.

కాళిక. సం. వి. ఆ. స్త్రీ. 1 = కాళియ చూ, కాళిక, 2. నల్లజీలకఱ్ఱ * చూ, సుషవి. 2.

కాళికాదేవి అం. దిక్పాలభార్యలు ఎనమండుగురిలో నొకతె చూ, దిక్పాలభార్యలు

కాళికాపురాణము. అం. ఉపపురాణములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, ఉపపురాణములు. (కాళీపురాణము)

కాళిదాసుఁడు సం. వి. అ. పుం: చూ, రూ-కాళిదాసుఁడు.

కాళియ. వై వి. = కౌమాళిక. బూరగొమ్ము, నఫిరి, రుక్మాం 2, ఆ. 108 చూ, వీణ.

కాళీపురాణము. అం. చూ, కాళికాపురాణము.

కాళీయుఁడు సం వి. అ. పుం. కాళీయుఁడను సర్పము చూ, సర్పము.

కాళె వై. వి.=చూ, రూ-కాళియ.

కాళ్లజెఱ్ఱి. దే వి. చెవిచొరు పాము చూ, సర్పము

కాళ్లు పట్టుకొనుట. జా. బ్రతిమాలుకొనుట "పొట్టకై యట్టిహీనుని కాళ్లుపట్టుకొని కష్టపుజీవనము జీవించుటకంటె" (నీతిచంద్రిక-విగ్రహము.)

కి.

కి. దే అప. షష్ఠీవిభక్తియందు వచ్చెడు ప్రత్యయము కు, యొక్క, లో, లోపల.

కిమ్. పుం. విశే. మ్. 1 జ్ఞానేచ్ఛ, ఊహ చూ, యోచన; 2. అడుగుట: చూ, ప్రశ్నము; 3. దూఱు చూ, నింద. 1; 4. రీతి చూ, విధము 1, అవ్య 5. అడుగుట: చూ, ప్రశ్నము; 6. దూఱు చూ, నింద. 1; 7. అదియో యిదియో యను సందియము, 8. మఱియొక పక్షము, 9. కొంచెము: చూ, స్వల్పము, 10. మరల. చూ, వెండియు, 11 ఎక్కుడు, అతిశయము చూ, హెచ్చు. 2, 12. కారణము చూ, హేతువు; 13. కాదనుట: చూ, లేదు. 2,

కింక. దే. వి. 1. కోపము, భార. ద్రో. 3, ఆ 15 చూ, రోషము (రూ-కింకిరి-కినుక-కినుకము- కినుపు- కిన్క.), 2. పశువులను మేఁకలను చంపెడి ఒకరకము తెగులు చూ, పశురోగము.

కింకనీరు. వా వి శిశువులు పోయపెట్టినపుడు దృష్టిదోషము పోవుటకై మూఁడు బొగ్గులు వేసి తీయు పారాణినీళ్లు, (పారాణి=పసుపు సున్నము కలిపినది.)

కింకర సం. వి. ఆ. స్త్రీ. దాసి: చూ, బానిస

కింకరి సం వి. ఈ. స్త్రీ. —పై —

కింకరుఁడు. సం. వి అ పుం. 1 పరిచారకుఁడు చూ, సేవకుఁడు, విశే. 2 కూలివాఁడు చూ, సంబళకాఁడు.

కింకిణము. సం. వి ఆ. పుం, రూ-కింకిణి, పాంజేబు చూ, భూషణము. 2.

కింకిణి. సం వి. ఈ స్త్రీ. 1. —పై.—, 2 చిఱుగంట చూ, భూషణము. 2, 3. కావరేఁగు *: చూ, రేఁగు. 1, 4 గిలక *: చూ, ఘంటారవ

కింకిర. సం.వి.ఆ. స్త్రీ. నెత్తురు చూ, రక్తము. 1

కింకిరము. సం. వి. అ. పుం. 1. కోయిల చూ, పికము, 2. తుమ్మెద చూ, భ్రమరము. 1; 3 గుఱ్ఱము: చూ, హయము, న. 4. ఏనుఁగు గండస్థలము: చూ, లెంప. 2. (చూ, హస్తి.)

కింకిరాటము సం వి. అ. పుం. రూ-కింకరాతము * చూ, వస్న్వె 15.

కింకిరాటుఁడు. సం వి. అ. పుం చూ, రూ- కింకిరాతుఁడు.

కింకిరాతము సం. వి. అ. పుం 1. కొండగోనుఁగు* చూ, పీతపుష్పము; 2. పచ్చపువ్వుల పెద్దగోరంట *: చూ, మహాసహా, 3. రూ- కింకరాటము * చూ, వస్న్వె. 15.

కింకిరాతుఁడు. సం. వి.అ పుం. మరుఁడు చూ, మన్మథుఁడు. (రూ-కింకిరాటుఁడు.)

కింకిరి. సం. వి. న్. పుం 1 కొనరేఁగు * చూ, రేఁగు. 1, దే. వి (1) కోపము, ఉ, హరి.4, ఆ 68 చూ, రోషము, (2) అపవాదము చూ, నింద. 1.

కింకిరిపడు ద్వ. అ క్రి. 1 కోపగిల్లు. "క అతఁ డెంతరేఁగితిట్టిన,మతిఁగింకిరిపడక."మార్క.2, ఆ. 158 చూ, రోషించు, 2. అసహ్యపడు, హరిశ్చ. 2, భా 1583: చూ, రోఁతపడు.

కింకిరిపాటు. ద్వ. వి. 1. కోపపడుట చూ, రోషము, 2. అసహ్యపడుట చూ, రోఁత.2.

కింకిరుఁడు సం. వి. అ. పుం. మదనుఁడు చూ, మన్మథుఁడు.

కింగిరి దే విశ. అల్పము చూ, స్వల్పము.

కించ. సం అవ్య 1. కడఁక చూ, యత్నము, 2. విశేషము, ఇంతేకాదు చూ, హెచ్చు 2, 3 సాంతము: చూ, వెరసి 2

కించన సం. అవ్య అసాకల్యము

కించనము సం వి అ. పుం. ఏనుఁగుచెవిఆరు, హస్తికర్ణదళము చూ, హస్తికర్ణపలాశము.

కించిత్తు సం. అవ్య.=కించు. ఇంచుకంత చూ, స్వల్పము.

కించిదర్థకములు. పా. ఇంచుక, కొంచెము, కొంత.

కించిలికము. సం. వి. అ.పుం. రూ-కించులుకము, మీఁదిగాలి: చూ, వాయువు.

కించులికము సం వి. అ పుం. మహీలత, ఎఱ్ఱ, వానపాము చూ,సర్పము.(రూ-కించులిపము.)

కించులిపము. సం వి. అ. పుం —పై.—

కించులుకము. సం వి. అ. పుం 1. —పై.—, 2. మీఁదిగాలి రూ - కించిలికము చూ, వాయువు, అం 3 వాయువులు ఎనిమిదింటిలో నొకటి చూ, వాయువులు.

కించు వై విశ. అల్పుఁడు చూ, హీనుఁడు. (రూ-క్రించు-క్రించుఁడు.)

కింజ సం. వి ఆ. స్త్రీ. వింటినారియొక్క శబ్దము చూ, స్వరము. 2.

కింజము సం. వి అ న. 1. అకరువు చూ, పత్కృము. 4, 2 పుష్పపరాగము చూ, పుప్పొడి, 3. నాగకేసరపుష్పము: రూ-కింజలము-కింజల్కము

కింజలము సం వి అ. పుం —రూ-పై.—

కింజల్కము. సం వి. అ పుం. —రూ-పై.—

కింజుఁడు. సం విశ. నిరర్థకజన్మము కలవాఁడు: చూ, నిష్ప్రయోజకుఁడు.

కింతనువు సం వి. ఉ పుం. లూత చూ, సాలెపురుగు.

కింధి సం. వి. న్. పుం ఘోటము చూ,హయము.

కింపచానుఁడు. సం విశ. 1 రూ - కింపచాన్నుఁడు. అతిలోభి చూ, లోభి, 2. పిసినిగొట్టు చూ, లోభి.

కింపచాన్నుఁడు సం. విశ —పై —

కింపచుఁడు సం విశ. —పై.—

కింపాకము సం. వి. అ పుం కొంజీరము, విషముష్టి * చూ, ముసిడి.

కింపాకుఁడు సం వి అ. పుం. 1. నిరర్థకుఁడు. చూ, నిష్ప్రయోజకుఁడు, విశ. 2. మూఢుఁడు: చూ, మూర్ఖుఁడు, 3 మాతృశాసితుఁడు.

కింపురుషము. సం. వి అ పుం. 1. మనుష్య ముఖమున్ను పక్షిశరీరమున్ను గలిగిన దేవతావిశేషము, పుష్కాలి చూ, దేవతాభేదము; అం 2 భారత వర్షములు తొమ్మిదింటిలో నొకటి చూ, వర్షములు (రూ-కింపూరుషము = కింపురుష లోకము)

కింపురుషుఁడు. సం. వి అ పుం అశ్వముఖమును నరశరీరముగల దేవయోని విశేషము చూ, దేవతాభేదము.

కింపూరుషము. అం. చూ, రూ-కింపురుషము.2

కింభర సం. వి. ఆ. స్త్రీ నళియను గంధద్రవ్యము చూ, రాజార్హము

కింవదంతి. సం. వి.ఇ, ఈ స్త్రీ. జనులాడుకొను మాట, వానుడి చూ, వ్యాఖ్యాతము 2

కింవా సం. అవ్య 1: చూ, అథవా, 2 వికల్పార్థకము చూ, వికల్పము. 9

కింశారువు సం వి. ఉ. పుం 1 అమ్ము చూ, బాణము. 1, 2 వరిముల్లు చూ, సితాగ్రము; 3 రాపులుఁగు చూ, రాబందు.

కింశుక. సం వి. ఆ స్త్రీ ఎక్కుడుఁదీఁగె * చూ, మానేరు.

కింశుకము. సం. వి అ పుం. 1 పలాశము * చూ, మోదుగు, (దీనిమొగ్గ అంగారితము). 2. పాముయొక్క కుబుసము చూ, నిర్మోకము 3, 3 ఆవిక చూ, వస్త్రము. (చొక్క అని కొందఱు), 4. కవచము చూ, బొందడము, 5 తున్నము * చూ, నంది

కింశులుకము. సం. వి. అ. పుం. పలాశవృక్ష విశేషము * చూ, మోదుగు.

కింస్తుఘ్నము. అం. బవాదికరణములలో నొకటి. చూ, కరణము. 2

కింస్విత్తు. సం. అవ్య. 1. అడుగుట: చూ, ప్రశ్నము; 2. లేనా చూ, రూచన.

కికకిక దే. వి. నవ్వుటయందగు ధ్వన్యనుకరణము చూ, హాహా. (రూ-కికాకిక.)

కికాకిక దే. వి. —పై.—, కళా. 1. అ. 40.

కికి. సం వి న్. పుం, ఈ స్త్రీ. చాషము: చూ, పాలపిట్ట

కికింకిరి. దే వి 1 కోపవికారము కినుక; 2. అసహ్యము. చూ, రోఁత 2

కికిదివి. సం. వి ఇ. పుం చూ, కికి. (రూ- కికి- కికీదివి- కికీదీవి)

కికీదివము సం. వి. అ. పుం. —పై.—

కికీదివి సం. వి. ఇ. పుం. 1. —పై.— 2 శివుని నుదుటియందుండు కన్ను, ఎఱగన్ను చూ, నేత్రము 1

కికీదీవి సం వి. ఇ. పుం. రూ- కికీదివి చూ, పాలపిట్ట.

కికురించు దే. స క్రి మోసపుచ్చు, స్వా. 3, అ 129 చూ, వచించు (రూ- కికురపెట్టు- కికురువోడుచు- కిక్కురించు- కిక్కురపెట్టు)

కికురింత దే వి. 1 మోసము చూ, వంచన; 2. వంచనకరణము. (రూ- కికురింపు- కిక్కురింపు- కికురు- కిక్కురు- కిక్కురింత)

కికురింపు దే. వి —పై—

కికురు దే వి —పై —

కికురుపెట్టు దే స. క్రి. (కికురు + పెట్టు) మోసపుచ్చు, రామా. 3, ఆ. 145 చూ, వంచించు

కికురువోడుచు దే స. క్రి. (కికురు + పొడుచు) —పై.—, భాగ. 10, స్కం. పూ. 481.

కిక్కస సం. వి. ఆ స్త్రీ, బ. గర్భిణీస్త్రీలకు స్తనములు మొదలగు ప్రదేశములందుండు రేఖలు, కండూరేఖలు చూ, కండూరేఖలు, (1) క్రొవ్విపవంటి తృణము, నడము *: చూ, తృణము 1.

కిక్కసకసవు. దే. వి. కిక్కస* చూ, తృణము.1.

కిక్కురిసికొను. దే అ. క్రి. ఇఱుకైన తావులో కూర్చుండు ఇఱికికొను. (వా)

కిక్కురించు. దే. స. క్రి చూ, రూ- కికురించు, రా. యు, కాం. 267.

కిక్కురింత. దే. వి చూ, రూ- కికురింత

కిక్కురింపు దే. వి —పై— (రూ- కికురింపు.)

కిక్కురు దే. వి చూ, రూ- కికురు.

కిక్కురుమనకుము జా మాటలాడకుము, నోరెత్తకుము.

కిక్కురువెట్టు దే. స. క్రి చూ, రూ- కికురువెట్టు, రసి. 3, ఆ 90.

కిక్కురువొడుచు దే స క్రి చూ, రూ- కికురువొడుచు.

కిక్కెస దే. వి 1 బలాత్కారము చూ, బలవంతము, 2 మిక్కిలి కదియుక, పా 3 ఆ 38

కిఖి సం. వి. ఇ స్త్రీ 1 చిన్ననక్క, కొంకనక్క చూ, సృగాలము, ఇ. పుం.2 కోఁతి చూ, వానరము

కిగ్గాడి వై. విశే 1 అంబేద కళా. 8, ఆ 133 చూ, నిష్ప్రయోజనుఁడు, 2 = కీకట. క్రూరుఁడు చూ, వ్యాధుడు 2 (రూ- కిగ్గాడీ- కీగాడి)

కిగ్గాడీ. వై విశే —పై.— (కీగాడి)

కిచిడీ దే వి చూ, రూ- కిచ్చడి.

కిచకిచ దే. వి పక్షులులోనగువాని కూఁత యందగు ధ్వన్యనుకరణము చూ, హాహాహూహూ

కిచకొట్టు దే అ క్రి కూయు, రా కిష్కిం, కాం. 199 చూ, శబ్దించు.

కిచకిచకొట్టు. దే అ క్రి. —పై.—

కిచ్చడి దే. వి. 1 నానావస్తువులు చేర్చి వండిన చిత్రాన్నవిశేషము, కలవంటకము చూ, సాదము. (1), వా 2. కిచిడీ అనియు పిచిక సన్నములు అనియు పిచికసాంబఅనియు పిలువఁబడు ఒకరకము వడ్లు చూ, ధాన్యము.

కిట పా వీణె మృదంగము మొదలగు వాద్యములలో నొకటి. (తిక- ధిమి- కిట- ఝణము) చూ, స్వరము 2.

కిటకిట దే వి 1. వీణె మొదలగువాని బిరడ త్రిప్పుటయందగుధ్వన్యనుకరణము; వైజ. 1, ఆ 118 చూ, హాహాహూహూ, వా. 2 ఇద్దఱు (లేక) పెక్కురు యెడములేకుండఁగ క్రిక్కిఱియుట. "మనుష్యులు కిటకిటలాడుచు కూర్చున్నారు "

కిటి సం. వి ఇ పుం. పంది చూ, సూకరము.

కిటికి దే. వి. రూ- కిటికీ చూ, గవాక్షము.

కిటికీ దే వి. —పై.—

కిటిభము సం. వి అ. పుం. కేశకీటము, పేను చూ, యూకము.

కిటుకు దే. వి 1. కపటము, వి, పు 7, ఆ 94 చూ, వ్యాజము. 1, 2 గుట్టు, కళా. 5, ఆ 38 చూ, మర్మము 1

కిట్టమి దే వి పగ చూ, విరోధము. (రూ- గిట్టమి)

కిట్టము సం. వి అ న. శరీరమునుండి వెలువడు మలసామాన్యము- (ఇవి పండ్రెండు.— క్రొవ్వు, రేతస్సు, నెత్తురు, మెదడు, గులిమి, మూత్రము, విష్ఠ, చీమిడి, తెమడ, కన్నీరు, కంటిపుసి, చెమట) చూ, మలము. 1.

కిట్టవర్జితము సం వి. అ న. శుక్రము- చూ, రేతస్సు 1

కిట్టాలము సం వి. అ. పుం. 1 రాగిగాజు: చూ, భూషణము 2, 2 రాగిపాత్రము: చూ, పాత్రము 6, 3. ఇనుపచిట్టెము చూ, మండూరము

కిట్టికోల. దే వి ఇఱికించుటకుగానొక తట్టు

కొనలఁజేర్చి కట్టి చిన్నకోలలతో నేర్పఱుపఁబడిన సాధనము.

కిట్టిబము సం వి అ.న. ఉప్పునీళ్ళు చూ, నీరు. 1

కిట్టు. దే. అ. క్రి, స క్రి. చేరు, భార. ద్రో. 1, ఆ. 388, భార అర. 1, ఆ 102 చూ, సమీపించు

కిట్టుబడి. వా వి. గిట్టుబడి.

కిణము సం. వి అ పుం. 1. కఠినవస్తుసంస్పర్శముచే హస్తాదులయందుఁ గాచెడి కాయ, 2 గాయపుకాయ, 3 యోన్యర్శమను మూలవ్యాధి. చూ, రోగము. 1.

కిణాలయము సం. వి అ.న వెళ్ళెము, పిల్యమ్ము * చూ, సురవర్తి

కిణి. సం వి ఇ స్త్రీ. ఉత్తరేణి * చూ, శైఖరికము.

కిణితము సం వి అ.న వాయుదేవుని విల్లు చూ, బాణము 1

కిణిహి. సం వి ఈ. స్త్రీ 1. ఉత్తరేను * చూ, శైఖరికము, 2 = గినియ తెల్లగినియ* చూ, శిరీషపత్రి, 3.= గినియ. నల్లగినియ *: చూ, శిరీషపత్రి.

కిణ్వము. సం వి అ న 1 పెళ్లెము,పిల్యము* చూ, సురవర్తి, 2 రూ- కణ్వము కల్లుతీయు పదార్థము,సురాబీజము చూ,సుర 2, 3 తెలికపిండి. చూ, పిణ్యాకము, 4 దోషము చూ, పాపము 1.

కిత దే వి దేవతార్పణమునకై కళ్ళమున నొకదెసఁబోసెడు మూఁడు దోసిళ్ళరాసి

కితకిత వా వి చెక్కిలిగింత

కితవము సం వి అ. పుం. 1 ఉమ్మెత్త * చూ, హాలాపుష్పము, 2 చండాయను గ్రంథ్యము చూ, రాజార్హము.

కితవుఁడు. సం వి అ. పుం 1. జూదమాడువాఁడు చూ, పందెకాఁడు, విణ, 2 మోసగాఁడు చూ, వంచకుఁడు. 1, 2. మదించినవాఁడు: చూ, మత్తుఁడు

కితాబు. వా. వి. బిరుదు, గౌరవచిహ్నము.

కితువు సం వి. ఉ. పుం. నాట్యమందలి పదునాలుగంకములలో నొకటి చూ, నాటకము.1.

కిత్త. దే. వి చేతనాచేతనాగ్ని: చూ, నిప్పు (రూ- కిత్తు)

కిత్తనార దే వి చేఁగనార, మోటుగుడ్డ

కిత్తలి. దే వి నాగరంగజాతీయము *: చూ, శర్కరాంకము.

కిత్తి. వై. వి. అగ్ని, ఆం, భా ప్రి. స్వ. 48 చూ, నిప్పు

కిత్తు దే వి చూ, రూ- కిత్త

కిదుకు దే. అ క్రి 1. బిడ్డలు నిద్రలేచునపుడాలస్యముచే నొకవిధముగా మూలుగు, భాగ. 10, స్కం. పూ 225 చూ, స్వరము. 2, 2 బిడ్డలు తల్లిదండ్రులులోనగు వారినేదేని కావలసి పీడించునపుడొకవిధముగామూలుఁగు; హరిశ్చ 1, భా. 2341 చూ, స్వరము. 2.

కినియు దే. అ. క్రి 1. కోపించు చూ, రోషించు (రూ- కినువడు- కిన్వడు- కింకిరిపడు) 2 చేరు, హంస 2, ఆ. 47 చూ, సమీపించు.

కినుక దే వి కోపము, భార. ద్రో 3, ఆ. 225 చూ, రోషము. (రూ- కిన్క- కినుకము- కినుపు)

కినుకకాఁడు. దే విణ. కోపముగలవాఁడు చూ, రోషణుఁడు

కినుకము దే. వి కోపము చూ, రోషము

కినుపు దే వి. —పై—, కాశీ. 4, ఆ 148.

కినువడు. ద్వ. అ క్రి (కినుపు + పడు) రూ- కిన్వడు కోపపడు, భార విరా. 4, ఆ. 218 చూ, రోషించు

కిన్క. దే. వి. చూ, రూ- కినుక.

కిన్నర. సం వి. ఆ. స్త్రీ. = కిన్నెర. ఒకరకము వీణె చూ, వీణె.

కిన్నరసత్వ. అం. కామశాస్త్రములోని ద్వాదశసత్వలలో నొకటి. చూ, ద్వాదశసత్వలు

కిన్నరాంశము అం షష్ట్యంశములలో నొకటి చూ, షష్ట్యంశములు.

కిన్నరి. సం వి ఈ స్త్రీ 1. = కిన్నెర ఒక రకము వీణె చూ, వీణె, 2 కిన్నర స్త్రీ. చూ, స్త్రీ

కిన్నరుఁడు. సం. వి. అ పుం 1 అశ్వముఖమును నరశరీరముగల దేవయోని విశేషము (చూ, కింపురుషుఁడు). చూ, దేవతావిశేషము

కిన్నరేశుఁడు. సం వి. అ. పుం. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు

కిన్నరేశ్వరుఁడు. సం వి. అ. పుం.—పై.—

కిన్ను. సం. అవ్య 1. అడుగుట చూ, ప్రశ్నము, 2. సందియము చూ, సంశయము, 3 ప్రాఁతది చూ, పురాతనము, 4 పూజ్యము చూ, మహితము, 5 చెప్పరానిది చూ, అవాచ్యము.

కిన్నెర పై. విణ. = కిన్నెర ఒకరకము వీణె, పై 1, ఆ 5 చూ, వీణె.

కిన్వడు. ద్వ. అ. కిరి చూ, రూ- కినువడు, హరి. పూ 9, ఆ 85.

కిఫాయతు హిం వి లాభము

కిమర్థకము. సం అవ్య. ఏమి.

కిమస్తుఘ్నము. అం. కరణములు పదునొకండింటిలో నొకటి చూ, కరణములు.

కిమిల. సం వి. ఆ. స్త్రీ. విశేషసంతానముగల యాఁడుది చూ, స్త్రీ.

కిమీరము సం వి అ పుం. నారింజే * చూ, కర్బురాంకము.

కిము సం. అవ్య. 1. వికల్పాత్మక సంశయము, ఇదేవో అదేవో చూ, సంశయము, 2 చక్కగా నెలియుంట, సంభావన, గౌరవము: చూ, సన్మానము, 3 విమర్శ: చూ, విచారణ, 4. మనోవ్యాపారము చూ, సంకల్పము; 5 నిద్దుర చూ, స్వప్నము 2.

కిముడు దే విణ. అల్పము, అం. భా తృ. వి. 16 చూ, స్వల్పము.

కిముత సం. అవ్య 1. నిర్భరము, పెల్లు, అతిశయము: చూ, హెచ్చు 2, 2. అదోయిదో యను సంశయము. చూ, సంశయము, 3 అడుగుట చూ, ప్రశ్నము

కిమ్మతు. వా వి. వెల. రూ-కిమ్మత్తు

కిమ్మీరము. సం వి. అ పుం 1. రూ- కిర్మీరము చిత్రవర్ణము చూ, వర్ణము. 6, 2. నారదబ్బ * చూ, కర్బురాంకము, విణ. 3. చిత్రవర్ణముగలది చూ, వర్ణము. 6.

కిమ్మీరుఁడు. సం వి. అ పుం కిమ్మీరుఁడను రక్కసుఁడు. చూ, రాక్షసుఁడు. 1.

కియజేతిక సం. వి. ఆ స్త్రీ. 1. ఉత్సాహము చూ, సంతోషము; 2. ప్రయత్నము చూ, యత్నము

కియదేషిక. సం. వి ఆ. స్త్రీ. ప్రౌఢిమ చూ, సామర్థ్యము 1.

కియూహము సం. వి. అ పుం ఎఱ్ఱనిగుఱ్ఱము చూ, హయము.

కియ్య. దే వి. (క్రింద + య) ఒకయక్షరము క్రిందియకారము రూ- కియ్యము- కియ్యవడి

కియ్యము. దే వి. —పై.—

కియ్యవడి దే. వి —పై.—

కిరంజి. సం. వి. ఇ పుం. 1 కరతలము చూ, హస్తము, 2. నీలమణి దోషము చూ, రత్నము. 1

కిరకుఁడు సం. వి. అ పుం. లేఖకుఁడు, రూ- కిరికుఁడు చూ, వ్రాఁతకాఁడు.

కిరణపృథక్కరణము షా. పట్టకముగుండ వస్తువులను చూచునప్పుడు వస్తువులుపైకి లేచినటు

లనో క్రిందికిదిగినటులనో కనఁబడుటయేగాక దానిచుట్టును వింతవింతరంగులు కానవచ్చును. అవి ఊదా, నీలిమందువర్ణము, నలుపు, ఆకుపచ్చ, పసుపు, నారింజపండువర్ణము, ఎఱుపు రేఁడురంగులుగ లిగియుండును. ఈసప్తవర్ణములన్ని, సూర్యుని తేజమందు మిళితమై తెల్లగా నుండును. ఈ తెల్లని కిరణములు పట్టకము మీఁద పడినప్పుడు దానియందలి వివిధవర్ణకిరణములు, వేఱువేఱుగా వంగుటచేత అవితిరిగి మిళితమగుటకు వీలులేక, వివిధవర్ణములుగా గోడమీఁదఁబడుచున్నవి. ఇట్లు తెలుపురంగు మొదలైన మిశ్రవర్ణములను వివిధవర్ణములుగా విభజించుటకు పృథక్కరణమని పేరు

కిరణమాలి. సం. వి న్. పుం. వెలుఁగుఱేఁడు చూ, సూర్యుఁడు.

కిరణము. సం. వి. అ పుం. 1. వెలుఁగు చూ, మయూఖము. 1, అం 2. ఆగమములు ఇరువదియెనిమిదింటిలో నొకటి చూ, ఆగమములు. (చూ, ఉపవిద్యలు)

కిరణావళి అం పంచమపాదనజాంతర భాషలు మూఁడింటిలో నొకటి చూ, పంచమపాదవజాంతరభాషలు (చూ, భాష 1)

కిరము. సం. వి అ. పుం రూ- కిరి వరాహము చూ, సూకరము

కిరాటుఁడు సం. వి. అ పుం కోమటి చూ వైశ్యుఁడు.

కిరాత సం. వి. ఆ. స్త్రీ. మందాకిని చూ,నది.

కిరాతకము. సం. వి. అ. పుం. నేలవేము * చూ, భూనింబము.

కిరాతతిక్తము. సం. వి. అ. పుం —పై—

కిరాతార్జునీయము. పా. ఈగ్రంథకర్త భారవి.

కిరాతాసి. సం. వి. న్. పుం. గరుత్మంతుఁడు: చూ, వారివాహనుఁడు.

కిరాతి. సం వి. ఈ. స్త్రీ. 1 కిరాతస్త్రీ చూ, స్త్రీ, 2 గౌరి చూ, పార్వతి 1, 3. గంగ: చూ, నది, 4. కుంటెనకత్తె చూ, శంభళి.

కిరాతుఁడు. సం. వి అ పుం నెమిలి పింఛము ధరించి అడవియందు తిరిగెడుబోయ చూ, వ్యాధుఁడు 1

కిరాణా. వా వి చిల్లరదినుసులు. రూ-కిరానా.

కిరాయి. వా. వి బాడుగ, కూలి

కిరి సం వి ఇ పుం వరాహము చూ, సూకరము.

కిరికము. సం. వి అ పుం. కపటజూదము చూ, వ్యవహారము 4, 2 దేవతలయొక్క డెందము చూ, హృదయము 2, 3 దేవాలయము చూ, వేలుపుటెంకి

కిరిశుఁడు సం. వి. అ పుం చూ, రూ- కిరశుఁడు

కిరిటి. సం వి. న్ న 1 హింతాలఫలము చూ, హింతాలము, ఇ పుం 2 కోడి చూ, పుంజు (రూ- కిరీటి)

కిరీటధారణసమయము వా గ్రహసమయములు ఇరువదియేడింటిలో నొకటి, సుఖము, గజారోహణము మొదలగునవి గలుగును చూ, గ్రహసమయములు

కిరీటము సం వి అ పుం, న ఒకవిధమైన రాజుల తలపాగ, సార్వభౌముని బొమిడికము. చూ, సీసకము 1

కిరీటి. సం వి న్. పుం 1 = క్రీడి అర్జునుఁడు చూ, విజయుఁడు 1, 2 కోడి చూ, పుంజు. (రూ- కిరిటి)

కిరీటిక. సం వి ఆ స్త్రీ. జీవకమను పేరుగల గ్రంథ్యము చూ, రాజార్హము.

కిరీటిపచ్చ. వై. వి.= గారుడ 1 మరకతము, వసు. 4, ఆ. 78, విజ 8, ఆ. 26 చూ, రత్నము 1, 2. నీలము: చూ. రత్నము. 1

కిరుడెస. వై. వి. =గృధ్రసి. రొండిలోని వాత రోగము; ఆం, భా. ద్వి మ. 126 చూ, రోగము. 1

కిరుసు. దే వి. ఇరుప్రక్కల వాదరగలిగి వాటమైన కత్తి, క శా. 7, ఆ 12. చూ, కృష్టి 2.

కిర్మి. సం వి. ఈ. స్త్రీ 1. పలాలము, గింజలేని వరిపోచేలోనగునది, మోడు చూ, తృణము 1, 2 ఇల్లు చూ, సదనము. 1, 3. స్వర్ణపుత్త్రలిక చూ, పుత్త్రలిక, 4 లోహ పుత్త్రలిక చూ, పుత్త్రలిక.

కిర్మీరజిత్తు. సం వి త్ పుం భీమసేనుఁడు చూ వృకోదరుఁడు.

కిర్మీరత్వక్కు సం వి చ్ స్త్రీ. నాగరంగము*: చూ శర్కరాంకము

కిర్మీరభిత్తు సం వి ద్. పుం చూ, కిర్మీరజిత్తు.

కిర్మీరము సం. వి. అ పుం 1 నాగరంగ * చూ, శర్కరాంకము, 2. కర్బూరవర్ణము: చూ, వర్ణము 6

కిర్మీరసూదనుఁడు. సం వి అ పుం చూ, కిర్మీరజిత్తు

కిర్మీరుఁడు సం వి. అ. పుం చూ, రూ-కిమ్మీరుఁడు

కిర్లి దే వి. మల్లశాస్త్రములోని విన్నాణములు ముప్పదిరెండింటిలో నొకటి, ఆం, భా ద్వి. ఉ 209 చూ, విన్నాణములు. (రూ- కిర్లము - కిల్లి- కెర్లి- కెల్లి) (పురుషోత్తమకవీయము)

కిఱకిఱ దే. వి. 1 రథనేమి ధ్వని చూ, హూహూ

కిఱుఁజెప్పు. దే వి రూ- కిఱ్ఱుఁజెప్పు, నై. 8, ఆ. 126 చూ, పాదుక.

కిఱుకు, దే వి 1. మోసము చూ, వంచన (రూ- కిఱక్కు- కిఱిక్కు), 2. తిప్పు, జై. 6, ఆ 284 చూ, విహారము.1, విణ 3 తక్కువైనది: చూ, హీనము. 1.

కిఱుకుపాఱుచు. దే , క్రి తిరుగు; భాగ. 10 స్కం పూ. 756 చూ, సంచరించు.

కిఱుచు. దే విణ తక్కువైనది చూ, హీనము 1. "కిఱుచునేల"

కిఱ్ఱు దే వి ధ్వన్యను కరణవిశేషము చూ, హూహూ.

కిఱ్ఱుఁజెప్పు. దే వి: చూ, రూ- కిఱుఁజెప్పు. (ఇట్లు కిఱ్ఱుమెట్టు)

కిఱ్ఱుగానుగు దే. వి. ఒకానొక బాలక్రీడ: చూ, బాలక్రీడ

కిల సం అవ్య 1 వార్త, లోకవాడుక చూ, సమాచారము. 2, 2 సంభవించుననుట: చూ, సంభావ్యము, 3 ఉచితముకానిది చూ, అనుచితము, 4 కారణము చూ, హేతువు, 5 కల్ల చూ, వితథము, 6 అక్రమము. చూ, ఆగ్రహము. 3, 7 తలఁపు చూ, స్మృతి. 1, 8. ఊరడించుట: చూ, సమాశ్వాసము

కిలకించితము సం వి అ స, స్త్రీ రూ- కిలికించితము 1 రోషాశ్రుహర్ష భీత్యాదుల సంకరరూపమగు స్త్రీయొక్క శృంగారచేష్టా విశేషము చూ, హావము, అం 2 శృంగార చేష్టలు పదునెనిమిదింటిలో నొకటి చూ, శృంగారచేష్టలు

కిలకిల సం వి అ స్త్రీ 1. హర్షధ్వని చూ, స్వరము 2 దే వి (1) నవ్వుటయందగు ధ్వన్యనుకరణము, వసు. 6, ఆ. 74, య 5, ఆ. 81 చూ, హూహూ

కిలకిలఁబలుకు దే. అ క్రి చూ, కిలకిలలాడు

కిలకిలలాడు. దే. అ. క్రి. (కిలకిలలు + ఆడు) కిలకిలధ్వనిచేయు, నీలా 2, ఆ. 81 చూ, శబ్దించు.

కిలకొట్టు. దే. అ. క్రి మ్రోగు, చెలఁగు చూ, శబ్దించు.

కిలాటము సం వి అ. పుం. 1.పాలవిఱుగుడు. చూ, పాలు. 1, 2. జున్ను. చూ, పాలు.1, (పాలు కాచేగా మిగిలినగడ్డయని హారావళి)

కిలాటి. సం. వి ఈ స్త్రీ. 1. -పై -, న్.పుం 2 వెదురు. చూ, వేణువు.

కిలాతము. దే వి. గుఱ్ఱము, యు 2, అ. 39. చూ, హయము.

కిలారము. దే. వి ఘోషము, పసులమంద. రూ- కీలారము చూ, ధేనువు.

కిలారి. దే. వి (కిలారము + ఇ) రూ- కీలారి. ఆవులఁగాపరి, గొల్లవాఁడు చూ, మహాశూద్రుఁడు

కిలారించు దే అ. క్రి. కిలకిలమని మ్రోఁగు చూ, శబ్దించు.

కిలారుచు దే. అ. క్రి. 1 —పై—, 2. బొబ్బరించు. చూ, శబ్దించు (రూ- కిలార్చు)

కిలార్చు. దే. అ క్రి —పై.—

కిలార్థకములు. పా కద- కదా- కాదా- కా

కిలాసఘ్నము సం వి అ పుం.ఒకరకముచెట్టు చూ, వృక్షము.

కిలాసము సం వి అ న. 1 దేహమునందు గలిగెడి యొకదినుసుపొడ చూ, సిధ్మము, 2 సెబ్బెముగలది చూ, సిధ్మము.

కిలాసి. సం.విణ (న్. ఈ న్) సెబ్బెముగలవాఁడు చూ, సిధ్మలుఁడు

కిలింజకము సం వి అ పుం కటము చూ, చాఁప

కిలింజము సం వి అ పుం, న చూ, నూత్న దారువు *.

కిలికించితము. సం. వి అ న చూ, రూ- కిలకించితము (రూ- కీలికించితము)

కిలిమము. సం. వి. అ. న. దేవదారువు* చూ, నూత్నదారువు.

కిల్కము. సం వి అ. న. దోసము: చూ, పాపము. 1.

కిల్కి. సం వి ఇ పుం గుఱ్ఱము:చూ హయము.

కిల్బిషము సం. వి అ న. 1. దోసము చూ, పాపము. 1; 2. తప్పు: చూ, నేరము, 3. తెవులు: చూ, రోగము.1, 4.నల్లత్రాఁచు విషము చూ, విసము. 1

కిల్లాకు. ద్వ. వి (కిల్ల + ఆకు) చీటి, కువల 2, అ. 24, కళా. 7, అ. 24 చూ, పురోణి. (రూ- ఉల్లాకు- కిల్లాకుచీటి - కిళాకుచీటి- కిళ్లాకుచీటి) (పురుషోత్తమకవీయము)

కిల్లాకుచీటి. ద్వ వి- —పై.—

కిల్లాడి వా. వి మాయ, దగా.

కిల్వి సం వి. న్. పుం. గుఱ్ఱము చూ,హయము.

కివకివ దే వి ధ్వన్యనుకరణవిశేషము చూ, హూహూహూ

కివ్వు. దే. అ క్రి తునుఁగు చూ, మడియు.

కిశలము. సం వి అ. పుం, న. చిగురు చూ, విద్రుమము

కిశలయము సం వి అ. పుం, న —పై—

కిశోరము సం వి. అ పుం. గుఱ్ఱపుపిల్ల చూ, హయము, 2 తైలపర్ణి, చిల్లపడ్డి * చూ, సల్లకి, 3 లూత చూ, సాలెపురుగు, 4 చాగ * చూ, ప్రివ, విణ. 5 విడువఁబడినది చూ, సముజ్ఝితము

కిశోరుఁడు. సం వి. అ. పుం 1 వేఁడివేలుపు చూ, సూర్యుఁడు, విణ 2. యౌవనావస్థకలవాఁడు చూ, శిశువు

కిష్కుచతుశ్శతము. సం వి. అ న నూఱుబారల దూరము చూ, నల్వము.

కిష్కింధ. అం కాండలు అఱింటిలో నొకటి. చూ, కాండలు

కిష్కింధము. సం. వి. అ. పుం. ఓఢ్రదేశము నందలి యొకానొకకొండ: చూ, పర్వతము.

కిష్కింధాధిపుఁడు. సం. వి. అ పుం. వాలి తమ్ముఁడు, సుగ్రీవుఁడు చూ, వానరము

కిష్కింధి సం వి. ఈ స్త్రీ కిష్కింధ పర్వతమునందలి గుహ: చూ, రంధ్రము. 1.

కిష్కింధ్య. సం. వి. ఆ స్త్రీ. —పై.—

కిష్కింధ్యము సం. వి అం. పుం: చూ, రూ- కిష్కింధము

కిష్కువు సం. వి. ఉ. స్త్రీ 1. జేన చూ, వితస్తి, 2. ప్రకోష్ఠము చూ, ముంజేయి, 3. రెండుజేనలకొలఁది హస్తము చూ, మూర.1, పుం 4 నిందితుఁడు చూ, వ్యాధుడు 2.

కిస. దే వి నెమలికూఁత చూ, స్వరము. 2 (రూ- కేక- కేకిస- కేస) (ప్రయ- కి)

కిసమస. దే. వి. వ్యథ, విజ 3, ఆ. 37 చూ, దుఃఖము

కిసము సం. వి అ న చిగురు చూ, కిసలము

కిసరు. దే వి. 1. కోపవికారము, ఆము 4, ఆ 175 చూ, కికింకిరి 1, 2 అంటుసోఁకుట వలన పసిబిడ్డలకు తలిగెడిదోషము

కిసలము. సం వి అ న. చూ, కిసము (రూ- కిసాలయము- కిసాలము-కిసలయము-కిసము)

కిసలయము సం వి అ. న. —పై —

కిసాలము. సం వి. అ. న —పై —

కిసాలయము, సం. వి. అ. పుం, న —పై.—

కిసాలున దే. వి ధ్వన్యను కరణము చూ, హుహూహుహూ

కిసిమిసిపండు. నా వి లఘుద్రాక్షాఫలము.

కిసుక. వై. వి =కృషి చూ, వ్యవసాయము.

కిసుమీను. దే. వి· చూ, లఘుద్రాక్షు *.

కిస్తీ హిం వి 1. వంతుచొప్పున చెల్లించు ద్రవ్యము, వాయిదా, వా వి 2. లంకణము. "వాఁడుజ్వరముచేకిస్తీలు చెల్లించుచుండెను"

కిస్తీబంది. హిం వి. వాయిదాల యేర్పాటు.

క్రిస్మసుపండుగ వా. వి. క్రీస్తుజన్మదినోత్సవము

కిళ్ళీ. వా. వి. పరిమళద్రవ్యములతోఁ గూడిన తాంబూలము. (రూ-కిళ్ళీ) (చూ, కారాకిళ్ళీ)

కీ.

కీఁక. వై వి. 1 =ఘీంకారః రూ-గీఁక. ఏనుఁగు కూఁత, బృంహితము చూ, స్వరము 2, 2 నెమలి కూఁత చూ, స్వరము 2.(ఆంధ్రపదాకరము)

కీఁచేట్లాడు. దే. అ. క్రి. (కీఁచు + ఆటలు + ఆడు) కలహించు చూ, వాటులాడు.

కీఁచు దే వి. 1. ధ్వన్యనుకరణవిశేషము, భో 5, ఆ 94 చూ, హుహూహుహూ, 2 అశ్రావ్య ధ్వని చూ, స్వరము. 2.

కీఁచుతలగడ దే వి. అదిమినపుడు కీఁచుకీఁచను నట్లు లోపల విల్లుపెట్టి కుట్టినతలగడ చూ, లోడు

కీఁచుబిళ్ళ. దే వి —పై.—

కీఁచుబుఱ్ఱ దే వి —పై.—

కీఁచుతాయి. దే. వి. ముసురు కుమ్మరపురుగు: చూ, యమకీటకము (చూ, పురుగు)

కీకటము. సం వి. అ పుం. 1 గుఱ్ఱము: చూ, హయము, 2 మగధదేశము చూ, దేశము, స్త్రీ 3. కల్లు చూ, సుర 2, విశే. 4 పిసినివాఁడు (శ.ర) చూ, లోభి, 5 పేదవాఁడు (శ ర) చూ, బీదవాఁడు, రూ- కీకటుఁడు)

కీకటుఁడు సం వి. అ. పుం. —4. 5 పై.—

కీకశాశ్వము. సం. వి అ. పుం పక్కి చూ, పక్షి. (రూ- కీకసాస్యము)

కీకసము సం. వి అ. న 1. ఎముక చూ, శల్యము. 1, పుం 2 నులిపురుగు · చూ, పురుగు

కీకసాత్మజుఁడు, సం వి. అ పుం నైరృతి చూ, మూలశేఁడు

కీకసాస్యము సం వి. అ. పుం: చూ, రూ-కీకశాస్యము.

కీకి. సం. వి. ఇ. పుం చూ, పాలపిట్ట.

కీకిదివి సం వి ఇ పుం రూ- కికిదివి, కికీదివి. —వై—

కీగాడి వై వి. = కీకట రూ- కిగ్గాడి- కిగ్గాడీ తుందురిఁడు చూ, వ్యాధుఁడు 2.

కీచకజిత్తు సం వి త్. పుం. భీమసేనుఁడు• చూ, వృకోదరుఁడు.

కీచకభిత్తు సం వి ద్ పుం. —వై—

కీచకము. సం. వి అ పుం 1 గాలితాఁకున మ్రోగెడు వెదురు చూ, వేణువు, 2. ఒకానొకచెట్టు చూ, వృక్షము.

కీచకారాతి సం. వి ఇ పుం చూ, కీచకజిత్తు.

కీచకుఁడు సం వి. అ పుం 1 కీచకుఁడను రక్కసుఁడు చూ, రాక్షసుఁడు 1, 2 అధముఁడు చూ, హీనుఁడు, 3. నలుఁడు చూ, బాహుకుఁడు

కీచనిసూదనుఁడు సం వి అ పుం చూ, కీచక జిత్తు

కీటకము. సం వి అ• పుం 1 కీటము• చూ, పురుగు, (కీటకములు వాని ఱెక్కల భేదములను బట్టి ఉద్భిజ్జములవలెనే కొన్ని యనులోమములుగ విభాగింపఁబడుచున్నవి. 1 కోశియాప్టరములు -- కోశములవలె సమర్పఁబడి యుండు ఱెక్కలుగలవి ఉ - బరిణె పురుగులు బొద్దింకలు, 2 హైమెనాప్టరములు — పొరలవంటి ఱెక్కలు గలవి ఉ.- తేనెటీఁగలు, చీమలు, తుమ్మెదలు, 3 లెపిడాప్టరములు -పొలుసు ఱెక్కలుగలవి - ఉ సీతాకోకచిలుకలు, దీపపు పురుగులు, 4 డిప్టరములు -రెండు ఱెక్కలుగలవి ఉ -ఈఁగలు, 5 హెమిప్టరములు -సగము ఱెక్కలుగలవి ఉ.-నల్లులు, 6 ఆర్థాప్టరములు -నిడివి ఱెక్కలు గలవి ఉ - మిడుతలు; 7 న్యూరాప్టరములు --నాడులుగల ఱెక్కలు గలవి. ఉ.- తూనీఁగలు.), 2.ధరణిః చూ, భూమి.1, విణ. 3 కఠినము చూ, బెడిదము; 4, నిష్ఠురమైనది

కీటకుఁడు. సం విణ. నిష్ఠురుఁడు: చూ, వ్యాధుఁడు. 2

కీటఘ్నము సం వి. అ. పుం గంధకము, అంగడి మందినుసు• చూ, సౌగంధికము. 4.

కీటజ సం. వి ఆ. స్త్రీ. లత్తుక చూ, లక్క.

కీటపాది. సం వి ఈ. స్త్రీ. హంసపాదిక * చూ, హంసపాది.

కీటపాదిక. సం వి. ఆ. స్త్రీ. —వై—

కీటమణి. సం. వి. ఇ. పుం. మిడుఁగుఱుఁబురువు చూ, పట్టుపురుగు. (చూ, పురుగు)

కీటమాత. సం వి ఆ. స్త్రీ. హంసపాదిక *• చూ, హంసపాది.

కీటమారి సం వి. ఈ. స్త్రీ —వై.—

కీటమాలిక. సం వి. ఆ స్త్రీ —వై—

కీటరాజము. సం. వి అ పుం కుమ్మరి పురుగు• చూ, యమకీటకము. (చూ, పురుగు)

కీటు దే వి 1 ఉపేక్ష చూ, నుందెమేలము.1, 2 గోడపెట్టునపుడొక తడవ యుంచెడు మట్టిపాడవు, మట్టిముద్దల పాడవు (రమారమి 3 అడుగుల ఎత్తు) గోడలోని భాగము చూ, పలుఁగుగోడ

కీడు వై వి 1. కసటు, దోసము, మార్క 3, ఆ 315, భార ఆశ్ర 1, ఆ 153 చూ, పాపము. 1, 2. అపకారము చూ, హాని 2, 3 అపరాధము, లక్ష్మీ 4, ఆ 118 చూ, నేరము, 4 ఆపద చూ, విపత్తు, 5. అశుభము, చేవుగుఱుతు, భార స్త్రీ 2, ఆ 58 చూ, లక్షణము 1, విణ 6 అధమము, భార. అశ్వ. 4, ఆ 218 చూ, హీనము. 1, 7 చేవుగుఱుతు గలది, అశుభకరము. "కీడే కురువంశమున కితనిరాక " భార, ఉద్యో. 3, ఆ 171 చూ, లక్షణము. 1.

8 = ఖేట చెడ్డది, భార. ఉద్యో 3, ఆ 285 చూ, దుష్టము

కీడుపడు. వై. అ క్రి రూ-కీడ్పడు. తక్కువ పడు చూ, లోపించు.

కీడుపాటు. వై వి 1. తక్కువపాటు, భార విరా. 1, ఆ. 103 చూ, లోపము 2, 2. చెవుగులుతు, అశుభము: చూ, లక్షణము 1. (రూ కీడ్పాటు.)

కీడెంచిమేలెంచుట. శా. దోషము గ్రహించి మేలు తెలిసికొనుట. ఉదా -ఎంచునుగీడెంచి మేలెంచుట మందిదిగాన నిటుల నీకు వినిపించితి (ధర్మజరాజసూయము.)

కీదేరము సం వి అ. పుం. చిత్తికూర * చూ, భండీరము.

కీడ్పడు వై అ క్రి చూ, రూ-కీడుపడు.

కీడ్పాటు వై వి చూ, రూ-కీడుపాటు

కీత దే వి 1 తక్కువ చూ, లోపము. "కీత నేల" మొ, 2 లోకువ చూ, వెలితి 2, వా. 3 హుళక్కి, "సీకుకీత-నీపనికీత" చూ, శూన్యము 1

కీతు దే వి. కొబ్బరియాకులచాప చూ, చాప

కీదృక్షుఁడు సం విశే. ఏలాటివాఁడు రూ-కీదృశుఁడు, (తె ప) — ఎటువంటివాఁడు

కీదృశము సం విశే చూ ఏలాటి

కీదృశుఁడు సం విశే చూ, రూ-కీదృక్షుఁడు

కీనము. సం అవ్య 1 గొప్పతనము చూ, యోగ్యత, 2. ఆశ్చర్యము. చూ, వింత 1, 3 పాలించేడము· చూ, రక్షణము, 4 సంతసము చూ, సంతోషము, 5 జలము చూ, నీరు. 1

కీనాశము. సం. వి అ పుం ఏకాంతము చూ, రహస్యము

కీనాశుఁడు. సం. వి. అ. పుం 1. జముఁడు. చూ. యముఁడు, 2. రక్కసుఁడు చూ, రాక్షసుఁడు 1, విశే. 3 ఒంటినున్నచోఁ జెంపెడువాఁడు, 4 దున్నెడువాఁడు: చూ, వ్యవసాయి, 5 పిసినివాఁడు. చూ, లోభి. 1; 6 పేదవాఁడు: చూ, బీదవాఁడు; 7. కటికివాఁడు, పశ్విఘ్నుఁడు· చూ, వ్యాధుఁడు. 2.

కీనీరునేల. దే. వి నీరుముంపు నేల . చూ, భూమి. 1.

కీయాహామము. సం. వి. అ పుం. గేదెదూడ చూ, మహిషి

కీరకము. సం. వి అ. పుం. 1 ఒకానొకచెట్టు. చూ, వృక్షము, 2 పాపపణము· చూ, లాభము 1

కీరకుఁడు సం వి అ పుం. క్షపణకుఁడు, బౌద్ధమతస్థుఁడు: చూ, బుద్ధుఁడు. 1.

కీరము సం. వి. అ. పుం 1. అంబాలము * చూ, మామిడి, 2. చిలుక: చూ, శుకము; 3. పల్లె చూ, దేశము; న. 4. నంజోఁడు చూ, మాంసము, 5. కాశ్మీరదేశము: చూ, దేశము.

కీరవర్ణకము. సం. వి అ. న స్థౌణేయమను పేరుగల సుగంధద్రవ్యము చూ, రాజార్హ్మము

కీరితి వై వి = కీర్తి, హంస 1, ఆ. 15 చూ, యశస్సు

కీరిష్టపు. సం వి అ పుం. అక్షోటము *. చూ, పీతపుష్పము.

కీరేష్టము. సం. వి. అ. పుం 1 ఆమ్రము * చూ, మామిడి; 2 అఖోటము *· చూ, పోఁక, 3. జలమధూకము * చూ, మధూకము

కీర్ణకోశము. సం. వి. అ. పుం భగవిశేషము చూ, భగము 12.

కీర్ణము. సం విశే 1. కప్పఁబడినది చూ, ప్రచ్ఛన్నము, 2. చిమ్మఁబడినది చూ, విపులము; 3 నొప్పింపఁబడినది చూ, వేధితము, 4 విడువఁబడినది చూ, సముజ్ఝితము.

కీర్తన సం వి. ఆ స్త్రీ 1 కీర్తి. చూ, యశస్సు వా వి 2. రాగము చూ, స్వరము 2

కీర్తనము. సం వి అ. న 1. పొగడిక చూ, స్తోత్రము, అం. 2. భక్తిలక్షణములు తొమ్మిదింటిలో నొకటి చూ, భక్తిలక్షణములు

కీర్తనీయము. సం. విణ. పొగడఁదగినది: చూ, స్తుత్యము.

కీర్త్యగౌడబ్రాహ్మణులు పా గౌడులలో నొకతెగవారు యజుర్వేదులు హిరణ్యకేశీయసూత్రము కలవారు. చూ, బ్రాహ్మణులు

కీర్తి. సం వి ఇ స్త్రీ. 1 = కీరితి చూ, యశస్సు, 2 విరివి చూ, విస్తారము 1, 3 తేట చూ, స్పష్టము, 4 అడుసు చూ, బురద, 5. తావు చూ, స్థానము. 1, 6 అనుగ్రహము చూ, సాకతము 2, అం 7. ఐశ్వర్యములు ఏడింటిలో నొకటి, చూ, ఐశ్వర్యములు.

కీర్తించు. సం స క్రి పొగడు, భార ఆది 3, ఆ. 20 చూ, స్తుతించు

కీర్తితము సం విణ పొగడఁదగినది చూ, స్తుత్యము

కీర్తితాళము, అం. జన్యతాళములు నూటయొకటింటిలో నొకటి చూ, జన్యతాళములు

కీర్తిప్రతాపసుభగత్వము అం. నాయకస్వరూపములు అయిదింటిలో నొకటి చూ, నాయకస్వరూపము

కీర్తిబంధము. అం కామశాస్త్రమునందలి ఉద్ధితకరణ బంధములలో నొకటి చూ ఉద్ధితకరణబంధములు (చూ, బంధములు)

కీర్తిభాజుఁడు సం విణ జ్. కుంభసంభవుఁడు చూ, ద్రోణుఁడు

కీర్తిమంతుఁడు సం. వి త్. పుం. వసుదేవుని పెద్దకొడుకు చూ, పుత్రుఁడు 1.

కీర్తిశేషుఁడు. సం వి అ. పుం. కీర్తిని భూమియందు వదలి శరీరమును చాలించినవాఁడు. "రాముఁడు కీర్తిశేషుఁడయ్యె."

కీర్మి. సం వి. ఇ. స్త్రీ. 1. పలాశము *. చూ, మోదుగు, 2. కొమ్మ చూ, శాఖ, 3 చిన్న సూరకత్తి చూ, రిష్టి. 2.

కీర్షంతబ్రాహ్మణులు పా. మహారాష్ట్రులలో నొకతెగవారు. ఋగ్వేదులు. ఐతరేయబ్రాహ్మణమునకుఁ జేరినవారు ఆశ్వలాయన సూత్రమువారు. వీరు గోమాంచల నది సమీపమున పంచక్రోశదేశమందు నివసించియున్న పన్నిద్దరు బ్రాహ్మణుల సంతతివారనియు సహ్యాద్రికాండమునఁ జెప్పియున్నది చూ, బ్రాహ్మణులు

కీల. సం వి ఆ స్త్రీ మోఁచేతిదెబ్బ.

కీలక సం. వి అ పుం ప్రభవాది యఱువది వత్సరములలో నొకటి చూ, సంవత్సరములు. (రూ- కీలకము)

కీలకము సం. వి. అ పుం 1 —పై.—; 2 శివకము, పసులఁగట్టెడు గూటము. చూ, స్తంభము, 3. అగ్ని చూ, నిప్పు, అం 4 సంయుతహస్తములు ముప్పదిరెండింటిలో నొకటి చూ, సంయుతహస్తములు, దే వి. (1) జీవస్థానము చూ, మర్మము 1 (రూ- కీలు- కిటుకు)

కీలము. సం. వి. అ న 1 జలము చూ, నీరు.1, పుం. 2 మంట చూ, నిప్పు, 3. మొరడు, స్థాణువు చూ, వృక్షము, 4 గసిక, శంకువు. చూ, మేకు, 5 చిల్లకోల, తోమరము. చూ, సర్వల, 6 కూర్పరము: చూ, మోఁచేయి, 7.= కిల్ల. లేశము చూ, స్వల్పము (ఇది కడపటియర్థముతక్క తక్కినయర్థములయందు ఆకారాంత స్త్రీలింగము అగును.) పా.8. స్త్రీ కేసరము. (స్టైల్)

కీలరి. వై. విణ. (కీలు + అరి) కీలెఱిఁగినవాఁడు చూ, మర్మజ్ఞుఁడు

కీలసంస్పర్శము. సం. వి. అ పుం ఒకానొక చెట్టు. చూ, వృక్షము.

కీలాగ్రము పా (స్త్రీగాత్ర) (కీలాగ్ర) మెప్పుడును చిగురుగానుండి పుప్పొడిని పట్టుకొని యుండును. ఒకప్పుడు గాలివలన వచ్చిన పుప్పొడి రేణువులనాపుటకై కీలాగ్రమందు నీఁకలవలె నుండును ఉ — వరి. బొప్పాయి మొ)

కీలాధి. సం వి. ఇ పుం కడలి చూ, సముద్రము.

కీలారము. దే వి చూ, రూ- కిలారము, భో. 6, ఆ. 313.

కీలారి. దే వి చూ, రూ- కిలారి, భార. వి రా. 1, ఆ 100

కీలాలము సం. వి అ. న. 1. నెత్తురు చూ, రక్తము. 1, 2. జలము చూ, నీరు 1, 3. పాము పడిగెభాగము చూ, సర్పము, 4 కెంపు చూ రత్నము. 1, 5. తేనె చూ, మధువు 5

కీలాలపుఁడు సం. వి అ పుం రక్కసుఁడు. చూ, రాక్షసుఁడు. 1

కీలి సం వి. న్ పుం. అగ్ని చూ, నిప్పు.

కీలించు. సం. స. క్రి తగుల్చు చూ, పెట్టు 5

కీలితము. సం విణ. కట్టఁబడినది చూ, సితము

కీలితుఁడు. సం విణ. చౌర్యాద్యపరాధమున బొండకొయ్య మొదలగుదానిచేతఁ గట్టువడిన వాఁడు చూ, సంయతుఁడు

కీలు. వై. వి 1 కపటము. చూ, వ్యాజము. 1, 2 కీలకము, వై. 8, ఆ 139 చూ, మర్మము. 1, 3. ఉపాయము, భో 6, ఆ 103 చూ, వెరవు, 4. = కీల ఎముకకీలు, సులభముగ యిటునటు వంగుట తిరుగుటలోనగు వాని కనుకూలముగా నేర్పఱచినమఱ (లేక) మొత్రము, సంధి. (జాయంటు), విజ. 1, ఆ. 106 చూ, మాటు, (ఇందుకు సంబంధించిన శాస్త్రపరిభాషాపదములు — సంస్కృతమున.- సంధి, అక్షకాంసఫలకసంధి, గుల్ఫసంధి, ప్రితరసంధి, చూడావలయదంతచూడసంధి, ఉదూఖలసంధి, ఉఖలా ముసలకసంధి, కర కూర్చాన్తరీయసంధి, కరతలసంధి, ఖల్లకోరసంధి, పరశుకాపృష్ఠకశేరుకసంధి శిరోగ్రీవ సంధి, కూర్పరసంధి, సందంశకోరసంధి, దశనోదూఖలసంధి, శ్రోణిసంధి, పాదతలసంధి, పశ్చిమకపాలచూడావలయసంధి, పశ్చిమకపాల దంతచూడాసంధి, కరాంగుళీసంధి, ప్రకోష్ఠాన్తరీయసంధి, పరస్పరకోరసంధి, గ్రీవాస్తసీవనీసంధి, అంససంధి, అక్షకోరస్సంధి, పాద కూర్చాన్తరీయసంధి, హనుముండసంధి జంఘానుజంఘాస్థిసంధి, చక్రకోరసంధి. ఇత్యాది. మఱియు తెనుఁగున. — బంతిగిన్నెకీలు, బొంగరపుకీలు, మడతబందుకీలు, జారెడుకీలు. మొ), 5 మానులోనగువాని పైపూసెడి యొకానొక ద్రవద్రవ్యము. "తాటిపట్టెలకు కీలుపూసినారా?" హల్లుపరమగుచో దీనియుత్వము నకు వికల్పముగా లోపమువచ్చును కీల్పొమర్త మొ.)

కీలుఁడు సం. వి అ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు

కీలుకత్తి వై. వి మడతకత్తి చూ, రిష్టి. 2.

కీలుకాఁడు వై వి. తారి, దారి, భార ద్రో. 3, ఆ 62 చూ, సూత్రధారుఁడు.

కీలుకొను ద్వ అ క్రి 1 తగులు, వై 3, ఆ 42 చూ, లంకించు 1, 2 నాటు, భార. కర్ణ 1, ఆ. 27 చూ, మొలవేయు (ప్రే. కీలుకొలుపు.)

కీలుగంటు ద్వ వి. జాఱు గాముడిచిన వెండ్రు కలదామిడి రూ-కీల్గంటు ధమ్మిల్లము చూ, వేనలి (ఇట్లు కీలుజేడ- కీల్జడ, కీలుముడి- కీల్ముడి.)

కీలుగుడ్డ. వా. వి. కీలురంగు వేసిన బట్ట.

కీలుపడు వై. అ క్రి. తగులు, (ప్రే) కీలు పఱచు — "ఎ, గీ. యౌవనలీలా వికాసహాస, హేలనాదులఁ జిత్తంబు గీలుపఱచి" భాగ 8, స్కం. 1, ఆ. 17) చూ, లంకించు 1.

కీలుబొమ్మ. ద్వ. వి. 1. సూత్రధారి యనఁబడు స్త్రీ చూ, స్త్రీ, వా. 2. ఎముకతో సమర్పఁబడిన బొమ్మ. (రూ-కీల్బొమ్మ.)

కీలెఱిఁగి వాతఁబెట్టినట్లు. లో సంధి తెలిసికొని రతు వేసినట్లు.

కీల్గంటు. ద్వ వి: చూ, రూ-కీలుగంటు.

కీల్బొమ్మ. ద్వ. వి చూ, రూ-కీలుబొమ్మ

కీవాడ దే వి. ఊరుచుట్టునుండు పాటిపొలము చూ, భూమి. 1

కీశ. సం వి. ఆ స్త్రీ. చేక్కురకేళీ అరఁటి * చూ, రంభ. 2

కీశపర్ణము. సం. వి అ. పుం. ఉత్తరేణి* చూ, శైఖరికము.

కీశపర్ణి. సం. వి. ఈ స్త్రీ. —వై.—

కీశము సం వి. అ. పుం 1 కోఁతి చూ, వానరము, 2 దిక్కుల నడిమిచోటు చూ, దిగంతరము, 3. పక్కి: చూ, పక్షి, విణ 4 దిస మొలది.

కీశవల్లి సం వి. ఈ. స్త్రీ. ఉత్తరేణి * చూ, శైఖరికము

కీశుఁడు. సం వి అ పుం 1 యుద్ధమందు నేర్పరి చూ. సమర్థుఁడు, 2. వెలుఁగు ఱేఁడు. చూ, సూర్యుఁడు.

కీస వా అవ్య కొంచెము, కాశీ 5 ఆ 214 చూ, స్వల్పము "కీసవాటా వచ్చినది"

కీసబత్తీస వా. వి. ఒకరకము అరఁటి చూ, రంభ 2

కీసర. దే. వి 1 చిత్తిలోనగువాని లోపలిపొర, హంస. 4 ఆ 156 చూ పొర. 4, విణ 2. అల్పము. "కీసరపాలు" మొ

కీసరబాసర. వా. వి. అర్థముగాని భాష.

కు.

కు. సం. వి. ఊ స్త్రీ. 1 పుడమి చూ, భూమి 1 (ఇది తెనుఁగున వ్యస్తముగాఁ బ్రయోగింపఁబడదు — కుతలము, కుధరము ఇత్యాది సమస్త పదములు ప్రయోగింపఁబడును), 2 సారాయి. చూ, సుర 1, విణ. 3 వృత్తియందుఁ గుత్సితశబ్దమునకు వచ్చు నాదేశము "కుజనుఁడు, కుతర్కము" మొ, అవ్య 4 అల్పము చూ, స్వల్పము "కోష్ణంకవోష్ణమ్", 5 దోషము చూ పాపము. "త్యజేత్కుజనసంగతిమ్.", 6 దూఱు చూ, నింద 1 "కుభోజనమ్", 7 వారణము, చూ, నిరోధము 1, దే అప (1) షష్ఠీవిభక్తి యందు వచ్చెడు ప్రత్యయము "రామునకు-సోమునకు" మొ చూ, కి, పా (క్రి (2) ఈ ధాతువు యుష్మదర్థములఁ గువర్ణకంబయగు ఉదా — ఈకు, నీకు మీకు యుష్మదర్థ మనఁగా 'నీవు' అను నర్థముగలది ఈకి నీకి, మీకి యనుట తప్పు (3) ఉకార ఋకారంబులకు "కు" షష్ఠిపరమగుచో నగాగమంబు తఱచుగ నగు. ఉదా — రామునకు- గురువునకు, ధాతృనకు-నేతృనకు తఱచుగ ననుటచే బచ్చుకు-ఉత్సవముకు, వంతుకు ఇత్యాది మహాకవి ప్రయోగంబు లెక్కడ నేనిఁ గలవు

కుంక దే వి బాలవిధవ, రండ (చూ, విధవ) మా, స్త్రీ (రూ-కుంకి)

కుంకటి వై వి రూ-కూఁకటి 1 జొట్టు చూ, సిక 4, 2 పిల్లజుట్టు చూ సిక 4, విణ 3 ప్రధానము చూ, శ్రేష్ఠము. "కుంకటివేరు" మొ

కుంకటివేరు ద్వ. వి. తల్లివేరు రూ-కూఁకటివేరు. చూ, వేరు, 1. (ద్విబీజదళ వృక్షములకు మాత్రము కుంకటివేరు ఉండును

ఉదా.—మఱ్ఱి, మామిడి, చిక్కుడు, తుమ్మ, ఆవ. మొ.)

కుంకుడు దే వి చూ, ఫేనిలము. 2 *

కుంకుడుఁబురుపు. దే వి ఒకానొక యెఱ్ఱ పురుగు చూ, పురుగు

కుంకుమపువ్వు. మి.వా వి (కుంకుమము + పువ్వు) అగ్నిశిఖ యను అంగడిదినుసు చూ, వహ్నిశిఖము 1 (రూ-కుంకుమపూవు)

కుంకుమప్రియము సం వి అ పుం వేళ్ళయందు కాయలు కాచు మేఁడి * చూ, మేడి.

కుంకుమము సం. వి అ న చూ, కుంకుమపువ్వు

కుంకుమాంశ పా ఏగ్రహాంబునకైనను షోడశవర్గ చేయఁగా ఎనిమిది వర్గంబులు స్వవర్గంబులు వచ్చెనేనిఁ గుంకుమాంశయగును.

కుంకమము. వై వి. 1.=కుంకుమమ్ము నుదుటఁ బెట్టుకొను రాగద్రవ్యవిశేషము చెందిరము చూ, సింధూరము 1, 2 చూ, కుంకుమపువ్వు

కుంగని సం వి ఈ స్త్రీ. మహాజ్యోతిష్మతి* చూ, మానేరు

కుంచనము సం వి అ న కంటిరెప్పలు చూ, బిడాలము 2

కుంచఫల సం వి ఆ స్త్రీ గుమ్మడి * చూ, మహాఫలము

కుంచము సం వి అ పుం 1 =కుంచేము. నాలుగు మానికెలు, ¼ తూము. ½ ఇరుస. చూ, ప్రస్థము 2, 2 చామరము చూ, సురటి, 3 బపాలిండ్లు చూ స్తనము

కుంచి సం. వి. ఇ పుం అష్టముష్టిపరిమాణము

కుంచిక. సం వి ఆ స్త్రీ 1 బీగముతీసెడు వంకర యినుపకమ్మి కుంచెకోల చూ, బీగము, 2 గురివెంద * చూ, తులాబీజము, 3 నల్లజీలకఱ్ఱ*. చూ, సుష.వి.2, 4. మెంతి. చూ, మేంథి, 5 ఒకానొకచేఁప: చూ, మత్స్యము 1.

కుంచిత. అం గాంధర్వవేదములోని భావాధ్యాయప్రమేయమునందలి సంచారీ భావమునఁ బుట్టిన దృష్టులు ఇరువదింటిలో నొకటి చూ సంచారీభావమునఁ బుట్టిన దృష్టులు. (రూ-కుంచితము.)

కుంచితము. సం. వి అ న. 1 ఒక విధమగు నిద్దుర. చూ, స్వప్నము. 2, 2. ఒక విధమగు రెప్పపాటు అనఁగా కనురెప్ప వంచుట; 3 గ్రంథితగరము చూ, లోహము 1, 4 క్రిందిప్రక్క తాను దీర్ఘముగాఁ జాచుట, విణ 5 వంకరైనది చూ, వంకర, అం 6 మల్లశాస్త్రమునందలి ప్రచారములు ముప్పదిరెండింటిలో నొకటి చూ, ప్రచారములు, 7 గండక్రియలు ఆఱింటిలో నొకటి చూ, గండక్రియలు, 8 చరణక్రియలు ఆఱింటిలో నొకటి చూ, చరణక్రియలు, 9. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి చూ, కరణములు

కుంచియ వై వి రూ-కుంచె 1. = కుంచిక. చామరము, కళా. 8, ఆ 230 చూ, సురటి, 2 సాలెవాఁడు పడుగు సరిచేసెడు సాధనము చూ మగ్గము, 3 చిత్తరువు వ్రాసెడు తూలిక చూ, లేఖిని, 4 కుచ్చు, పట్టులోన గునాని కుచ్చు చూ, జేడగంట, 5 కుచ్చెయిడినబట్ట చూ, వస్త్రము, 6 కుంచెకోల రూ-కుంచె చూ, బీగము, 7 గోడకు సున్నముకొట్టెడు కట్టె చూ మట్టె 4

కుంచులిక సం వి ఆ స్త్రీ కంచులిక చూ, వస్త్రము

కుంచె వై వి =కుంచిక చూ, రూ-కుంచియ (కుచ్చు - పా 1, ఆ 24, సాలెవాఁడు పడుగు సరిచేసెడు సాధనము.- హంస. 2, ఆ 11, చామరము - పాండు. 2, ఆ. 172)

కుంచెకోల ద్వ వి కుంచిక చూ, బీగము.

కుంచెము. వై. వి =కుంచము: చూ, ప్రస్థము 2.

కుంచు దే. క్రి. క్రుంగఁజేయు, కవిక. 2, ఆ. 101.

కుంజకంబళి. అం తంత్రములు అఱువదినాలుగింటిలో నొకటి చూ, తంత్రములు.

కుంజము. సం. వి అ పుం, న 1. పొదరిల్లు: చూ, సదనము 1, 2. కంటికిక్రింద మొదలు చెక్కిళ్లపార్శ్వము, పానుపు చూ, పార్శ్వము 2, 3 ఏనుఁగుకటుసురలు చూ, పార్శ్వము. 2, 4. ఏనుఁగుకొమ్ము చూ, పల్లు 1; (చూ, హస్తి), పుం. 5. కొండ చూ, పర్వతము

కుంజర. సం. వి ఆ. స్త్రీ. 1 ఏఱుజాజి * చూ, సుభిక్ష, 2. పాటల * చూ, స్థాలి 2, 3. ఆఁడుఏనుఁగు చూ, హస్తి

కుంజరక్షారమూలము సం. వి. అ. న మూలకము * చూ, ముల్లంగి

కుంజరపిప్పలి. సం వి. ఈ. స్త్రీ. గజపిప్పలి * చూ, పిప్పలి 1.

కుంజరము. సం. వి అ పుం 1 ఏనుఁగు చూ, హస్తి, 2. కేశము చూ, వెండ్రుక 1, 3. ఉత్తరపదమైనచో శ్రేష్ఠము చూ, శ్రైష్ఠ్యము, 4 రచ్చమాను * చూ, రచ్చ 7 (రావి అని కొందఱు.)

కుంజరాక్షి. సం వి ఈ స్త్రీ గచ్చ * చూ, సామరాజి

కుంజరారాతి సం వి ఇ పుం సెరబము చూ, శరభము 1 (ఇది విచార్యము)

కుంజరాలుకము సం వి అ న ఒకరకము అనబ * చూ, సాఱ

కుంజరాశనము. సం. వి అ పుం. పిప్పలము * చూ, రావి

కుంజరి. సం వి. ఈ. స్త్రీ. ఆఁడేనుఁగు చూ, హస్తి.

కుంజరుఁడు. సం వి అ. పుం. 1. ఇనుఁడు. చూ, సూర్యుఁడు, 2. నలువ చూ, బ్రహ్మ.1, 3. కుంజరుఁడను ముని చూ, ముని 1

కుంజలము. సం వి. అ. న. పులియఁబెట్టిన కడుగునీరు చూ, శుక్తము 1.

కుంజవల్లరి సం. వి. ఈ స్త్రీ కుంజిక * చూ, నికుంజికామ్ల.

కుంజిక. సం. వి ఆ. స్త్రీ. 1. నల్లజీలకఱ్ఱ * చూ, సుషవి 2, 2 కుంజవల్లరి * చూ, నికుంజికామ్ల

కుంట. వై వి 1 = కుండమ్ కొలను. చూ, సరస్సు 1, 2. రూ-గుంట పల్లము చూ, రంధ్రము, 3. చెఱువు చూ, సరస్సు 1, 4. ఒక ఘనగజము. (ఒక గజము పొడవు- ఒక గజము వెడల్పు- ఒక గజము లోతు (లేక) ఎత్తుగల ప్రదేశమును కుంట అందురు., "చెఱువు ఎన్నికుంటలు త్రవ్విరి"

కుంటకము. సం. విణ క్రొవ్వినది చూ, స్థూలము 2.

కుంటదూలము దే వి. కడదూలమునకును గోడకును నడ్డముగానుండు చిన్న దూలము చూ, రూ-గుంటదూలము.

కుంటనేల దే వి పదియాఱుబారల పొడవు వెడల్పుగల నేల చూ, భూమి. 1

కుంటముక్కు దే. వి ఒకానొక చేఁప: చూ, మత్స్యము. 1.

కుంటి. దే విణ రూ-కుంటు. 1 కాలువిఱిగినవాఁడు, ఖంజుఁడు, భార అర. 1, ఆ. 301 చూ, నూరనూతుఁడు, 2 కుంటి, పంగువు, స్వభావమునఁ గాలులేనివాఁడు, కా 5, ఆ 179 చూ, నూరనూతుఁడు, (రూ-కుంటు-కుంటుపిచ్చుక-పిచ్చుకకుంటి-పిచ్చుకకుంటు-పిచ్చుగుంటు), 3. పంగుత్వము, కుంటు; చూ, సొట్ట.

కుంటికత్తె వై. వి తార్చునట్టి స్త్రీ; అం, పదా 2-66 చూ, శంభళి (రూ-కుంటిన కత్తియ- కుంటినకత్తె- కుంటెనకత్తియ- కుంటెనకత్తె.)

కుంటిగాము ద్వ. వి. శనిగ్రహము: చూ, రాహువు. 2

కుంటిది వా వి. పంగుస్త్రీ చూ, పిచ్చుక కుంటిది.

కుంటినకత్తియ వై వి.=కుట్టని చూ, రూ-కుంటికత్తె (రూ-కుంటినకత్తె)

కుంటు దే విణ చూ, రూ- కుంటి 1-2-3, 4 కాలునేలఁ జక్కఁగా మోపక నడచు, భో. 5, ఆ 31 చూ, కుంటుగించు.

కుంటుగించు. దే. అ క్రి: చూ, కుంటు 4.

కుంటుపడు ద్వ అ క్రి 1 కుంటియగు, భార, అను 4, ఆ 285. చూ, పొట్టుపడు, 2.చెడు, వై. 4, ఆ, 101 చూ, నశించు, 3 తగ్గు, రామా. 8, ఆ, 153 చూ, సుక్కు 9; 4 తెగు, రాఘ 4, ఆ 169 చూ, భేదిల్లు.2

కుంటుపిచ్చుక దే విణ కాలులేనివాఁడు, పాండు 5, ఆ. 261 చూ, సూరనూతుఁడు

కుంటువాఱు దే అ క్రి (కుంటు + వాఱు) బలహీనమగు, అచ్చ. బాల, కాం 42 చూ, వడియు

కుంటెన. వై. వి 1. రూ- కుంటెనకాఁడు-కుంటెనీఁడు తార్చెడువాఁడు, రాజ 2, ఆ 70 చూ, దూతుఁడు, 2. కుంటెనకుచ్చులు ఈడ్పులనెడు చెవినగ చూ, భూషణము. 2 (కుంటేళ్లు అనివాడుక)

కుంటెనకత్తియ. వై వి = కుట్టని తార్చునట్టి స్త్రీ. రూ- కుంటెనకత్తె చూ, శంభళి

కుంటెనకాఁడు. వై. వి.=కుట్టన. తార్చువాఁడు, విక్ర 8, ఆ. 54. (స్వార్థమున కాఁడు) చూ,

కుంటెనకుచ్చులు వై వి బ. ఈడ్పులనెడు చెవినగ చూ, భూషణము 2. (కుంటేళ్ళు అని వాడుక)

కుంటెనముడి ద్వ వి. తాటాకుల పుస్తకమునకు నడుమనుండెడు దారపుముడి.

కుంటెనీఁడు. వై వి. (కుంటెన + ఈఁడు) = కుట్టన, విక్ర. 7, ఆ. 124 చూ, రూ- కుంటెనకాఁడు.

కుంఠకుఁడు సం.విణ =గొంటు చూ, మూర్ఖుఁడు

కుంఠనము. సం వి అ న మొక్కపోవుట.

కుంఠము సం. వి అ. పుం. 1 మొనఁబోయిన యాయుధము: చూ, బాణము 1, 2 పారపోటు చూ, ప్రమాదము, 3 వజ్రము చూ, రత్నము 1, 4 పాము చూ, సర్పము; 5 ఖర్వము చూ, హ్రస్వము 2

కుంఠితము. సం. విణ మొక్కపోయినది చూ, సంకుచితము.

కుంఠుఁడు సం వి అ పుం 1 అవివాహితుఁడు చూ, పెండ్లిలేనివాఁడు, 2. తెలివిలేనివాఁడు చూ, మూర్ఖుఁడు, 3 అలసుఁడు చూ, సోమరి,(వికృతి- గొంటు అని పురు-క)

కుండ వై వి.= కుండీ 1. మట్టిపాత్రము చూ, భాండము, 3, 2. మేడమీఁదికలశము, య. 1 ఆ. 78 చూ, భాం ము 3, 3 గుండ్రని కుండ, అం, భా.ద్వి 246 చూ, భాండము 3, 4 ఘటము చూ, భాండము. 3, 5 తైలాదిపాకపాత్రము చూ, పాత్రము 6, 6 ఇరుసుతగిలించెడు బండి కంటెనడిమిగుబ్బ, భార. కర్ణ. 3, ఆ 350, బ. 7 ఏనుఁగు కుంభస్థలము; అచ్చ బాల, కాం. 20 చూ, హస్తి, (వృత్తియందు పాత్రమాత్రపరము. "కంచుకుండ - బంగరుకుండ" మొ), వా 8.

కుండంగము సం వి అ పుం పొదరిల్లు చూ, సదనము. 1 (చెట్లచేత మూయఁబడినతావు)

కుండఁగి దే వి కొండముచ్చు. చూ, వానరము. (రూ- కొండంగి)

కుండకబ్రాహ్మణులు. పా. మహారాష్ట్రబ్రాహ్మణులలో నొకతెగ వీరు బ్రాహ్మణునివలన బ్రాహ్మణజారిణియందు కలిగినవారు వీరిలో ఆపస్తంబసూత్రులును ఆశ్వలాయన సూత్రీయులునుగూడ కలరు చూ, బ్రాహ్మణులు

కుండకీటుడు సం. వి అ పుం 1 చెడిపోయిన బ్రాహ్మణస్త్రీ కొడుకు చూ, పుత్రుఁడు. 1, 2 దాసిని కామించినవాఁడు చూ, వలపుకాఁడు, 3 చార్వాకవచనవాక్యము లెఱింగినవాఁడు.

కుండగోఁకరి ద్వ విణ (కుండగోఁకు + అరి) వంటవాఁడు, ద్వి నళ 2, భా 299 చూ, సూపకారుఁడు

కుండగోలకము సం వి. అ. న. పులియఁబెట్టిన కడుగునీరు చూ, శుక్తము. 1.

కుండగోలదాల్పు ద్వ.వి సన్న్యాసి చూ, ముని 1

కుండపాయ్యము సం. వి అ పుం. జన్నము చూ, యజ్ఞము

కుండపోఁగులు ద్వ వి బ కుండల విశేషము, నీలా 3, ఆ 49. చూ, భూషణము 2.

కుండబిరుసులు దే వి బాణసంచులోని విశేషము చూ, బాణసంచు

కుండమార్చు. ద్వ స క్రి ఒకటిచ్చి మఱియొకటిని పుచ్చుకొను

కుండమార్పు. ద్వ. వి ఒకటినిచ్చి మఱియొకటిని పుచ్చుకొనుట; కా 5, ఆ 19 చూ, వినిమయము. 1.

కుండము. సం వి. అ. న 1 వంటకుండ చూ, భాండము, 3, 2 కలశము: చూ, భాండము 3, 3. తైలాదిపాకపాత్రము: చూ, పాత్రము 6; (ఈ యర్థములందిది ఆకారాంత స్త్రీలింగము నగు), 4 గుడిలోనిగుంట, స్వర్గతటాకము చూ, సరస్సు. 1, 5. హోమగుండము చూ, నిప్పు, 6 తూనికగుండు చూ, పడికట్టు, 7 దాఁచుకొన్న సొమ్ము చూ, విత్తము 1 (చూ,లిబ్బి.2), పుం 8 కొండ చూ, పర్వతము.

కుండరాసి వై. వి =కుంభరాశి చూ, రాశి 2

కుండలచ్ఛదము సం వి అ న అటుకమామిడి* చూ, మామిడి.

కుండలము సం. వి అ.న 1 పోఁగు (యజ్ఞము చేసినవారు ధరించు కర్ణభూషణము) చూ, భూషణము 2; 2 = గుండ్రము చూ, వర్తులము, 3 త్రాడు చూ, సూత్రము 1.

కుండలి. సం. వి. ఈ స్త్రీ 1. ఉప్పి* చూ, లవణి (నల్లఉప్పి అని కొందఱు); 2 తిప్పతీఁగ*. చూ, సోమవల్లి, 3 గొండ్లి, భార. విరా 1, ఆ 240 చూ, నృత్యము, న్.పుం. 4 పాము చూ, సర్పము, 5. నెమలి చూ, మయూరము, 6. నీటిఱేఁడు చూ, వరుణుఁడు, 7. కోవిదారము * చూ, దేవకాంచనము, 8 కుబేరుఁడు చూ, శ్రీదుఁడు, విణ 9. పోఁగులుగలవాఁడు, యజ్ఞముచేసినవాఁడు; అం 10 చూ,ఉద్ధతము 2 (కుండలీనృత్యము)

కుండలించు. సం స. క్రి చూ, సున్నచుట్టు

కుండలి నాగబంధము పా.శబ్దాలంకారములలో నొకటి చూ, హేతువు 2.

కుండలీకరణము సం. వి అ. న చూ, సున్నచుట్టుట.

కుండలీనృత్యము. అం. కుండలి చూ, ఉద్ధతము 2.

కుండల్యాది. పా ఒకానొక లేహ్యము చూ, లేహ్యములు.

కుండానుఁగు. ద్వ. వి (కుండ + అనుఁగు) చూ, గోరక్షు *.

కుండాశీ. సం. విణ న్ చూ, భగభక్షకుఁడు

కుండీ. సం. వి ఈ స్త్రీ. 1 కమండలువు, గిండి చూ, పాత్రము. 6, 2 వంటకుండ చూ, భాండము 3, దే వి (1) నలుచేదరపు నూయి రూ- కుండియ చూ, సరస్సు 1.

కుండిక సం. వి ఆ. స్త్రీ రసాతలము. పాతాళ లోకములలో నొకటి చూ, లోకము 1

కుండికామతము అం. శివప్రోక్తములగు చతుష్షష్టి తంత్రములలో నొకటి చూ, తంత్రములు

కుండినము. సం. వి అ. పుం కుండినమను పట్టణము చూ, దేశము.

కుండినుఁడు. సం వి అ. పుం కుండినుఁడను ముని చూ, ముని. 1.

కుండియ దే వి. నలుచేదరపు నూయి రూ- కుండె. చూ, సరస్సు 1.

కుండీ దే. వి. —పై.—

కుండీరుఁడు సం. వి అ పుం 1 మానిసి చూ, మనుష్యుఁడు, విణ. 2 బలవంతుఁడు చూ, లావరి.

కుండుఁడు. సం వి. అ పుం గూఢజుఁడు, మగఁడుండఁగ ఱంకుమగనికిఁ బుట్టినకొడుకు చూ, పుత్రుఁడు 1

కుండె. దే వి చూ, రూ- కుండియ.

కుండెవల దే వి. ఒకరకమువల. చూ, వల. 1.

కుండ్రిణాచి. సం వి ఇ స్త్రీ. తెల్లబల్లి చూ, బల్లి.

కుంతము. సం. వి. అ. పుం 1. = కొంతము, ఈఁటె చూ, బాణము 1, 2 కోపభావము చూ, కోపము, 3 అడవి గోధుమలు గవేధుకము చూ, ధాన్యము, అం 4 దిక్పాలాయుధములు ఎనిమిదింటిలో నొకటి: చూ, దిక్పాలాయుధములు; 5 ఆయుధములు ముప్పదిరెండింటిలో నొకటి: చూ, బాణము. 1.

కుంతలపక్షము. సం వి. అ పుం. కేశసమూహము: చూ, వెండ్రుక. 1.

కుంతలము సం. వి. అ. పుం. 1 కేశము: చూ, వెండ్రుక. 1; 2 జవము చూ, వేగము, 3; 3. నాఁగలి చూ, లాంగలము; 4 పాము చూ, సర్పము, 5.=కొంతము. కుంతాయుధము. చూ, బాణము 1, 6. యవలు చూ, ధాన్యము, అం 7. దేశములు ఏఁబదియాఱింటిలో నొకటి చూ, దేశము

కుంతలవర్ధనము. సం. వి అ పుం గుంటగలగర*: చూ, భృంగరాజము 1.

కుంతలిక సం వి.ఆ. స్త్రీ. కవ్వముగుత్తి: చూ, పాలిక

కుంతలోశీరము సం. వి. అ న. నూఁగుదోస *: చూ, దోస.

కుంతాలము. సం. వి. అ. పుం. = కోదాడు *: చూ, శ్రీతాళము.

కుంతాళి. సం వి. ఇ. స్త్రీ. = —పై.—(ఒకరకము తాటిచెట్టు)

కుంతి సం. వి. ఈ. స్త్రీ. 1 =గొంతి, పాండవుల తల్లి, పాండురాజు భార్య చూ, భార్య, 2. రేణుకమను గంధద్రవ్యము చూ, రాజార్హము, 3 గుగ్గిలపుఁజెట్టు చూ, మహిసాక్షి; 4 అందుగు * చూ, సల్లకి

కుంతీభోజము సం. వి. అ. పుం అప్లపంపర * చూ పంపరపనస.

కుంతీభోజుఁడు సం. వి అ. పుం. ఒకానొక రాజు చూ, రాజు 1

కుంథనము సం. వి. అ. పుం మూలుగుట చూ, మూలుగు 1

కుంథువు. సం. వి ఉ. పుం. 1. బౌద్ధవిశేషము చూ, బుద్ధుఁడు; 2 జినచక్రవర్తి విశేషము: చూ, రాజు. 1.

కుంద వై. వి. 1 = గుంధ. కంబము చూ, స్తంభము, 2. అట్టహాసకము *: చూ, కూటపుష్పము.

కుందకము. సం వి. అ పుం. 1 కుందురువృక్షమను గ్రంథ్యము· చూ, రాజార్హము, దే. వి. (1) అభ్యంతరము· చూ, మండలము 1, (2) లోటు చూ, లోపము. 2

కుందనము దే. వి. అపరంజి చూ, లోహము.1.

కుందమము సం. వి. అ పుం. పిల్లి చూ, మార్జాలము.

కుందము. సం. వి అ. పుం, న 1. మాఘ్యము*: చూ, మొల్ల, పుం 2. కుబేరుని నిధి చూ, లిబ్బి 2, 3 బండికంటికితిరుగుడు చూ, బండికన్ను, 4 కుందురువృక్షమను గ్రంథ్యము చూ, రాజార్హము, 5 కత్తులకుఁబట్టు సాన చూ, సాన, 6. పువ్వు: చూ, సుమము, అం.7. నిధులు తొమ్మిదింటిలోనొకటి చూ, నిధులు, 8. జన్యతాళములలో నొకటి చూ, జన్యతాళములు (చూ, తాళము. 2)

కుందరము. సం. వి. అ పుం. ఒకరకము తృణము * చూ, తృణము 1.

కుందరుకి సం వి అ పుం చూ, రూ-కుందురుకి.

కుందరువు సం వి. ఉ పుం చూ, రూ-కుందురువు.

కుందహితము సం.వి అ. పుం వాయులోకము చూ, లోకము. 1

కుందారము సం వి అ పుం. పంది· చూ, సూకరము

కుంది. దే వి దీపముంచు ప్రమిదె చూ, ప్రమిదె (చూ, పాత్రము 6.) (జాయిలోనగువానిచేఁ జేయఁబడిన పాత్రమని కొందఱు) (రూ-కుందియన-కుందెన)

కుందికాళ్లు. దే వి. బ. బాలక్రీడా విశేషము చూ, బాలక్రీడ

కుందిని సం వి ఈ. స్త్రీ 1 తామరతీఁగ * చూ, బిసము. 1, (చూ, పద్మము. 1), 2. పద్మసమూహము. రూ, పద్మము. 1.

కుందియన. దే. వి చూ, రూ- కుంది, వి, పు· 7, ఆ. 125

కుందు. దే. అ. క్రి. 1 శోకము· చూ, దుఃఖము; 2. వగ చూ, దుఃఖము, 3 తక్కువ; వై. 7, ఆ 115 చూ, వెలితి, అ. క్రి 4 ఏడ్చు; భార. ద్రో. 2, ఆ 324 చూ, శోకించు; 5 కుంగు, భార అర 4, ఆ 94 చూ, స్రుక్కు 4, 6. దుఃఖించు· చూ, స్రుక్కు 5, 7 తగ్గు, భార. విరా. 3, ఆ. 132 చూ, స్రుక్కు. 9, 8 కాలు చేకుఁగా నేల నానించినడచు చూ, వెళ్లు 8.

కుందుఁడు. సం వి అ పుం వెన్నుఁడు చూ, విష్ణువు 1.

కుందురము. సం. వి. అ పుం. 1. కుందురువృక్షమను గ్రంథ్యము· చూ, రాజార్హము, అం. 2 దర్భలు పదింటిలో నొకటి చూ, దర్భలు·

కుందురుకము. సం. వి. అ పుం చూ, కుందురము 1.

కుందురుకి. సం. వి. ఈ స్త్రీ. రూ-కుందరుకి అందుగు *. చూ, సల్లకి

కుందురువు సం వి. ఉ. పుం రూ-కుందరువు కుందురము చూ, రాజార్హము.

కుందుకెల్లు. దే. వి. ఇక్ష్వారిక * చూ, శరము· (చూ, తృణము. 1)

కుందువు. సం వి. ఉ. పుం. కుందురువు. చూ, రాజార్హము.

కుందెన దే వి 1. రూ-కుంది చూ, ప్రమిదె; 2 వడ్లుదంపుగుంట, భల్లా. 4, ఆ: చూ, ఱోలగుంట, 3. ఒకానొకచెట్టు· చూ, వృక్షము.

కుందెనకొమ్ము. దే. వి. కుందేటికొమ్ము: చూ, శశశృంగము.
కుందెనగిజి. దే. వి. ఒకానొక బాలక్రీడ. చూ, బాలక్రీడ
కుందెనగుడి దే వి.—పై —, కాళ. 3, ఆ.33.
కుందెలు దే. వి చెవులపోతు. రూ- కుందేలు, భార ఆది 6, ఆ. 187 చూ, శశము.
కుందేటికొమ్ము. దే వి. (కుందేలు + కొమ్ము) 1 కుందెనకొమ్ము చూ, శశశృంగము, విశ.2. పూళక్కి చూ, శూన్యము. 1.
కుందేటివల. దే. వి. కుందేళ్ళనుపట్టు వల చూ, వల 1.
కుందేలు దే. వి చూ, రూ- కుందెలు.
కుందుర్విణ. సం. వి. ఆ. స్త్రీ. తెల్లబల్లి చూ, బల్లి
కుంపటి. దే వి. చలికాచుకొనుటలోనగువానికై నిప్పుకలుంచెడు పాత్రము, హసంతి, ద్వి రా ఆర 153 చూ, పొయ్యి.
కుంపె. దే వి. తాంబూలపాత్రము,రూ-కంపె, కుప్పె చూ, పాత్రము 6
కుంపెన. దే వి. చెవినగ, అంటుజోడు చూ, భూషణము. 2
కుంపెరుగు. దే వి (కుండ + పెరుగు) అడుగు పెరుగు, ద్రప్పము, ఆం, భా ద్వి. వై 259 చూ, పెరుగు. 1
కుంపిణి. ఆం. వి. ఆంగ్లేయ ప్రభుత్వము వారు
కుంబ. సం. వి. ఆ. స్త్రీ. 1. దుప్పటి, స్థూల శాటకము చూ, వస్త్రము, 2. యజ్ఞశాలకు జుట్టు నిడిన అతిగహనమైన వెలుగు. చూ, ప్రాచీనము. 1.
కుంభ. సం. వి. ఆ. స్త్రీ భోగముది చూ, వేశ్య.
కుంభకము. సం. వి అ పుం 1. కుండ' చూ, గాండము. 3, 2. ఊపిరి బిగబట్టి చేయు ప్రాణాయామము: చూ. కుంభకాదిత్రయము, అం. 3. నాడీక్రియలుమూడింటిలో నొకటి చూ, నాడీక్రియలు. (రూ- కుంభము)
కుంభకర్త్రి. సం. వి. ఈ స్త్రీ కలశములను జేసెడు ఆడుది: చూ, స్త్రీ
కుంభకాదిత్రయము. అం రేచకము, పూరకము, కుంభకము (3) చూ,త్రయము,(కుంభకము- రూ-కుంభము.)
కుంభకారజాతి. అం జాతులుపదునెనిమిదింటిలో నొకటి: చూ, జాతులు.
కుంభకారి. సం. వి ఈ. స్త్రీ. 1 చూ, కుంభకర్త్రి; 2. కుళుత్థాంజనము చూ,రసాంజనము, 3 అడవి ఉలవలు' చూ, సరటి, 4. మణిసిల' చూ, రాయి, 5. కుమ్మరస్త్రీ చూ, కుమ్మరత.
కుంభకారిక. సం వి. ఆ స్త్రీ. అడవి ఉలవలు చూ, సరటి.
కుంభకారుడు సం. వి. అ. పుం. = కుమ్మర చూ, మృత్కారుడు
కుంభచ్ఛేదము సం. వి. ఆ. పుం. అంకుశము చూ, సృణి.
కుంభజము. సం వి. అ పుం అశ్వత్థము* చూ, రావి.
కుంభజుడు. సం. వి. అ. పుం. 1. గురువు చూ, ద్రోణుడు; 2 అగస్త్యుడు' చూ, ముని. 1
కుంభతుంబి, సం. వి ఈ స్త్రీ అలాబుప్రభేదము * చూ, సొఱ.
కుంభదాసి సం వి. ఈ స్త్రీ. కుట్టని చూ, శంభళి
కుంభదీపికాన్యాయము. పా కుండలోఁబెట్టిన దీపము పైకిఁ గాన్పింపకుండినను లోపలనే వెలుఁగుచుండుననురీతి.
కుంభద్రోణముగా. జా అపరిమితముగా. కడవలతోఁ దూములతో దిమ్మరించినట్లు. "అకాలవర్షంబుఁగురియింపఁ బంపుమొగుళ్ళగముల

బగళంబు లేలు కుంభద్రోణములు గాఁగ" (హరవిలాసము) "పాథోభరశ్రేణి కుంభద్రోణమ్ములు గుర్రిమ్మరించె విమలాంభఃపూరధారావళిన్" (పాండురంగ), "కుంభద్రోణములుగాఁగ వానగురిసెన్ ఘోరాంబుధారాకృతిన్." (వైజయంతి)

కుంభబీజకము. సం వి. అ.పుం గుత్తి సెమిలడుగు :చూ, పూతికరజము.

కుంభము సం. వి. అ న 1. గుగ్గిలము * చూ, మహిసాక్షి; 2. దంతి చూ, ముకూలకము, 3. తెల్లతెగడ * చూ, సర్వానుభూతి, పుం. 4. రూ- కుంభి. కుండ. చూ, భాండము. 3, 5 ఏనుఁగు కుంభస్థనము చూ, హస్తి,(ఏనుఁగు కుంభస్థనమునకుదిగువనున్న ప్రదేశము అని అమరుఁడు), 6. కుండెఁడు, 7. వేయిపండ్లు, 8.కుంభకప్రాణాయామము చూ, రూ-కుంభకము. 3; 9. అన్నపురాసి చూ, పాదము.1, 10. కుంభరాశి చూ, రాశి. 2; 11.=గుబ్బ :చూ, మేకుతల, అం. 12. రాసులు పండ్రెండింటిలో నొకటి చూ, రాసులు.

కుంభయోని. సం వి. ఇ పుం. 1 తుమ్మి * చూ, తుమికి, 2 ద్రోణాచార్యుఁడు చూ, ద్రోణుఁడు, 3. అగస్త్యుఁడు చూ, ముని 1, 4 వసిష్ఠుఁడు· చూ, ముని. 1

కుంభల సం వి అ. స్త్రీ: చూ, ముండితిక *.

కుంభశాల. సం. వి. ఆ స్త్రీ కుంభనిర్మాణాది గృహము చూ, సదనము 1

కుంభసంధి. సం వి. ఇ పుం. కుంభస్థనముల సంధిప్రదేశము చూ, ఆరక్షము 1

కుంభసంభవుఁడు సం వి. అ. పుం 1. అగస్త్యుఁడు: చూ, ముని. 1, 2 ద్రోణాచార్యుఁడు: చూ, ద్రోణుఁడు.

కుంభాండము. సం. వి. అ. పుం. గుమ్మడి * చూ, మహాఫలము,

కుంభాండి. సం. వి ఈ స్త్రీ. —పై.—

కుంభాండుఁడు. సం. వి అ పుం బాణాసురుని మంత్రి· చూ, మంత్రి 1

కుంభారతి. మి. గ్రా వి. ఆరాత్రికా విశేషము ·చూ, అళిఘారతి.

కుంభి. సం. వి ఇ స్త్రీ 1. పినగుమ్మడు * చూ,మహాఫలము, ఈ. స్త్రీ 2 కలిగొట్టు* చూ, స్థాలి. 2, 3. నేలకలిగొట్టు*· చూ, స్థాలి. 2, 4. నీరుప్రబ్బ * చూ, ప్రబ్బలి, 5 తీఁగపాఁచి * చూ, శైవలము, 6 పంటకుండ చూ. భాండము 3, న్. పుం. 7. ఏనుఁగు చూ, హస్తి, 8 కుమ్మరి చూ, చక్రి. 5, 9. మొసలి చూ, మత్స్యము 1, 10. గుగ్గిలము * చూ, మహిసాక్షి.

కుంభించు సం. స. క్రి. (ఊపిరి) బిగఁబట్టు చూ, బిగఁబట్టు

కుంభిక. సం. వి. ఆ స్త్రీ 1. నీటిపాఁచి* చూ, తృణము 1, 2. కలిగొట్టు*: చూ, స్థాలి. 2.

కుంభికము సం వి అ. పుం, స్త్రీ వారిపర్ణి * చూ, శైవలము.

కుంభిని. సం వి ఈ స్త్రీ 1. నేల చూ, భూమి 1, 2 ఆఁడేనుఁగు చూ, హస్తి.

కుంభిపాకి సం వి ఈ స్త్రీ. పినగుమ్మఁడు* చూ, మహాఫలము

కుంభిలము. సం వి అ. పుం. శాలమనుచేఁప చూ, మత్స్యము. 1.

కుంభిలుఁడు సం వి అ. పు. 1. చోరుఁడు చూ, ముచ్చు. 1, 2 పరుల శ్లోకభావముల హరించువాఁడు. చూ, ముచ్చు. 1; 3.కన్నపుదొంగ: చూ, ముచ్చు. 1, 4 భార్యతోడఁ బుట్టినవాఁడు: చూ, శ్యాలుఁడు.

కుంభీకము. సం. వి. అ. పుం. 1. పున్నాగము*

చూ, పొన్న, 2 కుంభిక, తీఁగపాఁచి * చూ, తృణము. 1.

ంభీనసము. సం. వి అ. పుం. 1. పాము చూ, సర్పము, 2 విషజ్వాలలు క్రిక్కుడుపాము చూ, సర్పము

కుంభీనసి సం. వి. ఈ. స్త్రీ. 1 ఆఁడుపాము చూ, సర్పము, 2. లవణాసురునితల్లి

కుంభీపాకము అం నరకములు ఇరువదియొకటింటిలో నొకటి చూ, నరకములు

కుంభీరమక్షిక సం. వి. ఆ స్త్రీ. ఘోణి, నీరుపట్టేఁగ చూ, మక్షిక

కుంభీరము సం వి. అ పుం. 1. మొసలి చూ, మత్స్యము. 1, (కాఱుమొసలి అనికొందఱు), 2. పాము చూ, సర్పము.

కుంభీరుఁడు. సం. వి. అ. పుం. దొంగ చూ, ముచ్చు. 1.

కుంభీలము. సం వి.అ పుం. 1. ఒకానొక చేఁప చూ, మత్స్యము 1, 2. కాఱుమొసలి చూ, మత్స్యము 1, అం. 3 నరకములు ఇరువదియొకటింటిలో నొకటి చూ, నరకములు.

కుంభీలుఁడు సం. వి అ. పుం దొంగ. చూ, ముచ్చు 1

కుంభుఁడు. సం వి అ. పుం. 1 కుంభకర్ణుని కుమారుఁడు ఒకానొక రక్కసుఁడు చూ, రాక్షసుఁడు 1, 2 వైశికుఁడు, బహువేశ్యోప భోగరశికుఁడు చూ, విటుఁడు

కుంభోలూఫలకము సం వి అ. న గుగ్గిలము* చూ, మహిసాక్షి. (కుంభోలూఖలకము అనికొందఱు.)

కుకరి సం. వి. ఈ. స్త్రీ. చేల్లరాఁడు చూ, దండవిష్కంభము.

కుకరుఁడు సం విశే. 1. కుణి, ఈఁచేఁబోయిన చేయిగలవాఁడు. చూ, కోణి, 2. చెడ్డవరి [illegible]రాజు: చూ, రాజు. 1

కుకీలము. సం. వి అ పుం. కొండ: చూ, పర్వతము.

కుకుందరము. సం. వి. అ. న. 1 పిఱుఁదిమీఁది గుంత. చూ, గుంత 2; 2 ఒకానొక చెట్టు. చూ, కుక్కరదుప్రు.

కుకుమఁడు సం విశే చూ, దూ- కూకుదుఁడు.

కుకుభ. సం వి. ఆ. స్త్రీ ఎఱ్ఱాకులతోఁటకూర: చూ, శాకము 1.

కుకురము. సం. వి అ. పుం. 1. సితావరము*: చూ, శాకము. 1, 2 గండివనము *. చూ, స్థౌణేయము, 3 కుక్క చూ, శునకము; 4 ఏఁబదియాఱు దేశములలో నొకటి చూ, దేశము.

కుకురుఁడు. సం వి అ. పుం. ఒకానొక రాజు: చూ, రాజు. 1.

కుకూటి సం. వి న్. పుం. బూరుగు *. చూ, శాల్మలి.

కుకూలము సం. వి. అ. న. 1. వసినాటినగుంట, పుం. 2 ముర్మురము, కుమ్మ: చూ, నిప్పు; 3 కవచము చూ, బొందడము. అం. 4. అగ్ని భేదములు నాలుగింటిలో నొకటి. చూ, అగ్నులు

కుకోలము. సం వి అ, న కోలి, బదరి * చూ, రేఁగు.

కుక్క వై వి 1 = కుర్కుర. వేపి. చూ, శునకము, విశే. 2 కుత్సితము, నికృష్టము, కీడ్వఁబడినది, అధమము. చూ, హీనము 1

కుక్కగొడుగు ద్వి. వి. ఛత్రికము * చూ, పుట్టగొడుగు. (ఇది ఋతురక్తమును, మూత్రమును జారీచేయును)

కుక్కగొడుగులు. పా బూజులో నొకజాతియైనను కుక్కగొడుగుల కాకారముగలదు. ఇవి తెల్లఁగాను, మృదువుగానునుండి లావైన ప్రకాండముతోఁ జిన్న గొడుగును బోలియుం

డును ముదిరిన కుక్కగొడుగును దెచ్చి కాగి తేమమీఁద చిదిమినయెడల నల్లని చూర్ణము రాలును. ఈచూర్ణములో స్త్రీ పురుష బీజములుండును. దీనివలననే కుక్కగొడుగులసంతతి వృద్ధియగుచున్నది.

కుక్కతోలసి. వై. వి. = కుర్కురతులసి, ఫణిజ్ఝకము * చూ, తులసి. (దీని ఆకుయొక్క పసరు తామర పోఁగొట్టును)

కుక్కతోఁకఁబట్టుకొని గోదావరినియీఁదుట. లో. ఉదా.— క్రొత్తవాని సాహాయ్యంబునఁ బ్రత్యయంబునిడికడఁది మార్తురఁబరిమార్తుమంటు శునకవాలంబుఁ బట్టుకొని కడలి గడవఁగడగుట. (నీతిచంద్రిక - విగ్రహము) (శునకవాలము = కుక్కతోఁక)

కుక్కపాల ద్వ. వి. వటపత్రిక * చూ, విశల్య 5

కుక్కబూరుగు ద్వ. వి. ఒకానొకబూరుగు * చూ, శాల్మలి.

కుక్కముల్లు ద్వ వి ఒకానొకరోగము చూ, రోగము 1

కుక్కమూతిపిందె ద్వ వి కాపుడిగినప్పుడు గలిగెడు పిందె. చూ, శలాటువు. 2

కుక్కమేడి ద్వ వి కాకోదుంబరిక * చూ, బొమ్మమేడి

కుక్కవాయింట ద్వ వి శ్వానబర్బర * చూ, వాయింట (దీనిపసరు చెవిలోపోసిన పోటు, చీము తగ్గును)

కుక్కవావింట. ద్వ వి —పై—

కుక్కి దే. వి 1 పల్లము చూ, రంధ్రము, 1, 2. త్రాళ్ళువదలి పల్లముపడిన మంచెము; భో 5 ఆ 288 చూ, మంచెము; 3 చిన్నమంచెము: చూ, మంచెము; విణ. 4. మిక్కిలి లోఁతుగలది: చూ, లోఁతు, 2.

కుక్కినపేను వా. వి. గోటితో నొక్కినపేను. "కుక్కినపేనువలె అణఁగియున్నాఁడు."

కుక్కిపడు. ద్వ అ. క్రి. (కుక్కి + పడు) పల్లముపడు, వి, పు. 4, ఆ. 315.

కుక్కు. దే. స క్రి. (గోరుతోపేను) నొక్కు; (బట్టలు పెట్టెలో) నొక్కు; (గొంతుకలో ముద్ద) నొక్కు మొ చూ, పిసుకు. 1.

కుక్కుట. అం. మల్లశాస్త్రములోని గతులు పంద్రెండింటిలో నొకటి. చూ, గతులు.

కుక్కుటకము. సం. వి అ. పుం 1. గంపపులుఁగు చూ, బెళగువ్వ, 2 కోడి. చూ, పుంజు.

కుక్కుటధ్వజుఁడు. సం. వి. అ. పుం. కుమారస్వామి. చూ, స్కందుఁడు.

కుక్కుటపుదండ అం. మల్లశాస్త్రములోని దండలు పంద్రెండింటిలో నొకటి చూ, దండలు

కుక్కుటమంటపము సం వి, అ పుం, ముక్తిమండపము చూ, సదనము 1

కుక్కుటమర్దకము. సం. వి అ పుం గోడసాల* చూ, దేవగంధ.

కుక్కుటమస్తకము. సం. వి అ న. చవ్యము* చూ, విష.

కుక్కుటము సం వి అ పుం. 1.= కోడి చూ, పుంజు, 2 అడవికోడి చూ, పుంజు 3 గంపపులుఁగు: చూ, బెళగువ్వ, 4 కపటము: చూ, వ్యాజము. 1, 5 కుక్క చూ, శునకము, బ. 6. మిణుఁగుఱులు చూ, నిప్పు, అం. 7 తిర్యక్కరణబంధములు యెనిమిదింటిలో నొకటి చూ, తిర్యక్కరణబంధములు, 8 దండలు పంద్రెండింటిలో నొకటి చూ, దండలు, 9 ఆసనములుముప్పదింటిలోనొకటి చూ, ఆసనములు.

కుక్కుటాండభస్మము. పా. పొదిగిన కోడిగ్రుడ్డు డిప్పలోని క్షారలవణము 3భా, ఇంగిలీకము

1 భ్యాతముల పాకులరసముతోనూతి బిళ్ళచేసి 25 పిడకలతో, పుటము వేసి నిమ్మపండ్ల రసముతో సూర్యపుటము బెట్టవలెను. అప్పుడు సిందూరించును ఇది శిశువులకు జ్వరము, కఫము, దగ్గు మున్నగునవి తగ్గించును

కుక్కుటాండము సం. వి. అ. పుం. వ్రీహివిశేషము. చూ, ధాన్యము

కుక్కుటాభము సం వి అ. పుం కుక్కుటతుల్యవనచరమను పాము. చూ, సర్పము.

కుక్కుటాహి. సం వి ఇ. పుం —పై—

కుక్కుటి. సం. వి. ఈ. స్త్రీ. 1. అడవికోడి, పెట్ట చూ, పుంజు,2 అసత్యపునడక, 3 బూరుగు* చూ, శాల్మలి

కుక్కుటుఁడు. సం. వి అ. పుం. నేర్పరి చూ, సమర్థుఁడు, 2 కిరాతపుత్రుఁడు 3. శూద్రపుత్రుఁడు (విశ్వకోశము)

కుక్కుడు. దే వి అనుముడు చూ, పీడనము.

కుక్కుదుఁడు సం వి అ పుం. సాలంకృత కన్యాదాత రూ-కూకుదుఁడు

కుక్కుభము సం. వి అ పుం 1 గంపపులుఁగు: చూ, బెళగువ్వ, 2. అడవికోడి చూ,పుంజు

కుక్కురద్రువు. సం. వి. ఉ. పుం. ఒకానొక చెట్టు చూ, కురుందరము 2.

కుక్కురము, సం. వి. అ న 1. స్థౌణేయమను గ్రంథ్యము, గండివనము* చూ,రాజార్హము, 2. కౌకపుష్పము* చూ, మాచిపత్రి, పుం. 3 రూ-కుర్కురము.= కుక్కు: చూ, శునకము; 4. దశార్హదేశము: చూ, దేశము.

కుక్షము. సం వి. అ పుం. జఠరము చూ, భ్రూణము. 1. (చూ,కడుపు)

కుక్షి. సం. వి. ఇ. పుం, స్త్రీ 1 —పై.—, 2. నీలమణియొక్క తెల్లగాఁ బైకెగయు రేఖారూపదోషము చూ, రత్నము. 1, అం 3. పురుషలక్షణాంగములు ఏఁబది యెనిమిదింటిలో నొకటి చూ, లక్షణాంగములు. (చూ, కడుపు). 4 స్త్రీలక్షణాంగములు ఏఁబది యెనిమిదింటిలో నొకటి చూ, స్త్రీలక్షణాంగములు. (చూ, కడుపు)

కుక్షింభరి సం. విశే. ఇ. ఉదరంభరి. చూ, పొట్టకూటివాఁడు.

కుక్షిస్థమక్షికాన్యాయము. పా. కడుపులోఁబడిన యీఁగ తినినయన్నమంతయు వెడలఁగ్రక్కించిన రీతి.

కుక్షిస్ఫురణావర్తి అం. అశ్వశాస్త్రములోని అశుభావర్తములలో నొకటి చూ, అశుభావర్తములు.

కుక్ష్యావర్తి అం —పై—

కుఖునకము సం వి. అ పుం 1. ఎలుక చూ, మూషికము, 2. పంది: చూ, సూకరము.

కుచండిక సం. వి ఆ. స్త్రీ. చౌఁగ * చూ, స్రువ

కుచందనము సం. వి. అ న. 1 ఎఱ్ఱగందము చూ, వాసన, 2. ఎఱ్ఱగందము * చూ, పత్రాంగము 1, 3. కుష్ఠము చూ, మండలము 3, 4 బుఖజేత్రి * చూ, భూర్జము, 5 కుంకుమము చూ, వహ్నిశిఖము. 1.

కుచఫలము. సం వి అ పుం. దాడిమము.* చూ, దానిమ్మ.

కుచమర్దనము సం. వి అ. న. ఒకరకము బాహ్యరతి చూ, రతిబంధము.

కుచము. సం. వి అ పుం చన్ను చూ, స్తనము.

కుచములు అం. చుంబనస్థానములు తొమ్మిదింటిలో నొకటి చూ, చుంబనస్థానములు.

కుచరుఁడు. సం విశే. 1. తిన్నఁగా నడువనేరనివాఁడు, 2. పరుల దోషమును చెప్పువాఁడు, నిక్కపుమాటలాడువాఁడు: చూ, నీవాడుఁడు.

కుచాంగేరి. సం. వి. ఈ. స్త్రీ చుక్రిక *: చూ, పులిచింత.

కుచాననము. సం. వి. అ. న. చూచుకము. చూ, స్తనము

కుచాలింగనము. సం వి అ. న. ఆలింగనములు పదునాలుగింటిలో నొకటి: చూ, ఆలింగనములు (చూ, సంశ్లేషము 1.)

కుచాశ్లేషము. అం. జాతస్మరాలింగనములు యెనిమిదింటిలో నొకటి చూ, ఆలింగనములు.

కుచికము. సం వి అ పుం, న అంధాహి అను చేఁప చూ, మత్స్యము 1

కుచేల. సం వి. ఆ. స్త్రీ చిఱుబొద్ది *. చూ,

కుచేలము. సం వి అ. పుం. = కుచ్చెలిగంత చినిఁగినబట్ట: చూ వస్త్రము, బైరాగులబొంత (అని కొందఱు)

కుచేలి. సం వి ఈ. స్త్రీ: చూ, కుచేల * విద్ధకర్ణి

కుచేలోపాఖ్యానము పా. ఈగ్రంథమునకుకర్త గట్టు ప్రభువు. (18 శతాబ్ది)

కుచ్చి దే వి చిన్నగుడిసె. చూ, సదనము 1.

కుచ్చితము. వై విణ = కుత్సితము, కీడ్వఁబడినది చూ, హీనము. 1

కుచ్చితుఁడు వై విణ.=కుత్సితుఁడు. చెనఁటి చూ, వ్యాధుఁడు 2.

కుచ్చిళ్ళు. వై వి బ.గుచ్చీరూ-కుచ్చెళ్లు వలిభము. చూ, పింజె 4

కుచ్చె వై వి 1 —పై.— (బ కుచ్చెళ్ళు) (రూ- కుచ్చెల- కచ్చె), 2 కొంపులతోఁ జేసినపని

కుచ్చెతీయు. ద్వ స క్రి. (రత్నములను) సానఁ బట్టు.

కుచ్చెల దే. వి 1. ఎనిమిది గొఱ్ఱులకొలఁది, 2 కంకులతోడి జొన్నచొప్ప లోనగువాని ప్రోవు; 3 కుచ్చె. చూ, పింజె. 4.

కుచ్చెలి. దే. వి: చూ, రూ- కుచ్చెలి *.

కుచ్చెళ్ళు. వై వి. బ.= గుచ్చీ: చూ, రూ,- కుచ్చిళ్ళు; 2 ఒకరకము బాలికాక్రీడ: చూ బాలికాక్రీడ

కుచ్చెలి. దే వి ఒకదినుసు కూరాకు *: చూ, ఘోలి.

కుచ్చెలిగంత. వై. వి = కుచేల రూ- కుచ్చెలిబొంత, పర. 1, ఆ. 181. చూ, వస్త్రము, సన్యాసులులోనగువారు ధరించెడు బొంత. (అని కొందఱు)

కుచ్చెలి. బొంత వై వి.= —పై.—, య 3, ఆ. 56 (రూ- కుచ్చెలి- గుచ్చెలి)

కుచ్చు. వై వి. = గుచ్ఛము. గుత్తి చూ, పూగుత్తి, 2 టెక్కెపుగుడ్డయొక్క క్రింది కొన కుచ్చు చూ, జల్లి. 3. జడగంటు,చూ, భూషణము. 2, బ. 4 కొనచెవినగ చూ, భూషణము. 2, 5. స్త్రీలజడయందుఁ జేర్చియల్లుకొనెడి నగ చూ, భూషణము 2.

కుచ్చుమీను వై వి. మిక్కిలిపుచ్ఛముగల చేఁప, గండోలము. చూ, మత్స్యము 1.

కుచ్చులమెకము. వై వి (కుచ్చులు + మెకము) చమరీమృగము చూ, సవరపుమెకము.

కుజ. సం. వి ఆ. స్త్రీ 1. కాత్యాయనీదేవి చూ, పార్వతి 1, 2. శ్రీరాముని భార్య చూ, సీత

కుజంభలుఁడు. సం. వి. అ పుం. చేంపి దోఁచుకొను దొంగ, పగటిదొంగ (అని కొందఱు). చూ, ముచ్చు. 1.

కుజంభిరుఁడు. సం. వి అ పుం. —పై —

కుజంభిలుఁడు. సం వి అ. పుం. —పై.—

కుజనుఁడు. సం. వి. అ. పుం. కుత్సితపురుషుఁడు: చూ, వ్యాధుఁడు 2.

కుజపుష్ప. సం వి. ఆ. స్త్రీ. కృష్ణవల్లి, సురలి * చూ, తాంబూలవల్లిక.

కుజప్రియము సం వి అ. పుం. విద్రుమము: చూ, రత్నము. 1.

కుజము. సం వి. అ. పుం.1 చెట్టు చూ, వృక్షము, 2. కుజయనుదుర్గతి చూ, నరకము.

కుజలము. సం. వి అ న పులికడుగు: చూ, శుక్తము. 1

కుజవారము సం వి. అ పుం. మంగళవారము చూ, వారము. 1

కుజాష్టమభృగుషట్కదోషము. పా. అనఁగా- అంగారకుఁడు వివాహలగ్నమునకు యెనిమిదింటనుండిన మృత్యుప్రదుఁడనియు, నిదియే కుజాష్టదోషంబనియు, మఱియు, నీశుభలగ్నమునకు ఆఱింట శుక్రుఁడుండిన భృగుషట్కదోషమనియు దీనికిఁ బైనఁజెప్పిన ఫలమనియు కుజ శుక్రులు గ్రహయుద్ధమందు శత్రువుచేత జయింపఁబడినను, తిరస్కరింపఁబడినను, శత్రుక్షేత్రముల నీచక్షేత్రములను పొందినను అస్తమానమును బొందియుండినను బలరహితులగుట వలన దోషములేదని కొందఱియభిప్రాయమైన నాయభిప్రాయము గ్రంథకర్తకు నత్యాశ్చర్యమగుననియాభిప్రాయము. కాలామృతము 77 శ్లో॥

కుజుఁడు. సం వి అ పుం 1 అంగారకుఁడు చూ, రాహువు. 2, (కుజునకు స్వవర్గములు 3, శుభవర్గములు 11, పాపవర్గములు 5, కుజ దశ ఏడువత్సరములు, కుజునికి మిత్రులు= గురు, చంద్ర, రవులు, శత్రువు=బుధుఁడు, సములు= శుక్ర, శనులు ఇత్యాది, 2 నరకాసురుఁడు చూ, మహీసుతుఁడు.

కుజ్ఝిళము. సం. వి. అ పుం. కుజ్ఝిళమను చేఁప చూ, మత్స్యము. 1.

కుజ్ఝటి. సం వి. ఈ స్త్రీ పొగమంచు చూ, హిమము

కుటంకము సం. వి. అ పుం ఇంటికప్పు చూ, పటలము.

కుటంగకము. సం. వి. అ. పుం. వృక్షలతాదులు గల యడవి చూ, విపినము.

కుటంనటము సం. వి. అ. న. 1. రూ- కుటన్నటము దుండుగము *: చూ, శోణకము, 2. తుంగముస్తె * చూ, ముస్తకము

కుటకము. సం వి. అ. పుం. చేల్లరాడు: చూ, దండవిష్కంభము.

కుటచము సం. వి. అ. పుం. = కొడిసె, రూ- కుటజము * చూ, వత్సకము (ఇది వర్షర్తువునఁ బూచును)

కుటజము. సం వి అ పుం. 1 = —వై.— (రూ- కూటజము), 2 అగిసె * చూ, శుకనాసము, 3 ద్రోణము *: చూ, తుమికి.

కుటజుఁడు సం వి అ. పుం. 1 అగస్త్యుఁడు. చూ, ముని 1, 2. కుంభజుఁడు. చూ, ద్రోణుఁడు

కుటన్నటము. సం వి అ. న చూ, రూ- కుటంనటము.

కుటపము సం వి అ. పుం. 1 ఇంటితోఁట చూ, వనము 2, 2. మానెడు, (విశ్వకోశము) చూ, సేరు

కుటపుఁడు సం వి అ పుం. కుటపుఁడనుముని: చూ, ముని 1.

కుటమంగళము సం వి. అ. పుం అరుణాశ్వము చూ, హయము.

కుటము సం వి. అ. పుం, న. కుండ చూ, భాండము 3, పుం. 2 గుడిసె చూ, సదనము 1 (గృహమనివిశ్వకోశము), 3. చెట్టు: చూ, వృక్షము, 4 అంచు చూ, చెంగు

కుటరము. సం వి. అ. పుం. చేల్లరాడు చూ, దండవిష్కంభము. (రూ- కంఠరము)

కుటరాజము. సం వి. అ. పుం. మెఱుఁగుబెట్టె: చూ, సర్పము

కుటరి సం వి. ఈ స్త్రీ 1. చేల్లరాడు చూ, దండవిష్కంభము; 2 కవ్వపుగుత్తి చూ, మంథానము.

కుటరుణ. సం. వి ఆ. స్త్రీ త్రివృత *. చూ, సర్వానుభూతి.

కుటరువు. సం. వి. ఉ. పుం. 1. డేరా చూ, సదనము. 1, 2. ఎండ్రికాయ చూ, పీత, 3. పిట్ట చూ, పక్షి.

కుటలము. సం. వి. అ. న ఇంటికప్పు చూ, పటలము. (ఇంటిమూరుఅని హారావళి)

కుటహారిక. సం. వి. ఆ. స్త్రీ. దాసి చూ, పరిచారిక.

కుటాక దే వి. ఒకానొకపక్షి. చూ, పక్షి

కుటారము సం. వి. అ. న. సంభోగము. చూ, సంయోగము, 2 గొంగడి చూ, రల్లకము.

కుటి సం. వి. ఇ. పుం. 1 చెట్టు చూ, వృక్షము, 2. ఒడలు చూ, శరీరము, ఇ. స్త్రీ 3 = కోటి అయుధపుఅంచు చూ, వాదర, 4 బాడప చూ, బుడిపి, ఇ పుం, స్త్రీ 5 గుడిసె చూ, సదనము. 1, 6. సభాగృహము, గుడిసె (అని కొందఱు) చూ, సదనము 1, (రూ- కుటిక-కుటీరము), ఈ స్త్రీ. 7 నీళ్ళుమోసెడు పనికత్తె చూ, పరిచారిక, 8 మురయను గంధద్రవ్యము చూ, రాజార్హము, 9. వివిధవర్ణముల పూలగుత్తి చూ, పూగుత్తి.

కుటిక సం వి. ఆ స్త్రీ = గుడిసె సభాగృహము(అని కొందఱు) చూ, సదనము 1

కుటిచరము సం వి. అ. పుం జలసూకరము చూ, సూకరము

కుటితము సం విశ వంకరైనది చూ, వంకర

కుటిరము సం వి. అ న. రూ- కుటీరము = గుడిసె చూ, సదనము 1

కుటిల సం. వి ఆ. స్త్రీ. 1. ఒకానొకయేఱు. చూ, నది; విశ. 2. వంకరైనది. చూ, వంకర.

కుటిలకేశము. సం. వి అ పుం. పాత్రిశస్త్ర్యలక్షణము. చూ, లక్షణము 1.

కుటిలము సం విశ వంకరైనది చూ, వంకర

కుటిలిక. సం వి ఆ స్త్రీ. మంగలవాఁడు వెండ్రుకలూడదీసెడు సాధనము: చూ, తండసము.

కుటిలుఁడు సం. వి అ. పుం అన్యాయుఁడు చూ, వ్యాధుఁడు 2.

కుటీచకము సం. వి అ పుం గాడిదె చూ, రాసభము

కుటీచకుఁడు. సం వి అ పుం. 1. ఒకానొక యతి. చూ, ముని 1, 2. వంకరదారిఁ బోవువాఁడు, 3 పుత్రాన్నముచే జీవించువాఁడు, (త్రి శే) చూ, పుత్రాన్నాదుఁడు.

కుటీచరకుఁడు సం. వి అ పుం. ఒకానొకయతి చూ, ముని 1

కుటీచరము. సం వి అ పుం. ఎండ్రికాయ, (త్రి శే.) చూ, పీత

కుటీరము సం వి అ పుం, న 1. = గుడిసె, రూ-కుటిరము చూ, సదనము 1, పుం 2 కంబడి చూ. రల్లకము; 3 రథము. చూ, శకటము

కుటుంగకము. సం వి అ. పుం. 1. వృక్షలతాదులుగల గృహము చూ, సదనము 1, 2 వృక్షములు లతలుగల యడవి చూ, విపినము, 3 ఇంటికప్పు చూ, పటలము

కుటుంబము సం. వి. అ. పుం పెండ్లాము బిడ్డలు లోనగువారు చూ, సంసారము 1.

కుటుంబి. సం వి న్ పుం 1 కుటుంబపోషకుఁడైనవాఁడు, విశ 2. అరకాఁడు. చూ, వ్యవసాయి.

కుటుంబిని. సం.వి ఈ. స్త్రీ. పురంధ్రి చూ, స్త్రీ.

కుటుఁడు. సం. వి. అ. పుం. రూ-కూటుఁడు. చూ, ఊతిపనివాఁడు.

కుటుంవు. సం. వి. అ. పుం. న గృహము. చూ, సదనము

కుట్టకుఁడు సం. విణ రూ-కుట్టాకుఁడు. ఛేదించువాఁడు చూ, నఱకువాఁడు.

కుట్టడము దే వి కుట్టుపని.

కుట్టనము. సం. వి అ న. ఛేదనము. చూ, నఱుకుఁడు

కుట్టని సం వి. ఈ. స్త్రీ. కుంటెనకత్తె చూ, శంభళి.

కుట్టమితము సం. వి అ. న దంతపీడనాదులచేఁ గోపభావమభినయించినను లోపల మిక్కిలి యానందమును పొందునట్టి స్త్రీలయొక్క శృంగారచేష్టా విశేషము చూ, హారము (రూ-కుట్టిమితము)

కుట్టాకుఁడు. సం. విణ. చూ, రూ-కుట్టకుఁడు.

కుట్టారము. సం. వి అ పుం. కొండ. చూ, పర్వతము.

కుట్టారుగలు దే వి. బ. (కుఱుచ + ఆరుగలు) కోద్రవవిశేషము. మూఁడు నెలలకుఁ బండు కుఱుచయారుగలు చూ, ధాన్యము

కుట్టావలు. దే. వి. బ (కుఱుచ + ఆవలు) ఒక రకము ఆవాలు చూ, సర్షపము.

కుట్టి సం. వి ఇ పుం. కోవిదుఁడు చూ, విద్వాంసుఁడు

కుట్టినతేలు, కుట్టకున్న కుమ్మరపురువు లో ఉదా.—అస్మదీయక్షాంతికి ఫలంబుతోడనఁ గలిగె. కుట్టినందేలందుఱ్ఱి కుట్టకున్నం గుమ్మరి పుర్వందుఱ్ఱిగాదే (నీతిచంద్రిక-మిత్రభేదము)

కుట్టిమము. సం. వి అ పుం, న 1. ఱాతికట్టనపునేల, నెలకట్టు. చూ, భూమి 1, పుం 2. దాడిమము * చూ, దానిమ్మ

కుట్టిమితము అం. రూ-కుట్టమితము. శృంగారచేష్టలు పదునెనిమిదింటిలో నొకటి. చూ, శృంగారచేష్టలు.

కుట్టియ దే. వి. గుదస్థానము. రూ-కుట్టె చూ, ముడ్డి

కుట్టిహారిక సం. వి. ఆ. స్త్రీ. దాసి: చూ, పరిచారిక.

కుట్టీరము. సం. వి అ. పుం కొండ. చూ, పర్వతము.

కుట్టు. దే వి. 1. శూలరోగము, కొంచెము కడుపునొప్పి (అని కొందఱు) చూ, శూల, 2 కుట్టుఁడు చూ, మాసిక. 1, 3. కుట్టుట చూ, స్యూతి. 1, 4 ప్రియ్యలో క్రిక్కిరిసి యుండు బూడిదె లోనగునది చూ, భస్మము, స. క్రి. 5, ఆకులుకుట్టు చూ, పొడుచు. 8, 6. గడ్డకుట్టు చూ, పొడుచు. 9, 7. తేలు లోనగునవి కుట్టు; భార అర 1, అ 251. చూ, పొడుచు. 6; 8. చీమకుట్టు. చూ, పొడుచు 10. (నల్లికుట్టు, దోమకుట్టు మొ)

కుట్టుకోడ. ద్వ. వి కుట్టుపోఁగులు చూ, భూషణము 2.

కుట్టుడాకు దే. వి. (కుట్టుడు + ఆకు) పుల్లియ చూ, విస్తరి.

కుట్టుడు దే వి. కుట్టుట, రూ-కుట్టు.

కుట్టుతేలు. దే వి 1. క్షుద్రుఁడు. చూ, వ్యాధుఁడు. 2, 2. ముల్లు చూ, సితాగ్రము.

కుట్టుపనివాఁడు. వా వి: చూ, కుట్రపువాఁడు

కుట్టుపోఁగులు, దే వి ఉంగరమువంటి వట్టి పోఁగులు చూ, భూషణము. 2.

కుట్టుపోయు. దే స. క్రి కుట్టు

కుట్టుసుఱు దే. వి. (కుఱుచ + ఉసుఱు) కొఱ ప్రాణము, కొంచెముమిగిలియున్న ప్రాణము చూ, ప్రాణము 6

కుట్టె. దే వి చూ, రూ- కుట్టియ.

కుట్మము స^. వి. అ. న నన చూ, మొగ్గ 1

కుట్మలము. సం. వి. అ న 1. నరకవిశేషము చూ, నరకములు, పుం. 2 అరవిరిమొగ్గ చూ, మొగ్గ. 1. (రూ- కుడ్మలము)

కుటరి. దే వి 1. కుచ్చితము చూ, హీనము.1, 2 మోసము చూ, వంచన.

కుటరిపువాఁడు. దే. వి. కుట్టుపనిచేయువాఁడు చూ, సౌచికుఁడు.

కుఠరము. సం వి అ పుం 1 చేల్లరాడు,రూ- కుటరము చూ, దండవిష్కంభము, 2 తుంగ ముస్తె * చూ, ముస్తకము.

కుఠము. సం వి. అ. పుం. రూ- కుటము చెట్టు . చూ, వృక్షము.

కుఠాకువు. సం వి. ఉ పుం. ఒకానొక పిట్ట చూ, పక్షి.

కుఠాటంకము. సం. వి. అ. పుం, న. చెట్టు చూ, వృక్షము.

కుఠారము. సం. వి. అ. పుం. 1 —పై—, 2 = గొడ్డలి, స్వధితి చూ, ముద్గరము

కుఠారి. సం వి. న్. పుం జమదగ్ని కొడుకు : చూ, పరశురాముఁడు.

కుఠారువు. సం వి ఉ పుం 1. చెట్టు చూ, వృక్షము, 2 కోఁతి చూ, వానరము, 3 చూ, శస్త్రకారుఁడు.

కుఠి సం. వి ఇ. పుం. 1 కొండ చూ, పర్వతము, 2 చెట్టు చూ, వృక్షము

కుఠికము సం. వి. అ. పుం మృత్కలి, కుష్ఠము చూ, మండలము 3

కుఠేరకము. సం వి అ పుం 1 నల్లగగ్గెర * : చూ, పర్ణాసము, 2 గగ్గెర * చూ, పర్ణాసము.

కుఠేరజము సం. వి. అ పుం. 1-2. —పై— 3 తెల్లతొళసి * చూ, తులసి

కుఠేరువు. సం. వి. ఉ పుం.చామరవాతము చూ, వాయువు.

కుడక. దే. వి. 1. నారికేళ పేశము చూ, కొబ్బెర. 2, 2 గంధము మొదలగునవి యుంచు పాత్రి: చూ, పాత్రము. 6.

కుడపము. సం. వి అ. పుం. మానిక. చూ, సేరు 1 (రూ- కుడవము)

కుడవము. సం వి అ. పుం —పై—

కుడి. సం వి ఇ. పుం. 1. దేహము చూ, శరీరము, దే వి (1) అపసవ్యము "కుడికన్ను- కుడికాలు- కుడిచేయి- కుడిప్రక్క." మొ చూ, వలపల, (2) కుడు పు, పంచ నా. 4 ఆ. 100 చూ, సాపాటు

కుడిచికూర్చుండుట జా తీరికగానుండుట "ఆ గోపాలుఁడు కుడిచికూర్చుండలేక చెట్టుగొట్టి పైన వేసికొనెను" (ధర్మజ), కుడిచికూర్చుండి పెతఁదెచ్చు కొంటిమొకటి " ప్రభావతీ ప్రద్యుమ్నము

కుడితి దే వి. కడుగు చూ, శుక్తము 1

కుడినీరు ద్వ వి. త్రాగఁదగినజలము "కుడినీరు మేడలు." వసు 4, ఆ 72 చూ, నీరు 1.

కుడిపి వై వి = కురూపి, భో 5, ఆ. 341 చూ, కురూపి

కుడిభుజమగుట. జా తోడుపాటగుట "కుడి భుజమైరమ్మ గొబ్బునసెనుపోతు, కానకల్ జేతునూకాలతల్లి" (కవిచకోర చంద్రోదయము)

కుడిమిగాఁడు. దే వి రూ-కుడిమివాఁడు చూ, వ్యాళగ్రాహి

కుడిమివాఁడు దే వి —పై—

కుడియడుగుపకువడి దే వి 1 మల్లశాస్త్రము లోని పరువళ్ళు పండ్రెండింటిలోనొకటి చూ, పరువళ్లు, 2 విసరులు పదునాలుగింటిలోనొకటి చూ, విసరులు

కుడివరదండ అం. మల్లశాస్త్రములోని దండలు పండ్రెండింటిలో నొకటి చూ, దండలు.

కుడివరభ్రంగి. అం —పై—

కుడిశము. సం. వి. అ. పుం. = గుడి. కుడిశమను చేఁప చూ, మత్స్యము. 1

కుడిసుడిగలబొడ్డు అం. ఉత్తమస్త్రీ సామాన్య లక్షణములలో నొకటి: చూ, ఉత్తమస్త్రీ సామాన్యలక్షణములు.

కుడుంగము. సం. వి. అ పుం 1 పొదరిల్లు: చూ, సదనము. 1, 2 ఒకానొక చేప చూ, మత్స్యము 1.

కుడుక దే. వి తక్కెడతట్ట చూ, స్యోనము.

కుడుక్క అం. అనద్ధవాద్యములు పదునెనిమిదింటిలో నొకటి చూ, అనద్ధవాద్యములు.

కుడుక్కకము సం. వి. అ పుం తాళపాత్రిణ భూతమైన యొకానొకకళ చూ, తాళము 2

కుడుచు. దే స. క్రి రూ-కుడ్చు. 1 అనుభవించు, భార శల్య 1, అ. 37 (దిగులు కుడిచి ఇత్యాదులయందు దిగులుబొంది యని యర్థము), 2. త్రావు "చేన్నుగుడిచెను" చూ, త్రాగు, 3. తిను, భార ఆది 5, అ. 228 చూ, భుజించు

కుడుపము సం వి. అ. పుం 1. చర్మాచ్ఛాదిత వాద్యములలో నొకటి చూ, వీణె, 2 మానిక చూ, సేరు 1

కుడుపరి దే విణ (కుడుపు + అరి) 1. అనుభవించువాఁడు, 2. భుజించువాఁడు, అచ్చ అర, కాం. 114 చూ, తినువాఁడు

కుడుపు. దే వి 1 భోజనము, భార అను 2, అ. 89 చూ, సాపాటు, 2 అనుభవము విజ్ఞా వ్య, కాం చూ, భుక్తి. 2, పే్రి. 3 కుడువఁజేయు

కుడుము. దే వి మోదకము చూ, భక్ష్యము.

కుడుములతిండికాఁడు దే వి. పిళ్ళారి చూ, వినాయకుఁడు 1

కుడువఁబోవుచుఁగూరలచేవులఁడుఁగ నేల లో

ఉ.— "ఏరీతినింతమిక్కిలి ।
చేరికగానాడితనియె సిద్ధుఁడు చూడం ।
గారారె కుడవఁబోవుచుఁ ।
గూరంజేవులడుగ నేల కోమలియనియెన్."
(కళా పూర్ణోదయము)

కుడుహుంచి సం. వి ఈ. స్త్రీ క్షుద్రకార వేల్లము * చూ, సువవి 1

కుడ్చు. దే స క్రి చూ, రూ- కుడుచు

కుడ్మలము. సం వి. అ పుం అరవిరిమొగ్గ. చూ, మొగ్గ 1 (రూ- కుట్మలము)

కుడ్యకము. సం వి అ. న. గోడ చూ, మఱుఁగుగోడ

కుడ్యకారుఁడు. సం వి. అ పుం గోడ పెట్టువాఁడు చూ, త పీవాఁడు

కుడ్యచ్ఛేద్యము. సం. వి అ. న ఖానికము, కన్నపుగత్తి చూ, రిష్టి. 2

కుడ్యమత్సి సం వి ఈ స్త్రీ. గౌళి చూ, బల్లి

కుడ్యమత్స్య సం వి. ఆ. స్త్రీ —పై—

కుడ్యము. సం. వి అ. న. 1 = గోడ చూ, మఱుఁగుగోడ, 2 అంగరాగము చూ, పూఁత 3

కుణంజము. సం. వి అ. పుం ఒకానొకచెట్టు అరణ్యవాస్తుకము, కుణంజరము, కుణంజి.

కుణంజరము. సం వి అ పుం —పై—

కుణంజి. సం. వి న్ పుం —పై—

కుణకము సం. వి. అ పుం = కున్న - కున్నఁడు - కూన, పిల్ల, భాగ 5, స్కం. 1, అ 105 చూ, శిశువు

కుణపము సం వి అ పుం 1 పీనుఁగు చూ, శవము, 2. అస్త్రవిశేషము చూ, బాణము 1, పుం విణ 3 దుర్గంధము చూ, వాసన

కుణపి సం. వి ఈ స్త్రీ 1 పీతిగోరువంక చూ, పిట్యారిక, 2 దుర్గంధము చూ, వాసన 3. పీనుఁగు చూ, శవము.

కుణాలము సం. వి. అ పుం కుణాలమను దేశము. చూ, దేశము.

కుణి. సం వి ఇ. పుం. 1 నంది * చూ, నంది వర్ధనము, విణ. 2. రూ-కూణి ఊంచచేతుల వాఁడు చూ, కోణి (పీలచేతులవాఁడని విశ్వకోశము)

కుణిందము. సం. వి. అ. పుం నాదము. చూ, స్వరము, 2

కుణుంజము సం. వి అ పుం నెంచలికూర * చూ, వనవాస్తుకము

కుణుంబము. సం. వి అ పుం. కొయ్యతోఁట కూర * చూ, మారిషము

కుణుఁడు. సం వి. అ. పుం రూ- కూణుఁడు ఇనుఁడు చూ, సూర్యుఁడు.

కుతకుత. దే వి. ఉడుకుటయందగు ధ్వన్యనుకరణము (తుకతుకకుమాఱురూపము) చూ, హూహూ

కుతటకము సం వి. అ. పుం 1 పచ్చ పెద్ద గోరంట *· చూ, మహాసహా, 2 పచ్చపువులు గోరంట * చూ, మహాసహా

కుతనువు సం వి. ఉ పుం. కుబేరుఁడు చూ, శ్రీదుఁడు.

కుతపము సం వి అ పుం 1 ద్రోణము, కుతుపము చూ వీణె, 2 చిన్న సిద్దె చూ, సిద్దె, 3 ఆవు చూ, ధేనువు, 4 అగ్ని చూ, నిప్పు, 5. దర్భ * చూ తృణము 1, 6. నువ్వు * చూ, నువ్వులు, 7 మేఁకతుప్పటి, కంబళి చూ, రల్లకము, 8 పదియాఱు వత్సరముల ఏనుఁగు చూ నాస్తి, 9 పగటియందు పదునాలుగు గడియలమీఁద పదునాఱుగడియల నడిమికాలము పగటిని పదునేను పాళ్లుచేసి అందెనిమిదవపాళ్ళు పోగా నెనిమిదవ పాలు (అని అమరము) 10. చెడుతపము, (ఇట్లు.—వెఱు—అర్థములుగలవి కుతర్క—ము, కుతంత్రము, కుతీర్థము, కుతూలము, కుతృష్ణ, కుతార్కికము. ఇత్యాదులవ్యాఖ్యలు)

కుతపుఁడు. సం. వి. అ. పుం. 1. తోఁడఁబుట్టిన దాని కొడుకు చూ, మేనల్లుఁడు. 2. ఇనుఁడు చూ, సూర్యుఁడు, 3. పాఱుఁడు: చూ, బ్రాహ్మణుఁడు, 4. అతిథి: చూ, విందు; 5. బాల్యుఁడు: చూ, శిశువు.

కుతత్థ్యము సం. విణ. అసభ్యము. (మాట), పామరోక్తి చూ, వ్యాఖ్యాతము 2

కుతానువు సం వి. ఉ పుం. 1 ఓర్వలేని వాఁడు· చూ, నూడుకాఁడు, 2 దురాచారుఁడు చూ, వ్యాధుఁడు. 2, 3 పాము చూ, సర్పము

కుతి దే. వి. శోకము, అం, భా. ప్ర 185: చూ, దుఃఖము (రూ- కుతికలపాటు-కుతిల-కుతిలపాటు- కుతిలము)

కుతిక. దే వి రూ- కుత్తిక- కుత్తుక- కుతుక, వి, పు 7. ఆ 11 చూ, మెడ

కుతికంటు దే వి (కుతిక + అంటు) బంగారు రేకుతోఁ బట్టెగా మెడకంటియుండునట్లు చేసి యుంచుకొనెడు స్త్రీభూషణవిశేషము, హంస. 2. ఆ. 190. (కూనపూసలకుతికంటు-నాకబలికుతికంటులోనగునవి)రూ-కుత్తికంటు చూ, భూషణము 2

కుతికలపాటు దే వి. 1 విచారము చూ, సంతాపము, 2 బాధ చూ, దుఃఖము.

కుతినీ దే వి ఒకదినుసుపట్టు, రసి 5, ఆ 148 చూ, పట్టము 2

కుతిల దే వి బాధ, హరిశ్చ 4, ఆ 191 చూ, దుఃఖము

కుతిలపడు. ద్వ. అ. క్రి గాసిల్లు, పాండు. 3, ఆ 20, (ప్రే. కుతిలపఱచు) చూ, బాధపడు

కుతిలపాటు. దే. వి. కుతిలపడుట. యు. 1, ఆ. 95 చూ, దుఃఖము

కుతిలపెట్టు దే. స. క్రి నొప్పించు, భార. శాంతి, 2, ఆ. 89: చూ, బాధించు,

కుతిలము దే. వి. శోకము చూ, దుఃఖము.
కుతుంబకము సం వి అ. పుం. ద్రోణము * చూ, తుమికి
కుతుక దే వి రూ- కుత్తుక, రాజ. 3, ఆ 190. చూ, మెడ.
కుతుకము సం వి. అ న. 1. అనుభవింపని కోరికయందలి యాస, తమి, అపూర్వవస్తువును కోరుట చూ, వ్యసనము, 2. కోరిక. చూ, వాంఛ, 3 ఆనందము చూ, సంతోషము (రూ- కౌతుకము- కుతూహలము- కౌతూహలము.)
కుతుపము. సం వి. అ పుం 1 చిన్నసిద్దె చూ, సిద్దె, 2 గడప చూ దేహళి
కుతువు సం. వి ఊ. స్త్రీ పెద్దసిద్దె చూ, సిద్దె
కుతూహలము. సం వి అ. న 1 కోరిక చూ, వాంఛ, 2 ఆనందము చూ, సంతోషము, 3. నాయికకు మనోజ్ఞమైన వస్తువును చూచుటయందుఁగల లోలత్వము, అపూర్వ వస్తువును గోరుట. (అని అమరము) చూ, వ్యసనము,విణ 3 మేలుతరము చూ, శ్రైష్ఠ్యము, 4 ఆశ్చర్యము చూ, వింత 1, అం. 5. శృంగారచేష్టలు పదునెనిమిదింటిలో నొకటి చూ, శృంగారచేష్టలు
కుతృణము సం వి అ న నీటిపాచి * చూ, శైవలము
కుతేర. వా గొంతుకవఱకు " వానికి నామీఁద కుతేరకోపము కలదు" (గోదావరీమండలమున వాడుక)
కుత్కీలము సం. వి అ పుం 1 కొండ, వై. 1, ఆ 191, (కుకీలముఅని కొందఱు) చూ, పర్వతము, 2 తామరతూఁడు చూ, బిసము.1, 3 సానులముంగిట మొలచిన తీఁగె * చూ, వృక్షము.
కుత్తిక. దే. వి: చూ, రూ- కుతిక.
కుత్తికంటు దే వి: చూ, రూ- కుతికంటు
కుత్తు సం వి త్ పుం. 1 కొడుకు: చూ, పుత్రుఁడు. 1, 2 కుత్సితుఁడు చూ, వ్యాధుఁడు. 2.
కుత్తుక దే వి చూ, రూ- కుతిక
కుత్తుకగంటువాఁడు దే. వి కఱకంఠుఁడు, ఆంధ్ర ప సుర. 10 చూ, శివుఁడు
కుత్తుకబంటి. దే వి కంఠముపర్యంతము
కుత్రము. సం. వి. అ. న గోమము చూ, మండపము.
కుత్స సం వి ఆ స్త్రీ దూఱు చూ, నింద 1
కుత్సనము. సం. వి అ న. —వై.—
కుత్సల సం వి అ. స్త్రీ. నీలి * చూ,రంజని.
కుత్ససగోత్రము. అం. గోత్రములలో నొకటి చూ, గోత్రములు, (చూ, ప్రవర)
కుత్సించు. సం అ. క్రి 1. అసహ్యపడు, కాశీ 4 ఆ 18 చూ, రోఁతపడు, స. క్రి 2 దూఱు చూ, నిందించు.
కుత్సితము సం. వి. అ న. 1 కుష్ఠమనుమందు చూ, మందు. 1, విణ. 2. =కుత్సితము.కీడ్వఁబడినది చూ, హీనము. 1
కుత్సితుఁడు. సం విణ.= కుచ్చితుఁడు, జాత్యాచారాదులచేతనిందితుఁడు చూ, వ్యాధుఁడు 2
కుత్సీరము. సం. వి. అ న. వడ్డిబ్రతుకు చూ, వృద్ధిజీవిక
కుథము సం. వి అ పుం 1 పవిత్రము, దర్భ చూ, తృణము. 1, 2 ఏనుఁగుమీఁదఁ బఱచెడి యొజ్జుకంబళి, చిత్రకంబళము (అని కొందఱు) ఈయర్థమునం దాకారాంత స్త్రీ లింగమును గలదు) చూ, రల్లకము, 3 అల్లిక జేడ. చూ, వేనలి 1
కుథరము. సం వి అ. పుం. 1. రూ-కుదరము గుఱ్ఱము చూ, హయము, 2 ఒకానొకపక్కి. చూ, పక్షి.

కుధాకువు. సం వి ఉ పుం. 1 కోఁతి చూ, వానరము, 2. రూ- కుపాకువు, ఇనుఁడు చూ, సూర్యుఁడు; 3 రూ- కుపాకువు. అగ్ని చూ, నిప్పు, 4. పరాయివానిని తపింపఁజేయువాఁడు చూ, హింసకుఁడు (కుధాకుఁడు అని పుం- కవీయము)

కుదప. దే వి 1 నీళ్ళుగట్టి అడుసుగాదున్నుట చూ, రొంపిదుక్కి, 2 పెరుఁగుచిదప రూ- కుమప చూ, పెరుఁగు 1, 3 పెరుఁగుగడ్డ. రూ- కుదుప చూ, పెరుఁగు 1.

కుదరము. సం వి. అ. పుం = గుఱ్ఱము రూ- కుధరము చూ, హయము.

కుదవ. దే వి ఉపనిధి. చెప్పక మాపక యుంచిన యిల్లడ, రూ- కుదువ చూ, వాడిక

కుదించు దే ప్రే కుదియించు, కుదియఁజేయు, కుదుచు, జై 6, ఆ 245

కుదికిలఁబడు దే అ క్రి ముఖము పైకెత్తుకొని ముడ్డి నేలమోవ గొంతుకూర్చుండు, రంగ. యు 409 చూ, కుదికిలు

కుదికిలు. దే అ క్రి —పై—(చదికిలువంటిది) ఉ, హరి 3, ఆ 64

కుదియఁజేయు దే ప్రే చూ, కుదించు

కుదియించు దే ప్రే —పై—

కుదియు దే అ క్రి 1 అడఁగు, భార విరా. 2, ఆ 47 చూ, సుక్కు 4, 2 క్రుంగు, భార అశ్వ 3, ఆ 72 చూ, మ్రుంగు, 3 తగ్గు, అను. 4, ఆ 208 చూ, స్రుక్కు 9, 4 మరలు, నివర్తిల్లు, మార్క 3, ఆ 371 చూ, వటిల్లు.

కుదిర వై వి = కుదరః గుఱ్ఱము చూ, హయము (రూ- కుదిరము)

కుదిరించు. దే ప్రే చూ, కుదురుచు

కుదిరిక. దే వి 1 అమరిక, రీతి చూ, విధము; 2. నిలుకడ చూ, పాదు, 3. నిశ్చింత చూ, మదిమది. 4 అందము చూ, సౌందర్యము.

కుదిలిక. దే. వి కుదులుట

కుదుకనగోలు. దే వి. మోసము, హరిశ్చ. 3, భా 1329 చూ, వంచన.

కుదుచు. దే. ప్రే చూ, కుదించు. య. 2, ఆ 24

కుదుప దే. వి 1 దుర్మాంసపిండము చూ, మాంసము, 2. మోసము, నిర్వ 7, ఆ. 84 చూ, వంచన, 3 రూ- కుదప పెరుఁగుగడ్డ చూ, పెరుఁగు 1, 4 పెరుఁగుచిదప రూ- కుదప చూ, పెరుఁగు. 1.

కుదుపు దే వి 1 స్వభావమునఁ గాలులేనివాఁడు, కాశీ 5, ఆ 291, భీ. 5, ఆ 22 చూ పంగువు, వా, 2 ఇటునటు ఊఁపు.

కుదురు దే వి 1 రీతి చూ, విధము. 1, 2 అగసాలెవాని కుంపటి, నీలా 3, ఆ 3 చూ, ప్రొయ్యి, 3 నిలుకడ చూ, పాదు, 4. నిశ్చింత చూ, మదిమది, 5. కుండలోనగునవి కుదిరికగా నిలుచుట కేర్పఱచిన పీఠము చూ, మట్టు. 3, 6. అవాపము; రామా. 4, ఆ. 148 చూ, పాదు 1, 7 ఆశ్రయము, భార విరా 2, ఆ 122 చూ, ప్రాపు. 2, 8. అందము చూ, సౌందర్యము, అ క్రి 9 అనుకూలమగు చూ, సరిపడు. 2, 10 స్థిరమగు చూ, స్థిరపడు, 11 స్వస్థమగు చూ, రెక్కొను (రోగము నివారణమగు)

కుదురుకొను దే అ క్రి కదలక నిలుచు, నెలకొను, విక్ర 2, ఆ, 70 చూ, మట్టుపడు. (ప్రే కుదురుకొలుపు)

కుదురుచు. దే. ప్రే. కుదురఁజేయు కుదిరించు - రూ- కుదుర్చు.

కుదురుపడు ద్వ. అ క్రి రూ- కుదుర్పడు. 1 నెలకొను చూ, మట్టుపడు, 2 తిరపడు జై. 7, ఆ 38 చూ, స్థిరపడు (ప్రే కుదురుపఱచు)

కుదురుపాటు ద్వ. వి కుదురుపడుట రూ- కుదుర్పాటు

కుదుర్చు దే ప్రే చూ, రూ- కుదురుచు

కుదుర్పడు ద్వ అ. క్రి చూ, రూ-కుదురుపడు

కుదుర్పాటు. ద్వ వి చూ, రూ-కుదురుపాటు

కుదులు. దే. అ క్రి చలించు చూ, సలించు.

కుదువ దే వి 1 అగావు, ఆధి చూ, తాకట్టు, 2 కుదవ చూ, వాడిక

కుదువపెట్టు దే స క్రి చూ, తాకట్టుంచు

కుద్దాలము సం వి అ పుం 1 = గుద్దలి రూ- కూద్దాలము చూ, ముద్గరము, 2 రూ- కూద్దాలము, కాంచనము* చూ, యుగపత్రికము

కుద్యము సం వి అ పుం రూ-కుద్యము చూ, మఱుఁగుగోడ

కుద్రము సం వి. అ న ఒకానొక ఇల్లు చూ, సదనము 1

కుద్రవము సం వి అ. పుం బ. అళ్లు రూ- కోద్రవము చూ, ధాన్యము

కుధరము సం వి అ పుం కొండ చూ, పర్వతము

కుధ్రము సం. వి అ పుం 1 —పై—, 2 చంద్రకాంతమణి చూ, రత్నము 1.

కునఖము సం వి అ న ఒకానొక క్షుద్ర రోగము చూ, రోగము 1.

కునటగంధిని సం వి ఈ. స్త్రీ త్రివృత * చూ, సర్వానుభూతి

కునటి సం వి ఈ స్త్రీ 1 మణిసెల, నైపాళి, నేపాళదేశపు మణిసిల (అని కొందఱు) చూ, రాయి, 2. ధాన్యాకము, ఒకగకము సస్యము చూ, సస్యము.

కునష్ఠి వా వి =కొనటి, కుంటి చూ, పంగువు.

కునళి. సం వి. ఈ. స్త్రీ కాకనామము * చూ, బకపుష్పము.

కునహాము సం వి. అ. పుం. 1 చండయను గ్రంధ్యము చూ, రాజార్హమము; 2. ఆకాశము చూ, విన్ను.

కునాభి సం. వి ఇ. పుం. 1 వాతమండలి చూ, వాయువు, 2 నిధి చూ, లిబ్బి 2.

కునాశకము సం వి అ. పుం. 1. తీఁటుకసింద * చూ, సముద్రాంత, 2. పిన్నరేగటి దూలగొండి * చూ, స్వల్పదురాలభ.

కునికిపడు. ద్వ అ క్రి తూఁగిపడు: చూ, నిద్రించు

కునికిపాటు ద్వ వి తూఁగిపడుట చూ, ప్రమీల.

కును దే అ క్రి. తూఁగు చూ, నిగ్రించు.

కునుస్తు. వా. వి చూ, కునష్ఠి (రూ- కునుష్ఠు)

కున్న వై వి = కుణకః చూ, రూ- కూన (బిడ్డ — లక్ష్మీ. 5, ఆ 27)

కున్నఁడు వై వి = కుణకః బాలుఁడు చూ, శిశువు

కున్ననము సం వి అ న 1 గాజుచిప్ప చూ, పాత్రము 6, 2. పెద్దకుండ చూ, భాండము 3

కున్నారము సం వి అ న గాజుచిప్ప చూ, పాత్రము 6.

కుపసము వై. వి = కూర్పాసః రూ- కుప్పసము 1 పాముపొర చూ, సీదరము 3, 2 రవిక చూ, వస్త్రము, 3 అరచేట్టు, కాశీ 7, ఆ 40 చూ, వస్త్రము, 4 నిడుచేట్టు చూ, వస్త్రము.

కుపితుఁడు సం. విణ రూ-కోపితుఁడు, కోపి: చూ, రోషణుఁడు.

కుపిని సం వి న్ పుం. జాలరి చూ, వలఱేఁడు (పడవ నడపువాఁడని త్రికాండశేషము)

కుపీలువు. సం వి. ఉ. పుం 1 ఒకానొక చెట్టు చూ, కారస్కరము, 2. తిందుకము* చూ తుమికి

కుప్రాయము. సం విణ. కుత్సితము చూ, హీనము 1

కుప్రాయుఁడు. సం. విణ. జాత్యాచారాదులచేత నిందితుఁడు, కుత్సితుఁడు చూ, వ్యాధుఁడు 2

కుపోదకి సం. వి. ఈ స్త్రీ. ఉపోదకి * చూ బచ్చలి

కుప్ప దే. వి 1 వడ్లరాసి చూ, రాశి, 2 వంపఁబడిన వేళ్ళుగల పుడిసిలి చూ, పట్టిలి.

కుప్పఁగూర. దే వి కుప్పవడుట, భార. అశ్వ 1, ఆ 31, నిర్వ. 5, ఆ 88 రూ- కుప్పనఁగూర

కుప్పతిప్పలు జా. సమృద్ధి "అట్టినీవిత్తరి కుప్పతిప్పలుగా మోళ్ల దుముకులాడుచు నన్ను భక్షింపనోల్లక" (నీతిచంద్రిక-సంధి)

కుప్పితిలు. దే. అ. క్రి కుప్పగాఁజేయు, జై 5, ఆ. 57 చూ, రాసిపడు

కుప్పనఁగూర దే వి చూ, రూ- కుప్పఁగూర, భార, కర్ణ 2, ఆ 298, భో 7, ఆ 125

కుప్పము. దే వి 1 గ్రామము చూ, దేశము, 2 చెంబడివారిపల్లె చూ, దేశము

కుప్పవడు దే అ క్రి చూ, కుప్పతిలు

కుప్పవేత. వా, వి కోసినపనల నొకచోటచేర్చి బొంగరమువలె వేసిన రాశి (దనిగాదిని కోసిన వెంటనే నూర్చుట పాడుక)

కుప్పసము వై వి = కూర్పాసః చూ రూ- కుప్పసము (అరచేట్ట — ఆము 6, ఆ 6, నిడుచేట్ట — రా యు, కాం, అవిక.— ఆము 5, ఆ 104, సామయొక్క వైతోలు — జై 6, ఆ 42)

కుప్పి దే వి 1. అవాక్పుష్పి * చూ, సదాప, 2 పింగాణిచిప్ప చూ, పాత్రము 6, 3 గాజుగిన్నె, చూ, పాత్రము 6 (రూ-కుప్పియ-కుప్పె.)

కుప్పించు వై. అ క్రి = గుంభ. ఊపిరిపట్టు రామా 6, ఆ 93

కుప్పింపు దే వి లంకింపు చూ, లంఘు

కుప్పిగంతుకొను ద్వ అ క్రి దుముకు, భో 7, ఆ 39 చూ, లంఘించు.

కుప్పిగంతులు ద్వ వి బ బాలక్రీడావిశేషము, వి, పు. 7, ఆ. 202 చూ, బాలక్రీడ.

కుప్పిలు దే. వి. బ 1 ఒకానొక బాలికాక్రీడ చూ, బాలికాక్రీడ, అం 2 పాదక్రియలలో నొకటి చూ, పాదక్రియలు.

కుప్పియ వై వి= కూపి రూ- కుప్పె 1 పింగాణిచిప్ప చూ, పాత్రము 6, 2 గాజుగిన్నె చూ, పాత్రము 6, 3. గొడుగు మీఁదిగుబ్బ. చూ, గుబ్బ 2, 4 ఇత్తడిలోనగువానితోఁజేసి యెద్దుకొమ్ముకొనఁదగిల్చెడు గుబ్బ, 5 స్త్రీ శిరోభూషణము చూ, భూషణము 2, 6 తాంబూలపాత్రము చూ పాత్రము 6 7 గిండి చూ, భాండము 3, 8 కత్తియొఱయొక్క మొదటకట్టెడిభూషణము, అరడా

కుప్పె వై వి = —వై— (గాజుగిన్నె — పా 2, ఆ 53 స్త్రీ శిరోభూషణము — హంస 1, ఆ 276,)

కుప్పెంటు. దే వి చూ, ఋరితమంజరి* (పీనసపెచ్చి తగ్గించును)

కుప్పెకోల ద్వ వి ఖుదిరకము, భార. ద్రో 3, ఆ. 270 చూ, రిష్టి. 2 (చూ, బాణము.1)

కుప్యము సం వి అ న వెండిబంగారుఁదక్క తక్కిన రాగి కంచు మొదలైన లోహము చూ లోహము 1

కుప్రియుఁడు సం విణ జఘన్యుఁడు చూ కూదుడ్రుఁడు.

కుబరము సం. వి. అ పుం రూ- కూబరము పోలుకట్టె చూ, యుగంధరము

కుబుసము. వై వి 1 పాముపొర చూ, సీదరము 3, 2 అరచేట్టు. చూ, వస్త్రము 3. తలుపునకుఁ గ్రిందుమీఁదుల నుంచెడు కూచేము చూ, ఓలుమాను

కుబేరకము సం వి అ పుం నంది * చూ, నందివర్ధనము.

కుబేరము సం వి అ పుం 1 —వై—, 2 కుంకుమము చూ, వహ్నిశిఖము

కుబేరశిఖ అం శిఖలు అయిదింటిలో నొకటి చూ, శిఖలు

కుబేరాంశము అం. షష్ట్యంశములలో నొకటి చూ, షష్ట్యంశములు

కుబేరాక్షము సం వి అ పుం బాలక్రీడా విశేషము, పాండు 4, అ 134 చూ, బాలక్రీడ

కుబేరాక్షి సం. వి ఈ. స్త్రీ. 1 కలిగొట్టు* చూ, స్థాలి. 2, 2 తీఁగెకానుగు * చూ, శాదఘ్నము, 3 గచ్చ * చూ, సోమరాజి

కుబేరాచలము. సం. వి అ పుం కైలాసము చూ, పర్వతము.

కుబేరుఁడు సం వి అ పుం. 1. నవనిధుల కధిపతి, ధనదుఁడు చూ, శ్రీదుఁడు, 2 కోమటి చూ, వైశ్యుఁడు, విణ 3 కుమ్మరవాఁడు చూ, మృత్కారుఁడు, అం 4 దిగధిపతులలో నొకఁడు చూ, దిగధిపతులు

కుబ్జ సం. వి ఆ స్త్రీ 1 పొట్టియావు చూ, ధేనువు, 2 పటోలి * చూ, పొట్లి.

కుబ్జకంటకము. సం వి. అ పుం. తెల్లతుమ్మ* చూ, విట్ఖదిరము

కుబ్జకము. సం వి. అ. పుం 1. తినిశము * చూ, వంజులము 2, 2 ఒకానొక చెట్టు చూ, వృక్షము.

కుబ్జపుష్ప సం వి ఆ. స్త్రీ సల్లతీఁగె * చూ, తాంబూలవల్లిక

కుబ్జపుష్పి సం వి ఈ. స్త్రీ. సప్తల * చూ, విరజాజి.

కుబ్జము సం వి. అ. పుం 1. గజవిశేషము చూ, హస్తి, 2 పుష్ప వృక్షవిశేషము * చూ, వ్నాకము, 3 ఉత్తరేణి * చూ, శైఖరికము; 4 ఖడ్గము చూ, రిష్టి. 2

కుబ్జిక సం వి ఆ. స్త్రీ 1. వీణాతంత్రులవలనఁ బుట్టిన స్వరభేదము చూ, స్వరము 2, 2 సప్తల * చూ, విరజాజి, 3 = గొజ్జెంగి చూ, గొజ్జెఁగ

కుబ్జుఁడు సం విణ = గుజ్జు. మఱుగుజ్జు, గడులుఁడు చూ, వామనుఁడు (రొమ్మునగాని వీఁపునగాని కణితిగలవాఁడు)

కుబ్రము సం వి, అ. న. 1 వనము చూ, విపినము, 2 కుండలము చూ, భూషణము. 2, 3 తంతువు చూ, సూత్రము 1, 4 శరణము చూ, రక్షణము, 5 బండి చూ, శకటము 1

కుమడియొబ్రాహ్మణులు పా. చూ, కపూరిమొబ్రాహ్మణులు

కుమరము. అం దేశములు ఏఁబదియాఱింటిలో నొకటి చూ, దేశము.

కుమార సం వి ఆ. స్త్రీ. కుమారినది చూ, నది

కుమారకము సం వి అ. పుం తిక్తశాకము * చూ, శ్వేతపుష్పము.

కుమారకుఁడు. సం. వి. అ. పుం కుమారస్వామి చూ, స్కందుఁడు.

కుమారజీవము సం వి అ. పుం. అక్షఫలము * చూ, పుత్రజీవి.

కుమారపాలుఁడు సం. వి. అ. పుం. శాలివాహనుఁడను రాజు. చూ, రాజు. 1.

కుమారబ్రాహ్మణులు. పా. మైధిలులలో నొక తెగ వారు వీరిలో సామవేదులు కొందఱును శుక్లయజుర్వేదులు కొందఱును కలరు చూ, బ్రాహ్మణులు. (చూ, మైధిలులు)

కుమారభృత్య సం వి. ఆ. స్త్రీ గర్భవతిచర్య (సం. ప) —గర్భిణ్యవేక్షణము, బాలతంత్రము. (త్రికాండశేషము.)

కుమారము. సం వి అ. న. 1 చొక్కపు బంగారు: చూ, లోహము 1, పుం 2. గుఱ్ఱపుపిల్ల చూ, హయము, 3 చిలుక చూ, శుకము, 4 అవురుగడ్డి, వీరణము * చూ, తృణము. 1, 5 ఉలిమిరి * చూ, శ్వేతపుష్పము

కుమారయువు. సం. వి. ఉ పుం యువరాజు చూ, రాజు 1

కుమారలలిత (తిలక) పా ఒకానొక వృత్తము ఇది ఒక్కొక్క పాదమునకు జ, స, గ గురువులు గలదై ఏడవ ఛందస్సునందు బుట్టిన వృత్తము ఉదా —"సుమాయుధనిభాంగా, రమాహృదయనాథా, కుమారలలితా వృత్తమొప్పు జసగాప్తిన్" చూ, వృత్తము 1

కుమారవాహిని సం వి న్ పుం నెమలి చూ, మయూరము

కుమారవ్యాకరణము. అం వ్యాకరణములు తొమ్మిదింటిలో నొకటి చూ, వ్యాకరణములు

కుమారసంభవము అం. 1 ఇది కాళిదాస కృతకావ్యము చూ, కావ్యనాటకములు 2 కావ్యములయిదింటిలో నొకటి చూ, కావ్యములు

కుమారసువు సం. వి. ఊ. స్త్రీ. 1 గంగ చూ, నది, 2. గౌరి చూ, పార్వతి 1

కుమారస్వామి. సం వి న్. పుం =కొమరుసామి చూ, స్కందుఁడు.

కుమారారామము. అం. ఆరామము లయిదింటిలో నొకటి చూ, ఆరామములు.

కుమారి సం వి. ఈ స్త్రీ. 1 =కొమరిత చూ, పుత్రిక. 1, 2 కన్య, పెండ్లికాని ఎనిమిదేండ్ల పడుచు చూ, స్త్రీ, 3 దుర్గ చూ, పార్వతి 1, 4 సీతా [illegible] చూ, సీత, 5 కుమారీనది చూ, నది, 6 జంబూద్వీపము చూ, లంక 1, 7. నల్లపిచ్చుక అనఁడు ఊరపిచ్చుక (అని కొందఱు) చూ పిచ్చుక, 8 కలబంద * చూ, కలబంద, 9 చేమంతి * చూ, చేమంతి, 10 పిన్నగోరంట * చూ, మహాసహా, 11. సప్తల * చూ, విరజాజి.

కుమారిక సం వి ఆ స్త్రీ 1 బొండుమల్లె * చూ, వృత్తమల్లిక, 2 = కూఁతురు చూ, పుత్రిక 1, 3 కుమారికాతీర్థము

కుమారికె వై వి =కుమారీ చూ, పుత్రిక 1

కుమారిలు దే అ, క్రి కుములు, పా 1, ఆ 114 చూ, పొరలు

కుమారుఁడు సం వి అ పుం 1 = కొమరుసామి రూ- కుమారస్వామి చూ, స్కందుఁడు, 2 = కొమరుఁడు కొడుకు చూ, పుత్రుఁడు 1, 3. బాలుఁడు. (ఎనిమిదేండ్ల లోపు బాలుఁడు) చూ, శిశువు, 4 (నాటకోక్తియందు) యువరాజు చూ, రాజు 1, 5 ప్రెగ్గడ చూ, మంత్రి. 1, 6 గుఱ్ఱమును నడిపించెడువాఁడు చూ, అశ్వపాలకుఁడు, 7 పూర్వజైన విశేషము చూ, బుద్ధుఁడు 1

కుమారోపవాహము సం వి అ పుం. కోడి చూ, పుంజు

కుమాలకము సం వి అ పుం. సౌవీరదేశము చూ, దేశము

కుమి. దే వి రూ- కుమ్మి, ఒకరకము పాణక; ఆం, భా. ద్వి వై. 240 చూ, పంటసాల

కుముఖము. సం. వి అ పుం. పంది చూ, సూకరము

కుముటు. దే వి 1 ఒకరకమైన కంఠబిలమున నెత్తు వికారము: చూ, వాంతి, 2 కాసరోగము చూ, దగ్గు; అ. క్రి 3 ఒకరకమైన కంఠబిలమున వికారమెత్తు, డోకు చూ, వెడలఁగొట్టు

కుముత్తు సం విణ ద్ 1. పిసినిగొట్టు: చూ, లోభి, 2 సంతోషము లేనివాఁడు చూ, కుముదుఁడు

కుముద సం. వి ఆ స్త్రీ. 1 గుమ్మడు * చూ, మహాఫలము, 2 పేఁకు * చూ, మహాఫలము, 3 ఆఁడుయేనుఁగు చూ హస్తి; 4. ధాతకి * చూ, సుభిక్ష, 5 చూ, శాలపర్ణి *

కుముదక్రియ అం క్రియాంగములు పండ్రెండింటిలో నొకటి: చూ, క్రియాంగములు (చూ, అంగము. 9)

కుముదబాంధవము సం. వి అ పుం కర్పూగము చూ, సిరము.

కుముదబాంధవుఁడు సం వి అ పుం కలువవిందు చూ, చంద్రుఁడు.

కుముదము సం. వి అ న 1. ఎఱ్ఱతామర* చూ, పద్మము 1, 2 రూ- కుముద్వంతము, తెల్లకలువ * చూ, పద్మము 1, 3 బ్రహ్మజటయను ఓషధి * చూ, బ్రహ్మజట; 4. కనుగ్రుడ్డుచుట్టు నుండెడి తెల్లనిభాగము చూ, నేత్రము 1, పుం 5 నైరృతి దిక్కునందలి యేనుఁగు, దిగ్గజము చూ, హస్తి, 6 కుముదమను పాము చూ, సర్పము, 7 నిర్జలభూమి చూ భూమి 1, 8 శివుని శంఖము చూ, సంకు. 1, 9 గాలి చూ, వాయువు, 10. పీనుఁగు. చూ, శవము

కుముదవతి సం వి ఈ స్త్రీ 1. కుముద్వతీనది చూ,నది, 2 కలువలగుంపు చూ,పద్మము 1

కుముదవర్ణి. అం. అశ్వశాస్త్రమునందలి అనువర్ణములు పండ్రెండింటిలో నొకటి చూ, అనువర్ణములు

కుముదాత్ముఁడు. సం వి. అ. పుం ఒక్కానొక పితృదేవత చూ, యముఁడు

కుముదాధారము సం వి. అ పుం వాయులోకము చూ, లోకము 1.

కుముదాయితుఁడు సం వి అ పుం వేఁడివేలుపు చూ, సూర్యుఁడు

కుముదావాసము సం. వి అ పుం కుముదప్రాయదేశము చూ, దేశము

కుముది సం. వి. ఈ స్త్రీ 1 పినగుమ్ముడు * చూ, మహాఫలము, 2. పేఁకు* చూ, మహాఫలము (కొన్ని నిఘంటువులలో రెంటియందును భేదము గాన్పింపదయ్యె)

కుముదిక సం వి. ఆ. స్త్రీ. — పై. — (=గుమ్మడు)

కుముదిని. సం వి ఈ స్త్రీ 1 తెల్లకలువతీఁగె * చూ, పద్మము 1, కుముదములుగల దేశము (అని కొందఱు.), 2 కలువలుండే కొలను చూ, సరస్సు 1, 3 కలువలగుంపు చూ, పద్మము 1.

కుముదినీపతి సం వి ఇ పుం చందురుఁడు చూ, చంద్రుఁడు

కుముదుఁడు సం వి అ పుం 1 కుముదుఁడను కోఁతి చూ, వానరము, 2 కుముదుఁడను రక్కసుఁడు చూ, రాక్షసుఁడు 1, 3.యముని కొడుకు చూ, పుత్రుఁడు 1, 4 సంతసము లేనివాఁడు చూ, కుముత్తు 2

కుముదేశుఁడు సం వి అ పుం. చందురుఁడు చూ, చంద్రుఁడు

కుముద్వంతము. సం విణ (శ్ ఈ త్) తెల్లకలువలు తఱచుగాఁ గలది (దేశము) చూ, దేశము

కుముద్వతి. సం. వి. ఈ. స్త్రీ. 1. రూ-కుముదవతి- కుముదిని కుముదవతీ నది చూ, నది, 2 కలువలగుంపు చూ, పద్మము 1, 3 కలువలుండు సరస్సు చూ, సరస్సు 1, 4 తెల్ల కలువతీగె * చూ. పద్మము. 1. కుముదములుగల దేశము (అని కొందఱు), 5. కుశుని పెండ్లాము చూ, భార్య 1, అం. 6 శ్రుతులు ఇరువదిరెండింటిలో నొకటి చూ, శ్రుతులు.

కుములు దే అ క్రి లోలోపలఁ దపించు, కుమారిలు చూ, పొగులు

కుమోదకుఁడు సం వి అ పుం వెన్నుఁడు చూ, విష్ణువు

కుమ్మ దే వి. 1 ఊక నిప్పు చూ, నిప్పు, 2. నీరుపోసిన నిప్పు చూ, నిప్పు, 3. జ్వాల లేని నిప్పు చూ, నిప్పు

కుమ్మక్కు వా. వి 1 గూఢ పురాణి, రహస్యపు ఆలోచన, 2 దొమ్మి

కుమ్మర వై వి 1 =కుంభకారక కుండలు చేసి జీవించెడు జాతి "కుమ్మరవాఁడు, కుమ్మరది", 2 నలుపు చూ, వర్ణము 6

కుమ్మరగువ్వ. ద్వ వి ఖంజరీటము చూ, పిచ్చుక

కుమ్మరచెట్టు ద్వ వి కుమ్మరపానిక * చూ, కృష్ణముఁజము

కుమ్మరత ద్వ వి కుమ్మరది (సం ప) — కులాలి కుంభకారి.

కుమ్మరపురుగు వై వి ఒకానొక పురుగు చూ, గుమకీటము (మూర్ఖులకు, బాలపాపచిహ్నలకు పంచిది)

కుమ్మరపానిక ద్వ వి చూ, కుమ్మరచెట్టు *

కుమ్మరపొలిక ద్వ వి రూ- —వై—

కుమ్మరవాఁడు దే వి కుమ్మరి. చూ, మృత్కారుఁడు.

మ్మరసారె. దే. వి కులాలచక్రము

కుమ్మరసారెచుక్క ద్వ. వి విశాఖ చూ నక్షత్రము. 1

కుమ్మరసారెలు. దే వి బాలక్రీడా విశేషము. చూ, బాలక్రీడ

కుమ్మరి వై.వి (కుమ్మర + ఇ) కుమ్మరవాఁడు చూ, మృత్కారుఁడు

కుమ్మరించు దే ప్రే కుమ్మరిలఁజేయు

కృఛ్రము. సం వి అ న 1 కసటు చూ పాపము 1, 2 బాధ చూ, దుఃఖము, 3 సాంతపనాదికము, నటియు అతికృఛ్రము- అర్ధకృఛ్రములను గుఱించి యిదివరకు వ్రాయఁబడియె మిగత కృఛ్రములను వివరములును కొంతవఱకు నిచ్చుట తెలుపఁబడును.— 1 కృఛ్రాతికృఛ్రము — ఇరువదియొక్క దినములు పాలుత్రాగియుండుట, 2. చాంద్రాయణవ్రతము — వ్రతారంభమగు బహుళ పాడ్యమినాఁడు పదునాలుగు కబళములు భుజించి విదియమొదలుకొని క్రమముగ దినమునకొక కబళమువంతున తగ్గించుకొనుచువచ్చి అమవసనాఁడు యేమియుఁదినక ఉపవసింపవలయును శుక్ల పాడ్యమినాఁడు ఒకకబళము భుజించి విదియమొదలుకొని ఒక్కొక్క కబళమువంతున యెక్కువగ భుజించుచు పూర్ణిమతో వ్రతము సమాప్తినొందింపవలయును. ఇట్లు ఒక నెల ఆచరించుట చాంద్రాయణవ్రతము, కబళము= కోడిగ్రుడ్డంత పరిమాణము అంతకంటె యెక్కువగా గ్రహించినయెడల పుణ్యలోకప్రాప్తిగాని పాపనివారణముగాని కలుగఁజాలదు, 3. తప్తకృఛ్రము — మూఁడుదినములు వేఁడి నీరును, మూఁడుదినములు వేఁడి పాలును, మూఁడుదినములు వేఁడినేయియును త్రాగి మూఁడుదినములు నేమియుత్రాగక తినక ఉపవసించుట తప్తకృఛ్రమనంబడును ఆఱుపలములనీరును, మూఁడుపలముల పాలును, ఒకపలము నేయియు త్రాగవలయును, 4 త్రిరాత్రికృఛ్రము — మూఁడుదినములుపవసించుట, 5 పరాకకృఛ్రము — ఇతరచింతలులేక నియమాన్వితుఁడై పండ్రెండుదివసము లుపవసించుట, 6. ప్రాజాపత్యకృఛ్రము — మూఁడు దినములు ఉదయమునందు భుజించి మూఁడుదినములు సాయంకాలమునందుభుజించి మూఁడు దినములయాచితముగ లభించిన దానినిభుజించి మూఁడుదినములేమియుఁదినక ఉపవసించుట— ప్రాజాపత్యకృఛ్రమునకు ప్రత్యామ్నాయములు చెప్పఁబడుచున్నవి — ౧ దేవ్యయుతము ఒక ప్రత్యామ్నాయము దేవ్యయుతమనఁగా పదివేలపర్యాయములు గాయత్రిని జపించుట, ౨ ప్రాణాయామశతద్వయము రెండవ ప్రత్యామ్నాయము అనఁగా ఇన్నూఱుపర్యాయములు ప్రాణాయామములుచేయుట; ౩ పుణ్యతీర్థమునందు అనార్ద్రశిరస్నానమును పండ్రెండు పర్యాయములు చేయుట మూఁడవప్రత్యామ్నాయము అనార్ద్రశిరస్నానము అనఁగా ఒకపర్యాయము స్నానముచేసి తలయాఱినతరువాత మరలస్నానముచేయుట. ఇటుల పండ్రెండుపర్యాయములు చేయుట; ౪. రెండామడ దూరమందున్న పుణ్యతీర్థమునకు యాత్రార్థముపోవుట యీనాలుగునూ కృఛ్రమునకు ప్రత్యామ్నాయములు; 7 సాంతపనకృఛ్రము — గోమూత్రము, గోమయము, గోక్షీరము, పెరుగు, నెయ్యి, కుశోదకము వీనిని క్రమముగ ఒక్కొక్క దినమునందు భుజించి యేడవనాఁడేమియు తినక ఉపవసించుట సాంతపనకృఛ్రమనంబడును, ఇంకను

పాదకృచ్ఛ్రము, త్రిపాదకృచ్ఛ్రము మున్నగు అంతర్భాగములును అందలకు ప్రాయశ్చిత్తములును విశేషించికలవు. కొంతవఱకు కాయా తావులందు చూడనగును, పంచగవ్యమును అందలి వివరణముఁగూడనిచ్చట అనవసరమైనను విషయ మొక చోటనే సుబోధకముగనుండుటకు వివరింపఁబడును.—పంచగవ్యము — గోమూత్రము, గోమయము, గోక్షీరము, గోదధి గోఘృతము, కుశోదకము అను నీయాఱుచేరిన దానికి నామము ఇది పవిత్రమైనది పాపములశోధించును. కృష్ణవర్ణముగలగోవుయొక్క మూత్రమును, శ్వేతవర్ణముగల గోవుయొక్క గోమయమును, తామ్రవర్ణముగలగోవుయొక్క పాలును, రక్తవర్ణముగల గోవుయొక్క పెరుగును, కపిలవర్ణముగల గోవుయొక్క నేతిని పంచగవ్యమునకు గ్రహింపవలయును ఇటుల ప్రత్యేకవర్ణములుగల గోవులు లభింపనియెడల గోమూత్రాదులైనద్రవ్యములను కేవలకపిల వర్ణముగలగోవుయొక్కసంబంధములేనివానినే గ్రహింపవలయును గోమూత్రమును ఒక పలమును, గోమయమును అంగుష్ఠార్ధమును, గోక్షీరము యేడుపలములును, గోదధిని మూఁడుపలములును, గోఘృతమును ఒకపలమును, కుశోదకమును ఒకపలమును పంచగవ్యము నిమిత్తము గ్రహింపవలయును, గాయత్రీ మంత్రముతో గోమూత్రమును "గంధద్వారాందురాధర్షాం" అను మంత్రముతో గోమయమును, 'ఆప్యాయస్వ' అనుమంత్రముతో క్షీరమును దధిక్రావ్ణోఅకారిషం' అను మంత్రముతో పెరుగును, 'శుక్రమసి' అనుమంత్రముతో ఆజ్యమును, 'దేవస్యత్వా' అనుమంత్రముతో కుశోదకమును గ్రహించి వీనినన్నిటిని అగ్ని సన్నిధిని ఉంచవలయును. ఈద్రవ్య [illegible] మును "ఆపోహిష్ఠా" అను ఋక్కుతో గలిపి "మానస్తోకే" అనియెడి మంత్రముతో అభిమంత్రింపవలయును ఈపంచగవ్యమును యేడింటికి తక్కువకాకట్టియు, కొనలుకలిగినట్టియు చిలుకరంగు కలిగినట్టియు, దర్భలతో గ్రహించి యథాశాస్త్రముగ పంచగవ్యమును హోమము చేయవలయును "ఇరావతీ ఇదంవిష్ణుర్విచక్రమే, మానస్తోకే, శమగ్నిరగ్నిభిః" అనెడి మంత్రచతుష్టయముతో హోమ మొనర్చి హోమముచేయఁగా మిగిలిన పంచగవ్యమును బ్రాహ్మణులు త్రాగుదురు. ఆపంచగవ్యముంచిన పాత్రమునందు గోమూత్రాదికమును కలుపుట యెత్తుట మున్నగునవియన్నియు ప్రణవపూర్వకముగనే ఆచరింపవలయును ప్రజ్వలించునట్టి యగ్నిహోత్రము ఎండినట్టి కట్టెలనెటుల దహించునో అటేవిధముగా బ్రహ్మకూర్చము(పంచగవ్యము) యొక్క ప్రాశనము సకలప్రాణులదేహమునందుండు త్వగస్థిసంబంధమగు పాపజాలమును దహించును లోకత్రయమునందుండు దేవతలు ఈపంచగవ్యము నధిష్ఠించియున్నారు, కావున ఇయ్యది పవిత్రమగుచున్నది వరుణుఁడు గోమూత్రమునందును, గోమయమునందు అగ్నియును, దధియందువాయువును, క్షీరమునందు చంద్రుఁడును, నేతియందు సూర్యుఁడును ప్రవేశించియున్నారు కావునపంచగవ్యముసర్వదేవతామయము అని పరాశరస్మృతి మున్నగునవి చెప్పుచున్నవి) చూ, కృచ్ఛ్రాతికృచ్ఛ్రము, చాంద్రాయణవ్రతము, తప్తకృచ్ఛ్రము, త్రిరాత్రకృచ్ఛ్రము, పరాకకృచ్ఛ్రము, ప్రాజాపత్యకృచ్ఛ్రము సాంతపనకృచ్ఛ్రము, పంచగవ్యము

కృచ్ఛ్రాతికృచ్ఛ్రము. పా ఇరువదియొక్క దినములు పాలుత్రాగియుండుట అన్నకు పెండ్లి కాకయున్నప్పుడు అతనియనుమతి లేకయే పెండ్లాడిన తమ్మునకు (పరివేత్త) పిల్లనిచ్చిన

కన్యాదాతకు యీప్రాయశ్చిత్తమువిధింపఁబడి యున్నది చూ, కృఛ్రము.

కృఛ్రారి సం. వి. ఇ పుం చూ, బిల్వాంతర*

కృఛ్రార్ధము పా చూ అర్ధకృఛ్రము

కృణువు సం వి ఉ పుం చిత్రకారుఁడు చూ, చిత్రకరుఁడు

కృతకము సం విణ. 1 మనుష్యులచేఁ జేయఁబడినది చూ, కృత్రిమము, (తె ప) — ఏలి, 2. బిడాలవణము చూ, లవణము. 1.

కృతకర్మ సం విణ (న్ ఈ. న్) నేర్పరి చూ, సమర్థుఁడు

కృతకిస్మయుఁడు సం విణ —సై—

కృతకాద్రి సం వి ఇ పుం క్రీడించుటకొఱకు నేర్పఱుపఁబడిన కొండ చేఁతిగట్టు చూ పర్వతము

కృతకృత్యుఁడు. సం విణ నెఱవేఱిన పని లవాఁడు చూ, సుకృతి 1

కృతకోటి సం వి ఇ. పుం 1 కాశ్యపముని. చూ, ముని 1, 2 ఉపవర్షముని చూ, ముని. 1

కృతగంధ సం వి ఆ స్త్రీ కందారి * చూ, దుష్టావేశ

కృతఘ్నుఁడు సం. విణ. చేసినమేలు మఱచినవాఁడు

కృతచ్ఛిద్ర సం వి ఆ. స్త్రీ. కోశాతకి * చూ, బీఱ. 2

కృతజిహ్వము సం. వి అ పుం గర్భండము * చూ, పుత్రజీవి

కృతజ్ఞము సం. వి. అ. పుం. కుక్క చూ, శునకము

కృతజ్ఞుఁడు సం. విణ.చేసినమేలుతలఁచువాఁడు చూ, శుభంకరుఁడు.

కృతత్ర. సం వి. ఆ. స్త్రీ త్రాయమాణ *. చూ, వార్షికము 1

కృతత్రాణ సం వి. ఆ స్త్రీ.కలుఁగానుగు*. చూ, వార్షికము. 1

కృతపడు. మి అ క్రి (కృతము + పడు) 1.కడచు భార. కర్ణ 1, అ 226 చూ,గతించు, 2 విడఁబడు మార్క 1, అ 97 చూ, విరియు 5

కృతపుంఖుఁడు సం విణ. గుఱితప్పకయేయువాఁడు చూ, సూటికాఁడు 2.

కృతఫలము సం వి అ న,తక్కలిపండు చూ, వైజయంతి

కృతమాల సం వి. ఆ స్త్రీ. మలయపర్వతము నఁబుట్టిన కృతమాలయనునది చూ, నది..

కృతమాలకము సం వి. అ పుం 1.నల్లగుడ్లగూబ చూ, సకినంపుఁబులుఁగు 2 రేల* చూ, ఱేల.

కృతమాలము సం వి అ. పుం ఆరగ్వధము * చూ, ఱేల

కృతము సం. వి అ న. 1. యుగములు నాలుగింటిలో మొదటిది చూ, యుగములు, 2 జాతకగ్రంథములంబట్టి— కృతయుగంబున గర్భాధానలగ్నమే జన్మలగ్నము (చూ, జన్మలగ్నసమయము), క్రి విణ 2. పెల్లు చూ, హెచ్చు 2, విణ 3. చేయఁబడినది చూ, వ్యాపారము 1, 4 నొప్పింపఁబడినది చూ, హింసితము

కృతముఖుఁడు సం విణ 1 నేర్పరి చూ, సమర్థుఁడు, 2 కృతపుంఖుఁడు చూ, సూటికాఁడు 2

కృతమూలకము. సం వి. అ. పుం నల్లగుడ్లగూబ చూ, సకినంపుఁబులుఁగు.

కృతయుగము అం చూ, కృతము 1-2.

కృతలక్షణుఁడు సం విణ గుణములఁజేతఁబ్రసిద్ధిఁజెందినవాఁడు చూ, సరస్వతుఁడు. 3

కృతవేదన సం. వి ఆ స్త్రీ. చేఁతిబీఱ * చూ, బీఱ 2

కృతశ్రమము సం విణ. మహోత్సాహము చూ, సంతోషము.

కృతసాక్షులు. అం. లిఖితుఁడు, స్మారితుఁడు, యదృచ్ఛాభిజ్ఞుఁడు, గూఢుఁడు, ఉత్తరుఁడు. 5

కృతసాపత్నిక. సం. వి ఆ స్త్రీ మొదటి పెండ్లాము చూ, భార్య

కృతహస్తుఁడు. సం. వి అ పుం. 1 గురితప్పక యేయువాఁడు చూ, నూటికాఁడు 2, 2 నేర్పరి చూ, సమర్థుఁడు.

కృతాంత సం. వి ఆ స్త్రీ. రేణుకయనుగంధద్రవ్యము చూ, రాజార్హము.

కృతాంతజనకుఁడు సం. వి. అ పుం ఇనుఁడు చూ, సూర్యుఁడు

కృతాంతము సం. వి. అ. న 1 అశుభకర్మము చూ, దుశతి, 2 భాగ్యము చూ, సంపత్తి, 3 స్థిరమైనపక్షము చూ, సిద్ధాంతము 1

కృతాంతుఁడు. సం. వి అ పుం 1. జముఁడు చూ, యముఁడు, 2 ధూర్తుఁడు చూ, వ్యాధుఁడు. 2

కృతార్థుఁడు, సం. విణ ధన్యుఁడు చూ, సుకృతి 1

కృతాలయము సం వి అ. పుం కప్ప చూ, మండూకము. 1

కృతి సం వి ఇ స్త్రీ. 1 ఇరువది చూ, వింశతి, 2 వాగ్విషయకర్మ చూ, ఉత్తరప్రత్యుత్తరములు, 3 ప్రయత్నము చూ, యత్నము, 4. వర్గగణితము చూ, వర్గు; 5 చేయుట చూ, వ్యాపారము 1, 6 నొప్పించుట చూ, దుఃఖము, 7. ప్రబంధము చూ, పుస్తకము, న్. పుం 8 చేదువరి చూ, విద్వాంసుఁడు, విణ 9 ధన్యుఁడు చూ, సుకృతి 1, 10 నేర్పరి చూ, సమర్థుఁడు, అం. 11 ఛందస్సులు ఇరువదియాఱింటిలో నొకటి చూ, ఛందస్సులు, 12. సప్తసంతానములలో నొకటి. చూ, సంతానములు. (చూ, ప్రబంధము) (చూ, కావ్యము)

కృతికరుఁడు సం. వి అ. పుం రావణుఁడు చూ, రాక్షసుఁడు. 1.

కృతికర్త. పా గ్రంథము విరచించినవాఁడు, కవి (చూ, కవులు) — కవులు యేడువిధములైరి. వివేకి, వాచక, రౌచిక, ఆర్థిక, శిల్పక, భూషణార్థి, మార్దవానుగులు. (వివేకి గణయతిప్రాస శబ్దార్థజ్ఞాని, అనుప్రాసబంధినియమములనెఱింగి చెప్పువాఁడు వాచకుఁడు, మృదుమధురముగఁ గవిత రచించువాఁడు రౌచికుఁడు, మితశబ్దములలో విపులార్థమిముడ్చువాఁడు ఆర్థికుఁడు, యమకాదులఁ జెప్పువాఁడు శిల్పకుఁడు, అలంకారములఁ బొంగుపఱచెడివాఁడు భూషణార్థి మృదుపదములలోనే విరశార్థమును గసమునుజూపువాఁడు మార్దవానుగుఁడు.) (చూ, కావ్యనాటకములు కావ్యము)

కృతిపతి సం వి ఇ పుం గ్రంథమునఁ కితమందిన వాఁడు

కృతిభర్త. సం వి ఋ. పుం — పై — (స్త్రీలింగమందు — కృతిభర్త్రి)

కృతుఁడు సం వి అ పుం. కసుపుకూటివాఁడు చూ, జిఘుత్సువు

కృత్తము సం విణ 1. ఛేదింపఁబడినది చూ, ఛేదితము, 2 కోయఁబడినది చూ, వృక్ణము

కృత్తి సం వి ఇ స్త్రీ 1 చర్మము చూ, తోలు. 1, 2 ఒకానొకదేవత చూ, వేలుపు, 3 చెట్టుపైపట్ట చూ పట్ట 1, 4 బుజపత్రి * చూ, భూర్జము, 5 కత్తిరించడము చూ, ఛేదనము

కృత్తిక సం. వి ఆ స్త్రీ = కత్తెర- కార్తి (ఆఱు నక్షత్రములు కలిసి మంగలికత్తివలె నుండును) ఇరువదియేడు నక్షత్రములలో నొకటి చూ, నక్షత్రము 1 (కృత్తియని విశ్వకోశము), 2. = కిత్తి- కిత్తు. అగ్ని చూ, నిప్పు.

కృత్తికాసుతుఁడు సం వి అ పుం. కుమారస్వామి చూ, స్కందుఁడు.

కృత్తివాసుఁడు సం వి స్ పుం. ముక్కంటి చూ, శివుఁడు

కృత్నువు సం. వి ఉ పుం శిల్పి చూ స్వర్ణకారుఁడు

కృత్య. సం వి. ఆ స్త్రీ. 1 చేయుట చూ, వ్యాపారము. 1, 2 ఒకానొక దేవత చూ వేలుపు, 3 రచించినముగ్గు చూ, రంగవల్లి

కృత్యము సం. వి. అ న. 1. పని చూ, వ్యాపారము 1, విణ 2 ధనాదులచే భేదింపఁదగినది (శత్రుగృహాది)

కృత్యుఁడు సం విణ. కుపితుఁడు చూ, రోషణుఁడు

కృత్రిమ సం వి. ఆ. స్త్రీ 1.గజపిప్పలి* చూ, పిప్పలి 1, 2 రసవాదమువలనఁ జేసిన వెండి. చూ, లోహము 1.

కృత్రిమకము సం. వి. అ. పుం తురుష్కమను గ్రంథ్యము చూ, రాజావర్తము.

కృత్రిమధూపకము సం వి అ పుం అనేకపరిమళవస్తువులు కూర్చిచేసినధూపద్రవ్యము చూ, వాసన.

కృత్రిమము. సం వి అ. న. 1.కృత్రిమపు ఉప్పు, బిడాలవణము- కాచలవణము (అనికొందఱు). చూ, లవణము 1, 2 చిల్లపడ్డి * చూ సల్లకి, పుం 3 జవాదియను గంధద్రవ్యము చూ. రాజావర్తము, 4 తురుష్కమను గంధద్రవ్యము చూ, రాజావర్తము, 5 శైలము చూ, రసాంజనము, 6 రతిబంధవిశేషము చూ, రతిబంధము, విణ 7 మనుష్యులచేఁ జేయఁబడినది, ఏలి చూ, కృతకము 1

కృత్రిముఁడు సం విణ 1 చూ, కపటి. 1. 2 క్రీతుఁడు: చూ, పుత్రుఁడు 1, అం 3 పుత్రులు నలుగురిలో నొకఁడు : చూ, పుత్రులు, 4. పుత్రులు పండ్రెండుగురిలో నొకఁడు చూ, పుత్రులు.

కృత్సము సం వి అ. న జలము చూ, నీరు.1.

కృత్స్నము సం వి అ న. 1 కడుపు. చూ, భ్రూణము 1, 2. జలము చూ, నీరు. 1, విణ 3 అంతయు. చూ, సర్వము

కృదంతము పా ధాతువులవలనఁగలుగు నామవాచకములు కృదంతములు.

కృదరము సం వి అ న ధాన్యాదిగృహము: చూ, పంటసాల, (చూ, సదనము. 1)

కృద్ధ. అం. గాంధర్వవేదమునందలి భావాధ్యాయప్రమేయములోని దృష్టులు ముప్పదియారింటి లో నొకటి చూ, దృష్టులు.

కృప సం వి ఆ స్త్రీ 1. కనికరము చూ, దయ, 2. దయారసము చూ, కరుణము.2

కృపణధనన్యాయము పా లోభివాని సొమ్ము పరుల పాలగుననువిధము.

కృపణము సం వి అ. పుం. 1. కీటకము చూ, పురుగు, విణ. 2 కుటిలమైనది

కృపణుఁడు సం, విణ. 1 పిసినిగొట్టు చూ, లోభి, 2. కుత్సితుఁడు చూ, వ్యాధుఁడు 2

కృపాణకము సం వి. అ పుం కత్తి-పెద్దకత్తి చూ, రిష్టి 2

కృపాణము సం వి. అ పుం —పై—

కృపాణి సం వి. ఈ. స్త్రీ 1 —పై—; 2 , త్తెర చూ, బాణము 1

కృపాణిక సం వి ఆ స్త్రీ పెద్దకత్తి చూ, రిష్టి 2.

కృపాద్వైతుఁడు సం వి.అ పుం బుద్ధదేవుఁడు. చూ, బుద్ధుఁడు.

కృపాళువు సం విణ ఉ కనికరముగలవాఁడు చూ, దయాళువు

కృపి. సం వి ఈ స్త్రీ. ద్రోణుని పెండ్లాము. చూ, భార్య. 1.

కృపీటకము. సం. వి. అ. న. కచుష్ఠ చూ, భూర్జ్రము. 1

కృపీటము. సం. వి. అ. న. 1 —పై—, 2 జలము చూ, నీరు 1, 3. అడవి చూ, విపినము, 4 చిదుగు చూ, సమిధ.

కృపీటపాలము. సం. వి. అ. న. 1 ఓడతెడ్డు, కేనిపాతము చూ, పీలి 2, పుం. 2 కడలి చూ, సముద్రము; 3 గాలి చూ, వాయువు

కృపీటయోని. సం. వి. ఇ. పుం. అగ్ని చూ, నిప్పు

కృపీసుతుఁడు. సం. వి. అ. పుం. అశ్వత్థామ చూ, ద్రోణాయనుఁడు

కృపుఁడు. సం. వి. అ. పుం. ద్రోణునిమఱఁది, (వ్యాసమహర్షి యనివిశ్వకోశము)

కృమి. సం. వి. ఇ. పుం. 1 కీటకము చూ, పురుగు, 2. చెట్లమీఁది నల్లపురుగు చూ, పురుగు, 3 లత్తుక చూ, లక్క

కృమికంటకము. సం. వి. అ. న. 1 క్రిమిఘ్నము* చూ, వాయువిళంగము, 2 చిత్రమూలము* చూ, వహ్నిసంజ్ఞికము, 3 ఉదుంబరము * చూ, మేడి.

కృమిఘ్న. సం. వి. ఆ. స్త్రీ. పసుపు చూ, వర్ణము 6

కృమిఘ్నము. సం. వి. అ. పుం. 1 విడంగము చూ, వాయువిళంగము, 2 నీరుల్లి * చూ, పలాండువు, 3. లశునము * చూ, వెల్లుల్లి, 4 పారిభద్రము * చూ, సూక్ష్మవాసవు, 5 జీడి * చూ, భల్లాతకి

కృమిఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. విడంగము* చూ, వాయువిళంగము.

కృమిజ. సం. వి. ఆ. స్త్రీ. లత్తుక చూ, లక్క

కృమిజగ్ధము. సం. వి. అ. న. అగురు చూ, రాజార్హము

కృమిజము. సం. వి. అ. న. —పై—

కృమిరిపువు. సం. వి. ఉ. పుం. విడంగము* చూ, వాయువిళంగము

కృమిశుక్తి. సం. వి. ఇ. స్త్రీ. జలశుక్తి చూ, సంకు. 1

కృమిశైలకము. సం. వి. అ. పుం. పుట్ట చూ, వల్మీకము.

కృమిలకము. సం. వి. అ. న. వనముద్గము * పెసర

కృవి. సం. వి. ఇ. పుం. తంతువాయుఁడు చూ, సాలెవాఁడు

కృశనము. అం. శస్త్రములలో నొకటి చూ, శస్త్రములు (చూ, బాణము 1)

కృశము. సం. విణ. 1 అల్పము చూ, స్వల్పము, 2 బక్కచిల్లినది చూ, బక్క, 3 సన్నము చూ, సూక్ష్మము 4

కృశమైనకడుపు. పా. ఉత్తమస్త్రీ సామాన్య లక్షణములలో నొకటి (పుత్రభోగభాగ్య సుఖములనుభవించును) చూ, ఉత్తమ స్త్రీ సామాన్యలక్షణములు

కృశాంగి. సం. వి. ఈ. స్త్రీ. 1 అంకోలగిరి * చూ, ప్రియంగువు, విణ. 2 బక్కచిల్లినది (ఆఁడుది) చూ, స్త్రీ

కృశానురేతసుఁడు. సం. వి. స. పుం. ముక్కంటి చూ, శివుఁడు.

కృశానువు. సం. వి. ఉ. పుం. అగ్ని చూ, నిప్పు

కృశాశ్వి. సం. వి. న్. పుం. మేళముకట్టుకొని జీవించువాఁడు చూ, శైలూషుఁడు

కృశించు. సం. అ. క్రి. 1 బక్కచిల్లు చూ, సాటుసాటువోవు, 2 సన్నగిల్లు చూ, సన్నవాఱు

కృషకము. సం. వి. అ. పుం. రూ- కృషికము. ఫాలము చూ, కఱుగోల

కృషకుఁడు. సం. వి. అ. పుం. దున్నువాఁడు చూ, వ్యవసాయి (రూ- కృషికుఁడు- కర్షకుఁడు- కార్షకుఁడు- కార్షికుఁడు)

కృపాణుఁడు. సం వి. అ పుం —పై—

కృపాణువు. సం వి. అ. పుం చూ, కృశానువు.

కృషి. సం వి ఇ స్త్రీ. 1 =కరిసనము, కిసుక చూ, వ్యవసాయము అం 2 మనుజవృత్తులు నాలుగింటిలో నొకటి చూ, మనుజవృత్తులు. 3 అర్థవేదములోని అష్టవర్గములో నొకటి. చూ, అష్టవర్గము, 4 చతుష్షష్టి విద్యావివరణములలోని అర్థవేదము (యజుర్వేదోపవేదము) కృషియనఁగా —భూమియందున్న పైరుఁబెట్టుటకు నిర్ణయసింధువు, సస్యానందము, రెట్టమతశాస్త్రము మొదలగు గ్రంథములు గలవనియు, వానియందు వర్షలక్షణాదులు దెలుపఁబడి యున్నవనియు, వాణిజ్యము వ్యవహారము చేయునప్పుడు ధాన్యాదులఁ గొను కాలము, విక్రయకాలము, లాభవిధి, విక్రయనిషేధవస్తు వివరణములు గలవనియు దెలుపఁబడి యున్నవి) చూ, ఉపవిద్యలు

కృషికము. సం. వి అ పుం, న చూ, రూ—కృషకము.

కృషికుఁడు సం వి అ పుం 1 దున్నువాఁడు చూ వ్యవసాయి, విణ 2 దున్నుకొని జీవించువాఁడు చూ వ్యవసాయి

కృషిబలుఁడు సం. విణ దున్నుకొని జీవించువాఁడు చూ, వ్యవసాయి

కృషీవలము సం విణ కాకిదొండ * చూ, దొండ

కృషీవలుఁడు చూ, కృషికుఁడు

కృష్కరుఁడు సం వి అ పుం ముక్కంటి చూ, శివుఁడు.

కృష్టము సం. విణ 1. సీత్యము ఒకసారి దున్నఁబడనది (నేల) చూ, భూమి. 1, 2 ఈడ్వఁబడినది

కృష్టపచ్యము సం విణ వ్రీహిధాన్యము చూ ధాన్యము.

కృష్టపాక్యము సం. విణ చూ, కృష్టపచ్యము.

కృష్టి సం. వి ఇ స్త్రీ 1 దుక్కి చూ, కృషి. 1; పుం 2 చేదువ చూ, విద్వాంసుఁడు.

కృష్ణ సం వి ఆ స్త్రీ 1 కృష్ణానది చూ, నది, 2 యమునానది చూ, నది, 3. ద్రౌపది: చూ, స్త్రీ, 4 ద్రాక్ష * చూ, స్వాదుఫల, 5 నీలి * చూ, రంజని, 6 శొండి * చూ, పిప్పలి 1; 7 జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ (అని కొందఱు)* చూ, సుషవి, 8. కృష్ణతులసి*: చూ, తులసి, 9 నల్లగలిజేరు *, చూ, వర్షకేతువు, 10 గుమ్ముడు* చూ, మహాఫలము; 11 అశోక * చూ, శసలాదని 1, 12 మామెన * చూ, శారిబ, 13 నల్లావలు * చూ, సర్షపము, 14 పర్పటి, ఉత్తరదేశపు సుగంధిద్రవ్యము చూ రాజార్హము, 15 కాకోలి *: చూ, వాయసోలి, 16 కారుగచ్చ* చూ, సోమరాజి, 17 గుగుగు * చూ, హస్తిని

కృష్ణకందము సం వి. అ న. ఎఱ్ఱకలువ * చూ, పద్మము 1

కృష్ణకర్ణామృతము పా ఈ గ్రంథము లీలాశుకుఁడు వ్రాసెను చూ, కావ్యనాటకములు

కృష్ణకర్ముఁడు సం. విణ (న్ ఈ న్) దురాచారుఁడు చూ, వ్యాధుఁడు. 2

కృష్ణకళ్యాణము పా ఈ గ్రంథమునకు కర్త అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి (19 శతాబ్ది)

కృష్ణకాంభోజి సం వి ఈ స్త్రీ నల్లగురివెంద* చూ, ఉలాబీజము.

కృష్ణకాకము. సం వి అ పుం బొంతకాకి చూ, వాయసము. 1

కృష్ణకాష్ఠము. సం వి. అ, న కాలాగురువు చూ, రాజార్హము

కృష్ణకోహలుఁడు సం. వి. అ పుం జూదరి చూ, పందెకాఁడు,

కృష్ణగంధ సం వి. ఆ స్త్రీ 1. మునగ* చూ, శిగ్రువు 1, 2 కంకుష్ఠము*· చూ, స్వర్ణక్షీరిణి.

కృష్ణగర్భము. సం. వి అ పుం కట్ఫలము *. చూ, మహాఫలము

కృష్ణచంచుకము సం వి. అ. పుం చణకము* చూ, సెనగలు

కృష్ణచూడిక సం వి. ఆ స్త్రీ గురివెంద * చూ, తులాబీజము.

కృష్ణచూర్ణము. సం వి. అ న లోహమలము చూ, లోహము 1.

కృష్ణజన్మఖండము పా. ఈగ్రంథము గోపీనాథ వేంకటకవిరచించెను. (19 శతాబ్ది.)

కృష్ణజట. సం వి ఆ స్త్రీ జటామాంసి * చూ, మాంసి 1

కృష్ణజన్మస్థానము వా వి. బంధనాలయము 1, 2 శ్రీకృష్ణుడు పుట్టినచోటు

కృష్ణజీరకము, సం వి అ పుం నల్లజీలకఱ్ఱ * చూ, సుషవి 2

కృష్ణతండుల సం వి ఆ స్త్రీ త్రిపుట * చూ, బొల్లిబూసర

కృష్ణతామ్రము సం వి అ న. గోశీర్షచందనము చూ, చందన

కృష్ణతారము. సం వి అ పుం జింక చూ, హరిణము. 1.

కృష్ణతాలము సం వి అ పుం తమాలము * చూ, శ్వేతపుష్పము

కృష్ణతాలువి సం వి ఉ న. ద్వి దారిద్ర్యవతి యొక్క లక్షణము' చూ, లక్షణము 1.

కృష్ణతులసి సం. వి ఈ. స్త్రీ నల్లతొళసి * చూ, తులసి

కృష్ణత్రివృత. సం. వి. ఆ. స్త్రీ. నల్లతెగడ * చూ, సర్వానుభూతి.

కృష్ణదేహము సం వి అ పుం. తుమ్మెద· చూ భ్రమరము 1

కృష్ణద్వైపాయనుడు సం వి. అ పుం వేదవ్యాసుడు చూ, ముని. 1

కృష్ణధుత్తూరకము సం వి అ పుం నల్లఉమ్మెత్త * చూ, హాలాపుష్పము.

కృష్ణనామకము సం వి అ న బిడాలవణము చూ, లవణము 1

కృష్ణనింబము సం వి అ పుం కరివేప * చూ, బల

కృష్ణపక్షచతుర్దశి. అం పర్వములు అయిదింటిలో నొకటి చూ, పర్వములు.

కృష్ణపక్షతిథులు అం చూ, తిథులు

కృష్ణపక్షము. సం వి అ పుం 1 కటిపక్కము చూ, పక్షము 1, అం. 2 పక్షములు రెండింటిలో నొకటి చూ, పక్షములు

కృష్ణపక్షాష్టమి అం. పర్వములు అయిదింటిలో నొకటి చూ, పర్వములు

కృష్ణపర్ణము సం వి అ పుం. పెద్దమ్రింగ* చూ, శ్వసనము.

కృష్ణపర్ణి. సం వి ఈ. స్త్రీ కొలతులసి * చూ, తులసి

కృష్ణపాకఫలము సం వి అ పుం. కలివె * చూ, సామ్లపుష్పఫల (కృష్ణపాకఫల అని కొందఱు,)

కృష్ణపాకము. సం వి అ పుం. —పై.—

కృష్ణపాకి సం వి ఈ. స్త్రీ. నల్లగురిగింజ * చూ, తులాబీజము

కృష్ణపింగళ సం వి ఆ. స్త్రీ గౌరి చూ, పార్వతి. 1

కృష్ణపిండీతకము సం వి అ పుం. నల్లమ్రంగ* చూ శ్వసనము

కృష్ణపిండీకము సం. వి. అ పుం —పై.—

కృష్ణపిపీలి. సం వి. ఈ. స్త్రీ. నల్లచీమ· చూ, పిపీలిక.

కృష్ణపులంగవము సం వి. అ పుం పెద్దకండ చీమ చూ, పిపీలిక.

కృష్ణపుష్పము సం. వి అ. పుం చూ, కృష్ణ ధుత్తూరకము*.

కృష్ణపుష్పి సం. వి ఈ. స్త్రీ. అంకోలగిరి * చూ, పేరింకణము

కృష్ణపుష్పిక సం వి. అ స్త్రీ చూ, కృష్ణ పుష్పము

కృష్ణఫల సం. వి ఆ. స్త్రీ. కౌరుగచ్చ* చూ, సోమరాజి

కృష్ణఫలపాకము సం. వి. అ పుం ఓంకిపండు చూ, సాఫ్లుపుష్పఫల

కృష్ణఫలము సం వి అ. న 1 తక్కోల * చూ, వైజయంతి, పుం 2 ఓంకపండు చూ, సాఫ్లుపుష్పఫల, 3 చూ, ఏంకిపండు 2

కృష్ణఖలి సం వి ఈ. స్త్రీ చూ కృష్ణఫల*

కృష్ణబర్బరకము సం వి అ. పుం. చిఱుతేకు* చూ, బారంగి

కృష్ణబీజము సం వి అ. న 1 కాలింగము * చూ, పుచ్చ, పుం 2. కుంకుడు * చూ, ఫేనిలము 2, 3. ఎఱ్ఱమునగ* చూ, శిగ్రువు 1

కృష్ణభూపాలీయము పా. ఈగ్రంథమునకు కర్త చంద్రికవి (19 శతాబ్ది)

కృష్ణభూమి సం వి ఇ స్త్రీ. నల్లనేల చూ, భూమి. 1

కృష్ణభూమిజ సం వి. అ స్త్రీ. గోమూత్రిక* చూ, తృణము 1

కృష్ణభేద. సం వి ఆ స్త్రీ రూ-కృష్ణభేది, కటుకరోహిణి * చూ, కటులాదని. 1

కృష్ణభేది సం. వి ఈ స్త్రీ —పై—

కృష్ణభోజిసుడు సం వి అ పుం జూదమాడెడి వాడు చూ, పందెకాడు

కృష్ణమల్లిక సం వి. అ. స్త్రీ నల్లగగ్గెర* చూ, పర్ణాసము.

కృష్ణము సం వి. అ న 1 ఇనుము. చూ, లోహము 1, 2. మరీచము చూ, మిరియము, 3 దోషము చూ, పాపము 1, 4 నీలాంజనము చూ, సౌవీరము 2, 5 కాలాగురువు చూ, రాజార్హము, పుం 6 నలుపు చూ, వర్ణము 6, 7 కాకి చూ, వాయసము 1, 8 కోకిలము చూ, పికము, 9 మన్ను చూ, మహిషము, 10 కృష్ణపక్షము చూ, పక్షము 1, 11 నల్లని కడుపుగల మందపిచ్చుక చూ, పిచ్చుక, 12 ఓంకి * చూ, సాఫ్లు పుష్పఫల, 13 ఏనుగు చూ, హస్తి, 14 (యజ్ఞమునకుం దగిన చిత్రవర్ణముగల) ఇఱ్ఱి చూ హరిణము 1, 15 శూద్రజాతి: చూ, వర్ణము 7, విణ 16 నల్లనిది చూ, వర్ణము 6

కృష్ణముద్గము సం వి అ. పుం నల్లపెసర * చూ, పెసర

కృష్ణమూర్తి అం చూ, కృష్ణావతారము

కృష్ణమూలి సం వి ఈ. స్త్రీ నల్లసుగంధి పాల * చూ, శారిబ

కృష్ణమూలిక సం. వి అ స్త్రీ. నల్లగగ్గెర * చూ, పర్ణాసము

కృష్ణరక్తకము సం వి అ పుం గురివెంద * చూ, తులాబీజము

కృష్ణరక్తిక సం వి ఆ స్త్రీ. —పై.—

కృష్ణరాయవిజయము. పా. ఈగ్రంథకర్త కుమారధూర్జటి(16 శతాబ్ది)

కృష్ణరుహ సం వి. ఆ స్త్రీ. కృష్ణవల్లి* చూ, సురలి (సురలి)

కృష్ణరేఖ. సం వి. ఆ స్త్రీ. హాస్యలక్షణము, చూ, లక్షణము 1

కృష్ణల సం వి ఆ స్త్రీ గురిజె ఎఱ్ఱగురిజె (అని కొందఱు)* చూ, తులాబీజము.

కృష్ణలకము సం వి అ. పుం. —పై—

కృష్ణలము సం వి అ న సేతిక, మూఁడుయవల యెత్తు వెండి చూ. లోహము 1

కృష్ణలవణము. సం వి అ న 1 సౌవర్చలవణము చూ, లవణము 1; 2 కాచలవణము చూ, లవణము 1

కృష్ణలోహము సం వి అ న. ఇనుము చూ లోహము 1

కృష్ణలోహమయము సం వి అ పుం చిట్టెము చూ, లోహము 1

కృష్ణలోహితము సం వి అ పుం 1 నలుపు మించఁగలసిన యెఱుపు, ధూమ్రము చూ, వర్ణము 6, విణ 2. నలుపుమించేఁగలసిన యెఱుపుగలది, ధూమ్రము చూ, వర్ణము 6

కృష్ణవక్త్రుఁడు సం వి అ పుం కోఁతి చూ వానరము

కృష్ణవర్త్మ సం వి న్ పుం 1 అగ్ని చూ నిప్పు, 2 దురాచారుఁడు చూ, వ్యధుఁడు 2, 3. తలగాము, రాహుగ్రహము చూ రాహువు 1

కృష్ణవల్కలము సం. వి. అ పుం ఏపె* చూ, మద్ది

కృష్ణవల్లి సం. వి ఈ స్త్రీ 1. కమ్మెరాకు తీఁగె నల్లతీఁగె* చూ, సురలి (సురలి), 2 మామెన * చూ, శారిబ

కృష్ణవల్లిక సం. వి ఆ స్త్రీ —పై—

కృష్ణవిజయము పా ఈ గ్రంథమునకు కర్త - కుసుమాయుధుఁడు చూ, కావ్యనాటకములు

కృష్ణవృక్షము. సం వి అ పుం అగరుమ్రాను * చూ చందనము

కృష్ణవృంత సం వి ఆ స్త్రీ 1 కలిగొట్టు* చూ, స్థాలి. 2, 2 కాఱుమినుము* చూ, మినుము, 3 పెగ్గుమ్మడు* చూ, శ్రీపర్ణి

కృష్ణవృంతిక సం. వి ఆ. స్త్రీ 1. గుమ్మడి* చూ, మహాఫలము, 2 పేటికావృక్షము చూ, పేటిక.

కృష్ణవేణి సం వి ఈ స్త్రీ 1 కృష్ణవేణి యను నది చూ, నది, అం 2 గంగలు నాలుగింటిలో నొకటి చూ గంగలు (రూ-కృష్ణవేణ)

కృష్ణవేణ్ణ సం వి ఆ. స్త్రీ —పై—

కృష్ణవ్రీహి సం వి ఇ పుం ఒకరకము వ్రీహిధాన్యము చూ, ధాన్యము

కృష్ణశారము సం వి అ పుం 1 యజ్ఞమునకుఁ దగిన చిత్రివర్ణపులేడి (రూ-కృష్ణసారము) చూ, హరిణము 1, 2 ఇరుగుడు* చూ, శింశుప 3 చెముడు * చూ, స్నుహి

కృష్ణశాలి సం వి ఇ పుం ఒకరకము శాలిధాన్యము చూ, ధాన్యము

కృష్ణశింశుప. సం వి ఆ స్త్రీ నల్లఇరుగుడు*: చూ, శింశుప

కృష్ణశిగ్రువు సం. వి ఉ పుం శోభాంజనము * చూ, శిగ్రువు 1

కృష్ణశీర్షక సం వి ఆ స్త్రీ గురివెంద* చూ తులాబీజము

కృష్ణశీర్షకము సం వి అ న అగరువు చూ, రాజార్హము

కృష్ణశృంగము సం వి అ పుం దున్నపోతు చూ, మహిషము

కృష్ణసఖి సం వి ఈ స్త్రీ జీలకఱ్ఱ*. చూ, సువవి 2

కృష్ణసర్పము సం వి అ పుం 1 నల్లత్రాఁచు చూ, సర్పము, 2 కేతకి * చూ, మొగలి.

కృష్ణసర్పరాజు. సం వి అ పుం కర్కోటకుడను మొదటిరకము పాము చూ, సర్పము.

కృష్ణసర్షపము సం వి అ. పుం, నల్లావలు *. చూ, సర్షపము.

కృష్ణసార సం. వి ఆ స్త్రీ ఇరుగుడు * చూ, శింశుప.

కృష్ణసారకము సం వి అ పుం 1 వెదురు చూ, వేణువు, 2 ఇరుగుడు* చూ, శింశుప, 3 చెముడు * చూ, స్నుహి, 4 యజ్ఞమునకుఁ దగిన చిత్రవర్ణపులేడి గా, హరిణము 1

కృష్ణసారథి సం వి. ఇ పుం అర్జునము, ఏఱుమద్ది * చూ, మద్ది

కృష్ణసారము సం వి అ పుం చూ, రూ-కృష్ణశారము.

కృష్ణస్కంధము సం వి అ. పుం కాలస్కంధము* చూ, తమాలము

కృష్ణహాయము సం వి అ పుం.సూర్యాశ్వము చూ, హాయము.

కృష్ణాంగన అం దిక్పాలపట్టణములు యెనిమిదింటిలో నొకటి చూ, దిక్పాలపట్టణములు (చూ, దేశము)

కృష్ణాంగము సం వి అ న విషవిద్యాతంత్రవిశేషము చూ, మాయము 1.

కృష్ణాంజని. సం వి ఈ. స్త్రీ కాలాంజని * చూ, హ్రిస్వశాఖాశిఫము.

కృష్ణాగరువు సం వి అ న. నల్లఅగలు చూ, ర జార్హము

కృష్ణాచలము. సం వి అ పుం రైవతపర్వతము చూ, పర్వతము.

కృష్ణానది సం వి ఈ స్త్రీ. కృష్ణాజిల్లాయందు ప్రవహించుచున్న నది చూ, నది.

కృష్ణాభ. సం వి ఆ స్త్రీ చూ, కృష్ణాంజని*

కృష్ణాభ్యుదయము. పా. ఇది మండపాక పార్వతీశ్వర కవి రచించెను. (19శతాబ్ది)

కృష్ణామాహాత్మ్యము. పా ఈ గ్రంథమునకు కర్త తాతంభట్టు గురుమూర్తిశాస్త్రి (19 శతాబ్ది.)

కృష్ణామిషము. సం. వి అ న చూ, కృష్ణలోహము.

కృష్ణామ్లము సం. వి. అ. పుం చింత * చూ, తింత్రిణి

కృష్ణాయసము సం వి అ. న —వై.—

కృష్ణార్చి సం. వి. స్ పుం. అగ్ని చూ, నిప్పు

కృష్ణార్జకము సం వి అ. పుం 1 నల్లగర్గర* చూ, పరాసము, 2 నల్లతులసి* చూ, తులసి.

కృష్ణార్జునచరిత్రము. పా ఈ గ్రంథమునకు కర్త మంత్రిప్రెగడ సూర్యప్రకాశ కవి (19 శతాబ్ది)

కృష్ణార్జునసంవాదము పా ఈ గ్రంథమునకు కర్త వెలిచెరుగల వేంకటరామ ప్రధాని (19 శతాబ్ది)

కృష్ణార్పణము పా. శ్రీకృష్ణభగవానునికి సమర్పణము "నీవు చేసిన నతి కృష్ణార్పణము"

కృష్ణాలువు సం వి. ఉ. పుం. నీలాలువు, నల్లకంద * చూ, సూరణము.

కృష్ణావతారము అం ఇదియొక అవతారము (ఇందుల వృత్తాంతము.—కంసుఁడను రాజు తన చెల్లెలగు దేవకిని భావయగు వసుదేవునిఁ జెఱయందుంచెను వారలకుఁ బుట్టు కొడుకే తన్నుఁ జంపునని తెలిసికొనెను. అందువలన దేవకికిఁబుట్టిన బిడ్డలనందఱను జంపుచుండెను దేవకీదేవి యొక్క యెనిమిదవ కొడుకు శ్రీకృష్ణుఁడు ఇతఁడు పుట్టఁగానే వసుదేవుఁడు వ్రేపల్లెలో గొల్లలరాజగు నందుని యింటనితనిఁజాఁచెను. క్రమముగ శ్రీకృష్ణుఁడు పెరిగి పెద్దవాఁడయ్యెను తరువాతఁ గంసునిఁ జంపి తన తల్లిదండ్రులఁ జెఱవిడిపించెను. మొ ఇది దశావతారములలోఁ జేరియుండ లేదు)

కృష్ణావాసము. సం వి అ. పుం అశ్వత్థము *. చూ, రావి.

కృష్ణిక. సం వి. ఆ స్త్రీ 1 నల్లావలు * చూ, సర్షపము, 2. తవిఁదలను వడ్లు చూ, ధాన్యము; 3. నల్లపిచ్చుక. చూ, పిచ్చుక.

కృష్ణుఁడు. సం వి అ పుం 1 =కన్నయ్య (చూ, కృష్ణావతారము) వెన్నుఁడు (అన్నిటినిఁ జేయువాఁడు, దైత్యులను నలిపివేయువాఁడు, కృష్ణవర్ణుఁడు. గీత నుపదేశించిన శ్రీకృష్ణభగవానుఁడు మొ)· చూ, విష్ణువు.1, 2. వేదవ్యాసుఁడు· చూ, ముని 1, 3 అర్జునుఁడు (పాండవమధ్యముఁడు) చూ, విజయుఁడు. 1, 4 అగ్నిహోత్రుఁడు చూ, నిప్పు

కృష్ణేక్షువు సం. వి ఉ పుం నల్లచెఱకు * చూ, రసాలము 3

కృష్ణోదుంబరిక సం వి ఆ స్త్రీ కాకోదుంబరిక * చూ, బొమ్మమేడి.

కృష్య సం. వి ఆ స్త్రీ. 1 తాళప్రాణకళావిశేషము చూ, తాళము, 2, అం 2 తాళాధ్యాయములోని దేశీయక్రియలు యెనిమిదింటిలో నొకటి· చూ, దేశీయక్రియలు.

కృసరము. సం వి అ న. 1. పులగము చూ, సాదము. (1), 2 శ్రాద్ధమున నిమంత్రితులకు అభ్యంజనకాలమందు కలిపియిచ్చెడు నువ్వులు బెల్లము (నువ్వులపులగమని హారావళి)

క్లృ

క్లృప్తకీల. సం వి ఆ స్త్రీ వ్యవస్థాపత్రము, పట్టోలికా చూ, పట్టా.

క్లృప్తధూపము. సం వి అ పుం అందుగుబంకతోఁజేసిన ధూపద్రవ్యము, సిహ్లకము చూ, రాజార్హము.

క్లృప్తము సం విణ ఏర్పాటుచేయఁబడినది చూ, స్థితము. 3.

క్లృప్తి సం వి ఇ. స్త్రీ. 1 ఏర్పాటు · చూ, నిజము 2, 2. కల్పనము· చూ, సంగ్రహము.

క్లృప్తికుఁడు సం విణ క్రీతుఁడు చూ, పుత్రుఁడు 1

కె

కె దే విణ. వృత్తియందు కెంపుశబ్దమునకు మీఁది వర్ణము లోపింపఁగా మిగిలినరూపము (దీనికి పరుషసరళములు పరమగునపుడు నుగాగమమును తదితరములుపరమగునపుడు మీఁదిదానికి ద్విత్వమునువచ్చును కెంగేలు కెఁజేడ, కెంజాయ కెంజిగి, కెంజిగురు, కెందలిరు, కెందళుకు, కెందామర, కెందోవ, కెంబట్టు, కెంబువ్వు, కెంబెదవి, కెన్నురువు కెమ్మొక్కు, కెమ్మోవి మొ)

కెంగట దే. వి తాళబీజము రూ- గెంగెట ఆం, భా ద్వి 78 చూ, తేగ

కెంజాయ దే వి ఎఱుపు వేం, ఆం 83 చూ, వర్ణము 6

కెంజిగురు దే వి ఎఱ్ఱనిచిగురు

కెందమ్మి ద్వ. వి (కెంపు + తమ్మి) ఎఱ్ఱదామర * చూ, పద్మము

కెందామర ద్వ. వి —పై—

కెందొగ ద్వ. వి. ఎఱ్ఱఁగలువ* చూ, పద్మము 1

కెంపు దే వి 1 ఎఱుపు భార విరా. 2, అ. 318 చూ, వర్ణము. 6, 2 పద్మరాగమణి చూ రత్నము 1, 3 అధరమందలి దంతక్షతము చూ, దంతక్షతములు, విణ, 4 ఎఱ్ఱనిది. చమ 1, ఆ 86 చూ, వర్ణము 6 (ఈయర్థమున వృత్తియందుఁగొన్నియెడల నంత్యవర్ణలోపము కెం)

కెంపుకంటి. దే వి. (కెంపు + కన్ను) కోయిల చూ, పికము

కెంపుకనులపులుఁగు. దే. వి —పై—. సాంబ. తిర్య. 7

కెంపుగాతు ద్వ వి అంగారకుఁడు. రూ- కెంపుగాము చూ, రాహువు 2

కెంపుగాము ద్వ వి. —పై.—

కెంపురా. ద్వ వి ఇనుఁడు ఆం, పదా సుర 21 చూ, సూర్యుఁడు.

కెంపుసవతు. ద్వ వి. స్వాతి చూ, నక్షత్రము 1

కెడ దే. వి వైపు. భాగ. ద్రోణ 4, అ 303. చూ, పార్శ్వము 1 (రూ- కెడను- కెలఁకు- కెలను- కెలవు- కెళవు)

కెడను దే. వి —పై.—

కెడపు దే. ప్రే 1 పడఁజేయు జై 3, అ 109, 2 త్రోయు రామా. 4, అ. 50, 3. చంపు "నిర్మూలంబుగ శత్రులం గెడపి" ద్వా 8, అ చూ, మరణించు

కెడయిక దే. వి. 1 పడుట చూ. పతనము, 2. చావు చూ, మరణము

కెడయు. దే అ క్రి 1 పతనమగు ఉ, హరి 2, అ 181 చూ, పడు 5, 2 చచ్చు చూ, మరణించు. 3 భేదమగు ఆం, భా త్రి 85. చూ వేఱుపడు, స. క్రి 4 ఉద్దేశించు చూ, విషయీకరించు.

కెడవు దే వి. పడుట చూ, పతనము

కెమ్మోవి దే వి ఓష్ఠము. సాంబ దేవ 51 చూ, పెదవి

కెమ్మోవిగుఱి దే వి. పలునొక్కు సాంబ దేవ. 51 చూ, దంతక్షతము

కెరకొట్టు. దే అ క్రి (కెరలు + కొట్టు) కలకలకూయు చూ, కిలకిలలాడు

కెరలియాడు దే అ క్రి (కెరలి + ఆడు) చెలరేఁగు ఉ, హరి. 5, అ 42 చూ, విజృంభించు. (కెరలువోడుచు- కెరయు - కెరలు- కేరు- కేరించు)

కెరలు. దే. అ క్రి. 1. అతిశయించు. "కెరలు క్రొర్కుల" స్వా. 6, అ. 35 చూ, ముమ్మరించు, 2 ఆగ్రహించు. స్వా. 6, అ 47 చూ, రోషించు, 3 కూయు స్వా. 3, అ. 111, 4 చూ, శబ్దించు, 5 చెలరేఁగు హరి ఉ 7, అ 42 చూ, విజృంభించు, 6 తొట్రుపడు రా. యు, కాం 408 పారట చూ, సంభ్రమించు

కెరలుచు దే ప్రే కెరలఁజేయు

కెరలువోడుచు. దే అ క్రి (కెరలు + పోడుచు) 1 వృద్ధిఁబొందు భాగ. 5, స్కం.1, అ.106 చూ వర్ధిల్లు, 2 చెలరేఁగు భాగ 8, స్కం. 295 చూ, విజృంభించు.

కెరసనాయిలు వా వి. మట్టినూనె చూ, తైలము (ఆం. కెరొసిన్ ఆయిల్)

కెరసనాయిలునీళ్లు. పా ఇవి కీటకాదులను ఊపిరిఁ దిరుగనీయక చంపును.— (¼ పౌను సబ్బును, 2 శేర్లయుడుకు మంచినీళ్ళలో గరగించి దీనికి 4 శేర్లు కిరసనాయిలు చేర్చి రెండును కవ్వముతో కలియునట్లు చిలికి యీ మిశ్రణము నుండి అవసరమగుదానికి 5 రెట్లు నీరుకలిపి చల్లవలెను)

కెర్జము వై వి కేరజమనుపక్కి రూ- కేరజము- కేర్జము చూ పక్షి

కెర్ల దే వి తాపము చూ, సంతాపము

కెర్లి ఋా, రూ- కిర్లి

కెలఁకు దే వి. 1 దిక్కు భార అర 3, అ. 297 చూ, హరిత్తు, 2 వైపు చూ, పార్శ్వము 1, స క్రి. 3 కలపెట్టు ఆము. 6, అ. 36, 4 ఉన్మూలించు "భగుని కన్నులు కెలఁకె" కాశీ 7, అ 95 చూ, భేదిల్లు 2

కెలను దే వి 1. దిక్కు చూ, హరిత్తు, 2. వైపు: చూ, పార్శ్వము 1 (రూ- కెలఁకు- కెలవు- కెళవు)

కెలయు దే అ. క్రి చెలరేఁగు. రా అర, కాం. 166. పారట చూ, విజృంభించు.

కెలవు దే వి 1. వైపు చూ, పార్శ్వము. 1, 2. అనురాగము కాశీ. 3, ఆ 144 చూ, స్నేహము. 1.

కెలసము. దే వి 1 అరసము చూ, సంతోషము, 2 ఉత్సాహము చూ, యత్నము, 3. కాంక్ష చూ, వాంఛ, 4 పని. భార ఆర. 6, ఆ. 30, భార ఆర. 5, ఆ. 228 చూ, వ్యాపారము 1.

కెల్లగించు దే. స. క్రి. 1 పెల్లగించు చూ, భేదిల్లు 2, 2 పురికొలుపు చూ, ప్రేరేపించు.

కెల్లి. పా చూ, రూ- కిల్లి- కెర్లి

కెళకుళి. వై వి = ఖేలాకూలమ్ నడబావి, క్రీడాసరస్సు చూ, సరస్సు 1. (రూ- కెళాకుళి- కెళాకూళి- కేళకుళి- కేళకూళి- కేళాకుళి- కేళాకూళి)

కెళగు దే. వి అర్ణవము. ఆం, పదా సర 68 చూ, ముట్టు 1.

కెళవు. దే. వి. 1 వైపు చూ, పార్శ్వము 1, 2. దూరము జై. 5, ఆ 53, ఆము 5, ఆ 26 చూ, విప్రకృష్టము.

కెళాకుళి వై. వి = చూ, రూ- కెళకుళి రసి 3, ఆ. 117

కెళాకూళి వై వి. = —వై.—

కే.

కే దే వి ధ్వన్యనుకరణము. హరి పూ 5, ఆ 215 చూ, హలాహలా (రూ- కేక)

కేంబుకము సం వి అ పుం. 1 కప్ప చూ, మండూకము. 1, 2 గాలవము * చూ, లొద్దుగు.

కేందువు సం. వి ఉ పుం. తిందుకము * చూ తుమ్మికి.

కేంద్రము- కేంద్రస్థానములు పా 1 జన్మలగ్నమునకు 1-4-7-10 స్థానములు కేంద్రములనఁబడును. జన్మలగ్నమె యొకటవ కేంద్రమగుచున్నది వీనికి కంటకములనియు పేరుగలదు, 2 రాశ్యుదయము చూ, లగ్నము. 3 గోళము యొక్క మధ్యప్రదేశమునకు కేంద్రము (లేక) కేంద్రస్థానము అని పేరు

కేక. సం వి ఆ. స్త్రీ 1 = కేస. నెమలికూఁత చూ, స్వరము 2, దే వి (1) పెద్దకూఁత, రూ- కే. చూ, స్వరము 2.

కేకయము సం వి అ పుం 1 దేశములు ఏఁబదియాఱింటిలో నొకటి చూ, దేశము, 2. స్త్రీలు కాళ్ళనుధరించు అందియ చూ, భూషణము 2

కేకయి సం. వి. ఈ స్త్రీ చూ, కైకేయి

కేకయుఁడు సం. వి అ. పుం కేకయదేశపు రాజు చూ, రాజు 1.

కేకరము- సం. వి అ పుం 1 కడకన్ను చూ, నేత్రము 1, 2 మెల్లకన్ను చూ, నేత్రము 1

కేకరాక్షన్యాయము పా మెల్లకంటివాఁడు ఒకనివైపు చూచుచుండ మఱియొకనివైపుఁ జూచుచున్నట్లు గాన్పించువిధము.

కేకరించు సం. స క్రి 1 కటాక్షించు హరి పూ. 7, ఆ, 196 చూ, చూపు, దే. అ. క్రి (1) కేకలువేయు చూ, శబ్దించు, (2) సకిలించునట్లు శబ్దించు చూ, శబ్దించు.

కేకరింత దే వి 1 కేకలువేయుట, 2. సకిలించునట్లు శబ్దించుట. ఆము 5 ఆ 60

కేకరుఁడు సం. వి. అ పుం వలియుఁడు చూ, మెల్లకంటివాఁడు.

కేకలబండి వా. వి. రైలు చూ, పొగబండి (చూ, కమ్మలపైబండి.) (చప్పుడుతోఁగూడి ...

కేకాలము సం. వి. అ పుం. నెమలి: చూ, మయూరము.

కేకావలము సం. వి. అ పుం —వై.—

కేకి సం వి న్ పుం —వై.—

కేకిశిఖ. సం వి అ స్త్రీ. బర్హిపర్ణి * చూ పూతికరజము.

కేకిస. దే వి నెమలికూఁత ఆం, పదా. 5-33 చూ, స్వరము 2

కేకిసలు దే వి బ. 1 చూ, చేప్పట్లు, 2 సతి హంస 4, ఆ. 213, బహు 2, ఆ 41 చూ, నమస్కారము, 3 నతివిశేషము చూ, నమస్కారము.

కేకుందకము. సం వి అ పుం కుడుము చూ, భక్ష్యము.

కేకుందము సం వి. అ పుం. —వై.—

కేకేయి సం వి ఈ స్త్రీ చూ, రూ-కైకయి.

కేజు. దే వి 1 అడుసు చూ, బుగద, వా. వి. 2 దావా రూ- కేసు

కేటతాఁడు దే వి యమపాశము నీలా. 1, ఆ. 22 చూ, సూత్రము 1

కేటభ సం వి అ. స్త్రీ గౌరి చూ, పార్వతి 1

కేటాయించు. వా. క్రి వేఱుపఱుచు (రూ- ఖేటాయించు)

కేటలాగు. వా వి రూ- కేట్లాగు అమ్మకము నకు సిద్ధపఱచిన పాత్రములు లోనగువాని పట్టిక.

కేట్లాగు వా వి —వై —

కేడ. దే వి ధూర్తుఁడు చూ, వ్యాధుఁడు. 2

కేడము వై వి = ఖేటకము డాలు చూ, హారిగ. (రూ- కేడియము- కేడెము- కేవడము- కేళెము)

కేడి. వా వి, ప్రాత నేరస్థుఁడు "కేడీలరిజస్టరు" (రూ- కేడీ- కేళీ)

కేడించు దే అ. క్రి 1 తొలఁగు చూ, విరియు 5, స. క్రి 2 అలక్ష్యముచేయు చూ, రూ- క్రేడించు, 3 ఎడఁబాయు. ఆం. భా. తృ 85 చూ, వేఱుపడు. (కేటాయించు అని వాడుక.)

కేడియము వై. వి = ఖేటకము డాలు. రూ- కేడెము చూ, హారిగ

కేడెము వై. వి = —వై —

కేణిక సం వి అ స్త్రీ. డేరా చూ, సదనము 1

కేతకము సం. వి. అ పుం = గేదఁగి * చూ, మొగలి

కేతకి సం వి ఈ స్త్రీ 1 = —వై.—(ఇది శివపూజకనర్హము), 2. జాజి * చూ, మాలతి, వా 3 ఒకానొక తైలము చూ, తైలము

కేతకీకుసుమన్యాయము వా మొగలిపూవుసుగంధము లదిరియైనను ముండ్లచేత కోసికొనశక్యము కాదు అనెడి విధము

కేతనము సం వి అ న. 1. టెక్కెము చూ, సిడము, 2 గుఱుతు చూ. లక్షణము 1; 3 ఇల్లు చూ, సదనము 1, 4 పిలుచుట, బ్రాహ్మణుల నిమంత్రణముచేయుట (అనికొందఱు) చూ, సంబోధనము.

కేతుధరము సం వి. అ పుం గాలి చూ, వాయువు

కేతుధరుఁడు. సం వి అ పుం టెక్కెముపట్టువాఁడు చూ ధ్వజధరుఁడు.

కేతుప్రియము సం వి అ న వైడూర్యము చూ, రత్నము 1.

కేతుభము సం వి అ పుం మబ్బు చూ, మేఘము. 1

కేతుమతి వా ఒకానొక వృత్తము — ఇందు బేసిపాదములందు స, జ, స, గురువులును, సరిపాదంబుల భ, ర, న, గగములును గలిగి

ఏడింటుయతిగల వృత్తము. ఉదా.— "జతచే
సులన్న- జనగముల్, ఖాతిసరిగ భరే- ఘనగ
గంబుల్- యతిశైలసంఖ్య. నమరగా."
చూ, వృత్తము. 1.

కేతుమాలము అం వర్షములు తొమ్మిదింటిలో
నొకటి. చూ. వర్షములు.

కేతురత్నము. సం వి అ న. వైడూర్యము చూ,
రత్నము 1

కేతువు. సం. వి ఉ పుం కేతువనునొక గ్రహము
చూ, రాహువు. 2 (చూ ఆశ్లేషా భవము) కేతు
వునకు శుభవర్గములు 13, పాపవర్గములు 3,
కేతుదశావత్సరములు ఏడు) ఇత్యాది. 2 టె
క్కెము చూ, సిడము. 3 గుఱుతు చూ,
లక్షణము 1, 4 అగ్ని చూ, నిప్పు, 5 కాంతి
చూ, వెలుతురు 1, 6 దుమగతికేతువు చూ,
తోకచుక్క, 7 తక్కెల * చూ, వైజ
యంతి, అం 8 గ్రహములు తొమ్మిదింటిలో
నొకటి చూ, గ్రహములు

కేదంతి సం వి ఇ. పుం అనిరుద్ధుడు చూ,
విశ్వకేతువు

కేదగము సం వి అ పుం 1. తుమ్మ * చూ,
కొట్టిదిరగు 2 రూ- కేదారము ఊడుపుమడి
చూ, భూమి 1 (చూ, రూ- కేదారము)

కేదారకటుక సం వి అ స్త్రీ కటుకరోహిణి*
చూ, శతపలాదని 1

కేదారము సం వి అ పుం, న 1 వరిమడి చూ,
భూమి 1, (కైదారకము - కైదార్యము-
కేదారికము), 2 వరిపండు నేల, ఊడుపుమడి
చూ, భూమి 1 (కైదారము- కైదార్యము-
కేదారికము), పుం 3 కొండ చూ, పర్వతము,
4 కేదారపర్వతము చూ, పర్వతము, 5 కుసుర
చూ, పాదు 1, 6 కాశీపట్టణమునందలి పుణ్య
క్షేత్రములలో నొకటి. (కేదారఘట్టమని
ఖ్యాతుక.)

కేదారశృంగము సం వి అ న బోదారసింగి *
చూ, మూర్ధజకరంజము

కేదారుడు సం వి అ. పుం ముక్కంటి చూ,
శివుడు (కార్తీకమాసములో పున్నమముం
దొక శుక్రవారంబునగాని పున్నమనాడుగాని
కేదారేశ్వరుని వ్రతమాచరింతురు)

కేనతి సం. వి ఈ స్త్రీ కుస్మకునిభార్య చూ,
భార్య.

కేనారము సం వి అ పుం 1. కుంభీపాకమను
నరకము చూ, కుంభీపాకము. (నరకములు
ఇరువదియొకటింటిలో నొకటి చూ, నరకములు),
2 చెక్కిలి, పుర్రెపై దేశము (అనికొందఱు)
చూ, లెంప 2, 3 సంధి చూ, బుజ్జగింత
(ఇది విచార్యము)

కేనారుడు సం వి అ పుం. ముక్కంటి చూ,
శివుడు

కేనిపాతకము సం వి అ పుం చుక్కాను, ఓడ
తెడ్డు (అని కొందఱు) చూ, పీలి 2

కేనిపాతనము సం వి అ. పుం. —పై—

కేనిపాతము సం వి అ పుం —పై—

కేమము సం వి అ. న పులిపిరికాయ చూ,
వ్రణము. 1

కేముకము సం. వి అ పుం ఒకానొక చెట్టు
చూ, వృక్షము.

కేయూరబాహుచరిత్రము పా ఈగ్రంథమునకు
కర్త మంచనకవి (13 శతాబ్ది)

కేయూరము సం వి అ న 1 భుజకీర్తులు
చూ, భూషణము. 2, పుం 2 ఒకానొక
రతిబంధము చూ, రతిబంధము

కేరజము వై వి = గేరడ్డ రూ- కేరిజము-
కేర్జము- కెర్జము చూ, పక్షి.

కేరడము దే వి. 1. ఉపేక్ష హరి. పూ. 1, అ.
180 చూ, మందెమేలము. 1, 2. తిరస్కా
రము ఉ. హరి. 5, అ. 276 చూ, వహేల

నము, 3. తిరస్కారపుమాట. ఉ రా. 1, ఆ 89 చూ, వ్యాఖ్యాతము 2, 4 వంకర మాట కా. 2, ఆ 21 చూ వ్యాఖ్యాతము 2, 5. ఒయ్యారము. గా, విలాసము, 6 ఎగతాళి చూ, పరిహాసము.

కేరడములుచే దే వి ధూర్తుఁడు చూ, వ్యాధుఁడు 2

కేరడములుచేదనము దే వి ధూర్తత్వము చూ, నీచుతనము

కేరడించు దే స క్రి వక్రము చేయు వసు 5, ఆ 76 చూ, వంకరపోవు

కేరలము సం వి అ న 1 చిత్రతండులము * చూ, వాయువిళంగము, 2 దేశములు ఏఁబది యాఱింటిలో నొకటి చు, దేశము (రూ- కేరళము)

కేరలి సం వి ఈ స్త్రీ. 1 జ్యోతిర్గ్రంథ విశేషము, ఒకరకము వేఁపుడుపిండి చూ, సాదము (1), 2 అహోరాత్రము చూ రోజు

కేరించు దే అ క్రి చెలరేఁగు, య 5, ఆ 76 చూ, విజృంభించు

కేరింత దే వి అలరింత చూ, హాస్యము 1

కేరిజేము వై వి = గేరజ్జ రూ- కేరిజేము చూ, పక్షి

కేరు దే అ క్రి 1. ఉల్లసించు. కుక్షి 2, ఆ 16 చూ, యత్నించు 2 చెలరేఁగు కళా 6 ఆ 195 చూ, విజృంభించు 3 కుతూహలపడు కుక్షి 5, ఆ 26 చూ, సంతోషించు, స క్రి 4 అనాదరించు. అచ్చ అర కాం 32 చూ, తిరస్కరించు, 5 అపహసించు పా 4, ఆ 67 చూ, వెక్కిరించు.

కేరుపు. దే వి జృంభణము చూ, విజృంభణము

కేర్జము వై వి = గేరజ్జ రూ- కేరిజేము చూ, పక్షి

కేల. సం. వి ఆ స్త్రీ. 1 మోఁచేతిపోటు చూ, పోటు. 4, 2 గసిక చూ, మేకు. 3. మంట చూ, నిప్పు

కేలకుఁడు. సం వి. అ. పుం కత్తి వాయిపైన ఆడెడువాఁడు చూ, ప్లవకుఁడు

కేలాసము సం వి అ. పుం కైలాసము చూ, పర్వతము

కేలి సం వి ఇ, పుం స్త్రీ చూ, రూ- కేళి.

కేలికము సం వి అ. పుం. అశోకము *. చూ, హేమపుష్పము

కేలికల సం వి ఆ స్త్రీ సరస్వతీదేవియొక్క వీణె చూ, వీణె

కేలికళావతి సం వి. ఈ స్త్రీ మన్మథునిభార్య చూ, భార్య.

కేలికిలము సం వి అ పుం గుమ్మడు* చూ, మహాఫలము

కేలికీర్ణము. సం వి అ పుం ఒంటె. చూ, లొట్టిపిట్ట

కేలికుంచిక సం వి ఆ. స్త్రీ భార్యతోఁబుట్టువు చూ శ్యాలిక

కేలికోశుఁడు సం వి అ పుం నటుఁడు చూ, శైలూషుఁడు

కేలివృక్షము సం వి అ పుం కదంబము* చూ, నీపము

కేలు వై వి = కలి కలికి 1 చేయి చూ, హస్తము, 2 తొండము భార అర. 6, ఆ 229 చూ, శుండము

కేలుదమ్మి వై వి పద్మమువంటి హస్తము చూ, హస్తము.

కేలుపట్టు వై వి పాణిగ్రహణము చూ, వివాహము (రూ- కేల్పట్టు)

కేలుమొగుట వై వి. చేమోడ్పు చూ, నమస్కారము (రూ-కేలుమొగుపు- కేలుమొగ్గ- కేలుమోడుపు- కేలుమోడ్పు- కేల్మొగుట-

కేల్మొగుడ్చు- కేల్మోడుపు- కేల్మొడ్చు- కేల్మోడుపు- కేల్మోడ్చు)
కేలుమొగుపు వై వి. —పై —
కేలుమొగ్గ. వై వి —పై —
కేలుమోడుపు వై వి —పై.—
కేలుమోడ్చు. వై వి —పై —
కేల్పట్టు వై వి చూ, రూ- కేలుపట్టు
కేల్మొగుడు వై వి చూ, రూ- కేలుమొగుడు.
కేల్మొగుడ్చు. వై. వి —పై —
కేల్మొడుపు వై వి —పై —
కేల్మొడ్చు వై వి. —పై.—
కేల్మోడుపు వై వి —పై.—
కేల్మోడ్చు. వై వి —పై —
కేవ దే వి దగ్గఱ అం, భా త్వ 242 చూ, సమీపము. 1
కేవడము వై వి చూ, రూ- కేడెము స్వా. 4, ఆ. 28
కేవరి దే వి (కేవు + అరి) కేవు పుచ్చుకొను వాఁడు చూ, సుంకరి
కేవలద్రవ్యము సం వి అ న మరిచము చూ, మిరియము.
కేవలము సం వి అ న 1 నిర్ణయింపఁబడినది. చూ, స్థితము 3, 2 జ్ఞానవిశేషము చూ, బుద్ధి, విణ 3 అంతె చూ, సర్వము, 4 ఒకటి చూ, వంచి
కేవలి సం వి న్ పుం 1. బుద్ధదేవుఁడు చూ, బుద్ధుఁడు 1, 2 శాక్యబుద్ధదేవుఁడు చూ, బుద్ధుఁడు 1, 3 జైనవిశేషము చూ, బుద్ధుఁడు 1
కేవలుఁడు సం వి అ. పుం పరమాత్మ చూ. హంసుఁడు.
కేవు దే. వి ఓడకిచ్చెడు కూలి చూ, తరపద్రవ్యము.
కేశకలాపము. సం వి. అ పుం 1. వెండ్రుకలముడి చూ, ముడి 3, 2 వెండ్రుకలసమూహము చూ వెండ్రుక 1
కేరకారము సం వి అ పుం 1. కరఫలము చూ, గోటపము 2 ఒక్కరకము చెఱకు * చూ, రసాలము 3
కేశకీటము సం వి అ పుం. పేను చూ, యూకము
కేశఖండనము సా. పుట్టినవెండ్రుకలు తీయుట ఇందుకు కాలనిర్ణయము — పుత్రవిషయమై పుట్టినదిమొదలు సరినెలలైన 2-4-6 నెలలయందును, స్త్రీవిషయమై బేసినెలలైన 3-5-7 నెలలయందును, ఉభయులకు నుత్తరాయణమందును, పూర్వాహ్ణమందును, అశ్వి- మృ- పున- పుష్య- హ- చి- స్వా- శ్ర- ధ- శత- రేవతినక్షత్రముల యందును, సోమ-బు-గు-శుక్ర వారములయందును, 3-8-13-30-తిథులు వదలి మిగత తిథులయందను కేశఖండనము చేయవలెను కాలామృతము 20 శ్లో
కేశగర్భకము సం వి అ పుం కబరి. చూ, వేనలి
కేశఘ్నము సం వి అ న పేనుకొఱుకుట చూ, బట్టతల
కేశచ్ఛిత్తు సం వి ద్ పుం నాపితుఁడు చూ, మంగలి
కేశటము సం వి అ పుం 1 భాగము చూ, మేషము 1, 2 అంటుపేను చూ, యూకము, 3 దుండిగము * చూ, శోణకము, 4 కామదేవునియొక్క శోషణమను బాణము చూ, బాణము. 1
కేశటుఁడు సం వి అ. పుం 1. వెన్నుఁడు చూ, విష్ణువు 1, 2 తోడఁబుట్టినవాఁడు, భ్రాత చూ, సహోదరుఁడు.
కేశనామము సం. వి న్. న చూ, రూ- కేశాంబునామము *.

కేశపక్షము. సం. వి అ పుం. కేశసమూహము (రూ- కేశపాశము - కేశహస్తము) చూ, వెండ్రుక 1.

కేశపద్ధతి సం వి. ఇ స్త్రీ పాపట చూ, సీమంతము 1

కేశపల్లి సం. వి ఈ స్త్రీ ఉత్తరేను * చూ, శైఖరికము

కేశపాశము సం వి అ పుం చూ, రూ- కేశపక్షము.

కేశపాశి. సం వి ఈ స్త్రీ సిగ, మొగవాని జొట్టు (అని కొందఱు) చూ, సిక. 4

కేశబంధము సం వి అ పుం 1 (పువ్వులు ముడిచిన) కొప్పు చూ వేని, అం 2 నృత్తహస్తములు ఇరువదితొమ్మిదింటిలో నొకటి చూ, నృత్తహస్తములు

కేశభువు సం వి ఊ పుం ముక్కంటి చూ, శివుడు

కేశమథని సం వి. ఈ. స్త్రీ. జెమ్మి * చూ, శమి.

కేశమార్జకము. సం వి అ న కంకతము చూ, ప్రసాధని

కేశమార్జనము సం వి అ న —పై—

కేశము సం వి అ పుం 1 తలవెండ్రుక చూ, వెండ్రుక 1, 2 కురువేరు * చూ, హ్రీబేరము

కేశముష్టి సం వి ఇ పుం 1 విషముష్టి* చూ ముసిడి, 2. మహానింబము * చూ. వేము, 3 చూ, తేనెమ్రాను

కేశముష్టిక సం. వి ఆ స్త్రీ. విషముష్టి * చూ, ముసిడి

కేశముష్టికము సం వి. అ. పుం పెద్దవేము * చూ, వేము

కేశరంజనము. సం. వి. అ. పుం గుంటగలగర * చూ, భృంగరాజము. 1.

కేశరంజని సం వి. ఈ స్త్రీ పిన్నగోరంట * చూ, మహాసహ

కేశరము సం. వి అ. పుం, న. రూ- కేసరము. 1. అకరువు చూ, పక్ష్మము 4; 2. విషవిశేషము చూ, విసము 1, 3. అహికేసరము * చూ, నాగకేసరము, 4 పొగడ * చూ, వకుళము 5. పున్నాగము * చూ, పొన్న; 6. = కేసరజూలు, సింగములోనగువాని మెడమీది వెండ్రుక చూ, వెండ్రుక 1, న. 7 ఇంగువ * చూ, హింగువు 2, 8. వింజామరము చూ, సురటి, 9 లవంగపుపువ్వు చూ, లవంగపుష్పము

కేశరామ్లము సం. వి. అ పుం మాదీఫలము *. చూ, మాతులుంగము.

కేశరి సం వి. న్ పుం రూ-కేసరి. 1. సింగము: చూ, సింహము, 2 గుఱ్ఱము చూ, హయము, 3 పున్నాగము * చూ, పొన్న; 4 అహికేసరము * చూ, నాగకేసరము.

కేశరుహా సం వి. ఆ. స్త్రీ భద్రదంతిక * చూ, విశల్య 5.

కేశరూప. సం వి ఆ స్త్రీ వృక్షోపరిస్థక్షము, బదనిక చూ, వదనిక

కేశవము సం వి అ పుం పున్నాగము* చూ, పొన్న

కేశవర్ధని సం వి. ఈ స్త్రీ 1 సహదేవి * చూ, ముత్తవపులగము, వా 2 వెండ్రుకలు పెరుగు తైలము (దుకాణములలో విక్రయమునకు దొరకును.)

కేశవాయుధము సం వి అ న 1 రథాంగము చూ, బండికన్ను, పుం 2 ఆమ్రము* చూ, మామిడి

కేశవాలయము సం వి. అ పుం అశ్వత్థము * చూ, రావి.

కేశవావాసము. సం. వి అ పుం. —పై—

కేశవుఁడు. సం వి. అ పుం. 1 రూ—కేశిఘ్నుఁడు—కేశి. వెన్నుఁడు చూ, విష్ణువు (కేశవాయస్వాహా=ప్రవర్తియందు, బ్రహ్మ విష్ణు రుద్రస్వరూపులుగాను లయమందొక పరమాత్మగా నుండుటయే స్వభావము గాగలవస్తువే కేశవుఁడు అట్టి వస్తువు నాపాపములను భస్మీకరించుఁగాత! అనిభావము: చూ, ఓమ్), 2 ఎనిమిదేండ్లబాలుఁడు చూ, శిశువు, విణ 3. మంచితలవెండ్రుకలు గలవాఁడు చూ, సుకేశుఁడు

కేశవేశము. సం వి అ. పుం కొప్పు చూ, వేనలి.

కేశహంత్రిఫల సం వి. ఆ స్త్రీ. జమ్మి * చూ, శమి.

కేశహంత్రి. సం. వి ఈ స్త్రీ. —పై—

కేశహస్తము. సం వి. అ. పుం చూ, కేశపక్షము.

కేశాంతజములు అం చూ, ఆగంతుకములు (అనుబంధములో చూడుము)

కేశాంబునామము సం. వి న్ న. కురువేరు * చూ, హ్రీబేరము.

కేశాకర్షణశక్తి. పా. మనమొక గుడ్డ పేలికనుగాని, అద్దుడుకాగితమునుగాని, మఱియే సచ్ఛిద్రపదార్థమునుగాని యొకచివరనీటిలో బెట్టినయెడల తన నీటిమట్టముకంటె కొంత పైకెగఁబ్రాఁకను దీపపువత్తి చమురును పైకి లాగుకొనుట చూచుచున్నాము ఇట్లు ద్రవపదార్థమును పైకి లాగుకొనుశక్తి కేశాకర్షణశక్తి (Capillarity) అనఁబడును

కేశాకేశి సం అవ్య సిగపట్లపోట్లాట: చూ, యుద్ధము

కేశారుహా. సం వి. ఆ. స్త్రీ చూ, కేశవర్ధని*

కేశార్హా. సం వి ఆ స్త్రీ పెద్దనీలి * చూ, రంజని.

కేశాహ్వము. సం. వి. అ. పుం. కురువేరు* చూ, హ్రీబేరము.

కేశి. సం వి. న్ పుం 1 ఒకానొక రక్కసుఁడు చూ, రాక్షసుఁడు 1, 2. ప్రచేతసుఁడు చూ, వరుణుఁడు. 1, 3 కురువేరు* చూ, హ్రీబేరము, 4 వెన్నుఁడు చూ, విష్ణువు 1, 5 సింగము చూ, సింహము విణ 6 మంచి తలవెండ్రుకలు గలవాఁడు; చూ, సుకేశుఁడు, ఈ స్త్రీ. 7 నఖముచిప్ప చూ, నఖము, 8 నీలి * చూ, రంజని, 9 చిప్పగడ్డి* చూ, తృణము 1, 10 చూ, అజలోమ * 11 జటామాంసి * చూ, మాంసి 2, 12 పిల్లపీచర * చూ, శతమూలి

కేశిక సం వి ఆ స్త్రీ పిల్లపీచర *. చూ, శతమూలి

కేశికుఁడు సం విణ. మంచి తలవెండ్రుకలుగలవాఁడు చూ, సుకేశుఁడు

కేశిని సం వి. ఈ స్త్రీ 1 కట్లతీఁగె * చూ, పర్యంకపాళిక, 2. పద్మపుతీఁగె * చూ, శంకిని, విణ 3 మంచి తలవెండ్రుకలుగలది. (ఆఁడుది) చూ, స్త్రీ

కేశిసూదనుఁడు సం వి అ పుం శ్రీకృష్ణుఁడు. చూ, విష్ణువు. 1

కేశిహానుఁడు సం వి న్ పుం —పై—

కేశుఁడు సం వి అ పుం 1 నీటిఱేఁడు చూ, వరుణుఁడు, 2 వెన్నుఁడు చూ, విష్ణువు 1.

కేశ్యము సం. వి అ న 1 కృష్ణాగురువు చూ, రాజార్హము, పుం. 2 గుంటగలగర * చూ, భృంగరాజము.

కేస దే వి. = క్వేశ. నెమలికూఁత. అం, భా ద్వి 96 చూ, స్వరము. 2

కేసర సం. వి ఆ. స్త్రీ కార్పాసము *. చూ, ప్రత్తి

కేసరపూరకము సం వి. అ పుం ఫుల్లమాదీఫలము * చూ, మాతులుంగము

కేసరబ్రాహ్మణులు. పా. పంచగౌడులందలి సారస్వతులలోని మాఁదవతెగవారు చూ. బ్రాహ్మణులు. (చూ, ఆమగోత్ర బ్రాహ్మణులు.)

కేసరము. సం. వి. అ. పుం. న చూ, రూ- కేశరము.

కేసరవరము. సం వి అ న కుంకుమము: చూ, వహ్నిశిఖము. 1.

కేసరాంజనము. సం. వి. అ. పుం గుంట గలగర * చూ, భృంగరాజము.

కేసరామ్లము సం. వి. అ. పుం. బీజపూరము *. చూ, మాతులుంగము.

కేసరి సం వి. న్ పుం. 1 సింగము చూ, సింహము; 2 గుఱ్ఱము: చూ హయము, 3 పున్నాగము* చూ, పొన్న, 4 అహికేసరము* చూ, నాగకేసరము, 5 హనుమంతుని తండ్రి: చూ, వానరము, 6 మాదీఫలము * చూ, మాతులుంగము, 7 రక్తశిగ్రువు * చూ, మునగ, వై వి (1) = ఖేచరః ఖేచరమను వృగము చూ, ఖేచరము, (2) ఒకరకము వరిపైరు చూ, సస్యము, (3) బ కేసరి యను వడ్లు చూ, ధాన్యము

కేసరిక సం. వి ఆ స్త్రీ సహదేవి * చూ, ముత్తవపులగము

కేసరిజుఁడు సం. వి. అ పుం ఆంజనేయుఁడు చూ, వానరము

కేసు వా వి 1 అచ్చుకూర్పు అక్షరములు గల గళ్లతొట్టె, 2. వావా (చూ, కేజు) " కేసు వాయిదా వేసిరి. "

కేళకుళి వై వి = ఖేలాకులమ్ (క్రీడాసరస్సు). కవిక 2, ఆ 57 చూ, రూ- కెళకుళి

కేళకూళి. వై వి.= -పై- విక్ర. 5, ఆ. 19. భీమ. 3. ఆ 190

కేళాకుళి. వై. వి.= —పై —

కేళాకూళి వై వి.= —పై.—

కేళి సం వి ఇ. పుం. స్త్రీ = కేళిక గేలి రూ- కేలి 1 పురుషులు స్నేహమున స్త్రీలు లోనగువారిని గద్దించుట కొట్టుట పరిహసించుట మొదలుగాఁగలది, 2 ఆట చూ, విలాసము. 1, 3 ప్రియునితోడి విహారమునందలి నాయికయొక్క క్రీడ చూ, విలాసము 1; 4 స్త్రీపురుషులు వినోదమునిమిత్తమైయాడెడు చతురంగము మొదలైన యాట చూ, విలాసము 1, 5 పుడమి చూ, భూమి 1; వా. 6 ప్రాఁతదొంగ, కేడి "నిన్ను కేళీల రిజిస్టరులో చెప్పినారు"

కేళిక వై వి = కేళి శరీర హస్త నేత్రాభినయములచేత భావమును తెలుపుచు నాడెడు ఆట రామా 2, ఆ 131 చూ, నృత్యము.

కేళికిలుఁడు సం విణ. నవ్వించువాఁడు: చూ, హాస్యగాఁడు

కేళిముఖము. సం వి అ. న. పరియాచకము చూ, పరిహాసము

కేళిశిలుఁడు సం విణ చూ, కేళికిలుఁడు.

కేళీలు. పా సస్యమునందు అక్కడక్కడఁ గనఁబడు సామాన్యపు మొక్కలు (Sports)

కై

కై. దే. అవ 1 చతుర్థీవిభక్తియందు వచ్చెడు ఒక ప్రత్యయము కొఱకు, వై వి 2 = కర. చేయి. రూ-కయి ఉ. రా. 6, ఆ 56 చూ, హస్తము, 3 తొండము రూ-కయి చూ, శుండము, (దేశ్యముని శబ్దరత్నాకరము), వా. 4 కోపము చూపుటయందగు ధ్వన్యనుకరణము "మాట్లాడిన 'కై' అని మీఁదపడెదవు. నీతో మాటలాడుటెట్లు చూ, హాహాహూ (రూ-కయి-కయ్యి.)

కైక. వై. వి.=కైకేయి రూ- కయికా. అచ్చ అ, కాం 49, వేమన 1167 చూ, కైకేయి

కైకట్టు ద్వ. వి చూ, రూ-కయికట్టు.

కైకయి సం. వి ఈ స్త్రీ చూ, రూ-కైకేయి.

కైకలవాఁడు దే వి చూ.రూ-కయికోలవాఁడు

కైకానుక దే వి చూ, రూ- కయికానుక గా మా. 2, ఆ. 5, య 1, ఆ. 104

కైకుండికము. సం. వి. అ. న కుడుములరాసి చూ, భక్ష్యము

కైకేయి. సం వి. ఈ స్త్రీ =కయిక- కైక. కేకయరాజుకూఁతురు, దశరథుని భార్య భరతునితల్లి. కేకయి-కేకేయి-కైకయి, (తె ప) - కయిక-కైక

కైకొను దే అ క్రి చూ, రూ-కయికొను (పూను -ఉ, హరి 4, ఆ 96, లక్ష్యపెట్టు - భార శాం 3, ఆ. 173)

కైకొలుపు. దే ప్రే చూ, రూ-కయికొలుపు భో 4, ఆ. 74

కైకోల. దే వి చూ, రూ-కయికోల

కైకోలవాఁడు దే. వి: చూ, రూ-కయికోలవాఁడు

కైకోలు దే వి చూ, రూ-కయికోలు (అంగీకారము — భో గ 8. స్వా 192, గ్రహణము -కా 1, ఆ 5.)

కైచోఁపులు దే వి. బ చూ, రూ-కయిచోఁపులు హంస 4, ఆ. 213

కైజీతకాఁడు. దే వి శంబలాయుధసేవి. ఆం భా. ద్వి 185 చూ, గురిమాసి

కైజీతము ద్వ. వి చూ, రూ-కయిజీతము

కైజా దే. వి చూ, రూ-కయిజా చంద్రా 2, ఆ 58.

కైజామోర. దే. వి హయశిరఃకంపము.

కైజాఱు. దే. అ. క్రి చూ, రూ-కయిజాఱు.

కైజో వై. వి =పింజలు. చూ, రూ-కయిజో (దేశ్యమని శబ్దరత్నాకరము)

కైటజము సం వి. అ పుం. కుటజము* చూ, వత్సకము

కైటభ సం వి ఆ స్త్రీ గౌరి చూ, పార్వతి.1.

కైటభజిత్తు సం వి త్. పుం వెన్నుఁడు చూ, విష్ణువు 1

కైటభహానుఁడు సం వి న్. పుం. —పై—

కైటభారి సం వి. ఇ పుం —పై.—

కైటభి సం. వి ఈ. స్త్రీ. దుర్గ చూ,పార్వతి 1.

కైటభుఁడు సం వి అ పుం. కైటభుఁడను రక్కసుఁడు చూ, రాక్షసుఁడు. 1

కైటర్యము సం వి అ పుం 1 కట్ఫలము* చూ, పినగుమ్మడు, 2 నింబము* చూ, వేము, 3 మహానింబము* చూ, వేము, 4 ఈమెత్తి* చూ, హాలాపుష్పము

కైరికము సం, వి అ పుం కొండనిమ్మ*: చూ నిమ్మ

కైడర్య. సం వి ఆ స్త్రీ. 1 నల్లగినియ* చూ, శుకనాసము 1, 2. కటివేము* చూ, బల

కైడర్యము సం వి అ పుం 1 కటివేము* చూ,బల, 2 కట్ఫలము* చూ, పినగుమ్మడు, 3 నెమలియడుగుమాని* చూ, పూతికరజము, 4 గుమ్మడు* చూ, మహాఫలము

కైడువు దే వి చూ, రూ-కయిదువు

కైత వై వి =కవితా చూ, రూ-కయిత.

కైతకము సం వి అ న 1 కేతకీపుష్పము చూ, మొగిలి (గేదంగిపువ్వు), 2 తిక్తకటుకము* చూ, శమలాదని 1

కైతట్టు దే వి గిండి చూ, పాత్రము 6

కైతము. వై. వి.=కవితా చూ, కైత

కైతవము. సం వి అ, న 1 కపటము చూ, వ్యాజము 1, 2 జూదము చూ, వ్యవహారము. 4, 3. వైడూర్యమణి. చూ,రత్నము.1

కైతవాపహ్నుతి. అం అలంకారములలో నొకటి చూ, హేతువు 2.

కైతాళము మి. వి. చేతితో వాయించు కంచు తాళము చూ, వీణె

కైదండ దే. వి చూ, రూ-కయిదండ

కైదారకము సం వి అ న కేదారముల సమూహము (కేదారము = వరిమడి) (రూ-కైదారికము-కైదార్యము.); చూ, భూమి 1

కైదారము సం వి అ. న 1 —పై—' పుం. 2 శాలిధాన్యము చూ, ధాన్యము

కైదారికము సం వి అ న చూ, కైదారకము

కైదారిణము. సం వి అ న —పై—

కైదార్యము. సం వి అ న —పై.—

కైది దే వి చూ, ఖైది

కైను దే. వి చూ, రూ-కయిను

కైనవ దే. వి రూ-కైదువు 1. ఆయుధము చూ, బాణము 1, 2 కత్తి చూ, రిష్టి. 2.

కైనువు దే వి —పై— రూ-కయినువు భార ద్రో 5, ఆ 51, హరిశ్చ 4, ఆ 71

కైనితము. పా కైనితము అను ఖనిజము పటికయొక్క పొటాసియపు టెరువు ఇందు 13% వఱకు పొటాష్ ఉండును (పొటాష్ యెరువు కాండ వృద్ధిని గలిగించును)

కైపదము వై వి = కవిపద భో 2, ఆ. 50 చూ, రూ-కయిపదము

కైపాల ద్వ వి 1 మంగలికత్తి చూ, హడపము 2, వై. వి 2 = కక్షపాల బైరాగుల జోలె చూ, పాత్రము. 6 (రూ-కకపాల-కక్కపాల)

కైపు దే వి చూ, రూ-కయిపు (అందము.-రామా 2, ఆ 07, విజృంభణము -వేమన1170 పాండు 4, ఆ 19, విధము -రామా 6, ఆ 103)

కైఫీయతు. హిం వి సమాధానము చూ, కయిఫీయతు

కైముడి ద్వ. వి చూ రూ-కయిముడి

కైముతిక న్యాయము పా అధికములు పొందు బాధలకంటె అల్పములు పొందు బాధలెక్కువ కావను రీతి

కైమోడుపు ద్వ వి చూ, రూ-కయిమోడుపు. హంస 4 ఆ. 213 (రూ- కైమోడ్పు-కయిమోడుపు- కయిమోడ్పు)

కైరడు దే వి చూ, రూ- కయిగడు

కైరవడి. వై వి = ఖాదిరవటిక చూ, రూ-కయిరవడి

కైరవము సం వి అ పుం 1 కేతకి * చూ, మొగలి, 2 = కలువ * చూ, పద్మము 1

కైరవి సం వి న్. పుం 1 చందమామ చూ, చంద్రుడు, ఈ. స్త్రీ 2 చంద్రిక చూ, వెన్నెల, 3 మెంతి * చూ, మేథి, 4. వేపు డుపిండి చూ, సాదము. (1)

కైరవిణి సం వి ఈ స్త్రీ కలువలుండుకొలను చూ, సరస్సు. 1

కైరవుడు సం వి అ పుం. 1 వైరి చూ, శత్రువు 1; 2 కితవుడు చూ వంచకుడు 1

కైరాతతండులము సం వి అ పుం విడంగము* చూ, వాయువిళంగము

కైరాతము సం వి అ న 1 నేలవేము* చూ, భూనింబము, 2 శంబరచందనము చూ వాసన

కైరాతుడు సం వి అ పుం బలవంతుడు చూ, లావరి

కైరాలము సం వి అ న విడంగము * చూ, వాయువిళంగము

కైరాలి. సం వి ఈ స్త్రీ బో, ముజ చూ, వేశ్య.

కైలాగు దే. వి చూ, రూ- కయిలాగు

కైలాటకాఁడు దే. విణ (కైలాటము + కాఁడు) చూ, రూ—కయిలాటకాఁడు.

కైలాటము దే వి. 1 మాయోపాయము కాశీ 6, ఆ 141 చూ, రూ- కయిలాటము, 2. నతివిశేషము చూ, నమస్కారము, 3. కుత్సితము చూ, హీనము 1

కైలాసనాథుఁడు సం వి అ పుం కుబేరుఁడు. చూ, శ్రీదుఁడు.

కైలాసనికేతనుఁడు సం వి అ. పుం. ముక్కంటి చూ శివుఁడు

కైలాసమందిరుఁడు సం వి అ పుం —పై—

కైలాసము సం. వి. అ. పుం కుబేరుని యునికిపట్టు, కుబేరుని పట్టణము, ఈశానుఁడుండు వెండికొండ చూ, పర్వతము.

కైలాసౌకసుఁడు. సం వి స్. పుం కుబేరుఁడు చూ, శ్రీదుఁడు

కైలు. దే. వి చూ, రూ- కయిలు

కైవడి వై వి = కైవర్తి చూ, రూ- కయివడి. (దేశ్యమని శబ్దరత్నాకరము)

కైవడిముస్తె వై. వి = కైవర్తీముస్తకమ్ చూ, రూ- కయివడిముస్తె చూ, ముస్తకము.

కైవర్తము సం వి అ న = కైవడిముస్తె * —పై—

కైవర్తముస్తకము సం వి. అ న = —పై.—

కైవర్తముస్తకము సం. వి అ న —పై—

కైవర్తి సం వి ఈ స్త్రీ = కయివడి- కైవడి—పై.— (తుంగ అని కొందఱు)

కైవర్తిక సం వి ఆ స్త్రీ —పై—

కైవర్తిముస్తకము చూ, రూ- కైవర్తముస్తకము

కైవర్తీముస్తకము —పై.—

కైవర్తుఁడు. సం. వి అ పుం. జాలరి, పడవ నడుపువాఁడు (అని కొందఱు) చూ, వలకాఁడు.

కైవలము సం. వి అ. న. విడంగము * చూ, వాయువిడంగము.

కైవల్యము సం వి అ. న 1. ముక్తి చూ, మోక్షము. 1, 2. విషయేచ్ఛారహితత్వము చూ, వైరాగ్యము, 3 ఏకాంతము చూ రహస్యము. 1.

కైవల్యుఁడు సం విణ. గొప్పవాఁడు. చూ, హేమాహేములు (మోక్షార్హుఁడనునపుడు వాడెదరు)

కైవళి. వై. వి = కైవర్తి చూ, రూ- కయివళి (దేశ్యమని శబ్దరత్నాకరము)

కైవసము. దే వి. అధీనము చూ, వశము 1

కైవారపుచేతులు. దే. వి బ ఒకానొకనతి చూ, నమస్కారము.

కైవారము సం. వి అ న. 1 వందిస్తోత్రము నై. 7, ఆ 89 చూ, స్తోత్రము, దే వి, వై. వి (1): చూ, రూ- కయివారము

కైవారముసేయు ద్వ స. క్రి చూ, రూ-కయివారముసేయు

కైవారి. సం. వి. న్ పుం బట్టువాఁడు హరి పూ 1, ఆ 4 చూ, వంది

కైవు దే వి చూ, రూ- కయివు (ఉన్మాదము — ఉ హరి. 2, ఆ 750)

కైవ్రాలు దే. అ క్రి చూ, రూ-కయివ్రాలు. (ఒఱగు—విక్ర 4. ఆ 39, పక్షులుల్లోనగునవి క్రిందికిదిగు —ఉ, రా 3, ఆ 108, కాఱు —ఆము 4 ఆ 85)

కైవ్రాలుచు దే ప్రే చూ, రూ- కయివ్రాలుచు

కైశికము సం వి అ. న. 1 వెండ్రుకలసమూహము చూ, వెండ్రుక. 1, పుం 2 శృంగారరసము చూ, రసములు.

కైశికి అం 1. కావ్యవృత్తులు నాలుగింటిలోనొకటి: చూ, వృత్తులు; 2 ఒక కావ్యవృత్తి.— “మృదువయిశృంగార, కరుణరసములను దెలుపు అరరచన. ఇందు టవర్గము తప్ప కకారము

మొదలు మకారము దనుకనుండు నక్షరములు పూర్ణానుస్వారపూర్వకముగాఁ గలదియు, దీర్ఘములులేని రేఫణకారములును, సమాసము లేకపోవుటగాని, కొలఁది సమాసములుండుట గాని గలదియు, మధురపదములతో సంబంధముకలుగునట్టిది యునగు మాధుర్యము గలిగి యుండును ఉదా.—అలతాంగులు మందమందయానంబుల నందంపు నింపుఁగొలుప మెలంగుచు, లతాంతంబుల పువ్వులంగోయలం జిదుముచు, మందహాసంబులు ముఖారవిందంబుల నంకురింప, చిలుకపలుకుల నకిలించు మృదుతర వచన రచనవిశేషంబుల నన్యోన్యంబు నెరగించుచు, సంచరించుచుండిరి" (ఉపన్యాసదర్పణము), 3 అంశములు అఱువది మూఁడింటిలో శుద్ధజాతులు యేడున్నూ గాక మిగత జాతులుపదునొకటింటిలో అఱువదియగు యీ కైశికి అఱువిధంబులుగలదై యున్నది చూ, అంశములు (ఇది గాంధర్వ వేదమునందలి రాగాధ్యాయములోనిది), 4. పంచమజభావములుపదింటిలోనొకటి (చూ పంచమజభావములు) చూ, భావ. 1.

కైశికుఁడు. సం. వి అ పుం. చెందమామ చూ, చంద్రుఁడు.

కైశిక్యము సం. వి అ పుం 1 పెద్దపేఁకు *: చూ, శాకోటము, 2 తలవెండ్రుకల గుంపు చూ, వెండ్రుక 1

కైశోరము సం. వి. అ. న. పండ్లు మొలచినది మొదలు మూఁడేండ్లవఱకుగల వయస్సు చూ, వయస్సు 1

కైశ్యము సం. వి. అ న తలవెండ్రుకల గుంపు, కొప్పు (అని కొందఱు) చూ, వెండ్రుక 1

కైసన్న. వై. వి. పిలుపు చూ, సంబోధనము

కైసరుఁడు. వై. వి. = కవీశ్వరః· చూ, రూ-కయిసరుఁడు.

కైసాటిచుక్క. ద్వ వి చూ రూ- కయిసాటిచుక్క

కైసేఁత. ద్వ వి చూ రూ- కయిసేఁత.

కైసేతకాఁడు ద్వ వి అలంకరింపఁబడినవాఁడు· చూ, భూషితుఁడు.

కైసేయు. ద్వ స క్రి చూ, రూ-కయిసేయు (అలంకరించు — విక్ర. 4, అ 192, పూజించు.— భీ 4, అ 203)

కైసేయువాఁడు ద్వ వి అలంకర్త చూ, అలంకరిష్ణువు

కొ.

కొంకగొనుగు దే వి కొండగోఁగు· చూ, పీతపుష్పము

కొంకణము అం. దేశములు ఏఁబదియాఱింటిలో నొకటి వేరున 1172 చూ. దేశము. (రూ-కోఁకణము)

కొంకణస్థబ్రాహ్మణులు పా వీరిని చిత్రపావనులంచురు పరశురామమూర్తి అఱువదియందిని పవిత్రులుగాఁజేసి బ్రాహ్మణత్వమునీయఁగా బ్రాహ్మణులైనట్లు సహ్యాద్రి కాండమునఁ జెప్పఁబడియున్నది చూ, బ్రాహ్మణులు

కొంకనక్క ద్వ వి. చిన్నజాతినక్క, కిఖి. భార అశ్వ 2, అ 117 చూ, సృగాలము,

కొంకర దే వి వంపు చూ, వేల్లితము 2

కొంకరలువోవు దే. అ. క్రి. (కొంకరలు + పోవు) శైత్యాదులచేతఁ గాళ్ళుచేతులులోనగునవి నిగిడికొను. రామా 7, అ. 258 చూ, వంకరవోవు

కొంకి దే వి రూ- క్రొంకి. 1. వంపుచీల చూ, రూ క్రొంకి, 2 అందనిపండ్లులోనగు వానిఁ గోయుటకు ఉపయుక్తముగా వంకర చిల్లదోపినకోల: క్రొంకి, దోఁటి; బ. 3.ముచ్చి

లిగుంతకుఁ బార్శ్వములనుండెడి యెముకలు చూ, శల్యము 1, 4 మోఁకాలిచిప్పకు లోతట్టు రెండుప్రక్కలనుండెడియెముకలు చూ, శల్యము 1 (కొంకివేళ్ళు= గొంకివలెనుండు వేళ్లు.)

కొంకిపురుగు వా వి మనుజునిశరీరముఁ బ్రవేశించి హింసించు ఒకానొక పురుగు (నులిపురుగువంటిది) చూ, పురుగు

కొంకు దే వి 1 భయము చూ, వెఱపు 2 చూ, వెనుదీయుట విక్రి 3, ఆ 97, 3 జంకు చూ, సంకోచము 3, అ క్రి 4 జంకు విక్రి 7, ఆ 127 చూ, భయపడు, 5 వెనుకదీయు చూ, వెనుదీయు 1, 6 మోమోడు చూ, సంకోచించు

కొంకుపాటు ద్వ వి 1 భయపడుట కవిక 4, ఆ 107, 2 సంకోచపడుట హంస 3 ఆ 220, 3 సొలుపాటు చూ, స్ఖలనము 2

క్రోడము సం. వి అ, న, ఆ స్త్రీ. 1. ఒడి, తొడపైభాగము చూ, తొడ, 2 ఱొమ్ము రెండుభుజముల నడిమిభాగము (అని కొందఱు) చూ, వక్షము, అ. పుం. 3 పంది చూ, సూకరము, 4. ఏనుఁగు చూ, హస్తి, 5. ఉదకము చూ, సలిలము, 6 శని చూ రాహువు. 2

క్రోడాంఘ్రి. సం. వి ఇ. పుం: చూ, క్రోడపాదము.

క్రోడాడు. దే. అ క్రి. దుమ్మెత్తిచల్లు. (రూ-కోరాడు-కోరు.)

క్రోడాయుధము సం వి. అ. పుం. ముక్కంటి చూ, శివుఁడు.

క్రోడి. సం. వి. ఈ. స్త్రీ: చూ, క్రోడకన్య *

క్రోడీకరణము. సం. వి. అ. న 1. ఆలింగనము చూ, సంశ్లేషము; 2. క్రోడీకరించుట.

క్రోడీకరించు. సం స క్రి. ఒకటిగాచేర్చు

క్రోడీకృతి. సం. వి. ఇ స్త్రీ చూ, క్రోడీకరణము.

క్రోడీముఖము. సం వి. అ. పుం. పిల్లచేప. చూ, మత్స్యము. 1

క్రోడుఁడు సం. వి. అ పుం. 1 శని చూ, రాహువు 2, 2. ముక్కంటి చూ, శివుఁడు

క్రోధము సం వి అ. పుం. 1 త్రుంచఁబడినది. చూ, త్రుటితము, 2 నేత్రభేదము చూ నేత్రము. 1

క్రోధుఁడు సం వి అ పుం మరుఁడు చూ, మన్మథుఁడు

క్రోధజము సం వి. అ పుం మోహము చూ వలపు 2

క్రోధజములు అం వాక్పారుష్యము, దండపరుషము. (2)

క్రోధన. సం వి. ఆ. స్త్రీ. 1. ఎద్దునాలుక * చూ, బెండ, 2 కొండబెండ * చూ, షడ్గ్రంథ, 3. కోపవతి చూ. స్త్రీ, అం 4 సంవత్సరములు అఱువదింటిలో నొకటి చూ, సంవత్సరములు.

క్రోధనుఁడు సం విణ చూ, రోషణుఁడు.

క్రోధము సం వి అ పుం. 1 రూ-క్రుత్తు-క్రుధము. కోపము చూ, రోషము, 2 ఎనుపోతు చూ, మహిషము, అం 3 రసస్థాయీభావములు తొమ్మిదింటిలో నొకటి చూ రసస్థాయీభావములు (రోషము), 4 శత్రులు ఇరువదింటిలోనొకటి చూ, శత్రులు, (క్రోధ అని కొందఱు), 5 అరివర్గములు ఆఱింటిలో నొకటి చూ, అరివర్గములు.

క్రోధమూర్ఛితము. సం. వి అ. పుం. చోరమను గంధద్రవ్యము: చూ, రాజార్హము

క్రోధమూర్ఛితుఁడు. సం. విణ ఎక్కువకోపము గలవాఁడు చూ, రోషణుఁడు

క్రోధయుక్తుఁడు. సం. విణ. —పై—

క్రోధి. సం. వి. న్ పుం. 1. సంవత్సరములు అఱువదింటిలో నొకటి చూ, సంవత్సరములు, విణ. పుం 2 కోపము గలవాఁడు చూ రోషణుఁడు

క్రోధించు సం. అ క్రి కోపగిల్లు చూ, రోషించు

క్రోధుఁడు సం. వి అ పుం క్రోధుఁడను ఒక రాజు చూ, రాజు 1

క్రోయు దే స క్రి విషమముగాచోఁచు "నాలుకలు క్రోయు మహోరగరాజయుగ్మముం జేరి" భార అర. 6, ఆ 178

క్రోరు అం వి కోటినూఱులక్షలు (1,00 00,000)

క్రోల దే వి చూ, క్రోవి 1

క్రోలు దే వి 1 క్రోల ఆము 3, ఆ 20 చూ, క్రోవి 1, 2 తామరనాళము చూ, బిసము 1, స క్రి 3 తిను స్వా 3, ఆ 51 చూ, సాపడు, 4 పానముచేయు హరి పూ 5, ఆ 196 చూ. త్రాగు, 5. గ్రహించు భార. విరా 2, ఆ 35 (రూ-క్రొలలు) చూ, పుచ్చుకొను, 6 అనుభవించు హరి. ఉ 7, ఆ 204. చూ, భుజించు 2

క్రోలుకసవు ద్వ. వి నడము, కిక్కిసకసవు* చూ, తృణము

క్రోలుగచ్చ దే వి చూ, రూ-క్రొలుగచ్చ *

క్రోలుచు దే. అ క్రి. రూ-క్రోల్చు. కూయు: చూ, శబ్దించు (ప్రే. క్రోలఁజేయు -లక్ష్మీ 1, ఆ 17)

క్రోలెముక. దే వి చూ, రూ-క్రోలెముక

క్రోల్చు. దే. అ. క్రి: చూ, రూ-క్రోలుచు.

క్రోవ. దే. వి 1 సరము రామా 7, ఆ. 14౦ చూ, భూషణము. 2, 2. దర్పామయము అం, భా ద్వి. 128.

క్రోవి దే. వి. 1 తామరనాళము చూ, బిసము. 1; 2 సస్యాదినాళము చూ, నాళము. 5. వై వి 3 =కురవక. ఎఱ్ఱగోరంట* భాగ ఆది, 4. ఆ 20 చూ, మహాసహ, దే వి 4. ఊఁదు గ్రోవి చూ, గొట్టము, 5. ఆసుపోసెడిగొట్టము. హంస 2, ఆ 11, 6 తుపాకి, అగ్నిప్రసరణాయుధము చూ, బాణము. 1, 7 బుడ్డి. నీలా 3, ఆ 90 చూ, పాత్రము 6, 8 భూమిలోపల నీళ్లువచ్చుట కేర్పఱచిన దారి, భార అర. 4. ఆ 332, 9 మూష కళా. 8, ఆ 9 చూ, మూస.

క్రోశతాలము. సం వి అ. పుం ఢక్కా. చూ, వీణా.

క్రోశధ్వని సం. వి ఇ. పుం. —పై—

క్రోశద్వయము. సం. వి అ. న రెండుకోసులు చూ, పగువు. 2.

క్రోశము సం. వి. అ. పుం =కోసు చూ, కోసు

క్రోశయుగము. సం వి అ న చూ, క్రోశద్వయము

క్రోష్ట సం. వి. ఋ. పుం. నక్క చూ, సృగాలము.

క్రోష్టము సం. వి. అ. పుం న గెనుసు* చూ, గెనుసుగుంప

క్రోష్టుకమేఖల సం వి ఆ స్త్రీ కోలపొన్న* చూ, పృశ్నిపర్ణి.

క్రోష్టుపుచ్ఛి సం. వి ఇ స్త్రీ -పై-

క్రోష్టుపుచ్ఛిక సం వి ఆ. స్త్రీ 1 -పై-, 2. క్షుద్రక్షుపవిశేషము చూ, గోలోమిక

క్రోష్టుఫలము సం. వి. అ పుం. గార* చూ, హింగుది

క్రోష్టువిన్న సం. వి. ఆ. స్త్రీ నక్కతోఁక పొన్న*: చూ, సృగాలవిన్న.

క్రోష్టువు సం. వి ఉ. పుం. నక్క: చూ, సృగాలము.

క్రోష్టేక్షువు. సం వి. ఉ. పుం. తెల్లచెఱకు*: చూ, రసాలము 3

క్రోష్ట్రి సం. వి ఈ స్త్రీ 1 ఆఁడునక్క, రూ-క్రోష్ట్రి చూ, సృగాలము, 2 తెల్లనేలగుమ్ముడు * చూ, భూమికర్కారువు; 3 లాంగలి * (లాంగలిశబ్దమునకు తఱి గొజ్జరయు, నీరుపిప్పలియు నర్థములు). చూ, హాలిని

క్రోష్ఠి సం వి ఈ స్త్రీ నల్లనేలగుమ్ముడు*. చూ, భూమికర్కారువు.

క్రౌ

క్రౌంచదారణుఁడు. సం.వి.అ పుం గుహుఁడు, కుమారస్వామి చూ, స్కందుఁడు.

క్రౌంచపదము. పా ఒకానొక వృత్తము ఇది యొక్కొక్క పాదమునందు భ, మ, స, భ, న, న, న, య గణములు గలిగి పదునొకటవయింటను యతిగల ఇరువదినాలుగవ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము ఉదా.- "ప్రాంచితలీలన్శంకరవంది-పక్రికటితవిరతులు- భమసభనాన్యల్, క్రౌంచపదీవృత్తమ్మగుఁ జెన్నారఁగఁ బలుకుదురిలఁ-గవివరులెల్లన్." చూ వృత్తము 1.

క్రౌంచము సం వి అ పుం = కొంచె. 1. క్రౌంచమను కొండ రూ-కౌంచము చూ, పర్వతము 1, 2 క్రౌంచమను ద్వీపము చూ, లంక 1, 3 క్రౌంచమనుపక్షి చూ, బకము; ఆం 4 ద్వీపములు ఏడింటిలో నొకటి. చూ, ద్వీపములు, 5. ఆసనములు ముప్పదింటిలో నొకటి చూ, ఆసనములు, 6. ఒకానొక వ్యూహము

క్రౌంచాదనము. సం. వి. అ. న. 1. మృణాలము చూ, బిసము. 1, 2. చించోటకమను తృణము. చూ, తృణము. 1, 3 పిప్పలిటీంగా* చూ, పిప్పలి. 1.

క్రౌంచాదని. సం వి. ఈ స్త్రీ. పద్మబీజము చూ, పద్మము. 1.

క్రౌంచానుజము. సం. వి. అ. పుం. మైనాక పర్వతము. చూ, పర్వతము

క్రౌంచారాతి సం. వి ఇ. పుం చూ, క్రౌంచదారణుఁడు.

క్రౌంచారి సం.వి ఇ పుం 1 -పై- 2 కార్తవీర్యారిపువు చూ పరశురాముఁడు.

క్రౌంచాస్త్రము. అం. అస్త్రములు ఏఁబది మూఁడింటిలో నొకటి చూ, అస్త్రములు.

క్రౌను. ఆం వి. 1. కొలతలోభేదము (ఇట్లు క్రౌను పెన్, క్రౌను పేపరు మొ), వా వి. 2. $2\frac{1}{2}$ షిల్లింగులు (రు 2-0-0 విలువగల నాణెము.)

క్రౌర్యము. సం. వి అ న. క్రూరభావము

క్ల

క్లమథము సం. వి. అ పుం. (పుష్పాదులు) వాడుట చూ, మ్లాని.

క్లమము. సం వి అ. పుం. 1 -పై-, 2 బడలిక చూ, శ్రమము 1

క్లా

క్లాంతము. సం. విణ. బడలినది

క్లాంతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, క్లమథము.

క్లి

క్లితకము. సం వి అ. న రూ-క్లీతకము. అతిమధురము* చూ యష్టిమధుకము.

క్లితకిక సం. వి. ఆ స్త్రీ. రూ-క్లీతకిక. నీలి*: చూ, రంజని

క్లిన్నము సం వి 1 ఆర్ద్రిత చూ, పదను 2, విణ 2 తడిసినది చూ, వోదము

క్లిశితము సం విణ దారిద్ర్యాదులచేత క్లేశము నొందినది చూ, దుఃఖితము

క్లిష్టము సం వి అ న 1. ఒకానొక శబ్దదోషము. పదదోషములు పదునేడింటిలో నొకటి. చూ, పదదోషములు క్లిష్టము అనఁగా. — దూరమైన యర్థముకలది. ఉదా.— పవనాశనేంద్రధరమకుటాలంకారమణి జనకపుత్రీరమణ కుమారరూపదీపితుఁడు, (మన్మథుఁడని చెప్పుట కింతదూరము చెప్పుట దోషము) దీనినే క్లేష్టము అందురు (చూ, ఉపన్యాసదర్పణము 228 పొఁగట), విణ చూ, క్లిశితము, 3 పూర్వోత్తరవిరుద్ధమైనది (వాక్య) చూ, వ్యాఖ్యాతము 2.

క్లిష్టుఁడు సం. వి ణ క్లేశితుఁడు చూ, దుఃఖితుఁడు

క్లీ

క్లీ సం వి. న్ పుం. నపుంసకుఁడు చూ, షండుఁడు

క్లీతకము. సం వి అ న చూ, రూ-క్లితకము.

క్లీతకిక సం. వి. ఆ స్త్రీ. చూ, రూ-క్లితకిక.

క్లీబని. సం. వి. ఈ స్త్రీ. అంబుదఫలి* చూ మూలుగు, 2.

క్లీబము. సం. వి. అ. న. 1. నపుంసకము చూ, షండము, విణ. 2. విక్రమములేనిది

క్లీబుఁడు సం. వి అ. పుం. నపుంసకుఁడు చూ, పండుఁడు.

క్లీవుఁడు. సం వి అ పుం 1 —పై.—, 2 పౌరుషహీనుఁడు.

క్లే

క్లేదము. సం. వి అ న. తడి చూ. పదను 2

క్లేదుఁడు సం. వి అ. పుం. చూ, హిమాంశువు

క్లేదువు సం వి ఉ పుం 1. —పై—, 2. జన్ని చూ, సన్నిపాతము 1.

క్లేశము సం వి అ పుం 1 వగ చూ, దుఃఖము, 2 కోపము చూ, రోషము, 3. కృషి చూ, వ్యవసాయము

క్లేశితము సం విణ చూ, క్లిశితము

క్లై

క్లైమాక్సునాఁగలి వా వి ఇదియొకరకము ఇనుపనాఁగలి. (ఇందలి భాగములు — తల్లికొఱు, కఱ్ఱు, చెక్కకొఱు, దూలము, మేళ్లు, పిడులు, చక్రము, చక్రధ్వజము అడ్డుకళ్లెము, నిలువుకళ్లెము) చూ, లాంగలము. 1 (దీని వెలరు 22-8-0 లు)

క్లో

క్లోమము సం వి న్ న. 1. కడుపులోనొక ప్రక్కనుండెడి యెఱ్ఱని మాంసము, చూ, మాంసము, 2. ఉచ్చబుడ్డ చూ, మూత్రకోశము

క్వ

క్వ సం. అవ్య ఎక్కడ చూ, యత్ర 1

క్వంగువు. సం. వి ఉ. పుం చూ, రూ-కంగువు.

క్వణనము సం వి. అ. పుం 1. వీణ లోనగువాని మ్రోఁత. చూ, స్వరము. 2; 2. చిన్నకుండ చూ, భాండము 3

క్వణము సం. వి అ పుం —పై— (నపుంసకమని కొందఱు) (రూ-క్వాణము)

క్వథితము. సం. విణ చక్కఁగా కాఁగినది: చూ, బ్బంగుడు. 1.

క్వయినా-క్వైనా ఆం వి ఇది మలేరియా జ్వరములకు పరమౌషధము.

క్వా

క్వాణము సం వి అ పుం చూ రూ-క్వణము

క్వాథము సం. వి అ పుం 1 బాధ చూ, దుఃఖము, 2 వృత్కురసము.

క్వాథోద్భవము సం వి అ న తుత్థాంజనము, మ్రానిపసుపునవండిన అంజనవిశేషము చూ, రసాంజనము

క్వి

క్విటిరెంటు. వా. వి ఈనాముల (మాన్యముల) మీఁద వేయఁబడిన పన్ను (రూ-క్విట్రెంటు (ఆంగ్లపదమువాడుకపదమయ్యె)

క్విట్రెంటు వా వి.—పై— "క్విట్రెంటు యీనాము"

క్షు

క్షు సం వి అ పుం 1 అడ్డగించుట చూ, నిరోధము 1, 2 పగ చూ, విరోధము 1; 3. క్షేమము చూ, శుభము 1, 4 దుస్వప్నము చూ, స్వప్నము 2, 5 క్షత్రియుఁడు చూ, రాజు. 1, 6 రక్కసుఁడు: చూ, రాక్షసుఁ

డు. 1, 7 నరసింహస్వామి. చూ, నరసింగఁడు, 8. ఓమ్కు చూ, పక్షము, 9. వ్యాకరణశాస్త్రము; చూ, వ్యాకరణము, 10. ఓరుపు. (స్త్రీలింగమని కొందఱు) చూ, శాంతము 1, 11. పుడమి, పంటభూమి (అని కొందఱు) చూ, భూమి 1, 12 కల్పము చూ, సంవర్తము 1, 13 మెఱుపు చూ, విద్యుత్తు. 1, 14. నాశము చూ, రుత్తు, స్త్రీ 15 నిద్రి చూ, స్వప్నము 2.

క్షమ్ సం వి అ. న 1 క్షేత్రము చూ, భూమి 1, 2 చెట్టు చూ, వృక్షము

క్షంత సం విణ (ఋ. ఈ ఋ) ఓర్పరి చూ, సహనుఁడు

క్షణంక్షణము. సం వి అ. పుం వెంటువెంటనే, అప్పటికప్పుడు

క్షణకము సం. వి అ న పిన్నముల్లంగి* చూ, ముల్లంగి

క్షణతువు సం వి. ఉ. పుం గాయము చూ, నలుకు

క్షణద సం వి ఆ. స్త్రీ 1. రేయి: చూ, రాత్రి, 2 పసుపురంగు చూ, వర్ణము. 6

క్షణదము సం వి అ న ఉదకము చూ, సలిలము.

క్షణముఁడు. సం వి. అ పుం, జోస్యుఁడు చూ, సాంవత్సరుఁడు.

క్షణనము సం. వి అ న కొల చూ, వధము.

క్షణనిశ్వాసము సం వి అ పుం శిశుమారమను జలజంతువు చూ మత్స్యము 1.

క్షణప్రభ. సం. వి ఆ స్త్రీ రూ-క్షణిక, మెఱుపు చూ, విద్యుత్తు 1.

క్షణభంగురము సం వి. ఆ. స్త్రీ క్షణమైన నుండనేరనిది అచిరము, అనిత్యము, అనూర్జితము, అశాశ్వతము.

క్షణము. సం. వి. అ. పుం. 1. ఘటికయందాఱవపాలు (ఘటిక=24 నిమిషములు), నాలుగు నిమిషములు, ముప్పదికలలుగల కాలము చూ, కాలపరిమాణము, 2 తిరునాళ్ల చూ, పండుగ 2, 3 వ్యాపారములేమి, 4 కాలము: చూ, సమయము. 1, 5. పరమాణువు చూ, రేణువు 1; 6 ఇల్లు చూ, సదనము 1, 7 సంరక్షణము, చూ, రక్షణము, 8 మృదుత్వము చూ, సుకుమారము, 9 క్షణికము చూ, వ్రేల్నడి, అం 10 కాలప్రమాణములు పండ్రెండింటిలో నొకటి చూ, కాలపరిమాణము

క్షణించు సం స క్రి భోజనార్థము వరించు రూ-క్షణియించు.

క్షణిక. సం వి ఆ. స్త్రీ మెఱుపు చూ, విద్యుత్తు 1

క్షణికము సం విణ 1. క్షణమాత్రస్థాయి చూ, స్వరము 2, వా 2 రెప్పపాటుకాలము చూ, వ్రేల్నడి

క్షణిని. సం. వి. ఈ స్త్రీ రేయి చూ, రాత్రి.

క్షణియించు సం స. క్రి చూ, రూ-క్షణించు

క్షణుఁడు సం వి అ పుం 1 ఒకరికి లోఁబడినవాఁడు చూ, పరాధీనుఁడు, 2 వ్యాపారము లేనివాఁడు, 3. అంబేద చూ, నిష్క్రియోజకుఁడు

క్షతఘ్నము సం. వి. అ పుం 1 లాక్ష చూ, లక్క, 2. లాక్షారసము చూ, లక్క.

క్షతఘ్ని సం వి ఈ. స్త్రీ లాక్ష, చూ లక్క

క్షతజము సం. వి. అ న 1. నెత్తురు చూ, రక్తము. 1, 2 చీము చూ, రక్తము 1

క్షతము సం వి. అ. 1. గాయమునొందినది, 2 నాశమునొందినది, చూ, శుచి.

క్షమవిధ్వంసి. సం వి. న్. పుం. బొద్ది*: చూ, వృద్ధదారకము

క్షతహారము. సం. వి. అ. న. అగురు చూ. రాజార్హము

క్షతి. సం. వి. ఇ. స్త్రీ. 1. గాయము చూ, నరుస, 2 నాశము చూ, రుత్తు

క్షత్త. సం. వి. ఋ. పుం. 1 శూద్రస్త్రీయందు క్షత్రియునికిఁ బుట్టినవాఁడు, క్షత్రియస్త్రీయందు శూద్రునికిఁ బుట్టినవాఁడు (అని పాఠాంతరము) చూ, పుత్రుఁడు 1, 2 దాసీపుత్రుఁడు చూ, పుత్రుఁడు 1, 2 ద్వారపాలకుఁడు చూ, ప్రతిహారుఁడు, 4 నలువ చూ, బ్రహ్మ 1, 5. తేరుపూన్పరి చూ, సారథి, 6 మఱఁదివలనఁబుట్టినసంతానోత్పత్తి, 7 చేప చూ, మత్స్యము 1

క్షత్రదూతి సం. వి. ఈ. స్త్రీ. తెల్లవాఁకుడు *: చూ, వాఁకుడు

క్షత్రధనము సం. వి. అ. పుం. పెద్దచేఁమఅనుగ * చూ, సాఱ.

క్షత్రబంధువు సం. వి. ఉ. పుం. స్వధర్మము లేక క్షత్రియునకు బంధుమాత్రుఁడైనవాఁడు (ఇది నిందయందు వచ్చును) చూ, రాజు 1

క్షత్రము. సం. వి. అ. న. మేను చూ, శరీరము

క్షత్రియ సం. వి. ఆ. స్త్రీ. రాచేది చూ, స్త్రీ (క్షత్రియజాతియందుఁ బుట్టి క్షత్రియునికి గాని మఱియొకనికి గాని పెండ్లామైనదాని పేరు)

క్షత్రియబ్రాహ్మణులు. పా. ధనుర్వేదమునందతివిశేషప్రజ్ఞగలవారై రాజులనుసేవించుచు అధ్యయనయాజనదానములను త్రికర్మలయందతిఉత్సాహముగలవారే క్షత్రియబ్రాహ్మణులు. చూ, బ్రాహ్మణులు (దశవిధబ్రాహ్మణులలోనివారు)

క్షత్రియాణి. సం. వి. ఈ. స్త్రీ. చూ, క్షత్రియ.

క్షత్రియారి సం. వి. ఇ. పుం. క్రౌంచారి చూ, పరశురాముఁడు

క్షత్రియి సం. వి. ఈ. స్త్రీ. రాచవాని పెండ్లాము చూ, భార్య.

క్షత్రియుఁడు సం. వి. అ. పుం. రాచవాఁడు: చూ, రాజు 1

క్షత్త్రుఁడు సం. వి. అ. పుం. —వై.—

క్షద్మ. సం. వి. న్. న. అన్నము చూ, సాదము. (1.)

క్షప సం. వి. ఆ. స్త్రీ. 1 రేయి చూ. రాత్రి, 2. పసుపు చూ. వర్ణము 6

క్షపణకుఁడు. సం. వి. అ. పుం. బౌద్ధమతస్థుఁడు: చూ. బుద్ధుఁడు. 1.

క్షపణము. సం. వి. అ. న. 1 అశుచిభావము: చూ, కార్యప్రతుము, విణ 2 సిగ్గులేనిది చూ, నిర్లజ్జము

క్షపణుఁడు సం. వి. అ. పుం. చూ, క్షపణకుఁడు.

క్షపణ్యువు సం. వి. ఉ. పుం. తప్పు చూ, నేరము

క్షపాకరుఁడు సం. వి. అ. పుం. చందురుఁడు చూ, హిమాంశువు.

క్షపాచరుఁడు సం. వి. అ. పుం. రక్కసుఁడు చూ, రాక్షసుఁడు. 1

క్షపాటుఁడు సం. వి. అ. పుం. 1 -వై-, 2 యమదూత: చూ, యముఁడు

క్షపాత్యయము సం. వి. అ. పుం. రూ-క్షపావ్యయము ప్రభాతము చూ. వేగుజాము

క్షపాపతి సం. వి. ఇ. పుం. చూ. క్షపాకరుఁడు.

క్షపిత. సం. విణ. ఋ. ఓర్పరి. చూ, సహనుఁడు

క్షపితము సం. వి. అ. న. చూ, భాగహారము

క్షమ సం. వి. ఆ. స్త్రీ. 1 రూ-క్ష్మా ఓర్పు, (పుంలింగమని కొందఱు) చూ, శాంతము 1, 2 నేల చూ, భూమి 1, 3 గౌరి చూ, పార్వతి 1, 4. రేయి చూ, రాత్రి, పా. 5. (క్షప) ఒకానొక వృత్తము ఇందొక్కొక్క పాదమున న, న, త, త. గురువులు గలిగి యేనిమిదవయింట యతిగల త్రయోదశచ్ఛం

దన్నునందుఁ బుట్టిన వృత్తము. ఉదా.— "క్రమమున నిభవిభ్రాంతినాతాఁగయు క్షమగ నుకవిపద్వ్యాంబు లూహించినక్, క్షమలనఁ బరఁగుం- గంజపత్రేక్షణా, సుమశరజనకా శూర వంశోత్తమా." చూ, వృత్తము 1.

క్షమము. సం. విణ. 1. యుక్తము చూ, సమీచీనము. 1, 2 చాలునది.

క్షమాదంశము. సం వి అ. పుం మునగ *: చూ, శిగ్రువు. 1.

క్షమాపణ. పా శరణుచొచ్చుట

క్షమావంతుఁడు. సం విణ త్. ఓరుపరి చూ సహనుఁడు.

క్షమి సం. విణ (న్ ఈ. న్) —పై.—

క్షమించు సం. స. క్రి ఓర్చు చూ, సహించు

క్షమిత సం విణ (బు ఈ బు) చూ, క్షమి

క్షమియించు. సం స. క్రి చూ, క్షమించు

క్షముఁడు సం విణ 1. శక్తుఁడు చూ, లావరి, 2. నేర్పరి చూ, సమర్థుఁడు, 3 హితవును చెప్పువాఁడు. చూ, హితవరి

క్షయ ఆం చూ, క్షయము 7

క్షయకరము. సం వి. అ పుం జీడి * చూ భల్లాతకి.

క్షయతరువు. సం వి ఉ పుం పాదిరి* చూ, స్థాలి. 2

క్షయథువు సం వి ఉ పుం కాసరోగము: చూ, దగ్గు

క్షయము సం వి అ పుం 1. —పై.—, 2 అణఁదెవులు చూ, రోగము. 1, 3 రూ- క్షయి చెడుట, తగ్గుదల చూ, వెలితి 2, (క్షయము, స్థానము, వృద్ధి ఇది యీ త్రివర్గములలో నొకటి చూ, వర్గము). 4 ప్రళయము చూ, సంవర్తము 1, 5 ఇల్లు చూ, సదనము 1, 6 నాశనము చూ, రుత్త, 7. క్షయనామ సంవత్సరము (రూ-క్షయ- అక్షయ) చూ, సంవత్సరము, 8. శత్రువున కంటెఁ దాను దగ్గియుండుట.

క్షయరోగజాతకుఁడు పా. 1. షష్ఠమమున బుధకుజులుండి శుక్రచంద్రులచేఁ జూడఁబడి పాపగ్రహాంశలయందున్నపుడును, 2 బుధుఁడు కుజయుక్తుఁడై షష్ఠమమందుండి శుక్రచంద్రులచేఁ జూడఁబడుచు క్రూరాంశలయందున్నపుడును, 3. రాహువు షష్ఠమమందును లగ్నాధిపతి అష్టమమందునుండి చంద్రుఁడు పాపయుక్తుఁడై యుండునపుడును, 4. శని కుజులమధ్యనుందుఁజంద్రుఁడును, మకరమందు సూర్యుఁడు నుండునపుడును, 5 లగ్నమునకు అష్టమమందుఁ జంద్రుఁడుండి 6-8 స్థానములలో రాహువుండి, ఆరాహువునకు నేనిమిదింట శనియుండునపుడును, 6 కారకాంశ రాశికి నాల్గవస్థానమునగాని, యైదవస్థానమునగాని కుజరాహువుల సంబంధముండి చంద్రదృష్టి యున్నపుడును క్షయరోగముండును.

క్షయరోగముచే చనిపోవుజాతకుఁడు పా జన్మలగ్నకారకలగ్నములకు తృతీయమునఁ జంద్రసంబంధమున్న క్షయవలన మరణముకలుగును

క్షయించు సం అ, క్రి క్షీణించు, తగ్గు చూ, సుక్కు 4.

క్షయ్యము సం విణ క్షయింపఁదగినది.

క్షరము సం వి అ. న 1 ఉదకము చూ, సలిలము, పుం 2 మబ్బు చూ, మేఘము 1, 3. మహాపిండీతకము *· చూ, శ్వసనము, 4. కోకిలాక్షము* చూ, మొగబీర

క్షవకము సం. వి అ పుం 1 జిల్లెడు* చూ, జిల్లేడు, 2 ఉత్తరేణి * చూ, శైఖరికము, 3 రాజిక * చూ, సర్షపము, 4 అడవితొలసి *: చూ, తులసి, 5 కొడిసె*: చూ, వత్సకము; 6 మోదెన * చూ, శివమల్లి, 7. కాసరోగము చూ, దగ్గు.

క్షువర్యత్తు. సం. వి. త్. స్త్రీ. చూ. శోక *.

క్షువథువు. సం వి. ఉ పుం 1. క్షుతము, చూ, తుమ్ము, 2 కాశరోగము చూ, దగ్గు, 3 ఎక్కిలి చూ, హిక్క 1

క్షువపత్రి. సం వి ఆ స్త్రీ ఏనుఁగు తుమ్మి * చూ, తుమికి

క్షువము సం వి అ పుం 1 క్షుతము చూ, తుమ్ము, 2 నల్లనియావాలు చూ, సర్షపము

క్షువరము. సం వి అ న 1 మంగలిపని చూ, ముండనము, వా వి 2 అపజయము "నీ వ్యాజ్యము క్షువరమైనది" (గోదావరీమండల ప్రాంతమున వాడుక) (క్షౌరము యొక్క రూపాంతరమని కొందఱు) (వాడుక)

క్షా

క్షా సం వి ఆ స్త్రీ. 1 నిద్ర చూ, స్వప్నము 2, 2. ఓరిమి చూ, శాంతము 1

క్షాంతము సం, విణ. ఓర్వఁబడిన తిట్టుకొట్టు మొదలైనది చూ, సోఢము

క్షాంతి సం వి ఇ. స్త్రీ. ఓర్పు చూ, శాంతము 1,

క్షాత్రము. సం వి అ. న. క్షత్రధర్మము

క్షామము సం వి అ పుం 1. కఱవు చూ, దుర్భిక్షము విణ 2 తక్కువైనది చూ, హీనము 1, అం 3. జరరకిృయలు మూఁడింటి లో నొకటి చూ, జరరకిృయలు

క్షామవతి. సం వి ఈ స్త్రీ. యాగవిశేషము చూ, యజ్ఞము.

క్షామవతీష్టి. సం వి ఇ. స్త్రీ —పై.—

క్షాముఁడు. సం. వి అ. పుం. బలవంతుఁడగు పురుషుఁడు చూ, లావరి.

క్షారకము. సం. వి. అ. పుం. 1. కసుగాయః చూ, శలాటువు. 2; 2 (పక్షులు మత్స్యములు లోనగువానిఁబట్టివేసెడు) బుట్ట చూ. వల. 1; 3 పసుపుమొగ్గ, మొగ్గలగుత్తి (అని కొందఱు) చూ మొగ్గ 1, 4 నెరవంజి* చూ, సరవేంద, న 5 మూలకము, పెద్దముల్లంగి (అని కొందఱు) చూ, ముల్లంగి

క్షారణము. సం వి అ న తిట్టుట చూ శాపము 1.

క్షారతైలము సం. వి అ న. పక్వమైనతైలము చూ, తైలము

క్షారత్రయము సం వి అ న. త్రివిధక్షారములు చూ, లవణము 1

క్షారదళి సం వి ఆ స్త్రీ చూ, లొద్దుగు*.

క్షారదశకము సం వి అ న దశవిధక్షారములు చూ లవణము 1

క్షారద్రావణము సం. వి అ.న మార్దము, చౌటి ఉప్పు చూ, లవణము. 1

క్షారద్రువు సం వి ఉ పుం 1 కింశుకము* చూ, మోదుగు, 2. ఘంటాపాటలి* చూ, మొక్కము.

క్షారభూమి సం వి ఇ స్త్రీ. చౌటినేల చూ, భూమి 1

క్షారమధ్యము సం వి అ పుం ఉత్తరేణి* చూ, శైఖరికము

క్షారము సం వి అ పుం. 1 ఉప్పు చూ, లవణము 1. 2 =కారము ఒజ్జి చూ, కారము. 1, 3 గాజు, గాజుమన్ను చూ, భూమి 1, 4 బూడిదె చూ, భస్మము, 5. యవక్షారము, యవలవలన గలిగిన ఉప్పు చూ, లవణము 1, 6 వెలిగారము, టంకణము చూ, లవణము.1, 7. సజ్జికాక్షారము చూ, లవణము 1,

క్షారములు. వా. ఖటికి ఉదజనితము, సోడియ ఉదజనితము, పొటాసియ ఉదజనితము, మగ్న ఉదజనితము. (అల్కాలీస్) (ఉదజనితము గూడ క్షారమనఁ బడుచున్నది)

క్షారమృత్తిక. సం. వి. అ. స్త్రీ. ఉప్పుమన్ను: చూ, భూమి. 1.

క్షారమేలకము. సం. వి. అ. పుం. సర్వక్షారము చూ, లవణము 1.

క్షారవృక్షము సం. వి. అ. పుం. ముష్కకము* చూ, మొక్కము

క్షారశ్రేష్ఠము. సం. వి అ న 1. వజ్రక్షారము చూ, లవణము. 1, పుం. 2 పలాశము* చూ, మోదుగు, 3. ముష్కకము* చూ, మొక్కము

క్షారషట్కము సం. వి. అ న షడ్విధక్షారములు: చూ, లవణము 1

క్షారసింధువు సం. వి. ఉ. పుం. ఉప్పుసముద్రము: చూ, సముద్రము

క్షారాచ్ఛము సం. వి. అ న సముద్రపు ఉప్పు, సైంధవలవణము (అని కొందఱు). చూ, లవణము 1

క్షారాబ్ధి. సం. వి. ఇ పుం చూ, క్షారసింధువు

క్షారాయము. సం. వి అ. పుం కాలముష్కకము* చూ, మొక్కము

క్షారాష్టకము. సం వి. అ న. ఎనిమిదివిధముల క్షారములు చూ, లవణము 1

క్షారిక సం వి. అ. స్త్రీ ఆఁకలి చూ, బుభుక్ష.

క్షారితము. సం విణ కాఁచినది చూ, స్రుతము.

క్షారితుఁడు. సం విణ పరస్త్రీగమనాదిదోషములచే దూషింపఁబడినవాఁడు చూ, వ్యాధుఁడు. 2.

క్షారోదము. సం. వి. అ పుం చూ, క్షారాబ్ధి.

క్షావకము సం. వి. అ. పుం. నెరవంజి *. చూ, నరవెంద.

క్షాళనము. సం. వి. అ. న, కడుగుట: చూ, ప్రక్షాళనము.

క్షాళితము సం. విణ. కడుగఁబడినది: చూ, ప్రక్షాళితము.

క్షి

క్షి. సం.విణ ఇ 1 నివాసము: చూ, స్థానము 1; 2 గతి, నడవడి చూ, వర్తనము 1, 3 కల్పక్షయము చూ, సంవర్తము 1.

క్షితము సం విణ క్షీణము చూ, హీనము 1

క్షితి సం.వి ఇ స్త్రీ 1 నేల చూ, భూమి 1; 2 ఉనికి చూ, స్థానము 1, 3. చిటికవేయునంతకాలము చూ, వేగిఱ్ఱుడి, 4 నాశము: చూ, చత్తు, 5 ఇల్లు చూ, సదనము 1; 6 సంఖ్యావిశేషము, క్షితియనులెక్క. చూ, సంఖ్య 1, 7 కాలభేదము చూ, సమయము 1, 8 రోచనమను గంధద్రవ్యము చూ రాజార్హము, అం 9 శ్రుతులు ఇరువదిరెండింటిలో నొకటి చూ, శ్రుతులు

క్షితికణము సం. వి అ పుం. ధూళి. చూ, రేణువు. 1

క్షితిక్షమము సం వి అ పుం. చేండ్ర*. చూ, వెలిచేండ్ర.

క్షితిజము సం వి అ పుం 1. వేస్తరము చూ, వేసడము, 2. నేలవేము * చూ, భూనింబము, 3. మంగళగ్రహము

క్షితిధరము. సం. వి. అ. పుం నేలతాలుపు, కొండ. చూ, పర్వతము

క్షితిపతి. సం వి. ఇ. పుం భూమీశుఁడు. చూ, రాజు 1 (ఇట్లు క్షితిపాలుఁడు, క్షితుపుఁడు మొ.)

క్షితిపుత్రుఁడు. సం వి. అ, పుం. నరకరాజు: చూ, రాజు 1

క్షితిబదరి. సం వి. ఈ. స్త్రీ. భూబదరి* చూ, రేఁగు. 1

క్షితిరుహము సం. వి అ పుం. చెట్టు చూ, వృక్షము

క్షితివర్ధనము. సం. వి. అ. పుం పీనుఁగు: చూ, శవము

క్షితివ్యుదాసము. సం. వి అ. పుం గర్తము చూ, రంధ్రము 1

క్షితిసంభూతము సం. వి అ న అట్టుప్పు చూ, లవణము. 1.

క్షితీశ్వరాంశము అం షష్ట్యంశములలో నొకటి చూ, షష్ట్యంశములు

క్షిత్యాదితి సం వి. ఈ స్త్రీ. విష్ణుమూర్తి తల్లి

క్షిత్వా సం. వి న్ పుం. గాలి చూ, వాయువు

క్షిద్రము. సం. వి. అ పుం. 1 తెగులు చూ, రోగము 1, 2. విషాణము, కొమ్ము చూ, శృంగము 1

క్షిద్రుఁడు సం వి అ. పుం ఇనుఁడు చూ, సూర్యుఁడు.

క్షిప సం. వి అ స్త్రీ 1. క్షేపణము చూ, విమోచనము, 2 రేయి చూ, రాత్రి

క్షిపక సం వి. అ స్త్రీ.—1. పై—

క్షిపకుఁడు. సం వి. అ పుం. యోద్ధ చూ భటుఁడు. 1

క్షిపణి. సం వి ఇ పుం 1 అస్త్రము, చూ, బాణము 1, ఇ స్త్రీ. 2 నౌకాదండము చూ, పీలి 2, 3 జాలవిశేషము చూ, వల 1, 4. మంత్రము చూ, మంత్రము 1, 5 యజ్ఞమునందు యజుర్వేదతంత్రము నడపువాఁడు చూ, అధ్వర్యుఁడు

క్షిపణువు. సం. వి ఉ పుం. గాలి చూ, వాయువు.

క్షిపణ్యువు సం వి. ఉ. పుం. 1. వసంతర్తువు చూ, మాసద్వయము, 2 దేహము చూ, శరీరము, విణ. 3. సురభి చూ, రాజార్హము.

క్షిపము. సం. వి అ పుం 1 ఎఱ్ఱమూతికోఁతి చూ, వానరము, 2 క్షేపణము, ప్రేరేపించుట చూ, విమోచనము.

క్షిప్త. సం వి అ స్త్రీ రాతిరి. చూ, రాత్రి.

క్షిప్తము సం. విణ 1 త్రోయఁబడినది చూ, విద్ధము, 2 వైవఁబడినది, పాతఁబడ్డది చూ, స్థాపితము 1, న 3. యోజితము, లెక్క కలియఁగూడడము చూ, సంకలనము, అం. 4. జంఘాక్రియలు అయిదింటిలో నొకటి చూ, జంఘాక్రియలు.

క్షిప్నువు సం విణ ఉ. తిరస్కరించువాఁడు చూ, నిరాకరిష్ణువు

క్షిప్రకము సం. వి అ. న పొడిపిండి చూ, సాదము (1)

క్షిప్రము సం. క్రి. విణ, అ. న. 1. శీఘ్రము చూ, వేగము. 3, విణ 2. వడిగలది: చూ, వేగము 3 (క్షిప్రాదులు.— క్షేపిష్ఠము, క్షోదిష్ఠము, ప్రేష్ఠము, వరిష్ఠము, స్థవిష్ఠము, బంహిష్ఠము), అం. 3. మల్లశాస్త్రములోని ప్రచారములు ముప్పదిరెండింటిలో నొకటి. చూ, ప్రచారములు

క్షిప్రశ్యేనము. సం వి. అ. పుం. ఏటిప్రింత చూ, వ్యాఘ్రాటము.

క్షియ. సం. వి అ. స్త్రీ. క్షయము, తగ్గుదల. చూ, వెలితి. 2.

క్షీ

క్షీణకోణము. పా (Angle of Declination) ఈ కోణమునకు ప్రస్తుతమున లండను పట్టణమందు, ప్రథమట 16 అంశల 45 కలలును,

న్యూలయాల్కు పట్టణమందు పడమట 7 అంశలును పరిమాణము కలదు: (చూ, కోణము.)

క్షీణము. సం. విణ. క్షయించినది: చూ హీనము 1.

క్షీణించు సం. అ. క్రి. క్షీణమగు: చూ, గ్రుక్కు. 4.

క్షీబుడు సం. విణ. తాగుబోతు, క్రొవ్విన వాడు (అని కొందఱు) చూ, మత్తుడు

క్షీరకంఠుడు. సం వి. అ పుం బాలకుడు చూ, శిశువు. (రూ-క్షీరకంరకుడు)

క్షీరకంద. సం. వి. ఆ. స్త్రీ పాలనేలగుమ్ముడు* చూ, భూమికర్కారువు. (ఇట్లు క్షీరకందము)

క్షీరకాండకము. సం. వి అ పుం 1 జెముడు* చూ, స్నుహి, 2 చూ, జిల్లేడు*.

క్షీరకాకోలి. సం. వి ఈ స్త్రీ పిన్నపాల* చూ, మనుపాల (రూ-క్షీరకాకోలిక)

క్షీరకాష్ఠ. సం వి ఆ. స్త్రీ గల్లమఱ్ఱి* చూ, మఱ్ఱి.

క్షీరకీటము. సం. వి అ పుం. దుగ్ధజాతకీటము చూ, పురుగు.

క్షీరక్షురము సం వి అ, పుం పాలతాయి చూ రాయి

క్షీరజము సం వి అ న 1 దధి చూ పెరుగు 1, విణ. 2 క్షీరజాతద్రవ్యము చూ రాజార్హము

క్షీరదళము సం వి అ పుం చూ, జిల్లేడు*

క్షీరద్రుమము సం వి అ పుం 1 అశ్వత్థము* చూ, రావి, 2 వటము* చూ, మఱ్ఱి

క్షీరధేనువు. సం వి ఉ స్త్రీ. దానార్థమై యేర్పఱచిన ఆవు చూ, ధేనువు.

క్షీరనాశము. సం వి అ. పుం పెద్దటేకు* చూ, శాకోటము (రూ-క్షీరనాశకము)

క్షీరనీరము. సం వి. అ. న 1 ఆలింగనవిశేషము: చూ, సంశ్లేషము, 2. దుగ్ధజలము చూ, సలిలము.

క్షీరపర్ణి. సం. వి. న్. పుం: చూ, జిల్లేడు*.

క్షీరస్ఫాకి. సం. వి. ఈ. స్త్రీ. తిందుకము*: చూ, యవతిక్త.

క్షీరఫల సం వి. ఆ స్త్రీ. కలివె* చూ, సామ్లపుష్పఫల

క్షీరబల సం. వి. ఆ. స్త్రీ —పై—

క్షీరము. సం వి, అ. న 1 దుగ్ధము చూ, పాలు 1, 2 నీళ్ళు (శునక క్షీరము శూనారము) చూ సలిలము, పుం 3 వటము* చూ, మఱ్ఱి, 4 చాపము చూ, పాలపిట్ట, 5 క్షీరసముద్రము చూ, సముద్రము, 6 తీపు చూ, మాధుర్యము

క్షీరమోరట సం వి ఆ స్త్రీ చేకొండ * చూ, మోరట

క్షీరవతి సం వి ఇ స్త్రీ పాలుగలది చూ, అస్తిక్షీర.

క్షీరవల్లి సం వి ఈ స్త్రీ పాలనేలగుమ్ముడు* చూ, భూమికర్కారువు

క్షీరవికృతి సం వి ఇ స్త్రీ జున్ను చూ, పాలు 1. (చూ, కూర్చిక 2)

క్షీరవిదారి. సం వి ఈ స్త్రీ చూ, క్షీరవల్లి (రూ-క్షీరవిదారిక)

క్షీరవిషాణిక సం వి ఆ స్త్రీ క్షీరకాకోలి* చూ, మనుపాల

క్షీరవృక్షము సం వి అ పుం 1. ఉదుంబరము* చూ, మేడి, 2 క్షీరిక చూ, పాల

క్షీరశాయి? క్షీరశిరుడు సం వి అ పుం శ్రీరాముడు చూ, రాముడు.

క్షీరశుక్త సం వి ఆ. స్త్రీ 1 తెల్లనేలగుమ్ముడు* చూ, భూమికర్కారువు, 2 పిన్నపాల చూ, మనుపాల

క్షీరశుక్ల సం వి. ఆ స్త్రీ చూ, క్షీరశుక్త.1

క్షీరశుక్లము సం వి. అ పుం జలకంటకము చూ, మత్స్యము. 1.

క్షీరసము. సం. వి. అ పుం పాలమీఁదిమీఁగడ: చూ, మీఁగడ

క్షీరసాగరకన్యక. సం. వి. ఆ. స్త్రీ, లచ్చి: చూ, లక్ష్మి 1 (ఇట్లు క్షీరసాగరసుత, క్షీరాబ్ధిజ, క్షీరాబ్ధితనయ మొ)

క్షీరసారము. సం వి అ పుం చూ, క్షీరసము

క్షీరాకరము. సం. వి అ పుం పాలసముద్రము చూ, సముద్రము.

క్షీరాణి. సం వి ఈ స్త్రీ. పిన్నపాల* చూ, మనుపాల

క్షీరాన్నము సం. వి అ న. పరమాన్నము చూ, పాదము (1)

క్షీరాబ్ధి. సం వి ఇ పుం చూ, క్షీరాకరము.

క్షీరాబ్ధిజము సం వి అ న. 1 సముద్రపుఉప్పు చూ, లవణము 1, 2 మౌక్తికము చూ, రత్నము 1

క్షీరాబ్ధిజుఁడు. సం వి అ. పుం చూ, చంద్రుఁడు (ఇట్లు క్షీరాబ్ధితనయుఁడు)

క్షీరావి. సం వి ఈ స్త్రీ పిన్నపాల* చూ, మనుపాల (రూ-క్షీరావిక)

క్షీరాశము సం వి అ పుం అంచె, చూ, హంస

క్షీరాహ్వము సం వి అ పుం సరళ* చూ, సర్వానుభూతి

క్షీరి సం వి న్ పుం 1 చూ, జిల్లేడు, 2 చిఱుపాల* చూ, మనుపాల, 3 వటము* చూ, మఱ్ఱి, 4 పాదిరి* చూ, స్థాలి, 2, 5 కొండగోనుఁగు* చూ, మృదుద్రుమము (ఈకారాంత స్త్రీలింగమని కొందఱు)

క్షీరిక సం వి ఆ స్త్రీ చూ, పాల*

క్షీరిణి సం వి ఈ స్త్రీ 1. చిఱుపాల * చూ, మనుపాల, 2 కంకుష్ఠము* చూ, స్వర్ణక్షీరిణి, 3 చూ, జిల్లేడు*.

క్షీరేక్షువు సం. వి ఉ పుం చూ, మృదుద్రుమము*.

క్షు

క్షుణము సం వి అ పుం. కుంకుమము*: చూ, ఫేనిలము, 2

క్షుణము సం విశ 1. పొడిచేయఁబడినది; వా 2. పూర్తిగా చేయఁబడినది, న 2 గుణకారము, చూ, హెచ్చవేఁత

క్షుణ్ణుఁడు సం విశ వ్యుత్పన్నుఁడు చూ, సజ్జనుఁడు.

క్షుత సం. వి ఆ స్త్రీ రూ-క్షుతము చూ, తుమ్ము

క్షుతము సం వి త్. స్త్రీ 1 —పై— (అకారాంత నపుంసకలింగమని కొందఱు), ధ్. 2. ఆఁకలి. (తకారాంతమని కొందఱు) చూ, బుభుక్ష, విశ 3 వాఁడిగా చేయఁబడినది, నిశితము చూ, శితము 1

క్షుతాభిజననము సం వి అ. పుం బ నల్లని ఆవాలు * చూ, సర్షపము (రూ క్షుతాభిజనము-క్షుధాభిజననము)

క్షుత్తు సం వి ధ్ స్త్రీ 1 ఆఁకలి చూ బుభుక్ష, అం 2 షడూర్మిలలో నొకటి చూ, ఊర్ములు.

క్షుదము, సం వి అ పుం తండులాదిచూర్ణము చూ, నురుము

క్షుద్రి సం. వి ఆ స్త్రీ 1 ఈఁగ, అడవియీఁగ (అని కొందఱు) చూ, మక్షిక, 2 తేనెటీఁగ చూ, మక్షిక, 3 బోగముది చూ, వేశ్య, 4 అంగహీనయగు ఆఁడుది చూ, స్త్రీ, 5 నాట్యమాడెడు ఆఁడుది చూ, స్త్రీ, 6 హింసించెడు ఆఁడుది చూ, స్త్రీ, 7 చేఁతలాసి* చూ, చేఁతరాసి, 8 అస్పృశి* చూ, వాఁకుడు, 9 దొమ్మరిది చూ, వంశనర్తి, 10 రక్తము విఱిగి గాయములోనగు వానియందుండి కాఱెడి నీరు చూ, పులినీరు, 11, అ

దేవనోద్ధములు: చూ, ధాన్యము; 12. నల్ల ఉప్పి*: చూ, లవణి.

క్షుద్రకంటకి. సం వి. ఈ. స్త్రీ. చూ, వాఁకుడు*.

క్షుద్రకంబువు. సం. వి. ఉ. పుం క్షుద్ర శంఖము; చూ, సంకు. 1

క్షుద్రకము. సం. వి. అ పుం చూ, కుప్పెకోల

క్షుద్రకారలిక. సం వి ఆ స్త్రీ. అడవి కాఁకర*. చూ, సుపవి. 1. (ఇట్లు క్షుద్రకారవేల్లము-క్షుద్రకారవేల్లి)

క్షుద్రకులిశము. సం. వి అ పుం. వైక్రాంత మణి చూ, రత్నము 1.

క్షుద్రఘంట. అం ఘనవాద్యములు ఆటెంటిలో నొకటి. చూ, ఘ- వాద్యములు.

క్షుద్రఘంటిక సం వి ఆ స్త్రీ కింకిణి (కాలి గజ్జెలు-పాంజేబులున్ను) చూ, భూషణము 2

క్షుద్రఘోలి సం. వి ఈ స్త్రీ చివిల్లి కాక్షుపము* చూ, కేఁగు 1

క్షుద్రచందనము సం వి అ న 1 రక్తచందనము చూ, వాసన, 2 కుచందనము చూ, పతాంగము

క్షుద్రచూడము సం వి అ పుం పక్షివిశేషము చూ, పక్షి

క్షుద్రజంతువు సం వి ఉ పుం శతపది, కట్లజెఱ్ఱి, చూ, సర్పము

క్షుద్రజాతిఫలము సం వి అ న. ఉసిరిక* చూ, శ్రీఫలి 1

క్షుద్రజీర సం వి ఆ స్త్రీ. తిప్పతీఁగ* చూ, సోమవల్లి

క్షుద్రజీవము సం. వి. అ. పుం సన్న జీలకఱ్ఱ* చూ, సుషవి. 2

క్షుద్రతులసి. సం. వి. ఈ స్త్రీ. తెల్లగగ్గర* చూ, పర్ణాసము

క్షుద్రదంశిక సం. వి ఆ స్త్రీ. అడవియీఁగ చూ, మక్షిక,

క్షుద్రదురాలభ. సం. వి. ఆ. స్త్రీ. పిన్న కేఁగడి దూల*: చూ, స్వల్పదురాలభ.

క్షుద్రదుస్స్పర్శ. సం వి. ఆ. స్త్రీ. —పై. —

క్షుద్రపత్ర. సం. వి ఆ. స్త్రీ. చాంగేరి* చూ, పులిచింత.

క్షుద్రపత్రము. సం. వి. అ. పుం చూ, క్షుద్రతులసి.

క్షుద్రపత్రి. సం వి. ఈ. స్త్రీ. వచ* చూ, విష.

క్షుద్రపర్ణము సం వి అ పుం 1 తెల్లగగ్గర* చూ, పర్ణాసము, విణ 2. సూక్ష్మపత్రము*: చూ, ప్రిబ్బలి

క్షుద్రపాషాణభేద సం వి ఆ స్త్రీ. క్షుపము* చూ, హ్రస్వశాఖాశిఫము.

క్షుద్రపిప్పలి. సం. వి. ఈ స్త్రీ అడవిపిప్పలి*. చూ, పిప్పలి 1.

క్షుద్రప్రబంధము. పా (కలికోత్కలిక, జయపద, మాలిని, చక్రవాళ, మంజరి, ముక్తపద గ్రస్తాదులు గలది)

క్షుద్రఫల. సం వి ఆ. స్త్రీ 1 గోపాలకర్కటి* చూ, బుడమ, 1, 2 కాకినేరేడు* చూ, నేరేడు, 3 కంటకారి* చూ, పెద్దసాఁపర, 4 చూ, వాఁకుడు

క్షుద్రఫలము. సం వి అ. పుం నేలపోఁక* చూ, పోఁక.

క్షుద్రబల సం వి ఆ. స్త్రీ. పిన్న ముత్తవపులగము* చూ, ముత్తవపులగము.

క్షుద్రము సం విణ. కొంచెము చూ, స్వల్పము.

క్షుద్రమూలకము సం.వి అ న. పిన్న ముల్లంగి*. చూ, ముల్లంగి.

క్షుద్రమౌక్తికము. సం. వి. అ. న. ఉమ్మాయముత్తియము చూ, రత్నము. 1 (చూ, ముత్తెము.)

క్షుద్రరస. సం. వి ఆ. స్త్రీ కానుగు* చూ, శాదఘ్నము

క్షుద్రవార్తాకి. సం వి ఈ స్త్రీ. తెల్లవాఁకుడు * చూ, వాఁకుడు

క్షుద్రశంఖము సం వి ఉ పుం కంటకుఁడు చూ, శత్రువు. 1

క్షుద్రశమ సం. వి. ఆ స్త్రీ. నల్లగినియ * చూ, శుకనాసము 1

క్షుద్రశీర్షము సం వి అ పుం నయూరశిఖ* చూ, పూతికరజము

క్షుద్రశుక్తి సం వి. ఇ స్త్రీ జలశుక్తి చూ, సంపు. 1

క్షుద్రశ్యామ. సం. వి. ఆ స్త్రీ అగ్నిభాస * చూ, మానేరు.

క్షుద్రశ్వేత సం వి. ఆ స్త్రీ గినియ * చూ, శుకనాసము. 1

క్షుద్రసహా సం. వి ఆ స్త్రీ 1 ముద్గపర్ణి కాఱుపెసర* (అని కొందఱు) చూ, పెసర, 2. ఇంద్రవారుణి * చూ, పెద్దపాఁపర.

క్షుద్రహింగులిక సం. వి ఆ స్త్రీ చూ, వాఁకుడు *.

క్షుద్రాండమత్స్యసంఘాతము సం వి. అ పుం చిఱుమీనుల కదుపు, పోతాధానము చూ, మత్స్యము. 1

క్షుద్రాంబుపణస. సం వి అ పుం చూ, నిమ్మ *. (రూ-క్షుద్రామ్లపణస) (ఆకారాంత స్త్రీలింగమని కొందఱు)

క్షుద్రాగ్నిమంథము సం. వి. అ. పుం. పిన్నగెల్లి * చూ, శ్రీపర్ణము. 1.

క్షుద్రాధావని సం వి ఈ. స్త్రీ చూ, వాఁకుడు *

క్షుద్రాపామార్గము. సం వి అ పుం ఎఱ్ఱఉత్తరేణి * చూ, శైఖరికము (రూ-క్షుద్రాపామార్గకము.)

క్షుద్రాభయాది అం. ఒకానొకలేహ్యము. చూ, లేహ్యములు.

క్షుద్రామలకము. సం.వి అ. న. ఆమలకము*: చూ, శ్రీఫలి 1

క్షుద్రామ్రకము. సం వి. అ పుం. కొండమామిడి పోఁకమామిడి * (అని కొందఱు) చూ, మామిడి (రూ- క్షుద్రామ్రము.)

క్షుద్రామ్ల సం వి ఆ స్త్రీ 1. అమ్లలోణిక*. చూ, పులిచింత, 2 నక్కదోస *: చూ దోస

క్షుద్రామ్లపణస సం వి.అ పుం చూ, క్షుద్రాంబుపణస *.

క్షుద్రిక సం. వి ఆ స్త్రీ. దంశము చూ మక్షిక.

క్షుద్రుఁడు. సం విణ 1 అధముఁడు చూ హీనుఁడు, 2 పిసినిగొట్టు చూ, లోభి 3 హింసించువాఁడు చూ, హింసకుఁడు 4 పనికిరానివాఁడు చూ, నిష్ప్రయోజకుఁడు.

క్షుద్రేంగుది సం వి ఈ స్త్రీ తీఁటుకసింద* చూ సముద్రాంత.

క్షుద్రోత్పలము సం వి అ న. కాకికలువ * చూ, పద్మము 1

క్షుద్రోదుంబరిక సం వి. ఆ. స్త్రీ. కాకోదుంబరిక *. చూ, బొమ్మమేడి.

క్షుద్విబోధకము సం వి అ పుం నెరవంజి * చూ, సరవెండ

క్షుధ సం. వి ఆ స్త్రీ =గోద. ఆఁకలి చూ బుభుక్ష

క్షుదాభిజననము. సం వి అ. పుం. రాజిక * చూ, సర్షపము

క్షుధితము సం విణ ఆఁకలిగొన్నది.

క్షుధితుఁడు సం. విణ ఆఁకలిగొన్నవాఁడు చూ, బుభుక్షితుఁడు.

క్షుపము సం వి. అ పుం. పొట్టికొమ్మలుగల చెట్టు *: చూ, హ్రస్వశాఖాశిఫము.

క్షుపాలువు. సం వి. ఉ. పుం. పానీయాలువు: చూ, సుమవి. 1

క్షుబ్ధము సం. విణ. 1 కలఁతపెట్టఁబడినది చూ, సకలము; వి. అ పుం. 2. చల్లకవ్వము చూ, మంధానము.

క్షుభితము. సం విణ చూ, క్షుబ్ధము. 1.

క్షుమ సం. వి ఆ. స్త్రీ 1. నీలి * చూ, రంజని; 2 నూనెయగిసె *. చూ, శుక నాసము. 1

క్షురకము సం వి అ. పుం 1. గొలిమిడి * చూ, మొగబీర, 2 చూ, పల్లేరు *, 3 బొట్టుగు * చూ, నువ్వులు

క్షురకర్మ. సం వి న్ న మంగలిపని * చూ, ముండనము

క్షురపత్త్రము సం వి అ పుం కుశతృణము * చూ, తృణము 1 (చూ, శరము)

క్షురపుష్పకము సం వి అ పుం మోదెః * చూ, శివమల్లి

క్షురప్రిగము సం వి అ పుం చూ, క్షురప్రము (నపుంసక లింగమని కొందఱు)

క్షురప్రము సం వి అ. పుం = కోలపము 1 అర్ధచంద్రబాణము "అర్ధచంద్రః క్షురప్రస్స్యాత్" హాలాయుధనిఘంటువు చూ రిష్టి 2 (చూ, బాణము 1), అం 2 బాణాగ్రములు పదింటిలో నొకటి చూ, బాణాగ్రములు.

క్షురమర్ది సం వి న్ పుం చూ, మంగలి

క్షురము సం వి. అ పుం 1 = చూరి- సురి- చురియ చుఱకత్తి చూ, రిష్టి 2, 2 చూ, మంగలికత్తి, 3. గొలిమిడి * చూ, మొగబీర, 4 చూ, పల్లేరు*, 5. కందుకొల్లు * చూ, శరము (చూ, తృణము 1.)

క్షురాంగము. సం. వి. అ పుం ఏనుఁగుపల్లేరు* చూ, పల్లేరు.

క్షురి. సం. వి. న్. పుం. క్షౌరకుఁడు చూ, మంగలి.

క్షురిక సం వి. ఆ స్త్రీ 1 రూ-క్షూరిక ఖరపత్త్ర* ", బరివెంక; 2 ఒకరకమమంటికుండ చూ, భాండము. 3; 3 చూ, మంగలికత్తి

క్షురికాబంధము. అం శబ్దాలంకారములలో నొకటి చూ, శబ్దాలంకారములు (చూ, అలంకారము 2, చూ, హేతువు 2)

క్షుల్లకము సం వి అ పుం 1 = గుల్ల, నత్తగుల్ల చూ, సంకు. 1, విణ 2 అల్పము చూ, స్వల్పము, 3 సన్నని నూలుపోఁగు చూ, పోఁగు.1, 4 పేదటికము చూ, బీదతనము.

క్షుల్లకుఁడు సం. వి అ పుం 1 రూ-ఖులకుఁడు, నీచుఁడు చూ, హీనుఁడు, 2 దరిద్రుఁడు చూ, బీదవాఁడు

క్షుల్లము సం వి అ పుం సన్నపునూలుపోఁగు చూ, పోఁగు 1

క్షువు సం వి ఉ పుం చూ, సింహము

క్షే.

క్షేడము సం వి అ పు 1 కర్కోటకమను పాము చూ, సర్పము, 2 సరళము చూ, రాజార్కము

క్షేత్రగణితము. పా (స్పేస్ వర్క్) ప్లాను డ్రాయింగు, సర్వేకొలతగలది (చూ, కోణము, చూ, ఏంగిలు.)

క్షేత్రజ సం వి. ఆ స్త్రీ 1 చూ, వాఁకుడు*, 2 నక్కదోస* చూ, దోస, 3 శిల్పికాది తృణవిశేషము*. (గోమూత్రిక, శిల్పిక, చణిక.) చూ, తృణము 1, 4 ఇతరునివలన తనభార్యయందుఁబుట్టిన కన్య చూ, పుత్రిక 1.

క్షేత్రజుఁడు. సం. వి. అ. పుం. దేవరాది న్యాయము ననుసరించి భర్త మున్నగువారిచేత నియమింపఁబడిన భార్యయందు ఇతరునివలన పుట్టినకొడుకు చూ, పుత్రుఁడు 1

క్షేత్రజ్ఞుఁడు. సం. వి. అ పుం 1 జీవుఁడు చూ, హంసుఁడు. 2. విణ 2 నేర్పరి. చూ, సమర్థుఁడు.

క్షేత్రదూతి సం వి ఈ స్త్రీ చూ, వాఁకుడు*.

క్షేత్రపాలుఁడు సం. వి అ పుం చూ, దేవతా విశేషము

క్షేత్రము సం వి అ. న 1 వరిమడి చూ, భూమి. 1, 2 గణితశాస్త్రవిశేషము చూ, కరణము. 7 (చూ, క్షేత్రగణితము). 3. పెండ్లాము చూ, భార్య, 4. ఒడలు చూ, శరీరము, 5 సిద్ధస్థానము (ఏనుఁగుయొక్క హస్త, వదన, దంత, శిరో, నయన, కర్ణ, గ్రీవా, గాత్రో, రః, కాయ, మేఢ్ర, పదములు క్షేత్రము లనఁబడును), 6 ఇల్లు చూ, సదనము 1, 7 ఆఁడుగుఱి చూ, భగము 12, 8 గోడ చూ, మఱుఁగుగోడ, పా 9 షోడశవర్గులో నాకటి గ్రహ మే రాశియందుండునో ఆరాశికి క్షేత్రమని పేరు చూ, షోడశవర్గు.

క్షేత్రమునకు నవవర్గగణితము పా చూ, ఏకాదశవర్గగణితము (నవవర్గ గణితక్రమమునకు కాలామృతము 243 శ్లోకము చూడుము)

క్షేత్రరుహా. సం.వి ఆ. స్త్రీ. వాలుకీకర్కటి* చూ, దోస.

క్షేత్రాజీవుఁడు. సం. విణ దున్నుకొని బ్రదుకువాఁడు చూ, వ్యవసాయి

క్షేత్రియము. సం. విణ. మడియందుఁ బుట్టినది (తృణము)* చూ, తృణము. 1

క్షేత్రియుఁడు. సం విణ అ. పరదారరతుఁడు చూ, వలపుకాఁడు.

క్షేపణము. సం. వి. అ. న. ప్రేరేపించుటు చూ, విమోచనము.

క్షేపణి. సం. వి. ఈ. స్త్రీ. 1 ఓడవలుపుగడ. దూ- క్షేపణీ చూ, పీలి. 2, 2. ఒకానొకవల: చూ, వల. 1, 3. చూ, ఒడిసెల.

క్షేపణ్యావు సం. వి. ఉ. పుం. 1. గాలి: చూ, వాయువు; 2 వసంతఋతువు (చైత్ర వైశాఖమాసములు) చూ, మాసద్వయము. (చూ, ఋతువులు.)

క్షేపము సం వి. అ. పుం 1. చిమ్ముట: చూ, విక్షేపము, 2. త్రిల్లు చూ, హుంకారము, 3 దూఱు చూ, నింద. 1; 4 లేపనము చూ, పూఁత 3, 5 ప్రేరణము: చూ, విమోచనము, 6 తిరస్కారము చూ, వహేలనము, 7. ఆలస్యము చూ, విలంబము 1, 8 త్రోయుట, నడపుట, గడపుట చూ, విమోచనము, 9. ఇచ్ఛలేనిబుద్ధి, వికల్పము చూ, బుద్ధి, 10 గుత్తి. చూ, పూగుత్తి

క్షేపిష్ఠము. సం విణ మిక్కిలి వేగముగలది (క్షిప్రము=శీఘ్రము) చూ, వేగము 3

క్షేపీయము సం విణ (స్. ఈ. న్) - పై -

క్షేపుఁడు సం. వి. అ పుం. జాత్యాచారాదులచేత నిందితుఁడు చూ, వ్యాధుఁడు. 2.

క్షేమ. సం వి. ఆ. స్త్రీ. 1, గౌరి చూ, పార్వతి. 1, 2 లింగిదొండ * చూ దొండ.

క్షేమంకరుఁడు. సం. విణ చూ, శుభంకరుఁడు (ఇట్లు క్షేమకర్త- క్షేమకారుఁడు.)

క్షేమకము సం. వి అ. పుం. చోరమను గంధద్రవ్యము చూ, రాజార్హము.

క్షేమకృత్తు సం వి త్ పుం. గరుడుఁడు చూ, హరివాహనుఁడు.

క్షేమతండులము. సం వి అ పుం. ప్రయాణ కాలమందు వట్టిచేతఁబోక యింటనుండి కొలఁదిగాఁ గట్టుకొనిపోయెడు బియ్యము చూ, బియ్యము.

క్షేమము. సం. వి అ. పుం, న. 1 =సేమము చూ, శుభము 1, 2. కలిగినది చెడకుండుట, పుం. 3. బృహచ్ఛదము*: చూ, బలురక్కసి, 4. చండయను గంధద్రవ్యము* చూ, రాజార్హము, 5 గరుడుఁడు· చూ, హరివాహనుఁడు, 6. తుమ్మ *· చూ, విట్ఖదిరము

క్షేమాఫల సం వి ఆ. స్త్రీ. ఉదుంబరము * చూ, మేడి (రూ- క్షేమఫల)

క్షేమిని సం వి.ఈ. స్త్రీ· చూ, బలురక్కసి*.

క్షై

క్షైత్రము సం వి అ న. 1. క్షేత్రముల సమూహము (క్షేత్రము = వరిమడి) చూ, భూమి 1, 2 పట్టుఉప్పు చూ, లవణము 1

క్షైరేయి. సం వి. ఈ స్త్రీ రూ- క్షైరేయము, పరమాన్నము: చూ, సాదము (1)

క్షో

క్షోడము సం వి అ పుం కంబము చూ, స్తంభము 1

క్షోణి సం వి. ఈ స్త్రీ. 1 నేల చూ, భూమి 1, 2. ముంజతృణముచే నల్లిన బ్రహ్మచారి మొలత్రాడు రూ-క్షోణీ చూ, మొలత్రాడు, 3 సంఖ్యావిశేషము చూ, సంఖ్య 1, 4. నల్లజీలకఱ్ఱ*· చూ, సుషవి 2

క్షోణీరథుఁడు సం వి. అ. పుం. ముక్కంటి. చూ, శివుఁడు

క్షోదము. సం. వి అ. పుం. 1. నూఱుట: చూ సురుము, 2. పొడి. చూ, సురుము.

క్షోదితము సం వి. అ.న పొడి: చూ, సురుము

క్షోదిష్ఠము. సం. విశ. మిక్కిలి క్షుద్రమైనది (క్షుద్రము=అల్పము), చూ, స్వల్పము

క్షోదిష్ఠుఁడు. సం. విశ. మిక్కిలి క్షుద్రుఁడు చూ, హీనుఁడు.

క్షోదీయము సం. విశ (స్. ఈ స్) చూ, క్షోదిష్ఠము.

క్షోభము సం వి అ పుం 1 =చోపు కలత చూ, సంతాపము, 2. దోఁపుడు· చూ, తలపాటు 2,3 క్షోభమనులెక్క చూ, సంఖ్య1.

క్షోభించు. సం అ క్రి కలఁతపడు· చూ, సంక్షోభించు

క్షోభిణి. అం శ్రుతులు ఇరువదిరెండింటిలో నొకటి చూ, శ్రుతులు

క్షోభితము. సం విశ. కలఁతపెట్టఁబడినది, చూ, సకలము

క్షోమము, సం. వి. అ న 1 రూ- క్షౌమము· వెలిపట్టుబట్ట చూ, వస్త్రము 2 అట్టడి చూ సదనము. 1, అం 3 భావాధ్యాయ ప్రమేయములోని గండక్రియలు అఱువదింటిలో నొకటి చూ, గండక్రియలు.

క్షౌ

క్షౌణి సం. వి. ఇ స్త్రీ, ఈ. స్త్రీ. పుడమి రూ- క్షౌణీ చూ, భూమి 1.

క్షౌణీప్రాచీరము. సం వి అ పుం సంద్రము చూ, సముద్రము.

క్షౌద్రపటలము. సం వి. అ. న తేనెపెర చూ మధుపటలము

క్షౌద్రము సం. వి అ న. 1. తేనె· చూ, మధువు. 5, 2. ఉదకము చూ, సలిలము, పుం.6

లావుకపిట్ట చూ, లావుక; 4 చూ, సంపెఁగ*.

క్షౌద్రమేహము. సం వి అ పుం ప్రమేహరోగము చూ, రోగము 1.

క్షౌమకము సం వి అ పుం చోరమను గంధద్రవ్యము* చూ, రాజార్హము

క్షౌమము సం వి. అ న నారచీర (చెట్టు నారతో నేసిన బట్ట) చూ, వస్త్రము, 2 నూనెయగిసె నారచీర చూ, వస్త్రము, 3 కుందేటి తుప్పటి చీర చూ, వస్త్రము, పుం, న 4 తెల్లచీర చూ, వస్త్రము, 5 తెల్లనిపట్టుబట్ట, తెల్లని పట్టుచీర (అని కొందఱు) చూ,వస్త్రము, 6. యుద్ధార్థము వాకిటిమండపముమీఁద గాని, కొత్తళముమీఁదగాని యేర్పఱచినగది, మేడలయొక్క వెనుకప్రక్కఁగట్టిన యింటి పేరు (అని కొందఱు) చూ, సదనము. 1.

క్షౌమి. సం. వి ఈ, స్త్రీ అతసి* చూ, శుకనాసము 1.

క్షౌరకాలము పా అశ్వి-మృ-పున- పుష్య- హ-చి-స్వా-వి-శ్ర-ధ-శత ఈ నక్షత్రములును, సో-బుధవారంబులును ప్రశస్తంబులు జ్యే-రే మధ్యమంబులు ఆరోగ్యస్నాన మృతకర్మయాగారంభకాలములయందును, కాశ్యాదిపుణ్యక్షేత్ర కాలములయందును, వివాహదినంబునకు పూర్వదినంబునందును, కారాగృహవిముక్తికాలంబునందును, క్షౌరనిషేధతిథ్యాదులును శుభకరంబులు. (క్షౌరనిషేధ తిథులు= నందరిక్తతిథులు, పంచపర్వంబులు, పితృతిథులు, ఉభయాష్టములు. మఱియు రాత్రి వ్రతదినములు, భోజనానంతరము.)

క్షౌరము. సం. వి అ న చూ, రూ- క్షువరము

క్షౌరికుఁడు. సం వి. అ పుం 1. నాపితుఁడు చూ, మంగలి, అం, 2. పదునెనిమిది జాతులలో నొకఁడు: చూ, జాతులు.

క్ష్ణు

క్ష్ణుతము. సం. విణ. వాఁడి చేయఁబడినది: చూ, శాతము. 1

క్ష్మ

క్ష్మా. సం వి. ఆ స్త్రీ. నేల చూ, భూమి.1, 2 నిద్ర చూ, స్వప్నము. 2

క్ష్మాజము. సం వి. అ.పుం చెట్టు. చూ,వృక్షము

క్ష్మాభృత్తు సం వి త్. పుం. 1 కొండ చూ, పర్వతము; 2. (క్షత్రియుఁడు కాకపోయినను) జనులను భూమిని రక్షించువాఁడు, ఱేఁడు చూ, రాజు. 1

క్ష్మము. సం వి అ. న. 1. ఉనికి చూ, స్థానము 1, 2 రక్కసుఁడు చూ, రాక్షసుఁడు.1

క్ష్మాహారము. పా ఇది యొకానొక వృత్తము. ఇది యొక్కొక్క పాదము మ, స, య, త, స, మ గణములతోఁ గూడి తొమ్మిదింట, పదమూఁడవయింట, యతిగల అష్టాదశ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము. ఉదా— బాహాబాహినిదమలో-భ్రాతల్ దొడ్డ-పగలఁ బోరాడం, గాహంవీరుఁడగుబుధు - క్షోణీ సున్ జ-గతిని గూలంగా, నాహోయేసిన నరపా లారత్నేషు-యతులు పొందంగా, క్ష్మాహారంబు మనయుత-న్మంబుల్ చెంది - మనుచు నందంబై" చూ, వృత్తము. 1

క్ష్వ

క్ష్వంక సం. వి. ఆ. స్త్రీ =చింకలిక్క. ఎఱ్ఱని మొగముగల ఆఁడుకోతి చూ,వానరము.

క్ష్వంకము. సం. వి అ పుం. ఎఱ్ఱని మొగముగల మొగకోఁతి. చూ, వానరము

క్ష్వే

క్ష్వేడ సం. వి. ఆ స్త్రీ. 1. సింహనాదము: చూ, స్వరము 2, 2. (వెదురు) సలాక: చూ, శలాక.

క్ష్వేడము సం. వి. అ. న. 1. ఆవడపువ్వు * చూ, బీఱ 2, 2. ఎఱ్ఱజిల్లేడుకాయ చూ, జిల్లేడు, పుం 3. చెవుడు చూ, బాధిర్యము, 4 మోగుట: చూ, స్వరము. 2, 5 విషము చూ, విసము. 1, విణ. 6. పొందరానిది, 7 వంకరైనది చూ, వేల్లితము 2.

క్ష్వేడితము సం వి. అ. న సింహనాదము చూ, స్వరము 2.

క్ష్వేళ. సం. వి ఆ. స్త్రీ 1 —పై—, (రూ- క్ష్వేడ- క్ష్వేడితము- క్ష్వేళితము), 2 చేతిబీఱ * చూ, బీఱ. 2

క్ష్వేళము. సం. వి అ పుం. విషము చూ, విసము, 1.

క్ష్వేళితము సం. వి. అ. న. సింహనాదము. చూ, స్వరము. 2 (రూ- క్ష్వేడితము)

ఖ

ఖ ఒకయక్షరము సం. వి. అ. పుం. 1 గరుడుడు చూ, హరివాహనుడు, 2 కత్తి చూ, రిష్టి. 2, 3 వినుపోరులు చూ, స్వర్గము 4 బంగారు చూ, లోహము 1, 5 శాంతరసము చూ, రసములు, 6 మణి చూ, రత్నము. 1, 7. ఇంచుకంత చూ, స్వల్పము, 8 దీనుడు చూ, బీదవాడు, 9. సున్న చూ, శూన్యము. 1, 10. దవాగ్ని చూ, వహ్ని. 1, 11. నిశ్చయము చూ, సత్యము 1, 12. ఇనుడు: చూ, సూర్యుడు, పా. 13. కంఠ్యములలో నొకటి: చూ, కంఠ్యములు.

ఖమ్. సం. వి. అ న. ఇంద్రియము (నేత్రాదీంద్రియములు) చూ, హృషీకము; 2. సుఖము చూ, సంతోషము; 3. ఆకసము. చూ, విన్ను, 4. వినుపోరులు చూ, స్వర్గము 5. రిక్క: చూ, నక్షత్రము 1; 6. పురము చూ, భూమి. 1; 7. బిలము: చూ, రంధ్రము 1; 8. దంతధావనము చూ, పలుదోముట; 9 పెట్టుకోలు చూ, సంవేశము, 10 కరుణ చూ, దయ, 11 ఫలకము చూ, పలక, 12 అభావము చూ, శూన్యము. 1, 13 అభ్రకము చూ, బేగడ, 14 ప్రోలు: చూ, దేశము, 15. సున్న (గుణింతముల బిందువు) చూ, బిందువు. 2, 16 శంఖధ్వని చూ, స్వరము. 2, 17 అలంబుష వృక్షఫలము.

ఖకరము సం వి అ పుం చూర్ణకుంతలము, చూ, వెండ్రుక 1

ఖంఖ. సం వి ఆ స్త్రీ 1 అశ్వగమన విశేషము చూ, హయము, 2 దూలగొండి * చూ, శూకశింబి, 3 నాట్యము చూ, నాటకము. 1

ఖంఖటుడు. సం వి అ, పుం కఠినుడు చూ వ్యాధుడు, 2.

ఖంఖిరి సం వి ఈ స్త్రీ ఆడునక్క చూ, సృగాలము (రూ-ఖంఖేరి)

ఖంగుఖింగు వా వి. ఆయుధము లొకటితో నొకటి తాకునప్పుడు కలిగెడు ధ్వన్యనుకరణము కళా, 8, ఆ. 108 చూ, హుళాహుళా

ఖంజ సం వి ఆ స్త్రీ 1 ఛందోవిశేషము చూ, ఛందస్సు, 2. తృణవిశేషము * చూ, తృణము. 1, 3. పసపు చూ, వర్ణము 6, 4 దూది చూ, ప్రత్తి, విణ 5 కుంటిది. చూ, నూరసూతుడు.

ఖంజకారి, సం. వి. ఈ. స్త్రీ. శమీధాన్యము చూ, ధాన్యము.

ఖంజకుఁడు. సం. విణ. కుంటికాలివాఁడు: చూ, సూరసూతుఁడు.

ఖంజఖేటము. సం. వి. అ. పుం. కాటుకపిట్ట చూ, పిచ్చుక

ఖంజఖేలము. సం. వి. అ పుం. —పై—

ఖంజనతరము సం. వి. అ న యతిమైథునము చూ, సంయోగము.

ఖంజనము. సం వి అ పుం. 1. మందపిచ్చుక కాటుకపిట్ట (అని కొందఱు) (భాద్రపద మాసము మొదలాఱు నెలలు కనిపించేక తిరుగునది) చూ, పిచ్చుక, 2 భరద్వాజము చూ, వ్యాఘ్రాటము

ఖంజనిక సం వి ఆ స్త్రీ. హాపుత్రిక యను పక్షి. చూ, హాపుత్రిక

ఖంజపాదము. సం వి. అ. పుం =గంజేన. బాల క్రీడావిశేషము చూ, బాలక్రీడ.

ఖంజము సం. వి అ పుం 1. కొల చూ, వధము, న. 2 బల్లెము చూ, బాణము 1, అం. 3 అసంయుతహస్తములు నలువది యైదింటిలో నొకటి చూ, అసంయుత హస్తములు

ఖంజరి సం. వి ఈ స్త్రీ. 1. వాద్యవిశేషము చూ, వీణె, అం. 2 మాళవకైశికిజభాషలు పదమూఁడింటిలో నొకటి చూ, మాళవకైశికిజభాషలు (చూ, భాష. 1)

ఖంజరిష్ట సం వి. ఆ స్త్రీ చూ, మించిలి *

ఖంజరీటము సం వి అ పుం మందపిచ్చుక, కాటుకపిట్ట (అని కొందఱు) చూ, పిచ్చుక

ఖంజరీటి సం వి ఈ స్త్రీ. ఆఁడుకాటుకపిట్ట చూ, పిచ్చుక.

ఖంజలేఖము సం వి అ పుం. భరద్వాజము చూ, వ్యాఘ్రాటము.

ఖంజుఁడు సం విణ. ఖోడుఁడు, కుంటికాలి వాఁడు చూ, సూరసూతుఁడు.

ఖండ. సం. వి ఆ. స్త్రీ. గర్భాధానాదివిధి ప్రతిపాదకగ్రంథము, 2 గర్భాధానఖండ, వధూవరులాసీనులైయుండఁగా గర్భాధానాత్పూర్వము బ్రాహ్మణులచే చెప్పఁబడు మంత్ర విశేషము. (ఇక్కాలమున నిదియె ముహూర్త కాలమనివాడుక.)

ఖండకథ సం వి.ఆ. స్త్రీ చూ, పరికథ (చూ, ఆఖ్యాయిక.)

ఖండకము సం వి అ. పుం, న. గోఁచి: చూ, బొట్టము.

ఖండఖండితము సం. వి అ. పుం పంచదార వేసిన గోదుమపూరి. చూ, భక్ష్యము

ఖండగుత్త మి వి. చూ, గుండుగుత్త, గుత్త. చూ, స్వాధీనపుగుత్త

ఖండచతురము. అం (అర్ధచతురము) అసంయుత హస్తములు నలువదియైదింటిలో నొకటి చూ, అసంయుతహస్తములు.

ఖండజము. సం. వి అ పుం గుడము చూ, బెల్లము. 1

ఖండధార. సం వి ఆ స్త్రీ. కత్తెర చూ, బాణము, 1

ఖండనము. సం. వి. అ. న నఱకుట చూ, నఱకుడు.

ఖండపత్రిక. సం. వి ఆ స్త్రీ. ఉల్లాసు చూ, పురోణి.

ఖండపరశువు సం వి ఉ పుం 1. ముక్కంటి చూ, శివుఁడు, 2 చూ, పరశురాముఁడు, 3 రాహువు అనుగ్రహము చూ, రాహువు, 4 సున్నము పూయువాఁడు చూ, తాపీ వాఁడు, 5 ఖండామలకమనెడు మందు, 6 విరిగిన పల్లుగల యేనుఁగు. చూ, హస్తి, 7 వట్రివముస్తె * చూ, తృణము 1. (రూ-ఖండపర్శువు)

ఖండపాలము సం వి. అ పుం. బిళ్లకుడుము చూ, భక్ష్యము.

ఖండపుంఖిక సం. వి. ఆ స్త్రీ రూ- ఖండ పుంఖిక * చూ, ములువెంపలి.

ఖండప్రస్తారము అం తాళాధ్యాయములోని ప్రస్తారప్రత్యయప్రాణములు పందొమ్మిదిం టిలో నొకటి చూ, ప్రస్తారప్రత్యయప్రాణ ములు.

ఖండము. సం. వి అ పుం,, న. 1.=కండ. తునుక: చూ శకలము,పుం 2. పులకండము. చూ, బెల్లము 1, 3 రత్నదోషము చూ, రత్నము 1, 4 తాళప్రాణజాతివిశేషము, సంగీతశాస్త్రమునందు లయచేయుటయందలి భేదము చూ, తాళము. 2, 5 తొమ్మిది చూ, ముమ్మూఁడు, విణ. 6 =కండిక. కొంత భాగము చూ, సగము

ఖండములు అం.బ 1. భూఖండములు -ఆసియా, యూరోపా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా(ఓషియానియా) (ఇవి పూర్వార్ధగోళములోనివి), అమెరికా (ఇది పశ్చిమార్ధగోళములోనిది) పరిపాలకులు పరిపాలనావిధానమునుబట్టి భూమిని పెక్కు రీతుల విభజించియున్నారు)' చూ, దేశము, 2 అష్టాదశమహాపురాణములయొక్క నామములలో రెండవదగు పాద్మము=౫ ఖండములు ౫౦౦౦౦, పదమూఁడవదగు స్కాందము=౫౦ ఖండములు ౧౦౦౦౦౦అని చెప్పఁబడియున్నది చూ, పురాణములు (చూ, ఉపపురాణములు), 3 తాళాధ్యాయములోని జాతిక్రియలు అయిదింటిలో నొకటి చూ, జాతిక్రియలు (చూ, తాళము 2), అం 4. భరతము, ఇంద్రము, చదురు, గభస్తి, నాగము, తామ్రము, తారుణి, సౌమ్యము, గంధర్వము. (9), వా. వి. బ. 5 తునియలు, 6. తుత్తునియలు.

ఖండలవణము. సం. వి అ న బిడలవణము చూ, లవణము. 1.

ఖండశర్కర. సం. వి ఆ. స్త్రీ.=కండచక్కెర. పులకండము' చూ, బెల్లము. 1.

ఖండా. దే.వి =కరండకః. పెద్దకత్తి. శశా. 8, ఆ 66 చూ, కత్తి 2.

ఖండానుస్వారము పా. ఇది సిద్ధమని సాధ్యమని ద్వివిధము. కాఁక-వీఁక-ఈఁక-తోఁక ఇత్యాదులందలి యరసున్న సిద్ధఖండానుస్వారము. వచ్చెన్ కమలాక్షుఁడు అనునది సంధియందు 'వచ్చెఁగమలాక్షుఁ' డని యగును ఇందలిది సాధ్యఖండానుస్వారము. (చూ, సంధిసూత్రము వ్యాకరణమున 32.) అనుస్వారము-బిందువు:—(1) పూర్ణానుస్వారము (నిండుసున్న) -(1) సిద్ధపూర్ణము, (2) సాధ్యపూర్ణము, అనుస్వారము-బిందువు -(2) ఖండానుస్వారము (అరసున్న) -(1) సిద్ధఖండము, (2) సాధ్యఖండము (చూ, అనుస్వారము) (చూ,ఉపన్యాసదర్పణము 68-99పొరటలు)

ఖండాభ్రకము అం. దంతక్షతములు ఏడిం టిలో నొకటి. చూ, దంతక్షతము

ఖండాభ్రము సం వి అ. న 1 మేఘశకలము చూ, మేఘము 1, అం 2. స్త్రీలదంతక్షత విశేషము చూ, దంతక్షతము, (చూ, రతిబంధము)

ఖండార్జిత. అం లేహ్యములలో నొకటి చూ, లేహ్యములు

ఖండించు. సం స క్రి నఱకు చూ, సెలగు

ఖండిక. వా వి చిన్న పల్లె చూ, దేశము.

ఖండికము సం వి అ పుం హారేణువు, ధాన్యవిశేషము, నూఁగుదోస (అని కొందఱు) చూ, ధాన్యము

ఖండిత సం. వి. ఆ స్త్రీ 1. నాయకుఁడు రాత్రి మతియొకదానియింటికిపోయి యాచిహ్నములతో రాఁగా చూచి కోపమునొందిన నాయిక (చూ, నాయిక)' చూ, స్త్రీ, అం 2

అవస్థాభేదంబుచే శృంగారనాయిక లష్టవిధము లైరి. వారిలో నీమెయొకతె చూ, నాయికలు

ఖండితమగు మి. అ క్రి: చూ, తెగు

ఖండితము సం. విణ 1 నఱకఁబడినది. చూ, విచ్ఛిన్నము. 3, వా. 2 స్వష్టపఱచునది

ఖండిని. సం వి. ఈ స్త్రీ. పుడమి చూ, భూమి. 1

ఖండిరము సం. వి అ పుం. రూ-ఖండీరము. పచ్చి పెసర*· చూ, పెసర

ఖండీ. హిం వి పుట్టి.

ఖండీరము సం వి అ. పుం చూ, రూ-ఖండిరము*

ఖండుకము సం వి అ.పుం. గుజ్జునారికెడము* చూ, నారికేళము

ఖండువా వా వి రూ-కండువా పైబట్ట చూ, వస్త్రము (అంచులుగల బట్ట)

ఖండేందుశుభ్రుఁడు సం వి అ పుం ముక్కంటి చూ, శివుఁడు

ఖంబు సం వి.|అ. న. 1. ఆకసము చూ, విన్ను, 2 నాకము. చూ, స్వర్గము, 3 అభావము చూ, శూన్యము 1, 4 ఇంద్రియము చూ, హృషీకము, 5 తెలివి చూ, బుద్ధి, 6 పట్టణము చూ, దేశము, 7 వరిమడి చూ, భూమి 1, 8 సుఖము చూ, సంతోషము, 9. బిందువు చూ, సున్న. 1

ఖకుంతలుఁడు సం వి. అ పుం. ముక్కంటి చూ, శివుఁడు

ఖగఖాసము సం వి అ న చెట్టుతొఱ్ఱ చూ, రంధ్రము. 1.

ఖగపతి సం వి ఇ పుం గరుడుఁడు చూ, హరివాహనుఁడు

ఖగము. సం వి అ. పుం. 1 పక్కి· చూ, పక్షి, 2 అమ్ము చూ, బాణము 1,3 సూర్యాది చూ, గ్రహములు, 4 దేహము చూ, శరీరము, 5 గాలి చూ, వాయువు

ఖగవక్త్రము. సం. వి. అ. పుం లకుచము*: చూ, రేఁగు.

ఖగవతి. సం. వి. ఈ. స్త్రీ. పుడమి· చూ, భూమి. 1.

ఖగవల్లి. సం వి. ఈ స్త్రీ ఆకాశవల్లి*: చూ, పద్మము 1

ఖగశత్రువు సం వి ఉ. పుం కోలపొన్న*· చూ, పృశ్నిపర్ణి

ఖగాంతకుఁడు సం వి అ పుం చూ, ఖగపతి

ఖగాసనము సం. వి. అ పుం. ఉదయపర్వతము. చూ, పర్వతము

ఖగాసనుఁడు సం. వి. అ పుం. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.

ఖగుఁడు సం. వి అ. పుం 1. వెలుఁగుఱేఁడు. చూ, సూర్యుఁడు; 2 చేందురుఁడు· చూ, హిమాంశువు, 3 దేవుఁడు· చూ, వేలుపు.

ఖగేంద్రధ్వజుఁడు. సం. వి. అ పుం చూ, ఖగాసనుఁడు

ఖగేంద్రుఁడు సం వి. అ. పుం గరుడుఁడు. చూ. హరివాహనుఁడు.

ఖగేశ్వరుఁడు. సం వి. అ పుం — పై —

ఖగోళము. సం వి అ.పుం ఆకాశమండలము చూ, విన్ను.

ఖగ్గడము సం వి అ. పుం ఒకరకముగడ్డి* చూ, తృణము 1

ఖచమసుఁడు. సం వి. అ. పుం. చేందురుఁడు చూ, హిమాంశువు.

ఖచరప్లుతము. పా. ఒకానొకవృత్తము. ఇందొక్కొక్క పాదమునందు న-భ-భ-మ-స-స వగణములుగలిగి పదురెండవయింట యతిగల వింశచ్ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము. ఉదా — "యమునలోఁ జొరనోడిన నానా-పాత్రికృతజంతువులం బ్రిమో, దమునఁ

ఖోర్రి చంటుకై కలంచంగా ధర్మమునన్ జను దెంచి ఘోరంగముగా బుట్టిన కాలియు సంహా రంబొనరించిన కృష్ణుఁడు, ర్యవమిరావువూలో డ సభామ్నస్వల్ - రాజిలవా ఖచరప్లుతన్." (ఇం దు పాలవపాదమున ఏలనో గణము తప్పినది) (అప్పకవీయము): చూ, వృత్తము. 1.

ఖచరము. సం. వి. అ. పుం. 1. పక్కి. చూ, పక్షి; 2. మబ్బు: చూ, మేఘము 1, 3. గాలి చూ, వాయువు.

ఖచరుఁడు సం వి అ పుం 1 దేవుఁడు చూ, వేలుపు, 2 వెలుఁగుఱేఁడు: చూ, సూర్యుఁడు, 3 రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

ఖచించు. సం. స. క్రి రూ-ఖచియించు, చెక్కు చూ, పొదుఁగు

ఖచితకము సం. వి అ న. సక్తువము, పొడిపిండి చూ, సాదము. (1)

ఖచితము సం. వి. అ పుం 1. బ్రహ్మయొక్క ఖడ్గము చూ, రిష్టి 2, విశ. 2 = కచ్చితము కూర్పఁబడ్డగి. చూ, సంయోజితము, 3 చెక్కఁ బడినది; చూ, రుషితము

ఖజ. సం వి. ఆ. స్త్రీ 1. కవ్వము చూ, మంథానము, 2 చేప్పట, చపేటము, ప్రహస్తము చూ, హస్తము, 3. గరిటె చూ, దర్వి 1

ఖజకము సం. వి. అ పుం చేల్లకవ్వము చూ, మంథానము

ఖజపము సం వి అ న 1. నెయ్యి చూ, తైలము. 2, పుం 2. కొయ్యతెడ్డు చూ, పీలి 2, 3 మిల్లి చూ, దర్వి 1

ఖజలము సం వి. అ న 1. మంచు చూ, హిమము, 2. ఆకాశగంగ చూ, నది.

ఖజాక. సం. వి.అ స్త్రీ. గరిటె చూ, దర్వి. 1.

ఖజాకము. సం. వి అ పుం. పక్కి చూ, పక్షి

ఖజానా. పా. వి. ధనాగారము : భాండాగారము.

ఖజిత్తు. సం. వి. త్. పుం. బుద్ధవిశేషము: చూ బుద్ధుఁడు. 1.

ఖటాౘరియు బ్రాహ్మణులు: పా. పంచగౌడుల లోని సారస్వతులలో రెండవ తెగవారు: చూ ఆచార్య అను బ్రాహ్మణులు: చూ, బ్రాహ్మణులు.

ఖజ్జా. హిం. వి. కజ్జా

ఖటోద్యోతి సం. వి. స్. పుం చూ, సూర్యుఁడు

ఖటుకుఁడు సం. వి అ పుం. మనువు వదుర్చు వాఁడు చూ, నాగవీటుఁడు.

ఖటము సం వి అ పుం 1. తెమడ; చూ, శ్లేష్మము, 2 పిడికిలి చూ, ముష్టి 2, 3 కంబము. చూ, స్తంభము. 1, 4. లోఁతుబావి చూ, నుయ్యి, 5. తాళ్లుతోలిచెడియుల్లి చూ వృక్షాదనము. 1

ఖటి సం వి. ఈ. స్త్రీ. పలకపుల్ల చూ, బలపము

ఖటిక. సం వి అ స్త్రీ. 1 = కడ్డీ. — పై —, 2 చూ, శ్వేతజ*.

ఖటికము పా (కాల్సియమ్) ఇది విడిగా దొరకక సంయోగస్థితిలో మాత్రము దొరకుచున్నది ఇది ముఖ్యముగ కర్బనితరూపమునను, గంధకిత రూపమునను భూమియందు కనఁబడుచున్నది. నత్తగుల్లలు, సీమసున్నము, సున్నపురాలు మొదలగువానియందు ఖటికకర్బనిత రూపము నను, హారశోరము అనుదానియందు ఖటిక గంధకితరూపమునను ఉన్నది ఖటికము హ్లోరినముతో కలసి నాపరాయియగుచున్నది మొ (ఇందుకు సంబంధించిన శాస్త్రపరిభాషా పదములు — ఖటికామ్లజనిదము, ఖటిక ఉదజనితము, ఖటికకర్బనితము, ఖటికగంధకితము, ఖటికనత్రితము. ఖటికాయితము, ఖటికశిల, ఖటికభూములు, ఖనిజములు. మొ.)

ఖటిని. సం. వి. ఈ. స్త్రీ. చూ, ఖటి

ఖటువు. సం. వి. ఉ. పుం పాడె చూ, శవయానము

ఖట్వ. సం. వి. ఆ. స్త్రీ చూ, మంచెము

ఖట్టి. సం వి. ఇ స్త్రీ చూ, ఖటువు (పుం అని కొందఱు)

ఖట్టిక. సం. వి ఆ. స్త్రీ 1. —పై.—, 2.=గద్దె చూ, పీఁట; 3 =కంకటి. చూ, మంచెము.

ఖట్టికుఁడు సం వి.అ పుం. 1. జీవాంతకుఁడు. చూ, వేఁటకాఁడు, 2 =కటిక చూ, సంహారకుఁడు

ఖట్టేరకుఁడు సం. విశే.=కొట్రి పొట్టివాఁడు చూ, వామనుఁడు.

ఖట్వ. సం. వి. ఆ. స్త్రీ 1 =కంగటి చూ, మంచెము, 2 కన్లైతీఁగ * చూ, పర్యంకపాళిక

ఖట్వము. అం సంయుతహస్తములు ముప్పదిరెండింటిలో నొకటి చూ, సంయుతహస్తములు.

ఖట్వాంగపాణి సం. వి ఇ పుం ముక్కంటి చూ, శివుఁడు (ఇట్లు ఖట్వాంగభృత్తు)

ఖట్వాంగము సం వి అ న 1 శివునివిల్లు చూ, బాణము. 1, 2. మంచెపుకోడు లోనగునది చూ, మంచెపుకోడు

ఖట్వాంగి సం వి ఇ పుం చూ, ఖట్వాంగపాణి

ఖట్వాంగుఁడు సం వి అ. పుం దిలీపుఁడు, సూర్యవంశీయపురాజు చూ, రాజు. 1

ఖట్వాసూఢుఁడు, సం వి. అ పుం అవినీతుఁడు: చూ, సముద్ధతుఁడు.

ఖట్వి. సం వి ఈ. స్త్రీ. ఖట్వమను తీఁగె * చూ, సుకోష్ఠ

ఖడక్కిక. సం. వి. ఆ. స్త్రీ. సింహద్వారము నకుఁగల చిన్నవాకిలి. చూ, పక్షద్వారము: చూ, వాకిలి. 1.

ఖడము. సం. వి. అ. పుం, న. లఘుతృణము*: చూ, తృణము. 1

ఖడువు. సం వి. ఊ. పుం. రూ-ఖటువు: చూ, మృతశయ్య. (చూ, శవయానము.)

ఖడ్గకోశన్యాయము పా ఒఱచూచి కత్తికలదని జడిసి పాఱిపోయినరీతి

ఖడ్గకోశము సం. వి అ. పుం. కత్తియొఱ. చూ, పరివారము.

ఖడ్గటము సం. వి. అ. న. పెద్దఱెల్లు*. చూ, తృణము. 1

ఖడ్గపత్రము సం. వి. అ. పుం. చెఱకు*: చూ, రసాలము. 3

ఖడ్గపిధానకము సం. వి అ. న. రూ-ఖడ్గపిధానము. కత్తియొఱ. చూ, పరివారము

ఖడ్గపిధానము. సం. వి. అ. న. —పై—

ఖడ్గబంధము పా శబ్దాలంకారములలో నొకటి. చూ, శబ్దాలంకారములు. (చూ, హేతువు 2, అలంకారము 3)

ఖడ్గము. సం వి అ. న. 1 ఖడ్గలోహము. చూ, లోహము. 1, పుం 2 =కగ్గ విష్ణునికత్తి, ముప్పదియంగుళములకంటె నెక్కువైనకత్తి. (దేవతలను సంతోషపెట్టునది). చూ, రిష్టి 2, 3 =కటికమెకము. ఖడ్గమనెడు మృగము చూ, శరభము. 1, 4. ఖడ్గమృగము కొమ్ము చూ, శృంగము. 1, 5 చోరమను గ్రంథ్యము. చూ, రాజార్హము, 6. చేఁపపిల్ల. చూ, మత్స్యము 1, అం. 7. కటారి, ముప్పదిరెండాయుధములలో నొకటి చూ, ముప్పదిరెండాయుధములు (చూ, బాణము 1.)

ఖడ్గారీటము. సం వి. అ. పుం డాలు: చూ, హారిగ.

ఖడ్గారీటుఁడు. సం వి. అ. పుం. అసిధారావ్రతము గావించువాఁడు

ఖడ్గి. సం. వి. న. పుం. 1. ఖడ్గమృగము: చూ, రూ-ఖడ్గము. 8; విశ. 2. కత్తిగలవాఁడు, అసికుఁడు, (తే. ప):—కటారికాఁడు, కత్తికలాఁడు; 8. పూర్వ జైనవిశేషము. చూ, బుద్ధుఁడు. 1.

ఖడ్గికము. సం. వి అ. పుం. గేదెపాలపైఁగల నురుగు: చూ, పాలు. 1

ఖడ్గికుఁడు. సం. వి. అ పుం. దళపతి. చూ, సైనికుఁడు.

ఖడ్గుఁడు. సం వి. అ పుం. బుద్ధశిష్యభేదము చూ, బుద్ధుఁడు. 1

ఖణ్కృతము సం వి. అ న. 1. గొలుసుల చేప్పుడు. చూ, స్వరము. 2, 2 ఆయుధముల చేప్పుడు చూ, స్వరము. 2.

ఖతమాలము. సం. వి. అ పుం 1. ధూమము చూ, పొగ, 2. మబ్బు చూ, మేఘము 1.

ఖతిలకము. సం వి. అ. పుం. వెలుఁగుఱేఁడు. చూ, సూర్యుఁడు.

ఖత్తు. హిం. వి 1. రీతి, 2 ఉత్తరము, వా వి. 3 జీత "ఇద్దఱకును ఖత్తుకలిసినది."

ఖదాయతీబ్రాహ్మణులు పా ఘూర్జరబ్రాహ్మణులలో నొకతెగవారు. వీరు ఋగ్వేదులు యజుర్వేదులునై ఆపస్తంబకాత్యాయన సూత్రీయులు ఖేడాజిల్లాలోని వాత్రకగట్టుననుండు ఖదాయతుపురమువల్ల వీరికీ పేరు కలిగినది. చూ, బ్రాహ్మణులు

ఖదిక. సం వి ఆ. స్త్రీ. బ పేలాలు చూ, సాదము (1).

ఖదిర. సం వి. ఆ స్త్రీ ముడుఁగుఁదామర *: చూ, సోఁకుడుముడుఁగు. (ఖదిరమువలె సూక్ష్మపత్రముగలది.)

ఖదిరము సం. వి. అ. పుం =కదిరము. రూ-ఖదిలము చండ్ర*. చూ, వెలిచెండ్ర (కంపుచెండ్ర అనియు.)

ఖదిరవల్లి. సం. వి. ఈ. స్త్రీ. కొండ *: చూ, ముచ్చపత్రి.

ఖదిరాసారము. సం. వి. అ. పుం. చూ, ఖదిరము *.

ఖదిరి. సం వి. ఈ. స్త్రీ: చూ, రూ-ఖదిర

ఖదిరిక. సం వి. ఆ. స్త్రీ. లాక్షు: చూ, లక్క.

ఖదిరుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు చూ, వేలుపుఱేఁడు.

ఖదిరోద్భూతము సం వి అ పుం. కవిరి చూ, రంగదము. (కవిరిచెట్టుఅని కొందఱు)

ఖదిరోష్ట్రము. సం వి.అ. పుం తిల్వకమను గంధద్రవ్యము చూ, రాజార్హము

ఖదిలము సం. వి అ. పుం: చూ, రూ-ఖదిరము.

ఖదూరవాసిని సం. వి. ఈ. స్త్రీ. బుద్ధశక్తి విశేషము చూ, బుద్ధుఁడు. 1.

ఖద్ది జే. వి. బలము. స్వా 4, అ 8 చూ, శక్తి 1.

ఖద్యుతము. సం. వి అ. పుం. చూ, రూ-ఖద్యోతము.

ఖద్యుతుఁడు. సం వి. అ పుం. రూ-ఖద్యోతుఁడు చూ, సూర్యుఁడు

ఖద్యోతనుఁడు. సం వి. అ. పుం. —పై.—

ఖద్యోతము సం. వి అ. పుం. 1. మిణుఁగురుపురువు చూ, పురుగు, 2. మబ్బు: చూ, మేఘము. 1.

ఖద్యోతుఁడు. సం వి అ. పుం: చూ, రూ-ఖద్యుతుఁడు.

ఖనకము. సం. వి అ. పుం. రూ-ఖానకము. 1. ఎలుక. చూ, మూషికము, 2. పందికొక్కు: చూ, మూషికము; 8. త్రోవ: చూ, మార్గము. 1.

ఖనకుఁడు. సం. వి. అ. పుం 1. ఉప్పరవాఁడు (తె.ప):-ఉప్పర-రూ-ఉప్పరవాఁడు-ఉప్పరి,

2 కన్నుపుడోంగః చూ, ముచ్చు. 1; 3. చిత్తతత్వము నెఱిఁగినవాఁడుః చూ, విద్వాంసుఁడు, విణ 4. ఖాతకుఁడు చూ, త్రవ్వెడువాఁడు

ఖననము. సం. వి. అ. న చీల్చుటః చూ, విదారణము. 1.

ఖనాల పా. నేపాళదేశపు బ్రాహ్మణులలో నొకతెగవారుః చూ, బ్రాహ్మణులు.

ఖని సం. వి ఇ. స్త్రీ.=గని. రూ-ఖాని. రత్నములు, లోహాదులు పుట్టెడుచోటు. చూ, భూమి. 1.

ఖనిజ. సం. వి. ఆ. స్త్రీ. గనియందుఁబుట్టినవెండి. చూ, లోహము 1.

ఖనిజము. సం. వి అ. పుం గనియందుఁ బుట్టిన బంగారము చూ, లోహము. 1.

ఖనిత్రము. సం. వి. అ. న 1 గడ్డపాఱ చూ, ముద్గరము, 2 గుద్దలి· చూ, ముద్గరము, 3.=గునపము: చూ, ముద్గరము.

ఖనిత్రి. సం. వి. ఈ. స్త్రీ. గడ్డపాఱః చూ, ముద్గరము.

ఖనిశాజలము సం వి. అ పుం మంచు చూ, హిమము

ఖపుటుఁడు సం వి. అ పుం 1. అన్నమాకు లోఁబెట్టుకొనక చేతఁబెట్టుకొని భుజించు వ్రతముగలవాఁడు చూ,వ్రతి 2, 2 కప్పెర బిచ్చమెత్తుకొని తినెడు తపసి చూ, ముని.1.

ఖపురము. సం. వి అ పుం. 1 =జేబర. పోఁక జేబరః చూ, పోఁక, 2. పోఁకమ్రాను * చూ, పోఁక, 3. నిర్యాసముః చూ, మ్రాని ఒంక, 4. నాగముస్తె * చూ, ముస్తకము, 5. తెల్లకల్లి * చూ, వెల్లుల్లి; న. 6 దైవపురముః చూ, దేశము, 7 అనకము (చూ, మృదంగము, 1)· చూ, వీణె, 8. ఘటముః చూ, భాండము 3.

ఖపురుఁడు. సం విణ. మాంద్యుఁడుః చూ, సోమరి.

ఖభ్రాంతి సం. వి. ఇ పుం. చిల్ల *ః చూ, సల్లకి.

ఖమణి. సం. వి. ఇ. పుం వెలుఁగుఱేఁడు· చూ, సూర్యుఁడు.

ఖమీలనము సం. వి. అ. న. కునికిపాటుఃచూ, ప్రమీల

ఖమూలి సం. వి. ఇ. స్త్రీ. జలతృణము*. చూ, తృణము. 1.

ఖమూలిక. స. వి. అ. స్త్రీ. —వై.—

ఖయ్యులు పా వర్గ ప్రథమ ద్వితీయవర్ణములు, (వ్యాకరణము.)

ఖర. సం. వి. ఆ. స్త్రీ. 1. దావరదంగి*· చూ, దేవతాళము, 2 నీలి *. చూ, రంజని, అం. 3 ప్రభవాది యఱువది సంవత్సరములలో నొకటి· చూ, సంవత్సరములు

ఖరకరుఁడు. సం. వి. అ. పుం చూ, ఖమణి.

ఖరకుటి. సం వి. ఈ. స్త్రీ. మంగలియిల్లు చూ, సదనము. 1.

ఖరకోణము. సం. వి. అ. పుం. తీతువుపిట్ట·చూ, తీతువు.

ఖరక్వాణము. సం. వి. అ. పుం. —వై.—

ఖరగంధ సం వి ఆ. స్త్రీ. జిజిలికాబీజ *ః చూ హ్రస్వగవేధుక.

ఖరగృహము సం. వి అ. న చూ, ఖరకుటి

ఖరగ్రహము సం వి. అ. న —వై.—

ఖరఘాతనము. సం. వి అ. పుంః చూ, నాగకేసరము *.

ఖరచ్ఛదము. సం వి. అ పుం 1. పెద్దఱేఁకు*. చూ, శాకోటము, 2 తృణవిశేషము* చూ, తృణము. 1, 3 గుడ్లగూబ. చూ, సకినంపు

బులుఁగు; 4. కుందుతెల్లు *: చూ, శరము (చూ, తృణము. 1.)

ఖరజము. సం. వి. అ. పుం. రూ-కరజము. గోరు. చూ, నఖము.

ఖరణస. సం. వి. ఆ. స్త్రీ. రూ-ఖరణసి. వాఁడి ముక్కుగలయాఁడుది. చూ, స్త్రీ.

ఖరణసి. సం. వి. ఈ. స్త్రీ. —పై.— (రూ-ఖరణస-ఖరణసి)

ఖరణసుఁడు. సం. విణ. రూ-ఖురణసుఁడు: చూ, వాఁడిముక్కువాఁడు.

ఖరధ్వంసి. సం. వి. న్. పుం. శ్రీరాముఁడు చూ, రాముఁడు

ఖరనాదిని. సం. వి. ఈ. స్త్రీ. రేణుకయను గంధద్రవ్యము చూ, రాజార్హము.

ఖరపత్రి. సం. వి. ఆ. స్త్రీ. 1 శాఘోటు * చూ, బరివెంక, 2. ఖరబుసము * చూ, మరువము.

ఖరపత్రికము. సం. వి. అ. పుం. 1. యావనాళశరము *. చూ, తృణము 1, 2. వాసనగలయొకానొక చెట్టు చూ, మరువము

ఖరపత్రము. సం. వి. అ. పుం. రూ- -పై-

ఖరపత్రి. సం. వి. ఈ. స్త్రీ. గోజిహ్వా* చూ, దార్వీక

ఖరపత్రిక సం. వి. ఆ. స్త్రీ. చేఁతరాసి* చూ, శకుల

ఖరపాత్రము. సం. వి. అ. న. లోహపాత్రము చూ, పాత్రము. 6

ఖరపాదాఢ్యము సం. వి. అ. పుం చూ, వెలఁగ*.

ఖరపుంస్వరము సం. వి. అ. పుం బిడ్డలులేని విధవయగుటకు గుఱుతు. చూ, లక్షణము 1.

ఖరపుష్ప సం. వి. ఆ. స్త్రీ: చూ, వాయింట*.

ఖరపుష్పము. సం. వి. అ. పుం. చూ, మరువము *.

ఖరప్రియము. సం. వి. అ. పుం: చూ, పావురము.

ఖరబుసము. సం. వి. అ. పుం: చూ, మరువము*.

ఖరమంజరి. సం. వి. ఈ. స్త్రీ. ఉత్తరేను *: చూ, శైఖరికము.

ఖరము సం. వి. అ. పుం. 1 గాడిద: చూ, రాసభము, 2 కంచరగాడిద చూ, రాసభము, 3. తేనె చూ, మధువు. 5, 4 ఎండుపోఁక చూ, పోఁక, 5 దేవతాడి* చూ, దేవతాళము, 6. రెండు దర్భలు * చూ, తృణము. 1, న 7. పదను చూ, వాఁడిమి; 8. రూ-ఖురము వేఁడి చూ, వేఁడిమి, విణ. 9.=కర తీక్ష్ణమైనది, తీవ్రమైనది.

ఖరరోమ. సం. వి. న్. పుం. ఖరరోమ యను దేవయోనిసర్పవిశేషము. చూ, సర్పము.

ఖరలము సం. వి. అ. న. సాముచేయు గరిడిసాల చూ, సదనము. 1.

ఖరవుఁడు సం. విణ. చూ, ఖర్వుఁడు.

ఖరవృక్ష సం. వి. ఆ. స్త్రీ. జీలుగు * చూ, స్వర్ణపుష్పి.

ఖరశబ్దము సం. వి. అ. పుం చూ, లకుముకి

ఖరశాకము. సం. వి. అ. పుం చూ, బారంగి *.

ఖరసాణము అం ఏఁబదియాఱు దేశములలోనొకటి చూ, దేశము

ఖరసోందము. సం. వి. అ. న. చూ, ఖంపాత్రము.

ఖరస్కంధ సం. వి. ఆ. స్త్రీ పేరీఁదు* చూ, మధుఖర్జూరిక.

ఖరస్కంధము సం. వి. అ. పుం. చూ, మోరటి*

ఖరస్వర సం. వి. ఆ. స్త్రీ గంధవతి * చూ, వనమల్లి

ఖరాంశువు సం. వి. ఉ. పుం చూ, సూర్యుఁడు

ఖరాగరి సం. వి. ఈ. స్త్రీ. రూ-గరాగరి చూ, దేవతాళము *.

ఖరాగా. హిం. క్రి. విణ. సరిగా, స్థిరముగా.

ఖరాబ్జాంకురకము. సం.వి అ. న వైడూర్యమణి: చూ, రత్నము 1.

ఖరారము. సం. వి అ. పుం. కొరడా. చూ, మునికోల. 2

ఖరారు. వా వి. ఏర్పాటు.

ఖరారునామా. వా. వి. ఏర్పాటుపత్రము.

ఖరాశ్వ సం వి ఆ స్త్రీ. 1. ఓమము చూ, యవాని, 2. మయూరశిఖ * చూ, భూతిక రజము

ఖరాశ్వన్యాయము. పా చూడఁగా గుఱ్ఱము గాడిదెయైనరీతి.

ఖరాహ్వము సం వి. అ. న. అజమోద చూ, యవాని.

ఖరీఖలము. సం వి. అ. పుం 1. పందెపుజూదము చూ, వ్యవహారము. 4

ఖరీఖలుఁడు. సం. వి.అ పుం చూ, క్రీడాద్యుతుఁడు.

ఖరీసు వా వి. వెల (బాలచంద్రోదయమను నిఘంటువు) చూ, వెల

ఖరుఁడు. సం. వి. అ పుం. 1. ఖరాసురుఁడను రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు 1, విణ. 2 జీతగాఁడు చూ, సేవకుఁడు, 3. వాఁడిమి గలవాఁడు, 4. వేఁడిమిగలవాఁడు

ఖురరము. సం వి. అ పుం గోరు చూ, నఖము.

ఖురలు. పా ఖయ్యలు, శరలు(వ్యాకరణము)

ఖరువు. సం. వి ఉ పుం 1. చూ, శివుఁడు, 2. గుఱ్ఱము చూ, హయము; 3. బ్రాహ్మణ స్త్రీయొక్క గర్భము చూ, భ్రూణము. 1, 4 =కోఱ చూ, పల్లు. 2, 5 వాఁడి చూ, వాఁడిమి, 6 గర్వము చూ, హంకారము, 7 చూ, వాయువు, విణ 8 తెల్లనిది: చూ, వర్ణము. 6

ఖర్చు. వా వి. వెచ్చము, వ్యయము,

ఖర్జువు. సం. వి ఊ. స్త్రీ 1.=గజ్జి. తీఁట: చూ, విదర్చిక, 2. ఒకానొక పురుగు చూ, పురుగు; 3. చిట్టీఁదు*: చూ, మధుఖర్జూరిక; 4. మెఱుపు చూ, విద్యుత్తు 1 (చూ, ఎలెక్ట్రిక్)

ఖర్జూరము. సం వి అ. న. 1. వెండి: చూ' లోహము 1, పుం. 2. తేలు చూ, వృశ్చికము.1, 3.=కజ్జూరము-గజ్జూరము. రూ-ఖర్జూరి. పేరీఁదు * చూ, మధుఖర్జూరిక (ఖర్జూరపు పండు అని వాడుక) (నరములకు బలము నిచ్చును రక్తపైత్యము,రక్తక్షయ తగ్గించును. కాఫీగా వాడెదరు);బ. 4. ఒకరకము ధాన్యము చూ, ధాన్యము, 5. బొబ్బరి *: చూ, శాకపుష్పము.

ఖర్జూరి. సం వి ఈ. స్త్రీ. 1. చిట్టీఁదు * చూ, మధుఖర్జూరిక, 2 నేలతాడు *. చూ, హిరణ్యపుష్పి

ఖర్వటము. సం వి. అ న. 1. పాలెము చూ' దేశము, 2. కొండదొననాశ్రయించి యుండెడు పల్లె చూ, దేశము; 3. కమ్మరి వడ్లంగి లోనగువారిపల్లె చూ, దేశము, 4. నన్నూఱు గ్రామములుగల పరగణాలకు ముఖ్యగ్రామము చూ, దేశము. (ఖర్వటమని కొందఱు)

ఖర్పరము. సం వి. అ. పుం. 1. బిచ్చెమెత్తెడు కప్పెర, రూ-కర్పరము చూ, పాత్రము 6, 2 కటాహము రూ- కర్పరము చూ, పాత్రము. 6, 3 =కప్పెర. రూ-కర్పరము తలపుఱ్ఱె చూ, శల్యము. 1, 4 ఒకరకము బట్ట చూ, వస్త్రము, 5 గొడుగు చూ, ఛత్రము, న 6 మయిలతుత్తము. చూ, రసాంజనము,

ఖర్పరి సం వి ఈ. స్త్రీ పాలతుత్తము చూ, రసాంజనము

ఖర్పరీతుత్థము. సం. వి అ న. —పై.—

ఖర్పరుఁడు. సం. వి అ పుం 1 దొంగ చూ, ముచ్చు. 1, 2 ధూర్తుఁడు చూ, వ్యాఘుఁడు 2, 3. లంజెకాఁడు. చూ, విటుఁడు.

ఖర్మము, సం. వి. అ. న. 1. పట్టుబట్ట: చూ, వస్త్రము; 2. పౌరుషము చూ, శక్తి.1; వా.వి. 3. ప్రారబ్ధము. "నీఖర్మము అంతే." కోపములో బలుకునపుడు కర్మమనుపదమును ఖర్మమని వాడుదురు.)

ఖర్వశాండము. సం. వి. అ, పుం పొట్టికణుపుల చెఱకు *: చూ, రసాలము 3.

ఖర్వగ్రంథిత్వము సం. వి. ఉ. పుం -పై-

ఖర్వటము. సం వి. అ. న. రూ-కర్వటము చూ, ఖర్వటము.

ఖర్వత్వము. సం. వి. అ. న. పదునాలుగు అంగములు గల నర్తనము చూ, నాటకము 1.

ఖర్వము. సం. వి. అ.న. 1. సంఖ్యావిశేషము చూ, సంఖ్య. 1, 2. కుబేరునినిధి చూ, లిబ్బి 2, విశ. 3 పొట్టి. చూ, హ్రస్వము, 4. స్వల్పమైనది చూ, స్వల్పము, 5. అధమము చూ, హీనము, 1

ఖర్వాటుఁడు. వా విశ చూ, ఖలతి.

ఖర్వాపేక్షితఫలన్యాయము. పా. పొట్టివాఁడు అందనిపంటికిఁ జేయిఁజాచినరీతి

ఖర్వుఁడు. సం విశ. రూ-ఖరవుఁడు 1 చూ, వామనుఁడు, 2. క్షుద్రుఁడు చూ, వ్యాధుఁడు 2

ఖలతి సం. విశ. ఇ చూ, బట్టతలవాఁడు (ఖలితి అని త్రికాండశేషము)

ఖలదానము సం వి అ, న కళ్లము. చూ, ఖలము 4.

ఖలపువు సం విశ (ఉ. ఊ ఉ) కళ్లము నూడ్చువాఁడు: చూ, బహుకరుఁడు.

ఖలము సం వి. అ. న 1 చోటు చూ, స్థానము. 1, 2 నేల చూ, భూమి. 1, 3 =కలుచు దోసము చూ, పాపము. 1, పుం. 4 =కల్లము పండినపంట యొబ్బిడి చేయించెడితావు: ఖలదానము, ఖాలి(తె.ప) - కల్లము-రూ-కలను-కల్లము-కళ్లము-కళ్లాము; -గళాము: తద్వి —కళ్లముల సమూహము (సం.ప):-ఖలిని-రూ-ఖల్య; 5. వెదురు: చూ, వేణువు; 6. తమాలము *: చూ, [illegible]ము; 7 ఉమ్మెత్త *: చూ, హాలాపుష్పము, [illegible] 8. అధమము: చూ, హీనము. 1, 9. క్రూరము చూ, శౌరము. 2, 10 తక్కువ: చూ, స్వల్పము.

ఖలయజ్ఞము. పా కళ్లమునందు ధాన్యమును ధర్మముచేయుట. (ఇందువలన రైతు చెట్లునఱకుట, భూమినిదున్నుట, క్రిమికీటకాదులఁజంపుట మొదలగు పాపములచే విముక్తుఁడగును.)

ఖలాసార. సం. వి. ఆ. స్త్రీ గబ్బిలము చూ, తైలపాయిక. 1

ఖలావస్థ. అం గ్రహములకుఁగల అవస్థలు పదింటిలో నొకటి, (నీచయందున్న గ్రహము ఖలావస్థనుబొందును.= స్త్రీకలహము, నష్టము. అశుభము కలుగును) చూ, అవస్థలు.

ఖలితి సం. విశ. ఇ చూ, రూ-ఖలతి

ఖలినము సం. వి అ పుం, న =కళ్యాలు చూ, రూ-ఖలీనము (రూ- ఖలీనము- కలీయము- కలిక-కలివ-కలి-కవి-కవిక)

ఖలిని సం వి ఈ స్త్రీ 1 రూ-ఖల్య కళ్లముల సమూహము చూ, ఖలము 4, 2 ఖలుల సమూహము, 3 మురయనెడు గంధద్రవ్యము*· చూ, రాజార్హము, 4. అర్కోషిప్న* చూ, నేలతాడి

ఖలిశము. సం వి అ. పుం. ఖలిశమను చేఁప చూ, మత్స్యము 1.

ఖలీకారము సం. వి. అ న. అపకారము. చూ, హాని. 2.

ఖలీనము. సం. వి అ పుం. = కళ్యాలు. గుఱ్ఱపుకళ్లెము రూ-ఖలినము: చూ, వాగె

ఖలీయము సం. వి. అ. పుం. —పై —

ఖలు సం అవ్య. 1. నిషేధము చూ, వద్దు, 2. వాక్యాలంకారము చూ, హేతువు 2, 3 ఎఱుఁగనిచ్ఛయించుట చూ, వాంఛ, 4. ఊరడించుట చూ, సమాశ్వాసము, 5. దుఃఖించుట చూ, దుఃఖము. 1, 6. కారణము చూ, హేతువు 1; 7. నిశ్చయము చూ: సత్యము. 2, 8. ఆజ్ఞ చూ, సెలవు.

ఖలుఁడు. సం వి. అ పుం. 1 తెలుఁగుఱేఁడు; చూ, సూర్యుఁడు, విణ. 2 దుర్మార్గుఁడు చూ, వ్యాధుఁడు 2, 3 నీచుఁడు చూ, హీనుఁడు.

ఖలుక్కు సం వి. జ్ న చీఁకటి చూ, మేచకము 1

ఖలూరిక. సం. వి ఆ స్త్రీ గరిడీసాల చూ, సదనము. 1.

ఖలేకపోతన్యాయము పా కళ్ళములోఁ బావురములు వ్రాలి గింజెలు దినుచుండఁగా వానినిఁ బట్టుటకై యెఱుకలవాఁడు వల వేయఁగా నవి యన్నియు నొక్కమారుగా లేచి వల యెత్తుకొనిపోయెనను రీతి (అన్నియు నొక్కమారుగా లేవకున్న వల మీఁదికి లేవదు.)

ఖలేశము సం. వి. అ. పుం చూ, రూ-ఖలిశము.

ఖలేశయము సం వి. అ. పుం. —పై—

ఖల్య. సం వి ఆ. స్త్రీ. రూ-ఖలిని. కళ్లముల సమూహము చూ, ఖలము. 4

ఖల్లము. సం. వి అ. పుం. 1 చర్మము చూ, తెరడు, 2.=గొల్లము. పల్లము, చాల లోఁతు. చూ, రంధ్రము. 1, 3 ఒకరకముబట్ట చూ, వస్త్రము, 4. చాతకము చూ, వానకోయిల, 5 పిఱుఁదు: చూ, పిఱ్ఱ, విణ. 6. లోఁతైనది, నిమ్నము. చూ, రంధ్రము. 1.

ఖల్లి. సం. వి. ఈ. స్త్రీ. 1. వాతరోగము. చూ, రోగము. 1; పుం. 2. వస్త్రవిశేషము చూ, వస్త్రము; 3 పల్లము చూ, రంధ్రము. 1, 4. చర్మము: చూ, తెరడు; 5: చూ, వానకోయిల

ఖల్లిక. సం. వి ఆ. స్త్రీ. బూరెల మూఁకుడు: చూ, పాత్రము 6.

ఖల్లిటుఁడు. సం విణ ఖలితి చూ, బట్టతలవాఁడు

ఖల్లీటుఁడు సం. విణ —పై—

ఖల్లీథుఁడు సం. విణ —పై—

ఖల్వము సం. వి. అ పుం 1 కంది *: చూ, సురాష్ట్రజము, అం 2 భావాధ్యాయప్రమేయములోని జరరక్రియలు మూఁడింటిలో నొకటి చూ, జరరక్రియలు.

ఖల్వాటుతాళఫలన్యాయము. పా బట్టతలవాఁడొకఁడెండకుఁ దాళఁజాలక తాటిచెట్టు క్రిందికిఁ బోఁగాఁ దాటిపండు వాని తలపైఁ బడెను తల పగిలెను అనురీతి (నిర్భాగ్యుఁడెక్కడికి పోయిన నాపదలు నక్కడకే పోవును)

ఖల్వాటబిల్వీయ న్యాయము. పా నీడ నపేక్షించి బట్టతలవాఁడు మారేడుచెట్టు క్రిందికి రాఁగా కాయ నెత్తిమీఁదఁ బడి నెత్తి చిల్లి పడినరీతి.

ఖల్వాటుఁడు. సం. విణ (అ ఈ. అ.) చూ, బట్టతలవాఁడు.

ఖవల్లి సం. వి ఈ స్త్రీ. ఆకాశవల్లి * చూ, పద్మము 1

ఖవేదాంశ. అం షోడశవర్గులోనిది యొకటి. లగ్నమును నలువది సమభాగములు చేయుటకే ఖవేదాంశయని పేరు. ఖవేదాంశ కనుఁగొనవలసిన గ్రహమే లగ్నమునందెన్నవ భాగమునందున్నదో తెలిసికోఁవలెను అట్లు గ్రహమున్న రాశి యోజరాశియైనయెడల మేషాదిగను, యుగ్మరాశియైనయెడల వృషభాదిగను, గ్రహమెన్నవ భాగమందున్నదని గనుఁ

గొవఁబడెనో యన్నవరాశి ఖవేదాంశ యనఁ బడును. ఆరాశ్యధిపతియే ఖవేదాంశాధిపతి యగును: చూ, షోడశవర్గు.

ఖశ సం. వి. అ. స్త్రీ. మురభునుగంధద్రవ్యము: చూ, రాజార్హము.

ఖశము. సం. వి. అ. పుం ఖశవనుదేశము. చూ, దేశము.

ఖశేటము. సం వి అ. పుం. ఖలిశమను చేప చూ, మత్స్యము 1.

ఖశ్వాసము. సం. వి. అ పుం. గాలి చూ, వాయువు.

ఖపుష్పము. సం. వి. అ. న. 1 క్రోధము చూ, రోషము, 2 బలాత్కారము' చూ, బలవంతము.

ఖసంచారిపురము సం. వి అ న. మేడ చూ, సదనము 1.

ఖసము సం వి. అ పుం పాము చూ, విదర్భిక.

ఖసముఁడు సం. వి. అ. పుం' చూ, బుద్ధుఁడు.1

ఖసర్పణుఁడు. సం. వి అ. పుం. బుద్ధవిశేషము చూ, బుద్ధుఁడు 1

ఖసాత్మజుఁడు. సం. వి అ పుం. రక్కసుఁడు చూ, రాక్షసుఁడు. 1

ఖసూచి సం వి ఇ ప్రీతి భలేనివాఁడు.

ఖస్ఖసము సం. వి. అ పుం.=గసగసా * చూ, సూక్ష్మతండులము

ఖస్తని. సం వి. ఈ. స్త్రీ పుడమి చూ, భూమి 1.

ఖస్ఫాటికము. సం. వి. అ. పుం. 1 సూర్యకాంతమణి: చూ, రత్నము. 1, 2. చంద్రకాంతమణి చూ, రత్నము. 1.

ఖఘూరిక. సం. వి అ. స్త్రీ. సాముకూటము: చూ, సదనము 1

ఖా.

ఖాండవము. సం. వి. అ. న. ఇంద్రునియొక్క ఒకానొక వనము: చూ, విపినము.

ఖాండికము. సం. వి. అ పుం. కుడుము: చూ, భక్ష్యము.

ఖాండ్యాల. పా. నేపాళదేశపు బ్రాహ్మణులలో నొకతెగవారు చూ, బ్రాహ్మణులు.

ఖాఖసము సం వి అ. పుం. పిండాలువు, చోఱకంద * చూ, సూరణము.

ఖాచి. సం. వి ఇ. పుం. పాడె చూ, శవయానము

ఖాజికము. సం వి. అ పుం పేలాలు, పేలపిండి (అనికొందఱు) చూ, సాదము (1).

ఖాటము. సం వి అ. పుం. చూ, ఖాచి

ఖాటి సం వి ఇ. స్త్రీ. 1 =కట్టువు. -వై.-, 2. కిణము (గాయముపడి కాయగాచినది) చూ, కాయ. 2, 3 బాలురకు సోఁకు గ్రహము. చూ, భూతము

ఖాటిక. సం. వి అ. స్త్రీ చూ, ఖాచి.

ఖాణము. వై వా వి =ఖాదన గుఱ్ఱము మొదలగువానియొక్క యులవలు లోనుగాఁగల భక్ష్యము, కోణము. విజ. 1, ఆ. 128 చూ, దాణ

ఖాతకము సం. వి. అ. న =గాతము అగడ్త (యా-ఖాతిక) చూ, పరిఖ

ఖాతకుఁడు. సం విణ 1 చూ, త్రవ్వెడువాఁడు, 2. అప్పుతీసెడువాఁడు: చూ, ధనగ్రాహకుఁడు.

ఖాతము సం వి. అ. న 1. పుష్కరిణి (నలుచదరముగాఁ ద్రవ్వినబావి) చూ, సరస్సు.1; పా. 2. గాతము, వివరము. ఇందుకు సంబంధించిన శాస్త్రపరిభాషా పదములు — దీర్ఘకానిరాపరిఖ, అగ్రితలుఖాతము, హనుసంధి

స్థలకఖాతము, దంతమూలబిలాఖ్య ఖాతము, అధరఅంసకపాలకొఖాతము, అశ్వగ్రంథిధర ఖాతము, మధ్యమమహాఖాతము, నాకపృష్ట్య (నా సా)ఖాతము, పోషణికాఖాతము, పశ్చిమ మహాఖాతము, అంసకపాలికొపృష్ఠతల ఖాతము, శంఖఖాతము మొ.

ఖాతభువు. సం వి ఉ పుం అగడ్త చూ పరిఖ

ఖాతా హిం వి. కొతా

ఖాత్రము సం. వి. అ. న. 1 ఖాతము చూ, సరస్సు 1, 2 ఖనిత్రము' చూ, ముద్గరము, 3 భయానకరసము, దారుణము చూ, రసములు, 4. వనము చూ, విపినము

ఖాదకుఁడు సం విణ. 1. తినువాఁడు చూ, భక్షకుఁడు, 2 అప్పుతీయువాఁడు చూ, ధనగ్రాహకుఁడు.

ఖాదనము. సం వి. అ న. 1. తినుట చూ, సాపాటు, 2 =కాణ. తిండి, ఖాణము (పశువులదాణ) చూ, సాపాటు, 3. దంతము చూ, పల్లు 2

ఖాదితము సం విణ. తినఁబడినది చూ, భుక్తము. 2

ఖాదిరము సం. వి అ పుం.=కవిరి చూ, రంగదము.

ఖాదిరవటకము సం. వి. అ. పుం.=కవిరియుండ-కయిరవడి. చూ, రంగదము.

ఖాదిరసారము. సం. వి. అ. పుం గోఁజు చూ, బందన

ఖాదుకుఁడు. సం విణ. జంతువులఁ జెంపుకుక్క (ఖలుఁడు): చూ, హింసాలుకుఁడు.

ఖాద్యము. సం. వి. అ న. 1 =కజ్జాయము చిఱుతిండి చూ, భక్ష్యము.

ఖాన్ బ్రాహ్మణులు అం మైథిలులలో నొక తెగవారు. వీరు శుక్లయజుర్వేదులు. కాణ్వ మాధ్యందినశాఖలవారు' చూ, బ్రాహ్మణులు. (చూ, మైథిలులు).

ఖానకము సం. వి అ పుం. పందికొక్కు' చూ, మూషికము.

ఖాని. సం వి. ఇ, ఈ స్త్రీ =గని: చూ, రూ-ఖని

ఖానికము. సం. వి అ. న. కన్నపుకత్తి: చూ, రిష్టి. 2.

ఖానిలుఁడు సం. విణ. కన్నపుదొంగ చూ, ముచ్చు. 1.

ఖాపగ సం. వి. ఆ. స్త్రీ. గంగ: చూ, అంచేల విడిది

ఖామందు. వా. వి యజమాని. "ఖామందుల వారిదయ."

ఖాయము వా వి స్థిరము "మన బేరము ఖాయము.

ఖాయిదా వా. వి. కాయిదా. "ఖాయిదా కొట్టు."

ఖాయిలా వా. వి. కొయిలా. "ఖాయిలా మనిషి"

ఖారి సం. వి. ఈ స్త్రీ. పుట్టిసేల. (పుట్టి = ఎనిమిది యకరములు, రెండు పందుములు, నాలుగుఏఁదుములు, 20 తూములు)(ఇద్దుము అని కొందఱు.)

ఖారికము. సం. వి. అ పుం. పెద్దఈఁడ* చూ, శర్కరాంకము.

ఖారీకము. సం విణ. పుట్టెడు విత్తులు విత్తఁదగినది (పొలము) చూ, భూమి 1.

ఖారీభము. సం వి. అ. పుం చూ, ఖారికము*.

ఖారీవాపము. సం.వి అ పుం' చూ, ఖారీకము.

ఖాలి సం వి ఈ స్త్రీ. కళ్లము: చూ, ఖలము 4.

ఖాసా. వా. విణ స్వంత

ఖాసావాఁడు. వా. వి. దాసీపుత్రుఁడు చూ, కాసా

ఖాళీ. వా. వి. ఆక్రమింపఁబడనిది. ఉత్తది. "మాయిల్లు ఖాళీ."

ఖి

ఖింఖిరము. సం. వి. అ. పుం. 1. వారివాలకము * చూ, రాజార్హము, 2. ఒకరకము నక్క: చూ, సృగాలము, 3 ఖట్వాంగమను శివుని యాయుధము. చూ, బాణము 1.

ఖిఖి. సం. వి. ఇ. స్త్రీ చూ, రూ-కిఖి

ఖిదిరుఁడు. సం. వి. అ. పుం. చూ, చంద్రుఁడు.

ఖిద్యమానము. సం. విణ. తపింపఁజేయునది (రోగము) చూ, రోగము. 1.

ఖిద్రుఁడు. సం. వి. అ. పుం. చూ, బీదవాఁడు.

ఖిన్నము. సం. విణ.=ఖిన్న-ఖిన్నన. ఖేదము నొందినది: చూ, దుఃఖితము.

ఖిన్నుఁడగు. మి. అ. క్రి. చిన్నవోవు. చూ, ఖిన్నవోవు

ఖిన్నుఁడు. సం. విణ. 1. అవమానముఁ జేసినందువలన నిశ్చేష్టుఁడుగా నుండెడు వాఁడు, 2. కార్యము నిష్ఫలమైనందువలన దుఃఖించెడు వాఁడు. చూ, దుఃఖితుఁడు, 3 తిరస్కరింపఁబడినవాఁడు చూ, పరిభూతుఁడు.

ఖిలము. సం. విణ. 1 దున్ననిది (నేల) చూ, భూమి. 1, 2. నికరమైనది, నిగ్గు చూ, సారాంశము.

ఖిలీభవించు. సం. అ. క్రి. చెడు చూ, నశించు.

ఖు

ఖుజ్జాకము. సం. వి. అ. పుం: చూ, దేవతాళము *.

ఖుత్తము. సం. వి. అ. న. సంగీత గమక భేదము. చూ, స్వరము. 2.

ఖుద్దున. వా. క్రి. విణ. స్వంతముగా, ఎదురుగా.

ఖురకము. సం. వి. అ. న. 1 తెల్లతగరము చూ, లోహము 1, పుం. 2 తిల *. చూ, నువ్వులు, 3. తిల్వకము * చూ, రాజార్హము

ఖురకుటి. సం. వి. ఈ. స్త్రీ. మంగలిపొది చూ, మండపము 2

ఖురణస. సం. వి. ఆ. స్త్రీ. వాఁడిముక్కు గల యాఁడుది: చూ, స్త్రీ.

ఖురణసి. సం. వి. ఈ. స్త్రీ. —పై.— (రూ-ఖరణస-ఖరణసి)

ఖురణసుఁడు. సం. విణ. స. (అ. ఆ. అ) రూ-ఖరణసుఁడు చూ, వాఁడిముక్కువాఁడు.

ఖురప్రము. సం. వి. అ. పుం. ఒకానొక బాణము, చూ, బాణము 1

ఖురము. సం. వి. అ. పుం. 1 =గొరిసె చూ, వింఖము, 2 నఖమనెడు గంధద్రవ్యము * చూ, రాజార్హము, 3 గోరు చూ, నఖము; 4 రేఁగాకు చూ, కోలదళము

ఖురముఖము. సం. వి. అ. న. బూరగొమ్ము చూ, వీణె

ఖురళము. సం. వి. అ. న.=గరిడీ. గరిడీసాల చూ, సదనము. 1.

ఖురళి. సం. వి. ఈ. స్త్రీ. 1 =గరిడీ చూ, సాము. 3. (స్త్రీ-నపుంసకమని కొందఱు), 2 =గరిడీ. గరిడీసాల (రూ- ఖురళిక-ఖురళము-ఖలూరిక) చూ, సదనము 1, 3 శాస్త్రాభ్యాసము చూ, యోగ్య.

ఖురళీకారంగ ప్రసంగము. అం. ధనుర్వేదములోని ప్రమేయములు నలుబదియాఱింటిలో నొకటి చూ, ప్రమేయములు.

ఖురాకము. సం. వి. అ. పుం. ఒకానొక మృగము. చూ, మృగము. 1.

ఖురాలకము. సం. వి. అ. పుం.=గొరక. ఇనుప బాణము: చూ, బాణము. 1.

ఖురాలికము. సం. వి. అ. పుం. 1. —పై—, 2. తలగడ: చూ, లోడు.
ఖురి. సం. వి. ఈ. స్త్రీ. గుఱ్ఱపుపరుగులలో నొక విధము చూ, హయము
ఖుర్దనము. సం వి. అ. న రూ-కుర్దనము-కూర్దనము క్రీడ చూ, విలాసము. 1.
ఖులాసా వా. వి. రూ-కులాసా. 1. నెమ్మది, ఆరోగ్యము. "మీరు ఖులాసా కలిగినదా?" 2. కుశలము. "మీరు ఖులాసాగానున్నారా?" 3. ఆనందము. "నాకు ఎంతో ఖులాసాగా నున్నది" (ఇత్యాదులూహ్యంబులు.)
ఖుల్లకము. సం. విణ. =గోఅకము. క్షుల్లకము, అల్పము చూ, స్వల్పము.
ఖుల్లకుఁడు. సం విణ. చూ, హీనుఁడు.
ఖుల్లమము. సం వి అ. పుం. త్రోవ. చూ, మార్గము 1
ఖుల్లస్సు. వా వి' చూ, రూ-కుల్లస్సు.

ఖే

ఖేంఖాణము. సం. వి అ. పుం. గుఱ్ఱము చూ, హయము
ఖేగమనము సం. వి. అ పుం కాలకంరపక్షి చూ, వ్యాఘ్రాటము.
ఖేచరము సం వి. అ పుం 1.=కేసరి. గిసరి చూ, సింహము, 2 పారదము చూ, పాదరసము, న. 3. కాసీసపర్వతమునఁ బుట్టిన ధాతువు, విణ. 4 అంతరిక్షమందు సంచరించునది
ఖేటకము సం వి. అ పుం, న 1 =కేడెము రూ-ఖేటము డాలువాలు చూ, హరిగ, 2 ఒకానొక గ్రామము. (1-2 అర్థములు నపుంసకములనిశబ్దరత్నాకరము) చూ, దేశము, పుం. 3 తెమడ చూ, శ్లేష్మము.
ఖేటము సం. వి అ. పుం, న. 1. పంటకాఁపు లుండెడు పల్లె చూ, దేశము, 2. వర్తకులుండెడు పేట: చూ, దేశము, 3 రూ-ఖేటకము =కేడెము డాలువాలు: చూ, హరిగ; 4 తెమడ, చీమిడి (అవికారందము). చూ, శ్లేష్మము, 5. మృగయ చూ, వేఁట. 8; 6. చర్మము చూ, బెరడు, పుం. 7. కపటము: చూ, వ్యాజము. 1, 8 పటికబెల్లము: చూ, బెల్లము. 1, 9 సూర్యాది: చూ, రాహువు. 1; 10 పిట్ట చూ, పక్షి; 11. దయ్యము పొందలగునది చూ, భూతము. 2, 12. బలరాముని గదాయుధము: చూ, ఖాణము 1, విణ. 13 అధమము: చూ, హీనము. 1.
ఖేటుఁడు సం. విణ. 1. అల్పుఁడు చూ, హీనుఁడు 2. దూఱఁబడినవాఁడు చూ, వ్యాధుఁడు. 2
ఖేడావాలురను బ్రాహ్మణులు పా ఘూర్జర బ్రాహ్మణులలో నొకతెగవారు. వీరు యజుర్వేదులు బోధాయనఖాదిరాది గృహ్యసూత్రములవారు చూ, బ్రాహ్మణులు
ఖేదము సం వి. అ. పుం శోకము చూ, దుఃఖము.
ఖేనసము సం. వి. అ పుం. వానప్రస్థమనెడు నొక యాశ్రమములోని భేదము' చూ, వానప్రస్థము (చూ, ఆశ్రమము 2)
ఖేయము. సం. వి అ. న. 1. అగడ్త చూ, పరిఖ; 2 నీళ్లుపాఱుటకుఁ గట్టిన ఆనకట్ట చూ, సేతువు. 1
ఖేర. సం. వి. ఆ స్త్రీ రూ-ఖేల. క్రీడ చూ, విలాసము 1
ఖేల. సం వి ఆ. స్త్రీ. —పై—.
ఖేలకము. సం వి అ. పుం 1. బిడ్డ చూ, శిశువు, 2 పుట్ట చూ, వల్మీకము, 3=కుళ్లాయ. చూ, వస్త్రము, 4. పోఁకచిప్ప చూ, పోఁక,

ఖేలి. సం. వి. ఇ. స్త్రీ. 1. బల్లెము చూ, బాణము, 1, 2. పక్కి. చూ, పక్షి, పుం. 3: చూ, సూర్యుఁడు.

ఖై

ఖైది. వా. వి: చూ, ఖైది

ఖైదు. వా. వి. చూ, కయిదు-ఖైదు.

ఖో

ఖోడకశీర్షము. సం. వి. అ. న. ప్రాకారగృహము చూ, సదనము 1.

ఖోడుఁడు. సం. విణ. కుంటివాఁడు చూ, సూరసూతుఁడు

ఖోరుఁడు సం. విణ —పై.—

ఖోలకము సం. వి. అ పుం 1=కుల్లాయి చూ, వస్త్రము, 2 పోఁకచిప్ప చూ, పోఁక, 3 పుట్ట: చూ, వల్మీకము, 4. నాకము చూ, స్వర్గము.

ఖోలుఁడు సం. విణ చూ, ఖోడుఁడు.

ఖోల్ముకుఁడు. సం వి అ. పుం అంగారకుఁడు చూ, రాహువు 2

ఖ్య

ఖ్య సం. వి. అ. స్త్రీ. ఖ్యాతి: చూ, యశస్సు

ఖ్యా

ఖ్యాతము. సం విణ. వాసికెక్కినది చూ, యశస్సు.

ఖ్యాతి. సం. వి ఇ. స్త్రీ. 1 వాసి: చూ, యశస్సు; 2. పొగడిక: చూ, స్తోత్రము.

ఖ్యాతుఁడు. సం. విణ. ప్రసిద్ధికెక్కినవాఁడు చూ, విశ్రుతుఁడు.

గ

గ ఒకయక్షరము సం. వి అ. పుం. 1 సరిగమపదని స యను సప్తస్వరములలో మూఁడవ యక్షరమగు "గ" అనునది గాంధారస్వరాధారము చూ, స్వరము. 2, 2. గంధర్వుఁడు, దేవయోనివిశేషము: చూ, దేవతావిశేషము, 3 విఘ్నేశ్వరుఁడు· చూ, వినాయకుఁడు. 1; న 4. గానము· చూ, స్వరము. 2, ఆ. స్త్రీ 5 లోఁతు లేకపోవుట, 6 సంతోషవాక్యము చూ, శబ్దము 2 అం 7 కంఠ్యములలో నొకటి చూ, కంఠ్యములు.

గమ్. సం వి అ న గీతము చూ, స్వరము. 2

గంగ సం వి. ఆ స్త్రీ 1. గంగానది (హరశిరస్సువలన భూమినిఁ బొందినది) చూ, నది, 2 దేవతా స్త్రీ చూ, వేలుపులు 2, 3 గౌరి చూ, పార్వతి 1, దే. విణ (1) పూజింపఁదగినది, "గంగగోవు" మొ చూ, సత్తు, (2) గొప్పది "గంగరావి" మొ చూ, విపులము

గంగక సం వి ఆ. స్త్రీ గంగానది చూ. నది

గంగచిప్పలు. దే వి బ. దృఢకర్పరములు.

గంగడోలు దే వి. ఆవులకును, ఎద్దులకును మెడక్రింద వ్రేలాడెడు తోలు చూ, సాస్న

గంగనమ్మ. ద్వ వి రూ గంగమ్మ-గంగానమ్మ ఒకానొక గ్రామదేవత చూ, మహాలక్ష్మి 3

గంగమయిలావు. ద్వ వి (గంగమయిల + ఆవు) నలుపును పసుపును గలిసిన వర్ణముగల ఆవు చూ, ధేనువు.

గంగమ్మ. ద్వ. వి. (గంగ + అమ్మ) చూ, రూ-గంగనమ్మ.

గంగరావి. దే. వి. బ్రహ్మదారువు*: చూ, రావి.

గంగరేఁగు. వై. వి.=కర్కంధూ. పెద్దరేఁగు*. చూ, లికుచము. (రూ-గంగరేను) (దేశ్యమని శబ్దరత్నాకరము.)

గంగరేను. వై. వి.= —వై.—

గంగలు. అం. పంచగంగలు — కావేరి, తుంగభద్ర, కృష్ణవేణి, గౌతమి, భాగీరథి, ఆకాశగంగ మందాకిని, పాతాళగంగ భోగవతి

గంగవెట్టి. దే. వి. గంగమ్మ వెట్టి. (బ గంగవెట్టులు).

గంగాక సం. వి ఆ. స్త్రీ చూ, రూ-గంగక

గంగాచిల్లి. సం. వి.ఈ స్త్రీ 1 చిల్లవిశేషము* చూ, సల్లకి, 2. చీరపిట్ట చూ, విశ్వక

గంగాజలములు సం వి. అ న ఒకరకము వడ్లు: చూ, ధాన్యము.

గంగాజలవర్ణి. అం అను వర్ణములు పంద్రెండింటిలో నొకటి చూ, అవవర్ణములు.

గంగాజుఁడు. సం. వి అ. పుం. 1 భీష్ముఁడు చూ, శాంతనవుఁడు, 2 కుమారస్వామి చూ, స్కందుఁడు.

గంగాటేయము సం. వి. అ పుం గంగాటేయమను చేఁప, గలానిలము. చూ, మత్స్యము. 1.

గంగాధరము సం వి అ పుం. 1. ఆకాశము చూ, మిన్ను, 2. కొండ చూ, పర్వతము' 3 ఎక్కలవరుస, 4 కడలి చూ' సముద్రము

గంగాధరుఁడు సం. వి అ పుం. మిన్నువాఁక తాలుపు చూ, శివుఁడు

గంగాపిత. సం వి ఋ. పుం. భగీరథుఁడను రాజు చూ, రాజు 1

గంగాపుత్త్రుఁడు సం. వి. అ పుం భీష్ముఁడు చూ, శాంతనవుఁడు

గంగాలహరి. పా. ఈ గ్రంథమును జగన్నాథ పండితుఁడు రచించెను చూ, కావ్యనాటకములు.

గంగావతరణము అం కరణములు నూటయేనిమిదింటిలో నొకటి చూ, కరణములు.

గంగాసుతుఁడు. సం. వి. అ. పుం. చూ, గంగాజుఁడు

గంగాస్నానము. అం స్నానములు ఏడింటిలో నొకటి: చూ, స్నానములు

గంగాళము. దే వి. ఇత్తడి రాగిలోనగువానితోఁ జేసిన నీళ్ళకొప్పెర చూ, పాత్రము. 6.

గంగి దే. వి. 1. బిచ్చెపుదాసరులు శృంగారించి తీసికొనివచ్చెడి యెద్దు చూ, వృషభము, విశ. 2. పూజ్యము "గంగెద్దు." చూ, సత్తు, 3 యజ్ఞకర్మమునకుఁ దగినది చూ, యజ్ఞియము.

గంగిరెద్దు. దే వి. రూ-గంగెద్దు చూ, వృషభము 1.

గంగెద్దు. దే వి. —వై.—

గంగెద్దులాట. దే వి చూ, బాలక్రీడ.

గంజ సం వి. ఆ. స్త్రీ 1 కల్లమ్మెడి యిల్లు చూ, సదనము. 1, 2 గని చూ, భూమి 1

గంజము సం వి అ పుం. న. 1 =కణజము గాదె. చూ, పంటసాల, పుం 2 తిరస్కారము చూ, వహేలనము.

గంజి వై. వి = కాంజిక అన్నరసము చూ, వారుపుడు

గంజిక సం వి ఆ స్త్రీ కల్లమ్మెడి యిల్లు చూ, సదనము 1

గంజిగుల్ల వై వి. నీటిబుగ్గవలె లేచెడి బొబ్బ: చూ, విస్ఫోటము

గంజితొరక. ద్వ వి గంజిమీఁదిమీఁగడ చూ, సాదము. (1)

గంజెన వై వి. 1 =ఖంజపాద క్రీడ అం, ఛా ద్వి శూ 307 గంజెనగాలు (దేశ్యమని శబ్దరత్నాకరము), 2 =ఖంజన. కుంటుట

గంజెనగాలు దే. వి చూ, గంజెన. 1.

గంజా. వై. వి 1. గంజాయి*. చూ, జెడగాంజే, 2. = కళంజః. రూ-గంజాయి- గంజావి*: చూ, త్రిశూలిని (కొబ్బరినీటితో కడిగి యెండించిన శుద్ధి. దీనికి విజయ యనియు మఱియొకపేరు) 3=కలంజ. గాంధారి. మత్తువస్తువు. (రూ-గంజాయి-గంజావి-గంజా-గాంజే)

గంజాయి వై. వి —పై.—

గంజావి. వై వి. —పై.—

గంజీ. దే వి. బజారు (అప్ర) చూ, దుకాణము

గంట. వై. వి 1= ఘంట ($2\frac{1}{2}$ గడియలు, 60 నిమిషములు) చూ, ఘంట 2= ఘంట. ఒకానొక వాద్యము చూ, వీణా, దే వి 3 గడ్డిదుబ్బు*. చూ, తృణము. 1.

గంటకట్టు దే అ క్రి గంటయేర్పడినది యగు.

గంటకఱ్ఱ దే వి. సస్యగుచ్ఛము. చూ, పొట్టకఱ్ఱ.

గంటకొట్టు. దే. స క్రి 1 గంట వాయించు, వా స క్రి 2. చచ్చు "వానికి కలరావచ్చి గతరాత్రి గంటకొట్టెను."

గంటము దే. వి. అయోలేఖిని, తాటాకుమీఁద వ్రాయుటకుపయుక్తమైన యినుప సాధనము చూ లేఖిని

గంటలమ్మ వై వి (గంటలు + అమ్మ) రూ-గంటాలమ్మ ఒకానొక గ్రామదేవత చూ, మహాలక్ష్మి 8

గంటవేఁట. ద్వ వి వేఁటలలో భేదము చూ, వేఁట 8.

గంటాలమ్మ. వై వి చూ, రూ-గంటలమ్మ

గంటి. దే వి 1 ఖేదము చూ, దుఃఖము, 2 గాయము చూ, నరుకు, వై. వి 3 =గపటికా. రూ-గంటె. సజ్జపైరు.బ. సజ్జలు, చూ, సజ్జ (చూ, ధాన్యము)

గంటిపోట్లాటలు. దే, వి బ చూ, బాలక్రీడ

గంటీలు. దే. వి. బ కర్ణవేష్టనము. చూ, భూషణము. 2.

గంటు దే. వి. 1. గనుపు చూ, బుడిపి, 2 దారములోనగువానిముడి చూ, ముడి 2, 3 వెండ్రుకలముడి చూ, ముడి. 3, 4 రూకల ముడి చూ, ముడి. 4, 5 కోపము చూ, రోషము, 6 ఒకానొక కేశబంధము చూ, వేనలి, 7. గాయము. చూ, నరుకు, స. క్రి 8. గాయముచేయు.

గంటుబారంగి ద్వ వి. డావరడంగి * చూ, బారంగి. (ఇది కఫము, శ్వాసము, పీనస జ్వరము, వాతము హరించును.)

గంటువెట్టు దే స. క్రి (గంటు + పెట్టు) (కోపముచే మొగము) ముడుచు చూ, ముడుచు

గంటె దే వి 1 రూ-గరిఁటె-గతిఁటె (ఇనుముతోఁగాని, ఇత్తడితోఁగాని చేసిన తెడ్డు) చూ, దర్వి 1 (చూ పాత్రము. 6), వై. వి 2 = చూ, రూ-గంటి 3

గంటెకాయ. దే వి ఒకరకము చెట్టు చూ, వృక్షము

గంటెసము దే వి అక్షులితో క్రి చూ శబ్దము 2

గంట్లకచోరము. దే వి చూ, మద్గ్రంధ *

గంట్లకానుగు. దే వి చూ, శాదఘ్నము *

గంట్లము దే వి గర్భిణుల కోరిక, దోహదము చూ, వేవిళ్లు.

గండ దే వి చూ, మిక్కుటబడి "గండదల గండదీపము" మొ)

గండఁడు వై. వి =గండః చూ, హంవీరుఁడు. 2

గండకత్తెర. వై. వి 1. = కంరకర్తరి. పెడను కత్తిరించెడి యొకానొక కత్తెర రూ-గండ్రకత్తెర: చూ, బాణము. 1, జా. 2. దాఁటశక్యముగాని కష్టము. చొప్పుసక్కై

మెడకుఁ గత్తెరఁదగుల్చుకొనుట "అత్తతి దండఁజేరి కుత్తుకకు గండకత్తెర పొసంగినగతి గడగడవడంకుచు." (ధర్మజరాజసూయము)

గండకము, సం. వి. అ పుం. 1 = గెండ. చేఁపపిల్ల చూ, మత్స్యము. 1, 2 పర్వతమునందుండి జాఱినరాయి చూ, రాయి, 3 చూ, శరభము 1, 4 చూ, విఘ్నము, 5 అర్ధచంద్రాకారమైన తలగడ చూ, లోడు, 6 చూ, జోస్యము, 7, చూ, వేఱుపాటు 1; 8 సంఖ్యావిశేషము చూ, సంఖ్య. 1, 9. గుఱుతు చూ, లక్షణము 1, 10 ఉపాయము చూ, వెరవు

గండకారి సం వి ఈ. స్త్రీ చేంద్ర ముడుఁగుఁదామర (అని కొందఱు) * చూ, వెలిచేంద్రి.

గండకాలి. సం వి ఈ స్త్రీ. —పై.—

గండకి సం. వి ఈ. స్త్రీ. 1. గండకీనది చూ, నది, అం 2 క్షేత్రము లిరువదినాలుగింటిలో నొకటి చూ, క్షేత్రములు

గండకుసుమము సం వి అ న ఏనుఁగుమదము చూ, మదము 1

గండకూపము. సం వి. అ పుం. పర్వతము యొక్క పైప్రదేశము చూ, పర్వతము

గండక్రియలు. అం కంపితము, కుంచితము, పూర్ణము, క్షోమము, ఫుల్లము, సమము. (6)

గండగొడ్డలి. వై వి = కంఠకుఠారః. రూ_ గండ్రగొడ్డలి చూ, ముద్గరము.

గండగొడ్డలితాలుపు. ద్వ. వి చూ, పరశురాముఁడు

గండడఁగు. ద్వ. అ. క్రి. (గండ + అడఁగు) 1. పరాక్రమహీనుఁడగు, 2. చచ్చు వసు 4, ఆ. 31. చూ, మరణించు.

గండదల దే వి చూ, గండ

గండదూర్వ. సం. వి ఆ స్త్రీ. ఒకరకము దూర్వ * చూ, తృణము. 1

గండపెండరము ద్వ. వి. శూరులు పండితులు లోనగువారు బిరుదుగా కాలను ధరించెడి యందెము అచ్చ. యు, కాం. 202 (రూ_ గండపెండారము- పెండరము- పెండారము- పెండెరము- పెండేరము- పెండెము) చూ, భూషణము. 2

గండపెండారము ద్వ వి. (గండఁడు + పెండారము) —పై —

గండఫలి సం వి ఈ. స్త్రీ చూ, రూ_గంధఫలి.

గండభేరుండము. సం వి అ పుం రూ_భేరుండము. ఒకానొకపక్షి (పక్షివిశేషమని చెప్పుచున్నారుగాని ప్రయోగములయందు మృగపర్యాయములతోఁ జేర్చి చెప్పఁబడియున్నది. శబ్దరత్నాకరము) ఏనుఁగులదిండి. చూ, పక్షి

గండమాల సం. వి ఆ స్త్రీ గలగండమను రోగము చూ, వ్రణము

గండము సం వి అ. పుం 1 ఏనుఁగుచెక్కిలి చూ, హస్తి, 2 చెక్కిలి చూ, లెంప. 2, 3. విష్కంభాది యిరువదియేడు గ్రహయోగములలో నొకటి: చూ, యోగములు. (గండములు.-జలగండము, సర్పగండము మొ.), 4 చూ, శరభము 1, 5. గుండ్రాయి చూ, రాయి, 6 గుఱుతు చూ, లక్షణము. 1, 7 గుఱ్ఱపుఅలంకారము చూ, భూషణము. 2. (చూ, హయము), 8 పుండు చూ, వ్రణము, 9. పొక్కు. చూ, వ్రణము (చూ, విదర్చిక), 10 నీటిమీఁది బుగ్గ చూ, బుద్బుదము 1, 11 నఖక్షతస్థానభేదము. చూ, నఖక్షతము, 12 చూ, హుంకారము, 13. మాలానక్షత్రము మొదలగు దుష్టనక్షత్రముల

భాగము, 14 అపాయము: చూ, హాని 2, 15 ఉపాయము చూ, వెరవు.

గండములు. అం నాట్యోపయోగులైన యంగములు పందొమ్మిదింటిలో నొకటి చూ, అంగము 9

గండరగండఁడు వై వి =గండగండ శూరుల కెల్ల శూరుఁడు చూ, హంవీరుఁడు.

గండరించు దే అ. క్రి పుట్టు చూ, పుట్టు 2, ప్రే 2 పుట్టించు చూ, పుట్టు. 2.

గండరులు వై వి. బ=ఖండ. తునుకలు. రూ-గండ్రులు చూ, శకలము 4

గండరువు. దే. వి ఒత్తిరూప మేర్పఱచుటకై తొలిచినయచ్చు చూ, పడియచ్చు

గండవడము వై. వి =కొండపటః తెర చూ, వస్త్రము.

గండశైలము సం. వి. అ పుం. 1 కొండనుండి భూకంపాదులవలన జారిన పెద్దఱాయి, (కపోలమువలె వెడల్పయి నునుపైన శైలము, స్థూలమైన శైలము అని కొందఱు) చూ రాయి, 2 చూ, పికము, 3 చూ, లలాటము

గండసూచితము అం కరణములు నూటయెనిమిదింటిలో నొకటి చూ, కరణములు

గండాడు ద్వ అ క్రి (గండు + ఆడు) చూ, సంభోగించు.

గండారపుబొమ్మ వా వి దృష్టిదోషమును పోఁగొట్టు విగ్రహము శ, హారి 1, అ

గండారి. సం వి. ఇ. పుం చూ, యుగపత్రికము*.

గండారు. దే. వి చూ, బంధనాలయము

గండాలి. సం. వి. ఈ స్త్రీ రూ-గుండాల. 1. తీఁగగఱిక* చూ, తృణము 1, 2. గండదూర్వ*· చూ, తృణము 1, 3 తెల్లగఱిక* చూ, తృణము. 1, 4 గంధనాకులి*: చూ, సర్పాక్షి.

గండావర్తి. అం అశ్వశాస్త్రమునందలి అశుభావర్తములలో నొకటి చూ, అశుభావర్తములు

గండి వై వి=ఖండ-గతి. 1. బిలము చూ, రంధ్రము 1, 2 చిల్లి· చూ, రంధ్రము. 1; 3 సందు చూ, సరి. 9, 4. పగుల్లు వారిన సందు చూ, సరి 8, 5 నీళ్లధికముగా వచ్చుటచేతఁ దెగిన చెఱువుకట్ట సందు. రూ-గండిక; చూ, రంధ్రము. 1

గండిక. వై వి =__వై __

గండివాఁగ. ద్వ వి కన్నపుదొంగ చూ, ముచ్చు. 1.

గండివనము వై వి =గ్రంథిపర్ణము పచ్చాకు* చూ, రాజార్హము.

గండీరము. సం వి అ. పుం. 1. చిత్తికూర* చూ, భండీరము 2, పుం 2 ఏఱువంగ. గురుజెకూర (అని కొందఱు)* చూ, వంగ, తురుజెకూర* చూ, తురుజె, 4 చవ్యము* చూ, రాజార్హము, 5 జెముడు* చూ స్నుహి.

గండీరి సం వి ఈ స్త్రీ 1. చిత్తికూర* చూ, భండీరము 2, 2 త్రికంటకము* చూ, ములుజెముడు, 3 చెముడు*· చూ, స్నుహి.

గండీరుఁడు సం. వి.అ పుం చూ, హంవీరుఁడు

గండు దే. వి. 1. = గండ పౌరుషము చూ, శక్తి 1, 2 = గండ. బలము చూ, శక్తి 1, 3 పశుజాతియందు మగది స్వా. 4, అ. 53 చూ, పోతు, 4. తిర్యక్పుష్పమందు నాపచారికము, 5 కష్టము· చూ, దుఃఖము, విణ. 6. అసాధ్యము చూ, ముగ్గొయ్య, 7. పెద్దది. "గండుమొగము" మొ: చూ, విపులము.

గండుఁగోయిల ద్వ. వి పొగరుఁ గోయిల: చూ, పికము

గండుఁడు. సం. వి అ పుం చూ, గండీరుఁడు

గండువు. సం వి ఉ. పుం, స్త్రీ. తలగడ చూ, లోదు.

గండూపదము సం. వి అ పుం ఎఱ్ఱ. చూ, సర్పము

గండూపది సం వి ఈ స్త్రీ. ఆఁడు ఎఱ్ఱ చూ, సర్పము

గండూషము సం వి అ. పుం 1 చూ, పుక్కిలింత, 2 చూ, పుడిసిలి, 3 చూ, తొండము చివర,

గండూషించు సం. స క్రి చూ, పుక్కిలించు.

గండె వై వి =గడ (రూ-గెండ-గెండె) చేఁప చూ, మత్స్యము 1

గండోలము. సం వి. అ, పుం 1. గుడము చూ, బెల్లము 1, 2 గ్రాసము చూ, సాపాటు, 3 కుచ్చులమీను చూ, మత్స్యము. 1.

గండోలి స. వి ఈ స్త్రీ రూ-గంధోలి. 1. ఎఱ్ఱతుమ్మెద చూ, భ్రమరము, 2. =కణుఁదురీఁగ చూ, మక్షిక, 3. ఆఁడు హంస చూ, హంస, 4 భద్రానది చూ, నది, 5 భద్రముస్తె* చూ, తృణము. 1, ఇ 6 శటి.* చూ, విష

గండ్ర దే. విణ 1 దుష్టుఁడు చూ, వ్యాధుఁడు 2, 2 పెద్దది "గండ్రచీమ" "గండ్ర యినుక." మొ చూ, విపులము, బ. 3 పరుసఁదనము స్వా 5, ఆ 17 చూ, పరుషము, వై వి. 4 =ఖండ ఖండములు చూ, శకలము 4, 5 చెఱువు మొదలగు వానిఖండము, గండ్రిక, గనియ-రూ-గనె చూ, సరస్సు 1.

గండ్రకత్తెర. వై వి = చూ, రూ-గండకత్తెర

గండ్రగొడ్డలి. వై.వి = చూ, రూ-గండ గొడ్డలి.

గండ్రచీమ. దే వి. పెద్దనల్లచీమ చూ, పిపీలిక.

గండ్రనూకలు. దే. వి బ. తండులఖండములు (ముదుగునూకలు) చూ, నూక.

గండ్రించు వై. స. క్రి =ఖండించు: చూ, సెలగు.

గండ్రిక. వై. వి.=ఖండమ్: చూ, గండ్ర. 5.

గండ్రికలు. వై.వి. బ =ఖండ. ఖండములు చూ, శకలము. 4.

గంత. సం విణ (ఋ ఈ. ఋ) 1 పోవువాఁడు చూ, పాంథుఁడు; వై. వి. (1)= కంథా మెత్తగాఁ బఱచుకొనుటకై ప్రాఁత గుడ్డలనుజేర్చి దట్టముగాఁ గుట్టిన బొంత చూ, వస్త్రము, (2)ఎద్దులోనగు వానిమీఁదవేసెడు గంత చూ, వస్త్రము, వా (3)కండ్లకుఁగట్టిన నగంత చూ, కనుమరుపు, 4. సందుదారి చూ, మార్గము.1, 5. బిలము చూ, రంధ్రము.1.

గంతవ్యము సం. విణ పొందఁదగినది. చూ, లభ్యము 1.

గంతవ్యుఁడు. సం. విణ పోఁదగినవాఁడు చూ, బాటసారి

గంతు దే వి 1. దుముకు చూ, లంఘు, 2. అశ్వగతివిశేషము. ఆం, భా.ద్వి 198 చూ, హయము

గంతుకొను దే అ క్రి. 1 దుముకు చూ, లంఘించు, 2 చచ్చు సా. 1, ఆ. 107 చూ, మరణించు

గంతులు. ఆం. (చూ, అడుగులు) (భావాధ్యాయప్రమేయములోని పాదక్రియలు తెలుఁగు వాడుకయందు సాధారణముగ అడుగులు, అడవలు, గంతులు అనుచున్నారు. విశేషముగనైన కుప్పిలు, పేరెములు, అల్లీలు, మొగ్గలు, మెఱములు మొదలుగ వాడుచున్నారు.) చూ, పాదక్రియాలు.

గంతువు సం వి ఉ పుం. చూ, గంతవ్యుఁడు.

గంత్రి సం. వి ఈ స్త్రీ గాడీ బండి: చూ, శకటము. 1.

గంత్రిరథము సం. వి అ. పుం. —వై.—

గందకము. వై. వి. 1 = గంధకము. చూ, సౌగంధికము. 4, 2 = గంధకము. అగరుమ్రాను* చూ, చందనము.

గందపటక. వై. వి. = గంధపట్టా చందనలేపనము. (రూ- గందపట్టై- గందెపట్టై)' చూ, పూఁత. 3

గందపట్టియ వై. వి =1 —వై.—, 2.=గందపటికా తలుపుమీఁదనమర్చెడు యడ్డుకొయ్య. రూ-గందపట్టె చూ, స్కంధపట్టిక.

గందపట్టె వై వి.= —వై.—

గందపుఁగొండ. వై.వి =గంధకుండ (గందము + కొండ) మలయపర్వతము (ఇట్లు గందపుమల మొ.) చూ, పర్వతము

గందపుఁగొండతెంకి. ద్వ. వి. గాలి. అం, పదా. కుర. 35 చూ, వాయువు.

గందపుఁబొడి. ద్వ వి (గందము + పొడి) కొన్ని గంధద్రవ్యములుఁజేర్చి చేసినపొడి చూ, బుక్కా (చూ, కురుము)

గందపుకుడక. ద్వ వి. చందనముంచుకొను పాత్రి చూ, కుడక. (చూ, పాత్రము 6)

గందపుమ్రాను. ద్వ వి. (గందము + మ్రాను) చూ, చందనము *.

గందపొడి. ద్వ వి. (గందము + పొడి) చూ, రూ-గందపుఁబొడి-గందవొడి

గందమమ్మునది అం కామశాస్త్రములోని దూతీచతుష్టయమునందలి మూఁడవదానిలోని పదునార్గురిలో నొకతె చూ,దూతీచతుష్టయము.

గందమాదనము. సం వి. అ. పుం చూ, రూ- గంధమాదనము.

గందము. వై వి.—గంధః చూ, వాసన

గందరగోళము వా. వి కంధరాగోళము. రూ- గంద్రిగోళము. 1. అల్లరి చూ, రద్దు 2, 2. చెప్పుడు: చూ, స్వరము. 2, 3. కలకలధ్వని. చూ, స్వరము. 2.

గందవొడి ద్వ. వి· చూ, రూ-గందపుఁబొడి

గందసరులు. ద్వ. వి. బ ఒకరకముపడ్లు చూ, ధాన్యము.

గందెపట్టియ. వై వి.—గంధపట్టికా· చూ,రూ-గందపట్టియ. 2.

గందెపట్టె వై. వి = —వై.—

గంద్రిగోళము వా. వి చూ, రూ-గందరగోళము.

గంధ. సం వి ఆ. స్త్రీ. 1. సంపెంగమొగ్గ చూ, సంపెఁగ, 2. కటి* చూ, విష, 3. పరిమళము చూ, వాసన

గంధకతృణము సం.వి అ. న కామంచిగడ్డి* చూ, తృణము. 1.

గంధకభస్మము. అం.ఒకరకము ఔషధభస్మము. చూ, భస్మములు

గంధకము. సం వి. అ పుం. 1.—గందకము చూ, సౌగంధికము 4 (రూ-గంధికము); 2.—గందకము. అగరుమ్రాను *. చూ, చందనము, 3. మునగ * చూ, శిగ్రువు. 1, 4 నారింజ * చూ, శర్కరాంకము 5.గంధపాషాణము చూ, సౌవీరము 2. (అమరశిలాగంధకము, కడ్డీగంధకము మొ.), పా. 6. ఇది ఘనపదార్థము గనులలో అసంయోగస్థితియందును సంయోగస్థితియందును గూడ దొరకును. ఉపధాతువులలో నొకటి (ఇందుకుసంబంధించిన శాస్త్రపరిభాషాపదములు - గంధకిదములు- గంధకితములు, గంధకాయితములు, గంధకామ్లము, గంధకికామ్లము, గంధకద్వ్యామ్లజనిదము, గంధకత్ర్యామ్లజనిదము, గంధకపుసేలలు మొ.) (శుద్ధి.—ఇనుపమూఁకుడులోనుంచి ఆముదముతోఁగాని మేకపంచితముతోఁగాని, ఆవుపాలతోఁగాని యుడికించిన గంధకము శుద్ధియగును. (విరేచనకారి, రక్తశుద్ధి)

గంధకారి. సం.వి ఈ. స్త్రీ. ముడుఁగుఁదామర*: చూ, పద్మము. 1.

గంధకారిక సం. వి ఆ స్త్రీ. సైరంధ్రి. చూ, స్త్రీ.

గంధకాష్ఠము సం వి అ. న శంబరచందనము చూ, వాసన (అగరుకడ్డి.)

గంధకుటి. సం వి. ఈ. స్త్రీ. గంధమునకు ఉనికిపట్టు, మురయనెడు గంధద్రవ్యము * చూ, రాజార్హము.

గంధకుసుమ సం వి. ఆ స్త్రీ కూరసెల్లి * చూ, శ్రీపర్ణము. 1.

గంధకేలిక. సం. వి ఆ స్త్రీ. కస్తూరి చూ, మృగమదము.

గంధకోకిల సం వి ఆ. స్త్రీ గంధద్రవ్యవిశేషము చూ, రాజార్హము

గంధగజము. సం వి అ. పుం. మదపుటేనుఁగు. చూ, హస్తి.

గంధగర్భము సం. వి. అ పుం కొండమారేడు*: చూ, మారేడు.

గంధచేలిక. సం వి. ఆ. స్త్రీ చూ, గంధకేలిక.

గంధతులసి. సం వి ఈ స్త్రీ కృష్ణతులసి* చూ, తులసి

గంధతూర్యము. సం. వి. అ. న వాద్యవిశేషము చూ, వీణె

గంధతృణము. సం వి అ. న వాసనగడ్డి* చూ, తృణము 1

గంధత్వక్కు. సం వి. చ్. న. ఏలవాలుకము* చూ, దోస.

గంధదళ. సం వి. ఆ స్త్రీ. ఒకరకము ఓమము, అజమోద*. చూ, యవాని.

గంధధూమజము. సం వి అ పుం. స్వాదువను గంధద్రవ్యము*. చూ, రాజార్హము

గంధనము సం. వి. అ. న. 1 ఎతిఁగించుట, 2. నలుగిడుట, 3. నొప్పించుట. (పరునిహింసించుటకై కొండెములు చెప్పుట); 4. వెలిఁగించుట, 5 సూచించుట, పుం. 6. వ్రీహిధాన్యము: చూ, ధాన్యము

గంధనాకులి. సం వి ఈ. స్త్రీ. 1. గంథాలి (గంధముచేత ముంగిసలకు సంతోషము నిచ్చునది) * చూ, సర్పాక్షి; 2. చవ్యమను గ్రంధ్యము* చూ, రాజార్హము; 3. అందుగు*; చూ, సల్లకి, 4 రాస్న. చూ, సన్నరాష్ట్రము; 5. ఒకరకము కంద* చూ, సూరణము

గంధనామము సం వి. న్ పుం. ఎఱ్ఱతులసి*: చూ, తులసి.

గంధనాలి. సం. వి. ఈ. స్త్రీ నాసిక: చూ, ముక్కు. 1.

గంధనిలయ సం. వి ఆ. స్త్రీ నవమాలిక*: చూ, విరజాజి.

గంధపత్త్రి సం వి. ఆ. స్త్రీ. 1 కూరసెల్లి*: చూ, శ్రీపర్ణము. 1, 2. నల్లయతివస* చూ, వస, 3. అందుగు* చూ, సల్లకి.

గంధపత్త్రము సం వి. అ. పుం 1. కూరసెల్లి* చూ, శ్రీపర్ణము 1, 2 చూ, హారితాళ్కేయము*, 3. తెల్లతొళసి*: చూ, తులసి. 4: చూ, మరువము*, 5 చూ, నారంగి*; 6 నారింజ* చూ, శర్కారాంకము, 7 చూ, మారేడు*.

గంధపత్త్రి సం వి ఈ. స్త్రీ. 1. అంబష్ఠ*. చూ, యూథిక. 1, 2 చూ, పెన్నేరు*, 3. చూ, యవాని

గంధపత్త్రిక సం. వి. ఆ. స్త్రీ. 1 కూరసెల్లి*. చూ, శ్రీపర్ణము 1, 2 చూ, యవాని

గంధపర్ణకము సం. వి. అ. న చూ, మాచిపత్త్రి.

గంధపలాశి. సం. వి. ఈ. స్త్రీ. శటి* చూ, వస.

గంధపాషాణము సం. వి. అ. పుం. గంధకము. చూ, సౌవీరము 2.

గంధపిండీతకము. సం. వి. అ. పుం. వెలిచే*: చూ, పిండీతకము

గంధపిప్పలకము. సం. వి. అ. పుం. కలజువ్వి*: చూ, ప్లక్షము.

గంధపిశాచిక. సం వి. ఆ. స్త్రీ చూ, పొగ.

గంధపీత. సం. వి. ఆ. స్త్రీ. కూరసెల్లి*. చూ, శిగ్రుపర్ణము 1.

గంధపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. 1. —పై.—, 2 చూ, మొగలి*, 3 నీలి*: చూ, రంజని, 4 చూ, పర్ణాసము.*.

గంధపుష్పము. సం వి అ పుం 1 ఊడుగు* చూ, మహాయమళపత్రిక, 2 చూ, ప్రబ్బలి*, 3 చూ, శ్లేష్మాతకము.

గంధపుష్పాద్యాభరణసమయము పా గ్రహసమయములు ఇరువదియేడింటిలో నొకటి చూ, గ్రహసమయములు (రాజ్యము గలుగును)

గంధప్రియ. సం. వి ఆ. స్త్రీ. అందుగు* చూ, సల్లకి.

గంధఫణిజ్జకము. సం. వి. అ. పుం. రక్తతులసి* చూ, తులసి.

గంధఫల సం వి. ఆ. స్త్రీ. 1. మెంతి* చూ, మేంథి, 2 చూ, ప్రేంకణము*, 3 విదారి* చూ, భూమికర్కారువు, 4. అంసుగు* చూ, సల్లకి

గంధఫలము సం వి. అ. పుం. 1 చూ, వెలగ, 2 చూ, మారేడు*, 3 చూ, తేజఃఫలము*.

గంధఫలి సం వి. ఈ. స్త్రీ = రూ-గండఫలి 1: చూ, ప్రేంకణము*, 2 సంపెంగ మొగ్గ (గంధమే ఫలముగాఁగలది): చూ, సంపెఁగ

గంధబంధువు సం. వి ఉ. పుం చూ, మామిడి.*.

గంధబహుల. సం. వి ఆ. స్త్రీ చూ, సర్వ జుంటి*.

గంధబిడాలిక. సం వి. ఆ. స్త్రీ: చూ, పునుఁగు*.

గంధబిల్వ. సం. వి. ఆ. స్త్రీ చూ, పర్ణాసము*.

గంధభాండము సం. వి అ. పుం. కలజువ్వి*: చూ, ప్లక్షము

గంధమాంసి. సం వి ఈ. స్త్రీ. జటామాంసి* చూ, మాంసి.

గంధమాత సం వి ఋ. స్త్రీ. పుడమి చూ, భూమి 1 (ఆకారాంతమని కొందఱు)

గంధమాదనము. సం వి. అ. పుం రూ-గంధమాదనము.(పుం, స్త్రీ లింగమనికొందఱు)1.గంధమాదనమనుకొండ (ఇది మేరుపర్వతమునకుఁ దూర్పుననుండునది) చూ, పర్వతము, 2. కులపర్వతము లేడింటిలో నిది యైదవది చూ,కులపర్వతములు, 3 వర్షపర్వతము లెనిమిదింటిలో నొకటి చూ, వర్షపర్వతములు, 4 గంధమాదనుఁడను కోఁతి చూ, వానరము, 5. మగతుమ్మెద చూ, భ్రమరము. 1, 6 మదపు టేనుఁగు చూ, హస్తి, 7. గంధకము చూ, సౌవీరము.2, 8. కొమ్ము చూ, శృంగము 1.

గంధమాదని. సం. వి ఈ స్త్రీ 1 కల్లు చూ, సుర.1, 2 చూ, వదనిక*, 3. చీడయను గంధద్రవ్యము* చూ, రాజార్హము.

గంధమాదిని. సం వి. ఈ. స్త్రీ 1 చూ,లక్క, 2 పురమను గంధద్రవ్యము* చూ, రాజార్హము

గంధమాలతి సం వి ఈ స్త్రీ. ఒకానొక గంధద్రవ్యము* చూ, రాజార్హము

గంధమాలిని సం. వి ఈ. స్త్రీ మురయను గంధద్రవ్యము*. చూ, రాజార్హము

గంధము సం వి. అ. పుం. 1.=గంధము. రూ-గంధసము చూ, వాసన; 2. గంధకము * చూ, సౌగంధికము. 4, 3. గర్వము చూ, హంకారము, 4 లేశము చూ, స్వల్పము, 5. తోడుసు చూ, సంబంధము, 6 ఇంద్రియ

విషయము లయిదింటిలో నొకటి· చూ, ఇం ద్రియవిషయములు, 7. షోడశోపచారము లలో నొకటి చూ, షోడశోపచారములు-ఉప చారములు. 1, 8 భోగము లెనిమిదింటిలో నొకటి చూ, అష్టభోగములు-భోగములు, 9. ప్రకృతు లెనిమిదింటిలో నొకటి. చూ, ప్రకృతులు.

గంధములు. అం. కర్పూరము, కస్తూరి, పునుగు, జవ్వాజి, అగరు, పన్నీరు, అత్తరు శ్రీగంధము. (8)

గంధమూల, సం. వి. ఆ స్త్రీ. 1 తెల్లసుగంధి పాల*: చూ, శారిబ, 2 ముణుఁగుఁదామర* చూ, పద్మము 1, 3. కర్పూరపుబెండ * చూ, షడ్గ్రంధ, 4. అందుగు* చూ, సల్లకి, 5. అతివస * చూ, విష.

గంధమూలకము సం వి. అ. పుం అతివస * చూ, విష.

గంధమూలఘ్నము. సం. వి అ. పుం 1 పెద్ద ఏఁకు *· చూ, శాఖోటము.

గంధమూలము. సం వి. అ. పుం. 1, అడవి కచోరము *: చూ, షడ్గ్రంధ, 2 కొండ బెండ * చూ, షడ్గ్రంధ

గంధమూలి సం వి. ఈ. స్త్రీ. 1. గంట్లకచోరము * చూ, షడ్గ్రంధ, 2. నల్లఅతివస * చూ, విష.

గంధమూలిక సం వి ఆ స్త్రీ. 1 ఉసిరిక కాయ చూ, శ్రీఫలి 1; 2. శటి *: చూ, విష, 3 కచోరము * చూ, షడ్గ్రంధ.

గంధమూషి సం వి ఈ. స్త్రీ చుంచు (వాసన గల యెలుక) చూ, మూషికము

గంధమూషికము సం వి అ పుం. —పై—

గంధమృగము సం వి. అ పుం. పునుఁగుపిల్లి చూ, మార్జాలము.

గంధమోదనము సం. వి. అ పుం. గంధనము చూ, సౌవీరము 2.

గంధమోహిని. సం వి. ఈ. స్త్రీ. సంపెంగ మొగ్గ చూ, సంపెఁగ

గంధరసము. సం. వి. అ. పుం. బాలెంతకిచ్చెడు మందు చూ, బోళము

గంధరసాంగకము. సం. వి అ పుం శ్రీవేష్ట మను గంధద్రవ్యము: చూ, రాజార్హము.

గంధరాజము. సం. వి. అ పుం. 1 జవాదియను గంధద్రవ్యము చూ, రాజార్హము, 2 చంద నము: చూ, వాసన, 3 ముద్దము *: చూ, పెసర; 4 చూ, గుగ్గులువు *

గంధరాజీ. సం. వి ఈ. స్త్రీ. నఖియను గంధ ద్రవ్యము * చూ, రాజార్హము.

గంధర్వము. సం. వి. అ పుం. 1 =కటుకరము· (పెద్ద కడుపును, వట్రువతోఁకయును గల మృగము)· చూ, శరభము. 1. (ఒంటెపిల్ల అనియు), 2.=కత్తళుఁడు గుఱ్ఱము చూ, హయము, 3. అంతరపిశాచము· చూ, భూతము, 4. మగకోయిల చూ, పికము, 5 పశువు చూ, మృగము 1, అం 6 ఖండ ములు తొమ్మిదింటిలో నొకటి. చూ, ఖండ ములు

గంధర్వవేదము అం చూ, రూ-గాంధర్వ వేదము.

గంధర్వసత్వ. అం కామశాస్త్రములోని ద్వాదశ సత్వలలో నొకటి చూ, ద్వాదశసత్వలు.

గంధర్వహస్తకము. సం వి. అ పుం. ఆముదము *· చూ, వ్యడంబకము

గంధర్వహస్తము. సం. వి అ. పుం —పై—

గంధర్వులు సం వి అ. పుం. బ. రూ-గాంధ ర్వులు 1. దేవలోకమునందుఁబాడెడు విశ్వా వసుఁడు మొదలగువారు (గానముచేయు నపుడు హా యను శబ్దమును పలికెడువాఁడును-

హాహా యని పాడెడువాఁడును వీరు దేవగంధర్వులు.) చూ, దేవతాభేదము, 2. పాటపాడువాఁడు చూ, సీకారి, అం. 3. దేవతలయిదుగురిలో నొకరు చూ, దేవతలు.

గంధలక్ష్మీప్రయోగము. అం. తంత్రములు అఱువదినాలుగింటిలో నొకటి చూ, తంత్రములు.

గంధలేశిక. సం. వి. ఆ. స్త్రీ. జవ్వాదిపిల్లి: చూ, మార్జాలము.

గంధలోలుప సం. వి ఆ. స్త్రీ ఈఁగ చూ, మక్షిక.

గంధవంతము. సం వి త్ పుం కస్తూరి చూ, మృగమదము.

గంధవతి. సం వి ఈ. స్త్రీ. 1. కల్లు చూ, సుర 2, 2. వ్యాసునితల్లి, 3 నేల చూ, భూమి 1, 4 చూ, వనమల్లి*, 5 మురయను గంధద్రవ్యము * చూ, రాజార్హము, 6 గంధవతీ పట్టణము (వాయులోకమునఁ బ్రసిద్ధము). చూ, దేశము, అం. 7. దిక్పాలపట్టణము లెనిమిదింటిలో నొకటి చూ, దిక్పాలపట్టణములు (చూ, దేశము)

గంధవధువు సం. వి. ఊ స్త్రీ. 1. శటి* చూ, విష, 2 చీడ యను గంధద్రవ్యము * చూ, రాజార్హము

గంధవల్కలము. సం వి అ న లవంగపుచెక్క. చూ, వరాంగకము

గంధవహ సం వి. ఆ స్త్రీ: చూ, ముక్కు (రూ-గంధవాహ.)

గంధవహాలము సం వి అ పుం చూ, తులసి*.

గంధవహము సం వి అ. పుం 1 చూ, మయూరకము, 2 చూ, భ్రమరము, 3 చూ, మూకరము, 4 కల్లుకుండ చూ, భాండము 3.

గంధవహుఁడు సం. వి అ. పుం. రూ-గంధవాహుఁడు 1. గాలి చూ, వాయువు, 2. దూవకుఁడు. చూ, వ్యాధుఁడు. 2.

గంధవాహ. సం. వి. ఆ స్త్రీ: చూ, రూ-గంధవహ.

గంధవాహుఁడు. సం వి అ. పుం: చూ, రూ-గంధవహుఁడు

గంధవిహ్వలము. సం. వి. అ పుం. యవలను గోధుమలు చూ, ధాన్యము.

గంధవృక్షకము. సం. వి. అ. పుం: చూ, మద్ది*.

గంధవేశిక. సం. వి అ స్త్రీ. చూ, రూ-గంధలేశిక.

గంధవ్యాకులము. సం. వి అ. న చూ, వైజయంతి.

గంధశటి. సం. వి. ఈ స్త్రీ. శటి * చూ, విష.

గంధశాకము సం వి అ న. 1. నెల్లికూర * చూ, శీర్షపర్ణము 1 (సువర్ణశాకము), 2 బగారు చూ, లోహము. 1.

గంధశాలి సం వి ఇ పుం శాలిధాన్యము: చూ, ధాన్యము

గంధశుండిని సం. వి. ఇ. పుం చుంచు చూ, మూషికము.

గంధసారము సం వి అ పుం 1 పచ్చగందము చూ, వాసన, 2. చూ, పెసర *.

గంధసోమము సం వి.అ న తెల్లఁగలువ*. చూ, పద్మము. 1

గంధాంకూరి. సం వి న్. పుం చూ, మరువము *

గంధాఖువు సం వి ఉ. పుం. చుంచు చూ, మూషికము

గంధాఢ్య సం. వి ఆ స్త్రీ. 1 మురయను నోషధి* చూ, రాజార్హము; 2 నెల్లి*: చూ, శ్రీపర్ణము 1, 3 తరుణి చూ, స్త్రీ, 4 గోడసాల * చూ, దేవగంధ.

గంధాఢ్యము. సం. వి. అ. న 1 జవాది యను గంధద్రవ్యము * చూ, రాజార్హము;

2. చందనము. చూ, వాసన, పుం.
3. నారింజే *· చూ, శర్కరాంకము

గంధారి సం. వి. ఆ స్త్రీ. 1 గంజాయి * చూ, త్రిశూలిని, 2. పిన్నరేగడిదూలగొండి* చూ, స్వల్పదురాలభ.

గంధాలువు సం వి ఉ స్త్రీ. రూ-గంధాళువు అశ్మజాత *. చూ, పుత్రిధాత్రి)

గంధాశ్మము. సం వి. న్ పుం. గంధకము, సౌవీరము (అని కొందఱు) చూ, సౌగంధికము. 4, (చూ, సౌవీరము 2)

గంధాహ్వము సం వి అ. పుం ఆలుగడ్డ కచోరము * చూ, షడ్గ్రంథ

గంధాళి సం వి. ఈ స్త్రీ కచోరము * చూ, షడ్గ్రంథ.

గంధిక. సం వి ఆ. స్త్రీ. చూ, గంధాశ్మము

గంధికము. సం. వి అ పుం చూ, రూ-గంధకము. 1

గంధిని సం వి ఈ స్త్రీ· చూ, గంధకుటి *.

గంధిపర్ణము సం. వి అ పుం; చూ, పొన్న*.

గంధిలము సం వి అ. పుం 1. వఱడు చూ, సృగాలము, విణ. 2 వాసనగలది చూ, వాసన.

గంధోత్కటి. సం. వి. అ స్త్రీ దమనకము*, చూ, శరము.

గంధోత్తమ. సం వి.అ. స్త్రీ. కల్లు· చూ, సుర.2

గంధోత్పలాహ్వయ. సం వి అ స్త్రీ చూ, సహదేవి. *.

గంధోలి: చూ, రూ-గండోలి,

గంప దే. వి. కండోలము చూ, సజ్జ 1

గంపచిక్కులు. బా. గుంటచిక్కులు, ఆలవికాని బాధలు,

గంపపులుఁగు. దే. వి రూ-కంపపులుఁగు చూ, బెళగువ్వ.

గంబుర. వై వి.= కర్పూరము చూ, సిరము. (రూ-గంబురము- గంబురా- గంబూర-గంబూరము-గంబూరు.)

గఁబురము వై వి.= —వై.—

గంబురా. వై. వి = —వై —

గంబూర. వై వి = —వై.—(సా. 2,ఆ. 54)

గంబూరము. వై. వి = —వై.— (వసు 6, ఆ 84.)

గంబూరరాజనాలు. దే వి. బ. ఒకరకమువడ్లు చూ, ధాన్యము

గంబూరు. వై వి.= చూ, గంబుర

గంభారి సం వి ఈ.స్త్రీ. కంభారి, గుమ్ముడు, పెద్దగుమ్ముడు (అని కొందఱు) *. చూ, మహాఫలము

గంభారిక. సం వి. ఆ. స్త్రీ —వై —

గంభి. సం వి ఈ. స్త్రీ చూ, నిమ్మ*.

గంభీరనాభి సం వి. ఈ. స్త్రీ. స్త్రీపూజ్యలక్షణము చూ, లక్షణము. 1.

గంభీరము. సం. వి అ పుం 1 చూ, నిమ్మ*, 2. పంకజము చూ, పద్మము 1, 3 అగరు మ్రాను* చూ, చందనము, 4 బుజ్జంత్రము: చూ, వేదము, 5 గంభీరధ్వని· చూ,స్వరము. 2 (విణ అనికొందఱు), 6 రూ-గభీరము. బాడవ చూ, భూమి. 1, విణ 7. రూ-గభీరము. లోఁతుగలది చూ, లోఁతు 2.

గంభీరవేది సం. వి న్. పుం. తోలుతోఁగు నట్లును నెత్తురు కాఱునట్లును కండ యూడునట్లును బరిగోలలతోడను అంకుశములతోడను పొడిచి యెంతబాధపెట్టినను ఒడ లెఱుఁగకుండునట్టి మదపుటేనుఁగు చూ, హస్తి. (చూ, గజశాస్త్రము)

గంభీరిమ సం. వి. న్ పుం గంభీరభావము· రూ-గభీరిమ

గగనకుసుమన్యాయము పా ఏమియులేదనురీతి,

గగనకుసుమము. జా. ఏమియులేనిది చూ, నభః కుసుమము.

గగనధ్వజము. సం. వి. అ. పుం. మబ్బు. చూ, మేఘము. 1.

గగనధ్వజుఁడు. సం. వి. అ. పుం. చూ, సూర్యుఁడు.

గగనము. సం. వి. అ. న. 1. ఆకాశము చూ, విన్ను, 2. నడక చూ, వర్తనము 1, అం. 3 చక్రములు తొమ్మిదింటిలో నొకటి చూ, చక్రములు, వై విణ. (1) = ఘన-గహన. దుర్లభము వసు. 3, ఆ 99 చూ, వెక్కసము. 3

గగనాధ్వగుఁడు. సం. వి. అ. పుం. చూ, గగనధ్వజుఁడు

గగనేచరము సం. వి. అ. పుం. 1. (సూర్యాది) గ్రహము చూ, రాహువు 2, 2 (అశ్విన్యాది) రిక్క చూ, నక్షత్రము

గగనోత్సుకుఁడు సం. వి. అ. పుం. అంగారకుఁడు. చూ, రాహువు 2.

గగనోల్ముకుఁడు సం. వి. అ. పుం.—పై—

గగుఱు దే. వి. పులకాంకురము. చూ, రోమాంచము (రూ-గగుఱుపాటు- గగుర్పాటు- గగుఱుపు- గగుర్పు- గగ్గుఱు- గఱు- గఱుదాల్పు- గఱుపాఱు)

గగుఱుపాటు. ద్వ. వి. —పై.—

గగుఱుపు. దే. వి —పై—

గగుఱుపొడుచు దే. అ. క్రి. రోమాంచితమగు చూ, పులకరించు.

గగుఱుపొడుపు దే. వి. చూ, రూ-గగుఱు

గగుర్పాటు. ద్వ. వి —పై.— (వేంకటేశాంధ్రము. 44)

గగుర్పు. దే. వి. —పై.—

గగుర్పొడుపు. దే. వి. —పై.—

గగ్గ. వై. వి.=గద్గద. బొంగుగొంతు, సంతోషాదులచేతఁ గలిగెడు గొంతడుపు. ఆం. భా. ప్ర. శ 122 చూ, స్వరము. 2

గగ్గుఱు. దే. వి. చూ, రూ-గగుఱు

గగ్గులకాఁడు. దే. వి. ధాన్యమురాల్చిన కంకుల సమూహము చూ, వెన్ను.

గగ్గులు. దే. వి. బ. గింజలురాల్చిన కంకులు. చూ, వెన్ను.

గగ్గెర. దే. వి. చూ, పర్ణాసము.* (తెల్లగగ్గెర, నల్లగగ్గెర అని ద్వివిధము.)

గగ్గోలు. దే. వి. 1. చూ, వెఱపు; 2. కలఁత. చూ, సంతాపము, వా 3. గందరగోళము "వానిగగ్గోలు హెచ్చుగా నున్నది": చూ, రద్దు 2.

గగ్గోలుపడు. ద్వ. అ. క్రి. (గగ్గోలు + పడు) కలఁతపడు చూ, సంక్షోభించు

గచ్చ దే. వి. రూ-గచ్చె-గ్రచ్చ* చూ, సోమరాజి. (గచ్చపప్పు నేతిలో వేయించిన శుద్ధి సర్పశూలలు, ఋతుశూలలు, జ్వరము పోఁగొట్టును.)

గచ్చకాయలాట దే. వి. చూ, బాలక్రీడ.

గచ్చపొద కదలించినట్లు లో. ఉదా.- "కుచ్చితురాలైన యచ్చపలలోచనం జూచి పౌరులందఱు గచ్చుకొని గచ్చపొదఁ గదలించిన కైవడి విచ్చలవిడి నోరికివచ్చినట్లు వెచ్చానకిచ్చువారును." సారంగధరచరిత్రము

గచ్చు దే. వి. 1. కాంతి. చూ, వెలుతురు, 2 లేపనము. చూ, పూఁత. 3, 3 గారపూఁత చూ, పూఁత 3, వై విణ. 4 వర్ణలోపముగాని, పదలోపముగాని కలిగినది (మాట) రూ-గ్రచ్చు. ఆం. భా. ప్ర. వాగ్వ 118 చూ, శబ్దము. 2

గచ్చుకొను దే. స. క్రి. వాయురోగము మొదలగువాని చేత బిగిసికొను: చూ, పట్టుకొను.

గచ్చులాఁడి దే వి. (గచ్చులు + ఆఁడి) బయటికి యోగ్యురాలివలె నటించునట్టి ఆఁడుది చూ, స్త్రీ.

గచ్చువిచ్చగు దే అ క్రి (గచ్చువిచ్చు + అగు) (కార్య) వైకల్యమగు (ఆంధ్రనామశేషము) చూ, వైకల్యమగు

గచ్చువిచ్చు దే వి. 1. అయిమూయు చూ, వైకల్యము, 2 తాఱుమాఱు చూ, వ్యత్యయము

గజకంద సం వి అ. పుం చూ, ముల్లంగి*

గజకణ సం వి ఆ స్త్రీ. గజపిప్పలి* చూ, పిప్పలి. 1

గజకర్ణ అం. కళలు అఱువదినాలుగింటిలో నొకటి చూ, కళలు

గజకర్ణము సం వి. అ పుం 1. ఏనుఁగు చెవి వంటి యొకరకము విసనకఱ్ఱ చూ, సురటి, 2 చూ, బలురక్కసి*, అం 3 ఇంద్రజాలవిశేషము చూ, ఐంద్రజాలికము, అవాంతరములు, ఉపవిద్యలు

గజకూర్మాశి సం వి న్ పుం గరుడుఁడు చూ, హరివాహనుఁడు

గజక్రీడ. సం వి ఆ స్త్రీ. ఏనుఁగు ఆట చూ, హస్తి

గజక్రీడితము అం కరణములు నూటయెనిమిదింటిలో నొకటి చూ, కరణములు

గజచిర్భిట సం వి ఆ. స్త్రీ చూ, శ్రీపర్ణి*

గజచిర్భట సం వి ఆ స్త్రీ చూ, పెద్ద పాఁపర*

గజచిర్భిటు. సం వి ఆ. స్త్రీ—పై —

గజచోదని. సం వి ఈ స్త్రీ. చేఁతిబీఱ* చూ, బీఱ. 2

గజచ్ఛోటీయము. అం. తానములు మూఁడు అందు సర్వతానములు ఇరువదియెనిమిది అందు రి-ధ. హీనతానములు ఏడు. వానిలో గజచ్ఛోటీయమొకటి చూ, రి-ధ. హీనతానములు (చూ, సర్వతానములు): చూ, ఉపవిద్యలు.

గజచ్ఛాయ. సం. వి ఆ స్త్రీ. 1. కొండ: చూ, పర్వతము, 2 ఒకానొక పుణ్యకాలము

గజచ్ఛాయము సం. వి. అ పుం దున్నపోతు చూ, మహిషము.

గజజాతులు అం భద్రము, మందము, మృగము, (3) చూ, హస్తి (చూ, గజము_గజశాస్త్రము).

గజఝంప అం జన్యతాళములలో నొకటి చూ, జన్యతాళములు: (చూ, తాళము. 2)

గజఢక్క. సం. వి. ఆ స్త్రీ. ఏనుఁగుపైనుండు నగారా, మదామాత్న్ము చూ, వీణె.

గజత సం వి ఆ స్త్రీ ఏనుఁగుల గుంపు చూ, హస్తి

గజతుండము అం. భావాధ్యాయపరిమేయము నందలి అసంయుతహస్తములు నలుబదియైదింటిలో నొకటి చూ, అసంయుతహస్తములు.

గజదండ అం. మల్లశాస్త్రమునందలి దండలు పండ్రెండింటిలో నొకటి చూ, దండలు.

గజదంతఫలము సం. వి అ పుం చూ, దోస*.

గజదంతము సం వి అ పుం. 1. అభినయహస్తవిశేషము చూ, వ్యంజకము 1, 2. ఏనుఁగుపల్లు చూ, పల్లు 1. (చూ, నాగదంతము); అం 3 భావాధ్యాయ పరిమేయమునందలి సంయుతహస్తములు ముప్పదిరెండింటిలో నొకటి చూ, సంయుతహస్తములు, 4 నృత్తహస్తములు ఇరువదితొమ్మిదింటిలో నొకటి. చూ, నృత్తహస్తములు.

గజదానము. సం. వి అ న. ఏనుఁగుమదము చూ, మదము 1.

గజనిమీలనము. సం వి. అ. న. కపటము చూ, వ్యాజము 1.

గజనిమీలిక. సం. వి. ఆ. స్త్రీ. ముందు ఒప్పుకొని వెనుకలేదని వాదించుట. చూ, విసంవాదము.

గజపర్ధనన్యాయము. పా గజశర్ద (గజశ్రిద్ధు అని వాడుక)

గజపాదపము. సం వి. అ పుం. పాదిరి* చూ, స్థాలి.

గజపిప్పలి. సం. వి ఈ. స్త్రీ. ఏనుఁగుపిప్పలి* చూ, పిప్పలి 1 (వాతమును శ్లేష్మమును అగ్నిమాంద్యమును పోఁగొట్టును)

గజపిప్పల్లి శుద్ధి. పా. గజపిప్పల్లి కలిలోఁగాని మేఁక మూత్రములోఁగాని యొకజాము భావన చేసిన శుద్ధి.

గజపుటము. సం. వి అ. పుం ఔషధము వండుటకేర్పఱచిన గజములోఁతుగల గొయ్యి చూ, రంధ్రము. 1.

గజప్రియము. సం వి అ. పుం. చామలు చూ, ధాన్యము

గజబంధని. సం. వి. ఈ స్త్రీ ఏనుఁగును కట్టెడి చోటు. చూ, స్థానము. 1

గజభక్షకము. సం వి. అ. పుం చూ, రావి *.

గజభక్ష్య సం వి. ఆ. స్త్రీ. అందుగు* చూ, సల్లకి (గజభక్ష అని కొందఱు)

గజమదములు. అం. దానము, సీధువు, సాగరము, శీకరము, శిక్యము, మదము, ఘర్మము, మేఘము (8) (తదితరములకు చూ, హస్తి)

గజమాచలము. సం వి. అ. పుం, స్త్రీ చూ, సింహము.

గజము. సం. వి. అ. పుం 1 ఏనుఁగు చూ, హస్తి, (ఇందుల వివరము లన్నియు 'హస్తి' అను పదముకడఁ జూచుకొనవలెను.) 2. మూఁడడుగుల కొలఁది, 36 అంగుళములకొలఁది; 3. వాస్తుస్థానవిశేషము; 4. సేనాంగములు నాలుగింటిలో నొకటి (చతురంగబలము) చూ, సేనాంగములు. (చూ, అంగము. 9), 5 దండలు పం(డ్రెండిం)టిలో నొకటి చూ, దండలు, 6 గతులు పండ్రెండింటిలో నొకటి చూ, గతులు, 7 (గోభూతిలాది) మహాదానములు పదునాఱింటిలో నొకటి చూ, మహాదానములు. 1, 8 (తులాపురుషహిరణ్యగర్భాది) మహాదానములు పదునాఱింటిలో నొకటి. చూ, మహాదానములు. 2, 9 (గోవు, గజము మొదలగునవి) దానములు పదునాఱింటిలో నొకటి చూ, దానములు

గజమోటనము. సం. వి. అ. పుం, న చూ, సింహము.

గజయాన సం వి. ఆ. స్త్రీ. 1 ఏనుఁగునడవంటి నడగల ఆఁడుది చూ, స్త్రీ, 2 ఆఁడుది, చూ, స్త్రీ, (ఇట్లు ఇభయాన మొ)

గజరక్షు అం. తంత్రములు అఱువదినాలుగింటిలో నొకటి చూ, తంత్రములు

గజరిపువు సం. వి ఉ. పుం ఏనుఁగుగొంగ చూ, సింహము

గజలక్షణము అం కళలు అఱువదినాలుగింటిలో నొకటి చూ, కళలు

గజలీలము అం జన్యతాళములలో నొకటి చూ, జన్యతాళములు (చూ, తాళము 2.)

గజవదనుఁడు సం వి అ. పుం చూ, వినాయకుఁడు 1

గజవల్లభ. సం. వి. ఆ. స్త్రీ. 1. గిరికదళి*: చూ, రంభ. 2, 2 అందుగు*. చూ, సల్లకి.

గజవిద్విషము. సం. వి అ పుం. చూ, పాఁపర*

గజవిలసితము. పా ఒకానొకవృత్తము. ఇది యొక్కొక్క పాదమునందు భ, ర, న, న, న, గురువులుండి ఎనిమిదింట యతిగల షోడశ

ఛందస్సునందుఁ బుట్టినవృత్తము ఉదా.-"బాల సరోజనాభ-వరదతను మిళితజం, బాల దిగంబరాస-మసృణకబళ కరలం, బాలకమంగళావ-హాగజవిలసితమున, న్గాలు భరేఫనాస-గము లిభవిరమమునై" చూ, వృత్తము 1

గజవైద్య అం కళలు అఱువదినాలుగింటిలో నొకటి చూ, కళలు

గజశ్రద్ధ వా. వి నిర్భాగ్యుఁడు. (గజశ్రద్ధ అనియు వాడుక)

గజశాస్త్రము. పా గజములనుగూర్చి మృగచర్మీయము, రాజపుత్రీయమను గ్రంథములయందు వివరింపఁబడియున్నది అట్టిగ్రంథంబులిప్పు డరుదుగా నుండుటవలన విస్తరించుట దుర్లభము "శ్లో త్వగ్భేదాచ్ఛోణిత స్రావాన్మాంసస్య చ్యవనాదపి । ఆత్మానం యోనజానాతి తస్య గంభీరవేదితా॥ చిరకాలేనయోవేత్తి శిక్షాం పరిచితామపి । గభీరవేది ర్విజ్ఞేయస్సగజోగజవేదిభిః॥" అని రాజపుత్రీయ, మృగచర్మీయములయందు "సీ. పొగడపూవంటి కంపుల మదాంబువులును మధువర్ణ దంతశంబములు మెఱయ, భీకరస్వరచారు బృంహితంబులు ఘనాంగారకగ్రహకాంతి కన్నులమర, నిలఁజొట్టు వడు తుండములమించు ఘూర్ణాంగ మెత్తగంబై పిఱుంద త్తమిల్లఁ, గటములుత్కటములై నిటలములొ ఒటువులై సిబ్బెంపు మొగములనుబ్బుమీఱ, స్వర్ణకక్ష్యాంకుశ ప్రాసశరధిశార్ఙ్గ ఖేటకుథఘంటి కావ్యలంకృతులు చెలువ, మెసఁగుగంభీరవేది భద్రేభశతము, నల్లువరునిచ్చె గంధర్వవల్లభుండు" స్వా 5, ఆ 98 చూ, గంభీరవేది (చూ, హస్తి.)

గజసాహ్వయము సం. వి అ.న. హస్తినాపురము, చూ, దేశము

గజహంసగతి. సం. వి. ఇ స్త్రీ. రాజపత్నిలక్షణము చూ, లక్షణము.1.

గజాఖ్యము. సం వి. అ. పుం చూ, జిల్లేడు*.

గజాగ్రణి. సం వి. ఈ స్త్రీ. ఐరావతమను యేనుఁగు చూ, హస్తి.

గజాజీవుఁడు. సం. వి అ. పుం చూ, హస్త్యారోహుఁడు.

గజాదిమదము. సం వి. అ. పుం. మత్తు: చూ, మదము. 1.

గజాననుఁడు. సం వి అ. పుం. ఏనుఁగు మోము సామి చూ, వినాయకుఁడు. 1.

గజారి. సం. వి ఇ పుం 1. ఏనుఁగుగొంగ: చూ, సింహము, 2 చూ, ఏనుఁగుల గొంగనూఁడు; 3 ఒకానొక చెట్టు చూ, వృక్షము

గజారోహణ. అం. కళలఱువదినాలుగింటిలో నొకటి చూ, కళలు.

గజారోహణశరప్రయోగవిభాగము అం. ధనుర్వేదమునందలి ప్రమేయములు నలుబదాఱింటిలో నొకటి చూ, ప్రమేయములు.

గజాశన సం, వి ఆ. స్త్రీ 1. అందుగు * చూ, సల్లకి, 2 పద్మమూలము. చూ, పద్మము. 1

గజాశనము. సం వి అ పుం చూ, రావి *.

గజాసురారి సం. వి. ఇ పుం చూ, శివుఁడు.

గజాస్యుఁడు సం వి అ పుం చూ, గజాననుఁడు

గజాహ్వ సం వి ఆ. స్త్రీ 1 ఏనుఁగుపిప్పలి*: చూ, పిప్పలి 1, 2. హస్తినాపురము. చూ, దేశము,

గజాహ్వము. సం. వి. అ. న. హస్తినాపురము చూ, దేశము.

గజాహ్వయము సం వి అ. న —పై—

గజిబిజి దే వి 1 సందడి చూ, స్వరము. 2, 2 కలఁత చూ, సంతాపము; 3. నలఁగుడు: చూ, పీడనము, విణ 4 కలఁగినది చూ, సకలము, 5 నలఁగినది చూ, పీడితము.

గజిబిజించు. దే అ. క్రి. కలఁగు చూ సంక్షోభించు

గజిముచ్చు. దే. వి. గరిడిముచ్చు: చూ, ముచ్చు (గజదొంగ-గడిదొంగ అని వాడుక)

గజ్జ వై. వి.= కచ్ఛూః-ఖర్జూ. తీఁటకుఱుపు: చూ, విదర్చిక (చూ, వ్రణము.)

గజ్జియ. దే. వి కింకిణి. రూ-గజ్జె: చూ, భూషణము. 2

గజ్జె దే. వి. ——పై.——

గజ్జెగొలుసు. ద్వ వి. పాఁజేబు చూ, భూషణము. 2.

గజ్జెలపట్టెడ. దే. వి. చూ, దవురుగళ్లి.

గజ్నియాలబ్రాహ్మణులు. పా. నేపాళదేశపు బ్రాహ్మణులు. వారి జాతులయొక్క నామములలో నొకతెగవారు చూ, బ్రాహ్మణులు.

గజే. వై. విణ. పెద్ద. "గజేనిమ్మ." చూ, విపులము.

గజేగజే దే. వి వడఁకుటయందగు ధ్వన్యనుకరణము పారిశ్చ 3, ఆ. 106 చూ, హూహూహూ.

గజేనిమ్మ. ద్వ. వి. డహువు చూ, లకుచము *.

గజేను దే వి. కపటము చూ, వ్యాజము. 1

గజేము. దే వి. తుపాకికి మందుగట్టించెడి యినుపసలాక. చూ, శలాక

గజోబు వా. వి. కొద్దిగా వానకురియుట

గజ్జే దే వి. తొడసందు చూ, వంక్షణము

గజ్జేలు అం కామశాస్త్రములోని నఖక్షత స్థానములలో నొకటి. చూ, నఖక్షతస్థానములు.

గజ్జా. వై వి. మత్తు. పాండు. 4, ఆ 37. చూ, మదము. 1.

గజ్జూరము వై. వి =ఖర్జూరము *: చూ, మధుఖర్జూరిక (రూ-కజూరము- కజ్జూరము-కజ్జూరము)

గటక దే. వి. పిండితోఁ జేసిన జావ: చూ, పాదము. (1)

గట్ట. వై వి =ఘట్టన. సిద్ధనోటికి వేసి గట్టించెడు బిరడ చూ, బిరడ

గట్టన. వై వి.=ఘట్టన గట్టించుట చూ, దిమ్మిస.

గట్టి. దే. విణ. 1 =కఠినము చూ, బెడిదము, 2. దృఢము చూ, స్థైర్యము 1, 3 ఉచ్చైర్నాదముకలది "వాఁడుగట్టిమాటాడెఁడు.", 4. ధీరము చూ, శౌర్యము 1

గట్టించు. వై స. క్రి గట్టనచేయు.

గట్టిసబోది. దే వి చూ, బాలక్రీడ.

గట్టిపడు. దే అ క్రి. చూ, గడితపడు

గట్టివ ద్వ విణ. (గట్టి + వా) 1 ధూర్తుఁడు. పా 1, ఆ. 127 చూ, వ్యాధుఁడు 2, 2. గట్టిగమాటలాడువాఁడు చూ, వక్త. 13 రూ-గట్టివా. గట్టిగ మాటలాడునది చూ, స్త్రీ, 4 ధూర్తురాలు. రూ-గట్టివా చూ, స్త్రీ.

గుడ్లగూబ దే వి —వై.— (రూ-గుబ గూబ- గుడ్లగూబ-గుడ్లగుబ్బలి.)

గుణ. సం వి ఆ స్త్రీ. దూర్వ*' చూ,తృణము.1

గుణకబిందువు. అం. రదక్షతములు పదింటిలో నొకటి చూ, రదక్షతములు

గుణకము సం వి. అ పుం పెంపుడులెక్క, పూరకాంకము

గుణకహారపథకము పా ఎక్కములు

గుణకారము. పా చూ, హెచ్చవేత

గుణకారుఁడు సం వి అ పుం. చూ, వృకోద రుఁడు

గుణకీర్తనము. అం సామపంచకములో నొకటి చూ, సామపంచకము

గుణజ్ఞుఁడు సం విణ చూ, సమర్థుఁడు.

గుణత్రయపురి అం. పురులెనిమిదింటిలో నొకటి' చూ, పురులు

గుణధర్మములు అం ధర్మము లయిదింటిలో నొకటి చూ, ధర్మములు.

గుణధ్వని సం వి. ఇ పుం ధనుష్టంకారము: చూ, స్వరము 2

గుణని. సం వి ఈ. స్త్రీ. చూ, శీలనము

గుణనిక సం వి. ఆ. స్త్రీ 1 నాట్యమునందుఁ బ్రయోగింపఁదగిన యర్థము, 2 విలువిద్య మొదలగువాని నేర్చుకొనుట, 3. లోళ్లభా

ష్యము, 4 రెట్టించిన వడ్డి, 5. మరలమరల యను నర్థము

గుణనీయము. సం వి. అ న చూ, స్వభావము.

గుణపడు మి అ క్రి. (గుణము + పడు) చేకూఱఁ బడు చూ, సరిపడు 2.

గుణప్రియ. సం వి ఆ స్త్రీ. అతివస* చూ, విష.

గుణభ్రంశము. సం విశే. గుణనాశనము చూ, పర్యంతిక

గుణము. సం వి అ పుం 1 రూ-గూణము = గొనయము అల్లెత్రాడు: చూ, మౌర్వి 1, 2 త్రాడు, దారము (అని కొందఱు) చూ, సూత్రము 1, 3 = గొనము మడుఁగు "ఇను మడుఁగు-మమ్మడుఁగు" మొ చూ, రెట్టి 2 4 ఇంద్రియము చూ, హృషీకము, 5 అప్రధానకార్యము చూ, అప్రధానము 6 = గొనుబు. అలవాటు చూ, స్వభావము, 7 గుణకారము చూ, హెచ్చవేత, 8. మూఁడనుసంజ్ఞ (తిగ) చూ, మూఁడు, 9 శుల్కము చూ, సుంకము. 1

గుణములను గొనియాడుట. అం. సామములయి దింటిలో నొకటి చూ, సామములు

గుణములు అం 1 కావ్యగుణములు.—మాధుర్యము, ఓజస్సు, ప్రసాదము, శ్లేష, సౌకుమార్యము, అర్థవ్యక్తి, సమత, ఔదార్యము, కాంతి, సమాధి, సంశబ్దత, ప్రేయస్సు, ఔర్జిత్యము, విస్తరము, సౌక్ష్మ్యము, గాంభీర్యము, సంక్షేపము భావితము, సమ్మితత్వము, ప్రౌఢి, రీతి, ఉక్తి, గతి (23) (చూ, ఉపవిద్యలు), పదియని శబ్దరత్నాకరము.-శ్లేషము, ప్రసాదము, మాధుర్యము, సౌకుమార్యము, సమత, అర్థదీపనము, ఔదార్యము, కాంతి, ఓజస్సు, సమాధి. (చూ, కమ్మన. 2. మాధుర్యము= కమ్మన.) (వీనిలోవచ్చు పద్యకవిత్వముల లక్షణములు వృత్తరత్నాకరాదిఛందో గ్రంథములయందు వివరింపఁబడియున్నవి రీతులు, వృత్తులు, గుణములు, పాకములు, శయ్య, అలంకారములు, రసములు, ధ్వనులు మొద లగునవి వామనసూత్రము, వాత్స్యాయన సూత్రము, కావ్యాదర్శము, కావ్యప్రకాశము, సాహిత్యకౌముది, సాహిత్యచంద్రోదయము, సాహిత్యరత్నాకరము, సాహిత్యమీమాంస, ప్రతాపరుద్రీయము, కువలయానందము మొద లగు గ్రంథములందు లక్ష్యలక్షణములతోఁ గూడ వివరింపఁబడియున్నవి: చూ, ఉపవిద్యలు, చూ, కావ్యస్వరూపము, 2 సత్త్వాది - సత్త్వము, రజము, తమము (వీనికి శక్తులనియు నామాంతరముగలదు ఈమూఁడుగుణములు సాధ్వసస్ఫురితము, సతతోద్ధితమను భేదముల నాలువిధములగును) చూ, త్రయము, 3 సంధ్యాది —ఇవియాఱు —సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైధము (భేదము), ఆశ్రయము, 4. శక్త్యాది.—ఇవి యాఱు.— శక్తి, జ్ఞానము, బలము, ఐశ్వర్యము, వీర్యము, తేజస్సు - మఱియొక విధము - ఐశ్వర్యము, వీర్యము, యశము, శ్రీ జ్ఞానము, వైరాగ్యము 5 శబ్దాది.—ఇవియైదు —శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము (ఇవి యైదును భూతగణములు), 6 త్యాగశౌర్యాది, 7. ఐశ్వర్యాది, 8 శుక్లాది, పా 9 ఏ, ఓ, అర్, అవ్, 10 పరీక్షు యందుత్తీర్ణుఁడైన వాని ఫలితము (మార్కులు.)

గుణరహితము అం ఆకాశము లయిదింటిలో నొకటి. చూ, ఆకాశములు.

గుణలయని సం వి ఈ. స్త్రీ. —వై.—

గుణలయనిక సం వి ఆ, స్త్రీ. గుడారము: చూ, సదనము. 1

గుణలయిని. సం వి ఈ. స్త్రీ —వై —

గుణవంతుఁడు. సం విశే. త్రి. చూ, సమర్థుఁడు

గుణవతి సం వి.ఈ స్త్రీ చూ, గుణలయనిక.

గుణవర్ణనము సం వి అ న చూ, స్తోత్రము

గుణవినుతి అం దశావస్థలలో నొకటి చూ, దశావస్థలు.

గుణవృక్షకము. సం. వి అ పుం ఓడకంబము చూ, స్తంభము. 1.

గుణసంధి. పా, అవర్ణమునకు ఇకు్కులు పరమైన పుడు గుణంబగు చూ, అపవాదము 9.

గుణసాగరుఁడు సం. వి అ. పుం. 1 చూ, బ్రహ్మ. 1, 2. బుద్ధవిశేషము చూ, బుద్ధుఁడు 1, విణ 3 సకలగుణాధారుఁడు

గుణాకరుఁడు. సం వి. అ. పుం 1 చూ, బుద్ధుఁడు 1, విణ 2. చూ, సమర్థుఁడు

గుణాన్వితము. పా చూ, కావ్యస్వరూపము (చూ, గుణములు)

గుణాలయము సం వి అ పుం.=గుణాకరము చూ, సదనము 1.

గుణి సం వి న్ పుం 1 విల్లు చూ, బాణము 1, విణ 2 గుణముగలవాఁడు చూ, సమర్థుఁడు.

గుణించు, సం స క్రి గుణకముచేయు.

గుణితము సం వి అ న 1. హల్లులలో అచ్చులను జేర్చిచెప్పుట (గుణింతమని వాడుక); విణ 2. గుణింపఁబడినది చూ, హెచ్చవేఁత, 3 రెట్టింపుగాఁ జేయఁబడినది చూ, హితము

గుణుఁడు. సం. వి అ. పుం 1 = గూణుఁడు చూ, వృకోదరుఁడు, విణ, 2 చూ, సూపకారుఁడు

గుణేశ్వరము. సం వి అ పుం. చిత్రకూటము: చూ, పర్వతము

గుణోజ్వల సం వి అ స్త్రీ. అడవిమొల్ల * చూ, యూథిక. 1.

గుణ్యము. సం. విణ. గుణింపఁదగినది

గుత్త. వై వి.=గుప్తి 1. ఫలప్రదమైన యొక సొత్తును ఆసొత్తుగలవానికి తత్ఫలార్థము తగిన ధనమిచ్చి తను యనుభవమున నుంచుకొనుట చూ, స్వాధీనపుగుత్త, వా వి 2 బట్ట చూ, వస్త్రము. 3. గుత్తెగ చూ, ఇజారా, 4 సమస్తమును ఒకేసారి వెలసుకొనుట జట్టి - రూ- జట్టీ

గుత్తకాఁడు ద్వ విణ చూ, పాలెగాఁడు

గుత్తగ వై. వి.=గుప్తి. రూ-గుత్తవ చూ, గుత్త 3.

గుత్తగొను. ద్వ స. క్రి (గుత్త + కొను) గుత్త యెత్తు కళా. 3, అ 73.

గుత్తము. వై. వి = గుప్త. 1. కచ్చితము చూ, సున్నితము, 2 బిగువు. చూ, లవణి

గుత్తవ వై వి.=గుప్తి, చూ, రూ-గుత్తగ.

గుత్తి. వై. వి. 1 = గుచ్ఛః. రూ-గుది-గొత్తు చూ, పూగుత్తి. 2 చూ, సీలమండ

గుత్తికగువ్వ ద్వ. వి. రూ - గువ్వగుత్తిక- గువ్వగుత్తుక*: చూ, రాజార్హము

గుత్తికవ్వము. ద్వ వి కటురి చూ, మంథానము

గుత్తినెమిలడుగుమాను ద్వ వి చూ, పూతికరజము*,

గుత్తిపండ్లు ద్వ వి. బ గుత్తులుగుత్తులుగా పండెడు పండ్లు

గుత్తిమల్లెలు, వై. వి బ ఒకరకమువడ్లు చూ, ధాన్యము.

గుత్తిలుగుత్తులు వై. వి. బ — వై —

గుత్తిపడు. వై అ క్రి (గుత్తి + పడు)ముడుఁగు చూ, ముక్కు 8

గుత్తులు. వై. వి. బః చూ, గుత్తిమల్లెలు.

గుత్థకము సం. వి. అ న గండివనము * చూ రాజార్హము

గుత్సకపుష్పము సం వి. అ. పుం, న చూ, గుచ్ఛపత్రము *.

గుత్సకము. సం. వి. అ పుం 1 = గుత్తి చూ, పూగుత్తి, 2 గ్రంథపరిచ్ఛేదము చూ, పుస్తకము.

గుత్సము సం వి. అ పుం 1 వరి లోనగు వాని గంటు చూ, పొట్టకట్టు (చూ, తృణము ౧ 1) 2 = గుత్తి చూ పూగుత్తి, 3 ముప్పదిరెండుమణులు గ్రుచ్చిన హారము చూ, భూషణము 2, 4 గండివనము * చూ రాజార్కము. 5 కంబము చూ, స్తంభము. 1.

గుత్సార్థము సం వి అ పుం చూ, గుచ్ఛార్థము

గుత్సికము సం. వి అ న చూ సురటి

గుదకీలకము సం వి. అ పుం చూ. మూలసంక

గుదకీలము. సం. వి అ. పుం —పై—

గుదగుదలాడు దే అ క్రి (గుదగుదలు + ఆడు) డగ్గుత్తికతో నేడ్చు చూ, రోదించు

గుదనాడి అం. నాడులు పదింటిలో నొకటి చూ, నాడులు

గుదము సం వి అ న=గుద్ద గా, ముడ్డి

గుదస్థానము అం రంధ్రములు తొమ్మిదింటిలో నొకటి చూ, రంధ్రములు

గుదాంకురము. సం వి. అ పుం చూ, గుదకీలకము

గుదావర్తి అం అశ్వశాస్త్రమునందలి అశుభావర్తములలో నొకటి చూ, అశుభావర్తములు

గుది వై వి = గుచ్ఛ రూ-గుత్తి చూ, పూగుత్తి (దేశ్యమని శబ్దరత్నాకరము), దే వి. 2 చూ, సీలమండ ఆం, భా. ద్వి 135 3. ఆవులులోనగు వాని గ్రుచ్చిన పరము, వా వి. 4 పశుబంధరజ్జువు, 5 పదములకూర్పు. గుదికూర్పు చూ, మాటలల్లుట

గుదికోలు. దే. వి చూ, పార్ష్ణి

గుదికూర్పు దే వి చూ, మాటలల్లుట

గుదిగట్టు. దే. వి (గుది + కట్టు) దుష్టమగు[illegible]గోవు మొదలుగాగలవానికి మెడనుగట్టెడుకొయ్య. చూ, బండ 3

గుదిగుంజెలు ద్వ వి బ (పసులదొడ్డిలోనగు వానిద్వారమందు) నిలువుగాఁ బాఁతిన కంబములు చూ, స్తంభము. 1

గుదిగుంపులుచేయుట జా అవిచ్ఛిన్నము చేయుట "అదిగనుక దివిజవేశ్యల సదనంబున నున్నవానిసంతతితలఁపుల్ గుదిగుంపులుఁజేసి మథింపదె" నిరంకుశోపాఖ్యానము.

గుదిగొను దే. అ క్రి. (గుది + కొను) అతిశయించు చూ, ముమ్మరించు, 2. దట్టమగు చూ, వ్యాపించు, 3. మూటకట్టుగాఁ గూలఁబడు హరిశ్చ 4, ఆ 214 చూ, చోఁప చుట్టువడు

గుదిత్రాడు. దే వి. 1. దూడకాలికిఁ గట్టు త్రాడు చూ, సూత్రము. 1, వా వి. 2 పాలుపిదుకునపుడు ఆవు వెనుకటికాళ్లకు గట్టు త్రాడు చూ, బంధము 3 (చూ, సూత్రము 1)

గుదితోయు దే స క్రి కాళ్లుకట్టి త్రోయు హరిశ్చ 4, ఆ 84 చూ, తన్ను 2

గుదిబండ దే వి చూ, గుదిగట్టు

గుదియ వై వి = గదా (రూ-గుదె-గుదికట్టు-గుదిగట్టు) 1 చూ, గుదిగట్టు, 2 ఇనుపముద్దు ఆం, భా ద్వి. 216 చూ, ముద్గరము, 3 నాలుగుమూరలు నిడివిగల దండము చూ, బాణము. 1.

గుదియకట్టులు ద్వ.వి బ గుదిగుంజెలకడ్డముగాఁ జొప్పించెడు కట్టులు చూ, స్తంభము 1

గుదియతాలుపు ద్వ వి చూ, యముఁడు. అచ్చ. సుం, కాం. 23.

గుదివడు ద్వ అ క్రి. (గుది + పడు) చూ, బద్ధమగు.

గుదె వై. వి.=గదా చూ, రూ-గుదియ

గుద్ద. వై. వి =గుద చూ, ముడ్డి.

గుద్దలి. వై. వి=కుద్దాలః చూ, ముద్గరము

గుద్దలించు వై స. క్రి. 1. గుద్దలితోఁ బెల్ల గించు: చూ, భేదిల్లు. 1, 2 అన్వేషించు చూ, వెదకు

గుద్దు వా. వి 1 (రూ-గుద్దు-గుమ్ము) పిడి కిటిపోటు చూ, యుద్ధము, స. క్రి 2 పిడి కిటితో పొడుచు చూ, చేదుము

గుద్దులాట. వా. వి రూ గుద్దులాట ముష్టా ముష్టి చూ, యుద్ధము.

గుద్దులాడు వా అ క్రి చూ, రూ-గుద్దు లాడు.

గునక దే వి: చూ, రూ-గునుక.

గునకలు. దే. వి బ. తృణధాన్యము చూ, ధాన్యము.

గునగున. దే వి వేగముగ నడచుటయందగు ననుకరణము. చూ, హూహూ

గునపనకోడి. ద్వ వి చూ, పుంజు

గునపము వై వి =ఖనిత్ర చూ, రూ-గునుపము కళా 6, ఆ 8 (దెళ్ళమని శబ్దరత్నాకరము)

గునామొలనూలు దే. వి బిడ్డలుకట్టుకొనెడు కటిసూత్రవిశేషము (భానుమద్విజయము) చూ, భూషణము 2

గునియు దే అ క్రి 1 నర్తించు చూ, మలపు గొను, 2 కులుకు చూ, పూయు.

గునిసాడు. దే అ క్రి — వై — (మొదటి రూపము గునిసియాడు)

గునిసె వా. వి. పొట్టి. (రూ-గొనిసె-గొనబ-గొనప-గొనను-గున్న-గుజ్జు) చూ, వామ నుఁడు.

గునుక. దే. వి. అల్పధావనము: చూ, పరుగు 2. (రూ- గునుకు- గునుకుడు- గునుగుడు- గునుగుపరుగు)

గునుకు. దే. వి 1 — వై. — ఆం భా ద్వి 224, 2 తృణవిశేషము* చూ, తృణము 1, బ. 3 తృణధాన్యము చూ, ధాన్యము, అ క్రి 4 కొద్దిపరువుగా పరుగెత్తు చూ, పరుగెత్తు.

గునుకుడు దే వి చూ, గునుక. ఆం, భా ద్వి 224.

గునుకులు దే. వి బ. తృణధాన్యము చూ, ధాన్యము

గునుగుడు దే వి చూ, రూ—గునుకుడు.

గునుగుపరుగు దే వి — వై —

గునుపము వై వి =ఖనిత్ర చూ, రూ-గునపము

గునుపు కే వి రూ-గన్పు విలాసవిశేషము చూ, విలాసము

గున్న వై వి. 1 పిల్ల (ఏనుఁగు గున్న-పంది గున్న-మామిడిగున్న మొ) చూ, శిశువు, 2 చూ, వామనుఁడు, 3 ఏనుఁగుగున్న చూ, హస్తి, 4 క్షుపము చూ, హ్రస్వశాఖా శిఫము, 5 కురువమను చెట్టు* చూ, వృక్షము

గున్నంగి దే. వి ఒకానొక పక్షి— చూ, పక్షి

గుపారము అం రూ-గుబారము మల్లబంధ విశేషము చూ, మల్లశాస్త్రము

గుపారు దే వి. ఆఘోషణము ఆం, భా ప్రి 115 చూ, స్వరము 2

గుప్త సం వి ఆ స్త్రీ. 1 రాణివాసపు స్త్రీ చూ, శుద్ధాంతము (చూ, స్త్రీ), 2. దూ గొండి* చూ, కూకశింబి

గుప్తకేళి. సం. వి ఈ. స్త్రీ. దాఁగిలిమూఁతలు చూ, బాలక్రీడ.

గుప్తచరుఁడు సం వి అ. పుం చూ, బ రాముఁడు

గుప్తము సం. విణ 1 కాపఁబడినది చూ, రక్షి తము, 2 దాఁచఁబడినది చూ, రహస్యము.

గుప్తరాగము. సం. వి. అ. పుం చూ, మొగలి

గుప్తస్నేహము. సం. వి. అ పుం చూ, మహా యమళపత్రిక*

గుప్తాసనము. సం. వి. అ. న. చూ, ఆసనములు.

గుప్తి సం వి ఇ స్త్రీ 1. కాపాడుట చూ, రక్షణము, 2 చూ, దాచుట, 3 చూ, బంధనాలయము, 4 పాతఱ చూ, లిబ్బి 2, 5 వడ్ల పాతఱ చూ, పంటసాల, 6. బొక్క చూ, రంధ్రము 1, 7 లోఁతైన గొయ్యి చూ, రంధ్రము 1, పుం 8 దాసుఁడు చూ, సేవకుఁడు, 9 చూ, యముఁడు

గుప్పఁగూర. దే వి చిందఱవందఱ చూ, సంతాపము

గుప్పలించు దే స క్రి 1 వస్త్రము మొదలగువాని ఊసును (ఉప్పలించుఅనియు వాడుక), 2 చూ, పుకిలించు, 3. ఉంచు చూ, పెట్టు. 5

గుప్పించు దే స.క్రి. 1 (బాణాదులను) ప్రయోగించు, గుప్పు చూ, ప్రయోగించు 2, 2 చూ, వర్షించు.

గుప్పిలి దే వి చూ, పిడికిలి (రూ-గబ్బిలి)

గుప్పు. దే. వి 1 ఎగయుట యందును, మోగ్రయుటయందును, వాసనకొట్టుటయందును, వైచుటయందును నగు ననుకరణము శశాం 1, అ. 106, స్వా 4 అ, 103 చూ, హూహూ, స. క్రి 2 ఉంచు చూ, పెట్టు 5, 3 చల్లు చూ, ప్రోక్షించు, 4 (దూడ పాలుత్రాగునపుడు తలతో) పొడుగును పొడుచు, 5 (బాణాదులను) ప్రయోగించు చూ, ప్రయోగించు 2. 6. విసరివైచు

గుప్పున. దే. ద్రి క్రి విణ శీఘ్రముగా చూ, వేగము 3.

గుప్పుమను. వా అ క్రి. ఒక్కమాఱుగా వెల్లడియగు

గుబ వై. వి =ఘూకము రూ-గూబ: చూ, సకిసంపుఁబులుఁగు.

గుబక వై వి. తలుపుగండె పట్టెమీఁది గుబ్బ.

గుబగుబ. దే. వి. కోకిలధ్వని యందగుననుకరణము చూ, హూహూ.

గుబారము అం చూ, రూ-గుపారము.

గుబాలు దే. వి. రూ-గుబేలు-గుబీలు. పడుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

గుబాళించు దే అ క్రి. వాసనకొట్టు చూ, వలచు 1.

గుబిలి దే వి. 1 (రూ-గుమిలి గుబ్బలికాఁడు-గుబ్బిలికాఁడు- గులిబి-.గులిమి- గుల్మి) కనకొక్కి ఆం, భా. ద్వి సిం. 91 చూ, సకిసంపుఁబులుఁగు 2 గులిమి చూ, పింజూషము

గుబీలు వా. వి చూ, రూ-గుబాలు "గుండె గుబీలుమనుచున్నది."

గుబుకు దే. స. క్రి రూ-గుముకు. పిడికిటితో పొడుచు చూ, పొట్లాడు

గుబురు దే వి (రూ- గుమురు- గుమి- గమి- గుంపు) 1. దట్టము చూ, సాంద్రము; 2 గుంపు చూ, సమూహము, 3. వృక్షవిటపము.

గుబులు దే వి 1 చూ, బుగులు, 2 చూ, వెఱపు

గుబులుకొను దే. అ క్రి చూ, గుబాళించు. శశాం 3, అ 53

గుబుసు దే వి కపటము చూ, వ్యాజము. 1

గుబేలు వా వి చూ, రూ-గుబాలు.

గుబ్బ. వై వి. = కుంభ 1. కుచము చూ స్తనము (బ గుబ్బలు), 2 కంతి, ఆం, భా. ద్వి 74 చూ, బుడిపి, 3. గొడుగుమీఁది గుబ్బ కుప్పియ-కుప్పె, 4. తలుపుగండెపట్టె మీఁదిగుబ్బ చూ, బొగడ, 5. బాణము

నలుఁగుకొందిగుబ్బ. స్వా. 4, ఆ 115, విణ 6 గుండ్రమైనది చూ, బొండు. 2

గుబ్బకాయ దే వి. వీణాగ్రశలాటువు చూ, వీణె

గుబ్బటిలు వై అ క్రి. రూ-గుబ్బటిల్లు చూ, పరిభ్రమించు

గుబ్బటిల్లు వై. అ. క్రి —వై—.

గుబ్బతిలు వై. అ క్రి రూ- గుబ్బతిల్లు 1 ఉప్పొంగు. జై. 8, ఆ. 92 చూ, విజృంభించు, 2 అతిశయించు వసు 1, ఆ 135 చూ, ముమ్మరించు.

గుబ్బతిల్లు వై అ. క్రి —వై—

గుబ్బన. దే దృ క్రి విణ శీఘ్రముగా చూ, వేగము. 3

గుబ్బపేట. దే. వి 1. కొండకొన. అం, భా. ద్వి 30 చూ, శిఖరము, 2 కొండచేటియ చూ, చేటియ.

గుబ్బమ్రాను దే వి కుండలుచేయు సాధనము

గుబ్బలాఁడి. ద్వ.వి (గుబ్బలు + ఆఁడి) యువతి చూ, స్త్రీ

గుబ్బలి. దే వి కొండ చూ, పర్వతము

గుబ్బలికాఁడు దే వి ౽౽, గుబ

గుబ్బలిదొర దే వి హిమాద్రి చూ, పర్వతము.

గుబ్బలిపట్టిగుఱ్ఱము దే. వి చూ, సింహము

గుబ్బలివిలుకాఁడు. దే వి చూ, శివుఁడు

గుబ్బసరము వై వి.=గుంభసరః పలురకముల మణులు గ్రుచ్చినసరము. కళా 3, ఆ 204 చూ, భూషణము, 2.

గుబ్బిక. దే. వి చూ, వాగుర

గుబ్బిరి దే వి. ఒకానొక చెట్టు చూ, వృక్షము.

గుబ్బిలికాఁడు దే వి. గూబ చూ, సకినంపుఁ బులుఁగు.

గుబ్బు దే. వి. గుండె అదరుట యందగునను కరణము, కళా 4, ఆ 20; చూ, హల్లాహల్లా,

గుబ్బుమను. దే. అ క్రి (గుబ్బు + అను) గుండె గుబ్బనియదరు. కళా 4, ఆ 20 చూ, భయపడు

గుబ్బురను దే అ క్రి (గుబ్బు + అను) -వై.- రా. వి 2, ఆ 68 (ఆమ్రేడితమందు గుబ్బు గుబ్బురను)

గుబ్బెత వై వి. (గుబ్బ + ఎత) చూ, గుబ్బలాఁడి

గుగుగుమ దే వి 1 గుమగుమయను వాసన చూ, వాసన. 1, 2 వాసనకొట్టుటయందగు ననుకరణము చూ, హల్లాహల్లా

గుమాను వా. వి. 1 లోకమున పుట్టినవార్త, చూ, సమాచారము. 2 2 అనుమానము చూ, సందేహము

గుమాయింపు. వా వి ఎండవేఁడిమిచే చెమట పోసి తపించుట

గుమాస్తా వా వి క్రిందియుద్యోగి. (క్లర్కు)

గుమి. దే వి 1 గుంపు చూ, సమూహము, 2 రూ-కుమి ౽౽, పంటసాల.

గుమికాఁడు దే వి కాకి చూ, వాయసము

గుమితి దే వి రూ-గుమ్మితి శశాం 2, ఆ 17 చూ, బాణము 1

గుమిలి దే. వి చూ, రూ-గుబిలి

గుముకు దే స క్రి చూ, రూ-గుబుకు

గుముడు వై వి =కుముదా రూ-గుమ్ముడు* (తేఁతఆకులకు పాయము సెగలలోపనిచేయును) చూ, మహాఫలము

గుముర దే. వి చూ, రూ-గుబురు

గుమ్మ. దే. వి 1 పాలుపిండునప్పుడు వచ్చెడు ధార చూ, పీయు, 2 ఆఁడుది చూ, స్త్రీ, 3 గాజువంటి బొట్టు.

గుమ్మఁడు దే. విణ. అలంకరించుకొనువాఁడు. చూ, సౌందర్యవంతుఁడు.

గుమ్మటము. దే. వి 1. దీపముంచెడు కాగితపు

గాఁడు వా. వి. 2. ఉత్సవాదులయందు విగ్రహాదులనుంచి ఊరేగించు విమానాదికము

గుమ్మడి. వై వి.=కూశ్మాండము * చూ, మహాఫలము.

గుమ్మతీలు. దే వి బ చెవితమ్మెలనుంచుకొను నగ. చూ, భూషణము 2.

గుమ్మపాలు. వా వి. పొదుఁగుదగ్గఱ పాలు, అప్పుడెపిదికినపాలు. (రంగా. 1, ఆ 52) చూ, పాలు. 1.

గుమ్మము దే వి రూ-గుంబము చూ, వాకిలి.

గుమ్మాళి. దే. వి చూ, పాదుక

గుమ్మి. దే. వి గాదె చూ, పంటసాల

గుమ్మితి దే వి చూ, రూ గుమితి. కళాం. 2 ఆ 70

గుమ్ము దే వి 1 పిడికిడిపోటు చూ, యుద్ధము, 2 వాసనకొట్టుటయందగు ధ్వన్యనుకరణము (అభిమన్యుద్విపద). చూ, హాహా, స. క్రి. 3. పిడికిటితోపొడుచు చూ, పోట్లాడు

గుమ్ముడు. వై.వి.=సముదా చూ, రూ-గుముడు (ఇది ద్వివిధము - పెదగుమ్ముడు, చిఁగుమ్ముడు అని ఇదే పెదగుమ్ముడు)

గుమ్మెట. వై. వి.=గుంభిత రూ-గుమ్మెత. 1. తుడుము చూ, వీణె (దేశ్యమని శబ్దరత్నాకరము), అం. 2. వాద్యము లాటింటిలో నొకటి చూ, వాద్యములు. (రూ-గుమ్మెడ అని కొందఱు)

గుమ్మెత వై వి 1-2= —పై— (దేశ్యమని శబ్దరత్నాకరము), 3 అల్పపటగృహము: చూ, సదనము 1.

గుమ్మెతకాఁడు దే వి గుమ్మెతవాయించు వాఁడు.

గురగాయిబ్రాహ్మణులు పా నేపాళదేశపు బ్రాహ్మణులలో నొకతెగవారు చూ, బ్రాహ్మణులు

గురగుర. వై. వి 1=ఘుర్ఘుర. పందికూఁత చూ, స్వరము 2, 2. రూ-గుఱగుఱ దురద: చూ, విదర్చిక

గురణము సం వి.అ న రూ-గూరణము. ఉద్యోగము చూ, యత్నము

గురపిడి. దే వి అడవియావు చూ, ధేనువు

గురపోతు దే వి రూ గురుపోతు. చూ, శరభము 1

గురికొచ్చె దే. వి. చూ, బుద్ధి

గురిగ. దే. వి రూ-గురిగ-గురియ. ఆఁడుపడుచులు ఆడుకొను చిన్నపిడత చూ, భాండము 3

గురిగి దే వి. —పై—

గురిగింజ వై వి. = గుంజా. రూ-గురుగింజ. (గురిజె + గింజె) 1 గుంజాలత*: చూ, శ్వేతపాకి (దేశ్యమని శబ్దరత్నాకరము) 2 గురిజె పూస. చూ, శిలాపాకి, 3 ఒకానొక బాల క్రీడ చూ, బాలక్రీడ.

గురిజె. వై వి=గృంజన గుంజ (రూ-గుంజె-గురిగింజె-గురివెంద-గురువెంద* (ఇది త్రివిధము - ఎఱ్ఱగురిజె, తెల్లగురిజె, నల్లగురిజెఅని. ఇదే ఎఱ్ఱగురిజె) చూ, శ్వేతపాకి.

గురిమానిసి ద్వ వి చూ, కైజీతకాఁడు

గురియ. దే వి చూ, గురిగి

గురివెంద ద్వ వి (గురిజె + వెంద) చూ, గురిజె*.

గురు దే వి రూ-గురుపోతు గుఱపోతు-గోరు చూ, శరభము. 1

గురుంటకము సం. వి అ. న. తిలమయూరము. చూ, మయూరము

గురుఁడు. సం వి. ఉ పుం చూ, గురువు 2 (చూ, గ్రహములు.)

గురుక. దే. వి. నిద్దుర. ఆం, భా ప్ర. 141 చూ, స్వప్నము

గురుకు దే వి 1 చూ, పశురోగము, వా. వి 2 ఊపిరికట్టు చూ యాకము.

గురుగింజే ద్వ వి చూ, రూ-గురిగింజే 1-2

గురుగు వై వి =కురకట భూరుండి* చూ, హస్తిని. (దేశ్యమని శబ్దరత్నాకరము)

గురుగుండితము సం విణ చెక్కఁబడినది చూ, సంయోజితము

గురుగుపల్లిక ద్వ. వి చూ, గురుగు.*

గురుఘ్నము. సం. వి. అ. పుం తెల్లావాలు* చూ, సర్షపము.

గురుజే. దే వి. ఉత్తుండి*. చూ, సప్తల.

గురుజా దే. వి వజ్రము ఆం, భా ద్వి 278 చూ, రత్నము 1

గురుజు వా వి చూ రూ-గుగ్గు. 5.

గురుతు దే వి చూ, రూ-గుఱుతు

గురుత్వాకర్షణము పా లాగిపట్టెడి ఆకర్షణశక్తి

గురుదైవతము సం వి. అ పుం పుష్యమి చూ, నక్షత్రము. 1.

గురుపంచమూలము అం. ఇవి అయిదు -మారేడు వేరు, దుండిలపు వేరు, గుమ్ముడు వేరు, కలిగొట్టు వేరు, కూరనెల్లివేరు

గురుపత్నీగమనము అం మహాపాతకము లయి దింటిలో నొకటి చూ, మహాపాతకములు

గురుపత్రి సం వి ఆ స్త్రీ చింత* చూ, తింత్రిణి

గురుపత్రము సం వి అ న వంగము చూ, లోహము 1

గురుపోతు దే. వి. చూ, రూ-గురపోతు ఆం, పదా. 5-20.

గురుప్రణామష్ఠేయము అం ధనుర్వేదమునందలి ప్రమేయములు నలుబదాఱింటిలో నొకటి. చూ, ప్రమేయములు

గురుప్రియము సం వి అ. పుం పుష్యరాగము. చూ, రత్నము 1.

గురుభార్య అం. మాతలైదుగురిలో నొకతె. చూ, మాతలు

గురుమర్దలము సం వి అ పుం. డిండిమ వాద్యము చూ, స్వరము. 2

గురుమేరునష్టము అం ప్రస్తారప్రత్యయప్రాణ ములు పందొమ్మిదింటిలో నొకటి చూ, ప్రస్తారప్రత్యయప్రాణములు

గురుమేరూద్దిష్టము అం —పై—

గురుమేరువు అం 1. ప్రస్తారములు పదింటిలో నొకటి చూ, ప్రస్తారములు, 2 ప్రస్తార ప్రత్యయప్రాణములు పందొమ్మిదింటిలో నొకటి చూ, ప్రస్తారప్రత్యయప్రాణములు

గురురత్నము సం వి అ న చూ, గురు ప్రియము

గురులఘుక్రియ పా ఇదే మేరుచక్రము

గురువందనము అం. సుజ్ఞానదాయకములు పదిం టిలో నొకటి చూ, సుజ్ఞానదాయకములు

గురువారము సం వి అ. పుం. బృహస్పతి వారము చూ, వారము

గురువు సం వి ఉ పుం. 1 ఉపాధ్యా యుఁడు చూ, పంతులు. 1, 2 బృహస్పతి యను గ్రహము చూ, రాహువు 2, 3 కులముపెద్ద, 4 తండ్రి చూ, పిత రుఁడు 1, 5 తండ్రితోఁడఁబుట్టినవాఁడు చూ, పితరుఁడు 1, 6. తాత, తండ్రితండ్రి చూ, పితామహుఁడు. 1, 7. అన్న చూ, సహోదరుఁడు (చూ, జ్యేష్ఠుఁడు 1), 8 ఆలుమగల తండ్రి, మామ చూ, శ్వశు రుఁడు, 9 మేనమామ చూ, మామకుఁడు, 10. పురోహితుఁడు. చూ, యాజ్ఞికుఁడు, 11. ఏలిక చూ, రాజు 1, 12 కాపాడు వాఁడు చూ, రక్షకుఁడు, 13. నిషేక వివా

పోదులు చేయించు ఉపాధ్యాయుఁడు (లేక) తండ్రి, యథాశాస్త్రముగ పంచదశకర్మములు చేసినవాఁడు (అని కొందఱు) చూ, పిత రుఁడు 1, 14 = గుర్వి-గుఱువ. ప్రసిద్ధిఁ జెందిన వాఁడు చూ, యశస్వి, 15 బరువు చూ, భారము 1, 16 వేదము చదివించు వాఁడు చూ, గణి 2, 17 కీర్తిభాజుఁడు చూ, ద్రోణుఁడు, విణ 18 గొప్పది చూ, విపులము, 19 భరింపఁగూడనిది, 20 ఉత్తమమైనది, 21 అలఘువు, 22 ముసలితనము లేనిది (నశింపనిది), అం 23 తాళాంగము లేడింటిలో నొకటి (చూ, అంగము 9) చూ, తాళాంగములు, 24. గాంధర్వవేదము నందలి తాళాధ్యాయములోని కాలప్రాణములు పండ్రెండింటిలో నొకటి చూ, కాల ప్రాణము, దే వి (1) వేగపుపురుగు చూ, పురుగు.

గురువునకు పుచ్చిపోదు జా. గురువునకు అపకారము

గురువుదేఱు దే అ క్రి. (గురువు + తేఱు) జిఱ్ఱునచిప్పిలు.

గురువునకు పంగనామము. జా గురుతిరస్కారము

గురువులువాఱు. దే అ క్రి 1 అతిశయించు చూ, మిక్కురించు, 2 వేగపుపురువుగాపాఱు

గురుసంకీర్తనము అం ధనుర్విద్యావిలాసమందలి ప్రమేయములు నలుబదాఱింటిలో నొకటి చూ, ప్రమేయములు

గురుసు దే. వి 1. జీవస్థానము చూ, మర్మము. 1, 2 మేర చూ, సీమ 1, 3 బీరము చూ, శౌర్యము, 4 పశువులతోఁక చివర వెండ్రుకలు మొలుచుటకాధారముగా నుండు తావు, వా.వి 5 తిరుగలిపై గుంటకొయ్య చూ, గురుజు.

గురుసులు. దే వి బ కేశపాశములు

గురుసేవ అం. శరసరహితములు పదింటిలో నొకటి చూ, శరసరహితములు.

గుర్గుకించుమెకము. ద్వ వి పంది వేం. ఆం 93: చూ సూకరము.

గుర్గురింత దే వి —పై— సాంబ తిగ్య 5.

గుర్జరి సం వి. ఈ. స్త్రీ ఎఱ్ఱాకుల తోఁటకూర* చూ, మారిషము

గుర్తించు. దే స క్రి. గుఱుతుపట్టు చూ, లెక్క సేయు

గుర్తు దే. వి చూ, రూ-గుఱుతు.

గుర్వి సం వి ఈ స్త్రీ 1 గర్భిణి చూ, భ్రూణ, 2. గురుపత్ని చూ, భార్య

గుర్విణి. సం వి ఈ స్త్రీ గర్భిణి చూ, భ్రూణ.

గుర్వు వై విణ=గురుః అధికము చూ, హెచ్చు 1.

గుర్వెట్టు. దే. అ. క్రి చూ, రూ-గుఱువెట్టు.

గుఱక వై. వి=గుడాక 1. నిద్రయందలి ధ్వని. రూ గుఱ్ఱు చూ. స్వరము 2 (దేశ్యమని శబ్దరత్నాకరము), 2 నిద్దుర చూ, స్వప్నము 2.

గుఱగుఱ దే వి 1 చూ, రూ-గురగుర. 2; 2 దురదయందగు ననుకరణము చూ, హుహూహూ

గుఱము వై వి=కుదర రూ-గుఱ్ఱము చూ. హయము

గుఱాలగోచి దే వి చూ, సాహిణి

గుఱి. దే. వి 1. గుఱుతు చూ, లక్షణము 1, 2 లెప్పము చూ, లక్ష్యము. 1, 3 దృష్టాంతము చూ, నిదర్శనము. 1, 4 నిర్ణయము. చూ, నిజము 2, 5 గడువు వాండు 5, ఆ 51 చూ, మితి, 6 అభిప్రాయము చూ, స్మృతి 1, వా అప 7 స్త్రీ పురుషులగుఱుతు లనుసూచించుగుఱుతు (ఆఁడుగుఱి-మగగుఱి)

గుఱించు దే స. క్రి. 1 చూ, గుర్తించు, 2. చూ, స్పృశించు, 3 చూ, వివయీకరించు

గుటికట్టు దే వి 1 అంచు చూ, మైజాఱు, 2 గడువు చూ, మితి.

గుటికాఁడు దే విణ. లక్ష్యము తప్పక యేయు వాఁడు చూ, సూటికాఁడు. 2

గుటికొంౘ దే వి 1 జీవస్థానము చూ, మర్మము. 1. 2. స్థానము చూ, వెలితి 2.

గుటికొను. దే స. క్రి చూ, లెక్కసేయు.

గుటిచి దే అప (రూ - కూరిచి - కూర్చి - గుటించి) చూ, రూ-కూరిచి

గుఱక. వై. వి =గుడాక చూ, రూ-గుఱ్ఱు. 2-3-4-5

గుఱుక వై వి = —వై—

గుఱుకొను ద్వ అ క్రి చూ, యత్నించు

గుఱుగుఱ్ఱు దే వి. ఒఱులుటయందగు ధ్వన్యనుకరణము చూ, హూహూ

గుఱుతు దే వి 1. రూ-గురుతు- గుర్తు- గుఱి- గుఱ్ఱు చూ, లక్షణము 1, 2 మేర, లక్ష్మ. 1. అ 142 చూ, సీమ 1

గుఱుతుపట్టు దే. స. క్రి చూ, లెక్కసేయు

గుఱుతుపొడుచు దే అ క్రి చూ, గుఱువెట్టు.

గుఱుతులు పా (చేదువుటకు గుఱుతులు) సులభముగ నన్వయించుకొనుకొఱకు గ్రంథమును వాక్యములుఁగాను, వాక్యాంశములుఁగాను విభజించుటకయి వివిధవిరతులను దెలుపుసంజ్ఞలు

, వాక్యాంశ బిందువు (కామ) అన్వయమునందు సమీపసంబంధమును గలిగియు నింౘుక విరతి నపేక్షించు వాక్యాంశముల తుద, నీగుఱుతు వాడఁబడును — "సూర్యుఁడు, చంద్రుఁడు, నక్షత్రములు, ఆకాశము నలంకరించెను. ఇదియేకమాత్రకాలపువిరతినిదెలుపును.

; అర్ధబిందువు. (సెమికోలన్) మహావాక్యములోని ముఖ్యవాక్యములయంతమందీ గుఱుతువచ్చును.— నీటియందు బెండ్లు తేలును, గానిగుండ్లు తేలవు ఇది ద్విమాత్రకాలపువిరతిని దెలుపును.

న్యూనబిందువు. (కోలన్) దూరసంబంధముగల రెండు ప్రత్యేకవాక్యములనడుమ నీ గుఱుతు వచ్చును —లోకములో నాకంబెం బ్రాహ్మఁడు లేఁడనుకొను ఒకరినిమించిన వారొకరుండ సేయుంౘురు. ఇది మూఁడుమాత్రల కాలపు విరతిని దెలుపును.

. బిందువు. (ఫుల్ స్టాప్) భిన్నవాక్యముల యంతమందీ గుఱుతువచ్చును —పాపమునకు భయపడుము మనుష్యుల కోపమునకు భయపడకుము. ఇది నాలుగుమాత్రల కాలపు విరతిని దెలుపును.

ఈవిరతులను దెలుపు గుఱుతులుగాక అర్థానురాగములైన ధ్వన్యాదులను సూచించు గుఱుతులును, మఱికొన్ని వెఱగుఱుతులును గలవు.

? ప్రశ్నార్థక-చిహ్నము. ప్రశ్నార్థక వాక్యముల తుద నీగుఱుతువచ్చును— ఎవరక్కడ? నీవు సంస్కృతముం జదివితివా?.

! రాగచిహ్నము ఆశ్చర్యము, సంతాపము మొదలగువానినిఁ దెలుపు పదములయు, వాక్యములయు తుద నీ గుఱుతువచ్చును — ఆ! ఇవి యేటిమాటలు! అయ్యో! ఎంత మంచివాఁడుపోయెను!

" " అనువాద చిహ్నము (కొటేషన్) గ్రంథాంతరమునుండి గ్రహింపఁబడిన వాక్యాదులకిరుప్రక్కల నీగుఱుతులుండును "దుర్బలస్యబలంరాజా" అనవినమే

( ) వృత్తాకారము [ ] వలయితము. అముఖ్యములగునట్టికాని, పర్యాయములగునట్టి కాని పదములయొక్కయు, వాక్యములయొక్కయు రెండుప్రక్కల నీగుఱుతులు వేయఁబడును.—దాశరథికి (రామునకు) నమస్కారము. నిష్కారణముగ నీఁచుడు [పాపమునకు వెఱవఁడు కాఁబట్టి] సత్పురుషుల కెగ్గు చేయును.

ఎ. హంసపాదము ఈగుఱుతు లుప్తవర్ణాదులమీఁద వ్రాయఁబడియున్నవని తెలుపును.

* తారకము } ఈ గుఱుతులు రెండును
† శూలము } గ్రంథమునందలి విషయములను గూర్చి యడుగున వ్రాయఁబడిన కారికలు మొదలగు గాంచఁ జూడుమని చదువు వానికిం దెలుపుట కుపయోగింపఁబడును

గుఱుములు. దే వి బ. గింజెలు చూ. విత్తనము

గుఱువెట్టు దే. అ క్రి (గుఱ్ఱు + పెట్టు) గుఱకయిడు అచ్చ యు, కాం 225 రూ-గుర్వెట్టు-గుఱుతుపాడుచు.

గుఱ్ఱపుఁజుక్క వై వి (గుఱ్ఱము + చుక్క) అశ్విని చూ, నక్షత్రము 1.

గుఱ్ఱపుఁజొంగ ద్వ. వి విషభేదము చూ హాలాహలము 3

గుఱ్ఱపుఁదొడవు ద్వ వి అశ్వాభరణము చూ, భూషణము. 2 (చూ, భాండము 2, చూ హయము)

గుఱ్ఱపుఁబీఁట వై వి (గుఱ్ఱము + పీఁట ద్వార బంధముమీఁదనుంచెడు గుఱ్ఱపుమూతికొయ్య

గుఱ్ఱపుతోఁక ద్వ వి అశ్వవాలము చూ, హయము.

గుఱ్ఱపుపిల్ల వై వి అంబరీషము చూ, హయము

గుఱ్ఱపుమూఁక. ద్వ వి గుఱ్ఱములగుంపు చూ, హయము

గుఱ్ఱపుమోమువేల్పు ద్వ. వి కింపురుషుఁడు చూ, దేవతాభేదము.

గుఱ్ఱపురౌతు ద్వ. వి అశ్వారోహకుఁడు చూ, హయము.

గుఱ్ఱపుసుడి ద్వ వి ఆవర్తి (ఆవర్తము) చూ, హయము

గుఱ్ఱపుసారము. వై. వి ధైవతము, సప్తస్వరములలో నొకటి. చూ, స్వరము. 2.

గుఱ్ఱపెక్కుడు. వా. వి చూ, బాలక్రీడ

గుఱ్ఱము. వై వి =ఘుఱ. 1. రూ-గుఱము. (దీనికి బహువచనమున గుఱ్ఱాలనియు రూపముగలదు. పాండు 2, ఆ 38). చూ, హయము, అం. 2 దిక్పాలవాహనములలో నొకటి చూ, దిక్పాలవాహనములు. (కుబేరుని వాహనము.)

గుఱ్ఱములు. అం బ. చతురంగబలములోని జంతువులు; చూ, చతురంగములు, చదరంగము

గుఱ్ఱు దే వి 1. కోపమునందగు ధ్వన్యనుకరణము చూ, హూహూ, వై.వి. 2 =గుఱక. నిద్రయందగు ధ్వన్యనుకరణము చూ, హూహూ. (దేశ్యమని శబ్దరత్నాకరము), 3 నిద్రయందగు ధ్వని. చూ, స్వరము. 2 (దేశ్యమని శబ్దరత్నాకరము.). 4 కడుపులోని కపటము చూ, వ్యాజము. 1, 5 కోపము. చూ, రోషము.

గుల సం వి ఆ స్త్రీ 1. జెముడు *. చూ. స్నుహి; వా. వి. (1) దురద చూ, విచర్చిక.

గులక వై వి 1 ఒకానొక రాయి చూ, రాయి, వా. వి 2 కొబ్బరి తాడి లోనగు వాని పూలనంటియుండు భాగములు గుల్ల-డొలక-డొల్ల చూ, బోలు

గులకరించు దే అ. క్రి చూ, రవణించు

గులగుల దే. వి. 1. పుట్టలను కోరాడుటయందగు ననుకరణము చూ, హూహూ; 2 బ. చూర్ణము చూ, నుసుము 3 నలఁగుడు. పాండు. 4, ఆ 296. చూ, పీడనము; 4 రూ-గుఱగుఱ దురద చూ, విచర్చిక.

గులప దే వి చూ, సాహిణి

గులము. సం వి. ఆ పుం గుడము చూ, బెల్లము. 1.

గులాబి వా వి. చూ, గాజెంగి * (చూ. గులాబీ కుటుంబము.)

గులాబీకుటుంబము. షా ఈకుటుంబలక్షణములు - ఆకులు -జంటలుగా కణుపుల కిరువైపులను బుట్టుచుండును అవి పుట్టినచోట గణుపుపుచ్ఛములుండును ఆకులఅంచులు రంపపుపండ్లవలె నుండును ఆకులు మిశ్రమపత్రములై జంటలుజంటలుగా 5 మొదలు 7 వఱకు లఘుపత్రములను గలిగి యుండును మిశ్రమపత్రాగ్రమునందొక లఘుపత్రము మిగిలియుండును దీనినే "ఇంపారిపిన్నేట్" అందురు కణుపుపుచ్ఛములఁ బుట్టుచున్న తీఁగెయాకులను గాపాడుచుండును

పువ్వు — పుష్పములు క్రమపుష్పదళవంతములై (రెగ్యులర్) పుష్పమాలక్రిందుగా తొడిమ యుబ్బియుండును రక్షకపత్రములు 5, పుష్పదళములు సాధారణముగా 5 గాని, 5 నకు మించిగాని యుండె కేసరములనేకములుగా రక్షకపత్రముల నట్టుభాగమునఁ బుట్టును గులాబిపుష్పము పూలరాణి యను బిరుదముగలది

కొమ్మ — కొమ్మలకు ముండ్లుండును ఈముండ్లు చెట్లను శత్రువులనుండి కాపాడును ఇవి పట్టమీఁద పెరుగును గాన యుపశాఖలుకానేరవు చూచేను, నిమ్మ మొదలగు ని ముండ్లు మాత్రనునుండెపుట్టి పట్టను గలిగి యుండును గాన నవి యుపశాఖలనఁబడును

అంటు — శాఖలను అంట్లుకట్టవచ్చును

విత్తనము — వృంతాగ్రమందుబ్బిన భాగములో బీజమేర్పడును. పండు ఎఱ్ఱగా నుండును పక్షులాపండ్లు తినును గాని అందుగల గింజలు మఱియొకచోట విడుచును. అందుచే గులాబీకుటుంబము వృద్ధియగును (రోజాకుటుంబమనియు వాడుక.)

గులాము. పా. వి రూ-గుల్లాము. 1. దాసుఁడు చూ, సేవకుఁడు.(గులాపువాఁడు-గులాపాఁడు అనియు వాడుక), 2 దాసురాలు చూ, బానిస, 3 అశ్వశాలకుఁడు చూ, సాహిణి

గులి సం వి ఈ స్త్రీ 1 =గోలీ బాలు రాడుకొను చిన్నజాతి గుండ చూ, గోలీ; 2 =గల్ల తీఁటగుల్ల చూ, వ్రణము.

గులిక సం. వి ఆ స్త్రీ రూ-గుళిక.

గులిబి దే వి ఎూ, రూ గులిమి (ఇట్లు బకారోపధముగా కొందఱు)

గులిమి దే. వి రూ-గుల్మి చూ, పింజూషము

గులిమికడుపు దే వి చూ, గులిమితెడ్డు

గులిమితెడ్డు దే వి — పై —

గులివి. వా వి చూ రూ గులివి

గులుచ్ఛము సం వి అ పుం వికసించిన పువ్వులగుత్తి, (ఇట్లు- గులుచ్ఛకము- గులుఞ్ఛము- గులుఞ్ఛకము- గుళుచ్ఛకము-గుళుచ్ఛము-గుళుఞ్ఛకము గుళుఞ్ఛము)

గులూచి సం వి ఈ స్త్రీ రూ గళూచి 1 లప్పితీఁగె * చూ, సోమవల్లి 2 గుగ్గులువు * గానాక్షి, 3 చూ, స్వర్గము, 4 ...కవు చూ, బొట్టు 5 పర్వతిపాన్రోంగు చూ, పర్వతము.

గుల్ఫము సం వి అ పుం 1 (రూ-గుల్భము- గుడ్ఫము గుడ్భము) చూ, సిలమండ, 2 స్త్రీ కళాస్థానవిశేషము (అని కొందఱు). చూ, కళాస్థానములు

గుల్భము. సం వి అ పుం — పై —

గుల్భములు అం 1. పురుషలక్షణాంగములు ఏఁబదియెనిమిదింటిలో నొకటి. (గుల్భములు= చీలమండలు. సమములైనఁ బ్రశస్తములు): చూ, లక్షణాంగములు; 2 స్త్రీలక్షణాంగములు ఏఁబదియెనిమిదింటిలో నొకటి (సమములైన భాగ్యవతియగు) చూ, స్త్రీలక్షణాంగములు.

గుల్మ. సం. వి. ఆ. స్త్రీ. ఉసిరిక * చూ, శ్రీఫలి 1

గుల్మకేతువు సం. వి. ఉ. పుం. పుల్లప్రిబ్బ* చూ, ప్రిబ్బలి

గుల్మము. సం. వి. అ. పుం 1 బోదెలేనిచెట్టు చూ, పొద 2 (చూ. వృక్షము), 2 గుల్మరోగము, (కడుపులో వైశ్యముచేతఁ బుట్టిన మాంసగ్రంథి) చూ, రోగము. 1, 3 సేనావిశేషము (9 రథములు, అన్నియేనుఁగులు ఇరువదేడుగుఱ్ఱములు, నలుబదియైదు కాల్బలమును గలదియగు సైన్యవిశేషము (అని కొందఱు) చూ సేన 1, 4. సైన్యరక్షణము చూ, రక్షణము, 5 పురాభిముఖమైన రాజమార్గము చూ, మార్గము 1 6. గుల్మమను చేఁప చూ మత్స్యము 1, 7 చూ ప్లీహము, 8 కుండ చూ భాండము 3, 9 కోట మొదలగునది చూ, సదనము 1 10 గుంపు: చూ, సమూహము, 11 సాక్షి చూ, వాడ్డు (పుం. అని కొందఱు)

గుల్మమూలము సం వి అ పుం అల్లము * చూ శృంగబేరము

గుల్మరోగజాతకుఁడు సా వ్యయాధిపతి షష్ఠమందుండి పాపులచేఁ జూడఁబడుచున్నను, వ్యయాధిపతి షష్ఠమునందును షష్ఠాధిపతి వ్యయమునందుండ లగ్నాధిపతి బలహీనుఁడై పుడును, షష్ఠమునందు రవియుండి షష్ఠాధిపతి పాపులతోఁ గలసి పాపులచేఁ జూడఁబడ నప్పుడు శనికుజుల ధ్యమందుండు చంద్రుఁడును లగ్నమునందు నుండు పుడును, ... మునందు శనియుండ ... వ్యయాధిపతి పాపగ్రహానవాంశయుక్తుఁడైనను గుల్మరోగముండును.

గుల్మవల్లి. సం వి. ఈ. స్త్రీ చూ, సోమలత*

గుల్మవినాశము. సం. వి. అ. పుం వఁగోఁగు*: చూ పీలువు

గుల్మి సం. వి. ఈ. స్త్రీ. 1 ఉసిరిక*: చూ, శ్రీఫలి 1, 2 ఏలా* చూ, పత్రల, 3 నివ్వా: చూ. వహ్ని. 1, 4 నల్లఉప్పి* చూ, లవణి, 5 డేరా చూ, సదనము 1 విణ 5 6 గుల్మరోగయుక్తుఁడు. దే వి (1): చూ, రూ-గులిమి

గుల్మిని సం వి ఈ స్త్రీ ఉలపము, దట్టముగా అల్లుకొనెడి తీఁగె (అని కొందఱు)* చూ, పొద 2 (చూ వృక్షము).

గుల్మ్యుఁడు సం. వి అ పుం 1 దండుకాపాడు వాఁడు చూ, సైనికుఁడు, 2 చూ, వైద్యుఁడు.

గుల్ల దే వి 1 = గుల్లి: గులి, నత్తగుల్ల, కప్పచిప్ప చూ, నంకు 1, 2 బొబ్బ, గులి, లెల్లివ్రణము (అని కొందఱు) చూ, వ్రణము, విణ 3 అల్పము చూ స్వల్పము, 4 లోపల యేమియు లేనిది చూ బోలు.

గుల్లకడియము వా వి. వరికప్ప మట్టుచుట్టును నూర్చునప్పుడు వేయు వరి

గుల్లకాఁడు దే విణ ఏమియు లేనివాఁడు "గుల్లకాఁడై ననయింటి గుఱుతు లడఁగ వచ్చిన" క్షేత్రియ చూ, బీదవాఁడు

గుల్లపడు దే అ క్రి చూ భంగపడు

గుల్లపుటికె దే వి చిన్నబుట్ట చూ, సజ్జె 1.

గుల్లాము దే వి చూ, రూ-గులాము

గుల్యము సం వి అ పుం. కమ్మన చూ, మాధుర్యము

గువాకము సం వి అ పుం రూ-గూవాకము 1 చూ, పోఁక*, 2. కఁదుకము చూ, వంతి 3, బ 3 చూ, మల్లెమొగ్గలు 2; 4. చేట చూ, శూర్పము, 5 చేండ్రి*: చూ, వెలిచేండ్రి, 6 గేదెయీనిక: చూ, ప్రసవము 6

గువాకువు. సం. వి.ఉ. పుం. చూ, గువాకము 1-3-4-6.

గువ్వ. దే వి 1.అడవిపావురము. పావురము(అని కొందఱు)"గువ్వ గూఁడెక్కెను రాజు మేడ యెక్కెను" చూ, పావురము, 2 పక్కి- చూ, పక్షి.

గువ్వకరి. దే. వి. గువ్వలగుంపు చూ, పక్షి.

గువ్వకరిగొను దే. స క్రి చూ, వేష్టించు జై. 4, ఆ. 72.

గువ్వకుత్తుక. దే వి. (అఁకటిచేతఁ గలుగు) హీనస్వరము పాండు 3, ఆ 20 చూ, స్వరము 2

గువ్వకుత్తికపడు ద్వ అ క్రి. (అఁకటిచేత) హీనస్వరమగు.

గువ్వకోలుగొను. దే. స క్రి రూ-గువ్వకోల్గొను. చూ, వేష్టించు

గువ్వగుత్తి ద్వ వి రూ - గువ్వగుత్తిక - గువ్వగుత్తుక-గుత్తికగువ్వ కపోతాంఘ్రి* చూ, రాజార్హము.

గువ్వగుత్తుక దే వి. —పై—

గుసగుస దే. వి రహస్యపుమాటల చెప్పుడు చూ, సల్లాపము చూ, స్వరము 2.

గుసగుసలుపోవు దే అ క్రి గుసగుసయని మాటలాడు. విజ 3. ఆ 107

గుహ సం వి ఆ స్త్రీ 1 =రాబ కొండయందు తొలువఁబడిన బిలము. చూ, రంధ్రము 1, 2 పల్లము. చూ, రంధ్రము 1, 3 చూ సృగాలవిన్న*, 4 చూ, సాలపర్ణి*, 5 చూ, పృశ్నిపర్ణి, 6 చూ, హృదయము, 7. చూ, సౌందర్యము

గుహాప్రియువు సం. వి ఊ. స్త్రీ. పార్వతీదేవి చూ, పార్వతి 1.

గుహాశేశుఁడు. సం. వి. అ. పుం. చూ, శివుఁడు.

గుహాశయము. సం. వి. అ. పుం. 1: చూ, మృదుర్మమము*, 2 చూ, శార్దూలము, 3 చూ, భల్లూకము, 4 చూ, సింహము.

గుహీనము సం వి. అ న వసనము. చూ, వస్త్రము.

గుహిలము సం వి అ. న చూ, విత్తము.

గుహీనము సం. వి. అ న వనము చూ, విపినము.

గుహుఁడు. సం వి. అ. పుం 1. కంచుఁడు: చూ, స్కందుఁడు, 2 ఎఱుకలవాఁడు చూ, వ్యాధుఁడు 1

గుహ్య సం వి. ఆ స్త్రీ రూ-గృహ్య పేటు, శాఖానగరము చూ, దేశము

గుహ్యకుఁడు. సం వి అ పుం. 1. మాణిభద్రుఁడు మొదలగు గుహ్యకజాతి అనఁగా యక్షులను దేవతావిశేషము చూ, దేవతాభేదము, 2 గుహ్యకుఁడను పేరిఁటివాఁడు

గుహ్యకేశ్వరుఁడు సం వి. అ పుం. కుబేరుఁడు చూ, శ్రీదుఁడు

గుహ్యగురువు సం. వి ఉ. పుం చూ, శివుఁడు.

గుహ్యతంత్రము అం శివప్రోక్తములగు చతుష్షష్టి తంత్రములు అఱువదినాలుగింటిలో నొకటి: చూ, తంత్రములు

గుహ్యనిష్యందము సం వి అ. పుం. ఉచ్చ చూ, మూత్రము

గుహ్యపుష్పము సం వి అ పుం చూ, రావి*

గుహ్యబీజము సం వి అ పుం చిప్పగడ్డి* చూ, తృణము 1

గుహ్యభాషితము. సం. వి అ. న. 1 మంత్రము. చూ, మంత్రము 1, 2 గుప్తమైనది (మాట). చూ, శబ్దము 2

గుహ్యము. సం వి అ. న 1 ఏకాంతము చూ, రహస్యము 1, 2 పురీషమార్గము. చూ, ముడ్డి, 3 ఆఁడుగుఱి చూ, భగము 12. 4 స్త్రీపురుషులగుఱి చూ, భగము 12. పుం, న, (అనికొందఱు) 5. కమఠము. చూ, తాఁబేలు.

పుం. 6: చూ, హుంకారము, 7. నెపము చూ, వ్యాజము. 1, విణ 8. దాఁచఁదగినది చూ, రహస్యము 3

గుళిక. సం వి. ఆ స్త్రీ = గుళిగ పాదరసపు టుండ. చూ, ఫూస

గుళిగ. వై వి =గుళిక. —వై—

గుళుచ్ఛము. సం వి అ పుం =గుత్తి చూ, పూగుత్తి.

గుళుత్సకము సం వి అ పుం = —వై—

గుళుత్సము. సం వి అ. పుం = —వై—

గుళూచి. సం వి.ఈ స్త్రీ చూ, రూ-గులూచి

గుళ్లు దే వి. బ. కుందెనగుడియను బాలక్రీడ, చూ బాలక్రీడ వా 2. దేవాలయములు "గుళ్లు గోపురములు."

గూ

గూండ్రు. దే వి. గుడ్లగూబ కూఁత చూ, స్వరము 2.

గూండ్రించు దే అ. క్రి 1. (గుడ్లగూబ) కూయు చూ శబ్దించు, 2 (కడుపు) త్రిప్పు రూ-గుండ్రించు చూ, త్రిప్పు

గూఁటి వై. వి =ఘూటీ-ఘృష్టి. చూ,సూకరము

గూఁటిగువ్వ దే వి (గూఁడు + గువ్వ) ఈఁకలు రాల్చిన పక్షి చూ, పక్షి.

గూఁడు వై. వి. =కులాయ 1. నీడము చూ, సదనము. 1, 2 గోడయందు దీపముంచుట కేర్పఱిచినచోటు చూ, అరగూఁడు, 3 (పావురములు చిలుకలు లోనగునవియుండు) పంజరము చూ, పంజరము, 4. ఒకగుడిసె చూ, సదనము. 1. (ఈనాలుగర్థములును దేశ్యములని శబ్దరత్నాకరము), వా వి. 5 (బండి)గూఁడు.

గూఁడుకానుపు దే వి నీడోద్భవము అచ్చ, సుం, కాం, 57. చూ, పక్షి.

గూఁడుబండి దే. వి చాఁప కట్టినబండి చూ, శకటము 1.

గూటము వై వి. రూ- గూటాము = కూట. 1 గుంజె చూ, స్తంభము 1, 2 మేకు చూ, శూలము, 3 వడ్లవాని యొకానొక కొఱముట్టు రూ-గూటాము, 4 కుబుసము చూ, సీదగము 3

గూటాము వై వి. = —వై.—

గూడ దే వి 1 జెమ్మగూడ చూ, వారిత్ర, 2 వెదురుల తిరుగుడి తాటాకుల బుట్ట చూ, తిరుపగూడ 3 నీళ్లు చల్లెడు వెదురుబుట్ట చూ, సజ్జ 1, 4 పూవులులోనగునవియుంచెడు బుట్ట: చూ, సజ్జ 1, 5 మత్స్యములనుబట్టెడి యొకానొక సాధనము చూ, వల 1, 6. త్రాగుట కుపయోగమైన దొప్ప చూ, పాత్రము 6, 7 వెదురుపేళ్లతోఁ జేయఁబడు కోణాకృతి గల బుట్ట (నీరుతోడు సాధనము.) చూ సజ్జ 1.

గూడకట్టు దే వి. కచ్చములేక కట్టిన దోవతియడ్డకట్టు.

గూడచాఁప. వా వి గూడ. చూ, వారిత్ర.

గూడపాల దే వి చూ, శారిబ* (దూడపాల అని కొందఱు)

గూడబాతు దే వి. 1 ఒకరకము కొంగ చూ, బకము 2 ఒకరకము బాతు చూ, శరారి

గూదము. సం.వి అ పుం చూ రూ-గుదము 1

గూడారము వై. వి =గుడాలయ చూ, రూ-గుడారము

గూడారు వై వి. = —వై—

గూడెము దే వి (రూ- గోడెము - గోడెము - గుడెము) కొండవాన నాశ్రయించి యుండెడి బోయపల్లె అచ్చ బాల, కాం. 13 పీఠిక: చూ, రూ-గుడెము

గూఢజుఁడు సం వి. అ. పుం భార్యయందు తనచేఁ దెలియకుండ అన్యమగనికిఁ బుట్టిన

కొడుకు చూ, పుత్రుఁడు. 1. (చూ, గూఢోత్పన్నుఁడు).

గూఢనీడము. సం. వి. అ. పుం. కొటుకపిట్ట చూ, పిచ్చుక.

గూఢపత్రి. సం వి. ఆ స్త్రీ చూ, భూమ్యాలకి*

గూఢపత్రము. సం. వి. అ. పుం చూ, వెణుతురు*.

గూఢపథము సం వి అ పుం అంతఃకరణము చూ, హృదయము 2

గూఢపాకి. సం. వి ఈ స్త్రీ చూ శ్రీతాళము*

గూఢపాత్తు సం వి త్ పుం కానరాని కాళ్లది, పాము. చూ, సర్పము

గూఢపురుషుఁడు సం. వి అ పుం చూ, వేగువాఁడు

గూఢపుష్పకము. సం. వి అ పుం బ చూ, సెనగలు.

గూఢపుష్పము సం వి అ పుం చూ, వకుళము.

గూఢఫలము. సం వి. అ పుం బదరి*: చూ, రేఁగు 1

గూఢమణి. సం వి ఇ స్త్రీ చూ, బాలికాక్రీడ

గూఢమార్గము సం వి అ పుం భూవోంతరమార్గము చూ, మార్గము 1

గూఢము సం వి. అ న =గుట్టు 1 ఏకాంతము చూ రహస్యము 2 స్త్రీపురుషుల గుటి చూ, భగము, 12, 3 అమేధ్యము చూ, గూథము, 1, విణ 4. దాఁచఁబడినది చూ, రహస్యము 3 (దాఁగియున్నది అని కొందఱు)

గూఢముష్కము. సం. వి. అ పుం. ఏనుఁగు చూ, హస్తి.

గూఢమైథునము. సం. వి. అ. పుం. కాకి చూ, వాయసము.

గూఢవర్చస్కము. సం. వి అ న. పురీషము. చూ, మలము 1.

గూఢవర్చస్సు సం వి స్ పుం. కప్ప చూ, మండూకము.

గూఢశల్లిక సం. వి ఆ స్త్రీ చూ, మహిళయ మళపత్రిక

గూఢసాక్షి సం విణ. (న్ ఇ న్) = గుట్టుసాకిరి (కృతసాక్షులేవురిలో నొకఁడు). చూ, కృతసాక్షులు (చూ, గూఢుఁడు)

గూఢాంగము సం వి. అ పుం చూ, తాఁబేలు.

గూఢాంఘ్రి సం. వి. ఇ పుం పాము చూ, సర్పము

గూఢార్థకము అం. పదదోషములు పసునేడింటిలో నొకటి చూ, పదదోషములు

గూఢార్థము అం కావ్యదోషములలో నొకటి (అర్థము వెల్లడికానిది) చూ, కావ్యదోషములు

గూఢుఁడు. అం 1. కృతసాక్షులేవురిలో నొకఁడు చూ, కృతసాక్షులు 2 సాక్షులు పదునొకండుగురిలో నొకఁడు చూ, సాక్షులు.

గూఢోక్తి అం. గూఢోక్త్యలంకారము అర్థాలంకారములు నూటెంటిలో నొకటి ఒకరిని గూర్చినది వేఱొకని సంగతిగా సూచించునట్లు వర్ణించుట ఉదా-"ఒరులచేను నీవు మేయఁదగునె అదె క్షేత్రస్వామి వచ్చుచున్నాఁడు వృషభ నివ్వలఁ బొమ్ము" చూ, అలంకారము. 3

గూఢోత్తరము. అం —పై—

గూఢోత్పన్నుఁడు సం వి. అ. పుం చూ, గూఢజుఁడు.

గూద. వా. వి. 1: చూ, దూ-గుడ్డ, 2 జొటీన పేరిగు. "గూదదిగినది."

గూథము. సం వి అ న. (పుం, న. అని కొందఱు) పురీషము: చూ, మలము, 1.

గూథలక్ష్మము. సం. వి అ. పుం ఒకానొక పక్షి చూ, పక్షి.

గూన దే వి పెద్దకుండ చూ, భాండము. 3

గూనము. సం విణ విసర్జింపఁబడిన మలాదులు (చూ, గూథము.)

గూనివాఁడు దే విణ. (గూను + వాఁడు) కుబ్జుఁడు చూ, వామనుఁడు

గూను దే వి 1 నడుమువంగిన వంపు, 2 కుబుచేదనము చూ పొఱడు

గూనుఁడు. సం విణ చూ విసర్గుఁడు (వాచక)

గూనుగిల్లు దే అ క్రి చూ, గూఱగావోవు.

గూబ వై వి 1 =ఘూకః రూ-గుబ చూ, పకిసంపుఁ బులుఁగు, దే వి 2 చూ, చెవి గూబ. 1

గూఁటతడ దే వి చూ, మహాబల*

గూబరి దే వి చూ, మాదిగ ఆం, భా, ద్వి శూ 289

గూరణము సం వి అ న చూ, రూ-గురణము

గూవనాలు దే వి బ బాలక్రీడ వి, పు 7 ఆ 202

గూవాకము. సం వి అ పుం చూ రూ-గువాకము

గూహనము సం వి అ. న ?, దాఁచుట

గూహనాలింగనము అం ఆలింగనములు పదునాలుగింటిలో నొకటి చూ, ఆలింగనములు

గృ

గృంజనము సం. వి. అ. న 1. విషము తిన్న పశువుయొక్క మాంసము, పొడిగినమాంసము (లేక) విషముపూసిన ఆయుధముచేఁ జంపఁబడిన పశుమాంసము (అని కొందఱు) చూ, మాంసము, పుం 2. తెల్లఉల్లి *. చూ, వెల్లుల్లి, 3 కారుముసగ * చూ, క్రుముప్పు.1; 4 =గురిజె గురిగింజె * చూ. ముల్లంగి

గృండీకము సం. వి అ. పుం పెద్దనక్క: చూ, సృగాలము

గృత్సుఁడు. సం వి అ. పుం చూ, మన్మథుఁడు

గృత్స్నుఁడు సం వి అ. పుం. వేదాంగములాతిఁటితోఁ గూడ వేదముఁజదివినవాఁడు చూ, బ్రాహ్మణుఁడు

గృధువు సం వి ఉ పుం 1 చూ, మన్మథుఁడు, 2 ఆసగలాఁడు చూ, లుబ్ధుఁడు 2, ఊ పుం 3 చూ, బుది

గృష్ణుత సం వి ఆ స్త్రీ అనురాగము చూ, స్నేహము 1

గృధ్నువు సం విణ ఉ చూ, గర్ధనుఁడు 1-2

గృధ్రంఖ. సం వి ఆ. స్త్రీ. ఉప్పి * చూ, లవణి

గృధ్రంఖి సం వి ఈ. స్త్రీ కలము, కోలి*

గృధ్రపత్రి సం వి ఆ స్త్రీ. చూ, పొగాకు

గృధ్రఫల సం వి ఆ స్త్రీ చూ, గృధ్రనఖి*

గృధ్రము సం వి అ పుం 1 =గద్ద చూ, దాక్షాయ్యము, విణ 2 చూ, లోభి

గృధ్రరాజము సం వి అ పుం చూ, హరి వాహనుఁడు.

గృధ్రవక్త్రి సం వి ఆ స్త్రీ చూ, గృధ్ర నఖి *

గృధ్రశీర్షి సం వి ఈ స్త్రీ 1 వృక్షాగ్రము చూ, సుద 3, 2. పద్మకేసరము. చూ, పక్ష్మము 4

గృధ్రనఖి సం వి. ఈ స్త్రీ చూ, గృధ్ర నఖి *.

గృధ్రసి సం వి ఈ స్త్రీ =కిరుదెస. దొండి లోని వాతము చూ, రోగము. 1.

గృధ్రిహాల. సం. వి. ఆ. స్త్రీ. చూ, గృధ్రినఖ*.

గృధ్రాక్షి. సం. వి. ఈ. స్త్రీ. చూ, గృధ్రిపత్రి*

గృధ్రాణి. సం. వి. ఈ. స్త్రీ. —పై—

గృష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఒకతూరి యీనిన యావు చూ, ధేనువు, 2 పాఁచితీఁగె* చూ, శైవలము, పుం. 3 పంది చూ, సూకరము, విణ. 4 చూ, అవష్టబ్ధము

గృష్ణి. సం. వి. ఇ. పుం. 1 చూ, పాషండుఁడు 2 పండుఁడు చూ, సొవిదల్లుఁడు.

గృహ. అం. చేతనరత్నములు తొమ్మిదింటిలో నొకటి చూ, చేతనరత్నములు.

గృహకచ్ఛపము. సం. వి. అ. న. (నూఱెడు) సన్నికల్లు. తిరుగలి (అని కొందఱు). చూ, రాయి

గృహకన్య. సం. వి. ఆ. స్త్రీ. చూ, కలబంద*

గృహకపోతము. సం. వి. అ. పుం. చూ, పావురము.

గృహకాండము. సం. వి. అ. పుం. గజపిప్పలి* చూ, పిప్పలి 1

గృహకారి. సం. వి. న్. పుం. ఒకానొక పుఱుగు చూ, పురుగు

గృహగోధ. సం. వి. ఆ. స్త్రీ. చూ, బల్లి

గృహగోధిక. సం. వి. ఆ. స్త్రీ. —పై—

గృహగోలిక. సం. వి. ఆ. స్త్రీ. —పై—

గృహణి. సం. వి. ఈ. స్త్రీ. చూ, శుక్తము 1

గృహతటి. సం. వి. ఈ. స్త్రీ. వీధి బజాఱు (అని కొందఱు) చూ, మార్గము. 1

గృహదాహకుఁడు. అం. ఇంటు నిప్పిడువాఁడు ఆతతాయిలు ఆఱుగురిలో నొకఁడు చూ, ఆతతాయి. 2

గృహదీపికాన్యాయము. పా. ఇంటు దీపమున్న ధ్యూఢల నిల్లంతయుఁ బ్రకాశింపఁజేయురీతి.

గృహదుశ్చరితము. అం. ప్రకాశింపఁజేయఁ గూడని పదికర్మములలో నొకటి చూ, ప్రకాశింపఁజేయఁగూడనివి.

గృహదేవత. సం. వి. ఆ. స్త్రీ. గృహదైవము, ఇష్టదేవత, కులదేవత, (తె. ప) -ఇలువేలుపు.

గృహదైవము. సం. వి. అ. పుం. —పై—

గృహద్రుమము. సం. వి. అ. పుం. 1 చూ, సాలతేఁకు*, 2 పినగుమ్ముడు, తేఁకు* చూ, మహాఫలము, 3 పెద్దటేఁకు* చూ, శాకోటము

గృహధూమము. సం. వి. అ. పుం. చూ, పొగ.

గృహనాశనము. సం. వి. అ. పుం. చూ, పావురము

గృహనీడము. సం. వి. అ. పుం. చూ, పిచ్చుక.

గృహపతి. సం. వి. ఇ. పుం. 1 గృహస్థుఁడు, గృహవిత్తుఁడు, నిత్యాగ్నిహోత్రి) (అని కొందఱు) చూ, యజమానుఁడు, 2 పెగ్గడ. చూ, మంత్రి 1, 3 సదాదాత చూ, సత్రి, 4 తపాలో కొగితము తెచ్చెడువాఁడు (పోస్టుమేన్) చూ, వేగువాఁడు

గృహపోతకము. సం. వి. అ. పుం. ఇల్లు, వాస్తువు. చూ, సదనము 1

గృహబద్ధమార్జాలన్యాయము. పా. కలబంద యింట్లోఁగట్టిన పెరుఁగను పెరుఁగదు చావను చావదు అను విధము (పెరుఁగునని కొందఱు)

గృహబలిప్రియము. సం. వి. అ. పుం. కొంగ. చూ, బకము

గృహబలిభుక్కు. సం. వి. జ్. పుం. 1 చూ, పిచ్చుక, 2 కొంగ చూ, బకము, 3 కాకి చూ, వాయసము

గృహభూదారము. సం. వి. అ. పుం. పందికొక్కు చూ, మూషికము.

గృహమణి. సం. వి. ఇ. స్త్రీ. దివ్వె చూ, స్నేహాశము.

గృహమాచిక. సం. వి. ఆ స్త్రీ చూ, సకినంపుఁ బులుఁగు

గృహమార్జాలన్యాయము పా. బయటనున్నను నేనుంగునకుఁగల గౌరవము ఇంటనున్నను పిల్లికి లేదనువిధము

గృహము సం. వి అ న 1 =గీము ఇల్లు చూ, సదనము 1, 2 పెండ్లాము "జాయాతు గృహిణీ గృహమ్" అని హలాయుధనిఘంటువు (ఇది యీరెండర్థములయందును పుంలింగమునగును. అప్పుడు బహువచనాంతము) చూ, భార్య, అం 3. దానములు పదునాఱింటిలో నొకటి: చూ, దానములు, 2 మహాదానములు పదునాఱింటిలో నొకటి చూ, మహాదానములు

గృహమృగము సం. వి అ పుం కుక్క చూ, శునకము

గృహమేధి. సం వి న్ పుం: చూ, రూ-గృహస్థు

గృహయాప్యుఁడు సం వి అ పుం —పై—

గృహయాలువు సం. విణ ఉ గృహీత చూ, గ్రాహకుఁడు (గృహయాళువు అని కొందఱు)

గృహస్థు సం వి అ పుం =గేస్తు గ్రిస్తు. రూ గృహస్థుఁడు భార్యను పరిగ్రహించి ధర్మార్థకామములను నడపుచు వేదపారము వైశ్వదేవాగ్నిహోమము అతిథిపూజ పితృతర్పణము భూతబలియు ననెడు పంచయజ్ఞములను జేయుచు ప్రవర్తించువాఁడు ఇలువేలుపు చూ, యజమానుఁడు

గృహస్థుఁడు సం. వి. అ పుం —పై—

గృహస్థధర్మము సం. వి. అ పుం చూ, ఇంటి పట్టు.

గృహస్థూణము. సం. వి అ. న. నిట్రాడు చూ, స్తంభము. 1.

గృహాంతరము సం వి అ. న మూఁడుత్రోవలు కలిసిన త్రోవ. చూ, మార్గము 1

గృహాక్షము. సం. వి అ న. కిటికి చూ, వాతాయనము

గృహాగతుఁడు. సం. వి. అ. పుం అతిథి చూ, విందు 4

గృహాధిపుఁడు సం. వి అ పుం చూ, గృహస్థు.

గృహామ్లము సం. వి అ. న పులిగడుగు చూ, శుక్తము 1.

గృహాయనికుఁడు. సం వి అ పుం: చూ, గృహస్థు

గృహారామము. సం. వి. అ. పుం. ఇంటితోఁట చూ, వనము. 2

గృహాళిక సం. వి ఆ. స్త్రీ చూ, బల్లి.

గృహావగ్రహణి. సం. వి. ఈ. స్త్రీ గడప చూ, దేహళి.

గృహాశయ సం. వి ఆ స్త్రీ. చూ, తాంబూలి*.

గృహాశ్మ. సం వి. న్. పుం (నూఱెడు) సన్నెకల్లు తిరుగలి (అని కొందఱు) చూ, రాయి

గృహి. సం వి న్. పుం చూ, గృహస్థు.

గృహిణి సం వి ఈ స్త్రీ. 1. పెండ్లాము. చూ, భార్య, 2 ఎఱ్ఱతుమ్మెద చూ, భ్రమరము, 3 కణుఁగుఱుఁగ చూ, మక్షిక, 4: చూ, గృహామ్లము

గృహీత సం. విణ ఋ చూ, గృహయాలువు

గృహీతము సం. విణ. 1 గ్రహింపఁబడినది చూ, స్వీకృతము, 2 అందుబడి. చూ ప్రాప్తము.1, 3 తెలియఁబడినది, చూ. వ్యక్తము, 4. ధరింపఁబడినది చూ, హితము 2

గృహీతి సం వి ఇ స్త్రీ. (గ్రహింపఁజాలిన) బుద్ధి: చూ బుద్ధి

గృహైకదేశము సం. వి అ పుం. ఇంటిచోఁపా: చూ, సదనము 1.

గృహోదకము. సం వి అ. న. చూ, గృహామ్లము.

గృహోలిక. సం. వి ఆ స్త్రీ: చూ, బల్లి.

గృహ్యా సం వి ఆ స్త్రీ చూ, రూ-గుహ్యా.

గృహ్యకము. సం. వి. అ పుం. 1. పెంపుడు

మృగము లోనగునది చూ, దీపము, విణ
2. ఒకరివశమునన్నది. చూ, పరాధీనము.

గృహ్యాము సం వి. అ. న. 1 కర్మబోధక గ్రంథము చూ, పుస్తకము. పుం 2 పెంపుడు మృగము లోనగునది చూ, దీపము 3 గోడుగు గడ్డి* చూ, తృణము 1, 4 పేట చూ, గుహ్యా. విణ 5. లోబడినది చూ, వశము, 6. ఒకరి వశమునన్నది చూ, పరాధీనము.

గె

గెంగెట దే. వి చూ, రూ-కెంగట.

గెంజి. వా. వి: చూ, రూ-గంజి "కాసంత గెంజి తాగితిని" (హీనజాతుల వాడుక)

గెంజాయి. వై వి.=కలంజ* చూ, గంజా 1.

గెంటసము. దే. వి కట్టైవిరుపుమాట వసు 4, ఆ 44 చూ, శబ్దము. 2

గెంటించు. దే. అ క్రి 1. చలించు చూ, సలించు, వా. 2 (మెడపట్టి) త్రోయించు

గెంటు దే వి. 1. చలనము. కళా 3, ఆ 45 చూ, లోలము, అ. క్రి. 2 చలించు. హరిశ్చ 3, ఆ 12: చూ, సలించు, 3. తొలగు చూ, విరియు. 5, స. క్రి 4. త్రోయు చూ, నిషేధించు, 5 పచేరించు. కై 5, ఆ 11 చూ, ప్రయోగించు 2.

గెంటుట. వా వి త్రోపుడు చూ, నిషేధము.

గెంటువడు. ద్వ అ. క్రి (గెంటు + పడు) తర్క-. కై 8, ఆ 105: చూ, మిడివోవు.

గెంటెము. దే. వి: 1 జెంట నేతబట్ట. రూ-గింటెము. స్వా 5, ఆ 14: చూ, వస్త్రము, 2. దట్టము: చూ, సాంద్రము

గెండ. వై.వి 1=గండక-గడిక. చేపపిల్ల చూ, మత్స్యము. 1. 2. పౌరుషము చూ, శక్తి 1

గెండకము వై వి. = —పై—

గెండె వై వి= చూ, రూ-గెండ 1

గెగ్గలు దే వి గేలి చూ, పరిహాసము (అప)

గెచ్చె వా వి చూ, రూ-గచ్చె ఆం. భా. ద్వి. 49

గెజ్జె దే వి ఒకరకము చేప చూ, మత్స్యము 1.

గెట్టె. దే వి. గుత్తుపుడెక్క చూ, వింఖము

గెడ. దే వి 1. దగ్గఱ స్వా 5 ఆ 14 చూ, సమీపము; 2 జేత: చూ, సంగడి 5, 3 వేటకుడగిన యొకానొక సాధనము: చూ, బాణము 1, వై వి = కొండ. రూ-గడ 4 నిడుపాటికోల చూ, స్తంభము 1, 5 కంబము చూ, స్తంభము. 1, 6 వెదరు చూ, వేణువు, 7 ఓడకంబము (పడవతోయుపుడు) గడ (అని కొందఱు) చూ, స్తంభము 1 (వాడుక)

గెడ్డ వై వి = చూ, రూ-గడ్డ (వాడుక.)

గెడ్డము వై వి = చూ, రూ-గడ్డము (వాడుక.)

గెనయు. దే అ. క్రి పుష్టియగు చూ, పోషించు.

గెనసు దే వి చూ, రూ-గునుసు *

గెనుసు వా వి. —పై—

గెనుసుదుంప వా వి —పై—* ఉరలగడ్డ, గెనసు-రూ-గెనుసు-గెనుసుదుంప, (సంప)-అలుకము, అలుక-రూ-ఆలూవు, (సం స్కృ.

గెబ్బ పై వి 1=గ్రాసము చూ, హంకోరము. స క్రి 2 అపహరించు విజ 1, ఆ 150 చూ, ముచ్చిలించు. 3 గ్రహించు చూ, ప్రాపించు

గెఱ. దే వి గీత. భాగ. 1, స్కం 515 చూ, రేఖ 3

గెల. వై వి. = గుళుచ్ఛ. రూ-గొల (పూల యొక్కయు, కాయలయొక్కయు, పండ్ల యొక్కయు) గొల. చూ, పూగుత్తి (దేశ్యమని శబ్దరత్నాకరము.)

గెలివి. దే వి. 1. రూ-గెలివిడి: చూ, సంతోషము, 2 చూ, వికాసము.

గెలివికాఁడు. దే. వి. 1. చూ, సౌందర్యవంతుఁడు, 2 చూ హృష్టుఁడు

గెలివిడి దే వి 1: చూ, రూ- గెలివి 1, 2 రూ-గెల్విడి గెలుపు చూ, విజయము 1

గెలుచు దే అ క్రి 1 పోవు' చూ, వెళ్లు. 3 ఆం. పే 9. 2 పుష్పు చూ, పుష్పించు, స. క్రి 3 జయించు' చూ, విజయమునొందు

గెలుపము దే వి చూ, విజయము, 1

గెలుపు. దే. వి (రూ-గెల్పు- గెలివిడి-గెల్విడి-గెలుపము) —పై—

గెలుపుకాఁడు. దే విణ. 'మేలుచేయు' చూ విజయి

గెలుపుకొను దే స. క్రి చూ, గెలుచు. 3.

గెలుపుపేరుగలాఁడు దే వి పార్థుఁడు సాం దే. 16 చూ, విజయుఁడు. 1.

గెలుపుబాసయొడయఁడు. ద్వ వి. —పై— వేం. ఆం 19

గెలువము దే. వి. 1 చూ, రూ-గెలుపు, వా. వి 2 (వ్యతిరేకమంను) జయము పొందనేరము. "పందెము గెలువము."

గెల్పు దే వి చూ, రూ-గెలుపు

గెల్పుకొను. దే స క్రి చూ, రూ-గెలుపుకొను అచ్చ సుం కాం 160

గెల్లి దే వి ఉప్పుడుప్ప చూ, లవణము 1

గెల్లు వై. వి కలకలము చూ, స్వరము 2

గెల్విడి దే. వి చూ, రూ- గెలివిడి

గే

గేండుకము సం. వి. అ. పుం. చెండు చూ బంతి 3

గేండువు సం వి ఉ పుం. —పై—

గేండూకము. సం. వి అ. పుం. —పై—

గేంచుకము సం. వి. అ. పుం చూ, రూ-గేండుకము.

గేడెకాళ్లవాఁడు. దే విణ. చూ, కొంగకాళ్లవాఁడు

గేదంగి. వై వి. = కేతకి. రూ-గేదఁగి, పచ్చపూ మొఁగలి* (ఇది శివపూజకనర్హము): చూ, మొగలి.

గేదఁగి వై వి.= —పై—

గేదె దే వి 1. పొట్టిబఱ్ఱె' చూ, మహిషి; 2. బఱ్ఱె చూ, మహిషి

గేదెచెలప. దే. వి. మూఁడేండ్ల ఎనుపదూడ చూ, మహిషి

గేయము. సం. వి. అ. న. పాట, చూ, స్వరము 2, విణ 2. పాడఁదగినది' చూ, సంగీతము, 3 పాడునది చూ, సంగీతము.

గేయుఁడు. సం విణ. గానముచేయువాఁడు చూ, సీకారి.

గేరంజనము. సం. వి. అ. పుం. = ః చూ, కేరజము.

గేలి వై. వి = కేళి' చూ, పరిహాసము.

గేలికొట్టు ద్వ స. క్రి రూ-గేలికొను. పరిహసించు చూ, వెక్కిరించు 3.

గేలికొను ద్వ స క్రి. —పై—

గేష్ణువు సం. వి ఉ పుం. 1 చూ, గేయుఁడు' 2 నటుగుఁడు చూ, శైలూషుఁడు.

గేస్తు. వై వి = గృహస్థు' రూ-గేస్తుడు చూ, గృహస్థు

గేస్తుఁడు వై వి = —పై—

గేస్తురాలు ద్వ వి (గేస్తు+ఆలు) ఇల్లాలు చూ భార్య.

గేహము. సం వి అ పుం, న 1 =గీము. ఇల్లు చూ, సదనము. 1, న 2 పెండ్లాము చూ, భార్య

గేహావర్ణము సం వి. అ పుం. ఎఱ్ఱనిగుఱ్ఱము: చూ, హయము

గేహాళి. సం. వి. ఈ. స్త్రీ గడప. చూ, దేహాళి

గేహి. సం వి. న్. పుం చూ, గృహస్థు

గేహేనర్ది. సం విణ న్ ఇంటిలోనుండి ప్రగల్భోక్తులు పలుకువాఁడు చూ, వక్త 1.

గేహేశూరన్యాయము. పా ఇంట్లో డంబములు కొట్టువాఁడే పనికిఁ బనికిరాఁడను విధము.

గేహేశూరుఁడు. సం. వి అ. పుం చూ గేహేనర్ది.

గై

గైంధార బ్రాహ్మణులు పా చూ, కర్పూరి సెబ్రాహ్మణులు. (చూ, బ్రాహ్మణులు.)

గైతి సం వి ఈ స్త్రీ 1 సామవేదము: చూ, వేదము (చూ, ఉపవిద్యలు); 2 చూ, స్వర్గము.

గైతాల. పా నేపాళ గేళపు బ్రాహ్మణులలో నొక్క తెగ వారు చూ, బ్రాహ్మణులు.

గైరమ్మ వా. వై వి = గౌరి. రూ-గవరమ్మ "గైరమ్మసంబరము" చూ, పార్వతి 1

గైరి సం వి ఈ స్త్రీ నేలపిప్పలి* చూ శకులాదని 2

గైరికము సం వి. అ న జేగురురాయి: చూ రాయి 2 కాకిబంగారము చూ, బేడ, 3. బంగారు చూ, లోహము 1

గైరికాక్షము. సం. వి అ. పుం. జలమధూకము* చూ, మధూకము

గైరికుఁడు సం. వి. అ. పుం 1. చూ, కిరాతుఁడు 2. గానవిద్యావిశారదుఁడు. చూ సీకారి.

గైరేయకము సం వి అ పుం: చూ, కారుపోఁక*

గైరేయము సం. వి. అ. న చూ, సిలాజిత్తు.

గొ

గొ దే అవ్య. చూపుటయందువచ్చును. "అదిగో, ఇదిగో." మొ

గొంగ. దే వి చూ, శత్రువు

గొంగడి వై వి = కంబళి చూ, రూ-గొంగళి (దేశ్యని శబ్దరత్నాకరము)

గొంగడికాఁడు. దే వి ఒకానొకపక్షి చూ, పక్షి

గొంగడిపురుగు. వై. వి చూ కంబళిపురుగు.

గొంగళి. వై వి= చూ, రూ-గొంగడి (దే అని శ ర)

గొంగళ్లినేయువాఁడు. ద్వ వి చూ, అజాజీవుఁడు 2.

గొంజె దే వి రూ-గొడ్డు-గొడ్డురాలు-గొడ్రాలు. ఆం, భా ద్వి వై. 263 చూ, వంధ్య. (చూ, స్త్రీ.)

గొంటరి దే విణ (గొంటు + అరి) కుత్సితుఁడు, కఠినుఁడు (అనికొందఱు) శశాం 2, ఆ 116. చూ వ్యాధుఁడు. 2 (స్వార్థమున అరి)

గొంటి దే విణ మిష్టురాలు చూ, వెంబర (చూ, స్త్రీ)

గొంటు గే విణ. 1 దుష్టుఁడు స్వా 4, ఆ 14 చూ, వ్యాధుఁడు 2, వై వి; 2 =పురుషః కుత్సితుఁడు చూ, వ్యాధుఁడు 2; 3 =పుంరః కుత్సితము చూ, హీనము 1, 4, బందలేనివక్క చూ, పోఁక

గొంటుకాఁడు ద్వ విణ కఠినుఁడు. "గొంటుకాఁడు మువ్వగోపాలరాయఁడు" క్షేత్రయ. (స్వార్థమున కాఁడు) చూ, వ్యాధుఁడు 2

గొంటుపోఁక. వై వి చూ, గొంటు 4

గొంట్రి. దే వి. సీతానివృత్తి చూ లాంగలము 1.

గొండాట. వా. వి (ఊపిరితిప్పుకొనుటకైనను తీఱిక లేనంత) పని. చూ, గోఁజాట.

గొండిలి వై. వి. = క్రీడ రూ-గొండి-గొండ్లి 1. కుండలాకార నృత్యము చూ, వ్యంజకము. 1; 2. ఆట, నృత్యము చూ, వ్యంజకము 1, 3. క్రీడ చూ, విలాసము. 1, 4 నర్తకి చూ, శైలూషి

గొండీలు. వై వి. బ ఒకానొక నటి చూ, నమస్కారము.

గొండెము. దే. వి. తలుపుచిలుకు రూ-గొండ్లెము- గొళ్లెము- గొళ్ళెము. అచ్చ బాల, కాం 21 చూ, విష్కంభము 2

గొండ్లి. వై. వి.= చూ, రూ-గొండిలి (నృత్యము -వసు 1, అ 104)

గొండ్లెము. దే వి చూ, రూ-గొండెము.

గొంతి వై వి =కుంతి రూ-గోతి 1 పాండురాజుభార్య చూ, కుంతి. 1, 2. ఆఁడుది చూ, స్త్రీ

గొంతు. వై. వి. 1.=కంఠము. రూ-గొంతుక చూ, మెడ (దేశ్యమని శబ్దరత్నాకరము), 2 కంఠధ్వని "నీగొంతువిని వచ్చితిని" మా, స్వరము. 2, 3 కుక్కుటాసనము "గొంతు కూర్చున్నాఁడు." (మా. కుక్కుటము. 9) చూ, ఆసనములు.

గొంతుక వై వి =కంఠము. —వై.— (దేశ్యమని శబ్దరత్నాకరము) (కంఠధ్వని —"నీవు అంతగొంతుక యెందుకు")

గొంతుకపోఁక ద్వ వి గొంతుముడి మా, ముడి 5

గొంతుమాలు. దే వి. మల్లశాస్త్రము నందలి విన్నాణములు ముప్పదిరెండింటిలో నొకటి చూ, విన్నాణములు.

గొంతుముడి దే. వి కంఠమణి చూ, ముడి 5

గొంటెమకోర్కెలు జా. అలభ్యమైన కోర్కెలు. "కొసరి గొంటెమ కోరికల్ గోరనేని" పాండు. 4, అ 165.

గొంటెమగోరు. దే. వి (గొంటెమ + కోరు). చూ, లంజెసవరము* (లంజెసవరము - సవరత్రితెగసమూలముచితుకఁగొట్టిన 'కార్బన్ డైసల్ఫైడ్, వాసనవేయును దీనితో ప్రిపారణితైలము చేయుదురు)

గొంటెమ్మ. జా. వి (పంచమజాతివారుపూజించు) ఒకానొక గ్రామదేవత చూ, మహాలక్ష్మి. 3. (గొంతేనమ్మ - గొంతేలమ్మ అనియు నందురు)

గొంది. దే వి 1 మూల చూ, విదిక్కు, 2 పర్వతముయొక్క అత్యల్పకోణము చూ విదిక్కు.

గొండ్లి వై. వి=రూ-గొండ్లి చూ, రూ-గొండిలి. (శు పా.)

గొగ్గి దే వి 1. కిరీటము ఆం, భా ద్వి 204 చూ, సీసకము 1, 2 అరమ్యమౌక్తికము: చూ, రత్నము. 1, విణ 3 ఎచ్చుతక్కువైనది "గొగ్గిపండ్లు" ము చూ, కొక్కి

గొగ్గిటు దే వి బర్బరత్వము

గొగ్గిపండ్లవాఁడు దే.వి చూ, మిడిపండ్లవాఁడు. ఆం, భా ద్వి. 121

గొజ్జంగ. వై వి =కుబ్జిక పన్నీరుపూలచెటు (అనివార్యక)* కళా 5, అ 249 రూ-గొజ్జెంగి- గొజ్జెగి- గొజ్జెఁగ- గొజ్జిఁగ-గోజంగి- గోజఁగి, (సం ప) —కంటకార్యము కుబ్జిక.

గొజ్జఁగ వై వి =—వై —

గొజెంగి వై వి =—వై.—

గొజు దే వి ఇగిరిన పులుసుకూర లేనగునది (ఆం పద. పా)

గొజ్జెంగి వై వి= చూ, రూ-గొజ్జంగ. ఆం భా. ద్వి 52

గొజ్జెగినీరు వై. వి. పన్నీరు చూ, సలిలము.

గొజ్జెగిపువ్వు వై వి చూ, పన్నీరుపువ్వు

గొజ్జెగ వై వి = చూ, గొజ్జంగ. స్వా 3, అ. 84.

గొజ్జంగివాలు. ద్వ వి. ఒకరకము వడ్లు చూ, ధాన్యము

గొటగొట దే వి గొండ్రించుట లోనగువాని యందగు ధ్వన్యనుకరణము సా. 1, ఆ 68 చూ, హుహూహూ

గొట్టము. దే. వి. చూ, ఊఁదుఁగోవి

గొట్టాలమ్మ. వా వి కలరాదేవత. చూ, మహాలక్ష్మి. 3.

గొట్టి. దే వి చూ, నమ్మకుంపు*.

గొట్టికాండ్రు. దే వి. బ. చూ, వేగువాఁడు

గొట్టు. దే వి 1 చూ, శత్రువు రా, వి 3, ఆ 8, 2 చూ, వ్యళీకము 2, విణ. 3 కఠినము చూ, బెడిదము, 4 దుర్లభము చూ, వెక్కసము. 3, 5 చెడ్డది చూ, దుష్టము

గొట్టె వై వి.=ఘోటజటి* చూ, రేఁగు.

గొట్లియ. వై వి.=ఘోంటా రూ - గొట్లె బదరి* చూ, రేఁగు.

గొట్లె వై వి = — వై —

గొడఁగు. దే స క్రి మాట వెడలనీక నోటను గొణగొణయను చూ, రూ-గొణఁగు.

గొడగ వై వి =కూటకమ్ ఏడికోలలేనినాఁగలి, గొణగ, దుంప చూ లాంగలము. 1

గొడగర. దే వి రూ-గొడగరి చెప్పులుకుట్టి జీవించెడు జాతి చూ, మాదిగ

గొడగవాఁడు దే. వి రూ-గొడగర-గొడగరి-గొడారి గొడారివాఁడు-గోదలి చూ, మాదిగ

గొడగరి దే. వి (గొడగర + ఇ)— వై —

గొడవ దే వి. 1 ఆపద. స్వా 4, ఆ 63 చూ, విపత్తు 2 వగ స్వా 5, ఆ 13 చూ శోకము, 3 కలఁత చూ, సంతాపము, 4. అడ్డు చూ, నిరోధము. 1, 5 తప్పు చూ, నేరము, వా. వి. 6. కలహము "వారి యింటిలోని గొడవ వినలేము" చూ, యుద్ధము.

గొడిపాల. దే. వి. చూ, దేవగంధ* (గోడపాల అని కొందఱు)

గొడారి. దే వి చూ, రూ-గొడగరి

గొడారివాఁడు. దే వి — వై —

గొడిగ వై. వి =గుడికా గులకఱాయి: చూ, రాయి

గొడిగట్టె వా వి. 1. నిటారిడు, 2. పనికిమాలినవాఁడు.

గొడియ దే వి అందలముయొక్క ఒకానొక అవయవము చూ, రూ-గొడె.

గొడివె. దే. వి 1 కష్టము చూ, శోకము; 2. ఆపద, ఉపద్రవము (అనికొందఱు) చూ, విపత్తు.

గొడుగు దే. వి. రూ-గొడువు చూ, వారిత్రం

గొడుగుగడ్డి దే వి గుడ్డికొమంచి*: చూ, తృణము 1

గొడుగుపావలు ద్వ. వి బ గొడుగువలెనుండు పాదరక్షలు చూ, పాదుక.

గొడుగుబల్ల దే. వి. 1 తలుపుమీఁది కుబుసము తిరిగెడు పట్టె 2. ద్వారముమీఁదిచెక్క

గొడుగుమెట్టెలు. దే వి బ పాటముపెట్టి ఓరలు సన్నగాఁ దీర్చిన వెడలుపుమెట్టెలు.

గొడువు. దే వి. చూ, రూ-గొడుగు.

గొడె. దే వి చూ, రూ-గొడియ రా. వి 2, ఆ 43

గొడ్డ దే వి 1 బిఱుసు చూ, బెడిదము. వా వి 2. కోపము 'నామీఁద నీకింతగొడ్డమేల?': చూ, రోషము, దే. వి బ 3 బిరుసుమాట. రా వి 1, ఆ. 54 చూ, శబ్దము 2, విణ. 4 బిఱుసైనవాఁడు చూ, వ్యాఘ్రుఁడు 2

గొడ్డగము వై విణ =కుట్టక. బాధకము. చూ, హింసితము

గొడ్డతనము వై విణ మూఢత్వము.

గొడ్డలి. వై. వి =కుఠార చూ, ముద్గరము

గొడ్డు దే. వి. 1 గొడ్రాలితనము, 2 (ఈనిన పశువు) ఆవు (లేక) గేదె: చూ, వంధ్య. 2.

(చూ, ధేనువు). 3 గొడ్రాలు· చూ, వంధ్య (చూ, స్త్రీ), 4 పశువు జై 6, ఆ 265 చూ, మృగము 1, విణ 5 ఉళక్కి చూ, శూన్యము. 1, (గొడ్డంబలి = నూకలు లేని యంబలి, ఇట్లు గొడ్డుజావ గొడ్డు సంకటి గొడ్డేఱు = నీళ్లు లేని యేఱు, గొడ్డుచెట్టు = ఫలములేని చెట్టు ఇత్యాదులు)

గొడ్డుఁగాఁకర. ద్వ వి. (గొడ్డు + కాఁకర) కర్కాటకి *. చూ, సుషవి 1

గొడ్డుఁబోఁతు దే విణ. (గొడ్డు + పోతు) చూ, నిష్ప్రయోజకుఁడు.

గొడ్డుమాఁకు. ద్వ విణ అవకేశి చూ, వృక్షము

గొడ్డురాలు దే వి (గొడ్డు + ఆలు) రూ-గొడ్రాలు, వంధ్య చూ, స్త్రీ

గొడ్డువోవు దే అ. క్రి. (గొడ్డు + పోవు) పొల్లవోవు లక్ష్మి 4, ఆ 135 చూ, వ్యర్థమగు, 2 పౌరుషహీనమగు, 3 గొడ్రాలగు జై 6, అ. 115

గొడ్డేఱు దే వి (గొడ్డు + ఏఱు). 1. నీళ్లులేని యేఱు చూ, నది, స క్రి 2 గుత్తయెత్తు.

గొడ్రాలు దే వి చూ, రూ- గొడ్డురాలు. పాండు. 3, ఆ. 223

గొడ్రాలు బిడ్డ కుట్టే మెఱుఁగును లో ఉదా - "క లోలత విటుఁడయి వందా, నేలా తల్లుల సృజించు నిటు వేశ్యలకుం, గీలెఱుఁగక చెడి చెను విధి, కూళయి గొడ్రాలుబిడ్డ యట్టే మెఱుఁగున్" వైజ 3, ఆ 128

గోణఁగు. దే. అ. క్రి చూ, రూ-గొడఁగు.

గోణగ. వై. వి = కూటకమ్ చూ, రూ- గొడగ.

గోణగోణ దే వి గోణఁగుటయందగు ధ్వన్యను కరణము· చూ, హహాహహా

గోణగోణలాడు దే. అ క్రి. గోణగోణయను.

గోణిగలు. దే వి. ఒకానొకసతి: చూ, నమస్కారము.

గోణిజే దే. వి. తలుపుగ్రంథి తగిలించెడి యినుప చీల చూ, రూ-గోణిద

గ్రహము. సం వి అ. పుం. 1 చూ, గ్రహణము. 1, 2 రాహుగ్రహము, తలగాము. చూ, రాహువు. 2, 3. సూర్యాది చూ, గ్రహములు, 4. రూ-గ్రాహము. గ్రహించుట: చూ, ప్రతిగ్రహము. 1, 5. అనుగ్రహము. చూ, సాకతము 2, 6 (భూతకి మొదలగు పిశాచము చూ, భూతము, 7. (ఊర్ధ్వాకారమైన) యజ్ఞపాత్రవిశేషము చూ, పాత్రము 6, 8 (యుద్ధ) ప్రయత్నము చూ, యత్నము, 9 తొందరపాటు చూ, సంభ్రమము 1, 10 తొమ్మిది చూ, మూర్ఖుఁడు, 11=గాము చూ, రాహువు. 2, 12 తాళప్రాణములు పదింటిలో నొకటి చూ, తాళప్రాణములు.

గ్రహములకాచ్ఛాదన పా. పూర్ణచంద్రుఁడు, శని, కేతువు వీరు తామున్న రాశికి ద్వితీయమును, ద్వాదశమునుగాచ్ఛాదింతురు. గురుఁడు

తానున్న రాశికి తృతీయైకాదశముల నాచ్ఛాదించును.

గ్రహములదిగ్బలములు పా. లగ్నమందు బుధగురులున్నపుడు తూర్పుదిక్కున పూర్ణబలులు, చతుర్థమందు శుక్రచంద్రు లున్నపుడు ఉత్తరదిక్కున పూర్ణబలులు, సప్తమమందు శని యున్నపుడు పశ్చిమమున పూర్ణబలుఁడు, దశమమందు రవ్యంగారకు లున్నచో దక్షిణదిశయందు పూర్ణబలులు

గ్రహములు. అం. సూర్యుఁడు, చంద్రుఁడు, అంగారకుఁడు, బుధుఁడు, బృహస్పతి, శుక్రుఁడు, శని, రాహువు, కేతువు. (9), వరుణగ్రహము (యూరేనస్), ఇంద్రగ్రహము (నెప్ట్యూన్), ప్లూటోగ్రహము (ప్లూటో) మొ చూ, రాహువు 2.

గ్రహముల దశాపరిమాణాదులు. పా

గ్రహములు.	ర	చం	అం	బు	బృ	శు	శ	రా	కే
దశాపరిమాణములు	6	10	7	17	16	20	19	18	7
తామున్న రాశికి వీక్షణములు	7	7	4-7-8	7	5-7-9	7	3-7-10		...
తామున్న రాశికి బలిష్ఠతలు.	7	7	4-8	7	5-9	7	3-10	...	..
ఒకరాశియందు చారములు	30	$2\frac{1}{4}$	45	30	12	30	30	18	18
వర్గము - స్వ	..		3		3		4	2	..
శుభ	11	10	11	4	11	3	12	12	13
పాప	5	6	5	12	5	13	4	4	3
కాలబలములు	పగలు	రాత్రి	రా	సదా	ప	ప	రా	...	
సౌమ్యక్రూరత్వములు	క్రూర	పూర్ణ చం సౌ. క్షీణ చం. క్రూ	క్రూ	సౌ	సౌ	సౌ	క్రూ	క్రూ	క్రూ
ధాతువులు.	ఎముక	నెత్తురు	ఎముకలలోని ధాతువు	చర్మము	మెదడు	రేతస్సు	నరములు		...
రుచులు.	కార	ఉప్పు	చేదు	అన్ని	తీపి	పులు	వగరు		.
స్వరూపములు	ప్రతాపశాలి	కృశాంగుఁడు	నిత్యయౌవనశరీరి	గద్గదభాషి	స్థూలసుందరశరీరి	సుందరాంగుఁడు	క్రూర	...	
కీడులు (రోగములు)	అగ్నిరోగ	పాండువు	బృహద్బీజ	గుహ్యరోగ	గుల్మరోగ	మేహరోగ	సంధి	అపస్మార	దురద
కారకత్వములు.	ఆత్మ	బుద్ధి	భూమి	జ్ఞాన	ధన	దాస్య	శ్వేచ్ఛతి	ఆరామ	మోక్ష
నైసర్గిక. మిత్రత్వ	చ,కు,గు	ర,బు	గు,చ,ర	శు,ర	ర,కు, చ	శ,బు	శు,బు		
నైసర్గిక. శత్రుత్వ	శ,శు	...	బు	చ	బు, శు	ర, చ	ర,చ,కు	...	...
నైసర్గిక. సమత్వ	బు	కు, గు, శు, శ	శు, శ	కు,గు, శ	శ	కు, గు	గు		
పంచభూతాద్యధి కారములు.	అగ్ని	జల	అగ్ని	భూమి	ఆకాశ	జల	వాయు	...	

ఉచ్చ	మే	వృష	మ	కన్య	కర్క	మీ	తు	మి	ధ
పరమోచ్చ	$\frac{1}{10}$	$\frac{1}{3}$	$\frac{1}{28}$	$\frac{1}{15}$	$\frac{1}{5}$	$\frac{1}{27}$	$\frac{1}{20}$	...	...
నీచ.	తు	వృశ్చి	కర్క	మీ	మ	కన్య	మే	ధ	మి
పరమనీచ	$\frac{1}{10}$	$\frac{1}{3}$	$\frac{1}{28}$	$\frac{1}{15}$	$\frac{1}{5}$	$\frac{1}{27}$	$\frac{1}{20}$	..	..
మూలత్రికోణము.	సిం	వృష	మే	కన్య	ధ	తు	కుం	సిం	కుం
స్వక్షేత్రము	సిం	కర్క	మే, వృశ్చి	కన్య, మి	ధ, మీ	వృష, తు	మ, కుం	కన్య	మీన

గ్రహములు	ర	చం	అం	బు	బృ	శు	శ	రా	కే
స్వభావము	$\frac{1}{2}$ పా	*	$\frac{3}{4}$ పా	$\frac{1}{2}$ శు	శు	$\frac{3}{4}$ శు	శు	.	పాపి
జాతులు.	క్షత్రి	వైశ్య	క్ష	వై	బ్రా	బ్రా	శూ	...	.
లింగములు.	పు	స్త్రీ	పు	న	పు	స్త్రీ	న	స్త్రీ	న
వర్ణములు.	ఎ	తె	ఎ	ఆ, ప	ప	తె	నీల	ధూ	ధూ
దిక్కులు	తూ	వా	ద	ఉ	ఈ	ఆగ్నే	ప	నై	..
వయస్సు	50		బాల్య	కౌమార	30	16	100	100	100
గుణములు	సత్త్వ	స	త	ర	స	ర	త	త	త
రత్నములు.	మాణి	ముత్య	పగ	మర	పుష్య	వజ్ర	నీల	గో	వై
ధాన్యములు	గో	బి	కం	పె	సెన	బొ	ను	మి	ఉ
చరస్థిరములు	స్థిర	చర	చర	ఉభ	ఉభ	స్థిర	ఉభ	చ	చ

* పూర్ణచంద్రుఁడు = గురుసముఁడు, త్రిపాదచంద్రుఁడు = శుక్రతుల్యుఁడు, అర్ధచంద్రుఁడు=బుధసముఁడు, క్షీణచంద్రుఁడు = పాదశుభుఁడు.

గ్రహసమయములు పా. సూత్రము -1. మేషాది జన్మలగ్నమువఱకు లెక్కించి యా సంఖ్యనొకచోట నుంచుకొనుము, 2 ఏగ్రహమునకు ఏసమయము కనుఁగొనవలెనో యాగ్రహము మేషాదియెన్నవరాశియందుండునో నాసంఖ్యను దెలిసికొనుము, 3 పైరెండుసంఖ్యలనుగుణించి యా గుణించిన మొత్తము నొకచోట నుంచుకొనుము, 4 పైగుణించినమొత్తమును నక్షత్ర సంఖ్య యనఁగా 27 చేతను భాగించుము ఒకప్పుడు 27 చే భాగించుటకు 27 కన్న తక్కువమొత్తమున్నయెడల ఆ తక్కువ మొత్తమునే మహాదశాసంవత్సర సంఖ్యచే గుణింపవలెను, 5. భాగించగా వచ్చిన శేషమును ఏగ్రహమునకు సమయము కావలెనో ఆ గ్రహదశాసంవత్సర సంఖ్యచేతను గుణించుము. 6. అటు గుణించగావచ్చిన మొత్తమును తిరిగి 27 చేతను భాగించుము. భాగించగావచ్చిన శేషము సమయమనఁబడును. ఒకప్పుడు శేషము రానియెడల 27నే శేషముగా నెంచుకొనవలయును

సమయములు. ఫలములు

1 స్నాన = ధైర్యము
2 వస్త్ర = ప్రభుత్వము
3 తిలకధారణ = క్షేమము.
4 జప = శత్రుజయము.
5 శివపూజ = —పై—
6 ఉపాసన = దుఃఖము.
7 విష్ణుపూజ = జయము.
8 బ్రాహ్మణపూజ = రాజ్యము.
9 నమస్కార = మంగళము.
10 అప్రదక్షిణ = దారిద్ర్యము.
11 వైశ్వదేవ = అశుభము.

12. అతిథిపూజ=భోగము
13. భోజన= —పై—.
14. విద్యాప్రసంగ=పండితుఁడు.
15. ఆక్రోశ=వ్యసనము.
16. తాంబూల=స్త్రీసౌఖ్యము.
17. రాజవిలాసస్థిత=జయము.
18. కిరీటధారణ=సుఖము, గజారోహణము.
19 జలపాన=సుఖము
20. ఆలస్య=మిక్కిలిభయము.
21. శయన=సౌభాగ్యము
22. అమృతాశన=తృప్తి.
23. గంధపుష్పాద్యాభరణ=రాజ్యము
24. స్త్రీసల్లాప=భోగము
25. భోగ=భార్యాపుత్రులు.
26. నిద్రా=భోగవిహీనము.
27. రత్నపరీక్షా=ధనప్రాప్తి

గ్రహములకు అవస్థలు పా. చూ, అవస్థలు 5.

గ్రహయాళువు. సం. విణ. ఉ: చూ, గ్రహీత.

గ్రహరాజు సం. వి అ పుం 1 చూ, సూర్యుఁడు, 2. చూ, హిమాంశువు

గ్రహాధారుఁడు. సం. వి. అ. పుం. జ్యోతీరథుఁడు చూ, ధ్రువుఁడు

గ్రహించు. సం. స. క్రి 1 కైకొను చూ, పుచ్చుకొను, 2: చూ, తీసికొను, 3 తెలిసికొను చూ, విదితమగు, 4 పొందు చూ, ప్రాపించు. (గ్రహియించు అనియు.)

గ్రహిలుఁడు. సం. విణ. గ్రహించువాఁడు: చూ, గ్రహీత

గ్రహీత. సం. విణ. (ఋ ఈ. ఋ) -పై.-. గాయకుఁడు, గ్రహయాళువు, గ్రహిలుఁడు, గ్రాహకుఁడు, గృహయాలువు- యా-గృహయాళువు, గృహీత, గ్రహీత.

గ్రహీతుఁడు. సం. విణ. గ్రహించినవాఁడు.

గ్రా

గ్రాంథికము. సం. విణ గ్రంథయుది

గ్రాఁజి. దే వి ఒకరకము చెట్టు. పాండు. 4, ఆ. 21 చూ, వృక్షము

గ్రాద. దే వి కదుము చూ, బొప్పి

గ్రామకూటుఁడు సం వి అ. పుం. పెద్దకాఁపు చూ, మహత్తరుఁడు [దేశము.

గ్రామటిక. సం. వి. ఆ స్త్రీ పల్లె చూ,

గ్రామణి సం. వి ఈ పుం 1 చూ, మంగలి, విణ 2 = గామిడి గ్రామాధిపతి చూ, మునసబు, 3 =గామిడి చూ, శ్రేష్ఠుఁడు.

గ్రామత సం. వి ఆ స్త్రీ గ్రామముల సమూహము, చూ, దేశము.

గ్రామతక్షుఁడు. సం వి అ. పుం గ్రామమునకధీనుఁడైన కాణాచి, వడ్లంగి చూ, స్వర్ణకారుఁడు

గ్రామదూరన్యాయము. పా. ఈ యూరికా యూరెంతదూరమో ఆయూరికీయూరంతే దూరమను విధము [దేశము

గ్రామధానము సం వి అ న. పల్లె చూ

గ్రామపాలన ఆం తంత్రములు అఱువదినాలుగింటిలో నొకటి చూ, తంత్రములు

గ్రామమద్గురిక. సం వి. ఆ. స్త్రీ. 1. బొమ్మిడాయి అను చేఁప చూ, మత్స్యము 1, 2 గ్రామయుద్ధము చూ, యుద్ధము

గ్రామముఖము సం. వి. అ. న అంగళ్లబజారు (శేక) అంగళ్లవీధి చూ, మార్గము 1.

గ్రామము సం. వి. అ పుం. 1 ఊరు చూ, దేశము; 2 షడ్జాదిస్వరము చూ, స్వరము. 2, 3 (శబ్దాదిపూర్వకమైనపుడు) గుంపు (ఉదా.—శబ్దగ్రామము, గుణగ్రామము) చూ, సమూహము

గ్రామములు. అం. షడ్జగ్రామము, మధ్యమగ్రామము, గాంధారగ్రామము.

గ్రామమృగము సం. వి అ పుం. కుక్క. చూ, శునకము.

గ్రామసింహము. సం. వి. అ. పుం. —పై.—

గ్రామసూకరము సం.వి. అ పుం. ఊరఁబంది చూ, సూకరము

గ్రామస్థులు. అం అకృతసాక్షులు ఆఱుగురిలో నొకరు. చూ, అకృతసాక్షులు, 2 సాక్షులు పదునొకండుగురిలో నొకరు. చూ, సాక్షులు, 3 గ్రామమున కాఁపురమున్నవారు.

గ్రామాంతము సం వి అ న. మాలపల్లె చూ, దేశము

గ్రామీణ సం వి ఆ. స్త్రీ. 1 నీలి *: చూ, రంజని; 2 భోగముది చూ, వేశ్య, విణ. 3 ఊరిది.

గ్రాము వా. వి. ఒక ఘనశతాంశమీటరు పరిమాణముగల నీటితూకము [వాఁడు.

గ్రామేయుఁడు. సం విణ చూ, పల్లెటూరి

గ్రామ్యకుంకుమము సం. వి. అ. న కుసుంభాపూవురంగు చూ, వర్ణము. 6

గ్రామ్యకోశాతకి సం వి. ఈ. స్త్రీ. ఏనుఁగుబీఱ * చూ, బీఱ 2

గ్రామ్యధర్మము సం. వి అ. పుం. స్త్రీసంగమము చూ, సంయోగము

గ్రామ్యము సం. వి అ. న. 1. అశ్లీలము, మూర్ఖునిమాట చూ, శబ్దము 2, 2 శబ్దదోష విశేషము చూ, అశ్లీలము. 2, 3. అశ్లీలము, అసభ్యపుమాట చూ, శబ్దము.2; 4 పామరజనవాక్యము, అశ్లీలము. చూ, శబ్దము. 2, అం 5. అశ్లీలము, అర్థదోషములు పదునెనిమిదింటిలో నొకటి. చూ, అర్థదోషములు, 6. అశ్లీలము. (సిగ్గుగలిగించునది) పదదోషములలో నొకటి. చూ, పదదోషములు(చూ, కావ్యదోషములు) (వ్యాకరణ నిషిద్ధమైన పామరభాష అనఁగా సిగ్గు, ఏవగము, అమంగళము కలిగించు పదములు. ఉదా.— "ఎసు దేవయోనిగోష్ఠి । విసరమహాపీన కుచ నవీనాశ్లేషో । ల్లసితుండనఁ గాలిందీ । రసవిహారణకరణనిత్యరసికుండనఁగ ౯ ," ఇచట యోని యనునది సిగ్గును గలుగఁజేయునది పీ అనునది యేవగము కాలిందీరఁ=పూర్తిగాఁ గాలిపోయెనను నర్థము స్ఫురించుచున్నది. గావున నమంగళము, కావున శాస్త్రనిషిద్ధము గ్రామ్యము లోకములోని జనులు మాటలాడు శబ్దములలో వ్యాకరణశాస్త్ర విరుద్ధమైనది గ్రామ్యము. ఈగ్రామ్యము చ్యుతసంస్కారమనియు నర్థగ్రామ్యమనియు రెండు విధములు. వ్యాకరణ దుష్టమైన పదములు వస్తాఁడు, తెస్తాఁడు, చేసుట, తీసుట యీ మొదలైనవి శాస్త్రవిరుద్ధ పదంబులు చ్యుతసంస్కారమున కుదాహరణంబులు. వీనిఁ బ్రయోగింపరాదు. (చూ, అర్థగ్రామ్యము). ఇత్యాది, న. 7 ఒకానొక రతిబంధము చూ, రతిబంధము, 8 ఉమ్మెత్త *· చూ, హాలాపువ్వము, 9 కోళ్ళు మొదలగువాని జాతి; 10 ఆంధ్రభాష= తత్సమము, తద్భవము, దేశ్యము, గ్రామ్యము అని చతుర్విధము. ఈ నాలుగురీతులలో గ్రామ్య మొకటి; విణ 11 గ్రామమునఁ బుట్టినది, అం. 12. ఉత్తానకరణబంధములు నలువదియొకటింటిలో నొకటి చూ, ఉత్తానకరణబంధములు, 13 అష్టాదశ పదార్థములలో నొకటి· చూ, అష్టాదశ పదార్థములు.

గ్రామాశ్వము సం. వి అ. పుం గాడిద చూ, రాసభము

గ్రామ్యుఁడు. సం.విణ: చూ, గ్రామేయుఁడు

గ్రావము సం వి న్ పుం 1= కఱవ. కొండ: చూ, పర్వతము, 2. ఱాయి. చూ, రాయి.

గ్రావస్తుఁడు. అం. చూ, ఋత్విజుఁడు.

గ్రాసము. సం. వి. అ పుం =గాసము కబళము. చూ, సాపాటు

గ్రాహకము. సం. వి అ పుం 1. డేగ చూ, శ్యేనము, విశ 2 గ్రహించునది, పా. వి 3. తీఁగెటుపాను గ్రహించు యంత్రము

గ్రాహకుఁడు సం విశ.=గాయకుఁడు చూ, గ్రహీత. [చూ, పముద్రాంత.

గ్రాహిణి సం వి ఆ స్త్రీ. తీఁటుకసింద *

గ్రాహము సం. వి అ. పుం 1 చూ, ప్రతిగ్రహము 1, 2 పంది చూ, సూకరము, 3 చెఱ చూ, బంధనాలయము, 4. ఒకానొక నీరుపాము, మొసలి (అని కొందఱు) చూ, మత్స్యము. 1

గ్రాహి సం. వి న్. పుం. 1 చూ, వెలఁగ*, 2. ఉమ్మెత్త* చూ, పాలాపువ్వు.

గ్రాహ్యము సం విశ. 1 గ్రహింపఁదగినది, 2 సంభోగబంధభేదము చూ, రతిబంధము

గ్ర

గ్రక్కుర. దే వి. డోఁకు చూ, వాంతి

గ్రి

గ్రిటు దే వి చూ, బలవంతము.

గ్రీవ సం. వి ఆ స్త్రీ 1. కంఠము చూ, మెడ, 2. మెడనరము: చూ, మెడ.

గ్రీవము. సం వి. అ. పుం. కిరణము చూ, పాయనము.

గ్రీవాఘంటు. సం. వి ఆ. స్త్రీ. ఘర్ఘర, గుఱ్ఱపుమెడగంటు: చూ, పీకె.

గ్రీవాభేదము. అం నృత్యములు నాలుగింటిలో నొకటి చూ, నృత్యములు

గ్రీవాభేదములు. అం సుందరి, తిరశ్చీనము, పరివర్తితము, ప్రకంపితము (4)

గ్రీవావర్తి. అం అనుభావర్తములలో నొకటి చూ, అనుభావర్తములు.

గ్రీష్మభవ. సం వి ఆ స్త్రీ చూ, గ్రీష్మి *.

గ్రీష్మము. సం వి అ. పుం. 1. వేఁడి చూ, వేఁడిమి, 2 వేసంగి, వెట్టకారు, గ్రీష్మఋతువు (జ్యేష్ఠము, ఆషాఢము): చూ, మాసద్వయము, అం 3. కాలములు మూఁడింటిలో నొకటి చూ, త్రియామ (చూ, కాలములు 2.), 4 ఋతువులాఱింటిలో నొకటి చూ, ఋతువులు [పాది *

గ్రీష్మసుందరి. సం వి. ఈ. స్త్రీ చూ, నాంస

గ్రీష్మహాసము. సం వి. అ న చూ, దూదిపోగు. [లొద్దుగు *.

గ్రీష్మాతిరీటము. సం. వి. అ. పుం చూ,

గ్రీష్మి. సం. వి ఈ. స్త్రీ చూ, విరజాజి *

గ్రీష్మోద్భవ సం వి ఆ స్త్రీ. —పై—

గ్రు

గ్రుక్క. దే వి 1 గ్రసనము రూ-గుక్క మ్రింగుట చూ, మ్రింగుడు, 2 ఊపిరి, రూ-గుక్క చూ, శ్వాసము

గ్రుక్కకొను. ద్వ అ. క్రి. చూ, మ్రింగు

గ్రుక్కలుమ్రింగు దే అ క్రి 1 అపేక్షపడు చూ, వాంఛించు, 2 చూ, రూ-గుటకలుమ్రింగు, 3 చూ, సంకోచించు

గ్రుక్కిలి దే వి చూ, గ్రుక్క.

గ్రుక్కిళ్లుమ్రింగు. దే అ క్రి. 1. అపేక్షపడు. శకుం. ౫, ఆ. 187 చూ, వాంఛించు; 2 చూ, సంకోచించు

గ్రుక్కిళ్లుమ్రింగుట జా ఆశపడియుండుట. "నేనిప్పుడు నీపాంపునకే గ్రుక్కిళ్లు మ్రింగు చుందును" (నీతిచంద్రిక. విగ్రహము)

గ్రుక్కుమిక్కను. దే. అ క్రి, చూ, గ్రుక్కిళ్లుమ్రింగు.

గ్రుక్కుమిక్కుమను దే. అ క్రి—పై— (సంకోచించు —ప్రభా 1, అ 28)

గ్రుక్కఁడు వా. వి· చూ, నోకెఁడు.

గ్రుచ్చు. దే స. క్రి 1 నాటు ఆం, భా తృ. 122, భాగ. 4, స్కం 326· చూ, మొల వేయు (అ క్రి అని శ ర), ఆం. ప్రే. 2. నాటించు చూ, నాటు, 3 తూఱఁ జేయు తూఱ్ప "సూదినిదారముగ్రుచ్చుము" చూ, తూఱుచు

గ్రుడ్డి దే వి. 1. అంధకుఁడు చూ, కేచీఁకు; 2. అంధభావము. ఆం, భా ద్వి 124 చూ, చీఁకు.

గ్రుడ్డింగిలాయి. దే వి (గ్రుడ్డి + ఇంగిలాయి) ఒకరకము ఇంగిలాయి చూ, మత్స్యము. 1.

గ్రుడ్డికామంచి దే వి గొడుగుగ్రడ్డి* చూ, తృణము. 1. [బకము

గ్రుడ్డికొక్కరాయి ద్వ. వి కోయష్టికము చూ,

గ్రుడ్డితనము దే వి. చూ, చీఁకు

గ్రుడ్డిపాటు దే విణ. (గ్రుడ్డి + పాటు) దైవమువలనఁ గలిగినది "వాని కీపని గ్రుడ్డి పాటుగా కలిగినది" చూ, దైవికము

గ్రుడ్డు. దే వి 1 గ్రుడ్డితనము చూ, చీఁకు, 2 రూ-గుడ్డు. కనుగ్రుడ్డు చూ, నేత్రము 1, 3 రూ-గుడ్డు పక్షిలోనగువాని అండము. అచ్చ. యు, కాం. 302· చూ, పేశీకోశము.

గ్రుడ్డుకానుపు. దే వి. 1 పాము. అచ్చ బాల, కాం. 3 చూ, సర్పము; 2 పిట్ట చూ, పక్షి (దీనికి సరియైన సంస్కృతశబ్దము అండజము.)

గ్రుడ్లగూబ ద్వ వి ఘూకము. చూ, సకినం పుఁ బులుఁగు

గ్రుద్దు దే వి 1 పిడికిటి పోటు· చూ, యుద్ధము, స. క్రి. 2 పిడికిటితో పొడుచు: చూ, చేసుము [ద్వి 222 చూ, యుద్ధము.

గ్రుద్దులాట దే వి. ముష్టియుద్ధము. ఆం, భా.

గ్రుద్దులాడు దే అ క్రి, స. క్రి (అని కొందఱు) (గ్రుద్దులు + ఆడు) రూ-గుద్దులాడు: చూ, పోట్లాడు

గ్రె

గ్రెటు. దే వి గద్గదకంఠసాధుధ్వని చూ, స్వరము 2

గ్రెణి దే వి పరిహాసము చూ, విలాసము. 1.

గ్రై

గ్రైవము. సం వి అ న మెడతాడు· చూ, భూషణము 2 (మెడను బెట్టెడు సొమ్ము అనియు) (చూ, సూత్రము 1.)

గ్రైవేయకము సం వి. అ. న. —పై—

గ్రైవేయము. సం. వి అ. న —పై—

గ్రైష్మి సం వి ఈ స్త్రీ చూ, గ్రీష్మి*

గ్రొ

గ్రొచ్చు దే. ప్రే. గుద్దలిలోనగువానితో పల్లముచేయు

గ్రొయ్యు, దే. అ క్రి. పల్లముపడు

గ్రో

గ్రోవులు. దే. వి బ. భూషణవిశేషము చూ, భూషణము. 2.

గ్ల

గ్లస్తము. సం విణ. తినఁబడినది చూ, భక్షితము.
గ్లహము. సం వి అ. పుం జూదమునందలి పంౙెము చూ, వ్యవహారము. 4

గ్లా

గ్లాన. అం సంచారీభావమునఁ బుట్టిన దృష్టులు ఇరువదింటిలో నొకటి: చూ, సంచారీభావమునఁ బుట్టిన దృష్టులు
గ్లాని. సం వి. ఇ. స్త్రీ. 1 శ్రమముచేతఁ గలిగిన దౌర్బల్యము చూ, నిస్సత్తువ, అం. 2 సంచారీభావములు ముప్పదిమూఁడింటిలో నొకటి. చూ, సంచారీభావములు. (ఉదా— తొల్లి పూలబంతులం జేఁబూనుటకైన నలపొందునయ్యుందు వదనకొండకంఠెను బరువగు నవ్వలపు నెట్లు సైరించుచుండునోగదా)
గ్లానుఁడు సం. విణ చూ, వ్యాధితుఁడు 2.
గ్లాను వా వి. అద్దపుపాత్రి చూ, ముకురము
గ్లాస్నుఁడు. సం. విణ ఉ చూ, రూ-గ్లానుఁడు
గ్లాస్నువు సం విణ ఉ. —వై.—

గ్లౌ

గ్లౌ. సం. వి. ఔ పుం 1. కర్పూరము చూ, సిరము, 2 చంద్రుఁడు చూ, హిమాంశువు

ఘ

ఘ. ఒకయక్షరము సం. వి. అ పుం 1. మబ్బు చూ, మేఘము 1, 2. వేఁడి చూ, వేఁడిమి, 3 బ. చిఱుగజ్జెలు: చూ, భూషణము. 2; 4. చిఱుగంట: చూ, భూషణము 2; 5 గట్టించుట. చూ, దట్టింపు, 6. ముక్కంటి. చూ, శివుఁడు, 7. గుడ్లగూబ చూ, సకినంపుఁబులుఁగు, స. 8. వాద్యము (వీణ లోనగునది). గూ వీణె, 9 అమృతము చూ, సుధ.1, ఆ స్త్రీ 10. నేల చూ, భూమి.1, 11. కబురు చూ, సమాచారము. 2, 12. గొల్లపల్లె చూ, దేశము, 13 అమ్ము (పుం అని కొందఱు) చూ, బాణము. 1, అం 14 కంఠ్యములలో నొకటి చూ, కంఠ్యములు
ఘంట సం వి ఆ. స్త్రీ. 1=గంట చూ, గంట 1 (చూ, కాలపరిమాణము), 2. ఒకానొక రాగము చూ, స్వరము. 2, 3.=గంట. పిడిగంట యను వాద్యము చూ, వీణె, 4 చూ, మొక్క_ము *, 5. బదరి *· చూ, రేఁగు, 6 పూగము * చూ, పోఁక, అం 7. ప్రణవనాదములు పదింటిలో నొకటి చూ, ప్రణవనాదములు
ఘంటాపథము. సం వి. అ. పుం. 1 సంసరణము, ఘంటలతోఁగూడిన యేనుఁగుల దారి చూ, మార్గము 1, న 2 ముక్కువైపు కొలికి. చూ, ముక్కుకొలికి [మొక్క_ము*
ఘంటాపాటలము సం వి అ పుం· చూ,
ఘంటాపాటలి సం. వి ఇ. పుం. రూ— —వై— [బువు *.
ఘంటాభిద. సం వి. ఆ. స్త్రీ చూ, నాదాలా
ఘంటారవ సం. వి. ఆ. స్త్రీ. 1 చూ, గిలగింత *, 2 బ. చిఱుగజ్జెలు చూ, భూషణము 2.
ఘంటారవము సం వి. అ. పుం· చూ, రాబంను
ఘంటావధానము అం కళలఱువదినాలుగింటిలో నొకటి. చూ, కళలు.
ఘంటాశబ్దుఁడు. సం. వి. అ. పుం: చూ, వైతాళికుఁడు.

ఘంటిక. సం. వి. ఆ. స్త్రీ. 1. గొంతుముడి చూ, ముడి. 5, అం. 2. చక్రిగులు తొమ్మి దింటిలో నొకటి చూ, చక్రములు, 8 ఘన వాద్యము లాఱింటిలో నొకటి. చూ, ఘన వాద్యములు

ఘండము సం వి అ. పుం. చూ, భ్రమరము

ఘట. సం. వి. ఆ. స్త్రీ. 1 గుంపు. చూ, సమూహము, 2 ఏనుఁగుల గుంపు చూ, హస్తి, 3. ఘటనము, ఇండుమూఁడు మాఱులు ఏనుఁగును దట్టుట (అనికొందఱు). చూ, సంధానము. 1, 4 గోష్ఠి. చూ, సభ. 2

ఘటకుఁడు. సం విణ ఘటిల్లఁజేయువాఁడు

ఘటచక్రము సం వి అ న. రతిబంధవిశేషము. చూ, రతిబంధము [చూ, శిగ్రువు 1

ఘటచ్ఛదము సం వి అ పుం మునగ *

ఘటదాసి. సం. వి ఈ. స్త్రీ విటీవిటులను తార్చెడియిఁతి. చూ, శంభళి.

ఘటన. సం. వి ఆ. స్త్రీ 1 చూ, ఘట 3, 2. కూర్పు చూ, సంధానము. 1.

ఘటము. సం. వి. అ. న 1. ఎళనీరుకాయ, నారికడపువెవ్వు (అని కొందఱు) చూ, ముక్కంటిపండు, పుం. 2.=కడవ. రూ- ఘటి చూ, భాండము. 3, 3. ఏనుఁగు కుంభస్థలము చూ, హస్తి, 4. శిఖరము చూ, కుద. 3, 5 పాడునుయ్యి చూ, నుయ్యి 6. ఊపిరి లోనికిఁదీసి నిలుపుట చూ, శ్వాసము; 7. నీలాటిరేవు: చూ, రేవు, 8. ఎగుమతిదిగుమతుల చోటు చూ, రేవు, 9. గరగ. "నూకొలమ్మ ఘటము" చూ, పాత్రము. 6.

ఘటయంత్రము. సం. వి. అ. న. 1 నూతిగిలక: చూ, రాట్నము; 2. చూ, ఏతము. (1)

ఘటయోని. సం. వి. ఇ. పుం అగస్త్యముని చూ, ముని. 1.

ఘటకాసి. సం. వి. న్ పుం. చూ, తార్కికుఁడు.

ఘటి సం. వి ఈ. స్త్రీ 1. ఉల్లిపాషాణము: చూ, సౌవీరము 2, 2 కుండ: చూ, భాండము 3, 3 పిడత చూ, భాండము. 3; 4. సీలమండ బుడిపి చూ, సీలమండ, 5 = గడియ. రూ - ఘటిః చూ, గడియ. 1, 6 ఢక్కాయను వాద్యము చూ, వీణె.

ఘటిక సం వి. ఆ. స్త్రీ 1 = గడియ. రూ- ఘటి ఇరువదినాలుగు నిమిషములకాలము; చూ, గడియ 1, 2.=గడియ గడెమ్రాను చూ, విష్కంభము 2, 3. చూ, బలపము, 4. కుహళి చూ, పోఁకపొత్తి; 5 పాల ఱాయి చూ, రాయి, 6. చీలమండ బుడిపి. చూ, సీలమండ, 7 తెప్ప చూ, హోడము.

ఘటికాలగ్నము. పా. సూర్యోదయము మొదలు జననకాలమువఱకునైన గడియల సంఖ్యను 12 చే భాగించవలెను. భాగించగా వచ్చిన శేష సంఖ్యను జన్మలగ్నము మొదలు లెక్క పెట్టినయెడల నెన్నవలగ్నమగునో యది ఘటికాలగ్నమగును. ఒకప్పుడు 12 కన్న తక్కువ వచ్చినయెడల నాతక్కువసంఖ్యనే జన్మలగ్నము మొదలు లెక్కింప నేరాశియగునో యది య ఘటికాలగ్నమగును

ఘటితము సం వి అ న 1 ఏనుఁగులగుంపు చూ, హస్తి, విణ. 2. బ్రద్దలుచేయఁబడినది చూ, పాటితము, 3 గుచ్చఁబడినది చూ స్యూతము, అం. 4 చుంబనములు పదునైదిఁటిలో నొకటి. చూ, చుంబనములు

ఘటికారము. సం. వి అ. పుం = : చూ, రూ- ఘటీకారము.

ఘటికొసిద్ధి అం. కళలఱువదినాలుగింటిలో నొకటి: చూ, కళలు. [చూ, సౌవీరము. 2

ఘటిని. సం వి. ఈ. స్త్రీ ఉల్లిపాషాణము,

ఘుటిల్లు. సం అ క్రి. కలుగు చూ, పుట్టు 2.
ఘుటీకారము. సం. వి అ. పుం=గడియారము కాలసూచకయంత్రము చూ, గడియారము.
ఘుటీకారుఁడు. సం వి. అ. పుం చూ, మృత్కారుఁడు.
ఘుటీయంత్రన్యాయము. పా. ఏతమువలె కార్యమగునంతవఱకు వంగియుండి కార్యము కాఁగా నే మీఁదికి నిక్కు రీతి.
ఘుటీయంత్రము సం వి అ న చూ, రూ-ఘుటయంత్రము.
ఘుటోత్కచాంతకుఁడు. సం వి అ. పుం కర్ణుఁడు చూ, రాధేయుఁడు
ఘుటోద్దిక. సం వి ఆ స్త్రీ చూ, సుటదాసి.
ఘుటోదకము. సం. వి అ. పుం. కొబ్బరి* చూ, నారికేళము.
ఘుటోదరము. సం. వి. అ. న దౌర్భాగ్యలక్షణము. చూ, లక్షణము 1
ఘుటోద్భవుఁడు. సం వి. అ పుం అగస్త్యముని చూ, ముని 1.
ఘుట్టకుటీప్రభాతన్యాయము. ఒక వ్యవహారస్థుఁడొక పట్టణముచేరి తన వ్యవహారము చేసికొని పోవునప్పుడా పట్టణములోని ఘాటీపాకదగ్గఱనుండి వెళ్లినచో సుంకమీయవలసివచ్చునని యర్ధరాత్రివేళ మాఱుత్రోవను బోవలయుననుతలంపులోఁ బయలుదేరి యా పట్టణము సందులుగొందులు తిరిగి త్రోవ తెలియక తుదకు ఘాటీపాకదగ్గఱకుఁ జేరునప్పటికిఁ దెల్లవాఱినది. కనుక ఆయాసపడుటయు, సుంకమీయుక తప్పక వచ్చెననుటయునను విధము. (తప్పించుకొన నుద్దేశించిన కార్యముచేయవలసి వచ్చినయెడల నిది చెప్పఁబడును.)
ఘుట్టగ. సం. వి. ఆ. స్త్రీ. 1 మాషపర్ణి * చూ, మినుము, 2 చూ, రుద్రజడ*.
ఘుట్టన సం వి ఆ స్త్రీ =గట్టన చూ, దిమ్మిస
ఘుట్టము సం వి అ పుం. 1 =గట్టు తీరము చూ, రోధస్సు. 2. సుంకము మొదలైనవి తీయుచోటు చూ, సదనము 1, 3 వనగిరిప్రాయదేశము, 4. రామాయణాదులలోని శ్లేషముగు కథాభాగము చూ, పట్టు 14
ఘుట్టితము సం విణ 1. గట్టింపఁబడినది; అం. 2 స్థితకరణబంధము లెనిమిదింటిలో నొకటి. చూ, స్థితకరణబంధములు (చూ, బంధములు.)
ఘుతినుఁడు సం విణ చూ, భక్షుకుఁడు
ఘన సం. వి. ఆ స్త్రీ 1 చూ, మినుము *; 2 చూ, రుద్రజడ *, వా 3 పనసయొక్క ఆవృత్తి చూ, మరలుఁబాటు.
ఘనకాలము సం వి అ. పుం వర్షర్తువు (శ్రావణ భాద్రపదమాసములు) చూ, మాసద్వయము (చూ, ఋతువులు)
ఘనకుకము సం వి అ పుం చూ, వడగల్లు
ఘనచ్ఛాయ సం వి ఆ. స్త్రీ చింత * చూ, తింత్రిణి
ఘనజంబాలము సం వి అ ... గొప్పబురద [చూ, బురద.
ఘనడిండిమము సం వి.అ పుం కాకిదొండ* చూ, దొండ [కోయిల
ఘనతాలము సం వి అ పుం చూ, వాన
ఘనత్వక్కు సం వి చ్ పుం చూ, లొద్దుగు*.
ఘననామకము సం వి అ పుం చిట్టి * చూ, భండీరము. 2.
ఘనపల్లవము. సం వి అ పుం చూ, శి... వు 1
ఘనపుష్పము సం. వి అ పుం —పై—
ఘనమగు మి అ. క్రి. దట్టమగు చూ, వ్యాపించు
ఘనమానము పా. 1728 ఘనఅంగుళములు=1 ఘనఅడుగు, 27 ఘనఅడుగులు=1 ఘన గజము, 42 ఘనఅడుగులు (కలప)=1 (ఓడ బరువు) టన్ను: చూ, ఘనము. 11

ఘనము. సం. వి అ. న. 1 నృత్యాది మధ్యమానము (విలంబిత-ద్రుత-మధ్యంబులనెడి లయవిశేషములు వరుసగా తత్త్వ, ఓఘ, ఘనము లనంబడును) చూ, స్వరము 2 (చూ, తాళము 2), 2 కంచుతాళము లోనగు వాద్యము చూ, వీణె, 3. నడిమిపెరుగు: చూ, పెరుగు 1, పుం. 4 తుంగముస్తె* చూ, ముస్తకము, 5 చూ, లొద్దుగు*, 6 దిటవు చూ, శక్తి 1, 7. దూ-ఘనాఘనము మబ్బు, చూ, మేఘము 1. (అగ్నివలనఁ బుట్టిన భయంకరమగు మేఘము), 8 =గనము విరివి చూ, విస్తారము, 1, 9 చూ, సమ్మెట, 10 కుఱుచయినుపదుడ్డు చూ, ముద్గరము, 11 వర్గ తిరిగి గుణించుట (ఘనపరిమాణము= పొడవు × వెడల్పు × ఎత్తు) చూ, హెచ్చవేత, విణ 12. దట్టమైనది చూ, సాంద్రము 2, 13. దిటవుగలది చూ, వ్యాయతము. 1, అం. 14 గాయకదోషము లేక పాడెడి పాటయందలి ఆఱువిధములలో ముందుగ పాడఁబడునది (చూ, గానశాస్త్ర పండితుఁడు) [రసాలము 3

ఘనమూలము సం వి అ. పుం. చెఱకు* చూ,

ఘనరవము సం. వి. అ. పుం చూ, రాబందు.

ఘనరసము సం వి అ. పుం 1 నీరు చూ, సలిలము, 2 కర్పూరము చూ, సిరము, 3 గులిక చూ, పూస 4 చెట్టుబంక చూ, బందన, 5 చేల్ల చూ, మజ్జిగ, 6 చోగ*. చూ, సొరివ, విణ. 7 దట్టమైనది చూ, సాంద్రము 2

ఘనవల్లిక. సం వి అ స్త్రీ. మెఱపు చూ, విద్యుత్తు. 1 [చూ నరకములు

ఘనవాతము. సం వి అ పుం. నరకభేదము

ఘనవాద్యములు. అం కాంస్యతాళము, తాళిక, ఘంటిక, జయఘంట, క్షుద్రఘంట, కర్కు(8)

ఘనవాసము. సం. వి. అ పుం. గుమ్మడి*: చూ, మహాఫలము.

ఘనవాహనుఁడు సం. వి. అ పుం. 1: చూ, శివుఁడు, 2 చూ, వేలుపుఱేఁడు.

ఘనశ్రోణి సం. వి ఈ. స్త్రీ నేల: చూ, భూమి 1.

ఘనసారతరువు. సం. వి ఉ. పుం. కర్పూరపు అరఁటి* చూ, రంభ. 1.

ఘనసారము సం. వి. అ. పుం 1. కర్పూరము చూ, సిరము, 2 గాడిద: చూ, రాసభము, 3 నీరు చూ, సలిలము.

ఘనస్వరము సం. వి అ. పుం. 1 చిట్టికూర*. చూ, భండీరము, 2. ఉఱుము చూ, స్తనితము. [కాలము.

ఘనాకరము సం వి. అ. పుం చూ, ఘన

ఘనాఘనము సం వి. అ. పుం. 1 కురియుచున్నట్టి మేఘము తొలుమొగులు చూ, మేఘము.1, 2 హింసించునట్టి మదపుటేనుఁగు చూ, హస్తి, 3 కొండ చూ, పర్వతము, 4. ఐశ్వర్యము చూ, సంపత్తి, 5 కవాటము చూ, తలుపు, విణ. 6. దట్టము చూ, సాంద్రము 2

ఘనాఘనుఁడు. సం.వి అ పుం. 1. ఇంద్రుఁడు. చూ, వేలుపుఱేఁడు, 2 దానశీలుఁడు చూ, వదాన్యుఁడు, 3. దుర్మార్గుఁడు చూ, వ్యాధుఁడు 2

ఘనాత్యయము సం వి అ. పుం. శరత్కాలము (ఆశ్వయుజము-కార్తికము). చూ, మాసద్వయము (చూ, ఋతువులు)

ఘనాపాఠి వా వి వేదాధ్యయనసంపన్నుఁడు.

ఘనాశ్రయము. సం. వి. అ పుం చూ, విన్ను.

ఘనీభవించు సం అ. క్రి. చూ, ముద్దకట్టు

ఘనుఁడు సం విణ. గొప్పవాఁడు. చూ, హేమాహేమీలు.

ఘనోదధి. సం. వి ఇ పుం నరకభేదము. చూ, నరకములు.

ఘనోపలము. సం వి. అ. పుం: చూ, వడగల్లు.

ఘరట్టన్యాయము. పా. తిరుగలిదిమ్మలు తిరుగనదియు తిరుగనిదియు రెండు నుండినంగాని ఒక్కటి తిరిగెదానితో నేపనిసెఱవేఱదనురీతి.

ఘరట్టము. సం. వి. అ. పుం: చూ, తిరుగలి.

ఘర్ఘటము సం వి. అ. పుం. ఘర్ఘటమనుచేప చూ, మత్స్యము 1.

ఘర్ఘర. సం వి. ఆ. స్త్రీ. గుఱ్ఱపుమెడగంట చూ, హయము.

ఘర్ఘరకము సం. వి. అ పుం. గుడ్లగూబ చూ, సకినంపుంబులుంగు

ఘర్ఘరము. సం, వి అ. పుం 1. రూ– –వై.–; 2. కొండదారి· చూ, మార్గము. 1, 3 గర్భము మ్రోంత: చూ, స్వరము. 2, 4. వాకిలి, ద్వితీయతలకవాటము (అని కొందఱు) చూ, సదనము. 1, 5. అమృతరసమువలనం బుట్టిన నవ్వు చూ, హాస్యము. 1, 6. వానకురియు చప్పుడు: చూ, స్వరము 2, 7. ఉలూకము: చూ, స్తనితము, 8. వాద్యభేదము చూ, వీణె.

ఘర్ఘరి. సం. వి. ఈ. స్త్రీ. 1. చిఱుగంట చూ, భూషణము. 2, 2. ఒకరకము వీణె చూ, చూ, వీణె, 3. ఒకానొక స్వరము చూ, స్వరము 2. [నది

ఘర్ఘరిక. సం. వి ఆ. స్త్రీ. ఘర్ఘరికానది: చూ,

ఘర్ఘుర. సం. వి.అ. స్త్రీ: చూ, యమకీటకము.

ఘర్ఘరకము. సం. వి. అ. పుం· చూ, ఘర్ఘరకము.

ఘర్ఘరిక. సం. వి. ఆ స్త్రీ 1. వాయించెడి కఱ్ఱ చూ, కోడుపు. 1, 2. ఝరీవాద్యము: చూ, వీణె, 3. చూ, ఘర్ఘరిక.

ఘర్మము సం. వి అ. పుం. 1. ఎండ: చూ, వెలుంగు. 3, 2. చెమట: చూ, స్వేదము. 1; 3. ఏనుంగు హృదయమునందలి మదము చూ, మదము. 1, 4. చూ, వేండిమి, 5 వేసంగి, గ్రీష్మర్తువు (జ్యేష్ఠము, ఆషాఢము): చూ, మాసద్వయము (చూ, ఋతువులు), అం. 6. గజమదము లెనిమిదింటిలో నొకటి చూ, గజమదములు

ఘర్షణము. సం వి అ. న చూ, పీడనము.

ఘర్షణాలము. సం. వి అ పుం నూరెడు గుండు. చూ, రాయి.

ఘర్షణి సం వి. ఈ. స్త్రీ. పసుపు· చూ, వర్ణము 6.

ఘర్షించు. సం, స. క్రి· చూ, రాయిడిచేయు

ఘల్లరీముఖము సం వి అ న. రతిబంధవిశేషము చూ, రతిబంధము. [సాపాటు.

ఘసి. సం. వి. ఇ. పుం. ఆహారము చూ,

ఘస్మరుండు సం, విణ చూ, భక్షకుండు

ఘస్రము. సం వి అ. పుం 1 దినము· చూ, రోజు, న. 2 అహము: చూ, పగలు, 3 కుంకుమము: చూ, వహ్నిశిఖము. 1, విణ 4 క్రూరము, చంపునది చూ, హింస్ర

ఘస్రుండు సం విణ హింసించువాండు.

ఘా

ఘాంటికము. సం. వి. అ పుం క్షీరకాంచనము. చూ, హాలాపుష్పము.

ఘాంటికుండు. సం వి అ. పుం వేకువను రాజులనిద్రమేల్కొలిపెడువాండు· చూ, వైతాళికుండు. (రూ-ఘాటికుండు)

ఘాట. సం వి. ఆ. స్త్రీ: అవటువు. చూ, పెడతల.

ఘాటము. సం. వి. అ. పుం. —వై—

ఘాటి. సం. వి. ఈ. స్త్రీ: చూ, ఘాటు.
ఘాటిక. సం. వి. ఆ. స్త్రీ —పై—
ఘాటికుఁడు. సం. వి అ. పుం చూ, రూ—ఘాంటికుఁడు.
ఘాటియాబ్రాహ్మణులు పా. వీరు కృష్ణశుక్ల యజుర్వేదులుగ నున్నారు గంగావైతరణీ మొదలగు పుణ్యనదీ స్నానములకు వచ్చెడి వారలకు వైదికకర్మములను చేయించి జీవనము చేయుదురు చూ, బ్రాహ్మణులు
ఘాటీపాక. వా. మి. వి సుంకము వసూలుచేయు యిల్లు (ఘాటీ అనియు) చూ, సదనము. 1.
ఘాతకుఁడు. సం. విణ చూ, హింసకుఁడు.
ఘాతము సం. వి అ. పుం. 1 దెబ్బ చూ, మొత్తు 1, 2. అమ్ము చూ, బాణము 1, 3 చంపుట చూ, వధము, 4. కోనేరు గూ, సరస్సు 1; పా 5. శక్తి (పవర్), ఘాతము (ఇందుకుసంబంధించిన శాస్త్రపరిభాషాపదములు—ద్వితీయఘాతము, త్రిఘాతము, చతుర్ఘాతము.)
ఘాతి సం. వి. న్. పుం డేగ చూ, శ్యేనము.
ఘాతించు. సం. స. క్రి చంపు చూ, సంహరించు
ఘాతిక. సం. వి. ఆ స్త్రీ చూ, పరిఖ.
ఘాతిని. సం. విణ. (ఈ). చంపునట్టిది. చూ, హింస్రి
ఘాతుకుఁడు. సం విణ 1 చూ, రూ-ఘాతకుఁడు, 2. చూ, పాపుఁడు. [విన్న.
ఘామము. సం వి. అ పుం. ఆకసము చూ,
ఘాముఁడు. సం. వి. అ. పుం చంద్రుఁడు చూ, హిమాంశువు.
ఘారిక. సం వి. ఆ. స్త్రీ. = గారె అప్పాలు (అనికొందఱు) (ఘారి అనియు) చూ, భక్ష్యము.
ఘాసము. సం.వి అ.పుం=కసవు చూ, తృణము.1.
ఘాసి. సం. వి. ఇ పుం అగ్ని. చూ, వహ్ని.1

ఘి

ఘిమిరియాబ్రాహ్మణులు. పా. నేపాళదేశపు బ్రాహ్మణులలో నొక తెగవారు చూ, బ్రాహ్మణులు.

ఘీ

ఘీంకారము సం వి అ. పుం=గీఁక. ఏనుఁగు గీఁక చూ, స్వరము. 2.
ఘీంకృతము సం. వి అ. న. —పై—
ఘీంకృతి సం. వి ఇ. స్త్రీ —పై—

ఘు

ఘు. సం వి.ఉ పుం. చప్పుడు: చూ, స్వరము.2
ఘుంటుకము సం వి అ. పుం చూ, సీలమండ.
ఘుంటము సం. వి అ. పుం —రూ-పై.—
ఘుండము. సం వి.అ పుం చూ, భ్రమరము. 1.
ఘుటము. సం. వి. అ. పుం రూ-ఘుటిక. చూ, సీలమండ
ఘుటి సం. వి. ఇ. స్త్రీ. 1. గుదికాలు చూ, మడమ, 2 చూ, సీలమండ.
ఘుటిక. సం వి.ఆ. స్త్రీ. 1 చూ, రూ-ఘుటము, 2=గుళిక: చూ, పూస, 3. చిన్నమందుంట చూ, మాత్ర (1). (విస.
ఘుణప్రియ. సం వి ఆ. స్త్రీ. అతివస* చూ,
ఘుణము. సం వి అ పుం. మ్రానితొలుచు పురుగు చూ, పురుగు.
ఘుణవల్లభ సం వి ఆ. స్త్రీ చూ, ఘుణప్రియ
ఘుణాక్షరన్యాయము పా. మ్రానియందు నుసిపురుగులు తొలువఁగా నేర్పడిన యక్షరము యొక్క న్యాయము (ఇది యప్రయత్నముగా నేర్పడినదిగాని పురుగుయొక్క ప్రయత్నముచేతఁ గాదు. ఉద్దేశము లేక జరిగినదానియందిది చెప్పఁబడును.)

ఘుర్ఘురము. సం. వి. అ. పుం, 1=గురగుర. పందికూఁత చూ, స్వరము 2, 2 ఘుర్ఘుర మను పురుగు చూ, యమకీటకము.

ఘుర్ఘురి. సం వి. ఈ స్త్రీ 1 ఒకానొక జల జంతువు చూ, మృత్క్కిర, 2 మండలియను వాద్యము. చూ, వీణె.

ఘుర్ఘురించు. సం. అ క్రి. (పంది) కూయు చూ, శబ్దించు.

ఘురుఘ్మరము. సం. వి. అ పుం కుమ్మరపుఁ పురుగు చూ, యమకీటకము.

ఘులఘులారవము సం. వి అ. పుం. పారావత భేదము చూ, పావురము. [వ్యాప్తము.

ఘుష్టము సం. విణ. చాటింపఁబడినది. చూ,

ఘుసృణము. సం. వి. అ. పుం. కుంకుమపువ్వు చూ, వహ్నిశిఖము.

ఘూ

ఘూకమార్జాలలోచనము పా ఎనమండ్ర మఁగం డ్రను జెంపెను స్త్రీగుఱుతు అనఁగా ఎని మిది మనువులు పోవు మగువ, భర్తృహంత్రి లక్షణము గూ, లక్షణము 1

ఘూకము సం వి అ పుం = గూబ చూ, పక్షి నంపుఁ బులుఁగు (సము 1

ఘూకారి సం వి ఇ. పుం. కాకి చూ, వాయ

ఘూకావాసము సం వి. అ పుం పెద్దబేరు* చూ, శాకోటము

ఘూర్జరము. సం వి అ పుం=గుజేరి-గుజేరాతి దేశము శేఁబదియాఱింటిలో నొకటి: చూ, దేశము.

ఘూర్జర స్త్రీ. అం. దేశ స్త్రీలలో నొకతె చూ, దేశ స్త్రీలు (చూ, స్త్రీ)

ఘూర్జరి. అం 1. స్త్రీరాగము లిరువదినాలుగిం టిలోనొకటి· చూ, స్త్రీరాగములు, 2. పంచ మిజభావములు పదింటిలోనొకటి: చూ, పంచ మిజభావములు (చూ, భావ. 1.)

ఘూర్జర్యపాంగములు అం. (చూ, అంగము.9) మహారాష్ట్రి ఘూర్జరి, సౌరాష్ట్రి, దక్షిణ, ద్రావిడ (4)

ఘూర్ణనము. సం. వి అ. న తిరుగుడు చూ, మర [చూ, విహారము. 1

ఘూర్ణి సం. వి ఇ. స్త్రీ గిరగిరతిరుగడము

ఘూర్ణితము. సం విణ 1 తిరుగుడుపడినది ఆఘూర్ణితము, ఆవృత్తము, ఉద్భ్రాంతము, 2 కూరుకుపాటుపడినది చూ, స్వప్నము 2.

ఘూర్ణితుఁడు. సం విణ చూ, ప్రచలాయితుఁడు.

ఘూర్ణిల్లు సం అ క్రి తిరుగుడుపడు చూ, పరిభ్రమించు

ఘృ

ఘృణ. సం వి అ స్త్రీ 1. కనికరము చూ, దయ, 2 అసహ్యత చూ, రోఁత 2

ఘృణావాసము. సం వి. అ. పుం గుమ్మడి* చూ, మహాఫలము [నము 2

ఘృణి సం వి ఇ పుం కిరణము చూ, హాయ

ఘృతకోశాతకి సం వి ఈ స్త్రీ నేతిబీఱ* చూ, బీఱ. 2

ఘృతకోశాతకీన్యాయము పా. నేతిబీఱకాయ యని పేరేగాని అందులో నేయిలేదు సరే గదా చెప్పగా నుండునురీతి.

ఘృతదిధీచి. సం వి ఇ పుం. అగ్ని చూ వహ్ని 1

ఘృతదీధితి సం. వి. ఇ పుం —పై—

ఘృతధూపకము. సం వి. అ. పుం చూ, వృక ధూమకము. * [కరజము*.

ఘృతపత్రికము సం వి అ. పుం చూ, పూతి

ఘృతపూరకము. సం వి అ పుం చూ, వ్యాఘ్ర నఖము* [సోలి*

ఘృతమండ. సం. వి. అ. స్త్రీ: చూ, వాయ

ఘృతమండలిక. సం. వి ఆ స్త్రీ. చూ, హంస పాది*.

ఘృతమంథ. సం. వి అ స్త్రీ. —పై—

ఘృతము సం. వి. అ న 1 నెయ్యి చూ, తైలము; 2. నీరు చూ, సలిలము; 3 క్షీరము చూ, పాలు 1, విణ 4 వెలిఁగినది. చూ, దీప్తము 1, అం 5. దానములు పదింటిలో నొకటి చూ, దానములు.

ఘృతములు అం. అశ్వగంధాది, ఐలేయక,షట్ఫల, దూర్వాది, పంచగవ్య, ఆర్ద్రక, కదలీకంద కల్యాణ, తండులీయక, కూశ్మాండ ఘృతములు మొదలగునవి

ఘృతాంకము. సం. వి అ న పాలమడ్డి చూ, సరలద్రవము [పిపీలిక.

ఘృతేలిక. సం. వి. ఆ స్త్రీ. ఎఱ్ఱచీమ చూ,

ఘృతోదము. సం. వి. అ పుం నేతిసముద్రము చూ, సముద్రము.

ఘృష్టకము సం వి అ. న 1 కౌఁగిలింత చూ, సంశ్లేషము, అం 2 అజాతస్మరాలింగనములు నాలుగింటిలో నొకటి. చూ, అజాతస్మరాలింగనములు (చూ, ఆలింగనములు.)

ఘృష్టి సం. వి. ఇ. స్త్రీ 1. పాఁచితీఁగ* చూ, విష్వక్సేనప్రియ, 2 పోటి చూ, స్పర్ధ, 3 రాయిడి చూ, పీడనము, 4, తొలియాఁతయావు, రూ-సృష్టి చూ, ధేనువు, పుం 5 కిరణము చూ, హాయనము 2, 6 =గూటి. పంది చూ, సూకరము.

ఘో

ఘోంట సం. వి ఆ స్త్రీ. 1=గొంటు* చూ, పోఁక, 2 = గొట్టె. రూ-ఘోటు*. చూ, రేఁగు, 3. రేఁగుపండు చూ, రేఁగు*.

ఘోంటా ఘుటి సం వి ఈ. స్త్రీ చూ, రేఁగు*.

ఘోంటాఫలము సం వి. అ న చూ, పోక*.

ఘోటకబ్రహ్మచర్యము జా గుఱ్ఱము బ్రహ్మచర్యము సేయుట, అనఁగాఁ జేయదనుట. (ఘోటకబ్రహ్మచర్యము-అజగరోపవాసము-పింగళాజపము - పిల్లిశీలము - బకధ్యానము - నక్కవినయము ఇవియన్నియు నసత్యములనుట. "అ కదసిమాడ ఘోటకబ్రహ్మచర్యంబు, పింగళాజపంబు పిల్లిశీల, మజగరోపవాసమలబకధ్యానంబు, నక్కవినయ మిట్టినయములెల్ల" వైజ 2, ఆ. 19).

ఘోటకము. సం వి. అ. పుం= గోడా చూ, హాయము.

ఘోటకముఖము అం సప్తాధికరణములలో నొకటి చూ, సప్తాధికరణములు (చూ, ఔపనిషదికము-కామశాస్త్రము) [రేఁగు.

ఘోటజటి సం. వి న పుం = గొట్టె*. చూ,

ఘోటావర్తి అం అశ్వశాస్త్రమునందలి అశుభావర్తములలో నొకటి చూ, అశుభావర్తములు

ఘోటి. సం వి ఈ స్త్రీ=గోడిగ చూ, హాయము

ఘోటిక సం వి. ఆ. స్త్రీ.= —పై—

ఘోట్టాణము సం. వి. అ. పుం 1. గుఱ్ఱము చూ, హాయము, 2 ఘోట్టాణమను దేశము; చూ, దేశము.

ఘోడావుకుఁడు సం. వి అ. పుం. (రూ- ఘోడావుక్కుఁడు) అశ్వవిక్రయికుఁడు: చూ, హేలావుకుఁడు.

ఘోణ. సం. వి ఆ స్త్రీ 1. నాసిక: చూ, ముక్కు, 2 గుఱ్ఱపుముక్కు, పోత్రము: చూ, ముక్కు [వృషభము. 1.

ఘోణము సం. వి అ పుం. గోపతి చూ,

ఘోణావర్తి. అం. చూ, ఘోటావర్తి

ఘోణి. సం వి. ఈ. స్త్రీ 1 ఏనికదోమ: చూ, మశకము. 1, 2 నీరుపట్టుయీఁగ: చూ, మక్షిక, న పుం 3.=గూటి పంది చూ, సూకరము.

ఘోణికాపుత్రము అం చూ, ఘోటకముఖము.

ఘోణికాపుత్రుఁడు. సం. వి అ పుం కళా శాస్త్రము చేసినవాఁడు

ఘోర. సం. వి. అ స్త్రీ. చూ, రాత్రి.

ఘోరకుఁడు. సం. వి. అ. పుం చూ, వ్రాఁత కాఁడు

ఘోరదర్శనము. సం వి. అ. పుం. 1 పులి చూ, శార్దూలము, పుం, న 2. గూబ చూ, పకినంపుఁబులుఁగు [వహ్ని 1

ఘోరధ్వని. సం వి ఇ. పుం. బడబాగ్ని చూ,

ఘోరపటము. సం. వి అ న=గోరుపడము. కంబడి చూ, రల్లకము

ఘోరపుష్పము సం వి అ. న. కంచు చూ, లోహము 1.

ఘోరము. సం. వి అ పుం 1 నక్క చూ, సృగాలము, 2. జింక చూ, హరిణము 1, విణ. 3=గోరము భయంకరము చూ, రౌరవము 2. (భయానకరసము)

ఘోరరాసనము సం. వి అ. పుం నక్క చూ, సృగాలము

ఘోరరాసి సం వి న్. పుం —పై—

ఘోరరూపిణి. సం వి. ఈ స్త్రీ బ్రాహ్మణి వుని విల్లు చూ, బాణము. 1

ఘోరాంశము అం మన్వంశములలో మొదటిదియును, ముప్పదినాలుగవదియున్ను. చూ, మన్వంశములు

ఘోరుఁడు. సం వి అ. పుం 1. చూ, శివుఁడు; విణ. 2 చూ, భయంకరుఁడు.

ఘోలము. సం. వి. అ. న. రూ-ఘోళము: చూ, మజ్జిగ.

ఘోలి. సం, వి. ఈ స్త్రీ 1. రూ-ఘోళి = గోళి*. చేఁతరాసి చూ, శకుల, 2 రూ-ఘోళి.=గోళి పావలి* చూ, విచిల్లిక

ఘోష. సం వి అ స్త్రీ. 1 చూ, సదాప*, 2. నల్లజీలకఱ్ఱ*: చూ, సుషవి 2, 3 చిత్తికూర* చూ, భండీరము, 4 చెప్పుడు చూ, స్వరము 2

ఘోషకము సం వి అ పుం. చేఁతిబీఱ*: చూ, బీఱ 2.

ఘోషకాకృతి సం. వి. అ. పుం —పై—

ఘోషణ సం. వి అ. స్త్రీ 1. ఉచ్చైర్ఘుష్టము: చూ, బెట్టుసరి, 2 = గోసు చూ, సాటింపు.

ఘోషము సం వి అ. పుం. 1. గొల్లపల్లె చూ, దేశము, 2. ఆవులమంద చూ, ధేనువు, 3 ఉఱుము చూ, స్తనితము, 4 కంచు చూ, లోహము 1, 5 చూ, ఘోషకము*, 6 దోమ చూ, మశకము 1

ఘోషయిత్నువు. సం వి ఉ. పుం 1. బాఁపఁడు చూ, బ్రాహ్మణుఁడు, 2 కోయిల: చూ, పికము

ఘోషవతి సం వి ఈ. స్త్రీ వల్లకి. చూ, వీణె (వీణెమీఁద పాడుట అని కొందఱు).

ఘోషాప్రకాశము సం వి అ. న. కంచు చూ, లోహము 1

ఘోషించు సం. అ క్రి. మ్రోయు చూ, శబ్దించు

ఘోషికము. సం వి. అ పుం. నీరుపంది చూ, సూకరము.

ఘోషుఁడు సం. వి. అ. పుం. గొల్లవాఁడు: మహాశూద్రుఁడు

ఘోళము సం వి. అ న: చూ, రూ-ఘోలము. ...ం. వి. ఈ, స్త్రీ. చూ, రూ-ఘోలి.

ఘ్రా

ఘ్రాణతర్పణము సం. విణ ఇష్టగంధము. మంచివాసనగలది. చూ, వాసన

ఘ్రాణము. సం వి అ న. (పుం అనికొందఱు) 1 నాసిక. చూ, ముక్కు, విణ 2 రూ-ఘ్రాతము మూర్కొనఁబడినది చూ, వాసన, 3 నేత్రాది దశేంద్రియములలో నైదవ యింద్రియము చూ, హృషీకము (చూ. ఇంద్రియములు)

ఘ్రాణరంధ్రములు అం బ రంధ్రములు తొమ్మిదింటిలోని యొకతెగలో నొకటి చూ, రంధ్రములు

ఘ్రాణించు సం స క్రి చూ, మూర్కొను

ఘ్రాతము సం విణ చూ, ఘ్రాణము. 2

ఘ్రాతి. సం వి ఇ స్త్రీ నాసిక. చూ, ముక్కు.

ఙ

ఙ ఒకయక్షరము సం వి అ పుం 1 భైరవుఁడు చూ, శివుఁడు, 2 భయము చూ, వెఱపు, 3 చూ, దేశము, 4 మాట చూ, శబ్దము 2, 5 జనము చూ, ప్రజ 2, 6 విషయవాంఛ చూ, వాంఛ, అం 7 కంఠ్యములలో నొకటి. చూ, కంఠ్యములు, 8 అనునాసికములలో నొకటి చూ, అనునాసికములు, 9. కవర్గములోనిది చూ, కవర్గము.

ఙమ్. సం వి. అ. న 1 కాటుక: చూ, చోఁదు, 2. పిల్లనగ్రోవిశబ్దము చూ, స్వరము 2, 3. ఠిరము చూ, స్థిరము.

చ

చ, ఒకయక్షరము. సం అవ్య. 1. పాదపూరణమందు వచ్చెడి అవ్యయము. (‘సచప్రాచరాజానమ్’) (తు-హి-చ-స్మ-హ-వై ఈ ఆఱును పాదపూరణమందు వర్తించును), 2. అయ్యోవే, 3 అదియుండగా యిదిన్ని, 4. అవయవములకు ప్రాధాన్యము లేక సమూహప్రాధాన్యము, 5. అన్నిటికిన్ని పరస్పరప్రాధాన్యము, 6. అదిన్ని యిదిన్ని; 7. చేదర్థకము, అట్లాయెనా; 8 అవధారణార్థకము చూ, సత్యము 1; 9. అతిశయము చూ, హెచ్చు. 2, 10. కారణము చూ, హేతువు, 11 తుల్యయోగము; 12 ఆజ్ఞ చూ, సెలవు, 13 పౌనరుక్త్యార్థకము, 14 దీప్తి చూ, వెలుతురు 1, సం. వి. అ. పుం 15 చూ, శివుఁడు, 16 చూ, వెన్నెలపులుఁగు, 17 చూ, మ్లేచ్ఛుఁడు, 18 చూ, హిమాంశువు, 19: చూ, సూర్యుఁడు, 20 చూ, ముచ్చు 1; అం 21 తాలవ్యములలో నొకటి. చూ, తాలవ్యములు; 22 చవర్గములో నొకయక్షరము. చూ, కవర్గము.

చమ్ సం వి. అ. న. నెత్తురు. చూ, రక్తము. 1

చంకరము సం. వి అ. పుం 1.=కంచేరము తేరు చూ, శకటము 1, 2. చెట్టు చూ వృక్షము. రూ-చంకురము.

చంకురము సం వి. అ పుం 1 = చూ, రూ-చంకరము, 2 చూ, రూ-చంకరము, 3 ధోరణము: చూ, హయము

చంక్రమణము. సం. వి. అ న చూ, లంఘు.

చంగము. సం. విణ = చక్కని చక్కనిది. చూ, హృద్యము.

చంగలము సం వి. అ పుం పన్నులేని అంగడివీధి చూ, మార్గము. 1.

చంగుఁడు. సం విణ చూ, సమర్థుఁడు.

చంచ. సం వి. ఆ స్త్రీ. 1: చూ, చాఁప; 2 కసవుతోఁజేసిన బొమ్మ చూ, బింబము. 3.

చంచత్పుటము అం, తాళప్రాణభూతమై సద్యోజాతమువలనఁ బుట్టిన కళలయిదింటిలో నొకటి చూ, తాళకళలు (చూ, తాళము. 2.) (ముఖ్యకళాప్రాణము)

చంచభృత్తు. సం వి. ద్ పుం, స్త్రీ చూ, పక్షి. (చంచుభృత్తు అనియు)

చంచరీకము. సం వి. అ. పుం. తుమ్మెద చూ, భ్రమరము

చంచరీకావళి. పా. ఒకానొక వృత్తము ఇది ఒక్కొక్కపాదమునందు మ, మ, ర, ర గురువులు గలిగి ఏడవయింట యతిగల త్రయోదశచ్ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము ఉదా.—"కంబుగ్రీవాసతా్య-కామినీప్రాణనాథా" చూ, వృత్తము 1

చంచల సం. వి ఆ స్త్రీ 1. మెఱుపు చూ, విద్యుత్తు 1, 2. చూ, లక్ష్మి. 3 చూ, పిప్పలి 1. *, 4. ములువెంపలి * చూ, వెంపలి.

చంచలము సం. వి అ. పుం. 1 గాలి చూ, వాయువు, 2 మందపిచ్చుక. చూ, పిచ్చుక, విణ. 3 చలించునది చూ, చలితము 3, అం 4. విద్యుత్తులేడింటిలో నొకటి చూ, విద్యుత్తులు (విద్యుత్తు. 1)

చంచలించు సం అ క్రి చూ, చలించు

చంచలుఁడు సం విణ 1 చూ, వలపుకాఁడు, 2 చూ, విటుఁడు, 3 గాలి చూ, వాయువు. [పక్షము.

చంచునాచి సం వి ఈ. స్త్రీ. చూ, మహా

చంచుఁడు సం వి. అ. పుం = చెంచు చూ, వ్యాధుఁడు. 2.

చంచువు. సం. వి ఉ. స్త్రీ. 1 పక్షిముక్కు: చూ, ముక్కు, పుం 2 ఆముదము * చూ, వ్యాఘ్రదంబకము, 3. పాలముబచ్చలి *. చూ, బచ్చలి; 4.=చెంచు: చూ, వ్యాధుఁడు. 2.

చండ సం వి ఆ స్త్రీ 1 నల్లకచోరము * చూ, రాజార్హము, 2 చూ, బలురక్కసి*, 3 లింగదొండ* చూ, దొండ, 4 కొండబెండ * చూ, పట్టభ్రంధ

చండకము. సం వి అ పుం. 1 పులి చూ, శార్దూలము, 2. సన్నపానుల ఎఱ్ఱగన్నేరు * చూ, హయమారకము

చండకౌశికనాటకము పా కావ్యనాటకములలో నొకటి చూ, కావ్యనాటకములు

చండము. సం వి. అ పుం చింత * చూ, తింత్రిణి

చండముండ సం వి ఆ స్త్రీ చూ-చండముండి చూ, పార్వతి 1

చండముండి. సం వి ఈ. స్త్రీ —పై—

చండవాయువు సం వి. ఉ పుం పడిగాలి చూ, వాయువు

చండశాకము సం వి అ పుం 1 సాలము* చూ, మద్ది, 2 చూ, నీరుచిల్ల *

చండసూచికము అం. ఏకవింశతిస్థానకములలో నొకటి చూ, ఏకవింశతిస్థానకములు

చండాంశువు సం వి ఉ పుం చూ, సూర్యుఁడు

చండాలి సం. వి ఈ స్త్రీ చూ, మంజిటి*

చండాతకము సం వి అ పుం, న.=చెడ్డి. భోగముచానలు సగము తొడవఱకుఁ దొడిగికొనెడు గుడిగి చూ, వస్త్రము.

చండాతము. సం వి అ. పుం. గన్నేరు వాడగన్నేరు (అని కొందఱు) * చూ, హయమారకము.

చండాల బ్రాహ్మణులు. పా. శస్త్రాస్త్ర ధనుర్ధరులై ధనాపహారులగు విప్రులును, పరులను హింసింపుచు క్రూరత్వముఁ గలిగి పరదారాగమన పరాయణులై పరద్రవ్యాపహరణాభిలాషులగువారును చండాలబ్రాహ్మణులు: చూ,

బ్రాహ్మణులు. (వీరు దశవిధ బ్రాహ్మణుల లోనివారు) [వీణె చూ, వీణె.
చండాల వల్లకి. సం వి. ఈ. స్త్రీ చండాల
చండాంగి సం. వి ఈ. స్త్రీ. 1 మాలది చూ, మ ల. (1), 2 నీలి* చూ, రంజని.
చండాలిక. సం. వి. ఆ స్త్రీ. 1. వీణ చూ, వీణె, 2 దుర్గ చూ, పార్వతి. 1, 3. చిన్న నీలి* చూ, రంజని
చండాలుఁడు సం. వి. అ పుం రూ- చాండాలుఁడు 1 మాలవాఁడు చూ, మాల. 1, 2 చూ, మంగలి, అం 3. జాతులు పదునెనిమిదింటిలో నొకటి చూ, జాతులు.
చండి. సం. వి ఈ స్త్రీ 1=చెండి చూ, పార్వతి 1, 2 కోపముగల ఆఁడుది చూ, స్త్రీ, 3. మిక్కిలి పేరిమగల ఆఁడుది చూ, స్త్రీ, 4. చెంపునట్టి ఆఁడుది చూ, స్త్రీ.
చండించు సం అ. క్రి చూ, రోషించు
చండిక. సం వి ఆ. స్త్రీ = చూ, చండి
చండిమ సం. వి న్ పుం వాఁడిమి చూ, శౌర్యము. 1.
చండిల సం. వి ఆ. స్త్రీ చండిలమను నది చూ, నది [కూరాకు.
చండిలము. సం వి అ పుం దక్రివర్తమను
చండిలుఁడు సం వి అ పుం 1: చూ, శివుఁడు, 2 చంద్రుఁడు చూ, హిమాంశువు. 3: చూ, మంగలి
చండుఁడు సం వి అ పుం 1 చండుఁడను రక్కసుఁడు చూ, రాక్షసుఁడు 1, 2 యమ కింకరుఁడు చూ, యముఁడు వీణ 3 మిక్కిలి కోపము గలవాఁడు చూ, కోపనుఁడు, 4. వాఁడిమిగలవాఁడు చూ, వాంఫీరుఁడు 2
చండువు. సం. వి ఉ. పుం ఎలుక చూ, మూషికము
చందన. సం వి. ఆ. స్త్రీ చూ, శారిబ*.
చందనద్రుమము. సం. వి. అ. పుం చూ, గంధపు మ్రాను*. [లవంగ పుష్పము*.
చందన పుష్పకము. సం. వి. అ. పుం చూ,
చందనము. సం. వి అ. న 1. కుంకుమపువ్వు చూ, వహ్ని శిఖము. 1, పుం, న. 2. మంచి గందము చూ, వాసన; పుం. 3. చూ, సుగంధము* (చందనాసవము చేయుదురు.)
చందనాచలము సం. వి అ. పుం. మలయపర్వతము చూ, పర్వతము (ఇట్లు చందనాద్రి- చందనాలయము.) [చూ, నది.
చందని సం వి ఈ స్త్రీ. చందనియను నది
చందనుఁడు సం. వి అ. పుం. చందనుఁడను కోఁతి చూ, వానరము
చందినీ అత్తరు. మి. వి. చందన తైలము, మంచి గంధపు నూనె. (సెగ, తెల్ల కుసుమ మాన్పును) చూ, ప్రబోధము.
చందిరుఁడు సం వి. అ పుం. 1=చెందమామ. రూ-చంద్రుఁడు - చంద్రమసుఁడు చూ, హిమాంశువు, 2 ఏనుఁగు చూ, హస్తి.
చంద్రకము సం వి. అ. పుం 1 నెమలిపురికన్ను చూ, పింఛెము, 2 చూ, వితానము.
చంద్రకళ పా. 1. ఒకానొక వృత్తము, ఇది ఒక్కొక్క పాదమున ర, స, స, త, జ, జ, గురువులుండి పదునొకండవయింట యతిగల ఏకోనవింశచ్ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము చూ, వృత్తము 1, 2. చెంద్రునికళ: చూ, శశికళ.
చంద్రకళలు పా. చంద్రునికళలు— చంద్రుఁడు సూర్యునికిని భూమికిని మధ్యనుండుటచే వెలుతురుగల చంద్రార్ధభాగము మనకు మఱుఁగై చీఁకటిగల యర్ధభాగమే మన వైపు తిరిగియుండుటచే చంద్రుఁడు అమావాస్యనాఁడు కనఁబడఁడు, శుద్ధపాడ్యమి మొదలు పూర్ణిమవఱకు క్రమక్రమము గా వెలుతురుగల చంద్రార్ధభాగమంతయు

మనకు కనఁబడుటచే పూర్ణ బింబాకారము పొందును. ఇదియే పూర్ణిమ. బహుళ పాడ్యమి మొదలు అమావాస్య వఱకు మనకు కనఁబడు వెలుతురుభాగము క్రమక్రమముగా క్షీణించి మొదటిస్థానమునకు చేరునప్పటికి పూర్ణముగా నదృశ్యమగును. ఇదియే అమవస. ప్రతిమాసమునను కళలిట్లు మార్పునొందుచుండును చూ, శశికళ.

చంద్రకాంతము. సం. వి. అ. న 1 కపటము చూ, వ్యాజము 1, పుం, న 2 తెల్ల కలువ* చూ, పద్మము 1, పుం. 3. చేలువఱాయి చూ, రాయి, 4. ఒక రకము పిండివంట చూ, భక్ష్యము, 5 దుంపజాతిచెట్టు (దీని ఆకులు ఆముదమున వెచ్చేచేసి నెత్తురు గడ్డలపైన వేయుదురు. దుంప సెగ రోగములలో వాడెదరు.)

చంద్రకి. సం. వి న్. పుం. 1. నెమిలి చూ, మయూరము, 2. కవుఁజు: చూ, కాఁజు, 3 కోడి. చూ, పుంజు

చంద్రగణములు. పా బ చూ, గణము. 4

చంద్రగోళస్థులు. సం వి. అ పుం (ప్ర-బ). పితృదేవతలు చూ, యముఁడు

చంద్రగ్రహణము పా చూ, గ్రహణము 1

చంద్రచంచల సం. వి ఆ. స్త్రీ. చంద్రకమను చేఁప చూ, మత్స్యము. 1

చంద్రచంద్రికాన్యాయము. పా. చంద్రుని వదలి వెన్నెల యుండదను రీతి.

చంద్రచ్ఛందము. సం వి అ పుం. వేయిపేటలుగల హారము చూ, భూషణము. 2.

చంద్రజ్ఞానతంత్రము. అం. శివప్రోక్తములగు చతుష్షష్టితంత్రములలోనొకటి చూ, తంత్రములు

చంద్రజ్ఞానము. అం. ఆగమములు ఇరువదెనిమిదింటిలో నొకటి. చూ, ఆగమములు (చూ, ఉపవిద్యలు.)

చంద్రజ్యోతి సం వి. స్ న.= చేందురజోతి చూ, బాణసంచు (ఇట్లు చంద్రద్యోతి-చంద్రద్యుతి)

చంద్రబాల. సం. వి. ఆ స్త్రీ. పెద్ద యేలకి*: చూ, పత్రిల [లోహము. 1.

చంద్రబీజము సం వి అ. న. వెండి చూ,

చంద్రభస్మము. సం. వి న్. న కర్పూరము చూ, సిరము.

చంద్రభాగ సం. వి ఆ. స్త్రీ చంద్రభాగ అను నది చూ, నది. (రూ-చంద్రభాగి-చాంద్రభాగ-చాంద్రభాగి)

చంద్రభాగి సం వి ఈ స్త్రీ —పై.—

చంద్రమసుఁడు. సం. వి స్ పుం చూ, చేందురుఁడు. 1.

చంద్రము. సం వి అ పుం. 1 =సిరము చూ, చంద్రభస్మము, 2 నీరు చూ, సలిలము, 3. బంగారు చూ, లోహము 1, 4 కంపిల్లము*: చూ, రోచన

చంద్రమౌళి సం. వి ఇ పుం చూ, శివుఁడు.

చంద్రరేఖ సం వి ఆ స్త్రీ 1 ఇందురేఖ చూ, శశికళ, 2 చూ, సోమరాజి*, పా. 3 ఒకానొక వృత్తము ఇది యొక్కొక్క పాదమునందు మ, ర, మ, య, యగణములు గలిగి యొనిమిదింట యతిగల పంచదశచ్ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము ఉదా — మత్తేభశ్రాంతిచేర-మ్యాంబా మహిం జంద్రరేఖా, వృత్తం." చూ, వృత్తము 1

చంద్రరేణువు. సం విఉ. కావ్యచోరుఁడు: చూ, ముచ్చు 1

చంద్రలగ్నము పా. జన్మకాలమునఁ జంద్రుఁడే రాశియందుండెనో యదియు చంద్రలగ్నమనఁబడును

చంద్రవదన పా. ఒకానొక వృత్తము. ఇది యొక్కొక్క పాదమునకు ఒక భగణము,

ఒక యగణము గలదై యాఱవఛ్ఛందస్సునందు బుట్టినవృత్తము ఉదా—"చంద్రవదనన్ జే వేంద్రవినుతా ని, స్సంద్రిత భయంబుల్, సాంద్రముగఁ జెప్పన్." చూ, వృత్తము 1

చంద్రవర్త్మ పా. ఒకానొకవృత్తము ఇది యొక్కొక్క పాదమునందు ర, న, భ, సగణములు గలిగి ఏడింట యతిగల ద్వాదశచ్ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము ఉదా—"ఇంద్రవంద్య జగదీశ ఘనయశ, స్సాంద్రకామఫలిసద్విధయమువరా." చూ, వృత్తము 1

చంద్రవల్లి సం. వి. ఈ. స్త్రీ చూ, మాతులుంగము *.

చంద్రవాంగమము సం వి. అ పుం. వాలుకొంగ చూ, బకము. [యణవ్రతము

చంద్రవ్రతము సం వి అ. న చూ, చాంద్రా

చంద్రవ్యాకరణము అం తొమ్మిది వ్యాకరణములలో నొకటి. చూ, వ్యాకరణములు

చంద్రశాల సం. వి అ. స్త్రీ 1. పైమేడ చూ, సదనము. 1, 2 చూ, వెన్నెల.

చంద్రశాలి. సం వి అ స్త్రీ. పైమేడ చూ, సదనము 1.

చంద్రశేఖరచంపు పా కావ్యనాటకములలో నొకటి చూ, కావ్యనాటకములు

చంద్రశేఖరుఁడు సం వి. అ. పుం చూ, శివుఁడు.

చంద్రశ్రీ పా ఒకానొక వృత్తము ఇది ఒక్కొక్క పాదమునందు య, మ, న, స, ర, గురువులు గలిగి పండ్రెండవయింట యతి గలిగి పదునాఱవ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము ఉదా—"క్షమం జంద్రశ్రీతో యమసర-గల్యాణవిశ్రీ, మమున్ సంబంధించున్న రహరి ర-మాచిత్తచోరా" చూ, వృత్తము. 1.

చంద్రసంజ్ఞము. సం వి. అ. పుం చూ, సిరము.

చంద్రసూర్యాగ్నిలోచనుఁడు. సం. వి. అ పుం: చూ, శివుఁడు. [చూ, లోహము. 1.

చంద్రహాసకము. సం. వి అ. పుం వెండి

చంద్రహాసము సం వి అ. పుం. 1 కత్తి చూ, రిష్టి 2, 2 రావణుని కత్తి చూ, రిష్టి 2, 3 కుబేరునికత్తి చూ, రిష్టి. 2.

చంద్రాంశము అం. షడ్వ్యంశములలో నొకటి చూ, షడ్వ్యంశములు

చంద్రాతపము సం. వి. అ పుం. 1 చూ, వెన్నెల, న 2 మేలుకట్టు చూ, వితానము.

చంద్రాపీడుఁడు సం. వి. అ. పుం చూ, శివుఁడు [రూ—చాంద్రాయణము

చంద్రాయణము. పా. ఇందువ్రతము చూ,

చంద్రాలోకము. పా ఈ గ్రంథము జయదేవుఁడు రచించెను చూ, కావ్యనాటకములు.

చంద్రాహ్వము సం వి అ. పుం చూ, సిరము

చంద్రిక సం వి అ స్త్రీ 1 = చెందిరిక. రూ— చాందిక— చాంద్రిమ— చాంద్రిమి— చాంద్రి— చాంద్రీ— చాంద— చాంది— చాందిర— చాందిరి చూ, వెన్నెల, 2 కుసుమపువ్వు చూ, వహ్నిశిఖము 2, 3 చూ, సోమవల్లి*, 4: చూ, బొల్లిబూసర *, 5 చూ, మెంతి*, 6 జ్యోతిర్మంటు, 7 వేఁపుడుపిండి చూ, సాదము (1), 8 ఒకానొకవృత్తము ఇది ఒక్కొక్క పాదమునందు న, న, ర, వగణములు గలిగి తొమ్మిదింట యతిగల పదునొకండవ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము. ఉదా—"అగవరధరనార-వాన్వితం" చూ, వృత్తము 1

చంద్రిలుఁడు సం వి అ పుం చూ, యంగలి.

చంద్రుఁడు సం. వి అ పుం. 1 =చందమామ, చూ, హిమాంశువు, అం. 2 మూర్తులెనిమిదింటిలో నొకఁడు చూ, మూర్తులు, 8

నవగ్రహములలో నొకఁడు చూ, గ్రహములు, (చూ, రాహువు 2)

చంద్రునకు నూలుపోఁగు లో. ఉదా — "చంద్రునకు నూలుపోఁగనునట్లు సర్వలోకాధీశుండగు శ్రీకృష్ణునకుఁ గుచేలుండటుకుల నొసంగె" (కుచేలోపాఖ్యానము)

చంద్రోదయము. సం.వి అ పుం 1=చందువ చూ, వితానము, 2. చంద్రోదయమను ఔషధరాజము, 3 చంద్రుఁడు పుట్టుట

చంప సం. వి ఆ. స్త్రీ. కర్ణుని పట్టణము చూ, దేశము.

చంపకకేసరి పా ఒకానొక వృత్తము. ఇది ఒక్కొక్కపాదమునందు స, జ, స, స, స, వగణములు గలిగి తొమ్మిదింట యతిగల సప్తదశచ్ఛందస్సునందుఁ బుట్టినవృత్తము. ఉదా - "సనకాదియోగినుతు-జాంబవతీప్రియునిర్వికల్పునమేయు నక్షరువి-భున్యమళార్జున భంజనున్." చూ, వృత్తము. 1 [చూ, సంపెఁగ.

చంపకలిక సం. వి ఆ. స్త్రీ. సంపెంగమొగ్గ.

చంపకమాల. పా ఒకానొక పద్యము ఇది యొక్కొక్కపాదమునందు న, జ, భ, జ, జ, జ, రగణములు గలిగి పదునొకండవయింట యతిగలిగి ఇరువదియొకటవ ఛందస్సునందుఁ బుట్టిన పద్యము ఉదా — "పరమదయాళుమూర్తివని-భావములోపల సేవసేసెదన్" చూ, వృత్తము 1

చంపకమాలి పా ఒకానొక వృత్తము ఇది యొక్కొక్కపాదమున భ మ స గురువులు గలిగి యేడవయింట యతిగల పదవ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము ఉదా — "భూమిధరశ్రాంతు-ల్పాలుపారన్, భ్రేమభమంబుల్గో - రిసగంబుల్, దామనుతించుస్సం-దనుతుష్యా, మామకరాంకుం జంపకమాలిన్." చూ, వృత్తము. 1.

చంపకము. సం వి అ. పుం 1.=చేనుపకము చూ, సంపెఁగ (దీనికి దోహదక్రియ ముఖరాగము. కర్ణికారమునకు సల్లాపమును, కురవకమునకు ఆలింగనమును దోహదక్రియలని యెఱుంగునది), న. 2 ఒకరకము అరటిపండు చూ, రంభ. 2, 3 సంపెంగపువ్వు చూ, సంపెఁగ.

చంపకరంభ సం వి. ఆ. స్త్రీ సువర్ణకదలి * చూ, రంభ. 2

చంపకోల్వము. సం. వి. అ. పుం చూ, పనస. 2 * [చూ, దేశము

చంపాపురి సం వి ఈ స్త్రీ చంపానగరము

చంపాగాయి బ్రాహ్మణులు పా నేపాళదేశపు బ్రాహ్మణులలో నొకతెగవారు చూ, బ్రాహ్మణులు.

చంపువు సం. వి. ఉ స్త్రీ. కావ్యభేదములలో నొకటి, వాఙ్మయభేదము (అని కొందఱు) మా, పరికథ (చూ, ఖండకథ, కథ, ఆఖ్యాయిక, పరికథ)

చంపేశుఁడు. సం వి అ. పుం. కర్ణుఁడు, సూతపుత్రుఁడు చూ, రాధేయుఁడు

చంబుకము సం వి అ. న. రూ-చబుకము-చబూకము- చాబుకము-చాబూకము- చిబుకము- చిబూకము-చీబుకము- చీబూకము-చుబుకము, గడ్డము చూ, శ్మశ్రువు.

చకితము సం వి అ. న. 1. భయము చూ, వెఱపు, 2 నాయికకు దేనిచేతనైనను ప్రియునియెదుట కలిగెడు భయసంభ్రమము చూ, వెఱపు, అం 3. శృంగారచేష్టలు పదునెనిమిదింటిలో నొకటి చూ, శృంగారచేష్టలు

చకితుఁడు సం విణ భయపడినవాఁడు / చూ, శంకితుఁడు.

చకురము. సం.వి. అ. పుం. చూ, రూ-చికురము.

చకోరకము సం వి. అ పుం చూ, వెన్నెల పులుఁగు.

చకోరము సం. వి. అ. పుం. —పై—

చక్రంద. సం. వి ఆ స్త్రీ. చూ, వాయింట*

చక్రకారకము. సం వి అ పుం వ్యాఘ్రనఖమను గంధద్రవ్యము చూ, రాజార్హము

చక్రగుచ్ఛము సం వి అ పుం అశోక * చూ, శిశులాదని 1. [రాట్నము

చక్రడోల. సం. వి. ఆ స్త్రీ చూ, ఉంయల

చక్రధరము సం వి అ పుం చూ, సర్పము

చక్రధరుఁడు సం వి. అ పుం 1. వెన్నుఁడు చూ, విష్ణువు 1, విణ. 2 గ్రామముతేలు వాఁడు. చూ, రాజు 1

చక్రపక్షము. సం వి అ పుం అంచె చూ హంస 1 [జీల*

చక్రపరివ్యాధము. సం. వి అ పుం చూ,

చక్రపర్ణి. సం వి. ఈ. స్త్రీ చూ, తులసి *

చక్రపాణి సం వి ఇ పుం. చుట్టుకైదువు తాల్పు, నారాయణుఁడు చూ, విష్ణువు 1

చక్రపాదము సం వి. అ పుం 1 తేరు: చూ, శకటము 1, 2. ఏనుఁగు చూ, హస్తి

చక్రపుంఖము సం వి అ. పుం. అమ్ము. చూ, బాణము. 1.

చక్రఫలము సం వి అ పుం అట్టనమను బాణము చూ, బాణము 1

చక్రబంధము పా. శబ్దాలంకారములలో నొకటి చూ, శబ్దాలంకారములు (చూ, హేతువు.2)

చక్రబంధువు సం.వి.ఉ.పుం. చూ, సూర్యుఁడు.

చక్రబాంధవుఁడు సం వి అ పుం. చూ, సూర్యుఁడు. [చూ, విష్ణువు. 1.

చక్రభృత్తు సం. వి త్ పుం. వెన్నుఁడు:

చక్రభేదిని సం. వి. ఈ స్త్రీ చూ, రాత్రి.

చక్రభ్రమిన్యాయము. పా చక్రపు అంచు మీఁదిది క్రిందికి, క్రిందిది మీఁదికి వచ్చుచుండునను రీతి

చక్రమండలము. అం కరణములం నూటయెనిమిదింటిలో నొకటి. చూ, కరణములు.

చక్రమండలి సం వి. న్ పుం కొండచిలువ. చూ, సర్పము. [న్నాటము*.

చక్రమర్దకము. సం వి అ పుం చూ, ప్రపు

చక్రమర్దనము. సం వి అ పుం —పై—

చక్రమర్దము సం వి అ. పుం చూ, జిల్లేడు*

చక్రము సం వి అ న 1. సుదర్శనమను బాణము చూ, బాణము 1, 2 గాలిగుడి. చూ, వలిదగుడి, 3 గుంపు. చూ, సమూహము, 4 దండు చతురంగపుసేన (అనికొందలు) చూ, సేన, 5 రాష్ట్రము చూ, దేశము; 6 గ్రామసమూహము, 7. చూ, కుమ్మర సారె, 8 నీటిసుడి చూ, సుడి. 1; 9 చిన్నశాఖము చూ, లోహము 1, 10 బండిని లాగు గుండ్రని చట్రము, అరి, ఓ చూ, శకటము 1, పుం 11= జక్కవ రూ- చక్రవాకము చూ, బటువు గువ్వ, అం. 12 విష్ణ్వాయుధములైదింటిలో నొకటి చూ, విష్ణ్వాయుధములు, 13 సంయుత హస్తముల లోనొకటి చూ, సంయుత హస్తములు, 14. ఆయుధములు ముప్పదిరెండింటిలో నొకటి. చూ, బాణము 1, అం 15. పాదరేఖలలో నొకటి: చూ, స్త్రీలక్షణాంగములు

చక్రముఖము. సం వి అ. పుం. పంది చూ, సూకరము.

చక్రములు. అం 1 మూలాధారము, స్వాధిష్ఠానము, మణిపూరకము, ఆహితము, విశుద్ధము, హాంతుము (6) (అనియు) మూలాధారము, స్వాధిష్ఠానము, నాభి, హృదయము, కంఠము, ఘంటిక, భ్రూవు, బ్రహ్మరంధ్రము, గగనము (9) (అనియు) రెండు విధములు;

2. రాశిచక్రము, అంశచక్రము, ఆరూఢచక్రము మొ (చక్రములోని రాసులు - మేషము, వృషభము, మిధునము, కర్కాటకము, సింహము, కన్య, తుల, వృశ్చికము, ధనుస్సు, మకరము, కుంభము, మీనము)

చక్రరదము సం వి అ. పుం. చూ, చక్రముఖము. [చూ, లక్షణము 1

చక్రరేఖ. సం వి ఆ స్త్రీ. రాజపత్నీలక్షణము:

చక్రల. సం. వి ఆ స్త్రీ వట్రువమున్తై* చూ, తృణము 1. [చూ, సోమవల్లి

చక్రలక్షణ సం వి ఆ. స్త్రీ తిప్పతీఁగె*

చక్రవక్త్రము సం. వి అ న దరిద్రవతీలక్షణము చూ, లక్షణము. 1

చక్రవర్త. సం వి. ఆ. స్త్రీ. రూ-చక్రవర్తము- చక్రవర్తిని ఒకరకము కూరాకు* చూ, వాస్తూకము-వాస్తుకము (ఇది తెల్లరకము, ఎఱ్ఱరకము అని రెండువిధములు. దీనితైలము కొంకిపురుగువ్యాధిలో పనిచేయును ఈకూర మలమును భేదించును)

చక్రవర్తము సం. వి. అ పుం.—పై.—

చక్రవర్తి సం వి న్ పుం = చేక్కురవతి చూ రాజు 1 (ఇ పుం. అని కొందఱు)

చక్రవర్తిని సం వి ఈ స్త్రీ 1 సార్వభౌమురాలు, రాణి చూ, రాజు 1, 2 కోరింద* చూ, మదపత్రి, 3 చూ, చక్రవర్త

చక్రవర్తులు అం హరిశ్చంద్రుఁడు, నలుఁడు, పురుకుత్సుఁడు, పురూరవుఁడు, సగరుఁడు, కార్తవీర్యార్జునుఁడు. (6) చూ, మహారాజులు.

చక్రవాకము సం వి. అ. పుం = జేక్కువ చూ, బటువుగువ్వ.

చక్రవాకముఖప్రియము సం. వి అ. పుం కంచెయీడ*: చూ, శర్కరాంకము

చక్రవాటము. సం వి అ పుం. 1 దగ్గఱ చూ, సమీపము. 1; 2. దీపపుకుందె చూ, ప్రమిదె (చూ, పాత్రము. 8)

చక్రవాటుఁడు సం వి అ పుం పనిఁబూనినవాఁడు

చక్రవాస్తుకము సం వి అ పుం చక్రవర్తికూర * చూ, వాస్తుకము

చక్రవాళ. అం. క్షుద్రప్రబంధము [హము

చక్రవాళకము సం వి అ న చూ, సమూ

చక్రవాళము సం వి అ న 1 —పై.—, 2 గాలిగుడి చూ, వఱదగుడి, పుం. 3 చుట్టుఁగొండ (రూ- చక్రవాడము) చూ, పర్వతము, పా 4 ఒకానొకవృత్తము చూ, వృత్తము 1

చక్రవృద్ధి సం వి ఇ స్త్రీ. 1 వడ్డీకివడ్డీ చూ, వడ్డి. అం. 2 ధనవృద్ధులు నాలుగింటిలో నొకటి చూ, ధనవృద్ధులు

చక్రశీర్షకము సం వి అ పుం తగిరిస *. చూ, ప్రపున్నాటము.

చక్రసంజ్ఞము సం. వి. అ న వంగము, తగరము' చూ, లోహము 1.

చక్రసంవరుఁడు సం వి. అ పుం బుద్ధభేదము చూ, బుద్ధుఁడు 1

చక్రాంకితము సం విణ గుండ్రని గుఱుతిడఁబడినది (చూ, అంకితము)

చక్రాంగము. సం. వి అ పుం 1 = జక్కువ చూ, బటువుగువ్వ, 2 అంచె చూ, హంస, 3 గొడుగు చూ, వారితె

చక్రాంగి సం వి. ఈ స్త్రీ 1 ఆఁడుఅంచె చూ, హంస, 2 రూ-శక్రాంగి కటుకరోహిణి * చూ కటులాదని 1, 3. దూసరి* చూ, వత్సాదని.

చక్రాంతము అం. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి: చూ, కరణములు

చక్రాటము సం. వి. అ పుం ముప్పదిరెండు గురిగింజల యెత్తు బంగారునాణెము చూ, లోహము. 1.

చక్రాటుఁడు సం. వి అ పుం 1 పాముల వాఁడు చూ, వ్యాళగ్రాహి, 2 చూ, వంచకుఁడు. 1

చక్రాణి. సం. వి. అ. న. బ ఏటివంపు, భూమి నిర్ధిక్రమించి నీళ్ళూరివచ్చెడు బుగ్గ (అనికొందఱు) చూ, పుటభేదము (ఏ చక్రము) (అమ.-వారివర్గము.)

చక్రాధివాసి సం. వి. న్. పుం చూ, నారింజ*

చక్రాయుధప్రయోగము. అం తంత్రము లఱువదినాలుగింటిలో నొకటి. చూ, తంత్రములు

చక్రాయుధము సం. వి ధ్ స్త్రీ, అ న. ఆయుధము చూ, బాణము 1.

చక్రాలతిప్పుడు అం: చూ, బాలక్రీడ

చక్రి సం వి న్. పుం 1 వెన్నుఁడు చూ, విష్ణువు 1, 2 =జక్కవ చూ, బటువుగువ్వ, 3 చూ, సర్పము, 4 రారాజు చూ, రాజు. 1, 5 కుమ్మరి చూ, మృత్కారుఁడు, 6 తేసు. చూ, శకటము. 1, 7 కప్ప. చూ, మండూకము. 1, 8 చూ, తెలుకులవాఁడు, 9 పురోహితుఁడు చూ, యాజ్ఞికుఁడు, 10 గ్రామముల కధికారి చూ, రాజు 1

చక్రికాయంత్రము సం వి అ న చూ, తిరుగలి [రాసభము

చక్రీవంతము. సం. వి త్. పుం. గాడిద చూ,

చక్రోద్ధుఁడు సం.వి అ పుం. జేస్కలకేఁడు, కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు

చక్షుఃప్రీతి అం ద్వాదశావస్థలలో నొకటి చూ, ద్వాదశావస్థలు

చక్షువు. సం వి స్. న 1. కన్ను చూ, నేత్రము 1, అం 2. ఇంద్రియము లయిదింటిలో నొకటి. చూ, ఇంద్రియములు, (చూ, వ్యాపీకము)

చక్షుశ్రవణన్యాయము. పా. పామునకు వినికి యున్నప్పుడు చూపును, చూపున్నప్పుడు వినికియు నుండదనురీతి.

చక్షుశ్రవము. సం. వి స్ పుం. చూ, సర్పము.

చక్షుష్య సం. వి. అ స్త్రీ 1. అందకత్తె చూ, స్త్రీ, 2 పాలకూర * చూ, మనుపాల, 3 చూ, వద్ది *, 4 పాడిపిండి చూ, సాదము (1), 5 రూ-చక్షుష్యము. అడవియులవలు: చూ, సరటి.

చక్షుష్యము. సం వి. అ. పుం, న. 1. చూ, మొగలి *, 2 చూ, శ్రీపుష్పము *, పుం 3 చిల్ల * చూ, సల్లకి, 4. మునుగ *: చూ, శిగ్రువు 1, 5 చూ, రసాంజనము, 6 చూ, రూ-చక్షుష్య 5, విణ 7 హితమైనది చూ హితవు.

చటక. సం వి అ స్త్రీ 1. ఆఁడుపిచ్చుక (చటకక అనియు) చూ, పిచ్చుక, 2 ఆఁడుపిచ్చుక పిల్ల చూ, పిచ్చుక, 3 పిప్పలివేరు చూ, పిప్పలి. 1, అం. 4 గతులు పండ్రెండింటిలో నొకటి (చటకగతి) చూ, గతులు.

చటకగతి అం. చూ, చటక 4

చటకము సం వి. అ. పుం 1 చూ, పిచ్చుక, 2 కోడి చూ, పుంజు

చటకవిలసితము అం. వ్యాకరణబంధము లిరువదియొకటింటిలో నొకటి (చూ, అదూషితము) చూ, వ్యాకరణబంధములు

చటకారి వా వి 1. హిందూదేశమునఁబుట్టిన ఆంగ్లేయసంతతివాఁడు, 2 చూ, నిష్ప్రయోజకుఁడు.

చటకాశిరము సం వి స్ న పిచ్చుకతలవలెనుండునది. (చటకా-శిరః అనిరెండుపేళ్లుగాఁగొందఱు. అప్పుడు శిరశ్శబ్దము అ పుం)

చటకోత్తమ సం. వి. అ. స్త్రీ. ఆఁడు ఊరఁబిచ్చుక చూ, పిచ్చుక. [క్రము. 1.

చటాకము. సం. వి. అ. పుం చూ, రూ-చటు.

చటాకు. వా. వి. $\frac{1}{16}$ సేరు, 5 తులములు, ఒకగిద్ద (తెనుఁగున వాడుక.)

చటుచాటుని. సం వి ఇ. పుం. ప్రియవాక్యము చూ, శబ్దము 2. [తము. 3

చటులము. సం. విణ. చలించునది. చూ, వలి

చటుల్లోలుఁడు. సం. విణ ప్రియోక్తులం గొసక్తి గలవాఁడు చూ, చాటులోలుఁడు

చటువు. సం వి ఉ. పుం. 1 చూ, కడుపు, 2. రూ-చాటువు చూ, చటుచాటుని, 3 యోగుల ఆసనవిశేషము (చూ, ఆసనములు) చూ, స్వస్తికాసనము

చణకపుష్పి సం వి. ఈ స్త్రీ చూ, కలభకర్ణిక *.

చణకము. సం. వి. అ. పుం. 1 =సెనగ* చూ, సెనగలు. (త్రి అని శ. ర), 2 గాలి చూ, వాయువు [యనముని. చూ, ముని 1

చణకాత్మజుఁడు. సం. వి. అ పుం వాత్స్య

చణపుష్పి. సం. వి ఈ. స్త్రీ: చూ, రూ-చణకపుష్పి * [త్పణము. 1

చణిక సం వి ఆ స్త్రీ అంటిస * చూ

చతుఃప్రాసము. పా. నాలుగక్షరములువచ్చునది

చతురంగము. సం వి. అ న 1,=చేదరంగము ఒకయాట. (ఇందు రాజు 1, మంత్రి 1, ఏనుఁగులు 2, గుఱ్ఱములు 2, శకటములు 2 బంట్లు 8 ఒకవైపునను, ఇవ్విధంబుననె రెండవవైపునను ఉండి రెండుబలములును నడకలారంభించును), అం 2 అవధానము లెనిమిదింటిలో నొకటి చూ, అవధానములు

చతురంగములు అం. ఏనుఁగులు, గుఱ్ఱములు, రథములు, కాల్బంట్లు (4)

చతురంగులము. సం వి. అ పుం. 1 చూ, రేల *; 2 అపరకర్మమందలి పిండివంట. చూ, మల్లకము. [భూమి. 1

చతురంత సం. వి. ఆ. స్త్రీ. నేల' చూ,

చతురంతయానము సం వి అ. న చూ, పాలకి

చతురబ్ద సం వి ఆ స్త్రీ నాలుగేండ్ల (ఆవు) పెయ్య చూ, ధేనువు (చతుర్హాయని)

చతురము సం వి అ న 1 గజశాల చూ, సదనము 1, పుం. 2 అభినయహస్తవిశేషము. చూ, వ్యంజకము, 1, 3 =చేదరము పొడవు X వెడల్పు = చతురము చూ, వైశాల్యము, 4.=చేదరము సమమైన నాలుగు మూలలు కలది, చౌకము చూ, వైశాల్యము అం 5 సంయుతహస్తములు ముప్పదిరెండింటిలో నొకటి చూ, సంయుతహస్తములు, 6. అసంయుతహస్తములు నలుబదెదింటిలో నొకటి చూ, అసంయుతహస్తములు, 7 భూక్రియలేడింటిలో నొకటి చూ, భూక్రియలు, 8 కరణములు నూటయెనిమిదింటిలో నొకటి చూ, కరణములు

చతురశ్రి సం వి ఆ స్త్రీ. తుమ్మ * చూ, విట్ఖదిరము

చతురశ్రము అం తాళజాతులు(జాతిక్రియలు) అయిదింటిలో నొకటి చూ, తాళజాతులు (చూ, జాతిక్రియలు చూ, తాళము 2)

చతురశ్రికము సం వి అ పుం 1 చూ నలువెలఁగ *, 2 చూ, దాఁగలి

చతురస్రము సం విణ.=చేదరము చూ, చతురము 3-4.

చతురాననుఁడు సం వి అ. పుం నలువ చూ, బ్రహ్మ 1.

చతురిక. అం. దూతీచతుష్టయములో రెండవది. (ఇందు ప్రహిత, ఉద్వహిత, పత్రహారి, భావన, పత్రిక, మూక, స్వయం, భావదూతిక గలవు) చూ, దూతీచతుష్టయము.

చతురిమ. సం. వి. న్. పుం నేరుపు: చూ, సామర్థ్యము. 1.

చతురుఁడు. సం. విణ =చేదుర. రూ-చాతురుఁడు చూ, సమర్థుఁడు. 1

చతురుమొన. అం. మల్లశాస్త్రమునందలి మొనలు పండ్రెండింటిలో నొకటి చూ, మొనలు.

చెలో వా వి. బండితోటలు లోనగువానియందగు ననుకరణము చూ, హలాహలా

చెల్క. దే వి చూ రూ-చెలక

చెల్గు దే స క్రి చూ, రూ-చెలగు

చెల్ది దే వి చూ. రూ-చెలది

చెల్మి దే వి చూ. రూ-చెలిమి.

చెల్ల దే. దని బతార్థకము, సంతాపమును దెలుపునది చూ, సంతాపము

చెల్లఁబో దే అవ్య (చెల్లన్ + పో) —పై—

చెల్లచెదరు దే విణ (చెదరు + చెదరు) రూ-చెల్లాచెదరు మిక్కిలి చెదరినది చూ, యథాయథా

చెల్లాచెదరు దే విణ —పై—

చెల్లించు దే స. క్రి ఓడించు, ఆం, భా త్రృ 124 చూ, జయించు.

చెల్లియ దే వి చూ, రూ-చెలియలు-చెల్లెలు

చెల్లియలు దే వి. —పై—

చెల్లు దే వి 1 బాకీదారు యిచ్చిన సొమ్మును తన బాకీపత్రము వెనుక తట్టున వ్రాయు జమ చూ, వసూలు విణ 2 చెరినది. "చెల్లురూపాయిలు ముప్పది", అ క్రి 3 చచ్చు చూ, మరణించు, 4 వెచ్చమై తీఱు అయిపోవు-రూ-సపోవు, 5 కడమీ చూ, సను 3, 6 కొ. సాను జై 6 ఆ 46 చూ, సిద్ధించు, 7 తగు, యుక్తమగు చూ, సరిపడు 2, 8 శక్యమగు చూ వసపోవు, 9 దీర్ఘమగు చూ, సాఁగు 2, 10 ు బ. "నాకు రూకలు చెల్లెను." చూ, తెగియు

చెల్లుబడి దే వి 1 అధికారము, ప్రాబల్యము చూ, ప్రక్రియ 1, విణ 2 సిద్ధిఁ బొందినది చూ, రపము

చెల్లె దే. వి చూ రూ-చెల్లియ.

చెల్లెలికట్టు దే వి చూ, రూ-చెలియలికట్ట

చెల్లెలు దే వి చూ, రూ-చెల్లియలు.

చెల్వ దే. వి. చూ, రూ-చెలువ.

చెల్వు. దే వి చూ, రూ-చెలువు. (కాంతి - ఆం, భా పని 30, మంజులము - వేం ఆం 56.)

చెవాకు ద్వ. వి చూ, రూ-చెవియాకు

చెవి. వై వి =శ్రవః 1 శ్రవణము చూ, శ్రోత్రము 2 రాట్నము లోనగు యంత్రములయందుఁ గల తదవయవ విశేషము, 3. తాళపుచెవి చూ, బీగము

చెవికెక్కు జా వినుటకసహ్యమైనది "చెవికిఁ జేఁదుగానున్నను దనకుఁ దోఁచినహితము నిశ్శంకముగ వాక్రువ్వవలయును" (నీతిచంద్రిక-విగ్రహము) [పోఁగు. 1

చెవికెలు. దే వి గట్టినూలుపోచేలు చూ,

చెవికొణక ద్వ వి చూ, కొనచెవి

చెవిగఱచుట జా రహస్యముచెప్పుట "చెరువంజేరి యెవ్వరో చెవి గఱచెదరు" (నీతిచంద్రిక)

చెవిగూబ ద్వ వి చెవిబొక్క, గూబ, (సం ప) — బుసభము, కర్ణజాహము కర్ణమూలము, కర్ణరంధ్రము (చెవిమొదలు అని కొందఱు) [సర్పము.

చెవిచోరుపాము ద్వ వి కర్ణజలూకః చూ,

చెవిటి ద్వ విణ (చెవి + అవిటి) చెవిటివాఁడు చూ, బధిరుఁడు

చెవిటిమూఁగ ద్వ విణ. చెవుడును మూఁగతనమును గలవాఁడు (సం ప) అనేడమూకుఁడు, ఏడమూకుఁడు (చూ, బధిరుఁడు)

చెవితెమ్మె ద్వ వి. పోఁగులుంచుకొను తావు

చెవిదోరబెట్టు ద్వ స క్రి ఆలకించు చూ, విను 2

చెవిబొక్క ద్వ. వి చూ, చెవిగూబ.

చెవియొగ్గు ద్వ. స క్రి చూ, చెవిదోరఁబెట్టు

చెవినిల్లుగట్టుకొనుట. జా. తఱుచుగాఁ జెప్పుట.

"పే మెల్లఁబలుదెఱంగులఁ జెవినిల్లుకట్టుకొని పోరిన మామాటలు పాటిగాఁగొనక" (నీతిచంద్రిక-విగ్రహము.)

చెవిపోటుజాతకుఁడు. పా ద్వితీయాధిపతి లగ్నమునను్నను, ద్వితీయాధిపతియష్టమమున గుళికునితోఁగూడి కుజసంబంధమున్నను, తృతీయమునఁ గుజుఁడుండి రాహువుచేఁ జూడఁబడినను, తృతీయాధిపతి క్రూరషష్ట్యంశల యందుఁజేరి శుభదృగ్యోగము లేనపుడును చెవిపోటుప్పుడప్పుడు గలుగుచుండును వీరికి శుభగ్రహసంబంధము లేకుండనుండవలెను చూ, కర్ణరోగజాతకుఁడు.

చెవిమొదలు. ద్వ. వి చూ, చెవిగూబ

చెవియాకు ద్వ వి (చెవి + ఆకు) 1 లక్కాకు: చూ, భూషణము 2. 2 తాటంకము (చూ, కమ్మ 2). చూ, భూషణము 2.

చెవిలోసొంటికొమ్మూఁదుట. జా "ఉ మీ దొరమేఁకు రాగ్రహ సమేతుఁడు సూర్యసుతుండు దేవతా, సూదన బాణవేగమున సొమ్మసిలెం జెవిలోన సొంటికొమ్మూదినవాఁడవైతివె యహోయిటువంటివె భృత్యకృత్యముల్" (రామాభ్యుదయము) [బెట్టు

చెవివాలఁబెట్టు ద్వ స క్రి చూ చెవిదోరఁ

చెవివేయుట జా చెప్పుట "ఎప్పటివప్పుడు మనచెవులవేసి చేనుచుండవలయును" (నీతిచంద్రిక-విగ్రహము)

చెవుడు. వై వి = క్ష్వేడః చెవులువినని రోగము, బాధిర్యము చూ, బధిరితము.

చెవుడుపడు వై. అ. క్రి. చెవుడుగలదగు రూ-చెవుడ్పడు (ప్రే)-చెవుడుపఱచు)

చెవుడుపాటు. వై వి. చెవుడుపడుట, చెవిటితనము రూ-చెవుడ్పాటు. [పడు

చెవుడ్పడు. వై అ. క్రి. చూ, రూ-చెవుడు

చెవుడ్పాటు. వై. వి. చూ, రూ-చెవుడుపాటు

చెవులపిల్లి వై వి. చూ, చెవులపోతు

చెవులపూవులు వై. వి. బ కర్ణభూష.కళా.7, ఆ 66 చూ, భూషణము. 2

చెవులపోతు ద్వ వి కుందేలు చూ, శశము

చెవులుబట్టియాడించుట. జా. లోఁకువచేయుట. "భూభిభుండారంభరహితుండైనచోఁ బగవారు తలమీఁది వానినయినం జెవులుబట్టి యాడింతురు." (ధర్మజ రాజసూయము), "నిను గీతిసాహితీమో, హనవాణులు చెవులు బట్టి యాడింపఁగా." విజ 1, ఆ 156, "సీ. చిన్నప్రాయపు లేడిఁ జెవులు పట్టాడింపఁగ తినున్న చిరామ కన్నుదోయి." విజ 2, ఆ. 104

చెవ్వ దే వి. శిశువులకు పుట్టినతోడనే కలుగు తెవులు, చెవ్వకాయలు: చూ, రోగము 1

చెవ్వకాయలు. దే వి —పై —

చెవ్వాకు ద్వ వి చూ, రూ-చెవియాకు 1-2, బ 3 వ్యర్థోక్తులు "అవ్వాకులు చెవ్వాకులు పేలుచున్నాఁడు." చూ, శబ్దము 2

చే

చే వై అప 1 తృతీయావిభక్తి యందగువచ్చు ప్రత్యయము చే చేత, తో తోడ, వి 2 = శయ. రూ-చెయ్యి-చెయి చూ, హస్తము

చేఁ జూపియనుగుట. అం అష్టకష్టములలో నొకటి చూ, అష్టకష్టములు.

చేఁత వై. వి =చేష్టా. 1 చేయుట, 2 పని, కృత్యము స్వా 3 ఆ. 33 చూ, వ్యాపారము 1, విణ. 3 కృత్రిమము."చేఁతగట్టు."

చేఁతకాఁడు ద్వ. విణ. క్రియావంతుఁడు. అచ్చ ఆ, కాం. 93. చూ, సమర్థుఁడు

చేఁతగట్టు. వై. వి. కృత్రిమాద్రి చూ, పర్వతము

చేఁతపెయ్య. ద్వ.వి. చనిపోయినపెయ్యయొక్క—

తోలును గడ్డిపైకప్పి దూడయాకారముగ చేయఁబడిన కుత్సితరూపము చూ, ధేనువు

చేఁతరాసి వై. వి.=ఝురసి రూ-చేఁతలాసి చూ, శకుల.

చేఁతరికము. దే వి. రూ చేఁతతికము 1 వైరము చూ, విరోధము 1 2 కీడు. చూ, హాని 2

చేఁతతికము దే వి. —పై.—

చేఁతలాసి వై వి =' చూ, చేఁతరాసి

చేఁతిదొండ ద్వ. వి చేఁదుగలదొండ* చూ, దొండ

చేఁతిదోస. దే వి చేఁదుగలదోస* చూ, దోస

చేఁతినీరు ద్వ వి. తిక్తోదకము చూ, సలిలము

చేఁతిపొదువ అం మల్లయుద్ధమునందలి మెలఁకువ చూ, మల్లశాస్త్రము

చేఁతిపుచ్చ దే వి. తిక్తకాళింగి* (గాఢవిరేచనకారి, గర్భిణీస్త్రీలకియ్యరాదు) చూ, పుచ్చ.

చేఁతిపొట్ల ద్వ వి. పటోలిక* చూ, పొట్ల

చేఁతిబీఱ దే వి చేఁదుగలబీఱ* చూ, బీఱ

చేఁతియానుగు దే వి చేఁతిసొఱ* చూ, సొఱ

చేఁతిసొఱ దే వి. —పై—

చేఁత్రాడు దే వి (చేఁదు+త్రాడు) నీరు చేఁదునట్టి త్రాడు చూ, సూత్రము 1

చేఁద దే వి (చేఁదు+అ) నీరుతోడుపాత్రము, బొక్కెన. చూ, పాత్రము 6

చేఁదబావి ద్వ వి చూ, నుయ్యి

చేఁదు దే వి 1 చూ, తిక్తము, 2 వికటగంధము అం, భా. ప్ర 107 చూ, సుగంధము, అ క్రి 3 ఆకర్షించు చూ, లెమ్ము, అం 4 షడ్రసములలో నొకటి చూ, రసములు

చేఁదుమేపుట జా ఇష్టములేని పనిచేయించుట

చేఁప దే వి 1. ఝుషము చూ, మత్స్యము 1, 2 శుష్కమత్స్యము చూ, మత్స్యము. 1.

చేఁపనూనె ద్వ. వి మత్స్యములతైలము (కాడ్‌లివర్ ఆయిల్) క్షయ, రికెట్సు అను తెవులు కుదుర్చును సుఖవిరేచనకారి) చూ, తైలము

చేఁపరాసి ద్వ వి మీనరాశి చూ, రాశి.

చేఁపలబుట్ట. ద్వ వి కువేణి చూ, వల 1.

చేఁపు. దే వి 1 పొలదిగ్రవము, అ క్రి 2 పొలుదిగ్రవించు, "ఆవు చేఁపు" చూ, స్రవించు

చేఁపుడు. దే వి. చేఁపుట.

చేకట్లు ద్వ వి బ హస్తభూషా విశేషము, (ఇక్కడమతియొక యర్థము చేతికట్లు) వసు 2 ఆ 44 చూ, భూషణము 2.

చేకత్తి ద్వ వి. కరవాలము. చేతికత్తి చూ, రిష్టి 2. [చూ, వత్తి

చేకము దే వి వస్త్రముయొక్కదిశ, బద్దె

చేకానుక ద్వ వి రాజులలో నగు వారినిఁ జూడఁబోవునపుడు కొనిపోయెడి యుపహారము చూ, లంచము [చూ సిద్ధించు

చేకుఱు దే అ క్రి రూ- చేకూఱు. లభించు.

చేకూడు ద్వ. అ క్రి 1 —పై —, ప్రే 2. చేకూరుచు.

చేకూరు దే అ క్రి చూ, రూ- చేకుఱు

చేకూఱు దే అ క్రి -పై- అం, భా త్రి 89.

చేకొణద దే వి రూ- చేకొణిది క్షీరమోరట* చూ, మోరట

చేకొణిది దే. వి. —పై—

చేకొణుజు దే. వి. శిథిలి. పచ్చరంగుగల చెదపురుగు చూ, పిపీలిక

చేకొణుదు దే వి —పై—

చేకొను ద్వ స క్రి 1 గ్రహించు చూ పుచ్చుకొను, 2 ఆదరించు చూ, సంభావించు, 3. గెలుచు చూ జయించు, ప్రే 4 చేకొలుపు

చేకోక్తి. అం. అర్థాలంకారములలో నొకటి;

లోకోక్తియన్యార్థగర్భితమగుట ఉదా.— "పాముకాళ్లు పాముఎఱుంగును" చూ, అలంకారములు 3 (ఛేకోక్తి అనికొందఱు)

చేగ. దే వి 1 రూ- చేవ చూ, సారము, 5; 2. దృఢము చూ, స్థిరము, 3 చాఁగ* చూ, సిరివ [ఏనుఁగు చూ, హస్తి.

చేగలమెకము ద్వ వి (చే+కలమెకము)

చేగలవాఁడు ద్వ. వి (చే+కలవాఁడు) ఈగి కలవాఁడు చూ, వదాన్యుఁడు [భక్ష్యము

చేగోడి దే వి (చే+కోడి) కోడిబడ చూ,

చేచేమురు ద్వ. వి నెయ్యి సాంబ మాన 47 చూ, తైలము

చేట దే వి. 1 చెరిగెడు సాధనము చూ, శూర్పము, 2 కీడు చూ, హాని 2, అం 3. మల్లబంధవిశేషములలో నొకటి చూ, మల్లశాస్త్రము.

చేటకుఁడు సం వి అ పుం 1 దాసుఁడు చూ, సేవకుఁడు; 2 ఉపపతినాయకులలో భేదము చూ, నాయకనర్మసచివులు (నాయకసఖులు, (రూ-చేటుఁడు)

చేటకొల్లారు. దే వి మూఁడు ప్రక్కలను చేరికకట్టడముగల యిల్లు చూ, సదనము 1

చేటగోళ్లబోటి ద్వ వి (చేటగోరు + బోటి) చుప్పనాక అచ్చ అగ, కాం 11 (చూ, శూర్పణఖ) చూ, రాక్షసి 1

చేటచెవులమెకము ద్వ వి ఏనుఁగు చూ, హస్తి [కుఁడు 1

చేటచెవులవేలుపు ద్వ వి చూ, వినాయ

చేటచేలు దే వి ఆఁడువారియొక్క యొక విధమైన కోకకట్టు

చేటపెయ్య వా వి చూ, చేఁతపెయ్య

చేటరిక్క ద్వ వి. కుమ్మరసారెచుక్క, విశాఖానక్షత్రము చూ, నక్షత్రము. 1.

చేటరిక్కనెల ద్వ వి. వైశాఖమాసము చూ, మాసము 1

చేటవీనులదణి ద్వ వి చూ, వినాయకుఁడు 1

చేటసవతురిక్క ద్వ వి చూ, చేటరిక్క.

చేటి సం. వి. ఈ స్త్రీ = చేడె 1 ఆఁడుది చూ, స్త్రీ, 2 పనికత్తె, తొత్తు చూ, స్త్రీ

చేటిక. సం వి ఆ స్త్రీ = చేడె —వై—, అం 3 చూ, అభిసారిక

చేటు వై వి 1 చేష్టా రూ చేట్పాటు-చెడి-చెడిది, కీడు చూ, హాని 2, దే వి 2 ఆపద చూ, విపత్తు, 3 నాశము చూ, నష్టి

చేటుఁడు సం వి అ పుం. 1 విటుఁడు చూ, సమర్థుఁడు, విణ 2 నికృష్టుఁడు చూ, వ్యాధుఁడు 2, అం 3 చూ, చేటకుఁడు (చూ, నాయకనర్మసచివులు-నాయకసఖులు)

చేటుపాటు దే వి 1 అశుభము చూ, హాని 2 2 ఆపద చూ, విపత్తు (రూ- చేట్పాటు)

చేట్పాటు దే వి —వై—

చేట్లకొఱవి దే విణ చూ, వ్యాధుఁడు 2

చేడకుఁడు సం వి అ పుం దాసుఁడు చూ, సేవకుఁడు

చేడి సం వి ఈ స్త్రీ 1 దాసి, తొత్తు చూ, స్త్రీ, దే వి (1) అశుభము, కీడు చూ హాని 2 [చూ, స్త్రీ.

చేడిక సం వి ఆ స్త్రీ దాసి, తొత్తు

చేడిది దే వి 1 అశుభము చూ, హాని 2, 2 ఆపద చూ, విపత్తు

చేడియ వై వి = చేటికా రూ- చేడె ఆఁడుది చూ, స్త్రీ [సేవకుఁడు

చేడుఁడు సం వి అ పుం దాసుఁడు చూ,

చేడె వై వి = చూ, రూ- చేడియ

చేడ్పడు ద్వ అ క్రి 1 గాసిల్లు చూ, బాధపడు, 2 చలించు చూ, చలించు.

చేడ్పాటు ద్వ వి చేడ్పడుట, బాధ, వ్యథ: చూ, దుఃఖము.

చేత్. సం అవ్య పక్షాంతరగము, అయితే, అట్లాయెనా, ఇటువలెనైన

చేత వై అప చూ, రూ-చే 1 [హారితకి

చేతకి సం వి ఈ స్త్రీ కరక* చూ,

చేతన సం వి ఆ స్త్రీ తెలివి చూ, బుద్ధి.

చేత-కి సం వి ఈ స్త్రీ: చూ, చేతకి*

చేతనము సం విణ ప్రాణముకలది, జంతువు చూ, ప్రాణి

చేతనరత్నములు అం బ్రహ్మ-క్షత్రియ-వైశ్య-శూద్ర- స్త్రీ- గృహ- వన- అశ్వ- గోరత్నములు (9) [(అగ్నియు) చూ, వీణె

చేతముకు ద్వ వి చిన్నతమును, చేతితుడుము

చేతవులు ద్వ అ క్రి 1. లభించు చూ, సిద్ధించు, 2 నష్టివచ్చు చూ, వమ్మవోవు

చేతస్సు సం వి స్ న మానసము, మది, మనసు చూ, హృదయము

చేతాఁకు ద్వ వి చూ, సాహసము

చేతికట్టి వై వి చూ, వేత్రము 1

చేతిబిడ్డ ద్వ వి (చేయి + బిడ్డ) పసిబిడ్డ చూ, శిశువు

చేతివట్టము దే వి చేతిసొమ్ముదంశుగ

చేతివ్రాలు ద్వ వి బ (చేయి + వ్రాలు) రూ- చెవ్రాలు చూ, సంతకము

చేతుకి సం. వి ఈ స్త్రీ చూ, రూ-చేతకి

చేతులప్పలించు ద్వ అ క్రి లోపటిమి అం, భా తృ 106 చూ, పస్తరించు

చేతులు అం. (హస్తములు) 1 శరీరాంగముల లోని (రెండు చేతులు) చూ, అంగము 9, 2 నఖక్షతస్థానములు తొమ్మిదింటిలోనివి (రెండు చేతులు) చూ, నఖక్షతస్థానములు, 3 కళలుండు స్థలములలోనివి (రెండు చేతులు) చూ కళలుండుస్థలములు

చేతులుచేయువు నోరుతినదు లో ఉదా — "క అడుగక యుండినఁదగువర, మిడు నేనిష్టారణంబ యీశ్వరుఁడైనఁ, బుడమింజేయువు చేతులు, కుసువదు నోరు నెను మాటలను దప్పగునే" (కుచేలోపాఖ్యానము)

చేతెఁడు ద్వ వి హస్తప్రమాణము

చేతోభవుఁడు సం వి అ పుం చూ, మన్మథుఁడు

చేత్రాడు దే వి 1 నీళ్లుతోడు పట్టి త్రాడు. చూ, సూత్రము 1, 2 మల్లయుద్ధాయుధము అం, భా ద్వి. 207 చూ, బాణము 1 (చూ, మల్లశాస్త్రము) [ణము 2

చేదండ ద్వ వి కయిదండ చూ, భూష

చేదర్పనము వై వి చూ, సెకాసుక. జై 3, ఆ 76 [యు వాడుక)

చేదస్తము వై వి.=చాందసము (చాదస్తమని

చేదర్థము పా ఇనా" చేదర్థంబునందగు ఉదా -"వాఁడువచ్చినన్ నేను బోయెదను" 'ఏని'యను నర్థముకలది చేదర్థము 'వచ్చినన్' అనఁగా వచ్చెనేని యని యర్థము (వ్యాకరణము)

చేదాటము అం 1 హిందోళజభాషలు తొమ్మిదింటిలో నొకటి చూ, హిందోళజభాషలు (చూ, భాష 1), 2 టక్కజభాషలు ఇరువదియొకటింటిలో నొకటి చూ, టక్కజభాషలు (చూ, భాష 1)

చేది సం వి ఇ పుం దేశములు ఏఁబదియాఱింటిలో నొకటి చూ, దేశము (చేదిదేశము- చైద్యము, డాహలము)

చేదిరాజు. సం వి. అ పుం. శిశుపాలుఁడు- శిశుపాలుఁడు, చేదిరాట్టు, చైద్యుఁడు, దమఘోషసుతుఁడు చూ, రాజు. 1.

చేదిరాట్టు సం వి. జ్ పుం చూ, చేదిరాజు

చేదిరియ వై. వి =శయపిప దివ్వటి చూ, దివిటి

చేదోడు. ద్వ విశ (చే + తోడు) రూ-చేయి దోడు. 1 కార్యసహాయుఁడు, 2 కార్య సహాయురాలు

చేదోడువాదోడు జా పనికి సహాయము, మాటకుసహాయము "చేదోడువాదోడుగన్"

చేను దే వి 1 బ చేలు పంటనేల కళా 8, ఆ 12 చూ, భూమి 1, 2 అడవి చూ, కీపినము (వైకృతమని కొందఱు)

చేపట్టు. దే వి 1 అనుగ్రహము చూ సాకతము 2 2, చోటు పాందు 4 ఆ 168 చూ, స్థానము 1, 3 ఆశ్రయము చూ, పాప్రు 2, 4 పెండ్లి చూ, వివాహము, 5 చూ, హస్తగ్రహణము, ద్వ స క్రి 6 అవలంబించు చూ, పాప్రుగొను 7. గ్రహించు చూ పుచ్చుకొను, 8 చూ, పెండ్లియాడు హరిశ్చ 2, ఆ 175

చేపట్టుకుంచము ద్వ విశ ఎవ్వరేదికోరినను దానినే నెఱవేర్చువాఁడు

చేపడవ ద్వ వి చిన్నపడవ చూ, హోడము

చేపడు వై అ క్రి 1 చిక్కు. పంచ వేం 4 ఆ 517 చూ, లోఁబడు, 2 లభించు చూ, సిద్ధించు

చేపల్లటీ ద్వ వి ఒకానొకపావురాయి వేం ఆం 98 చూ, పావురము

చేపెట్టియ వై. వి =శయపేటి రూ- చేపెట్టె చూ, మందసము.

[ణములు

చేబ. దే వి మల్లబంధవిశేషము చూ, విన్నా

చేబదులు. దే. వి. చేతిఅప్పు, అల్పకాలమునకుఁ దీసిన అప్పు చూ, బాకి. 2.

చేబాడిస. ద్వ. వి. చిన్నబాడిస.

చేబోడి ద్వ విశ చూ, నిర్ధనుఁడు.

చేమ దే వి దుంపజాతికూర, ఆలుకము, అలువు —రూ— అలూవు*; చూ, శకటము

చేమంతి వై వి = సేవంత చూ, రూ-సేమంతి* (ఒకానొక పూఁజెట్టు)

చేమంతిపువ్వు వై వి 1 జడయందును, కొప్పునను ధరించు ఆకుదానినగ చూ, భూషణము 2, 2 చేమంతి చెట్టున పూచిన పూవు

చేమటియావు దే వి రూ- చెమటియావు చిత్రవర్ణముగలగోవు చూ, ధేనువు

చేమపూరాజేఁనములు ద్వ వి బ ఒకరకమువడ్లు చూ, ధాన్యము

[తోడు 4

చేసరి దే " అతంచనము, తోడంటు చూ

చేమిరి దే వి —వై— (పేరుటవైపాలలో మజ్జిగమిడు చీట)

చేమోడుచు ద్వ అ క్రి రూ- చేమోడ్చు చూ, మొక్కు 2

చేమోడ్చు ద్వ అ క్రి —వై—

చేమోడుపు ద్వ వి రూ చేమోడ్పు చూ, మొక్కు 1

చేమోడ్పు ద్వ వి —వై—

చేయము సం వి అ న 1 పరుపడమ చూ, చయనము, వా దే క్రి (1) కావింపను

చేయమ్ము. వై వి =శయాంబక (చేయి + అమ్ము) చేతితోప్రయోగించెడు బాణము, శోడము చూ, బాణము 1

చేయలంతి ద్వ. వి. విశ (చే + అలంతి) దగ్గఱ చూ, సమీపము. 1

చేయి. వై. వి 1. =శయ. రూ- చే-చేయి చూ, హస్తము, 2=శయ తొండము చూ, శుండము; 3 కిరణము. అచ్చ. అ, కాం. 48 చూ, మయూఖము 1, 4. పక్షము, వైపు. "ఈవ్యవహారమునందు వాఁడు నాకు ఎదుటిచేయిగానున్నాఁడు": చూ, పార్శ్వము. 2;

5 పట్టు. హరిశ్చ 2, ఆ 49 చూ, ప్రీతి గ్రహము 1, 6. రెండుమూరల కొలఁది చూ, చెయి 3

చెయిక్రిందగుట జా పుచ్చుకొనట. "ఆదిన్ శ్రీసతి కొప్పుపైఁ దనువుపై హంసోత్తరీయంబుపై, పాదాబ్జంబులపైఁ గపోలతటిపైఁ బాలిండ్లపైనూత్నమ, ర్యాదం జెందు కరంబు క్రిందగుట నాహస్తంబు మీఁదౌట మే, ల్గాదే రాజ్యము గీజ్యము న్నతత మే కాయంబ నాపాయమే." (భాగవతము) [రూ-చేదోయి

చెయిదోడు ద్వ విణ (చెయి + తోడు) చూ,

చేయిమీఁదగుట జా దాతలక్షణము, ఇచ్చువానిచేయి మీఁదుగానుండుట, ఇచ్చుట

చేయు వై స క్రి 1=శి కావించు, ఒనర్చు, పన్ను చూ, సమకట్టు, 2 నిర్వహించు చూ, సలుపు, 3 కలిగించు చూ, సృజించు

చేర దే వి రూ-చేఱ చౌర ఇంచుక వంచఁబడిన చెయి విజ 1, ఆ 132 చూ, ప్రసృతి. 1

చేరి అం ముప్పదిరెండాయుధములలో నొకటి చూ, ముప్పదిరెండాయుధములు (చూ, బాణము 1)

చేరిక. దే వి 1 దగ్గఱ చూ, సమీపము 1, 2. కూడిక చూ, సంయోగము, 3 రతి చూ, సంయోగము

చేరు వై. వి 1.=సరము కళా 7. ఆ 121 చూ, భూషణము 2, 2 రూ- చేఱు త్రాడు, దారము, పగ్గము- రూ-ప్రగ్గము, బొందు. పా 2, ఆ. 39 చూ, సూత్రము 1, 3 గొలుసు "ఉయ్యాలచేరులు" చూ, శృంఖలము. 3, వై. వి 4.=సార. రూ- చేఱు-చారు. మిరియము లోనగు సంబారము చేర్చి కాఁచిన చింతపండు రసము చూ, యూషము (దేశ్యమని శబ్దరత్నాకరము); దే వి 5 దగ్గఱ చూ, సమీపము 1; అ క్రి 6 ఒఱగు చూ, వ్రాలు. 3; 7 అంటసిల్లు జై 7, ఆ 43 చూ, సమీపించు, 8 లభించు చూ, సిద్ధించు, స క్రి 9 పొందు: చూ, ప్రాపించు.

చేరుకోల వై వి కళ రూ-చెర్కోల-చేఱుకోల చూ, ములుకోల. (బండిగుఱ్ఱములు, దుక్కిటెద్దులు లోనగువానిఁ గొట్టెడి కొరడా) (ద్వయమని కొందఱు)

చేరుగడ దే వి 1 దగ్గఱ చూ, సమీపము 1, 2 రక్షణము, దిక్కు చూ, శరణము 2, విణ 3 సమీపమైనది చూ, సమీపము 1

చేరుగొండి దే వి 1 చేరివచ్చిన పెండ్లాము చూ, భార్య. 1, విణ 2 చేరివచ్చినది చూ, సహితము, 3. చెడ్డది "ఇది చేరుగొండి ఆవు" చూ దుష్టము.

చేరుచు దే ప్రే 1 చేరఁజేయు, 2 కూడఁబెట్టు చూ, బంధించు (రూ-చేర్చు)

చేరుచుక్క వై వి 1 పాపటబొట్టు చూ, లలాటిక, 2 జడబిళ్ల చూ, భూషణము 2 (రూ-చేఱుచుక్క)

చేరుడుబియ్యము దే వి మెఱుఁగుపోటులేని బియ్యము, చెరుడులు-రూ-చెరుట్లు, దంగుడులు రూ-దంగుట్లు చూ, బియ్యము

చేరుడులు. దే. వి బ. —వై— [పము 1

చేరుపు. దే వి రూ-చెర్పు దగ్గఱ చూ, సమీ

చేరుబడి. దే వి. —వై.—

చేరుట్లు దే. వి. బ చూ, చేరుడుబియ్యము

చేరువ దే వి. 1 రూ-చెర్వ గుంపు చూ, సమూహము; 2 దండు చూ, సేన. 1, 3 రూ-చేరువు- చేరుబడి- చేరుగడ చూ, సమీపము 1, విణ. 4. సమీపమైనది చూ, సమీపము 1

చేరువకాఁడు. దే వి. 1 ఒక సమూహమున కధిపతి, 2 సేనాధిపతి చూ, సైనికుఁడు, 3 కావలివాఁడు చూ, తలారి

చేరువరాజు (సన్నిహితపురాజు) అం చూ, ఈతిబాధలు.

చేర్కోల వై. వి చూ, రూ-చేరుకోల

చేర్చు దే పేరి చూ, రూ-చేరుచు

చేర్చుక్క. వై. వి చూ, రూ-చేరు మిక్క స్వా 1, ఆ 5

చేర్వు దే వి చూ, రూ-చెరుపు

చేర్లకోల ద్వ వి చూ, రూ-చెరుకోల

చేర్వ దే వి చూ, రూ-చెరువ 1

చేలు. వై వి చూ, రూ-చెర

చేలు చూ, రూ-చేరు 1-2-3 4-5

చేలుకోల వై వి చూ, రూ-చెరుకోల

చేలుచుక్క. వై వి చూ, రూ-చెరుచుక్క (జేడబిళ్లకు —అం, భా ద్వి 147)

చేలుబొండు. ద్వ వి కొట్టెడు తోలుపట్టెడ

చేలులకోల. వై వి చూ, రూ-చేరుకోల

చేల. సం విణ 1 తక్కువైనది చూ, హీనము. 1, వై వి (I) = చేలమ్ బట్ట. చూ, వస్త్రము

చేలని సం వి ఈ స్త్రీ జూదమునందలి సారె చూ, వ్యవహారము. 4.

చేలము సం వి. అ న 1 = చీర-చెల-సెల్లా-సేల రూ-చేలి చూ, వస్త్రము 2 తోఁక లోనుండు నెమలికన్ను, విణ 3 అధమము చూ, హీనము 1

చేలి. సం. వి ఈ. స్త్రీ. 1 చూ, రూ-చేలము. 1, 2 చూ, సర్పాక్షి *.

చేలిక. సం. వి. ఆ. స్త్రీ చూ, చేలి 1.

చేలుఁడు సం. విణ. అధముఁడు చూ, హీనుఁడు.

చేలుకుఁడు సం విణ 1 భృత్యుఁడు చూ, సేవకుఁడు, 2 బుద్ధభిక్షుక శిష్యుఁడు చూ, బుద్ధుఁడు 1

చేల్లి అం భిన్నషడ్జక భావ పదునేడింటిలో నొకటి చూ, భిన్నషడ్జకభావలు (చూ, భావ 1)

చేవ దే వి 1 రూ-చెగ చూ, సారము 5; 2 బలిమి. పాద వేం 4, ఆ 469 చూ, శక్తి, 3 ధైర్యము చూ, స్థైర్యము 1, విణ. 4 దృఢము ఆం, సం. మా 55 చూ, స్థిరము, అం 5 విన్నాణములు ముప్పదిరెండింటిలో నొకటి చూ, విన్నాణములు

చేవకట్ల. పా ద్విబీజదళపుమ్రానునడిమిభాగము (లేక) ఏకబీజదళపుపై పట్టుక్రిందిభాగము

చేవట్టికాలుద్రొక్కు దే వి పెండ్లి చూ, వివాహము

చేవలంతి ద్వ విణ అధీనము చూ, వశము 1

చేవాఁడి ద్వ వి చౌర్యము చూ, ముచ్చిలి

చేవాఁడికాఁడు ద్వ వి దొంగ చూ, ముచ్చు 1

చేవాటు వై వి విణ దగ్గఱ చూ, సమీపము.1

చేవిచ్చు ద్వ అ క్రి చూ, మొక్కు 2

చేవిప్పు ద్వ వి 1 నతి చూ, మొక్కు 1, 2 నతివిశేషము చూ, మొక్కు 1

చేవెలుఁగు ద్వ వి చూ, దివిటి

చేవ్రాలు ద్వ వి బ చూ, రూ-చేతివ్రాలు

చేష్ట సం వి ఆ స్త్రీ. 1 = చేఁత, వ్యాపారము చూ, పని 2, 2 స్త్రీపురుషుల వేఁడుకపనులు, 3 అవయవములఁ గదలించుట, భావమును దెలిపెడి ముఖవిలాసాది చూ, వ్యంజకము. 1. [చూ, రతిబంధము.

చేష్టకము. సం. వి అ. పుం. ఒక రతిబంధము.

చేష్టలుడుగు. వి. అ. క్రి. చేష్టలుడిగి యేమి యుత్తోఁచక అట్టైనిలుచు చూ, వెఱఁగుపడు.

చేష్టాబలము పాపడ్బలములలో నొకటి. (సూర్యుఁడుత్తరాయనమునందును, చంద్రుఁడు దక్షిణాయనమునందును బలవంతులగుదురు కుజాది పంచగ్రహంబులును వక్రగతులైన బలవంతులగుదురు. కుజాది పంచగ్రహములలో గ్రహయుద్ధమునందు జయమునుబొంది గోళమందుత్తరముననుండి కాంతియుక్తుఁడైన గ్రహము బలవంతుఁడగును) చూ, షడ్బలములు.

చేష్టించు సం. అ. క్రి. చేష్టలుచేయు

చేష్టితము సం వి అ న 1 గతి చూ, వర్తనము. 1, 2 చేష్ట చూ. వ్యంజకము 1

చేసన్న దే వి చేతితోఁజేయుసంజ్ఞ చూ, సన్న, 2 అభినయము చూ, వ్యంజకము. 1

చేసన్నాయి ద్వ వి ఊఁదువాద్యము చూ, వీణె

చేసి దే అవ్య. 1 తృతీయా విభక్త్యర్థకము (తాల్చుటఁజేసి బాహుశక్తిఁజేసి, సంప్రయోగమునఁజేసి, దీననుజేసి, ధర్మతనూభవు వలనఁ జేసి, బాహుబేద ఘోషములఁజేసి ము)

చేసేతన్. వై అవ్య. 1 (చేతన్ + చేతన్) ఒకరొకరిచేతిమీఁదుగా, 2 అప్పుడే.

చై

చైతన్యము సం వి అ న 1 తెలివి చూ, బుద్ధి, 2. ఉసురు చూ, ప్రాణము 6, పుం 3 భగవదవతారవిశేషము

చైత్యద్రువు. సం. వి. ఉ పుం చూ, రావి*.

చైత్యము. సం వి అ న. 1 కట్టడము, 2. యజ్ఞశాల చూ, సదనము 1, 3 మునియిల్లు. చూ, సదనము 1, 4. గుడి చూ, సదనము 1, 5 బౌద్ధాలయము, విహారముఖము, ఆయతనము. చూ, సదనము 1, 6. మనస్సు చూ, హృదయము 2, 7 ఓలగము చూ, సభ 2, 8 సాద చూ, శ్మశానము, పుం 9 ఉద్యాన వనమందలి మ్రాను, రచ్చమ్రాను* చూ, రచ్చ, 10 చూ, చైత్యద్రువు* [చూ, పాత్రము. 6.

చైత్యముఖము సం వి. అ పుం. కమండలువు

చైత్యవందనము. అం. బౌద్ధధర్మములలో నొకటి చూ, బౌద్ధధర్మములు. [ద్రువు*

చైత్యవృక్షము సం వి అ. పుం చూ, చైత్య

చైత్యాలయము సం వి అ. పుం పాతాళలోకము చూ, లోకము. 1.

చైత్యుఁడు. సం. వి. అ. పుం. బుద్ధుఁడు చూ, బుద్ధుఁడు. 1, 2. బౌద్ధబ్రాహ్మణుఁడు చూ, బుద్ధుఁడు 1.

చైత్రికము సం వి. అ పుం చైత్రమాసము చూ, మాసము 1.

చైత్రగంధ సం. వి ఆ స్త్రీ 1. చింకిగుడ్డ చూ, వస్త్రము, 2. చైత్రకునియొక్క బొంత: చూ, వస్త్రము [ద్రువు*

చైత్రపాదము సం. వి అ పుం చూ, చైత్య

చైత్రము సం వి అ న. 1 గుడి చూ, సదనము. 1, 2 చావు, మృత్యువు చూ, మరణము, 3 గోరి చూ, సమాధి 1, పుం 4 చైత్రికము, మేషమాసము, మధువు, (చిత్తానక్షత్రముతోఁ గూడియున్న పున్నమ దీనియందుఁగలదు కనుక చైత్రము దీనియందు మన్మథుఁడుండును. మకరందము కూడనుండును.) చూ, మాసము 1, అం. 5. మాస

ములు పండ్రెండింటిలో నొకటి చూ, మాసములు, 6 చైత్రపర్వతము వర్ష పర్వతములేడింటిలో నొకటి. చూ, పర్వతము (చూ, వర్ష పర్వతములు)

చైత్రరథము సం వి. అ న. కుబేరుని తోఁట (చిత్రరథుఁడను గంధర్వునిచే నిర్మింపఁబడినది) చూ, వనము 2

చైత్రరథుఁడు సం వి అ. పుం శశిబిందుఁడను రాజు చూ, రాజు. 1 [ఘుఁడు

చైత్రసఖుఁడు. సం. వి. అ పుం గూ, మన్మ

చైత్రసారథి. సం వి ఇ పుం.—పై—

చైత్రావళి సం వి ఈ. స్త్రీ చైత్ర శుద్ధ పూర్ణిమ చూ, పున్నమ

చైత్రి సం వి ఈ స్త్రీ 1 పూర్ణచంద్రుఁడు గల రాత్రి చూ, రాత్రి, 2, చైత్ర శుద్ధ పూర్ణిమ చూ, చైత్రావళి, న పుం 3, చూ, చైత్రకము.

చైత్రికము సం వి ఇ పుం చూ, చైత్రకము

చైత్యుఁడు సం వి అ పుం, బుద్ధభిక్షుకుఁడు చూ, బుద్ధుఁడు 1 [చూ, పని 2

చైదము వై వి.=చేష్టా రూ_చైది వ్యాపారము

చైది వై వి =—పై.—

చైద్య సం వి ఆ స్త్రీ జ్యోతిష్మతి* చూ, వెక్కుడు

చైద్యము సం. వి అ పుం మా, చేది

చైద్యుఁడు సం. వి అ. పుం చూ, చేరా.

చైను ఆం. వి. చూ, గొలుసు 7 (100 లింకులు)

చో

చోక్షతరము సం విశ.=చొక్కతరము. మిగుల స్వచ్ఛమైనది చూ, హృద్యము

చోక్షము. సం విశ 1. తీక్ష్ణము చూ, తీండ్రము, 2.=చొక్కము. పరిశుద్ధము, నిర్మలమైనది చూ, శుద్ధము, 3. మనోజ్ఞము చూ, హృద్యము, 4 చూ, సమర్థము, 5 =సొచ్చెము. మిగిలినది చూ, శేషము 1

చోచ సం వి ఆ. స్త్రీ. వరకోణి, నారికేడపు బోఁడము చూ ముక్కంటిపండు

చోచకము. సం. వి అ. న. నార, ఎట్టి చూ, బెరడు.

చోచము సం వి అ. న 1 టెంకాయ చూ, ముక్కంటిపండు, 2 తాటిపండు చూ, శ్రీతాళము, 3 అరఁటిపండు చూ, రంభ 2, 4 పట్టు చూ, బెరడు, 5 లవంగపు పట్ట* చూ వరాంగకము, విశ. 6 =సొచ్చెము మిగిలినది (భుజించి విడిచిన యన్నములోని గుసది) చూ చోక్షము 5 [వస్త్రము

చోటి సం వి ఈ స్త్రీ కాటి, దుప్పటి చూ,

చోడము సం వి. అ పుం 1 చొక్కా గూ, వస్త్రము 2 ఉత్తరీయము చూ, వస్త్రము, 3 చోడదేశము చూ, దేశము

చోదకుఁడు సం విశ 1 తోలువాఁడు చూ, సారథి, 2 చూ, ప్రేరేపకుఁడు,

చోదనము సం వి అ న 1 చూ, త్రోలుట, 2 నాస చూ, సిగ్గు, 3 ఉసికొలుపుట, ప్రేరేపంచుట

చోదనహారి సం వి ఈ స్త్రీ చూ, బలురక్కస*

చోదనాగుడము సం వి అ పుం. కందుకము చూ, బంతి 3

చోదని సం. వి ఈ స్త్రీ పిన్నరేగటి దూలగొండి* చూ, స్వల్పదురాలభ

చోదము సం వి అ న లవంగపుపట్ట* చూ, వరాంగకము [చూ, శిగ్రువు

చోదసంజ్ఞికము సం వి. అ పుం. మునగ*

చోద్యము. సం వి అ. న. 1 =సొజ్జెము. ఆశ్చర్యము: చూ, వింత. 1, 2. అడుగుట చూ,

ప్రశ్నము, 3 తిట్టు చూ, శాపము. 1, 4 నవరసములలో నొకటి. అద్భుతరసము కలది చూ, రసములు, విణ 5 తోఁపఁ దగినది, 6 =సోద్దె ముందుశుభము తెలుపునది, సోద్దెము ఆశ్చర్యకరము: చూ, సోద్దెము

చోర సం వి ఆ స్త్రీ. కట్లు* చూ, శంకిని (పర్యంకపాలిక.) (చూ, పద్మపు తీఁగ*) (చూడయను గ్రంథద్రవ్యమని కొందఱు)

చోరకము. సం వి. అ పుం. కచోరము* చూ, షడ్గ్రంథ. [శుకనాసము 1

చోరతుండువు. సం. వి ఉ పుం అగసి* చూ,

చోరపంచాశత్తు. పా. ఈగ్రంథమును బిల్హణుఁడు వ్రాసెను చూ, కావ్యనాటకములు

చోరపుష్పి సం వి ఈ స్త్రీ చూ, చోర*.

చోరపుష్పిక సం వి. ఆ. స్త్రీ —వై.—

చోరము సం వి. అ పుం 1. చూడయనుగంధద్రవ్యము చూ, రాజార్హము, 2 = చోఱ దోఁపుడు, కొల్ల చూ, లూటీ 4

చోరసంజ్ఞికము. సం వి అ పుం మునగ* చూ, శిగ్రువు 1

చోరి సం. వి ఈ స్త్రీ కట్లు* చూ, చోర

చౌర్యము సం విణ దొంగిలింపఁబడినది చూ, ముచ్చిలి.

చోరీ పా వి దొంగతనము చూ, ముచ్చిలి

చోరుఁడు సం వి అ పుం 1 దొంగ, పగటిదొంగ (అనికొందఱు) చూ, ముచ్చు 1, 2 మరుఁడు చూ, మన్మథుఁడు

చోరులవలన మృతినొందు జాతకుఁడు పా షష్టమాధిపతులు షష్ఠస్థానమందుండి రాహువుతోఁ గూడికొని శనికేతువులచేఁ జూడఁబడునపుడు వీరి దశలలో నెవరి మహాదశయైన వచ్చినపుడు చోరులవలన మృతిసంభవించును

చోరాపథము సం. వి. అ నః చూ, లొద్దుగు*

చోలండుకము సం, వి అ పుం తలపాగ చూ, పాగ 2.

చోలకము సం. వి. అ. పుం 1 చెట్టు పట్ట చూ, బెరడు, 2 దూదిబొంతచొక్కా (కవచము అనియు) చూ, వారవాణము (చూ, వస్త్రము)

చోలము సం వి. అ పుం రూ-చోళము 1, కుప్పసము, చొక్కా, నిడు చేట్ట చూ, వస్త్రము, 2 ఆవిక చూ, వస్త్రము, 3 ఏఁబదియాఱు దేశములలో నొకటి, చోళదేశము. చూ, దేశము (చూ, చోడము 3)

చోలాండుకము సం, వి అ. పుం, చూ, రూ-చోలండుకము

చోషము సం వి అ పుం పీల్చుట, ఊపిరిలోనికిఁదీయుట చూ, వాయువు

చోష్యము, సం విణ. 1. పీల్పఁదగినది, అం. 2 భక్ష్యములైదింటిలో నొకటి చూ, భక్ష్యములు

చోస్కము సం వి అ పుం సింధుదేశపు గుఱ్ఱము చూ, హయము

చోళకి. సం వి అ పుం 1 వెదురుమొలక చూ, మొక్క 1, 2 నారింజ* చూ, శర్కరాంకము, 3 మోఁచేతికణుపు

చోళము సం వి అ. పుం చూ, రూ-చోలము.

చోళివాండ్లు తిన్నాయిరము తిల్లమువ్వాయిరము అను బ్రాహ్మణులు పా వీరిలో శుక్లయజుర్వేదులు కృష్ణయజుర్వేదులు కలరు చూ, బ్రాహ్మణులు (వీరు ద్రావిడులలో నొక తెగవారు)

చౌ

చౌండాదికము. సం వి అ పుం పర్వతశిలల మధ్యభాగము చూ, లోయ.

చౌక్షము సం. విశే. మనోజ్ఞము చూ, హృద్యము.

చౌరము. సం వి అ పుం 1 చూ, చోరః* 2 చూ, చోరము. 1 *. [ముచ్చిలి.

చౌరి సం. వి ఈ స్త్రీ దొంగతనము చూ,

చౌరిక సం వి అ. స్త్రీ. —వై—

చౌరుఁడు. సం. వి అ పుం. దొంగ చూ, ముచ్చు. 1.

చౌర్యము. సం. వి. అ న =చోఱ చూ, చౌరి

చౌలము సం వి. అ. న వడుగునకు ముందుఁ జేయు క్షౌరము, జొట్టుపెట్టి తలవెండ్రుకలు తీయుట యను షోడశకర్మములలోని యొకా నొక యాయుష్కర్మము చూ, కర్మములు (చూ, కేశఖండనము, క్షౌరకాలము) కాలా మృతము 22 శ్లో.

చ్య

చ్యవనుఁడు సం వి అ పుం 1 రసాతలము నకు క్రిందిలోకమునందు ముని చూ, ముని 1, 2. శాస్త్రప్రవర్తకులలో నొకఁడు చూ, శాస్త్రప్రవర్తకుఁడు

చ్యు

చ్యుతమగు సం అ క్రి. వీడు, వదలు చూ, వీడుకొను

చ్యుతము సం. విశే. జాఱినది చూ, ప్రస్తము

చ్యుతసంస్కారదోషము. పా. గ్రామ్యపద దోషములందొకటి. ఇది పెక్కురీతులనగు అందు సంధిదోషములు పదునాలుగు చూ, సంధిదోషములు. (చూ, గ్రామ్యము. 6) (వ్యాకరణము.)

చ్యుతసంస్కారము అం (వ్యాకరణదూష్యము) పదదోషములు పదునేడింటిలో నొకటి. (వ్యాకరణ దుష్టమైనపదము ఉదా—శ్రీ కమలకాంత పదసేవా నర్మదుఁడు ఇచటఁ గమలాశబ్దము స్త్రీలింగము గావునఁ గమలా కాంతయని యుండవలెను) చూ, పద దోషములు.

చ్యుతి సం వి ఇ. స్త్రీ 1. గళనము చూ, జాఱుడు, 2 విడుపు చూ వితరణము.

చ్యుపము సం వి అ పుం ముఖము చూ, వదనము. 2

చె

చె అచ్చతెనుఁగు బాసలోని యొకానొక యక్కరము ఎ ఒ చె జె ఱ ఁ అను నాటిం టిలోను చె ఒకయక్కరము. ఇవి సంస్కృ తమున లేవు "ఇ ఈ ఎ ఏ" లం గూడిన చె జె లు తాలవ్యంబులు అంగు చె ఒకటి. "అ ఆ ఉ ఊ ఒ ఓ ఔ" లం గూడిన చె జె లు దంత్యములు. అందు చె ఒకటి దంత్యతాలవ్యంబులైన చె జె లు మిశ్రము గ ఉ నవి, జెత మెు (చూ, జె)

చెంక వై వి.=కక్ష రూ—చెంకిలి—చక్కిలి చూ, మడిసంది

చెంకతాళి ద్వ వి చెంకను దగిలిందుకొను మాట చూ, మాట

చెంకలు. అం కళలుండు స్థలములలో నొకటి చూ, కళాస్థానములు, 2 నఖక్షతస్థానములు తొమ్మిదింటిలో నొకటి చూ,నఖక్షతస్థా నములు, 3 చుంబనస్థానములు తొమ్మిదింటిలో నొకటి చూ, చుంబనస్థానములు

చెంకిలి వై వి= చూ, రూ—చెంక.

చెంగలించు. జే. అ. క్రి చలించు చూ, సణించు,

చేంగు దే వి దాఁటుటయందగు ననుకరణము విజ 1, ఆ. 183 చూ, హాహా

చేంచేడము వై వి రూ-చెంచేడము-చెఁచెడము వేం, ఆం 99 చూ, శ్యేనము.

చేఁటిపాప ద్వ వి (పిన్నపాప) అడ్డపట్టుపాప చూ, శిశువు [ద్వి 118

చేంటిపాపఁడు ద్వ వి. —పై.— ఆం, భా

చేంటిపిల్ల ద్వ వి —పై.— [ద్వి 118

చేఁటివాఁడు ద్వ వి. —పై.— ఆం భా

చేండి వై వి 1.=చండి దుర్గ చూ, పార్వతి 1, విణ 2 చూ, సోమరి, 3. క్రూరుఁడు చూ, వ్యాధుఁడు. 2, 4 తీరనికోపముగల ఆఁడుది చూ, స్త్రీ

చేండిపోతు. ద్వ విణ చూ, చేండి. 2

చేండితనము వై వి అలసత్వము చూ, విలంబనము. 1

చేండ్రి దే వి ఖదిరము * (దీని భేదము — వెలిచఁడ్రి దానినే ఉండ్రియందురు) చూ, విట్ఖదిరము (దీనితో ఖదిరారిష్టము చేయుదురు. ఖదిరారిష్టము కుష్ఠురోగములను కుదుర్చును)

చేందమామ. వై. వి =చంద్రమస్. రూ-చేందురమామ-చేందురుఁడు-చేందు చూ, హిమాంశువు.

చేందమామగుర్రిక్కల్లు ద్వ వి బ. అథరామృతము. శశాం 5, ఆ. 137 (ఇట్లు చేందమామ గుటికలు. ఈ యర్థమింకను విచార్యము)

చేందమామపక్కె. ద్వ వి. ఒకరకము చేఁప చూ, మత్స్యము. 1. [వెన్నెలపులుఁగు

చేందమామపులుఁగు ద్వ వి. చకోరము చూ,

చేందము. వై వి 1 =ఛంద. రీతి కళా 1, ఆ 8 చూ, విధము 1, 2.=ఛందః చూ, ఛందస్సులు.

చిందా. దే వి 1. ఉపహారము చూ, లంచము.

వా 2 పత్త్రికలులోనగు వానికిచ్చెడు ప్రతిఫలము.

చేందిరిక వై వి =చంద్రిక చూ, వెన్నెల

చేందు వై వి 1 =చంద్రః చూ, చేందమామ 1, 2 నెల చూ మాసము 1, 3 అందము చూ, సౌందర్యము, విణ. 4 అందమైనది చూ, సౌందర్యము, 5 యోగ్యమైనది చూ, యోగ్యము 2

చేందుకాపెట్టె ద్వ వి రూ-చేందుగుపెట్టె చూ, మందసము (రూ-చేందువాపెట్టె)

చేందుగు. దే వి 1 —పై —, 2 ఒకానొక చెట్టు చూ, వృక్షము. [పెట్టె.

చేందుగుపెట్టె. ద్వ వి చూ, రూ-చేందుకా

చేందునయ వై వి సంద్రము. సాంబ దే 17 చూ, సముద్రము

చేందురకావి ద్వ వి (చేందురము + కావి) సింధూరవర్ణము రూ-చేందురుకావి-చేంద్రికావి చూ, వర్ణము 6

చేందురజోతి వై వి = చంద్రద్యుతి చూ, బాణసంచు (రూ-చేందురుజోతి)

చేందురపూవు. వై. వి =చంద్రపుష్ప (చందురము + పూవు) చూ, కుసుంబపువ్వు.

చేందురమామ వై వి = చూ, రూ- చేందమామ 1

చేందురము వై వి. =సింధూరమ్ రూ-చేంద్రము-చెందిరము- చెంద్రము- చెంద్రిమము: చూ, సింధూరము 1 (వృత్తియందు హల్లుపరమగుచో అంత్యవర్ణము వికల్పముగా లోపించును. "చేందురకావి.")

చేందురా ద్వ వి చంద్రకాంతము. రూ- బ చేందురాలు చూ, రాయి

చేందురాలు ద్వ వి. బ. —పై.—

చేందురుకావి ద్వ. వి చూ, రూ-చేందురకావి.

చెందురుకావిపుట్టము ద్వ వి అరుణవస్త్రము చూ, వస్త్రము

చందురుకూనలు వై వి. బ 1 = చంద్రవక్ర చూ, గోటినాటులు. 2 = చంద్రవక్రి రాగిడి క్రిందినగ చూ, భూషణము. 2.

చందురుఁడు వై. వి 1 = చంద్రః చూ, హిమాంశువు, 2 = సౌందర్య చక్కని వాఁడు చూ, సౌందర్యవంతుఁడు. [జోతి

చెందురుజోతి. వై వి = : చూ, రూ-చెందుగ

చెందురువంకలు, వై వి బ 1 = చంద్రవక్రః చూ, గోటినాటులు, 2 = చంద్రవక్ర రాగిడి క్రిందినగ చూ, భూషణము 2, 3 ఒక రకమువడ్లు చూ, ధాన్యము, అం 4 బాణాగ్రములు పదింటిలో నొకటి చూ, బాణాగ్రములు, (ఇది అర్ధచంద్రము)

చెందువ వై. వి = చంద్రోదయః . రూ-చెందువా చూ, వితానము

చెందువా. వై వి = —పై —

చెందువాచేఁప ద్వ వి ఒకానొకచేఁప చూ, మత్స్యము, 1.

చెంద్రికావి ద్వ వి చూ, రూ-చెందురకావి

చెంద్రము వై వి = ..., రూ- చెందురము

చెంద్రవంకలు వై వి బ = చూ, రూ- చందురువంకలు

చంద్రికవన్నె వై వి = సింధూరవర్ణమ్ 6 చూ, వర్ణము (కౌసుంభవస్త్రమని కొందఱు)

చంపు దే స. క్రి 1 వధించు. చూ, సంహరించు, ప్రే 2. చావఁ జేయు చూ, మరణించు.

చంపుడు దే వి. హింస చూ, వధము.

చంపుడుగట్టు ద్వ. వి. వధస్థానము చూ, స్థానము. 1.

చంపువాఁడు దే వి చూ, హింసకుఁడు

చేకచేక. దే వి పద్యాట పాడుట లోనగువాని యందగునను కరణము వసు 6, ఆ 74 చూ, హబాహబా

చేకాపికీ. వా అవ్య మిఱుకు (చెకాపికే)

చక్క వై వి. = చంగ రూ-చక్కప చూ, సౌందర్యము, 2 చక్కనిది చూ, హృద్యము

చక్కగ వై వి చూ, సరిగ

చక్కఁగఁజూమి వై వి చూ, పాఱవమోమి)

చక్కఁజేయు వై స క్రి (చక్క + చేయు) 1 దిద్దు చూ, సవరించు, 2 పాడుచేయు, చూ, సరిపెట్టు 3 చూ, ముగించు

చక్కఁజేయుట వై వి అధివాసము, చూ, సంస్కారము

చక్కఁడగుట ద్వ వి చచ్చుట అం, భాద్వి 225 చూ, మరణము

చక్కఁదనము వై వి (చక్క + తనము) 1 అందము చూ, సౌందర్యము, 2 తిన్నని, ఋజుభావము చూ, హృద్యము,

చక్కఁబడు వై అ. క్రి (చక్క + పడు) యుక్తమగు చూ, సరిపడు 2 [రించు

చక్కఁబఱచు ద్వ స క్రి దిద్దు చూ, సవ

చక్కఁబెట్టు. ద్వ. స క్రి (చక్క + పెట్టు) 1 —పై —, 2 నాశనముచేయు చూ, సరిపెట్టు.

చక్కటి. దే, వి 1. దిక్కు చూ, పాఱిత్తు, 2 ఇక్క చూ, స్థానము. 1, 3 కార్యము చూ, పని. 2, వై వి 4: చూ, చక్కఁదనము.2;

5 న్యాయము చూ, సత్యము 1, విణ.
6 చక్కన చూ, సరి. 11 (చూ, న్యాయ్యము,

చక్కట్టు. దే వి చూ, చక్కటి 4

చక్కట్లుదిద్దుట జా తఁగవుఁదీర్చుట "జేక్కవ కవంజేక్కట్టు దిద్దుంగుచా, హుంకారంబు" విజ 2, ఆ 15

చక్కడుచు. ద్వ. స క్రి (చక్క + అడుచు) 1 ఖండించు చూ, నెలగు, 2 చంపు చూ, సంహరించు

చక్కన వై వి = వంగ 1 అందము చూ, సౌందర్యము, విణ 2 దీటు చూ, చక్కటి.6.

చక్కనయ్య వై వి (చక్కని + అయ్య) చూ, మన్మథుఁడు వసు 3, ఆ. 177

చక్కనిగ వై విణ: చూ, చక్క 2 (ఆ, భా త్రి 19)

చక్కనియెదురు ద్వ వి చూ, ఎట్టయెదురు

చక్కరవతి వై.వి = చక్రవర్తి చూ రాజు 1

చక్కాటు ద్వ వి చూ, వధము

చక్కాడు ద్వ స క్రి (చక్క + ఆడు) 1 చంపు చూ, సంహరించు, 2 ఖండించు చూ, నెలగు

చక్కి దే. వి 1 ఇక్క చూ, స్థానము. 1, 2 ఒకానొక వాద్యము చూ, వీణె, 3 దగ్గఱ చూ, సమీపము.1, వై వి 4 = కక్షః రూ- చక్కియ-చాయ, వైపు చూ, పార్శ్వము 2

చక్కియ వై వి = చూ, రూ-చక్కి 4

చక్కిలము వై వి.=శష్కులీ చూ, భక్ష్యము.

చక్కిలి వై. వి =కక్షః చూ, రూ-చంకిలి.

చక్కిలిగింత ద్వ. వి (చక్కిలి + గిలిగింత) అన్యకరస్పర్శనముచేతఁ గలిగెడు చంక మొదలైన యంగముల సంకోచము కితకిత, గిలిగింత- రూ గిలిగిలింత- చక్కిలిగిలి, 2 సంతోషకరము చూ, సంతోషము

చక్కిలిగింతలువోవు ద్వ అ క్రి (చక్కిలిగింతలు + పోవు) అన్యకరస్పర్శనముచేత చంక మొదలగు యంగము సంకోచపడు కళా 1, ఆ 131 చూ, సంకోచించు

చక్కిలిగిలి. ద్వ వి చూ, రూ-చక్కిలిగింత

చక్కి దే వి పల్లకిలోని యడుగుచెట్టు. చూ, చెట్టు 2

చక్కిపంచదార. వా వి గడ్డకట్టిన తెల్లపంచదార చూ, బెల్లము 1

చక్కు వై వి 1 =శల్కమ్ ఖండము చూ, శకలము 4, 2 =షట్కమ్. ఆఱు చూ, షట్కము

చక్కుచేయు. వై స క్రి ఖండించు చూ, నెలగు

చక్కుపగడ వై వి. సప్తసంఖ్య చూ, సప్తకము.

చక్కెర వై వి.=శర్కరా చూ బెల్లము 1.

చక్కెరతిండి ద్వ వి చిలుక చూ, శుకము

చక్కెరతిండిపులుఁగు. ద్వ. వి. —వై— వే, ఆం 99.

చక్కెరబుగడ. ద్వ వి చూ, భక్ష్యము

చక్కెరవిలుకాఁడు. ద్వ వి చూ, మన్మథుఁడు

చకారలత్రిప్పుడు వా. వి చూ, బాలక్రీడ

చగ దే వి.రూ-చగడు-చగుడు-చవడు-చవుడు- చవటినేల- చవుటినేల-చౌట-చౌడు చూ, భూమి. 1

చగడు. దే వి —వై.—

చగుడు దే వి. —వై.—

చచ్చవుకము. వై. విణ.=సరుచతుష్క. (చవు

కము + చేవుకము) సరియైన చాకము రూ-చేచ్చాకము.

చచ్చినవానికన్నులు చేరెఁడు జా, ఆయిన దానింగూర్చి ఆలోచింపఁదగదు.

చచ్చినవానిపెండ్లికి వచ్చినంతయే కట్నము చాలును. లో ఉదా —"తనగుట్టుబయలఁ బెట్టి చచ్చినవానిపెండ్లికి వచ్చినంతయే కట్నము చాలునన్నటుల వచ్చినంత రాఁబట్టుకొనుచు." (ధర్మజరాజసూయము)

చచ్చు దే అ. క్రి చూ, మరణించు

చచ్చుట అం. (మరణించుట) దశావస్థలలో నొకటి చూ, అవస్థలు-దశావస్థలు

చచ్చుడి. దే వి. చండాలజాతి భేదము చూ, మాదిగ.

చచ్చుడు దే విణ. చచ్చినది "చచ్చుడుబాకి"

చచ్చౌకము. వై విణ. = చూ, రూ-చచ్చవుకము

చటాలు. దే. వి. వ్రయుటయందగు ధ్వన్యనుకరణము చూ, హాహాహా.

చటిల్లు. దే వి. —పై — [చట్లున.

చటుకున. దే. ద్రి. క్రి విణ: చూ, రూ-

చటుక్కున దే ద్రి క్రి విణ రూ-పై-

చటులువడు. ద్వ. అ. క్రి. (చటులు + పడు) చూ, భంగపడు.

చట్ట దే వి 1. కొంచెము వడ్లుపోసిన చిన్న గోనె చూ, సంచి, 2. తొడకు వెలుపలి భాగము చప్ప, వై. వి 3 = శాటకః చోక్కాయు: చూ, వస్త్రము, 4 కవచము చూ, వస్త్రము. (చూ, వారవారణము), 5 గచ్చ. పా. 2, ఆ. 38: చూ, పూంత దే. వి. 6 త్వక్కు: చూ, బెరడు, 7 పొగాకుచట్ట. తద్వి —పొగాకుచట్టలో సగము —(తె ప) —అరచట్ట

చట్టఁ దే ద్రి క్రి విణ శీఘ్రముగ నా. వేగము. 8 [మార్గాలము.

చట్టపుమేకము ద్వ. వి పునుఁగుపిల్లి చూ,

చట్టము వై వి = స్పష్టమ్-శాస్త్రము. న్యాయశాస్త్రము నా, ఆష్ట 1, 2 మంచములో నగువానిపట్టెల పేరిక చక్కె - రూ- చక్కె, 3. పిండివంటలు యెత్తిసెడి చిల్లులుగల యినుపగరిటె, బిత్తెడ చూ, దర్వి 1. (చూ, పాత్రము 6), 4 చూ, చట్రము, దే వి 5 పిల్లి ద్ద చూ, పునుఁగుచట్టము

చట్టలుచీరు. ద్వ స. క్రి చంపు చూ, సంహరించు. [సరిపెట్టు

చట్టలుచాపు ద్వ స క్రి నాశనముచేయు చూ,

చట్టి దే వి చూ, అటిక

చట్టిపిరఁగిగుండు ద్వ వి బొటుగుండు చూ, పింగిగుండు

చట్టు. దే వి 1 కొండ చూ, పర్వతము, 2 శిల చూ, రాయి, 3 విశాలమైన రాయి, రూ-చట్రాయి చూ, రాయి, 4 కూర్మమగు శిల చూ, రాయి, వై వి. 5 = ఛాత్రః చూ, శిష్యుఁడు పాండు. 5, ఆ 187.

చట్టున దే ద్రి క్రి. విణ. రూ-చటుకున చూ, డబ్బాటు [చూ, అక్క 1.

చట్టుప దే వి పక్షము పాండు 5, ఆ 246

చట్టుపురుగు ద్వ వి. పాము సాంబ. తిర్య 10 చూ, సర్పము.

చట్టువ. దే. వి కత్తితెడ్డు, లోహములతోఁజేసిన గరిఁటె. (అని కొందఱు) రూ-చట్టువము: (చూ, దరిః 1). చూ, పాత్రము. 6.

చట్టువను. దే.వి చూ, రూ-చట్టువ

చట్రిము వా. వి. చూ, చట్టము: చూ, చాకట్టులు 3.

చటాయి. దే వి.(చట్టు + తాయి) చూ, చట్టు 3

చడావు. వా వి అదనము (చెడావు అనియు)

చడికి దే వి. మల్లబంధవిశేషము చూ, మల్లశాస్త్రము (రూ-చలికి)

చతికిలపడు దే అ క్రి పిఱ్ఱలునేలనాను రూ-చతికిలు-చదికిలపడు- చతుకుపడు- చదికిలు. (ఆం, భా. తృ. 98)

చతికిలు దే అ. క్రి —పై.—

చతుకుపడు దే అ క్రి —పై —

చత్త దే వి రూ-చత్తరి, బెత్త (తర్జనిమొదలైన నాలుగు వ్రేళ్ల అడ్డుకొలత చూ, బెత్తెలి

చత్తరి దే వి —పై —ఆం, పదా నర. 85

చదను దే వి రూ. చదును 1 సమప్రదేశము చూ, భూమి 1, విణ. 2 మట్టము చూ, సపాటము

చదర వై వి 1 చిన్నచాకపుజాప, రూ-చదిరిక చూ, చాప, 2 చిన్నవిస్తరాకు చూ, విస్తరి.

చదరంగపుపలక. ద్వ వి అష్టాపదము చూ, శారిఫలము [మనుఆట.

చదరంగము. వై వి = చతురంగమ్ చదరంగ

చదరము. వై. వి 1 = చతురస్రమ్ సమమైన నాలుగు మూలలుగలది, చవుకము- రూ-చౌకము చూ, వైశాల్యము 1-2, విణ. 2 సమానమైనది చూ, కుషమ 2, 3 కొఱఁతలేనిది. [బిగువుపట్టైలు.

చదరములు. వై వి. బ. ఇంటిపురజాలమీఁది

చదరు దే. వి 1 కొలువుకూటము చూ, సభ. 2, 2. అశ్రద్ధ చూ, మందమేలము.[వాయము.

చదలతేజి. దే. వి. ఇంద్రుని గుఱ్ఱము చూ,

చదలము దే వి 1 దండు విడిసినచోటు చూ, స్కంధావారము.1, 2. సైన్యము. శై. 8, ఆ 81 చూ, సేన 1. [హస్తి

చదల యేనుఁగు ద్వ.వి. ఇంద్రునియేనుఁగు చూ,

చదలు దే వి చూ, వ్యోమము 1, [వేలుపు

చదలుకోఁపు దే వి. దివౌకసుఁడు చూ,

చదలుకెంపుటాయి. దే వి. సూర్యకాంతశిల చూ, రాయి. [ధేనువు

చదలుఁబాడుకు దే వి కామధేనువు చూ,

చదలు మానికము ద్వ వి. ద్యుమణి చూ, సూర్యుఁడు. [నది.

చదలేఱు. దే. వి. (చదలు + ఏఱు) గంగ చూ,

చదికిలపడు. దే అ క్రి చూ, రూ-చతికిలపడు.

చదికిలు దే. అ క్రి.—పై.—

చదియ దే వి. నలఁగుడు: చూ, పీడనము.

చదియు దే అ క్రి నలఁగు చూ, నదమదమగు.

చదిరిక. వై. వి చూ, చదర 1.

చదివించు దే ప్రే 1 చదువఁజేయు చూ, వల్లించు 2, 2 వివాహాదులయందు కట్నముసుచదివించు.

చదుకము వై. వి = చతుష్కమ్ నాలుగు మార్గములు కలయుదారి చూ, మార్గము 1

చదురు దే వి అడుసు చూ, బురద.

చదును చూ, రూ-చదను. 1-2.

చదువు దే స క్రి. 1 అడుచు చూ, మొత్తు 2, ప్రే. 2. నదియఁజేయు,

8 చంపు: చూ, సంహరించు 4 చావఁజేయు చూ, మరణించు.

చదుము దే స క్రి. 1 చంపు చూ, సంహరించు, 2 పిడికిటితో పొడుచు చూ, గ్రుద్దు. 2.

చదుర. వై. విణ. = చతురా. రూ-చదురాలు. సమర్థురాలు. కళా. 1, ఆ 81 చూ, స్త్రీ.

చదురడుచు. ద్వ అ. క్రి (చదురు + అడుచు) పరిహాసమాడు చూ, పిసాళించు

చదురపడుచు. ద్వ. అ క్రి —పై— [చదుర

చదురాలు ద్వ విణ (చదురు + ఆలు) చూ,

చదురు వై వి 1 = చతురమ్, చతురోక్తి చూ, శబ్దము 2, 2 = సదస్ కొలువుకూటము చూ, సభ 2, 3 వివాహాదులలో జరిగించు ఆటకచ్చేరి చూ, సభ 2, 4, నేర్పు చూ, సామర్థ్యము 1

చదురుఁడు. వై విణ = చతురః చూ, సమర్థుఁడు

చదువరి దే. విణ. (చదువు + అరి) చదువులయ్య చూ, విద్యావంతుఁడు, 2. చూ, పారకుఁడు

చదువరులు దే విణ బ క్రిక్కులు —2 పై-

చదువు దే వి 1 విద్దియ చూ, విద్య, 2 బ్రహ్మయజ్ఞము చూ, యజ్ఞము, 3 చగవుట చూ, పఠనము, బ 4 చూ, వేదము, స క్రి 5 అధికరించు చూ, పఠించు

చదువు చెప్పినవాఁడు అం, (ఉపాధ్యాయుఁడు, గురువు) గయాపిండ దానార్హులలో నొకఁడు చూ, గయాపిండ దానార్హులు

చదువుట అం అవధానము లెనిమిదింటిలో నొకటి: చూ, అవధానములు

చదువుటకు గుణితులు. పా చూ, గుణితులు.

చదువుటకు వేసిన నున్న మతియుఁబోయె లో.

ఉదా —"ఇన్నాళ్లు సేవచేయుచు, నున్నది యుంబోయె నేఁడయో కౌఁగిలియి,మ్మన్నం తఁ జదువఁబెట్టగ, నున్న మతియుఁబోయె ననుటపహో నిజమయ్యెన్" (విజయవిలాసము)

చదువులపడఁతి దే. వి. వాణి చూ, సరస్వతి

చదువులపులుఁగు దే వి. చిలుక చూ, శుకము

చదువులబడి దే వి చూ, పాఠశాల [హ్మ 1.

చదువులముదుకఁడు దే. వి నలువ చూ, బ్రి

చదువులయ్య ద్వ వి (చదువుల + అయ్య) 1 ఉపాధ్యాయుఁడు చూ, పంతులు 1, 2 పండితుఁడు: చూ, విద్వాంసుఁడు

చదువులవెలఁది దే వి చూ, చదువులపఁడతి

చదువులవేలుపు. దే వి చూ, చదువులముదుకఁడు

చద్ది దే వి రూ- చలిది-చల్ది పర్యుషితాన్నము చూ, సాదము (1) (చూ, ప్రాతర్భోజనము) [తుఁడు

చనవరి దే విణ (చనవు + అరి) చూ, స్నేహి

చనవు. దే వి రూ-చనువు 1 ప్రేమ పా 1, ఆ 9 చూ, స్నేహము 1, 2 కోరిక జై 1 ఆ 117 చూ, వాంఛ, 3 చెల్లుబడి జై 1, ఆ 72 చూ, రపము [వుగలది

చనవురాలు దే విణ (చనవు + ఆలు) చన

చనిపోయినవాఁడు దే వి పీనుఁగు చూ, శవము 2

చను వై వి 1 = స్తన (స్త్రీపురుషుల) స్తనము రూ-చన్ను చూ, స్తనము. 2 = స్తన. మొగలియూడ, రూ-చన్ను చూ, స్తనము, 3. = స్తన తాటియూడ, రూ- చన్ను చూ, స్తనము, అ క్రి. 4. ఒప్పు·

చూ, సమ్మతించు, 5. పోవు చూ, వెళ్లు. 3, 6 చావు చూ, మరణించు, 7 చెల్లు చూ, సను 5, 8. తగు చూ, సరిపడు 2, 9 కడచు చూ, సను 3, స. క్రి 10 పొందు చూ, ప్రాపించు

చనుఁగప్పు ద్వ వి రూ చన్నుఁగప్పు, ఆవిక వారిశ్చ 5, ఆ 71 చూ, వస్త్రము

చనుఁగొనలు. ద్వ వి. బ. చూచుకములు చూ, స్తనము

చనుఁబాల వై వి. (చను + పాల) ఒక ఓష ధి· చూ, వృక్షము. [చనుఁగప్పు

చనుకట్టు ద్వ వి రూ- చన్కట్టు చూ'

చనుట ద్వ వి యాత్ర చూ, ప్రయాణము

చనుదెంచు. దే అ క్రి (చను + తెంచు) 1 పోవు చూ, వెళ్లు 3, 2 ఆగతమగు చూ, వచ్చు 2

చనుదొరుట ద్వ. వి చూ, చనుట

చనుదోయి. ద్వ. వి. కుచయుగళము చూ, స్తనము (రూ- చన్నుదోయి- చన్దోయి)

చనుసె దే వి తగునా రూ-చనుసే-చన్నె- చన్నే

చనుసే దే వి —పై—

చనుప. దే వి 1 దారి· చూ, మార్గము 1, 2 బిడారు చూ, లంబాడితండ (బాట సారుల గుంపు అందురు) [సంపెఁగ

చనుపకము వై వి = చంపకః * చూ'

చనుమఱ ద్వ వి (చను + మఱక) 1 ఱొమ్ము చూ, వక్షము, 2 చను మొనచుట్టుగల నల్లని చోటు (ఇది ఆవల లోనగు శబ్దమువంటిది) చూ, స్తనము.

చనుమఱువు. ద్వ వి చూ, చనుఁగప్పు.

చనుముక్కు ద్వ. వి చూచుకము రూ-చను మొన- చనుమోము కళా. 7, ఆ 165 చూ, స్తనము (బ చనుముక్కులు)

చనుమొన ద్వ వి -పై- (బ. చను మొనలు)

చనుమోము. వై వి = స్తనముఖ. —పై—

చనులు అం నక్షత్రస్థానములు తొమ్మిదిం టిలో నొకటి చూ, నక్షత్రస్థానములు

చనువాఁడు దే విణ చెల్లుబడికలవాఁడు చూ, సమర్థుఁడు

చనువు దే వి చూ, చనవు. 1

చన్కట్టు. ద్వ వి చూ, రూ-చనుకట్టు

చన్నీళ్లు దే వి బ (చల్ల + నీళ్లు) శీతోదకము చూ, సలిలము.

చన్ను. వై వి చూ, రూ చను 1-2-3, అం 4 కళాస్థానములు పదునాలింటిలో నొకటి చూ, కళాస్థానములు

చన్నుఁగప్పు ద్వ వి చూ, రూ-చనుఁగప్పు

చన్నుదోయి, ద్వ. వి చూ, రూ- చనుదోయి పంచ వేం 248

చన్నె. దే వి (చనును + ఎ) చూ, రూ చనుసె

చన్నే. దే వి —పై—

చన్దోయి. ద్వ వి చూ, రూ-చనుదోయి

చపారము దే వి చూ, కుఠారము. 2

చప్డు దే వి చూ, రూ-చప్పుడు

చప్ప దే వి 1 భుజము చూ, స్కంధము 1, 2 ముద్దర, అచ్చు చూ, ముద్ర, 3 చూ, చట్టు 2, విణ 4 రసహీనము. "నీమాట చప్పగానున్నది" చప్పన, చప్పిడి, చవ్వ

చప్పఁదనము. దే వి, విణ. . చూ, చప్పిడి. 2.

చప్పట. వై వి.=చర్పట 1. చపేటము: చూ, చఱపు. 1, 2. చక్కఁగా చాఁచిన వ్రేళ్లతోఁగూడిన యఱచేయి చూ, హస్తము

చప్పటముక్కు. ద్వ. వి చూ, నతనాసిక.

చప్పటముక్కువాఁడు. ద్వ. వి చూ, నడ్డిముక్కువాఁడు.

చప్పటించు. వై. స. క్రి చూ, పటితలించు

చప్పట్లు. దే. వి. బ సంతోషాదులయందఱచేతులను తట్టుట, కేకిసలు చూ, (వా)తప్పట్లు.

చప్పన దే వి 1. చూ, చప్పఁదనము, విణ 2 చూ, చప్ప 4.

చప్పరమంచము ద్వ వి. (చప్పరము + మంచము) చప్పరకోళ్లమంచము చూ, మంచము

చప్పరము దే వి రూ-చప్రము 1 చూ, రూ- చపారము, 2 గుడారము చూ, సదనము 1, 3 మీఁద పందిరివలె నేర్పఱచిన నలుచదరపుమ్రాను, 4 రొకముఁదీర్చి వేసిన పందిరి (వ్యుత్పత్తియందు వాల్లు పరమగుచో అంత్యవర్ణము వికల్పముగా లోపించును చప్పరమంచము మొ) చూ, సదనము 1

చప్పరించు దే స క్రి నాలికపై నిడుకొని చవిచూచు చూ, రుచిఁగొను

చప్పరించుమెకము ద్వ వి. పంది చూ, సూకరము.

చప్పరింత. దే. వి 1 —వై.—, 2. దవుడల తాటింపు.

చప్పలించు దే స క్రి చూ, రూ-చప్పరించు

చప్పి దే వి 1. దురదతోఁగూడి పొక్కుల రోగము. "ఒడలంతయుం జప్పి బయలుదేరినది." చూ, సప్పి, విణ 2 లోపలికి అణఁగినది " "చప్పిదవడలు" చూ,రూ-చప్పిడి.2

చప్పిడి. దే విణ 1. చూ, చప్ప 4, 2: చూ, చప్పి. 2, 3. చప్పనిది (తె ప) ఉప్పిఁడి, చప్పఁదనము, చప్పన, (సం ప).-అలవణము.

చప్పుడించు దే అ. క్రి. చప్పుడుచేయు చూ, శబ్దించు

చప్పుడు. దే వి రూ-చప్డు 1. అచేతనవస్తువులు ఒకటితోనొకటి తాఁకుటచే కలుగు ధ్వని చూ, స్వరము.2, 2 శబ్దము మా,స్వరము.2

చప్పున. వా అవ్య చటుక్కున (గోదావరీ మండలమున వాడుక)

చప్రము దే వి చూ, రూ-చప్పరము

చబుకు దే వి కొరడా చూ, మునికోల.

చబుకుసేయు దే స క్రి. (చబుకు + చేయు), చబుకుతోఁగొట్టు జై 6, అ 53.

చమక్కు. వా అవ్య తమాషా

చమరు. దే. స క్రి 1 అఱచేతఁగొట్టు చూ, పటితలించు, 2. చంపు చూ, సంహరించు

చమురు దే వి. 1 స్నేహము, నూనె నెయ్యి లోనగునది, మెఱుఁగు జై. 4, అ 110 చూ, తైలము, స క్రి 2 రాచు చూ రుద్దు 1, 3 లేపనముచేయు చూ,పూయు

చమురువత్తి ద్వ వి. అన్వాసనము చూ, వత్తి

చయ్యన. దే దవ క్రి విణ చూ, వేగము. 3

చరచర దే. వి ధ్వన్యనుకరణము చూ, హుహూహూ.

[చూ, విలాసము 1]

చరలాట. దే. వి. రూ-చరలాటము. క్రీడ.

చరలాటము. దే. వి. —వై.—

చరలాటమాడు దే అ క్రి (చేరలాటము + ఆడు) చూ, రూ-చేరలాడు

చరలాడు దే అ క్రి రూ-చేరలాటమాడు-చేర్లాటమాడు- చేర్లాడు, ఓట్లాడు, అట్లాడు, అకా (సం ప) —క్రీడించు.

చరిసుండ ద్వ వి సాలెవాని గంజిదుండ చూ, భాండము 3

చరుక గే వి చూ, పశురోగము.

చరుగుడు దే. వి ఈడిక చూ, రూ-సరవడి

చరుము. దే స క్రి 1 రాచు చూ, రుద్దు 1, 2 వాద్యమును చేయుచు

చర్లాట దే వి చూ, రూ-చేరలాట

చర్లాటమాడు దే. అ క్రి చూ, రూ-చేరలాడు పాండు 3, ఆ 63

చర్లాటము దే వి చూ, రూ-చేరలాట

చర్లాడు దే అ క్రి చూ, రూ-చేరలాడు

చఱచు దే స క్రి 1. అఱచేతకొట్టు చూ, పటపటలించు, 2 అఱచేతతట్టు చూ, జోకొట్టు, 3 కొట్టు, అడుచు చూ, మొత్తు 2, 4. ఆక్రమించు చూ, మొగిరించు, 5 తుడుచు, తడిపోవనొత్తు చూ, ప్రాము 4

చఱపు దే వి 1· అప్పళము రూ-అప్పళింత చేప్పట (సం· ప) —ఆస్ఫాలనము-రూ-ఆస్ఫాలము, ఆస్ఫోటనము-రూ-ఆస్ఫోటము, 2 అడ్డపాటు కళా 7, ఆ. 59 చూ, వ్యవధానము 3

చఱపుఁబిడక. దే వి (చేఱపు + పిడక) గోడను తట్టుపిడక చూ, పిడక.

చఱి. దే. వి రూ-చేఱియ సంచరించుటకు అశక్యమైన పర్వతశిఖరము క్రిందిచోటు చూ, పర్వతము.

చఱియ. దే. వి చూ, చఱి

చలచేలన దే వి. ద్రవరూపము చూ, సలిలము.

చలది దే వి =ఛర్ది. ఓకర చూ, వాంతి

చలపకారము. దే. వి. చలము చూ, మాత్సర్యము.

[చూ, మాత్సర్యశీలుఁడు]

చలపకారి దే విణ. (చేలపకారము + ఇ)

చేలపట్టు దే అ క్రి (చేలము + పట్టు)మాత్సర్యముగొను రూ-చేలపాడుచు-చేలముకొను-చేలపోరు చూ, మచ్చరించు కళా 3, ఆ 244 (కోపమర్థమని కొందఱు)

చేలపాది దే విణ చూ, చేలపకారి

చేలపాడుచు దే.అ క్రి చూ, రూ-చేలపట్టు.

చేలపోరు దే.అ క్రి (చేలము + పోరు)-వై.-

చేలమరి దే విణ (చేలము + అరి) చూ చేలపకారి. వసు 3, ఆ 112

చేలము దే వి చూ, చేలపకారము. (వృత్తియందు వాల్లుపరమగుచో అంత్యవర్ణము లోపించును చేలపట్టు మొ)

చేలముకొను దే అ క్రి చూ, చేలపట్టు

చేలవ దే వి చూ, శైత్యము [వాఁడు.

చేలవాది దే వి చౌవుసమాచారము చెప్పు

చేలాడము. వై వి =చేలనమ్ రూ-చేల్లడము-చేల్లాడము, లాఁగు చూ, వస్త్రము.

చేలి దే. వి. రూ-చేలిమిరి-చేల్మిరి. 1 శీతము చూ, శైత్యము, 2. శీతబాధ.

చేలికాఁపు. దే. వి. కప్పు చూ, మండూకము. 1

చేలికారు. ద్వ వి శిశిరఋతువు, (మాఘ,ఫాల్గునమాసములు) చూ, మాస ద్వయము.

చేలికి. దే వి చూ, రూ-చేడికి.

చలిగరువు. ద్వ వి. మీఁదయిసుకగల బొతి పాలునేల. చూ, భూమి. 1

చలిగాలి. ద్వ.వి. శీతవాయువు చూ వాయువు.

చలిగొండ ద్వ వి (చేలి + కొండ) హిమవత్పర్వతము (ఇట్లు చేలిగట్టు-చేలిమల) చూ, పర్వతము [పిపీలిక.

చేలిచీమ దే వి. ఒకరకము నల్లచీమ చూ,

చలితతి దే వి చూ, చేలికారు

చలిదాయ ద్వ వి చూ, సూర్యుఁడు

చలిది దే, వి (చేలి + అది) చూ, రూ-చద్ది.

చలిదిమూట ద్వ వి చిట్టాముదాలనూనె, చిట్టాముదము చూ, తైలము.

చలినట్టు దే వి గాలి చూ, వాయువు

చలినెల దే వి. 1 మాఘమాసము, జేన్నంపు రిక్క-నెల చూ, మాసము 1, 2 ఫాల్గున మాసము, పొద్దురిక్క-నెల కళా 7, ఆ 181 చూ, మాసము 1

చలిపందిరి. దే వి రూ-చేలిపందిలి-చేలిమిపందిలి చేలివిందల-చేల్లవిందల దాహము నకు నీళ్లు పోసెడు పందిలి చూ, సదనము 1

చలిపందిలి దే వి —పై—

చలిపని దే వి శైత్యోపచారము. చేలువలు-రూ-చేల్వలు

చలిపిడుగు ద్వ వి కొన్ని దేశములందు కాల విశేషమున ఆకాశమునందుండి పడెడు చెడ గలపు మంచుగడ్డ చూ, హిమము (చూ, పడుగు

చలిమిడి దే వి 1 ఒకరకముతూగ, 2 బెల్లము కలిపిన పిండి రూ-చేలివిడి; చూ, సాదము(1)

చలిమిపందిలి- దే వి చూ,రూ-చేలిపందిరి

చలిమిరి. దే వి చూ, చేలి 1.

చలియిక్క-. దే. వి చూ, చేలినట్టు

చలియిసుక. దే వి. (చేలి + ఇసుక) కర్పూ గము. వసు. 2, ఆ. 20. చూ, సిరము.

చలిపాపు దే స క్రి. (చేలి + పాపు) చూ, బుజ్జగించు

చేలిపాలు ద్వ వి (చేలి + పాలు) పిష్ణము చూ, లక్షణము 1

చలివిందల. దే వి చూ,రూ-చలిపందిరి

చలివిడి దే వి చూ, రూ-చలిమిడి 2

చలివెలుఁగు దే వి. శీతకరుఁడు, చందురుఁడు చూ, హిమాంశువు

చలివెల్గు దే వి —పై—

చలుప దే. వి 1. చోఁపతాయి కళా 1, ఆ 109 చూ, చెట్టు 3, 2 శిల చూ, రాయి

చలుపు. దే క్రి 1 చేయు చూ, రూ-సలుపు, 2 కడపు చూ, రూ-సలుపు

చలువ దే వి రూ-చేల్వ 1 చేలుబు, రూ-చలువడి-చలవ-చల్వ-చలి-చలిమిరి-చల్మిరి, చల్ల-చల్లన-చల్లఁదనము. స్వా 1, ఆ. 72 చూ, శైత్యము, 2 జాడ్యమువలని శైత్యము రూ-చేలువడి, 3 దోవతివస్త్రము సా 2, ఆ 192 చూ, వస్త్రము, 4 బ శైత్యోప చారము చూ, చేలిపని.

చేలువగట్టు ద్వ వి చూ, చేలిగొండ

చలువగుఱ్ఱము ద్వ వి గాడిద చూ, రాసభము

చలువచేయు దే స. క్రి చవుటినీళ్లలో నుడికించియుదుకు చూ, పులుము 4

చలువజోతి ద్వ వి చూ, చలివెలుఁగు

చలువడి. దే. వి (చలువ + వడి) చూ చలువ 1-2 (స్వార్థమున వడి)

చలువబట్ట. దే, వి చూ, చలువ. 3.

చలువమిరియము ద్వ. వి తోఁకమిరియము చూ, మిరియము

చలువతాయి. దే వి చూ, చందురా.
చలువఱేఁడు. దే వి చూ, చలివెలుఁగు.
చలువలమల ద్వ వి చూ, చలిగొండ
చలువలఱేఁడు దే వి చూ, రూ-చలువఱేఁడు.
చలోచలో వా. వి. బండియెడ్లను తోలుట యందగు ధ్వన్యనుకరణము చూ, హూహూ. (చెలోచెలో అనియు)
చల్ది. దే వి చూ, రూ-చద్ది-చలిది. [అ 68
చల్మిరి. దే వి చూ, రూ-చలిమిరి లక్ష్మి 3,
చల్ల దే వి 1 చూ, మజ్జిగ, విణ 2 జలుబు చూ, రూ-చలువ. 1.
చల్లకడి దే వి మెంతిమజ్జిగ చూ, మజ్జిగ
చల్లకము దే వి. చల్లుట చూ, ప్రోక్షణము 1
చల్లకుండ ద్వ వి 1 మజ్జిగకుండ చూ, భాండము 3, వా 2 అమ్మవారి చల్ల ఘటము చూ, భాండము. 3
చల్లగడ్డ. ద్వ వి చూ, శతమూలి *
చల్లగాలి దే వి చల్లనిగాలి చూ, వాయువు
చల్లగుత్తులు ద్వ. వి ఒకరకముభక్ష్యము చూ, భక్ష్యము
చల్లగుసులు. దే. వి, బ. చల్లత్రిప్పుత్రాళ్లు (అఁక త్రాళ్లు) చూ, సూత్రము 1 [మూర్ఖుఁడు
చల్లచెప్పుడు దే. విణ. జడుఁడు చూ,
చల్లజెంపు. దే విణ చూ, వెఱపరి
చల్లడము వై వి.=చలనమ్ చూ,రూ-చలాడము
చల్లత్రాళ్లు దే. వి. బ చూ, చల్లగుసులు
చల్లన. దే. వి. 1. క్షేమము. చూ, శుభము. 1, విణ 2 శీతము. "చల్లనిగాలి" చూ, శైత్యము.

చల్లనగు. దే అ క్రి ఇవతలించు చూ, శైత్యించు
చల్లనితెలిదిబ్బ ద్వ వి చూ, చలిగొండ
చల్లపందిలి. దే వి చూ, రూ-చలిపందిరి.
చల్లపడు. ద్వ అ క్రి చూ, చల్లనగు
చల్లపిట్ట ద్వ. వి. ఒకరకముపిట్ట చూ, పక్షి.
చల్లరాఁడు దే వి తరిగంబము చూ, దండవిష్కంభము. [వడియము]
చల్లవడియము ద్వ వి. మజ్జిగవడియము చూ,
చల్లసేయు ద్వ. స క్రి (చల్ల + చేయు) చల్లపఱుచు, వా 2 త్రచ్చు చూ, మథించు
చల్లాడము వై వి = చూ, రూ-చల్లడము.
చల్లాణము. దే వి చూ, రూ-చిల్లాడము.
చల్లారు దే అ. క్రి (చల్ల + ఆరు) ఉపశమిల్లు చూ, సుప్రస్య 4.
చల్లు దే. వి 1. చల్లుట చూ, చల్లకము. స క్రి 2 (నీళ్లు) చల్లు, (విత్తనములు) చల్లు చూ, ప్రోక్షించు
చల్లుట. దే. వి చూ, చల్లకము [సము 1.
చల్లుపోరాట దే వి జలక్రీడ చూ, విలా
చల్లుపోరు దే వి. కొలఁకులయందుదిగి యొకరి మీఁదనొకరు నీళ్లుచల్లుకొనెడి యాట చూ, విలాసము 1 (చల్లుపోరాట)
చల్లులాడు దే అ క్రి. (చల్లులు + ఆడు) కొలఁకులయందుదిగి యొకరిమీఁద నొకరు నీళ్లుచల్లుకొనియాడు.
చల్వ దే వి చూ, రూ-చలువ.
చవకము వై. వి = చతుష్కము చూ, రూ-చవిక [భూమి 1
చవటినేల. దే వి రూ- చవుటినేల చూ,
చవడు. దే. వి. రూ-చౌడు —పై—

చేవలము. దే వి వరహాలో సెనిమిదవభాగము

చేవి దే వి అకృత్రిమము, వేలుపుబోనము చూ, సాదము (1), 2. రసము చూ, రూ-చేవురు, 3. ఆస్వాదనము చూ, రుచి. 1, 4 ఘోటీగర్భము చూ, మాయము, 5 మౌక్తికాదిభారము ఆం, భా ద్వి 276 చూ, రత్నము 1

చేవిక వై వి = చతుష్కము రూ-చేవకము-చేవికము-చేవికె-చేవిరె, మెల్లా చూ, సదనము 1 (మండపమనియు)

చేవికము వై వి = —పై—

చేవికె వై వి = —పై— [రుచిఁగొను.

చేవిఁగొను దే స క్రి (చేవి + కొను): చూ,

చేవితి వై వి = చతుర్థి. పక్షమునందు నాల్గవ తిథి, రూ-చేవుతి చూ, తిథి 1

చేవిరె వై వి = చూ, రూ-చేవిక

చేవిలివాఁడు దే వి గర్భిణీహస్తగతశిశువు రూ-చేవిలెవాఁడు చూ, శిశువు

చేవిలె దే వి నాలుగుడబ్బులు చూ, అణా

చేవిలెవాఁడు దే వి చూ, రూ చేవిలివాఁడు

చేవు. వై స = చతుః రూ-చౌ చూ, నాలుగు

చేవుక దే విణ రూ-చౌక 1 అగ్గువ చూ, వెల. 1, 2 తక్కువ చూ, వెలితి 2

చేవుకటులు ద్వ.వి.బ రూ-చేవుకట్లులు-చవుకట్లు-చౌకటులు-చౌకట్లు నాలుగు ముత్యములుచేర్చికట్టినపోఁగులు చూ, భూషణము 2

చేవుకట్లులు ద్వ వి బ —పై—

చేవుకట్లు ద్వ వి. బ —పై—

చేవుకము వై వి రూ-చౌకము 1. సమమైన నాలుగు మూలలుగలది చూ, రూ-చేదరము 1, 2. నిడుపు వెడల్పులు సరిగాఁగలతుండుగుడ్డ చూ, వస్త్రము, 3 వల్గితము, అశ్వగతిభేదము చూ, మాయము, స 4 = చతుష్కము చూ, చేవు.

చేవుకసేయు దే స క్రి. (చేవుక + సేయు) రూ-చౌకసేయు. 1. తక్కువపఱచు చూ, వదించు, 2 ధరతగ్గించు రూ-చౌకసేయు.

చేవుకళి ద్వ వి (చేవు + కాళ్లు) ఆఁడువారి కోకలనేఁతయందు నూలిపోఁగుల చేత నేర్పడిన చేవ్రాకపుటిల్లు రూ-చౌకళి చూ, సదనము 1.

చేవుకళించు ద్వ అ క్రి (చేవుకళి + ఇంచు) నాలుగు కాళ్లుపైకెత్తి గాఁటు రూ-చౌకళించు స్వా 1, ఆ 59, భో 6, ఆ 25 చూ, లంఘించు

చేవుకళింత ద్వ వి 1 చౌకళించుట రూ-చౌకళింత-చౌకళింపు: చూ, లంఘను, 2 చూ చేవుకము 3

చేవుకళింపు ద్వ వి —పై—

చేవుకాఁడిగుదియ ద్వ వి నాలుగుప్రక్కలు తీరిన యినుపదండము రూ చౌకాఁడిగుదియ చూ, బాణము. 1 [సబ్బు

చేవుకారము వై వి రూ-చౌకారము చూ,

చేవుకాలిపీఁట ద్వ వి నాలుగుకాళ్లుగల యెత్తుపీఁట రూ-చౌకాలిపీఁట చూ, పీఁట

చేవుకి వై వి కంచెము రూ-చౌకి చూ, పాత్రము 6.

చేవుకీ వై వి = చతుష్కము. కూడలిలో పన్నుతీయుతావు రూ-చౌకీ సుంకరిమెట్టు చూ, సదనము 1

చేవుకు దే వి. రూ-చౌకు 1. బెఱుకోల, 2 అడుసు. ఆం, భా పరి 155. చూ, బురద, వా వి. 3 అంగడివీధి చూ, వీధి

చేవుగంటి ద్వ వి (చేవు + కంటి) రూ-చౌగంటి 1. అగ్నిదేవుఁడు, చూ, వహ్ని.1, 2 ఆడిదపుమెకము చూ, శరభము 1

చేవుటినేల దే. వి చూ, రూ-చేవటినేల

చేవుటుప్పు దే వి (చేవుటి + ఉప్పు) రోమకము. రూ-చౌటుప్పు చూ, లవణము. 1

చేవుడు. దే. వి. రూ-చౌడు 1 చూ, చేగ, 2 కారపుమన్ను: చూ, భూమి 1.

చేవుడోలు. వై. వి. = చతురంతడోలా. ఆం బారి, రూ-చౌడోలు, హౌదా చూ, హస్తి (దేశ్యమనిశబ్దరత్నాకరము) [పాలకి

చేవుతా. వై వి రూ-చౌతా డోలి చూ,

చేవుతి వై వి = చూ, రూ-చేవితి.

చవుతు. దే వి రూ-చౌతు (చూ, పాగ. 2) చూ, వస్త్రము.

చవుదంతి వై వి = చతుర్దంతః ఇంద్రుని యేనుఁగు. రూ-చౌదంతి, చూ, హస్తి

చవుదంతియెక్కినాఁడు ద్వ వి ఇంద్రుఁడు చూ, వేలుపుఱేఁడు [ఇంద్రుఁడు

చవుదరి వై వి = చతుర్దః రూ-చౌదరి చూ,

చవుపదము వై వి = చతుష్పథ నాలుగు మూలలు శై 5, ఆ, 196 చూ, విదిక్కు

చవుపుటము వై వి = చతుష్పుట (చవు + పుటము) రూ-చౌపుటము నాలుగుకాళ్లపై కత్తిదాఁటెడిదాఁటు చూ, లంఘు.

చవులు దే వి రూ చౌరు 1 తీపుతోకలసిన యించుకఉప్పు చూ, లవణము 1, 2 చవి- ఆం, బా ప్ర 105. చూ, రసము.

చవులు వై వి బ రూ-చౌలు ముత్తెపుకాంతి చూ, రత్నము 1

చవువం. వై. స అయిదు రూ-చౌవంచ చూ, రూ-చవ్వంచ

చవుసట్టి వా. వై స = చతుష్షష్టి అఱువది నాలుగు చూ, రూ-చౌసట్టి (చవుపట్టి అని పురుషోత్తము కవీయము)

చవుసాల వై. వి = చతుశ్శాల రూ చౌసాల మ్మట్టుకొల్లారు చూ, సదనము 1

చవుసీతి వై స. = చతురశీతిః ఎనుబదినాలుగు. "చవుసీతిబంధములు" చూ, రూ-చౌసీతి.

చవ్వ దే విణ చూ, రూ-చప్ప. 4.

చవ్వంచ ద్వ. స (చవు + వంచ) అయిదు రూ-చౌవంచ-చౌవంచి చూ, పంచకము.

చా

చాంగణ. దే. వి. (రూ-చాంగిణ-చాంగిణము-చాంగిణి) విన్నాణములుముప్పదిరెండింటిలో నొకటి చూ, విన్నాణములు.

చాంగుబళి దే అవ్య ప్రశంసనార్థకము చూ, సెబాసు

చాంతాడు వా వి చూ, రూ-చేంత్రాడు 1

చాందిని వా. వి. మేలుకట్టు, వితానము.

చాఁగ. వై వి.=ప్రియా. మోరటు * చూ, ప్రియ (జీడిమామిడిచెట్టు)

చాఁగఱ దే వి నాశము చూ, చత్తి.

చాఁగఱగొట్టు దే స క్రి (చాఁగఱ + కొట్టు) చంపు చూ, సంహరించు

చాఁగఱగొను దే. స క్రి (చాఁగఱ + కొను) 1 కొట్టు చూ, మొత్తు 2, 2 ఖండించు చూ, నెఱకు [నర 115. చూ, వధ

చాఁగఱలాట. దే. వి హింస ఆం, పదా.

చాఁగఱలాడు దే స క్రి (చాఁగఱలు + ఆడు) నాశముచేయు చూ, సమకట్టు

చాఁగిలింత. దే వి నమస్కారము చూ, వెన్నెలలోలు [వ్రాలు చూ, వ్రాలు 3

చాఁగిలు దే అ క్రి రూ-చాఁగిల్లు నేలమ

చాఁగిల్లు దే అ క్రి —పై.—

చాఁగు దే అవ్య 1 ప్రశంసనార్థకము విజ 2. ఆ 72 చూ, సెబాసు, అ క్రి 2 దిగ్భ మగు, వెల్లు చూ, రూ-సాఁగు, 3 రూ-

చాఁగిలు-సాఁగు, నేలకువ్రాలు. నిర్వ 3, ఆ 69 చూ, వ్రాలు 3, 4 దండాకార ముగ నేలకువ్రాలి. రూ-చాఁగిలు-సాఁగు. నిర్వ. 3, ఆ 69 చూ, వ్రాలు. 3.

చాఁగురె. దే. అవ్య. చూ, చాఁగు. 1. (రూ-చాఁగురే.)

చాఁగురే. దే అవ్య. —పై.— [చాఁపు. 3

చాఁచు దే ప్రే. చాఁగఁజేయు చూ,

చాఁదు, దే వి 1. బొట్టుపెట్టుకొనుటకు పూయుటకు నగు నల్లని దివదిన్యవిశేషము, జావము చూ, బొట్టు. 1, 2 కాలుచునపుడు కాష్ఠమునందు ద్రవించెడుద్రవము, 3. కంటి కాటుక కాటుక, (సం. ప) —అంజనము-రూ-అంజనము, కజ్జలము, జమ్ (చూ,రసాంజనము), స క్రి 4 (గట్టివస్తువును నీళ్లు పోసి) తాచు చూ, రుద్దు. 1

చాఁప దే వి 1 క్రిందఁ బఱచుకొనెడు (కొబ్బరి, తాటి, తుంగ లోనగువాని) చాఁప (సం ప) —కటము, కిటేరకము, కలింజకము-రూ-కలింజకము కిలింజము, సం ప, తద్వి.— కొబ్బరిఆకుచాఁప - (తె ప).— కీతు, చిన్న చాకపుచాఁప — (తె ప) - చదర-రూ-చదరిక, (సం ప) - చర్మశేషము, 2 ఓడకుఁగట్టెడు చాఁప చూ, తెరచాఁప, 3 ఒకరకమువల జై 2, ఆ 97 చూ,వల 1

చాఁపకట్టు దే. వి చాఁప పఱపువంటిపఱపు

చాఁపకట్టువడు. ద్వ. అ క్రి (చాఁపకట్టు + పడు)చాఁపపఱచినట్లగు (నేలతోనేలగానగు.)

చాఁపగద్ద ద్వ. వి కుందేళ్లనుబట్టెడి యొక రకమ్ము డేగ. చూ, శ్యేనము [గొను. 2.

చాఁపచుట్టువడు. వా అ క్రి. చూ, గుది

చాఁపట్టు. దే. వి. (చాఁప + అట్టు) అప్పడము కంటె యొక్కానొక పిండివంటః చూ, భక్ష్యము.

చాఁపతాయి. దే వి విశాలమైనతాయి. చూ, రాయి. [మేదరి.

చాఁపల్లువాఁడు. దే. వి కటకారుఁడు చూ,

చాఁపలు. దే వి బ 1 చిక్కులు(అపి) 2. కటములు.

చాఁపు దే వి 1 పసుగుకొలఁదిబట్ట చూ, వస్త్రము, 2 చాఁచుట, ప్రే 3 చాఁగఁ జేయు ఒగ్గు, ఒడ్డు, చాఁచు

చాకట్టు ద్వ వి. ధనము చూ, విత్తము. 1

చాకల దే. వి. వస్త్రములు ఉదికి జీవించునట్టి యొకజాతి "చాకలవాఁడు చాకలది"

చాకలత దే వి. 1 చూ, రజకి, అం. 2. దూతి కలలో నొకతె (దూతీచతుష్టయమునందలి మూఁడవదానిలోనిపదునాలుగురిలోనొకతె). చూ, దూతీచతుష్టయము

చాకలది దే వి —పై.—

చాకలపిట్ట ద్వ వి చూ, భరద్వాజము

చాకలవాఁడు. దే వి చూ, రజకుఁడు

చాకలి దే. వి. 1 —పై—, 2 చూ, రజకి, అం 3. శిల్పులు అయిదుగురిలో నొకఁడు చూ, శిల్పులు

చాకి దే. వి —పై—,

చాకిత దే వి చూ, చాకలత

చాకిబాస దే వి 1 చూ, బాలక్రీడ, 2 ఒకానొకపిట్ట చూ, పక్షి, వా వి. 3 చాకలివాండ్రు బట్టలుడికించు గూన చూ, భాండము 3

చాకిమూట దే వి చూ, బాలక్రీడ

చాకిరి దే వి. పరిచర్య చూ, శుశ్రూష. 2.

చాకి దే. వి కంచము చూ, పాత్రము. 6

చాకు వా. వి. కత్తి చూ, రిష్టి. 2

చాకె దే వి, చూ, చాకలత

చాకెత. దే వి. —పై.—

చాగకాఁడు. ద్వ. వి. (చాగము + కాఁడు)

1. కుబేరుఁడు చూ, శ్రీదుఁడు, విణ. 2 త్యాగశీలుఁడు చూ, వదాన్యుఁడు

చాగము వై వి = త్యాగః చూ, త్యాగము.

చాగరతనము వై. వి = త్యాగరత్న (చాగము + రతనము) చింతామణి చూ, రత్నము 1

చాగరాడి. దే వి గంధపిండీతకము * చూ, శ్వసనము [ద్వి 65

చాగరాడివెలికి దే వి. —పై— అం, భా

చాగి వై. విణ = త్యాగి (చాగము + ఇ) చూ, వదాన్యుఁడు

చాగు దే అ క్రి. 1. పోవు చూ, వెళ్లు. 3, 2 ప్రివర్తిల్లు జై 1, ఆ 105 చూ, వర్తించు, 3 చూ, యత్నించు

చాగుబడిక. దే వి పూజ. చూ, సపర్య

చాచి దే వి. చేన్ను చూ, స్తనము

చాటడుగుమొన అం మల్లశాస్త్రము నందలి మొనలు పండ్రెండింటిలో నొకటి చూ, మొనలు. (చూ, మల్లశాస్త్రము)

చాటించు. దే స క్రి తుడుము లోనగునవి వాయించి ఊరివారికందఱికి విషయమును తెలుపు చాటు

చాటింపు దే వి చాటించుట- చాటువ, టంటం-టముకు-టముకు్కు చూ, [illegible]

చాటు దే వి 1 మఱుఁగు చూ, వ్యవధానము. 3, స క్రి 2 చూ, చాటించు, 3 విశదపఱచు చూ, సూచించు 2

చాటుపడు ద్వ అ క్రి చూ, మఱుఁగుపడు

చాటుబోటులబావ ద్వ. వి చంద్రుఁడు చూ, హిమాంశువు

చాటుమాట వా వి చూ, జనాంతికము

చాటువ దే వి 1 చూ, చాటింపు, వై వి 2 = చాటు ఉదాహరణము చూ, నిదర్శనము 1

చాటువెట్టు. ద్వ స క్రి చూ, మఱుఁగువెట్టు.

చాడి. దే వి. రూ-చాడీ. కొండియము చూ, తంటా

చాడీ దే వి. —పై.—

చాడీకోరు దే విణ రూ-చాడీగొట్టు పిశునుఁడు: చూ, సూచకుఁడు, 1

చాడీగొట్టు దే. విణ —పై—

చాడుపు దే. వి రూ-చాడ్పు చూ, విధము 1.

చాడ్పు దే వి —పై—

చాతనివాఁడు దే వి శిఖయజ్ఞోపవీతములు ధరింపని వైష్ణవుఁడు చూ, సాతాని

చాతాని. దే వి. —పై— (రూ-సాతాని.)

చాతు దే స క్రి. ధరించు చూ, వహించు.

చాదీవెండి. వా వి. ఊదువెండి: చూ, లోహము 1

చాన వై వి = శ్యామా ఇంతి చూ స్త్రీ. (దేశ్యమని శబ్దరత్నాకరము)

చానపి దే వి. పేన్నీళ్లు చూ, సలిలము

చానరి దే వి నాట్యవిశేషము చూ, నృత్యము (చూ, వ్యంజకము 1)

చాపరువు దే వి (చావు + పరువు) దచ్చునం తటి పరుగు స్వా 4, ఆ 45 చూ, పరుగు 2

చామ వై వి 1 = శ్యామల నలుపు చూ, వర్ణము 6, 2 = శ్యామా ఆఁడుది చూ, స్త్రీ, 3 = శ్యామా యువతి చూ, స్త్రీ, 4 = శ్యామాకః సస్యవిశేషము చూ, సస్యము 1, దే వి 5 ఒకరకము పడవ చూ, హోడము

చామనచాయ వై. వి = శ్యామలవర్ణమ్. నల్లఁదనము చూ, వర్ణము 6

చామనము వై వి 1 = శ్యామలః నలుపు చూ, వర్ణము 6, విణ. 2 నల్లనిది చూ, వర్ణము 6

చామలు వై. వి బ = చూ, చామ 4

చాయ వై. వి. = ఛాయా చూ, ఛాయ. 1-2-, 3-4 5-6-7-8, 9. వైపు చూ, పార్శ్వము.2

10 పోలిక, ఉపమ వసు. 1, ఆ 101 చూ, సమానము. 2, 11 జోడు చూ, సూచన 1, 12 దగ్గఱ చూ, సమీపము 1; 13 తిన్నన, ఋజుభావము చూ, హృద్యము, బ 14. కత్తియొక్క కాంతులు.

చాయకొడుకు ద్వ. వి శనిగ్రహము చూ, రాహువు 2 (ఇట్లు చాయపట్టి.)

చాయచెక్కచెట్టు ద్వ వి. చాయ వేయుటకు ఉపయుక్తమైన చెక్కగల ఒకానొక చెట్టు చూ, వృక్షము.

చాయపెనిమిటి ద్వ వి చూ, సూర్యుఁడు

చాయమెఱు వా వి చూ, బండికన్ను

చాయవాఱు ద్వ అ క్రి (చాయ + పాఱు) పోలు చూ, సరిపోవు 1

చారిక దే వి. ఒకరకపుబొట్టు. రూ చాటిక పత్తిరిబొట్టు: చూ, బొట్టు 1.

చారు వై వి 1 = సార స్థిరరసము, కట్టుచారు రూ-చెరు-రెఱు చూ, యూషము, 2 సున్నముకలిసినకల్లు చూ, సుర 2, దే స క్రి 3. పొరకకట్టుమడుగుతో నుఱిచినకళ్లము నూడ్చు చూ, సమ్మార్జించు.

చారె. వై వి రూ-రెర-రెఱ చూ, ప్రసృతి 1

చాఱ వై. వి 1 = చారః జీడిమామిడి స్వా 4, ఆ 14 చూ, చాఁగ 4, దే వి. 2 గీఁత చూ, రేఖ 3, 3 ఒకరకముపాఁప చూ, ఋత్స్యము 1, 4 పులిగంగు మా, వర్ణము 6

చాఱకండ. ద్వ వి పిండాలువు* చూ, సూరణము [సంహరించు

చాఱగిలాడు. ద్వ స క్రి. చంపు చూ,

చాఱపప్పు ద్వ వి జీడిమామిడి గింజలోనిపప్పు చాఱబియ్యము.

చాఱబియ్యము. ద్వ. వి —పై.—

చాఱమీను. ద్వ. వి చూ, చాఱ 3 [లము 1

చాఱలమెకము ద్వ వి పులి చూ, శార్దూ

చాటిక దే వి 1 చూ, రూ-చాఱ 1, 2 చూ, రూ-చారిక, 3 చూ, చాఱ. 2

చాటిక దే వి చూ, చాఱ 2

చాల వా. వి రూ-చాలా బహుళము చూ, విస్తారము. 1. [తగనివాఁడు.

చాలఁడు. వా వి అసమర్థుఁడు, అసామర్థ్యుఁడు,

చాలమి వా వి. అశక్తి.

చాలా వా. వి చూ, రూ-చాల.

చాలించు దే ప్రే 1 నిలుపు ల.యు 2 శక్తముగఁజేయు

చాలిక దే వి నేరుపు చూ, సామర్థ్యము 1

చాలు. దే వి 1 వరుస చూ, పంక్తి. 1, 2 దున్నునపుడు కఱ్ఱుచే నేర్పడినరేఖ వగైరా చూ, సీత 2, 3 పైనుండిపడునీరు లోనగు వాని చాలు శరాం 2, ఆ 17 చూ, ధార 1, 4 చాలుననెడిబుద్ధి పర్యాప్త పంచ వం 4, ఆ 507 చూ, బుద్ధి, అ క్రి 5 కావలసినంతయగు చూ, పర్యాప్తమగు, 6 నేర్చు చూ, నేరుచు

చాలుపు దే వి రూ-చాల్పు గూ, పంక్తి 1

చాలుపేరింటి పూఁబోఁడి ద్వ వి సీతాదేవి చూ, సీత

చాలుబడి దే వి చాలిక చూ, సామర్థ్యము 1.

చాలుమానిసి ద్వ విశే 1 నాయకుఁడు చూ, హంవీరుఁడు. 2, 2 అనుసరి చూ, సమర్థుఁడు

చాలుమాసి. ద్వ విశే పనుపరి-రూ-పన్పరి ఒకరికి లోఁబడినవాఁడు చూ, పరాధీనుఁడు

చాలుమూల-ఫీలు చాలు. జా. సంగతిసందర్భము

"చాలుమూలలేని జాలున నాచేనాలాగున వాగించితిని "(ధర్మజరాజసూయము)

చాలువాఁడు దే వి ణ శక్తుఁడు చూ, సమర్థుఁడు

చాలువాలు దే అ క్రి (చాలు + పాలు) వరుసలీరు

చాల్పు. దే వి చూ, రూ-చాలుపు

చాల్పుదుత్తుకలవాఁడు దే వి రావణుఁడు చూ, రాక్షసుఁడు 1

చావఁజూచు దే స క్రి (చావన్ + వేయు) చంపు చూ, సంహరించు

చావడి దే వి 1 కొలువుకూటము చూ, సభ 2, 2 చవికె, మండపము చూ, సదనము 1, 3 సత్రము చూ, సదనము. 1

చావనివారు దే వి బ. దేవతలు చూ, వేలుపు

చావు దే వి మృతి చూ, మరణము

చావుగుఱుతు దే వి అశుభము చూ, లక్షణము 1

చావుమునుక దే వి అపస్నానము చూ, స్నానము 1 [దము.

చావుమయిల దే వి అస్పృష్టి చూ, మృతా

చావుమైల. దే. వి —రూ-పై—

చాళియ దే వి రూ-చాళె మల్లబంధవిశేషము చూ, మల్లశాస్త్రము

చా- దే వి —పై —

చు

చుంగు వై వి రూ-చెంగు 1 అంచు చూ, మైజారు, 2 వెనుకకుఁ జెక్కుకొనెడి దోవతికొంగు చూ, వలి. 2

చుంగుడు దే వి. నిలువయగు చిల్లరద్రవ్యము.

చుంచు వై వి 1 = చుచుందరి రూ-చుండు చూ, మూషికము, దే వి 2 పెమలిసిక చూ, సిక. 1, 3 పిల్లజుట్టు చూ, సిక 4,

చుంచెలుక. ద్వ. వి. (చుంచు + ఎలుక) కంపెలుక చూ, మూషికము

చుంచుమిద్దె ద్వ వి. గోపురమువలె పొడవుగా కట్టిన కట్టడము చూ, సదనము 1

చుంచువాయి దే వి. మేడలమీఁద కప్పెడు తాతిపలకలవంటి యొకరకము రాయి చూ, రాయి. [నము చూ, సత్యము

చుండి దే అవ్య బ నిశ్చయార్థక బహువచ

చుండీ దే అవ్య బ —పై—

చుండు. దే వి 1 కంపెలుక చూ, మూషికము. 2 నెలమీఁద ఉప్పుపూచినట్టు పూచెడు వ్యాధి చూ, రోగము. 1; అ క్రి 3 అను లోనగునది నగ ఉ శుష్కించు చూ, శోషించు [చుంచెలుక.

చుండెలుక దే వి (చుండు + ఎలుక) చూ,

చుండ్రాళ్లు దే వి చూ, బాలక్రీడ

చుంయి దే వి నిప్పునీళ్లు చేరునపుడు కలుగు ధ్వన్యనుకరణము. చూ, హాహాహా

చుఁడి వై ని (రూ-చుఁడు- చుండీ- సుఁడి- సుండీ.) 1. చూ, రూ-చుండి, 2 చూ, చుమి. 1

చుఁడీ వై ని —పై—

చుఁడు వై ని —పై—

చుక్క. వై. వి 1 = శుక్ర (అశ్విన్యాది)రిక్క. గగనేచరము చూ, నక్షత్రము 1, 2 = శుక్రగ్రహము చూ, రాహువు 2, 3 చుక్కకాఁడ, పుల్లపడ్బలి * చూ, పడ్బలి,

4. మండలాకారమైన తిలకము చూ, బొట్టు 1, 5 నీటిబొట్టు చూ, బొట్టు 1
చుక్కకాండ వై వి చూ, చుక్క 3 *
చుక్కకార. ద్వ వి. ఒకానొకచేప చూ, మత్స్యము 1.
చుక్కకూర వై వి ఒకరకము కూరాకు.
చుక్కకొండ (అని కొందఱు) చూ, వృక్షము (చూ, ప్రిబ్బలి)
చుక్కచేలు వై వి 1 చేగచుక్క చూ, లలాటిక, 2 చుక్కలచాలు. వసు. 5, ఆ 116 చూ, పంక్తి 1
చుక్కనుదుటిపిట్ట ద్వ వి గరుత్మంతుఁడు వేం, ఆం. 18 చూ, హరివాహనుఁడు
చుక్కపిల్ల వై. వి. ఒకరకము చేప చూ, మత్స్యము 1 [చూ, మార్జాలము
చుక్కపిల్లి వై వి ఒకరకముపిల్లి (అప్రి)
చుక్కబొట్టు ద్వ. వి చూ, చుక్క 4
చుక్కయెదురు ద్వ, విణ (చుక్క + ఎదురు) చుక్కవాలు హరిశ్చ 4, ఆ 179 చూ, ఎదురుచుక్క. [చూ, హిమాంశువు
చుక్కలగమికాఁడు ద్వ విణ చంద్రుఁడు
చుక్కలతెరువు ద్వ వి ఆకాశము చూ, వ్యోమము 1
చుక్కలదొర ద్వ వి చూ, చుక్కలగమికాఁడు
చుక్కలతేరు ద్వ వి. —వై.—
చుక్కలి దే వి. ఒకానొక చెట్టు చూ, వృక్షము. [ప్రా 2, ఆ. 40
చుక్కవాలు. ద్వ. వి చూ, చుక్కయెదురు
చుక్కాని. దే. వి. అరిత్రము. రూ—చుక్కాను: చూ, ఫీలి 2.
[illegible] దే. వి. —వై.—

చుచ్చు. దే వి 1 మేఁక చూ, మేషము 1 2 సంతాపమునందు కలిగెడు ధ్వన్యనుకరణము చూ, హాహాహా [మచ్చుల
చుచ్చుకొట్టు దే అ క్రి సంతాపము లేక
చుచ్చుఱుకు దే విణ (చుఱుకు + చుఱుకు) మిక్కిలి తీక్ష్ణము చూ, వేఁడిమి
చుట్టి. దే వి 1. మిత్రుఁడు చూ, స్నేహితుఁడు, 2 గుండ్రముగాచుట్టినచుట్ట చూ, మట్టు 2, 3 మోపుక్రింద తలమీఁద నుంచుకొనెడు చుట్ట చూ, మట్టు 3, 4 పొగాకు చుట్ట చూ, పొగచుట్ట
చుట్టకుదురు గే వి కుండలు కుదిరికగా నిలుచుటకై వానిక్రిందనుంచెడు వెంటి లోనగు వాని చుట్ట చూ మట్టు 3 [సర్పము.
చుట్టచుట్టుకొనెడుదిట్ట దే వి పాము చూ,
చుట్టపీక వా వి కాల్చినచుట్ట మొదటికొనముక్క - చూ, పొగచుట్ట
చుట్టము దే వి 1 చూ, బంధువు పంచ తేల 4, ఆ 41 2 సంబంధము చేసినవాఁడు చూ, సంబంధి 1, 3 చూ, స్నేహితుఁడు, 4 బంధుత్వము చూ, వావి (వృత్తియందు హల్లుపరమగునో అంత్యవర్ణము వికల్పముగా లోపించును చుట్టతనము, చుట్టపక్కములు)
చుట్టములులేని యూరు అం అప్రకాశములు తొమ్మిదింటిలోనొకటి. చూ, అప్రకాశములు.
చుట్టరికము దే. వి (చుట్టము + రికము) రూ— చుట్టటికము 1 చుట్టము చూ, వావి, 2. చెలిమి చూ, స్నేహము 1; 3 కూడిక, సంబంధము చూ, సంయోగము. [ఆ. 465.
చుట్టటికము దే. వి.—వై — పంచ. 4.

చుట్టటికమునదెల్పాట. అం. సామములయిదింటి లో నొకటి. చూ, సామములు

చుట్టలు. దే వి బ రూ-చుట్టములు-చుట్టాలు చూ, బంధువు

చుట్టలుఁగు దే వి (చుట్టు + అలుఁగు) రూ- చుట్టల్గు చక్రాయుధము చూ, బాణము 1

చుట్టల్గు దే వి —పై—

చుట్టాలసుగభి జా బంధువులనాదరించునది "సీ. చుట్టాలసుగభియై సొబగునొందెనె గాని నెన రైన మట్టంబుదనరఁగిరి" (పాండురంగ)

చుట్టాలు దే వి బ చూ, బంధువు

చుట్టిలు. దే వి రూ-చుట్టిల్లు, చుట్టును గుండ్రముగా గోడపెట్టినడుమ నిట్రాట నాటి దూలములు లేక కట్టినయిల్లు చూ,సదనము 1

చుట్టిల్లు దే వి —పై—(చుట్టు + ఇల్లు)

చుట్టివచ్చు దే. స క్రి. 1 పరివేష్టించు చూ, వేష్టించు, 2. ప్రదక్షిణించు చూ,వలగొను.

చుట్టు. దే. వి. 1. చుట్టిరాఁజేయుట: చూ సంవృతము, 2 ఆఁడుదాని కాలి బొట్టనవ్రేలి యుంగరము చూ,భూషణము 2, విణ 3 చెక్కఁగాఁగాక తిరిగితిరిగిపోఁదగిన మార్గము చూ, మార్గము. 1, స.క్రి. 4 చూ,వేష్టించు, 5 చుట్టగాఁజుట్టు, 6 తిరిగి ఁజేయు, దే దర. 7 నాలుగుపక్కలను

చుట్టుఁగైదువజోదు ద్వ. వి వెన్నుఁడు చూ, విష్ణువు 1 [చూ, చుట్టలుఁగు

చుట్టుఁగైదువు దే వి (చుట్టు + కైదువు)

చుట్టుఁగొండ. ద్వ. వి (చుట్టు + కొండ) చక్రవాళపర్వతము చూ, పర్వతము (ఇట్లు చుట్టుగట్టు)

చుట్టుఁబట్టు దే వి (చుట్టు + పట్టు) నలు పక్క (శర) కళా. 3, ఆ. 82

చుట్టుఁబులుఁగు దే వి (చుట్టు + పులుఁగు) చక్రవాక పక్షి. రూ- చుట్టుఁబుల్గు చూ' బటువు గువ్వ.

చుట్టుకూరుర ద్వ వి గడ్డిబొద్దు చూ, బొద్దు.2

చుట్టుకొను దే స క్రి చూ, వేష్టించు.

చుట్టుకొల్లారము దే వి రూ-చుట్టుకొల్లారు. కొలారము చూ, సదనము 1.

చుట్టుకొల్లారు. దే. వి —రూ—పై—

చుట్టుగుల్ల ద్వ వి వలయాకారపుశంఖము చూ, సంసు 1

చుట్టుట దే వి చుట్టుదల చూ, వ్యాపనము.

చుట్టుమగుల్ల. ద్వ వి క్షుద్రజలచరము చూ, మత్స్యము 1

చుట్టుదల దే. వి చూ, చుట్టుట

చుట్టుదారి ద్వ వి చూ, చుట్టు 3.

చుట్టుమాలియ ద్వ వి చూ, చుట్టుకొల్లారము.

చుట్టుమాలె ద్వ. వి —రూ-పై—(వాడుక.)

చుట్టువాఱు దే స క్రి. (చుట్టు + పాఱు) చూ, వేష్టించు స్వా. 3, ఆ. 62.

చుట్టువాఱుకొను దే స. క్రి —పై—.

చుట్టువాలు ద్వ. వి చూ, చుట్టలుఁగు.

చుట్టువాల్జోదు ద్వ. వి. 1 వెన్నుఁడు చూ' విష్ణువు 1, 2. శంఖము చూ, సంకు. 1

చుట్టువాలుదారి. ద్వ వి. చూ, విష్ణువు. 1

చుట్టువు దే వి గొడుగు చూ, వారిత్ర

చుట్టువేడెము. ద్వ. వి. గుఱ్ఱముయొక్క మండలగతి చూ, హయము

చునాయించు. దే స. క్రి. బట్టలుమడతపెట్టు.

చుప్పనక. వై. వి.=శూర్పణఖా. చూ, రాక్షసి (అసహానముగల ఆఁడుదాని కుండి శబ్దము వాడెదరు)

చుప్పనాక వై. వి.= —పై.—

చుప్పనాతి ద్వ. వి —పై.— .(శ ర) (శూర్పణఖా శబ్దతద్భవమని కొందఱు)

చుబ్బనమోఱ వై. వి (చోఱ + మోఱ) మిక్కిలి మోఱ, పెద్దకొల్ల యనుట

చుమి వై. ని. 1 =స్మ్రి చేూమి. రూ_చుమా-చుమ్మ్రి-చుము-చుమ్మ్రి-చుమ్మ్రా-చుమీ-చుమ్మి-చుమ్మీ-చుమ్ము-చువ్వె-చువ్వే-చేవె-చేవే-చేూ-చేూరె-చేూరే, వై అవ్య 2 రూ-చుమీ-చుమ్మి-చుమ్మీ నిశ్చయార్థకము చూ, సత్యము (బ చుంజి చుండీ)

చుమీ —పై.—

చుము వై ని =స్మ్రి చూ, చుమి 1.

చుమ్మ వై ని 1 =స్మ్రి —పై—, దే వి 2 దుఃఖము చూ, శోకము, 3 నొప్పి. చూ, వేదన. 1.

చుమ్మచుట్టు దే వి. బ కడుపులోఁ గలుగు వేదన చూ, వేదన. 1.

చుమ్మలుచుట్టు. దే అ క్రి వేదనపడు, కలఁగు. విజ 3, ఆ 136 చూ, సంక్షోభించు

చుమ్మలువాఱు దే అ క్రి —పై—

చుమ్మా వై ని =స్మ్రి చూ, చుమి. 1

చుమ్మి చూ, రూ-చుమి

చుమ్మీ —పై.—

చుమ్ము. వై ని.=స్మ్రి: చూ, చుమి. 1

చుయ్యంకి దే. వి. వాద్యవిశేషము. తాళము చూ, వీణె

చుర వై. వి =క్షుర కారము చూ, రిష్టి 2

చురకత్తి వై వి =ఛురిక. —పై—

చురచురవోవు దే అ క్రి (చురచుర + పోవు) జ్వలించు చూ మండు

చురి వై వి =ఛురిక చూ, రూ చురియ

చురియ. వై వి =—పై—

చుఱచుఱ దే వి కాలుచుండునపుడగు ధ్వన్యనుకరణము చూ, చుఱాచుఱా

చుఱకగు దే అ క్రి 1 ధ్వనించు చూ, శబ్దించు, నా 2 ధాన్యము ధర పెరుగు

చుఱుకటేఁడు దే వి సూర్యుఁడు ఆం, పరా న 39 చూ, హంవీరుఁడు 2

చుఱుకరి వై వి =గొప్ప (చుఱుకు + అరి(1 —పై—, 2 చొరవగలవాఁడు చూ, సాహసికుఁడు

చుఱుకు దే. వి 1 స్ఫూర్తిము చూ, వేగము 3. 2 రూ-చుఱుక్కు, తీక్ష్ణము చూ, మిడి 4, 3 ఉష్ణము చూ, వేఁడిమి, 4 వాఁడిమి చూ, వాలు. 6, 5 బీరము చూ, శౌర్యము 1, 6 రూ-చుఱుక్కు. నాటుట నిప్పు సోఁకుట లోనగువాని యందగు ధ్వన్యనుకరణము చూ, హుహూహుహూ, విణ 7 వేఁడిమి గలది చూ, వేఁడిమి, 8 వాఁడిగలది చూ, శితము 1

చుఱుక్కు దే వి చూ, రూ-చుఱుకు 2-6.

చుఱువుచ్చు దే. స క్రి. (చుఱుకు + పుచ్చు) కాల్చు చూ, దహించు.

చుఱ్ఱు. దే వి చూ, చుఱచుఱ

చుట్టుకొను దే. స. క్రి. చూ, చెయువుచ్చు

చులకన వై. వి, విణ చూ, రూ-చులుకన.

చులుక దే ద్రి. క్రి విణ రూ-చుల్క

1 లాఘవముగా. చూ, లాఘవము. 1,

2 సులభముగా చూ, సులభము

చులుకఁజేయు ద్వ స క్రి (చులుక + చేయు) లాఘవపఱచు

చులుకన వై వి = సులభ రూ- చుల్కన 1 తేలిక చూ, లాఘవము 1, 2 సౌలభ్యము చూ, సులభము, విణ రూ- చుల్కన 3. లఘువు చూ, లాఘవము 1 4 సులువు చూ, సులభము.

చులుకపాటు ద్వ వి చూ, చులుకన. 1.

చుల్క దే ద్రి, క్రి విణ చూ, రూ- చులుక

చుల్కన చూ, రూ-చులుకన. [పాటు.

చుల్కపాటు. ద్వ వి చూ, రూ-చులుక

చుల్లకొంకు దే వి మొటిమవంటి చిన్న నెత్తురు గడ్డ చూ, వ్రణము [సూకరము

చుల్లరము. దే వి రోడెపగుసుళ్ల పంది చూ,

చుల్లి దే వి. పొగగుంటి చూ, శిక్యము (రూ-చుల్లి.)

చువక దే వి రూ-చువ్వ చివర-చివ్వ 1 ఉపశాఖ చూ, శాఖ. 1, 2 బెత్తము చూ, వేత్రము. 1

చువ్వ దే వి —వై —

చువ్వె. వై. వి. రూ-చువ్వే (చాఁడవు + ఎ) చూ, రూ-చుమి 1

చువ్వే. —పై —

చూ

చూ వై. అవ్య. చోదుము, చూడుఁడు. ప్రిభా 8, ఆ.64 చూ, చుమి 1

చూఁడి దే వి. చూలు, గర్భము, పశుగర్భము. "చూఁడియావు, చూఁడిపంది" ము చూ, భ్రూణము. 1. (చివుడు అనియు వాడుక)

చూఁడు దే స. క్రి. కాల్చు. జై. 5, ఆ.138 చూ, దహించు.

చూఁడుగొడుపు దే వి. (చూఁడు + గొడుపు) పసరములను వాత వేసెడి యినుపకోల చూ, కఱుగోల 1

చూసరు. వై వి = శోకః చూ, శోకము

చూకరుపడు వై అ. క్రి చూ, శోకించు.

చూచాయ వై వి. (చూపు + చాయ) 1 జాడ చూ, సూచన 1, 2 తేలిక: చూ, లాఘవము 1.

చూచు. వై అ. క్రి 1 చూ, యత్నించు నిర్వ. 3, ఆ 67, వై స క్రి. 2 = సూచ్. కనుగొను చూ, వీక్షించు.

చూచుట. వై వి 1 చూ, వీక్షణము, అం 2 దశావస్థలలో నొకటి చూ, దశావస్థలు.

చూట్కి వై వి దృష్టి చూ, వీక్షణము (వా)

చూడఁగలవాఁడు ద్వ. వి చూ, సౌందర్యవంతుఁడు.

చూడికి వై వి చూ, రూ-చూట్కి.

చూడ్కి. వై వి —పై —

చూపట్టు ద్వ అ క్రి (చూపు + పట్టు) చూ, ప్రత్యక్షమగు.

చూపరి ద్వ విణ. (చూపు + అరి) చూ, చూడఁగలవాఁడు. [చూపఱులు.

చూపటి ద్వ విణ. బ. చూచువారు చూపఱు-

చూపఱి. ద్వ విశే బ —పై.—

చూపఱులు ద్వ విశే బ —పై.—

చూపు. వై వి. 1 చూచుట చూ, వీక్షణము, ప్రే 2. చూపించు చూ, వీక్షించు (దీనికి ఉపమానము.—బాణము.)

చూపుగుఱ్ఱము వై. విశే. పనికి ఉపయోగము కానివాఁడు చూ, నిష్ప్రయోజకుఁడు

చూపుడుగుఱ్ఱము వై. విశే —పూ-పై —

చూపుడుబూఁటు ద్వ విశే. (చూపుడు + బూఁటు) చూపనొప్పుకొన్న పూఁటకాఁపు

చూపుడువ్రేలు. ద్వ వి. తర్జని చూ, వేలు 2.

చూపెట్టు ద్వ స. క్రి (చూపు + పెట్టు) కనుపెట్టు చూ, ప్రతీక్షించు

చూపోపమి ద్వ వి చూడసహింపమి

చూపోపు ద్వ అ క్రి (చూపు + ఓపు) చూడసహించు.

చూఱ వై. వి =క్షురిక-ఛురిక చూ, రూ-చూరి

చూఱకత్తి వై. వి = ఛురిక —పై —

చూఱణాగఱుకు. అం. నఱుకులు మూఁడింటిలో నొకటి (ఖడ్గయుద్ధములోని వ్రేటుభేదము) చూ, నఱుకులు

చూఱి వై వి = ఛురికా చూ, రూ చూరి (కృపాణికాగ్రిమని కొందఱు)

చూఱియావు దే వి (చూఱి + ఆవు) ఒక విధమైన వన్నెగల యావు (ఆవు) చూ, ధేనువు

చూఱీ. వై వి. = ఛురికా చూ, రూ-చూరి.

చూఱు. వై వి. 1 =చూడా. వలీకము చూ, వెలిసె. (చూ, సదనము 1.), 2 = మూర్ధము: చూ, సురుము, అ. క్రి. 3 తెగులు [illegible] చూ, అలంకరించు. 1.

చూఱుకమ్మి వై వి చూఱుపట్టె చూ, వలభి.

చూఱుపట్టు. ద్వ వి ఇంటిమీఁద కప్పువేయునపుడు పూరిపఱచి యాఁతమెల్లెలోనగు వానిని పెండెవలె మీఁదనుంచి కట్టుటకై నారతో పట్టెకుకట్టు

చూఱుపట్టుదెబ్బ ద్వ. వి చూఱుకట్టునను నారగుచ్చేడు దబ్బనమువంటి కొయ్యదబ్బలోనగునది (చూఱుపెట్టుబద్దఅనియువాడుక)

చూఱుపట్టె వై వి. చూ, చూఱుకమ్మి

చూఱుమొగ్గ వై. వి చూఱుకమ్మియందు వాసమునకు సరిగా మొగ్గలె నెప్పఱిచినది వై. 5, ఆ 157 [చూ, చుమి 1

చూఱె వై వి (నాడరు + ఎ) రూ- చూఱే

చూఱెలుక ద్వ వి ఒకరకము చిన్నయెలుక చూ, మూషికము [చూఱె

చూఱే వై వి (నాడరు + ఏ) చూ, రూ-

చూఱో దే వి ఇంటికప్పు, క్రిందికప్పు చూ, సదనము 1 [చూ, లూటీ 4.

చూఱ వై వి.=చౌర్య రూ-చోఱ కొల్ల

చూఱకాఁడు మి వా విశే. కొల్లపెట్టినవాఁడు (ఇది బిరుదుపేరు బిరుదుపేర్లు లక్షణమునను కట్టుపడియుండవు; చూ, ప్రమ్ముచ్చు 1

చూఱకొను ద్వ స క్రి రూ- చూఱలాడు- గొనటాడు కొల్లపెట్టు చూ, ప్రముచ్చిలించు

చూఱకోలు ద్వ వి చూ, చూఱ.

చూఱలాడు ద్వ స క్రి (చూఱలు + ఆడు) చూ, చూఱకొను.

చూఱలాడుట. బా. అంతయు హరించుట "సీ. వీఁడె పేయలఁగుంచి వ్రేతలమానంబు చూఱలాడిన లోకసుందరుండు" (భాగవ

తము), "ఉ. లే. నవ్వు దొలంకునీదు నయనంబుల నాముది చూఱలాడెడిన్ " (కవికర్ణరసాయనము)

చూఱవోవు ద్వ అ క్రి (చూఱ + పోవు) కొల్లవోవు. చూ, పఱిపోవు

చూఱాడు ద్వ స క్రి (చూఱ + ఆడు) చూ, చూఱకొను [భ్రూణ

చూలాలు దే వి (చూలు + ఆలు) చూ,

చూలి. దే వి బిడ్డ. చూ, శిశువు

చూలు దే వి 1 గర్భము చూ, భ్రూణము 1, 2 బిడ్డ చూ, శిశువు, 3 గర్భస్థపిండము చూ, భ్రూణము 2, 4 గోమహిష్యాది ప్రథమగర్భము, గర్భగ్రహణము (అని కొందఱు). చూ, ప్రజనము 1, 5. చూలగున్నట్టి కాలము చూ, ప్రజనము. 2.

చూలుకొను. దే అ క్రి చూలుగలదియగు చూలుపడు [—పై —

చూలుపడు ద్వ అ క్రి (చూలు + పడు)

చూవె. ద్వ ని (చూడవు + ఎ) రూ-చూవే చూ, చుమి 1.

చూవే ద్వ ని —పై—

చో

చోంగ దే వి చొల్లు చూ, లాల

చోంగణ అం చూ, రూ-చాంగణ

చోంగణము అం —పై—

చోంగిణి అం —పై—

చోక. వై వి. = చోక్ష చూ, రూ-చోక్ష్యము. 2-3.

చోకా. వై వి 1 = కంచుకా రూ-చోక్కా చూ, వస్త్రము, విణ 2 స్వచ్ఛమైనది చూ, రూ-చోక్ష్యము 2

చోకాటము. వై విణ = శృంగారక చూ, రూ-చోక్ష్యము 2

చోకాయ వై వి = కంచుకా రూ-చోక్కాయ-చోక్కాయి చోకాయి చోక్కా-చోకా-చోగా-చోలా చూ, వస్త్రము

చోకాయి. వై వి = —పై—

చోకారము వై. వి = శృంగార. 1 మిక్కిలి స్వచ్ఛత చూ రూ-చోక్ష్యము 2, విణ 2 మిక్కిలి స్వచ్ఛమైనది చూ, రూ-చోక్ష్యము 2.

చోక్ష వై విణ = చూ, రూ-చోక్ష్యము 2. (వృత్తియందు చోక్ష్యమునకు మీది వర్ణము లోపింపఁగా మిగిలిన రూపము) "చోక్షసంగతులు" మొ.

చోక్షటము వై విణ = —పై— 1.

చోక్షడము వై విణ = —పై—

చోక్షణ దే వి చూ, శీతల *.

చోక్షతరము వై వి = చూ, రూ-చోక్ష్యము 2 [లోహము 1.

చోక్షపుబంగారు ద్వ వి అపరంజి చూ,

చోక్ష్యము వై విణ 1 అధిక కాంతిగల రత్నము చూ రత్నము 1, 2 = శోత్రిమ్ స్వచ్ఛమైనది (రూ చోక-చోకా-చోక్ష-చోక్షా-చోక్షటము-చోక్షడము-చోకాటము-చోక్కాటము-చోకారము-చోక్కారము) చూ, హృద్యము 3. అందము: చూ, సౌందర్యము.

చొక్కా వై వి 1 = కంచుకా రూ-చొక్కాయ చూ, వస్త్రము, విణ 2 చూ, రూ-చొక్కము 2 (వ్యుత్పత్తియందు చొక్కాట మునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము "చొక్కాపాత్రము" మొ)

చొక్కాకు ద్వ వి (చొక్కు + ఆకు) ఎండాకు చూ, పత్రము 1 (శుష్కశబ్దతద్భవమని పురుషోత్తమకవీయము)

చొక్కాటము వై విణ = శృంగార చూ, చొక్కము 2 (వ్యుత్పత్తియందు అంత్యోపాంత్య వర్ణములకు లోపము) [చొక్కా 1

చొక్కాయ వై వి = కంచుకా చూ,

చొక్కాయి వై వి = —పై—

చొక్కారము చూ, రూ-చొక్కారము

చొక్కిఁడు దే స క్రి (చొక్కు + ఇడు) చూ, వంచించు.

చొక్కిలి దే వి 1 చెంబు లోనగునవి క్రిందఁబడుట లోనగువానిచే నగు నొక్కు, చొట్ట చూ, సొట్ట, 2 దేహమునందు రోగముచేఁ గలిగిన పల్లము అనఁగా వంకర చూ, వేల్లితము 2, విణ 3 రోగముచే వంకరైనది, చొట్ట చూ, సొట్ట

చొక్కిలిపోవు దే అ క్రి (చొక్కిలి + పోవు) చూ, వంకరపోవు

చొక్కు. వై విణ 1 ఎండినది "చొక్కాకు" చూ, విశీర్ణము 2, దే వి 2 యువయువతి సంభృతప్రేమ చూ, వలపు. 2, 3 మూర్ఛ చూ, రోగము 1, 4 మీఁదజల్లినచో పరవశముచేయు భస్మవిశేషము చూ మైదు, 5. పారవశ్యము: చూ, విస్మృతి.

చొక్కునీరు ద్వ వి కల్లు చూ, సుర 1

చొక్కుపెట్టు దే స. క్రి చూ, చొక్కిఁడు

చొక్కుపొడి దే. వి చూ, చొక్కు 4.

చొక్కుమందు దే వి —పై— లక్ష్మీశ 1, ఆ 47. [చూ, వస్త్రము.

చొంగా వై వి = కంచుకా రూ-చొక్కా

చొచ్చినయిల్లు ద్వ వి 1 ప్రవేశించినయిల్లు. రూ-చొచ్చినిల్లు చూ, సదనము 1, వా 2 అత్తిల్లు రూ చొచ్చినిల్లు చూ సదనము 1

చొచ్చినిల్లు ద్వ వి —పై—

చొచ్చిలు దే అ క్రి రూ-చొచ్చిల్లు చొచ్చు-చొత్తెంచు-చొరఁబడు-చొరఁబాఱు ప్రవేశించు చూ, సోఁకు 4

చొచ్చిల్లు దే అ క్రి —పై—

చొచ్చు దే అ క్రి —పై—

చొటచొట దే. వి కాఱుట పడియుట లోనగువానియందగు ధ్వన్యనుకరణము చూ, హాహాహూహూ.

చొట్ట దే వి చూ, చొక్కిలి

చొవచొడ దే వి చిప్పిల్లుటయందగు ధ్వన్యనుకరణము చూ, హాహాహూహూ

చొత్తెంచు దే అ క్రి (చొచ్చు + తెంచు) చూ, రూ-చొచ్చిలు (స్వార్థమున తెంచు)

చొదుగు దే వి తడి చూ, పదను 2 [పెరకు

చొరుము. దే వి ఎండిన అరఁటిపట్ట చూ,

చొనుపు దే స క్రి 1. చెక్కు చూ, వారు. 1, ప్రే 2. రూ చొన్పు-చొప్పరించు-చొప్పపఱచు-చొప్పఱుచు-చొప్పించు చూ, దోఁపు. 5.

చొన్పు దే ప్రే రూ- చొనుపు చూ, దోఁపు 5

చొప్ప దే వి జొన్న లోనగువాని దంటు

చొప్పకాఁడి దే వి రెండెడ్లనుకట్టి తోలెడు దండువంటి చొప్పమోపు

చొప్పడు ద్వ అ క్రి (చొప్పు + పడు) 1 అత్తు గా, సరిపడు 2, 2 కలుగు చూ, పుట్టు 2, 3 లభించు చూ, సిద్ధించు

చొప్పరి దే విణ (చొప్పు + అరి) బాటసారి చూ, పాంథుఁడు [దోఁపు 5

చొప్పరించు దే. ప్రే చొప్పించు చూ,

చొప్పపఱచు దే ప్రే —పై—

చొప్పించు దే ప్రే —పై—

చొప్పిల్లు దే అ క్రి తగు చూ, సరిపడు. 2

చొప్పు దే వి 1 త్రోవ చూ, మార్గము 1, 2 రీతి చూ, విధము 1, 3 జాడ చూ, సూచన 1,

చొప్పున. దే అవ్య ఏసి చూ, వంతున

చొబలము. దే పు గుత్తము గర్భమందుండు పిండము చూ, భ్రూణము 1

చొరఁబడు ద్వ అ క్రి (చొరన్ + పడు) చూ, చొచ్చిలు (స్వార్థమునపడు)

చొరఁబాఱు దే. అ క్రి —పై—

చొరపోఁత దే విణ. (చొరవ + పోఁత) ఎడములేనిది "వానికి అమ్మవారు చొరపోఁతగా పోసినది" చూ, సర్వము

చొరవ దే వి 1 అభినివేశము చూ, ప్రవేశము, 2 బుద్ధికుశలత: చూ, బుద్ధి, 3 అన్నమువిూఁది యిచ్ఛ చూ, వాంఛ

చొరవకత్తియ ద్వ విణ. రూ- చొరవకత్తె. చొరవగ్గలది చూ, స్త్రీ

చొరవకాఁడు దే విణ. చుఱుకరి చూ, సాహసికుఁడు [చొరకాఁడు.

చొఱగు దే వి రూ- చొఱవు చూ,

చొఱవు దే వి —పై—

చొఱ దే పు. 1 రూ- చొఱ్ఱ చొఱ రాజీగసును చేఁప చూ, మత్స్యము 1 విణ 2 బాలుఁడు చూ, శిశువు.

చొఱచొఱ దే వి వడియుటయందును జొబ్బిలుటయందును నగు ధ్వన్యనుకరణము చూ, హుహూ

చొఱమీను ద్వ ? చూ, చొఱ 1 [వ్యాధుఁడు, 1.

చొఱిగాఁడు దే. వి కిరాతుఁడు చూ,

చొలుగు వా వి (డస్సు-పెట్టె) అఱ. చూ, రూ-సొలుగు

చొఱ్ఱ దే వి చూ, రూ- చొఱ 1

చొలయు దే అ క్రి 1 మూర్ఛపోవు చూ, సొమ్మసిల్లు, 2 యుద్ధమునఁబాఱు చూ, వెనుదీయు. 1, 3 వైముఖ్యమునొందు చూ, రూ-సొలయు, 4 వైరస్యమునొందు. చూ, రూ-సొలయు [వస్త్రము

చొలా వై. వి = కంచుకా అంగరకా చూ,

చొల్లు. దె వి చొల్లు చూ, చొంగ.

చొల్లియము. దే వి జడతో చుట్టినచుట్టు, కబరీ విశేషము, రూ-చొళ్లెము చూ, [వేనలి.

చొళ్లెము, దే వి —పై— స్వా 4, ఆ. 30.

చో

చో దే వి 1 కాలము చూ, సమయము 1, 2 చోటు చూ, స్థానము. 1

చోన్ దే వి అచ్చోటన్, ఇచ్చోటన్, కాని చోటన్, లేనిచోటన్, ఇత్యాది సమాసపదములయందు ఉత్తరపదమైన 'చోటు' శబ్దముయొక్క సప్తమీ విభక్తి రూపము నందు టవర్ణము లోపింపఁగా మిగిలినది సదా — "అచ్చోన్, ఇచ్చోన్, కానిచోన్, లేనిచోన్" మొ ఇదికొన్నియెడల అప్పుడు అనునర్థమునిచ్చుచున్నది "ప్రాణహానితప్పించుచో" ఇత్యాదులు (శ ర)

చోటు దే వి. తానము చూ, స్థానము 1

చోడి దే వి 1 సస్యవిశేషము వి, పు. 4 ఆ. 16 చూ, సస్యము 1, 2 ధాన్యవిశేషము చూ, ధాన్యము (బ. చోళ్లు)

చోదు దే వి రూ- సోదు. బ్రహ్మగంధ్రము చూ, మాడపట్టు. [చోకము

చోడుము దే వి రూ- చోద. కష్టము చూ,

చోద. దే వి —పై —

చోద్యము. వా వి రూ-సోద్యము చూ, వింత 1.

చోపు వై వి 1=క్షోభమ్ కలఁత చూ, సంతాపము, స క్రి 2 =క్షుభ్ కలఁచు చూ, కలఁచియాడు; 3. నడపించు, తోలు—రూ—తోలు. చూ, పరిషవించు, 1, 4. వెంబడించిపరుగెత్తు చూ, పాఱఁదోలు

చోపుడు. వై వి.= చూ, చోపు. 1.

చోపుడుఁగట్టె ద్వ వి చోపు పెట్టుకోల చోపుడుఁగోల

చోపుడుఁగోల ద్వ వి —పై —

చోపుదారుఁడు వా వి చూ, వేత్రధరుఁడు

చోర వా వి బాలుఁడు చూ, శిశువు.

చోయి వా వి కోటు చెప్పినపుడు ఆటనుఓడించెడి దొంగ పేకముక్క "కళావరునగాము చోరు"

చోలి దే వి. చూ, రూ-చోలి

చోలిబుడుత దే వి 1 చొట్టి చూ, చోలి 1, 2 చేఁపలవంటికన్నులుగలయాఁడుది చూ, స్త్రీ

చోలివాఁడు దే విణ బాలుఁడు చూ, శిశువు

చోలా వై. వి.= చూ, రూ- చోలా [పండి

చోవి దే వి బూరెలమీఁదయాఁగిన పైపెంక

చౌ

చౌ వై. స 1 =చతుః.రూ—చవు చూ, నాలుగు విణ 2 వ్యక్తియందు చౌక మనసుమీఁదిచవ. ము లోపింపఁగా మిగిలినరూపము (చౌదస్తో. మొ)

చౌక దే విణ 1. వెలతక్కువ చూ, రూ చవుక. 1, 2 తక్కువ, న్యూనము చూ రూ-చవుక 2, 3 తిరస్కారము చూ వహేళనము.

చౌకటులు. ద్వ. వి బ చూ, రూ-చవుకటులు

చౌకట్టులు. ద్వ వి బ 1 —పై—, 2 ద్వారపుఁబట్టెమీఁదకపిలెబిల్లను ఆధారముగా ఉ

పరిక్కలనమర్చెడు గుజ్జీలు, 3 చట్టము గట్టికై నలుతట్టుల వేయు బిగింపుబద్ద చూ, చట్రము

చౌకము చూ, రూ-చెవుకము

చౌకలింత ద్వ వి చూ రూ-చెవుకలింత

చౌకసేయు దే స. క్రి (చౌక + చేయు) చూ, రూ-చెవుకసేయు

చౌకళి ద్వ వి (చౌ + కాళ్లు) చూ, రూ-చెవుకళి [చూ, రూ-చెవుకలించు

చౌకళించు ద్వ అ. క్రి (చౌకళి + ఇంచు)

చౌకళింత ద్వ వి చూ, రూ-చెవుకళింత

చౌకళింపు ద్వ వి చూ, రూ-చెవుకళింపు

చౌకాండిగుదియ ద్వ వి చూ, రూ-చెవుకాండిగుదియ.

చౌకారము వై వి చూ, రూ-చెవుకారము

చౌకాలిపీట ద్వ వి చూ, రూ-చెవుకాలిపీట

చౌకి వై. వి= చూ, రూ-చెవుకి

చౌకీ వై వి= చూ, రూ-చెవుకీ

చౌకు దే వి చూ, రూ-చెవుకు

చౌకచెట్టు దే వి విదేశవృక్షము చూ, వృక్షము.

చౌగంటి ద్వ వి (చౌ + గంటి) చూ, రూ-చెవుగంటి

చౌట దే వి. 1. ఊషరప్పుథివి చూ భూమి 1, 2 గూండు చూ, పంజరము

చౌటుప్పు దే. వి (చౌటి + ఉప్పు) చూ, రూ చెవుటుప్పు.

చౌడ దే. వి. కారపుమన్ను చూ, భూమి 1.

చౌడు దే. వి: చూ, రూ-చెవుడు.

చౌడోలు వై. వి.=: చూ, రూ-చెవుడోలు

చౌతా వై వి చూ, రూ-చెవుతా.

చౌతి వై వి = చాతుర్థి చూ, రూ చెవితి

చౌదంతి వై. వి =చతుర్దంతి చూ, రూ-చెవుదంతి [చెవుదంతియెక్కినాండు

చౌదంతియెక్కినాండు ద్వ. వి చూ, రూ-

చౌదరి వై వి =చతుర్థ చూ, రూ-చెవుదరి

చౌపదము వై వి= చతుష్పథ చూ, రూ-చెవుపదము [చెవుపుటము

చౌపుటము వై వి =చతుష్పుటు చూ, రూ-

చౌయ దే వి చూ, రూ-చెవుయ

చౌలు వై వి బ చూ, రూ-చెవులు.

చౌవంచే వై స చూ, రూ-చెవువంచే.

చౌవంచేతూపులనేదు ద్వ వి చూ, మన్మథుండు

చౌవంచి. వై స చూ, రూ-చెవువంచే

చౌషష్టి వై స = చూ రూ-చౌసష్టి (వాసుకి)

చౌసష్టి వై స= చతుష్షష్టి అఱువదినాలుగు చూ, రూ చెవుసష్టి (వాసుకి)

చౌసాల వై వి = చూ, రూ-చెవుసాల

చౌసీతి వై స = చూ, రూ-చెవుసీతి

ఛ.

ఛ ఒకయక్షరము సం వి అ పుం 1 ఆచ్ఛాదనము చూ, వ్యవధానము 3,2 వత్సరము చూ, సంవత్సరము, 3 (ఊరుమొదలగువాని చుట్టునుండు) కంచె చూ, విక్షితము, 4 ఱెక్కలచిప్పాకు చూ, స్వాపము 2, 5 బరిణె చూ, పాత్రము, 6 వినె 6 నిర్మలము చూ, సమీచీనము 2, 7 నాశము లేనిది చూ, ఇం 10, అం. 8 తాలవ్యములలోనొక యక్కరము చూ, తాలవ్యములు,

9 చవర్గములోనొక యక్షరము చూ, కవర్గము.

ఛందము. సం. వి. అ. పుం. 1. అభిప్రాయము చూ, స్మృతి 1,2 లోఁగువ చూ, వశము 1, 3 చూ, ఛందస్సు 1, (చూ, వృత్తము 1)

ఛందశ్చిత్తు సం. వి. త్. పుం. ఛందశ్చయనమును జేయువాఁడు

ఛందస్సు సం. వి. స్. న. 1 పద్యలక్షణము చెప్పెడు శాస్త్రము ఛందము చూ, ఛందస్సులు. (చూ, వృత్తము 1). 2 తొలిచదువు, నిగమము చూ, వేదము, 3 యథేచ్ఛమైన నడవడిక చూ, వర్తనము 1, 4 కోరిక: చూ, వాంఛ. అం 5 శాస్త్రములాఱింటిలో నొకటి చూ, శాస్త్రములు, 6 విద్యలుపదునాలుగింటిలోనొకటి చూ, విద్యలు, 7 వేదాంగములాఱింటిలోనొకటి. చూ, వేదాంగములు.

ఛందస్సులు అం ఛందస్సు.—అన్ని వేదములయందుండెడు నన్ని మంత్రములకు పాదవిభజనమును ఆపాదములకు గురులఘువ్యక్తిగ సంఖ్యలను బోధించెడి శాస్త్రము ఇదిసర్వవిద్యేశ్వరుఁడైనశివుని వలన నందీశ్వరుఁడు ఆయనవలన సనత్కుమార అగస్త్య, బృహస్పతి, ఇంద్ర, వాసుకి, పింగళులనెడివారును సంప్రదాయ క్రమము నేర్చుకొనిరి ఇందుపుట్టిన గ్రంథములు — ఛందోవిచితి (వాసుకి, పింగళుఁడు), వృత్తసంజీవనీ వృత్తి (భట్టి, హలాయుధుఁడు) వృత్తరత్నాకరము (కేదారకవి), లలితము, సేతువు (కనకసభాపతి మొదలగువారు), ధీశోధిని (శ్రీనాథుఁడు), మఱియు ఛందశ్శేఖరము, ఛందఃకౌస్తుభము, వాణీభూషణము మొదలగు విశేషగ్రంథములు పుట్టియున్నవి. పిదప కవిజనాశ్రయమను నాంధ్రఛందోలక్షణశాస్త్రము (వేములవాడ భీమకవి), సులక్షణసారము, కావ్యాలంకారచూడామణి, కవిలోకసంజీవని కవిగజాంకుశము మొదలగు ననేకగ్రంథములు పుట్టియున్నవి ఈ లక్షణగ్రంథముల సారాంశమని యెన్నఁదగిన అప్పకవీయమందును పూర్వగ్రంథములందును సమవృత్తసంఖ్యాదులను దెలియఁజేయు ప్రస్తారప్రత్యయము మొదలగు షట్ప్రత్యయముల వలన నిరువదాఱు ఛందములయ్యెను అందుల వివరణము — 1. ఉక్త 2 2. అత్యుక్త 4. 3 మధ్య 8. 4 ప్రతిష్ఠ 16, 5 సుప్రతిష్ఠ 32, 6 గాయత్రి. 64 7. ఉష్ణిక్కు 128, 8 అనుష్టుప్పు 256, 9 బృహతి 512 10 పఙ్క్తి 1024. 11 త్రిష్టుప్పు 2048, 12 జగతి 4096, 13 అతిజగతి 8192, 14 శక్వరి 16384, 15 అతిశక్వరి 32768, 16 అష్టి 65536, 17 అత్యష్టి 131072, 18 ధృతి 262144, 19 అతిధృతి 524288 20 కృతి 1048576, 21 ప్రకృతి 2097152, 22 ఆకృతి 4194304, 23 వికృతి 8388608, 24 సంకృతి 16777216, 25 అభికృతి 33554432, 26 ఉత్కృతి 67108864 (కేదారకవి చెప్పిన షట్ప్రత్యయాధ్యాయములోనున్న ప్రస్తారములవల్ల పుట్టిన నీ ఇరువదియాఱు ఛందస్సులకును సర్వసమవృత్త సంఖ్యలమొత్తము (13,42,17,726) పుట్టెను. ఇందుక్త మొదలు బృహతిదనుక తొమ్మిది ఛందంబులకు యతి లేదు. ప్రాసమాత్రమే కలదు (ఇందు త్రిభంగి, ఆర్యా, లయవిభాతి, ఉత్సాహ, వైతాళి మొదలగు వృత్తములుఁ జేరియుండలేదు) [పద్యలక్ష్యోపయోగసంజ్ఞలు —ఇందుగల ఛందస్సంఖ్యలు వృత్తసంఖ్యలు మున్నగు వివరములు వృత్తము అను శబ్దముకడఁ జూడఁగోవలెను): చూ,

వృత్తము. 1 (చూ, జాతులు 5). (చూ, పద్యములు)

ఛందోభేదవివేకము. అం సుగుణము లిరువదెని మిదింటిలో నొకటి చూ, సుగుణములు.

ఛందోవతి అం. శ్రుతు లిరువదిరెండింటిలో నొకటి చూ, శ్రుతులు [పిడక

ఛగణము సం. వి అ న. కరీషము చూ,

ఛగల సం వి ఆ స్త్రీ బొద్ది* చూ, వృద్ధదారకము.

ఛగలము. సం వి అ న 1. నీలిక్రో. చూ, వస్త్రము, పుం 2 మేకపోతు చూ, మేషము 1, 3 పిడకనిప్పు చూ, వహ్ని 1, అం 4 అగ్నిభేదములు నాలుగింటిలో నొకటి చూ, అగ్నులు (చూ, వహ్ని 1)

ఛగలాండి సం వి ఈ స్త్రీ 1 బొద్దికూర* (గొర్రెవృషణములవంటి అవయవములుకలది) చూ, ఛగల, 2 గాడిదగడపర* చూ, శ్వసనము 2

ఛట సం. వి ఆ. స్త్రీ. 1 గుంపు చూ, సమూహము, 2 వరుస చూ, పంక్తి 1

ఛటాంబ సం వి ఆ స్త్రీ మెఱుపు చూ, విద్యుత్తు

ఛటాఫలము. సం. వి అ. పుం చూ, పోక*.

ఛటాభ. సం వి. ఆ స్త్రీ చూ, ఛటాంబ

ఛడావు వా వి. హెచ్చు, చేడావు, చెడావు

ఛడి వా. వి బెత్తము చూ, వేత్రము 1

ఛత్ర సం వి ఆ. స్త్రీ 1 గుడ్డికొమంచి* చూ, తృణము 1, 2 పాలగున్నము, అడవి సదాప (భూమినిఁ గప్పియుండునది) * చూ, సదాప, 3 కొత్తిమిరి * చూ, వితున్నకము 1, 4 చూ, పుట్టగొడుగు *, 5 నల్లజీలకఱ్ఱ * చూ, సుషవి. 2, 6 శిలీంధ్రము * చూ, నేలతాడు.

ఛత్రపర్ణము సం వి. అ పుం. ఏడాకులరటి*: చూ, రంభ 2

ఛత్రబంధము పా శబ్దాలంకారములలో నొకటి చూ, హేతువు 2

ఛత్రభంగము సం వి. అ. పుం 1. రాజ్యనాశము, 2 స్వాతంత్ర్యము చూ, స్వామ్యము, 3 ముండమోపితనము చూ, వైధవ్యము

ఛత్రము సం వి అ న 1. గొడుగు చూ, వారిత్ర, అం 2 పురుషలక్షణాంగములలో నొకటగు పాదతలరేఖలలో నీఛత్రమొకటి (చూ, లక్షణాంగములు) చూ, పాదతల రేఖలు [గొడుగు *

ఛత్రాకము సం వి అ న చూ, పుట్టు

ఛత్రాకి సం వి ఈ స్త్రీ చూ, సర్పాక్షి* (గొడుగువంటి ఆకులను బొందియుండునది)

ఛత్రాతిఛత్రము సం వి అ పుం గడ్డిదుబ్బు చూ, తృణము 1

ఛత్రారణి. సం వి. ఈ. స్త్రీ చూ, పుచ్ఛ*.

ఛత్రి సం వి. ఈ స్త్రీ. చిన్నగొడుగు చూ, వారిత్ర

ఛత్రిన్యాయము. పా ఎక్కువమంది గొడుగులు పట్టుకొని పోవుచుండ నందొకఁడూరక పోయినను గొడుగులు పట్టుకొని పోవువారనియే నిరూపింపఁబడుదురగను రీతి. (సమష్టిమీఁదఁ జెప్పిన విషయ మేకదేశమున నన్వయింపక పోవచ్చును.)

ఛదనము సం. వి అ న. 1 ఆకు చూ, పర్ణము 1, 2 ఈఁక చూ, ఱెక్క 1; 3 స్థౌణేయమను గంధద్రవ్యము, గండివనము * చూ, రాజార్హము, 4 చీఁకటిమ్రాను * చూ, తమాలము, 3, 5. కప్పు చూ, వ్యవధానము 3

ఛదము. సం. వి. అ. పుం. చూ. ఛదనము.
ఛదస్సు. సం. వి. స్. న. ఇంటికప్పు, పటలము చూ. సదనము 1
ఛది. సం. వి. ఇ. పుం. —పై— [దోస
ఛదిని. సం. వి. ఈ. స్త్రీ. చేఁతిగోస* చూ,
ఛద్మువు. సం. వి. ఉ. పుం. 1 ఛద్మరోగము చూ. రోగము 1, 2 పిల్లిమొగము చూ. మార్జాలము [చూ. ముని 1.
ఛద్మతాపసుఁడు. సం. వి. అ. పుం. కపటతపస్వి
ఛద్మము. సం. వి. న్. న. 1 నెపము చూ. వ్యాజము. 1, 2. మోసము చూ. వంచన, 3 ఇల్లు చూ. సదనము 1, 4. వన్ను చూ. ధాన్యము
ఛన్నము. సం. విణ. 1. ఏకాంతము చూ. రహస్యము, 2 రూ-ఛాదితము కప్పఁబడినది చూ. స్థగితము
ఛన్నవీరుఁడు. సం. వి. అ. పుం. చూ. శివుఁడు.
ఛర్దనము. సం. వి. అ. న. 1 రూ-ఛర్ది. వమనము చూ. వాంతి, పుం 2 చూ. వేము* చూ. శ్వసనము 2
ఛర్దము. సం. వి. అ. న. చూ. వాంతి
ఛర్ది. సం. వి. ఇ. స్త్రీ. 1 = వాంతి చూ. వాంతి 2 [illegible] చూ. [illegible] 1
ఛలము. సం. వి. అ. న. 1 నెపము చూ. వ్యాజము 1, 2 [illegible], యుక్తి [illegible] స్ఖలితము: చూ. స్ఖలనము 2, 3 ఒక యభిప్రాయముతోఁ జెప్పఁబడిన మాటకొక యభిప్రాయము చేసుకొని యుత్తరము చెప్పుట (ఇదియొక వాదదోషము.), 4 చిల్లుమడ్డిక* చూ. సల్లకి
ఛవి. సం. వి. ఇ. స్త్రీ. 1. కాంతి చూ. వెలుఁగు. 1, 2. కిరణము: చూ. హాయనము. 2.

ఛా

ఛాందసుఁడు. సం. వి. అ. పుం. వేదము చదివినవాఁడు చూ. శ్రోత్రియుఁడు
ఛాందోగ్యము సం. ఉపనిషత్తులు పదింటిలో నొకటి చూ. ఉపనిషత్తులు
ఛాగణము సం. వి. అ. పుం. పిడకనిప్పు చూ. వహ్ని 1
ఛాగమండము సం. వి. అ. న. [illegible] త్రిశాస్త్రము, [illegible] లంత్రము, ఉపాయము చూ. మాయము 1.
ఛాగదానము అం. షోడశ మహాదానములలో నొకటి చూ. మహాదానములు
ఛాగపశున్యాయము సామాన్యముగా పశుశబ్దము [illegible] భాగులకర్థము కలదియై యు వేదమం దొకానొక చోట మేఁకను చెప్పుటచేత యజ్ఞములందు సామాన్యముగా పశువనఁగా మేఁకయే యగుచున్నదనుట.
ఛాగము సం. వి. అ. పుం. మేఁకపోతు చూ. మేషము 1 [వహ్ని 1
ఛాగరథుఁడు సం. వి. అ. పుం. అగ్ని చూ,
ఛాగలము సం. వి. అ. పుం. 1 ఛాగలమను ముని చూ. ఋషి 1,2 మేఁకపోతు చూ. మేషము 1
ఛాగలాంత్రిక సం. వి. ఆ. స్త్రీ. వార్ద్ధిలాగ* చూ. వృద్ధదారకము [ఛాగరథుఁడు
ఛాగవాహనుఁడు సం. వి. అ. పుం. చూ,
ఛాగి సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుమేఁక చూ. మేషము 1
ఛాగిక సం. వి. ఆ. స్త్రీ —పై—
ఛాతము సం. విణ. నఱకఁబడినది, ఛిన్నము. చూ. వృక్ణము [బక్కవాఁడు.
ఛాతుఁడు సం. విణ. రూ-ఛ్యాతుఁడు చూ,

ఛాత్రగండుఁడు సం. వి అ పుం విభక్త్యంతములగు శ్లోకముల ఆదియే చదివినవాఁడు చూ, పఠాద్యవిత్తు

ఛాత్రదర్శనము. సం వి అ న అప్పుడుతఱిగి తీసినవెన్న చూ, వెన్న

ఛాత్రము సం. వి. అ న పెద్దతేనెతెట్టె, సారఘము చూ, మధువు 5.

ఛాత్రికము. సం. వి అ న పచ్చనితేనెటీఁగఁబెట్టిన గొడుగువంటి తెట్టులోఁబుట్టిన పచ్చనితేనె, సారఘమధువు చూ, మధువు 5

ఛాత్రుఁడు. సం వి అ పుం =చేట్టు చూ, శిష్యుఁడు [వధానము 3

ఛాదము. సం వి అ న కప్పుట చూ, వ్య

ఛాదితము సం విణ కప్పఁబడినది చూ, స్థగితము

ఛాయ సం వి ఆ స్త్రీ =చాయ 1 చూ, నీడ, 2 కాంతి చూ, వెలుతురు 1 3 శోభ, వస్త్రభూషణాదిప్రయుక్తమైనకాంతి చూ, వెలుతురు 1, 4 రంగు చూ, వర్ణము 6, 5 అభివ్యక్తి చూ, ప్రతిబింబము 1 6 సూర్యునిభార్య చూ, భార్య, 7. శవితల్లి చూ, వరి, 8 పోడ చూ, సూరిన 1 (1 మొదలు 8 వఱకుగల అర్థములకు చాయ సిద్ధము), 9 కావలి చూ, గక్షణము, 10 సూరెపు చూ, లంచము, 11 వరుస చూ, పంక్తి 1, 12 ఇంచుక చూ, స్వల్పము. అం 13. భాషాంగములు పదునొకటంటిలో నొకటి చూ, భాషాంగములు (చూ, భాష 1)

ఛాయాకరుఁడు సం వి అ పుం 1 గొడుగు పటువాఁడు చూ, ఛత్రపటికుఁడు, విణ 2 నీడనుగలుగఁజేయువాఁడు

ఛాయాగ్రహము సం. వి అ పుం కేతుగ్రహము చూ, రాహువు 2

ఛాయాతరువు. సం. వి. ఉ పుం. నీడచేతనే మిక్కిలి ఉపయోగకరముగా నుండెడు పెద్ద చెట్టు, స్థిరచ్ఛాయము* చూ, పొన్న

ఛాయాతుండి అం తుండ్యుపాంగములు రెండింటిలో నొకటి చూ, తుండ్యుపాంగములు (చూ, అంగము 9)

ఛాయాత్మజుఁడు సం వి అ పుం శనిగ్రహము చూ, రాహువు 2

ఛాయాపథము సం వి. అ పుం దేవమార్గము చూ, మార్గము 1

ఛాయాపుత్రుఁడు సం వి అ పుం 1 చూ, ఛాయాత్మజుఁడు 2 అశ్వినీనక్షత్రము చూ, 1 [చూ, శాదహ్నము.

ఛాయామయము. సం. వి అ పుం కానుగు*

ఛాయాప్రియుఁడు సం వి అ పుం చూ, సూర్యుఁడు [చూ, హిమాంశువు

ఛాయాభృత్తు సం. వి త్ పుం చంద్రుఁడు

ఛాయామిత్రము. సం వి అ న గొడుగు చూ, వారిత్ర [ఛాయాభృత్తు.

ఛాయామృగధరుఁడు సం వి అ పుం చూ,

ఛాయావతి సం వి ఈ స్త్రీ సూర్యలోకము చూ, లోకము 1

ఛాజ్ఞామా వా వి ఏనుఁగుపైనగిల అంబారి ముఁదుంచు అలంకార విశేషము

ఛి

ఛిక్కణి సం వి ఈ స్త్రీ కోయ్యతోఁట కూర * చూ, మారిషము

ఛిక్కిక సం వి ఆ స్త్రీ —పై—

ఛిక్కిక సం వి ఆ స్త్రీ —పై—

ఛిత్తము సం విణ. కోయఁబడిన తృణాదులు చూ, వృకము [శాదహ్నము

ఛిత్తి సం వి ఇ పుం తెరజము* చూ,

ఛిత్రికము సం వి అ పుం. బిస్సు * చూ, సోధ్రికము.

ఛిత్వరము సం వి అ. న కత్తి: చూ, రిష్టి 2

ఛిత్వరుఁడు సం వి. అ. పుం. 1. చూ, విటుఁడు, 2 చూ, శత్రువు 1

ఛిద. సం వి ఆ స్త్రీ, నఱకుడు చూ, వర్ధనము [రత్నము. 1.

ఛిదకము సం వి అ. న వజ్రము చూ

ఛిది. సం వి. ఈ స్త్రీ కుఠారము చూ, ముద్గరము

ఛిదిరము సం వి అ పుం 1 అగ్ని చూ, వహ్ని 1, 2 త్రాడు చూ, సూత్రము. 1, 3 కత్తి చూ, రిష్టి 2, 4. గండ్రగొడ్డలి చూ, ముద్గరము. [చునది

ఛిదురము సం విణ. 1 ఛేదించునది 2 భాగిం

ఛిదురుఁడు సం వి అ పుం చూ, విటుఁడు

ఛిద్రిపాదము, పా బిడ్డలుగనని పడఁతుల గుఱుతు చూ, లక్షణము 1

ఛిద్రము సం వి అ న 1 = చిందఱ బెజ్జము చూ, రంధ్రము 1, 2 తప్పు చూ, నేరము [చూ, పిప్పలి

ఛిద్రవైదేహి సం వి ఈ స్త్రీ గజపిప్పలి *

ఛిద్రితము సం. విణ. బెజ్జము వేయఁబడినది చూ, విద్ధము 1

ఛిన్న సం వి ఆ. స్త్రీ 1 తిప్పతీఁగ * చూ, సోమవల్లి, 2 చూ, ఱంకులాఁడి, విణ. 3 ఛేదింపఁబడినది చూ, విచ్ఛిన్నము. 3

ఛిన్నగ్రంథిక సం వి ఆ స్త్రీ పెద్దబోడతరము *. చూ, ముండిని

ఛిన్నపుష్పకము సం వి. అ పుం తిల్వకమను గ్రంథ్యము *. చూ, రాజార్హము

ఛిన్నము సం విణ 1 కోయఁబడిన తృణాదులు చూ, వృక్ణము, 2 భాగహారము చేయఁబడినది, హారసంబంధమయినది చూ, భాగహారము. 3; అం. 3 కరణములు నూటయేనిమిదింటిలోఁ నొకటి చూ, కరణములు 4 కటికిక్రియలయిదింటిలోఁ నొకటి చూ కటికిక్రియలు

ఛిన్నరుహా. సం. వి. ఆ స్త్రీ 1 తిప్పతీఁగె* చూ, సోమవల్లి, 2 అంకుగు* చూ, సల్లకి

ఛిన్నరుహము సం వి అ పుం తిలకము *: చూ, నువ్వులు

ఛిల్లి సం. వి ఈ స్త్రీ 1 చిల్లికూర* చూ, ఖండీరము, 2 చెట్లు మొదలగువాని పట్టు చూ, బెరడు [చూ, చూరిపము.

ఛిల్లిక సం వి. ఆ స్త్రీ కోయఁగూర *

ఛు

ఛుఛుందరి సం వి ఈ స్త్రీ మింమి చూ, మూషికము

ఛుపము సం. వి అ పుం 1 తాఁకుట చూ, స్పర్శము. 1, 2 గాలి చూ, వాయువు, 3 పోరు చూ, యుద్ధము

ఛురా. సం వి ఆ స్త్రీ 1 చూ, సున్నము, 2 పొడి చూ, సురుము

ఛురి సం వి ఈ స్త్రీ. = ఛురి యు-ఛూరి- సురె సూరె, శస్త్రి, మొలనుంచుకొను సూరకత్తి చూ, రిష్టి 2 (రూ-ఛూరి)

ఛురిక సం వి ఆ స్త్రీ = —పై —

ఛురికాకూశ్మాండన్యాయము పా ఎంత గుమ్మడికాయ నైనను చిన్నకత్తి కోసివైచునను రీతి.

ఛురితము సం వి అ న శృంగారగసప్రధాన క్రియలయందు గిల్లుట చూ, నఖక్షతము

ఛుల్లి. సం వి ఈ స్త్రీ చూ, పొయ్యి

ఛూ

ఛూరి. సం. వి. ఈ స్త్రీ= చూ, రూ-ఛురి.

ఛూలము. సం. వి. అ. పుం. చూ, సురటి.

ఛే

ఛేకము. సం. వి. అ. పుం. రూ-చ్ఛేకము. క్రీడార్థమై పెంచఁబడి యిల్లు మఱఁగిన చిలుక మొదలైన పక్షులకును ఇట్టి మొదలైన మృగములకును పేరు చూ, దీనము.

ఛేకానుప్రాసము. అం. 1. శబ్దాలంకారములలో నొకటి రెండేసి యక్షరము లెడతెగక మగలమగల వచ్చుట ఉదా—"శ్రీకరకరణీయుదత్కుదీనైపుణ్యపుణ్యయులు పాకటకటకాద్ధర్మ్యమ అచ్చిపుల పులకాంకురములు మానములల్లసిల్లు", "ధగధగ సోమమణిజ సంపాదాగ" చూ, పేరుపు 2 (చూ, అలంకారము 3) 2 అనుప్రాసములు మూఁడింటిలో నొకటి (అనుప్రాసములు — ఛేకానుప్రాసము, వృత్త్యనుప్రాసము, లాటానుప్రాసము) చూ, అలంకారము 3

ఛేకాపహ్నుతి అం. ఛేకాపహ్నుత్యలంకారము చూ, అపహ్నుతి 2

ఛేదకుఁడు సం. విణ. 1 ఛేదించువాఁడు చూ, నాశకుఁడు, 2 నిర్ణాయకుఁడు చూ, నిర్ణయకుఁడు

ఛేత్త సం. చూ, ఛేత్తృ

ఛేత్తృ సం. విణ. (ఋ ఈ ఋ) చూ, నఱుకువాఁడు [ము, ఛేద్యము

ఛేత్తవ్యము సం. విణ. ఛేదింపఁదగినది ఛేదితవ్య

ఛేదము సం. వి. అ. న. 1 నఱుకుట చూ, ఛేదనము 2, అం. 2 సాహిత్యశాస్త్రములో నొకటి చూ, శాస్త్రక్రియలు

ఛేదనీయము సం. వి. అ. పుం. ఇండుగు* చూ, సల్లకి

ఛేదము. సం. వి. అ. పుం. 1 నఱుకుట చూ, వర్ధనము. 2, 2 తునుక చూ, శకలము. 4, 3 భిన్నాంకమునందు క్రింది సంఖ్య చూ, హారము. 8.

ఛేదించు సం. స. క్రి. 1 నఱుకు చూ, సెలగు; 2 త్రుంచు చూ, విదారించు

ఛేదితము సం. విణ. ఛేదింపఁబడినది చూ, విచ్ఛిన్నము 3.

ఛేదితవ్యము సం. విణ. చూ, ఛేత్తవ్యము.

ఛేద్యము. సం. విణ. —పై—

ఛేలువు సం. వి. ఉ. పుం. కౌఁజుగపిట్ట* చూ, సోమరాజి

ఛో

ఛోటి సం. వి. న్. పుం. కైవర్తుఁడు చూ, వలకాఁడు [ప్రేల్చుడి

ఛోటిక సం. వి. ఆ. స్త్రీ. చిటిక చూ,

ఛోరణము సం. వి. అ. న. విడిచిపెట్టుట చూ, పరిత్యాగము [లుంగము*

ఛోలంగము సం. వి. అ. పుం. చూ, మాతు

ఛ్వా

ఛ్వాగుఁడు సం. వి. అ. పుం. రూ-శాతుఁడు-సాతుఁడు చిక్కనివాఁడు చూ, చిక్కనివాఁడు.

జ

జ ఒకటవ వ్యంజనము సం. వి. అ. పుం. 1. గెలుపు చూ, విజయము 1, 2. మేరుపర్వతము చూ, పర్వతము, 3 పిప్పలుడు చూ, స్వర్గము 2, 4 తేతరి చూ, విజిగీషువు, 5 ఓర్పు మి చూ, నూరు 1, 6 చూ, శివుఁడు, 7 వెన్నుఁడు చూ, విష్ణువు 1, 8 పాటపాడువాఁడు చూ, సీకారి, స్త్రీ 9 గంగానది చూ, నది, 10 ఆఁడుగుఱ్ఱి చూ, భగము. 12, 11 సముద్రపు చెలియలికట్ట

చూ, రోధస్సు, న 12 చూ, పిత్తు, 13 నగ చూ భూషణము 2 14 పెండ్లాము చూ, భార్య, 15 తేజస్సు చూ, వెలుతురు 1, 16 నీరు చూ, సలిలము, 17 చూ, పుట్టుక, 18 చూ, లక్క్ష్మీ 19 మదము చూ, సుస్సు 1, అం 20 తాలవ్యములలో నొకటి చూ, తాలవ్యములు, 21 చవర్గములో నొక యక్షరము చూ, కవర్గము, 22 సరళములలో నొకటి చూ, సరళములు

జమ్ అవ్య పెండ్లాము చూ, భార్య

జంగ సం వి అ స్త్రీ గఁజావి * చూ, జీడగాఁజే.

జంగమకుటి సం వి. ఈ స్త్రీ వాలో మను రోగించెడు గూడ చూ, వారితి)

జంగమము సం విణ తిరుగునది చూ, చలము 1

జంగముఁడు సం వి అ పుం = జేంగము, శూద్రులందు శివదాసుఁడు (తె ప) — జేంగమయ్య- జేంగము- జేం ము దేవర (గాజులజలికై అనిరు వాండు)

జంగిలబిడాలము సం వి పుం — జేంగునెల్లి, దూ- ంగిలబిడాలము 1 చూ, మార్జాలము

జంగిలము సం వి అ పుం, న 1 పాల చూ, మాంసము, విణ 2 జ ములేనిది (చోటు) చూ, నిర్జనము

జంఘ సం వి అ స్త్రీ = జేం పిక్క చూ, పిక్క

జంఘాపరీక్ష స్త్రోముల పా బ విధవాలక్షణము చూ, లక్షణము 1

జంఘలు అం 1 పురుషలక్షణాంగములలో నొకటి (పిక్కలు) తురగజంఘులైన ధనియగు మృగజంఘులైన దీర్ఘాయువగు స్థూలజంఘ నమార్గమున నడచువాఁడగు సింహజం కైన ధనపరిదము వ్యాఘ్రజంఘులైన కీర్తికరము సృగాలజంఘులును రోమరహితజంఘులునైన దరిద్రుఁడగును మకరసూకరజంఘులైన లక్ష్మి తనంతటను వరించును. సూక్ష్మజంఘులై నైశ్వర్య భోగి యగు ఉష్ట్రజంఘులై భాగ్యహీనుఁడగు కాకజంఘులై రాజగు కఠినజంఘులైన శ్రీ సంపన్నుఁడగు చూ, లక్షణాంగములు, 2 స్త్రీలక్షణాంగములలో నొకటి (పిక్కలు) హస్తులైన రాజకన్నకయగు కామాళ్ళు గలజంఘలైనను సుఖవతియగు కుటిలమైనను నుఁ ముగాలగు స్థూలములై విధవయగు సుస్లొలిగిన ధననాశయగు ఘనములై రోమములధికమైన విధవ రాసియగుగు ఆఁబులపోలికలెను జాపు వరిపెటలవలెను పందియులవలెను సన్న భాగ్యవతియు పుత్రవతియు చూ, స్త్రీలక్షణాంగములు, 3 ఆ స్వప రాగాల సంగోమ్మిదింటిలో నొకటి చూ, అం ము 9. చూ, నాట్యశాస్త్రాంగములు

జంఘాకరికుఁడు సం వి అ పుం (దూరం తాకరుడు) సమాచారములను తీసికొనిపోయి అందజేసి జీవనము గాఁడు, వార్తాహరుఁడు (అని కొంద) చూ, సం రాణుఁడు

జంఘాకారికుఁడు సం, వి అ పుం —పై—

జంఘాకరిణీయులు అం ఉత్ప్లావనము నటము, త్వరితము, పరివృత్తము, ఆవర్తము (5)

జంఘాత్రాణము సం వి అ, పక్కలకవచము, ఏనుఁగుపిక్కల కవచము (అని కొందరు) చూ, వారవారణము

జంఘాపథము సం. వి అ పుం నాలుగుత్రోవలు కలయుదారి చూ, మార్గము 1

జంఘామథ్యము సం వి అ పుం ధననాశమగుటను గుఱుతు చూ, లక్షణము 1

జంఘాలుఁడు. సం విణ చూ, అతిజవుఁడు

జంఘావర్తము సం. వి. అ. పుం. పేదరాల యొద్ద ఆఁగు గాని గుఱుతు చూ, లక్షణము 1

జంఘావర్త్తి అం. అశ్వశాస్త్రమునందలి అనుభావర్తములలో నొకటి చూ, అనుభావర్తములు

జంజని సం. వి. ఈ. స్త్రీ. పిల్లనగ్రోవిధ్వని చూ, స్వరము 2. [హింగువు

జంగుకము సం. వి. అ. పుం. ఇంగువ చూ,

జంతుకారి సం. వి. ఈ. స్త్రీ. చూ, సుగలి*

జంతుఘ్నము సం. వి. అ. పుం. కృష్ణాగరు* చూ, రాజార్హము

జంతుఫలము సం. వి. అ. పుం. చూ, మేడి*

జంతువృక్షము సం. వి. అ. పుం. ఒకానొక మామిడి* చూ, మామిడి

జంతువు సం. వి. ఉ. పుం. చూ, శరీరి

జంతువ్యాఘ్రగలంబులము సం. వి. అ. పుం. చూ, వాయువిళంగము*

జంత్రిము సం. వి. అ. న. 1 కూటము స్వా 2, ఆ 43 చూ, యంత్రిము 1, వా 2 గాఢము చూ, మాయము 1

జంపతులు సం. వి. ఉ. పుం. (ద్వి) ఆలుమగలు, దంపతులు, భార్యాభర్తలు.

జంబాలము సం. వి. అ. పుం. 1 = సుబ్బలి బురదను చూ, బురద, 2 పాచి* చూ, శైవలము. [ది చూ, నది

జంబాలిని సం. వి. ఈ. స్త్రీ. జంబాలిని యను

జంబిక సం. వి. ఆ. స్త్రీ. పొడపండి చూ, పాదము (1) [2 చూ, ఋగువకు*.

జంబీరము సం. వి. అ. పుం. 1 చూ, నిమ్మ*,

జంబుకగతి. అం. గతులు పండ్రెండింటిలో నొకటి చూ, గతులు

జంబుకము. సం. వి. అ. పుం. 1 నక్క. (రూ-జంబూకము-జాంబుకము-జంబుకు) చూ, సృగాలము 2 చూ, మహిసాక్షి*, 3 చూ, శోణకము*, 4 చూ, పొంగలి*.

జంబుకారగ్వధన్యాయము పా. నక్క-రేలకాయలందిని కడుపునొప్పియెత్తియుండ నక్కఁడు రేల కాయలు దినరాదని యనుకొని కడుపునొప్పి పోఁగానే మరల రేలకాయలు తినుటకు వెళ్లినరీతి

జంబుకుఁడు సం. వి. అ. పుం. 1 చూ, వరుణుఁడు 1, 2 చూ, హీనుఁడు

జంబుబ్రాహ్మణులు పా. వీరుకణ్వ-గౌతమ-పిప్పలు-ఆశ్వలాయన శాఖలకుఁ జెందినవారు కాంబేసింధు శాఖలకు సమీపమున భరోజి జిల్లాలోనుండు జంబుసారమను పట్టణము కాని వారై యుందురు చూ, బ్రాహ్మణులు

జంబువు సం. వి. ఊ. స్త్రీ, ఉ. న. = జంబు-చెట్టు 1 నేరేడుపండు చూ, నేరేడు, ఊ. స్త్రీ. 2 రూ-జాంబవము చూ, నేరేడు*, 3 రాజజంబువు* చూ, నేరేడు, 4 దీవులేడింటిలో నొకటి చూ, ద్వీపములు, (చూ, లంక 1) 5 నేరేడేఱు చూ, నది, 6. నక్క చూ, సృగాలము [చూ, నేరేడు.

జంబూటము సం. వి. అ. పుం. కాకినేరేడు*

జంబూలము సం. వి. అ. పుం. 1 జంబువు* చూ, నేరేడు, 2 చూ, మొగలి*

జంభభేది సం. వి. ఇ. పుం. ఇంద్రుఁడు చూ, వేల్పుఱేఁడు

జంభము సం. వి. అ. పుం. 1. (రూ-జంబీరము-జంభీరము-జంభలము) చూ, నిమ్మ*, 2 దంతము చూ, పల్లు 2 3 తిండి చూ, సాపాటు, 4 కపటము చూ, వ్యాజము 1.

జంభలము. సం. వి. అ. పుం. చూ, నిమ్మ*

జంభలుఁడు సం. వి. అ. పుం. జినుఁడు చూ, బుద్ధుఁడు 1

జంభారి. సం వి ఇ పుం 1: చూ, జంభభేది 2. వజ్రాయుధము చూ, బాణము. 1

జంభాసురుఁడు. సం. వి అ పుం ఒకానొక రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు 1

జంభీరము సం వి. అ. పు చూ, నిమ్మ*.

జంభుఁడు సం వి. అ పుం.(జంభువు) ఉ కారాంతము(అనికొందఱు) చూ, జంభాసురుఁడు

జకుటము. సం వి అ. పుం. 1. అమడపిల్లలు, కవల పిల్లలు, 2 చూ, వంగపూవు

జక్షితము. సం విణ చూ, భుక్తము 2

జగచ్చక్షువు సం వి. స్. పుం =జగముకన్ను చూ, సూర్యుఁడు

జగణము. పా ఒకలఘువు, ఒకగురువు, ఒక లఘువు (మురారి): చూ, అష్టగణలక్షణము

జగతి సం.వి ఈ స్త్రీ. 1 జగము చూ, లోకము, 2 జనము చూ, ప్రజ 2, 3 చూ, భూమి 1, 4 జగతియను పండ్రెండవఛందస్సు (పండ్రెండక్షరముల పాదముగల ఛందస్సు) ఛందస్సులిరువదియాఱింటిలో నొకటి. చూ, ఛందస్సులు, 5 పండ్రెండు చూ, మున్నూటికము, 6 వాస్తుపురుషుఁడు, ఇండ్లు మొదలైనవియేర్పఱుపఁదగినభూమి (అనికొందఱు) చూ, వాస్తువు.

జగత్క్రాంతము అం. నహీనతానము లేడింటిటిలోనొకటి చూ, నహీనతానములు (చూ, శుద్ధతానములు)

జగత్తు సం వి త్ న=జగము (రూ జగతి-జగము) చూ, లోకము, పుం 2 రూ-జగత్ప్రాణము చూ, వాయువు, విణ 3 తిరుగునది (గమనముగల జీవలోకము) చూ, చలమానము 1.

జగత్ను(న్న)వు. సం వి ఉ పుం 1 అగ్ని చూ, వహ్ని. 1, 2. జంతువు చూ, శరీరి

జగత్పతి సం వి ఇ పుం ఇంద్రుఁడు చూ, వేల్పుఱేఁడు

జగత్ప్రాణుఁడు సం వి అ. పుం చూ, [వాయువు

జగద్బలుఁడు సం వి అ పుం —పై—

జగద్యోని సం వి ఇ. పుం చూ, శివుఁడు

జగద్వహా సం వి ఆ స్త్రీ: చూ. భూమి 1

జగన్నాథుఁడు. సం వి అ పుం చూ, విష్ణువు 1.

జగము సం వి త్ న =జేగము చూ, రూ- [జగత్తు 1

జగరము సం వి అ పుం. కవచము చూ, అంగవారణము

జగలము సం వి అ పుం మంగ* చూ, శ్వసనము 2, 2 కుతుము చూ, భక్ష్యము 3 మద్యపిష్టము, మేదకము చూ, సుర 2

జగలుఁడు. సం విణ చూ, వంచకుఁడు 1

జగ్ధము సం విణ చూ భుక్తము 1

జగ్ధి సం వి ఇ స్త్రీ కుడుపు చూ, సాపాటు

జఘనచపల పా కందపద్యభేదము లాఱింటిలో నొకటి ఉదా — "క్షణరుచిబద్ధక్రీడా ర్వాగ్ధమును పయోదము క్రియనడచు ఘనపరాగ్ధము జనుపొంపలరమునీంద్ర మానసమరాళ-దాశార్హా" (చూ, కందము 3) చూ, వృత్తము 1

జఘనచ్ఛదనము సం వి అ పుం చూ, మద్ది*

జఘనము సం. వి అ న 1 మడికట్టు చూ, ముంజేయి, 2 మొల, స్త్రీల కటిముందు భాగము (అనికొందఱు) చూ, మొల, 3. దేశాచారముగా ముద్దుపెట్టుకొను శృంగార రసప్రధానస్థానము, 4.శృంగార రసప్రధానమగు గోరవంకలిడు స్థానము చూ, నఖక్షతము, 5 గుద్దుటకుఁదగిన చోటు; 6 స్త్రీల పిఱుఁదుల ముందుప్రక్క, 7 పిఱుఁదు: చూ, పిఱ్ఱ. పుం, 8. తప్పు:చూ, నేరము;

అం. 9 స్త్రీలక్షణాంగములలో నొకటి (కటి ముందుభాగము) విస్తారముగ నున్న పూజ్యురాలగు చూ, స్త్రీలక్షణాంగములు

జఘనావర్తి అం ఆశ్వశాస్త్రమునందలి అశుభావర్తములలో నొకటి చూ, అశుభావర్తములు. [మేడి*

జఘనేఫల సం వి ఆ. స్త్రీ చూ, బొమ్మ

జఘనోపశ్లేషము అం జాతస్మరాలింగనము లెనిమిదింటిలో నొకటి చూ, జాతస్మరాలింగనములు (చూ, ఆలింగనములు) [సహోదరి

జఘన్యజ సం వి. ఆ. స్త్రీ చెల్లెలు చూ,

జఘన్యము సం వి. అ. న 1 మగుజి చూ, శిశ్నము, 2 తోక చూ, వాలము 1 3 గొరిగ చూ, నింఖము, విణ 4 వెనుకటిది చూ, వెనుక 1, 5 దూఱందగినది చూ, హీనము 2, 6 రూ-జఘన్యకము, కడపటిది చూ, వెనసి 2

జఘన్యుడు సం వి అ పుం 1 చూ, శూద్రుడు, విణ 2 తమ్ముడు చూ, సహోదరుడు, 3 అధముడు చూ, హీనుడు

జఘన్యుడు —పై— (జఘన్యజుడు అనియును వాడుక)

జంఘాలుడు సం వి అ పు మిక్కిలిశీఘ్రము గాం బోవువాడు చూ, జంఘాకరికుడు

జట సం వి ఆ స్త్రీ 1 =జెడ చూ, వేనలి, 2 ఊడ చూ శిఫ 1, 3 రూ జటిల చూ, మాంసి*, 4 చూ, హ్రీబేరము*, వా 5 పనసముక్క పసుపు అవ్వత్తులు చూ, మరలు బాటు [గంగిరయి చూ, జెడగాంజే

జటాగాంధారి సం వి ఇ పుం =జెడగాంజే

జటాచీరుడు. సం. వి. అ పుం చూ, శివుడు

జటాజ్వాలము. సం వి అ. పుం. 1 దీపము చూ, స్నేహాశము, విణ 2 చెప్పంబడినది చూ, శబ్దము. 2.

జటాటంకుడు సం వి. అ పుం చూ, శివుడు.

జటాటీరుడు —పై.—

జటాధరుడు. సం, వి అ. పుం. బుద్ధభేదము చూ, బుద్ధుడు 1

జటాధారి సం. వి ఇ పుం =జెడదారి. ఋషి [illegible]టి చూ, ముని 1

జటామాంసి. సం వి ఈ స్త్రీ చూ, మాంసి* (ఇది కాకిసోమలు, వాతయోనిష్వాలు, అపస్మారములలో మంచిపనిచేయును)

జటామృగము సం వి అ. పుం.=జెడలమెకము చూ, సింహము.

జటాయువు సం వి ఉ న్ పుం. 1 చూ, నుహిసాక్షి*, 2 రూ జటాయుస్సు సంపాతి తమ్ముడు చూ, దాక్షాయ్యము

జటాలము. సం విణ జడలుగలది జటిలము

జటావల్లి సం వి ఈ స్త్రీ చూ, రుద్రజడ*

జటి. సం వి న్. పుం. 1. రూ-జటినము జువ్వి* చూ, ప్లక్షము, 2 చూ, మఱ్ఱి, 3 జెడలుగల సన్యాసి చూ, ముని. 1.

జటిల. సం వి ఆ స్త్రీ 1 చూ, మాంసి*, 2 చూ, పిప్పలి 1

జటిలము సం వి అ. పుం 1 చూ, సింహము, విణ 2 చూ, జటాలము

జటులము సం వి అ పుం రూ-జతులము చూ, పుట్టుమచ్చ

జఠరకోశము పా చూ, అన్నకోశము

జఠరక్రియలు అం ఖల్వము, షోమము, పూర్ణము (3)

జఠరము సం వి అ పుం 1. రూ-జఠరము కడుపు చూ, భూర్భిణము 1, 2 రూ జఠరము అన్నకోశము (జారరికరసము ఊరెడు లిత్తి). చూ, భూర్భిణము. 1, విణ 3 ముదిసినది, వృద్ధినొందినది చూ, వృద్ధము 2, 4. కఠినమైనది, చూ, బెడిదము.

జరరాగ్ని. సం. వి.ఇ. పుం అన్న కోశమందలి వేఁడిమి: చూ, వహ్ని 1.

జడ. సం వి ఆ స్త్రీ చూ, కాకశింబి*.

జడత సం. వి ఆ. స్త్రీ 1=జడను. మనస్సును అంగములును చేష్ట లుడిగియుండుట, జాడ్యము చూ, విలంబము 1, అం 2 శృంగారరసములోని వ్యభిచారిభావములలో నొకటి (జాడ్యము) (ఆసరసునకై పరికించి పరికించి యాతఁడు చెంగటం జేరుసంతనే యేమిచేయుటకుందోఁచక యూరకుండెను) చూ, సంచారిభావములు

జడత్వము. సం. వి అ పుం అచేతనత్వము, జడిమ, జడిమము

జడధి సం వి. ఇ. పుం చూ, సముద్రము.

జడము సం వి. అ న 1 రూ-జలము నీరు. చూ, సలిలము, విణ 2 చల్లనిది చూ, శీతలము 5, 3. తెలివిలేనిది చూ, మఱపు 2, 4. మూఁగది, 5 ప్రాణములేనిది అచిత్తు, అచేతనము, అచైతన్యము, అప్రాణి

జడశ్రీ సం వి ఆ స్త్రీ కాకిదొండ* చూ, దొండ

జడాత్మ సం వి న్ పుం చూ, మహిమము

జడిమ సం వి న్ పుం చూ, జాడ్యము

జడిమము. సం వి అ పుం —పై—

జడుఁడు. సం వి అ 1 తెలివిలేనివాఁడు, మందుఁడు: చూ, మూర్ఖుఁడు, 2 మంచుచేఁ గొట్టఁబడినవాఁడు చూ, హిమగ్రస్తుఁడు

జడులము సం వి. అ పుం చూ, రూ-జటిలము.

జడ్జి. ఆం వి. తీర్పుకర్త.

జడ్జిమెంటు, ఆం. వి. తీర్పు.

జతుక. సం. వి ఆ. స్త్రీ 1.=చివుక చూ, తైలపాయిక, 2 చూ, సురలి*, 3. కోరింద *. చూ, ముచపత్రి.

జతుకము సం. వి అ న 1 చూ, లక్క, 2 ఇంగువ చూ, హింగువు.

జతుకాష్ఠన్యాయము. పా లక్క-పుల్ల యొక్కడ విఱిచిన నక్కడ విఱిగిపగల అతికిన నతుకుకొని మరలవిఱిచిన విఱుగుననురీతి.

జతుకి సం. వి ఈ స్త్రీ చూ, రూ జతుక 2*

జతుకృత్తు సం వి. త్. స్త్రీ రూ-జంతుకృత్తు కోరింద* చూ, ముచపత్రి

జతుని సం వి ఈ స్త్రీ గుడ్లగూబ చూ, పకినంపుఁబులుఁగు.

జతుపుత్రము సం వి అ పుం, న ద్యూతవిశేషము, నయము, చూ, సాగరాలు

జతురక్తము సం వి అ పుం చూ, లక్క

జతువు సం వి ఉ న 1 చూ, లక్క, 2 చూ, రూ-జతూక 2

జతూక సం వి ఆ స్త్రీ 1 కోరింద * చూ, ముచపత్రి, 2 =చివుక, రూ-జతుక జతూక చూ, తైలపాయిక

జతూకము సం వి అ న రూ-జతుక-జతువు చూ, లక్క

జతూముఖము. సం వి అ పుం వ్రీహిధాన్యము చూ, ధాన్యము

జత్రువు సం వి ఉ పుం 1 మూఁపులయొక్క సంధియెముకలు, మెడయెముకలు చూ, శల్యము 1, అం 2 పురుషలక్షణాంగములలో నొకటి (గూఢములైనప్రశస్తములు) చూ, లక్షణాంగములు, 3 స్త్రీలక్షణాంగములలో నొకటి (గూఢములైనయెడల కాంత పుణ్యాత్మురాలగు) చూ, స్త్రీలక్షణాంగములు (బ జత్రులు.)

జమాధము. సం వి అ న చూ, మాంసము

జనంగముఁడు సం. వి. అ. పుం. మాలవాఁడు చూ, మాల (1)

జనక. సం. వి. అ. పుం చూ, సహదేవి*.

జనకము అం. జన్యతాళములలోనొకటి చూ, జన్యతాళములు.

జనకి రాగమునందుఁ బుట్టిన భాషాంగములు. అం ఇవి 98 —(1 సౌవీరజ 4, 2 కకుజ 7, 3 టక్కజ 21, 4 పంచమజ 10, 5 భిన్న పంచమజ 4, 6. ఉత్కలకైశికి 2, 7 హిందోళజ 9, 8 భోటు 1, 9 మాళవకైశికి 13, 10 గాంధారపంచమజ 1, 11 భిన్నషడ్జక 17, 12 వేసరషాడవజ 2, 13 మాళవపంచమజ 3, 14 తా[illegible] 1, 15 పానసషాడవ 3 =మొత్తము సౌవీరాది పదునైదు భాషాంగములు 98 (వీనినామము కీర్తి కోపదయులకిడను [illegible] మొనవలెను) చూ భా[illegible] 1 (96 అనికొందఱు)

[illegible] సం వి అ, పుం 1 తండ్రి చూ, పితరుఁడు 1, 2 [illegible] చూ, రా 1 [సమూహము

[illegible] సం వి ఆ స్త్రీ [illegible] చూ, [illegible] మొగలు [illegible] లెక్కింప వలెను ఆ లెక్కించిన మొత్తమును 9 చేతను భాగింపవలెను భాగింపఁగా వచ్చిన శేషము [illegible] శేషము 1 అయిన రవి మహాదశ —2 అయిన చంద్ర — 3 అయిన కుజ — 4 అయిన రాహువు — 5 అయిన గురు — 6 అయిన శని — 7 అయిన బుధ — 8 అయిన కేతు — 9 అయిన శుక్ర శేషము మిగులని యెడ 9 శేషముగ [illegible] కొనవలెను చూ, గ్రహముల దశాపరిమాణాంకులు

[illegible]ము. సం వి అ న 1 చూ, పుట్టుక, 2 వంశము, గోత్రము చూ, [illegible]

జనని సం వి. ఈ స్త్రీ. 1 తల్లి చూ, మాత. 1, 2 చూ, దయ, 3. కోరింద * చూ, మునపత్రి.

జననీయము సం వి అ న నెయ్యి చూ, తైలము

జనపదము సం వి అ పుం 1 మండలము చూ, దేశము, 2 పల్లెటూరు చూ, దేశము.

జనపదుఁడు. సం వి అ పుం చూ, మనుష్యుఁడు

జనము. సం వి అ. పుం 1 చూ, ప్రజ, 2 చూ, జనలోకము

జనమేజయ పంజిమఁడు సం వి అ పుం జనమేజయుఁడు చూ, రాజు 1

జనమేజయుఁడు సం వి అ. పుం —పై—

జనయిత సం వి ఋ పుం. తండ్రి చూ, పితరుఁడు 1 [తల్లి చూ, మాత 1

జనయిత్రి సం వి ఈ స్త్రీ రూ-జనిత్రి

జనలోకము అం ఊర్ధ్వలోకము లేడింటిలో నొకటి చూ, ఊర్ధ్వలోకములు (చూ, లోకము 1) [శబ్దము 2

జనశ్రుతి సం వి ఈ స్త్రీ నానుడి చూ, జనాంతము సం వి అ పుం మండలము చూ, దేశము [చూ, శబ్దము 2

జనాంతికము. సం వి అ న చాటుమాట [illegible] వా వి [illegible]

జనార్దనము సం వి అ న చూ, సాంటి, అం 2 క్షేత్రము [illegible] నొకటి చూ, క్షేత్రములు

జనార్దనుఁడు సం వి అ పుం. 1 విష్ణుఁడు చూ, విష్ణువు 1, 2 [illegible] [illegible]

జనార్దనాభ్యుదయము అం ([illegible]) [illegible] ఓమ్

జని సం వి ఈ స్త్రీ 1 ఆఁడుది చూ, స్త్రీ, 2 పెండ్లాము చూ, భార్య, ఈ స్త్రీ. 3 కోడలు చూ, స్నుష, 4. కో

రిందు* చూ, ముపపత్రి, ఇ పుం, స్త్రీ 5. యా-జన్మ- జన్మము- జననము- జనుస్సు చూ, పుట్టుక.

జనించు. సం. అ. క్రి కలుగు చూ, పుట్టు 2.

జనితము అం 1-భూచారులు పదునార్గురిలో నొకడు: చూ, భూచారులు, 2 కరణములు నూటయొనిమిదింటిలో నొకటి చూ, కరణములు.

జనువు సం వి ఉ, న్. న చూ, పుట్టుక

జనుషాంధుఁడు సం విణ. పుట్టుగ్రుడ్డి చూ, కేచీఁడు

జన్మకీలుఁడు సం వి. అ పుం చూ, విష్ణువు 1

జన్మనక్షత్రభుక్తియును ఏష్యమును కనుఁగొను రీతి. పా. జాతకుఁడు జన్మించినకాలమున ? జనన కాలమున కెన్నిగడియల ప్రొద్దుఅయినదియు ముందు కనుఁగొనవలెను (చూ, అహః ప్రమాణము, పిమ్మట ఆనాఁటి నక్షత్ర మెన్ని గడియలున్నదో కనిపెట్టవలెను (ఎ) ఉదయాది జన్మకాలఘటికలకంటె ఆనాఁటి నక్షత్ర ఘటికలు తక్కువయున్నప్పుడు జన్మకాలఘటికలలోనుంచి యానాఁటి నక్షత్ర గడియలను దీసివేసినయెడల మిగిలినది జన్మనక్షత్ర భుక్తి యగును (బి) ఉదయాది జననకాలఘటికల కంటె నాఁటి నక్షత్రఘటికలు హెచ్చుగ నుండునపుడు నక్షత్రఘటికలలోనుంచి జనన కాల ఘటికలను దీసివేయఁగా మిగిలినది జన్మనక్షత్ర ఏష్యమగును

జన్మభూమి సం. వి ఇ స్త్రీ పుట్టినచోటు చూ, భూమి 1.

జన్మము. సం వి అ పుం, న. న్ న 1 చూ, పుట్టుక, అం. 2 తారలు తొమ్మిదింటిలో నొకటి. చూ, తారలు

జన్మలగ్నభుక్తి పా ఉదయలగ్నప్రమాణము [illegible] భుక్తిగడియలను దీసివేయఁగా మిగిలిన గడియలు ఉదయలగ్న శేషమగు ను ఉదయలగ్నశేషగడియలను కలుపు కొని జననసమయము వఱకు నయిన కాలమున కుదయాది లగ్నప్రమాణముల సంఖ్యను గలిపి వరుసను లెక్కింప జననకాలమునకే లగ్నము వచ్చునో యదియ జన్మలగ్నమగును జన్మలగ్నభుక్తియుఁ గూడ నిందులోనే తెలియును

జన్మలగ్నము. పా 1 శిశువుయొక్క భూపతన కాలమున కెంతప్రొద్దయినదియును ముందు తెలిసికొనవలెను పిమ్మట నాఁటి ఉదయ లగ్నమును ఉదయలగ్నభుక్తియు నెఱుంగ వలెను ఇవి పంచాంగముఁ దెలియఁగలవు మఱియు జన్మలగ్నము నిజముని చెప్పుటకు - (ఎ) జాతకముగాఁ బంచుచేఁ డేలగ్నమందుం డునో యాలగాధిపతి యున్నరాశికి 5వ రాశిగాని 9వ రాశిగాని జన్మలగ్నమగును (లేక) (బి) చంద్రరాశ్యధిపతికి సప్తమము గాని ఆసప్తమమునకు 5వ రాశిగాని 9వ రాశి గాని జన్మలగ్నమగును (లేక) (సి) ఒకప్పుడు చంద్రుఁడుండిన రాశియె జన్మలగ్నమగును (లేక) (డి) చంద్రుఁడుండు లగ్నమునకు 5వ రాశిగాని 9వ రాశిగాని కూడ నొకప్పుడు జన్మలగ్నమగును, అం 2 లగ్నకారకస్థానములలో నొకటి చూ, లగ్నకారకస్థానములు ఇదె తను జ్ఞాన-జన్మభూమి-కీర్తి-బలము- ఆయువు- రాజనీతి- స్వభావము- విరక్తి ఆత్మ- ఉదయ- రాశి- లగ్న- కల్యచిలగ్నమ్మను పేర్లంబరఁగు.

జన్మవర్త్మ సం వి న్ న అఁడుగుఱి. చూ, భగము. 12

